# భారతీయ పరిపాలన – ఉద్భవిస్తున్న సమస్యలు

## (ప్రభుత్వ పాలన శాస్త్రం)

## బి. ఎ. ద్వితీయ సంవత్సరం

### సెమిష్టర్ –4


**రచయితలు**

**డా॥ ఎ. సోమనర్సయ్య,**
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం,
కాకతీయ ప్రభుత్వ కళాశాల(ఎ),
హన్మకొండ, వరంగల్.

**డా॥ కె. జోసెఫ్ స్టీఫెన్,**
అసిస్టెంట్ ప్రొఫెసర్ & కోర్స్ కోర్డినేటర్,
రాజనీతి శాస్త్రము మరియు
ప్రభుత్వ పాలనా శాస్త్రవిభాగం,
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం,
యం. ఎస్. ఎన్. క్యాంపస్, కాకినాడ.

**డా॥ కె.వి.ఆర్. శ్రీనివాస్**
రాజనీతి శాస్త్రము మరియు
ప్రభుత్వ పాలనా శాస్త్రవిభాగం,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.
గుంటూరు.

**డా॥ గోపి మాడబోయిన**
అసిస్టెంట్ ప్రొఫెసర్,
రాజనీతి శాస్త్రము మరియు
ప్రభుత్వ పాలనా శాస్త్రవిభాగం,
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం,
యం. ఎస్. ఎన్. క్యాంపస్, కాకినాడ.

**రచయిత మరియు సంపాదకులు**

**డా॥ కె. అనిల్ కుమార్**
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ఆర్ట్స్ విభాగం,
కె. ఎల్. డీమ్డ్ యూనివర్సిటీ,
వడ్డేశ్వరం, గుంటూరు.

**సంచాలకులు**

**డా. నాగరాజు బట్టు**
*ఎం.బీ.ఏ., ఎం.హెచ్.ఆర్.ఎం.,ఎం.ఎస్. సి.(సైకాలజీ), ఎల్.ఎల్.ఎం., ఎం.ఏ.(సోషియాలజీ), ఎం.ఇ. డి., ఎం.ఫిల్., పిహెచ్.డి.*

దూర విద్యాకేంద్రం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,
నాగార్జున నగర్ – 522 510, గుంటూరు.

**Ph : 0863 - 2346208, 2346222, 2346259 ( Study Material)**
**Website : www.anucde.info**
**e-mail :** anucdedirector@gmail.com

# బి. ఎ. ద్వితీయ సంవత్సరం సెమిష్టర్ – 4

# ప్రభుత్వ పాలన శాస్త్రం : భారతీయ పరిపాలన – ఉద్భవిస్తున్న సమస్యలు


తొలి ప్రచురణ : 2023

కాపీల సంఖ్య :



© ఆచార్య నాగార్జున యూనివర్శిటి


ఈ పాఠ్య పుస్తకం ఆచార్య నాగార్జున యూనివర్శిటిలోని దూర విద్యాకేంద్రం నందు ద్వితీయ సంవత్సరం బి. ఎ. విద్యనభ్యసించున్న విద్యార్థుల కొరకు ప్రత్యేకంగాను మరియు పరిమిత పంపిణికై ఉద్దేశించి ముద్రించబడినది.


ప్రచురణ కర్త :

**డా. నాగరాజు బట్టు**

సంచాలకులు,

దూర విద్యాకేంద్రం,

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.

ప్రచురించినది :

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయనిస్తూ వివిధ కోర్సులు,పరిశోధనలు అందిస్తూ 2016 నాటికి NAAC చే 'A' గ్రేడ్ ను సంపాదించుకొని దేశంలోనే ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయడానికిసంతోషిస్తున్నాను.ప్రస్తుతం గుంటూరు , ప్రకాశం జిల్లాలోని 447 అనుబంధ కళాశాలలకు డిప్లమో, డిగ్రీ , పీజీ స్థాయి విద్యా బోధనను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అందిస్తోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందరికీ అందించాలన్న లక్ష్యంతో 2003 –2004 లో దూర విద్యా కేంద్రాన్ని స్థాపించింది. పూర్తి స్థాయిలో కళాశాలకు వెళ్లి విద్యనభ్యసించలేని వారికి, వ్యయభరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరిక గల గృహిణులకు ఈ దూర విద్యా కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటికే డిగ్రీ స్థాయిలో బి.ఏ., బీ.కాం., బి. ఎస్ సి. , పీజీ స్థాయిలో ఎం.కామ్., ఎం.ఎస్ సి., ఎం.సి.ఏ., ఎల్.ఎల్.ఎం., ఎం.బీ.ఏ., కోర్సులను ప్రారంభించిన విశ్వవిద్యాలయం గత సంవత్సరం కొత్తగా జీవన నైపుణ్యాలు అని సర్టిఫికెట్ కోర్సును కూడా ప్రారంభించింది.

ఈ దూర విద్యా విధానం ద్వారా విద్యను అభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు సులభంగాను, సరళంగాను, విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకునేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి రచనా వ్యాసంగంలో అనుభవం గల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించడం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారుచేశారు. ఈ పాఠ్యాంశాలపై విద్యార్థినీవిద్యార్థులు, ఉపాధ్యాయులు, నిష్ణాతులైన వారు ఇచ్చే సలహాలు, సూచనలు సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలు గ్రహించి మున్ముందు మరింత నిర్దిష్టంగా అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, అభివృద్ధి కోసం, సంశయాల నివృత్తి కోసం వారాంతపు తరగతులు, కాంటాక్టు క్లాసులు ఏర్పాటు చేయడం జరిగింది.

దూర విద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేస్తున్న విద్యార్థులు, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవన యాత్ర సుగమం చేసుకోవడమే కాక చక్కటి ఉద్యోగ అవకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని, తద్వారా దేశ పురోగతికి దోహదపడాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరాలలో దూర విద్యా కేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దినదినాభివృద్ధి చెంది ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ ఆశయ సాధనకు సహకరిస్తున్న, సహకరించిన దూర విద్యా కేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు, అకడమిక్ కో–ఆర్డినేటర్లకు, అకాడమిక్ కౌన్సిలర్లకు మరియు అధ్యాపకేతర సిబ్బందికి నా అభినందనలు.

**ప్రొఫెసర్ పి. రాజశేఖర్**

**ఉపకులపతి**

**ఆచార్యనాగార్జునవిశ్వవిద్యాలయం.**

**SEMESTER – IV** 409PAD21

**INDIAN ADMINISTRATION – EMERGING ISSUES(PA-4)**

**UNIT – I**

**Citizen Grievances:** Right to Information Act, (RTI),

National and State Human Rights Commission.

**UNIT – II**

**Welfare Programmes:** Administration of welfare Programmes of Weaker Section, SCs, STs, BCs- Women and Minorities, SC and ST Atrocity Act.

**UNIT – III**

**Emerging Issues:** Mechanism for Disaster Management – Cyclones, Earth Quakes and Floods.

Governance and E-Governance Applications in Indian Administration.

**UNIT – IV**

**Public and Private Partnership:** Public and Private Partnership and voluntary sector.

Public Corporations, Independent Regulatory Commission.

**UNIT – V**

**Local Self Administration:** Rural and Urban Structure and functions – 73rd and 74th Constitutional Amendment Acts – Revitalizations of Local Institutions - Issues and Challenges.

**Learning outcomes**

1. Learning the influences of various emerging issues on Indian Administration
2. Understanding the issues confronted by Public Administration currently the means to address them.
3. Gaining knowledge of various Acts for weaker sections and utilizing them in day to life.

**Recommended Readings:**

1. Indian Government and Politics, Telugu Academy, Hyderabad, 2007.
2. Avasthi and Avasthi, Indian Administration, ($6^{th}$ edition), Lakshminaraya Agrawal, Agra, 2010-2011.
3. Disaster Management Act, 2005.
4. Siuli Sarkar, Public Administration in India, PHI, New Delhi, 2010.
5. Reports of the Administrative Reforms Commission.

**MODEL QUESTION PAPER (409PUB21)**

# B. A. Degree Examination

**Second Year – Fourth Semester**

**Part – II : Public Administration**

**Paper – IV : INDIAN ADMINISTRATION – EMERGING ISSUES**

**Time : Three hours** **Maximum Marks : 70**

## Section – A

**Answer any FIVE questions. (5 x 4 = 20 Marks)**

1) National Human Rights Commission.
జాతీయ మానవ హక్కుల కమిషన్.

2) Welfare Programmes for BCs.
BC ల యొక్క సంక్షేమ కార్యక్రమాలు.

3) Earthquakes.
భూకంపాలు.

4) Governance.
గవర్నెన్స్.

5) Voluntary sector.
స్వచ్ఛంద రంగం.

6) Regulation commission.
నియంత్రణ కమిషను.

7) Urban structure.
పట్టణ నిర్మాణం.

8) Rural functions.
గ్రామీణ విధులు.

9) Mandal commission.
మండల్ కమిషన్.

10) Good Governance.

మంచి పాలన.

**<u>Section – B</u>** **(5 x 10 = 50 Marks)**

**Answer any <u>FIVE</u> of the following.**

11) Write an essay on state Human Rights Commission.

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ పై ఒక వ్యాసము వ్రాయుము.

12) Describe the role of Right to Information Act.

సమాచార హక్కు చట్టం పాత్రను వివరించుము.

13) What are the Welfare Programmes for women and minorities? Discuss.

స్త్రీలు మరియు మైనారిటీలకు సంక్షేమ కార్యక్రమాలు ఏమిటి? చర్చింపుము.

14) Write an essay on SC and ST Atrocity Act.

షెడ్యూలు కులాలు, జాతులపై దౌర్జన్యాన్ని నిరోధించే చట్టంపై ఒక వ్యాసము వ్రాయుము.

15) Explain e – Governance applications in Indian Administration.

భారతీయ పరిపాలనలో ఇ – గవర్నెన్స్ అనువర్తనాలను వివరింపుము.

16) Describe Disaster management.

విపత్తు నిర్వహణ గురించి వర్ణింపుము.

17) Write an essay on Public corporations.

పబ్లిక్ కూర్పొరేషన్స్ పై ఒక వ్యాసమును వ్రాయుము.

18) Explain Public and Private Partnership.

ప్రజలు మరియు వ్యక్తిగత భాగస్వామ్యమును వివరించుము.

19) Explain 74th Constitutional Amendment Act.

74 వ రాజ్యాంగ సవరణ చట్టమును వివరించుము.

20) Describe the issues and challenges of local administration.

స్థానిక పారిపాలన యొక్క సమస్యలు మరియు సవాళ్ళను వివరించుము.

-----------------

# విషయసూచిక


| పాఠం సంఖ్య | పాఠం పేరు | పేజి సంఖ్య నుండి | వరకు |
|---|---|---|---|
| 1 | సమాచార హక్కు చట్టం | 1.1 – | 1.13 |
| 2 | జాతీయ మానవ హక్కుల కమిషన్ | 2.1 – | 2.20 |
| 3 | షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల సంక్షేమం – ఎస్సీ అండ్ ఎస్టీ అట్రాసిటీ చట్టం | 3.1 – | 3.23 |
| 4 | సాంఘిక సంక్షేమం – మహిళా సంక్షేమం, మైనారిటీ సంక్షేమం,వెనుకబడిన తరగతుల సంక్షేమం | 4.1 – | 4.23 |
| 5 | విపత్తు నిర్వహణ – భూకంపాలు, తుఫానులు మరియు వరదలు | 5.1 – | 5.23 |
| 6 | భారతీయ పరిపాలనలో పాలన మరియు ఎలక్ట్రానిక్ పాలన యొక్క అనువర్తనాలు | 6.1 – | 6.20 |
| 7 | ప్రభుత్వ – ప్రైవేటు భాగస్వామ్యం | 7.1 – | 7.16 |
| 8 | స్వచ్ఛంద సంస్థలు | 8.1 – | 8.17 |
| 9 | పబ్లిక్ కార్పొరేషన్స్ | 9.1 – | 9.13 |
| 10 | స్వతంత్ర నియంత్రణ కమీషన్లు | 10.1 – | 10.16 |
| 11 | పంచాయితీరాజ్ వ్యవస్థ | 11. 1 – | 11.23 |
| 12 | పట్టణ స్థానిక సంస్థలు | 12. 1 – | 12.26 |

# పాఠం – 1
# సమాచార హక్కు చట్టం
## (The Right to Information Act – 2005)

**లక్ష్యం :**

ఈ పాఠం అధ్యయనం చేసిన తర్వాత విద్యార్థి

- సమాచార హక్కు చట్టం స్వభావాన్ని తెలుసుకుంటారు.
- జవాబుదారీతనం అనే అంశం యొక్క ప్రాధాన్యతను గుర్తిస్తారు.
- సమాచార హక్కు చట్టం ఆవశ్యకత, నిర్మాణం, అధికార పరిధి, మినహాయింపుల గురించి అవగాహనా చేసుకుంటారు.

**పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :**

1.1 ఉపోద్ఘాతం

1.2 సమాచార హక్కు చట్టం యొక్క ఉద్దేశం

1.3 జవాబుదారీతనం

1.4 నిర్వచనాలు

1.5 సమాచార హక్కు చట్టం మినహాయంపులు

1.6 రాజ్యాంగబద్ధ సంస్థలు సమాచార హక్కు చట్టం పరిధిలోకి వస్తాయా?

1.7 సమాచార హక్కు చట్టం 2005

1.8 చట్టంలోని ముఖ్య అంశాలు

1.9 సమాచార హక్కు చట్టం కమీషన్ నిర్మాణం

1.10 సమాచార హక్కు చట్టం కమీషన్ విధులు

1.11 కేంద్ర ప్రధాన సమాచార కమీషనర్లుగా పనిచేసినవారు

1.12 రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషన్ నిర్మాణం

1.13 సమాచార హక్కు చట్టం కమీషన్ నమూన పటము

1.14 ముగింపు

1.15 సారాంశము

1.16 ముఖ్య పదకోశం

1.17 స్వీయ మదింపు ప్రశ్నలు

1.18 ఉపయుక్త గ్రంథాలు

## 1.1 ఉపోద్ఘాతం (Introduction) :

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ గల దేశం మన భారత దేశం. పార్లమెంటరీ వ్యవస్థను అమలు చేస్తున్న దేశాలలో అగ్రగామి దేశంగా చెప్పవచ్చు. అంతేగాక ప్రపంచంలో అధిక జనాభా గల దేశం. ప్రజాస్వామ్య వ్యవస్థగా గుర్తింపు పొందిన దేశాలలో ప్రభుత్వము నుంచి ప్రజలకు, తిరిగి ప్రజల నుండి ప్రభుత్వానికి సమాచారం సులభంగా అందిన సందర్భంలో ప్రజాస్వామిక సమాజం పరిడమిల్లుతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలుగా గుర్తింపు పొందిన దేశాలు తమ తమ అవసరాలకు అనుగుణంగా సమాచారాన్ని చర్చల ద్వారా ఇచ్చి పుచ్చుకుంటారు.

ప్రభుత్వ పరిపాలనకు సంబంధించిన విషయాలను ప్రజలు తెలుసుకునే హక్కు ఉండాలి. ప్రజలు కోరిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో సంబంధిత అధికారులు ప్రజలకు తెలియజేయాలి. అనగా ప్రభుత్వానికి సంబంధించిన ఫైళ్ళు, డాక్యుమెంటరీలు, డాక్యుమెంట్లు, రిపోర్టులు, నిర్ణయాలు, మరియు ప్రభుత్వ పనితీరు మొదలగు అంశాలకు సంబంధించిన అన్ని విషయాలలో ప్రభుత్వం పారదర్శకతతో ప్రజలకు అందుబాటులో ఉంచాలి. తద్వారా పరిపాలనలో పారదర్శకతకు పెద్దపేట వేసినట్టు అవుతుంది. పాలనలో పారదర్శకత లేకపోతే అవినీతికి, ఆశ్రిత పక్షపాతానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ నిర్ణయాలు, ఆ నిర్ణయాలకు ప్రాతిపదిక అయినా సమాచారం మొదలగు అన్ని విషయాలు ప్రజలకు తెలియచేయవలసిన బాధ్యత కూడా ప్రభుత్వానికి ఉంది. బ్రిటిష్ వారి పరిపాలన కాలంలో మనదేశంలోకి వచ్చిన అధికార రహస్యాల చట్టం – 1923 (The Official Secretes Act – 1923) ప్రకారం భారతదేశపు ప్రజా అధికారులు సమాచారాలను వెల్లడించకుండా దాచే వీలు ఏర్పడింది. లంచగొండితనం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం తదితర అభియోగాల నుండి రాజకీయ నాయకులు తప్పించుకోవడానికి ఈ చట్టం చక్కని ఆయుధంగా పనిచేస్తుంది.

భారత రాజ్యాంగం పౌరులకు ఆరు రకాల ప్రాథమిక హక్కులను కల్పించింది. వాటిలో సమాచార హక్కును ప్రకరణ 19లో అంతర్గతంగా పొందుపరిచారు. భారత రాజ్యాంగం పౌరులకు ఆరు రకాల ప్రాథమిక హక్కులను కల్పించింది. వాటిలో ప్రకరణ 19లో సమాచార హక్కును అంతర్గతంగా పొందుపరిచారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ నిర్ణయాలు ఆ నిర్ణయాల ప్రాతిపదిక మీద సమాచారము తెలుసుకునే హక్కు ప్రజలకు, తెలియజేయవలసిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ వివరణ దృష్ట్యా ఆయా సందర్భాలలో పౌరులకు అందించవలసిన సమాచారం గురించి వేరువేరు చట్టాలు చట్టసభల ద్వారా అమలులోకి వచ్చాయి. భారతీయ సాక్ష్యాదార చట్టం 1872 లోని సెక్షన్ 70 నుండి 78 వరకు వ్యక్తులకు ప్రభుత్వ పత్రాలలోని విషయాలు అడిగి తెలుసుకునే హక్కు ఇవ్వబడింది.

ఈ విషయాలకు సంబంధించి సెక్షన్ 70 ప్రకారం ఏ వ్యక్తి అయిన సమాచారం అడిగిన సందర్భంలో ప్రభుత్వ అధికారులు పబ్లిక్ డాక్యుమెంట్లు ను అందజేయవలసిన అవసరం ఉందని తెలియజేసింది.

## 1.2 సమాచార హక్కు చట్టం యొక్క ఉద్దేశం :

పరిపాలనలో జవాబుదారీతనాన్ని, పారదర్శకతను, బాధ్యతాయుత విధానాన్ని నెలకొల్పాలనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని ఏర్పాటు చేశారు. 1983 నుండి అమలులో ఉన్న అధికార రహస్యాల చట్టం స్థానంలో దీనిని ఏర్పాటు చేశారు (1924 నుండి అమలు అయ్యింది). 1996లో జస్టిస్ పి బి సావంత్ నేతృత్వంలో మరియు జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ (National Institute of Rural Development Study Team) స్టడీ టీం వారు సమర్పించిన నివేదికల ఆధారంగా ముందుగా సమాచార స్వేచ్ఛ చట్టాన్ని రూపొందించారు. సమాచార స్వేచ్ఛ చట్టాన్ని 2003లో ఆమోదించి ప్రవేశపెట్టారు. సమాచార స్వేచ్ఛ చట్టంలో అనేక లోపాలు ఉన్నాయని విమర్శలు రావడంతో దాని స్థానంలో సమాచార హక్కు చట్టం (The Right to Information Act - 2005) ను ప్రవేశపెట్టారు. ప్రభుత్వ సాధారణ పరిపాలనకు సంబంధించి అన్ని విషయాలపై ప్రజానీకానికి సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదేనని ఈ చట్టం తెలియజేస్తుంది. సమాచారాన్ని ప్రజలు కోరటానికంటే ముందే ప్రజలకు తెలియజేయాలి. అది సాధ్యం కానీ సందర్భంలో ప్రజలు కోరిన వెంటనే తెలపాలి. సమాచారాన్ని కోరే వ్యక్తులు కారణం తెలపాల్సిన అవసరం లేదు. తమ చిరునామా, వివరాలు మాత్రమే తెలపాలి. దేనికోసం ఈ సమాచారాన్ని కోరుతున్నారనే విషయం తెలుపవలసిన అవసరం లేదు.

## 1.3 జవాబుదారీతనం :

ఆధునిక కాలంలో పరిపాలన వ్యవస్థలో ఏర్పడిన అత్యంత ముఖ్యమైన అంశం జవాబుదారీతనం. ప్రభుత్వ పరిపాలనలో ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వానికి రాజ్యాంగం పరిమితమైన అధికారాలను అప్పగిస్తుంది. ప్రభుత్వంలో శాసన మరియు కార్యనిర్వాహకశాఖ సభ్యులు అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా రాజ్యాంగ పరిధికి మరియు చట్టపరిధికి లోబడి పని చేస్తూ ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలి.
జవాబుదారీతనం రెండు రకాలు. అవి :

1. అంతర్గతమైనది
2. బహిర్గతమైనది

**అంతర్గతమైనది :**

ఒక శాఖలో అంతర్గతంగా తమపై అధికారులకు తమ పనిని గురించి అందించే నివేదికలు, రహస్య నివేదికలు, వార్షిక నివేదికలు క్రమశిక్షణ చర్యలు అదేవిధంగా పై అధికారులు ఆదేశాలను తన క్రింది అధికారులకు తెలియజేస్తూ నిర్వహించే బాధ్యత.

**బహిర్గతమైనది :**

ప్రభుత్వంలోని ఒక శాఖ మరో శాఖకు, పత్రికలకు, ప్రజలకు, మీడియాకు బాధ్యత వహిస్తూ తమ పని

విధానాన్ని గురించి తెలుపుతూ అందులో అంశాలకు బాధ్యత వహించడాన్ని బహిర్గత జవాబుదారీతనం అంటారు.

పరిపాలనలో జవాబుదారీతనం యొక్క ఆవశ్యకత రాజ్యాంగం మరియు పరిపాలన లక్ష్యాలకు కట్టుబడి ఉండడం ద్వారా పరిపాలనలో పారదర్శకతను పెంపొందింప చేయవచ్చు. ప్రభుత్వ ఉద్యోగులు వ్యక్తిగతంగా మరియు సమిష్టిగా బాధ్యత వహించడం ద్వారా అధికార దుర్వినియోగం అరికట్టబడుతుంది. పాలనలో జవాబుదారీతనాన్ని పెంచడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగులలో బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం, అవినీతిని అరికట్టవచ్చు. ప్రభుత్వ అధికారులలో జవాబుదారీతనం సమిష్టి తత్వాన్ని, పెంపొందింప చేస్తుంది. ఉద్యోగస్తులు తమ పని విధానాన్ని మెరుగుపరుచుకోవడం ద్వారా ప్రజలకు మేలైన సేవలను పారదర్శకంగా అందించగలుగుతారు.

## 1.4 నిర్వచనాలు(Definitions) :

శాసన మరియు కార్యనిర్వాహకశాఖ సభ్యులు అధికార దుర్వినియోగానికి పాల్పడితే వారికి ప్రజలచే సంక్రమించిన అధికారం దుర్వినియోగం అయ్యే ప్రమాదము ఉన్నది – **లార్డ్ ఆక్టన్.**

ఒక ప్రభుత్వాధికారిని తన పాలనాచర్యలకు బాధ్యులను చేస్తూ శాసనపరంగా, రాజ్యాంగపరంగా, పాలనపరంగా, న్యాయపరంగా ఏర్పాటు చేసిన నియమ నిబంధనల సమూహాన్ని జవాబుదారీతనం అంటారు. – **ఎల్. డి వైట్.**

## 1.5 సమాచార హక్కు చట్టం మినహాయింపులు :

సమాచార హక్కు చట్టానికి కొన్ని మినహాయింపులు ఉన్నాయి. ఈ క్రింది అంశాలకు సంబంధించిన సమాచారాన్ని బహిరంగపరచమని కోరడానికి ప్రజలకు అవకాశం లేదు. అవి :

1. భారతదేశ సార్వభౌమత్వానికి, సమగ్రతకు భంగం కలిగించే అంశాలు
2. దేశ ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన అంశాలు
3. దేశ రక్షణకు సంబంధించిన అంశాలు, విదేశీ సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉన్న అంశాలు మరియు విదేశాలతో కుదుర్చుకున్న రక్షణ ఒప్పందం, గూడచారి సంస్థలు అందించే సమాచారం
4. కోర్టు ధిక్కారానికి సంబంధించిన సమాచారాలు
5. పార్లమెంటు సభా హక్కులను భంగపరిచే అంశాలు
6. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతికి ఇచ్చే సలహాలు
7. రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ కు ఇచ్చే సలహాలు
8. శాంతిభద్రతలకు సంబంధించి, రక్షణకు సంబంధించి క్యాబినెట్ చర్చలు మరియు తీసుకునే నిర్ణయాలు
9. ఇంటిలిజెన్స్ బ్యూరో, పారా మిలటరీ మరియు సైనిక వ్యవహారాలు

10. న్యాయ విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన అంశాలు
11. సమాచార వనరు అయిన వ్యక్తికి ముప్పు తెచ్చే అంశాలు
12. న్యాయ విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన అంశాలు

మొదలగు వాటిపైసమాచారం కోరే హక్కు ఉండదు.

## 1.6 రాజ్యాంగబద్ధ సంస్థలు సమాచార హక్కు చట్టం పరిధిలోకి వస్తాయా? :

సుభాష్ అగర్వాల్ VS సుప్రీంకోర్టు రిజిస్ట్రీ మధ్య జరిగిన వ్యాజ్యంలో ఢిల్లీ హైకోర్టు తీర్పునిస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు ఇతర న్యాయమూర్తులు సమాచార హక్కు చట్టం పరిధికిందకు వస్తారని తీర్పునివ్వడం జరిగింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఆస్తులను వెల్లడించే సందర్భంలో వివాదాన్ని ఆధారం చేసుకుని ఢిల్లీ హైకోర్టు ఈ తీర్పును ఇవ్వడం జరిగింది. 2014 సాధారణ ఎన్నికల సందర్భంగా సమాచార హక్కు చట్టం కమిషన్ లోని న్యాయ విభాగం తీర్పునిస్తూ రాజకీయ పార్టీలు కూడా సమాచార హక్కు చట్టం పరిధిలోకి వస్తాయని పేర్కొన్నది. రాజకీయ పార్టీలు ప్రభుత్వము నుండి అనేక రకాలుగా పన్ను రాయితీలను పొందుతున్నందున అవి సమాచార హక్కు చట్ట పరధి క్రిందకు వస్తాయని కమిషన్ తన తీర్పులో పేర్కొన్నది.

## 1.7 సమాచార హక్కు చట్టం 2005 :

2003 వ సంవత్సరములో ప్రవేశపెట్టిన సమాచార స్వేచ్ఛ చట్టంలో అనేక లోపాలు ఉన్నాయనే కారణంతో దాని స్థానంలో పార్లమెంటు సమాచార హక్కు చట్టం – 2005ను రూపొందించింది. అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (యూపీఏ) ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందించింది. 2005 జూన్ 15వ తేదీన రాష్ట్రపతి ఈ బిల్లుపై సంతకం చేశారు. దానితో ఈ చట్టం 2005 అక్టోబర్ 12వ తేదీ నుండి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చింది. ఈ చట్టం ప్రధాన ఉద్దేశం పాలనలో పారదర్శకతను సాధించడం. ఈ చట్టాన్ని కేంద్ర సిబ్బంది శిక్షణా వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది. (సివిల్ సర్వీసెస్ పరీక్షలో అడిగిన ప్రశ్న).

## 1.8 చట్టంలోని ముఖ్య అంశాలు :

సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రతి శాఖలో ఒక ప్రజా సమాచార అధికారిని నియమిస్తారు. ప్రజలు కోరిన సమాచారాన్ని నిర్ణీత గడువులోగా అందించే బాధ్యత ఈ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ దే. సాధారణ సమాచారం అయితే కోరిన సమాచారాన్ని 30 రోజుల లోపల, గరిష్టంగా 45 రోజుల లోగా సంబంధిత అధికారి తెలియజేయాలి. సమాచారాన్ని ఇవ్వకుండా నిరాకరిస్తే అందుకు గల కారణాలు తెలపాలి. ఒక వ్యక్తి ప్రాణం మరియు స్వేచ్ఛకు సంబంధించిన సమాచారం అయితే 48 గంటలలోగా సమాచారం ఇవ్వాలి. అందుకు నామమాత్ర రుసుము వసూలు చేస్తారు. సమాచారం తెలుపని సందర్భంలో జిల్లా అధికారికి, ఇక్కడ కూడా తెలపని ఎడల రాష్ట్రస్థాయిలో అప్పీలు చేయవచ్చు. నిబంధనల ప్రకారం ప్రజలకు సమాచారాన్ని అందించడంలో అధికారులు విఫలమైతే వారిపై వచ్చే ఫిర్యాదులను సమాచార కమిషన్లు విచారిస్తాయి. చట్టం నిర్దేశించిన మేరకు సమాచారం అందించని అధికారులకు

నిర్ణీత గడువు 90 రోజులు ముగిసిన తర్వాత, బాధ్యులైన అధికారులకు రూ.250 నుండి గరిష్ఠంగా 25 వేల రూపాయల వరకు జరిమానాలతో పాటు కారాగార శిక్ష కూడా విధించవచ్చు. జిల్లా స్థాయిలో సహాయక సమాచార అధికారులను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది. క్షేత్రస్థాయిలో ప్రతి శాఖ సమాచారాన్ని అందించే అధికారిని నియమిస్తుంది. గ్రామస్థాయిలో ఎలాంటి రుసుము లేదు. మండల స్థాయిలో రూ. ఐదు రూపాయలను, జిల్లా నుండి పై స్థాయిలో పది రూపాయలను దరఖాస్తుదారులు రుసుముగా చెల్లించాలి.

ఈ క్రింది సందర్భాలను అనుసరించి సమాచారాన్ని ఇచ్చే వ్యక్తిపై చర్య తీసుకోవచ్చు.

a. నిర్ణీత కాలంలో సమాచారాన్ని ఇవ్వని ఎడల సమాచారాన్ని ఇవ్వనిచో దానికి గల కారణం తెలపనప్పుడు

b. సమాచారం లభించే చిరునామా తెలుపని సందర్భంలో ఏ అధికారిని సంప్రదించి ఏ అధికారికి ఫిర్యాదు చేయాలో, సంబంధిత అధికారి చిరునామా తెలుపని సందర్భంలో చర్య తీసుకోవచ్చు.

## 1.9 సమాచార హక్కు చట్టం కమిషన్ నిర్మాణం :

కమిషన్ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉన్నది. కేంద్ర ప్రభుత్వం ఒక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా కేంద్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ మరియు పది మందికి మించకుండా సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమిస్తుంది. మొదటి షెడ్యూల్లో సూచించిన ప్రకారం వీరి చేత భారత రాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ఈ కమిషన్ లోని సభ్యులు వివిధ రంగాలలో ముఖ్యంగా న్యాయ శాస్త్రం, శాస్త్ర, సాంకేతిక రంగాలు, సామాజిక సేవ, పత్రికారంగం, పరిపాలన, మాస్ కమ్యూనికేషన్ వంటి వాటిలో నిష్ణాతులై ఉండాలి. పార్లమెంటు సభ్యులు మరియు రాష్ట్ర శాసనసభ సభ్యులను కమీషనర్లుగా నియమించరాదు.

కేంద్ర సమాచార హక్కు చట్టం ప్రకారం కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో కమిషన్లు ఉంటాయి. కేంద్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ మరియు పదిమందికి మించకుండా ఇతర కమిషనర్లను కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది. వీరందరిని ప్రధానమంత్రి అధ్యక్షుడిగా లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మరియు ప్రధానమంత్రి సూచించిన సీనియర్ కేంద్ర మంత్రి సభ్యులుగా గల కమిటీ సలహా, సూచనల మేరకు రాష్ట్రపతి నియమిస్తారు. వీరి పదవీకాలం ఐదు సంవత్సరాలు. పదవీ విరమణ వయసు 65 సంవత్సరాలు. ఏది ముందు అయితే దానిని పరిగణలోకి తీసుకుంటారు. సమాచార హక్కు చట్టం చీఫ్ కమిషనర్ పునః నియామకానికి అర్హుడు కాదు. అయితే ఇతర కమిషనర్లను మాత్రం చీఫ్ కమిషనర్ గా నియమించవచ్చు. వీరిని తొలగించే అధికారం రాష్ట్రపతికి ఉంది. అవినీతి, అసమర్థత, దివాలా తీయడం మొదలగు కారణాలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి చేత విచారణ చేయించి వారి సలహా మేరకు రాష్ట్రపతి వీరిని తొలగిస్తారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ సభ్యులను తొలగించే పద్ధతులలోనే రాష్ట్రపతి వీరిని తొలగించవచ్చు. చీఫ్ కమిషనర్, ఇతర కమిషనర్లు తమ రాజీనామాలను రాష్ట్రపతికి మాత్రమే ఇవ్వాలి. కేంద్ర ప్రధాన సమాచార కమిషనర్ కు ప్రతినెల 2 లక్షల 50 వేల రూపాయలు, ఇతర కమిషనర్లకు నెలకు రెండు లక్షల 25 వేల రూపాయలు జీతభత్యం చెల్లిస్తారు. వీరి జీతభత్యాలు కేంద్ర ఎన్నికల కమిషనర్ తో సమానంగా చెల్లిస్తారు. వీరు పదవిలో ఉండగా జీతభత్యాలను తగ్గించడానికి వీలు లేదు.

## 1.10 సమాచార హక్కు చట్టం కమిషన్ విధులు :

కేంద్ర సమాచార కమిషనర్ కు ఈ క్రింది అధికార విధులు ఉంటాయి.

a. పౌరుల నుంచి విజ్ఞాపనలను, ఫిర్యాదులను తీసుకుని వాటిని సంబంధిత శాఖలకు తెలియజేసి సమాచారాన్ని తెలియజేసే విధంగా చర్యలు తీసుకుంటుంది.

b. వివిధ శాఖలు ప్రజా సమాచార అధికారిని నియమించేటట్లుగా చర్యలు తీసుకుంటుంది.

c. సమాచారం ఇవ్వకుండా నిరాకరించిన అధికారి లేదా సంబంధిత శాఖపై చర్యలకు సిఫారసు చేస్తుంది.

d. సంబంధిత శాఖ ఇచ్చిన సమాచారం అసంపూర్తిగా ఉన్న, తప్పుదోవ పట్టించే విధంగా ఉన్న వాటిపైన చర్యలు తీసుకుంటుంది.

e. విచారణ సమయంలో ఈ కమిషన్ కు సివిల్ కోర్టుకు ఉన్న అధికారాలు ఉంటాయి. అనగా సంబంధిత అధికారిని విచారణకు హాజరు కమ్మని, వివిధ రికార్డులను తనిఖీ చేయడానికి, అఫిడవిట్లు స్వీకరించడం మొదలగు అధికారాలు ఉంటాయి.

f. కమిషన్ ఇచ్చిన ఆదేశాలను వివిధ శాఖలు ఏ విధంగా అమలు చేసాయో తెలుసుకోవడానికి ఆయా శాఖల నుండి అమలు చేసిన నివేదికలను కోరుతుంది.

g. సమాచార హక్కుకు సంబంధించి, సమాచార వర్గీకరణకు సంబంధించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుంది.

h. కమిషన్ తన వార్షిక నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తుంది. ఆ నివేదికను పార్లమెంటు పరిశీలనకు ఉంచుతారు.

## 1.11 ఇంతవరకు కేంద్ర ప్రధాన సమాచార కమిషనర్లుగా పనిచేసినవారు :

| | | |
|---|---|---|
| 1. | వజహత్ హబీబుల్లా | 26-10-2005 to 19-09-2010 |
| 2. | ఏ ఎన్ తివారి | 30-09-2010 to 18-12-2010 |
| 3. | సత్యానంద మిశ్రా | 19-12-2010 to 04-09-2013 |
| 4. | శ్రీమతి దీపక్ సందు | 05-09-2013 to 18-12-2013 |
| 5. | శ్రీమతి సుష్మా సింగ్ | 19-12-2013 to 21-05-2014 |
| 6. | రాజీవ్ మాధుర్ | 22-05-2014 to 22-08-2014 |
| 7. | విజయ్ శర్మ | 10-06-2015 to 01-12-2015 |
| 8. | రాధాకృష్ణ మాధుర్ | 04-01-2016 to 24-11-2018 |
| 9. | సుధీర్ భార్గవ | 01-12-2019 to 11-01-2020 |
| 10. | విమల్ జల్కా | 06-03-2020 to 26-08-2020 |
| 11. | వై కే సిన్హా | 07-11-2020 to 03-10-2023 |

12. హీరాలాల్ సమారియ 07-11-2023 to ప్రస్తుతం కొనసాగుతున్నారు

## 1.12 రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్ నిర్మాణం :

సమాచార హక్కు చట్టం - 2005 కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో కమిషన్ల ఏర్పాటుకు నిబంధనలను పొందుపరిచింది. ఆ చట్టం మేరకే రాష్ట్రాలలో కూడా సమాచార హక్కు చట్టం కమిషన్లు ఏర్పాటు చేశారు. కేంద్ర సమాచార హక్కు చట్టం ప్రకారం రాష్ట్రస్థాయిలో కూడా చట్టబద్ధమైన కమిషన్ ఉంటుంది. రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్ లో ఒక ప్రధాన సమాచార కమిషనర్, పదిమందికి మించకుండా ఇతర కమిషనర్లు ఉంటారు. వీరందరినీ ముఖ్యమంత్రి అధ్యక్షతన శాసనసభ ప్రతిపక్ష నాయకుడు మరియు ముఖ్యమంత్రి సూచించిన ఒక క్యాబినెట్ మంత్రితో ఒక సలహా కమిటీ సూచన మేరకు గవర్నర్ నియమిస్తాడు. ఈ కమిషన్ లో నియమించబడే సభ్యులు వివిధ రంగాలలో ముఖ్యంగా న్యాయశాస్త్రం, శాస్త్ర, సాంకేతిక రంగాలు, సామాజిక సేవ, పత్రిక రంగం, పరిపాలన, మాస్ మీడియాలో నిష్ణాతులై ఉంటారు. పార్లమెంటు మరియు రాష్ట్ర శాసనసభ సభ్యులను కమిషనర్లుగా నియమించరాదు. వీరి పదవి కాలం 5 సంవత్సరాలు. పదవీ విరమణ వయసు 65 సంవత్సరాలు. ఏది ముందు అయితే అది పరిగణలోకి తీసుకుంటారు. చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ పునః నియమకానికి అర్హుడు కాదు. అయితే ఇతర కమిషనర్లను మాత్రం చీఫ్ కమిషనర్ గా నియమించవచ్చు. కానీ మొత్తం పదవి కాలం ఐదు సంవత్సరాలు మించరాదు. వీరిని తొలగించే అధికారం గవర్నర్ కు ఉంటుంది. అవినీతి, అసమర్థత, దివాలా తీయడం మొదలగు కారణాలపైన సుప్రీంకోర్టు న్యాయమూర్తి చేత విచారణ చేయించాలి. వారి సలహా మేరకు గవర్నర్ వీరిని తొలగిస్తారు. చీఫ్ కమిషనర్, ఇతర కమిషనర్లు తమ రాజీనామాలను గవర్నర్ కు మాత్రమే ఇవ్వాలి. వీరి జీతభత్యాలు రాష్ట్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ కు సమానంగా చెల్లిస్తారు. వీరు పదవిలో ఉండగా జీతభత్యాలను తగ్గించడానికి వీలు లేదు.

## 1.13 ప్రస్తుతం రాష్ట్ర సమాచార ప్రధాన కమిషనర్ :

R.మహబూబ్ భాషా 14-11-2022 ప్రస్తుతం కొనసాగుతున్నారు

Note : రాష్ట్ర సమాచార అధికార విధులు కేంద్ర సమాచార కమిషన్ విధులను పోలి ఉంటాయి.

## 1.14 ముగింపు (Conclusion) :

మన భారతదేశంలో అమలవుతున్న చట్టాలలో ప్రముఖమైనది సమాచార హక్కు చట్టం. దీనిద్వారా ప్రజలు అనేకమైన విజయాలను సాధించారు. ఈ చట్టంఈ చట్టం వచ్చిన తర్వాత ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకతకు పెద్ద పీట వేసినట్లయినది. అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించడానికి ఈ చట్టం ఇతోధికంగా సహాయపడుతుంది. సమాచార హక్కు చట్టం ద్వారా మన భారతదేశం పరిపాలనలో విప్లవాత్మకమైన పారదర్శకత వెలుగులోకి వచ్చిందని చెప్పవచ్చు. దీనితో బంధుప్రీతి, ఆశ్రితపక్షపాతం మొదలైన సామాజికక రుగ్మతల నుండి మనం బయటపడడానికి అవకాశం ఏర్పడింది. అభివృద్ధి చెందుతున్న దేశంగా ఉన్న మన భారత దేశం రాబోయే రోజులలో అభివృద్ధి చెందిన దేశంగా రూపాంతరం చెందటానికి సమాచార హక్కు చట్టం ఇతోధికంగా సహాయపడుతుంది అనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.


ORGANISATIONAL CHART
Chief Information Commissioner
Information Commissioner (10)
Secretary
Additional Secretary
Registrar (Consultant)
JS (Admn)
JS (Law)
JS (M&R)
JS (P&B)
Admn/Establ
DS(Admn)
SO(Admn)
Legal & TA Cell
DS(Law)
SO(Legal)
M & R Section
SO(M&R)
GA Accounts
DS(GA)
ASO(GA),DDO
Plg & Budget
Central Registry , Record room & Deputy Registrars
DR(CR-I)
DR(CR-II)
DR(Registry)
RTI Cell
RTI Cell Incharge
Abbreviations -> M & R – Monitoring and Reporting, GA - General Administration,
P & B – Planning and Budget, DDO – Drawing and Disbursing officer

## 1.15 సారాంశము :

ప్రజాస్వామ్య వ్యవస్థ గుర్తింపు పొందిన దేశాలలో ప్రభుత్వము నుంచి ప్రజలకు, తిరిగి ప్రజల నుండి ప్రభుత్వానికి సమాచారం సులభంగా అందిన సందర్భంలో ప్రజాస్వామిక సమాజం ఏర్పడుతుంది. ప్రభుత్వ పరిపాలనకు సంబంధించిన విషయాలను ప్రజలు తెలుసుకునే హక్కు ఉండాలి. ప్రజలు కోరిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో సంబంధిత అధికారులు ప్రజలకు తెలియజేయాలి. పాలనలో పారదర్శకత లేకపోతే అవినీతికి, ఆశ్రిత పక్షపాతానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. బ్రిటిష్ వారి పరిపాలన కాలంలో మనదేశంలోకి వచ్చిన అధికార రహస్యాల చట్టం – 1923 (The Official Secretes Act – 1923) ప్రకారం భారతదేశపు ప్రజా అధికారులు సమాచారాలను వెల్లడించకుండా దాచే వీలు ఏర్పడింది. భారత రాజ్యాంగం పౌరులకు ఆరు రకాల ప్రాథమిక హక్కులను కల్పించింది. వాటిలో ప్రకరణ 19లో సమాచార హక్కును అంతర్గతంగా పొందుపరిచారు.

ఆధునిక కాలంలో పరిపాలన వ్యవస్థలో ఏర్పడిన అత్యంత ముఖ్యమైన అంశం జవాబుదారీతనం. ప్రభుత్వ పరిపాలనలో ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వానికి రాజ్యాంగం పరిమితమైన అధికారాలను అప్పగిస్తుంది. ప్రభుత్వంలో శాసన మరియు కార్యనిర్వాహకశాఖ సభ్యులు అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా రాజ్యాంగ పరిధికి మరియు చట్టపరిధికి లోబడి పని చేస్తూ ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలి.

పరిపాలనలో జవాబుదారీతనం యొక్క ఆవశ్యకత రాజ్యాంగం మరియు పరిపాలన లక్ష్యాలకు కట్టుబడి ఉండడం ద్వారా పరిపాలనలో పారదర్శకతను పెంపొందింప చేయవచ్చు. ప్రభుత్వ ఉద్యోగులు వ్యక్తిగతంగా మరియు సమిష్టిగా బాధ్యత వహించడం ద్వారా అధికార దుర్వినియోగం అరికట్టబడుతుంది. ఉద్యోగస్తులు తమ పని విధానాన్ని మెరుగుపరుచుకోవడం ద్వారా ప్రజలకు మేలైన సేవలను పారదర్శకంగా అందించగలుగుతారు.

పరిపాలనలో జవాబుదారీతనాన్ని, పారదర్శకతను, బాధ్యతాయుత విధానాన్ని నెలకొల్పాలనే ఉద్దేశంతో ఈ సమాచార హక్కు చట్టాన్ని రూపొందించడం జరిగింది. ప్రభుత్వ సాధారణ పరిపాలనకు సంబంధించి అన్ని విషయాలపై ప్రజానీకానికి సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదేనని ఈ చట్టం తెలియజేస్తుంది. సమాచారాన్ని ప్రజలు కోరటానికంటే ముందే ప్రజలకు తెలియజేయాలి.

సమాచార హక్కు చట్టానికి కొన్ని మినహాయింపులు ఉన్నాయి. ఈ క్రింది అంశాలకు సంబంధించిన సమాచారాన్ని బహిరంగపరచమని కోరడానికి ప్రజలకు అవకాశం లేదు.

అవి :

1. భారతదేశ సార్వభౌమత్వానికి సమగ్రతకు భంగం కలిగించే అంశాలు,
2. దేశ ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన అంశాలు
3. సమాచార వనరు అయిన వ్యక్తికి ముప్పు తెచ్చే అంశాలు మొదలగు వాటిపై సమాచారం కోరే హక్కు ఉండదు.

2003 వ సంవత్సరములో ప్రవేశపెట్టిన సమాచార స్వేచ్ఛ చట్టంలో అనేక లోపాలు ఉన్నాయనే కారణంతో దాని స్థానంలో పార్లమెంటు సమాచార హక్కు చట్టం – 2005ను రూపొందించింది. అప్పుడు కేంద్రంలో అధికారంలో

ఉన్న మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (యూపీఏ) ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందించింది. 2005 జూన్ 15వ తేదీన రాష్ట్రపతి ఈ బిల్లుపై సంతకం చేశారు. దానితో ఈ చట్టం 2005 అక్టోబర్ 12 వ తేదీ నుండి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చింది. ఈ చట్టం ప్రధాన ఉద్దేశం పాలనలో పారదర్శకతను సాధించడం. ఈ చట్టాన్ని కేంద్ర సిబ్బంది మరియు శిక్షణా వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది.

కమిషన్ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉన్నది. కేంద్ర ప్రభుత్వం ఒక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా కేంద్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ మరియు పది మందికి మించకుండా సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమిస్తుంది. వీరందరిని ప్రధానమంత్రి అధ్యక్షుడిగా లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మరియు ప్రధానమంత్రి సూచించిన సీనియర్ కేంద్ర మంత్రి సభ్యులుగా గల కమిటీ సలహా, సూచనల మేరకు రాష్ట్రపతి నియమిస్తారు. వీరి పదవీకాలం ఐదు సంవత్సరాలు లేదా 65 సంవత్సరాలు వయస్సు ఏది ముందుగా పూర్తీ అయితే అది.

కేంద్ర సమాచార కమిషనర్ కు ఈ క్రింది అధికార విధులు ఉంటాయి :

a. పౌరుల నుంచి విజ్ఞాపనలను, ఫిర్యాదులను తీసుకుని వాటిని సంబంధిత శాఖలకు పంపి సమాచారాన్ని పౌరులకు తెలియజేసే విధంగా చర్యలు తీసుకుంటుంది.

b. కమిషన్ తన వార్షిక నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తుంది. ఆ నివేదికను పార్లమెంటు పరిశీలనకు ఉంచుతారు.

## 1.16 ముఖ్య పదకోశం :

**సమాచారం :**

తెలిసిన విషయాన్ని తెలియని వారికి తెలియజేయడాన్ని లేదా జరిగిన సంఘటనకు సంబందించిన వివరాలను ఇచ్చి పుచ్చుకోవడమే సమాచారం.

**జవాబుదారీతనం :**

ఒక నిర్దిష్టమైన పనితీరుకు ఉదాహరణ / ఒక విభాగం లేదా వ్యక్తి బాధ్యత వహించి నిర్వర్తించే పని మరియు దాని అమలుకు బాధ్యత వహించడాన్ని జవాబుదారీతనం అంటారు.

**పారదర్శకత :**

ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల వారు తమ తమ విభాగాలు నిర్వహించే కార్యకలాపాలను నిష్పక్షపాతంగా, బహిరంగంగా వెల్లడిస్తూ, ప్రజలకు ఆయా సంస్థల సమాచారాన్ని అందుబాటులో ఉంచడాన్ని పారదర్శకత అంటారు.

**సమాచార హక్కు చట్టం:**

అక్టోబర్ 12వ తేదీ 2005 నుండి ఈ చట్టం అమలులోకి వచ్చింది. పరిపాలనలో పారదర్శకతను, జవాబు దారీతనాన్ని పెంపొందింపచేయడానికి యూపీఏ ప్రభుత్వం పార్లమెంటు చట్టం ద్వారా తీసుకు వచ్చినది.

**ప్రజాస్వామ్యం :**

"ప్రజల యొక్క, ప్రజల చేత, ప్రజల కొరకు పరిపాలించబడే ప్రభుత్వమే ప్రజాస్వామ్యం" – అబ్రహం లింకన్. ప్రపంచంలో రాజరికం, నియంత, కమ్యూనిస్ట్, కులీన పాలన, అల్పజనా పాలన, మరియు ప్రజాస్వామ్యం వంటి వివిధ రకాల ప్రభుత్వాలు ఉన్నాయి. అరిస్టాటిల్ ప్రజాస్వామ్యాన్ని "వికృత రూప ప్రభుత్వం" అన్నాడు.

**రాజ్యాంగబద్ధ సంస్థలు :**

మన భారతదేశంలో భారత రాజ్యాంగం ప్రస్తావించిన ప్రకరణల ద్వారా ఏర్పాటైన సంస్థలనే రాజ్యాంగబద్ధ సంస్థలు అంటారు.

ఉదా : ఎన్నికల కమిషన్, ఆర్థిక సంఘం, కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్, అటార్నీ జనరల్, జాతీయ ఎస్సీ కమిషన్, జాతీయ ఎస్టీ కమిషన్, జాతీయ బీసీ కమిషన్, స్పెషల్ ఆఫీసర్ ఫర్ లింగ్విస్టిక్ మైనారిటీస్ మొదలగునవి.

**శాసన శాఖ :**

శాసనశాఖ, కార్యనిర్వాహక శాఖ మరియు న్యాయ శాఖలతో కూడిన పరిపాలన వ్యవస్థ గల దేశం మన భారతదేశం.

శాసనసభ ప్రజల యొక్క, ప్రజల చేత, ప్రజల కొరకు ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల సముదాయం. కేంద్రంలో లోక్–సభ మరియు రాజ్యసభ, రాష్ట్రములో శాసనసభ మరియు శాసనమండలి సభ్యులతో కూడిన అత్యున్నత విభాగాన్ని శాసనశాఖ అంటారు. చట్టాలను రూపొందించడం, ప్రభుత్వ విధానాల రూపకల్పన శాసన శాఖ ముఖ్య విధి.

**కార్యనిర్వాహక శాఖ :**

కేంద్ర – రాష్ట్రాలలో పరిపాలనలో రెండవ అత్యంత ప్రాధాన్యత గల విభాగం. అభివృద్ధి – సంక్షేమ పథకాలు రూపకల్పన మరియు అమలులో కీలక పాత్ర పోషించే విభాగాన్ని కార్యనిర్వాహక శాఖ అంటారు.

**గెజిట్ నోటిఫికేషన్ :**

ప్రభుత్వం తాను రూపొందించిన చట్టాన్ని అధికార ఉత్తర్వుల ద్వారా బహిరంగపరిచే ప్రక్రియనే గెజిట్ నోటిఫికేషన్ అంటారు.

## 1.17 స్వీయ మదింపు ప్రశ్నలు :

1. సమాచార హక్కు చట్టం అంటే ఏమిటి? చట్టం యొక్క ఆవశ్యకతను వివరింపుము?
2. కేంద్ర సమాచార హక్కు చట్టం నిర్మాణం మరియు అధికారాలను గూర్చి వివరించుము?
3. రాష్ట్ర సమాచార కమీషన్ గూర్చి క్లుప్తంగా వ్రాయుము.
4. సమాచార హక్కు చట్టం అధికార విధులను గూర్చి వివరించుము?

## 1.18 ఉపయుక్త గ్రంథాలు:


1. The Right To Information Act, 2005 by Pritha Dave Publisher: Snow White Publication
2. Commentary on the Right to Information Act by J N Barowalia Publisher: Lexis Nexis,
3. Right To Information Act 2005 by Dr Jyoti Ratan, Publisher Bharat Law House Pvt Ltd
4. Right To Information by B.M.W Agrawal, Published by Publications Division, Government of India.
5. https://cic.gov.in


**డా. కె. జోసెఫ్ స్టీఫెన్**

# పాఠం – 2

# జాతీయ మానవ హక్కుల కమిషన్

# (National Commission for Human Rights)

## లక్ష్యం :

ఈ పాఠం అధ్యయనం చేసిన తర్వాత విద్యార్థి

- హక్కులు వాటి రకాలు గురించి తెలుసుకుంటారు.
- మానవ హక్కుల అంటే ఏమిటి? ఐక్యరాజ్యసమితి తీసుకువచ్చిన అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటన గురించి అవగాహన చేసుకుంటారు.
- హక్కులతో పాటు మానవ హక్కుల ప్రాధాన్యతను గురించి సవివరంగా తెలుసుకుంటారు.
- మానవ హక్కుల స్వభావం మరియు పరిధిని సమగ్రంగా అవగాహన చేసుకుంటారు.

## పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :

2.1 మానవ హక్కులు అర్థం

2.2 మానవ హక్కులు అర్థ వివరణ

2.3 హక్కులు – రకాలు

2.3.1 సహజ హక్కులు (Natural Rights)

2.3.2 నైతిక హక్కులు (Moral Rights)

2.3.3 చట్టబద్ధహక్కులు (Legal Rights)

2.3.3.1 పౌర హక్కులు (Civil Rights)

2.3.3.2 ఆర్థిక హక్కులు (Economic Rights)

2.3.3.3 రాజకీయ హక్కులు (Political Rights)

2.4 మానవ హక్కుల ఆవిర్భావం

2.5 హక్కులకు సంబంధించిన ప్రకటనలు మరియు తీర్మానాలు

2.6 ఐక్యరాజ్యసమితి చార్టర్ హక్కులు – జూన్ 26, 1945

2.7 మానవ హక్కులు

2.8 మానవ హక్కుల అర్థ వివరణ

2.9 మానవహక్కులు స్వభావం

2.10 వియన్నా మానవ హక్కుల సమావేశం 1993

2.11 మానవ హక్కుల కమిషన్ నిర్మాణం

2.12 మానవ హక్కుల కమిషన్ అర్హతలు

2.13 మానవ హక్కుల కమిషన్ విధులు

2.14 మానవ హక్కులు కమిషన్ ముఖ్య విధులు అధికారాలు

2.15 కమిషన్ పనిచేసే విధానం

2.16 కమిషన్ పరిధిలోనికి రాని అంశాలు

2.17 కమిషన్ దృష్టికి వచ్చిన ఫిర్యాదులు

2.18 జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్లు

2.19 జాతీయ మానవహక్కుల కమిషన్ కు అందించిన బాధ్యతలు

2.20 రాష్ట్ర మానవ హక్కుల కమిషన్

2.21 రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ మరియు సభ్యుల అర్హతలు

2.22 ముగింపు

2.23 సారాంశము

2.24 ముఖ్య పదకోశం

2.25 స్వీయ మదింపు ప్రశ్నలు

2.26 ఉపయుక్త గ్రంథాలు

## 2.1 మానవ హక్కులు అర్థం :

మానవ ప్రగతికి, వికాసానికి దోహదం చేసే పరిస్థితులే మానవ హక్కులు. జాతి, కుల, మత, లింగ మరియు ప్రాంత భేదాలు లేకుండా కేవలం మానవుడు అనే ప్రాతిపదిక పైన వ్యక్తి ఔన్నత్యాన్ని పెంపొందించడానికి అవసరమైన కనీస పరిస్థితులని మానవ హక్కులు అంటారు. ఆధునిక ప్రజాస్వామ్య ప్రభుత్వాలలో హక్కుల గుర్తింపు, పరిరక్షణ మరియు అమలు అనేవి అత్యంత ముఖ్యమైన అంశాలుగా పరిగణిస్తారు. ఒక రాజ్య / ప్రభుత్వం యొక్క గొప్పతనం అది ప్రజలకు కల్పించి అమలు చేసిన హక్కులను బట్టి నిర్ణయించవచ్చు అని ప్రముఖ రాజనీతి శాస్త్రజ్ఞుడు హెచ్ జె లాస్కీ పేర్కొన్నారు.

## 2.2 మానవ హక్కులు అర్థ వివరణ :

వ్యక్తి సంపూర్ణ వికాసానికి అవసరమైన పరిస్థితులే హక్కులు. వ్యక్తులచే కోరబడి, సమాజం చేత ఆమోదించబడి, ప్రభుత్వం చేత గుర్తించబడి, న్యాయస్థానాల ద్వారా అమలయ్యే పరిస్థితులు మరియు డిమాండ్లను హక్కులుగా పేర్కొనవచ్చు. హక్కులకు మూలం సమాజం. సమాజం బయట హక్కులకు విలువ ఉండదు. హక్కులు ఒక దేశ సామాజిక, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితులు బట్టి మారుతూ ఉంటాయి. హక్కులు నిరపేక్షమైనవి కావు. ప్రతి హక్కు పైన కొన్ని హేతుబద్ధమైన పరిమితులు ఉంటాయి. రాజ్యం ప్రజల హక్కులకు రక్షణ కల్పిస్తుంది.

## 2.3 హక్కులు – రకాలు :

హక్కులను ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చు.

ఎ. సహజ హక్కులు బి. నైతిక హక్కులు సి. చట్టబద్ధహక్కులు

### 2.3.1 సహజ హక్కులు (Natural Rights) :

పుట్టుకతో ప్రతి వ్యక్తికి ప్రకృతి ప్రసాదించిన హక్కులనే సహజ హక్కులు అంటారు. సామాజిక ఒడంబడిక సిద్ధాంతకర్తలు అయిన థామస్ హాబ్స్, జాన్ లాక్ మరియు రూసోలు సహజ హక్కుల సిద్ధాంతాన్ని వివరించారు. సమాజంలో రాజ్యంతో సంబంధం లేకుండా మానవుడు సహజ హక్కులను అనుభవిస్తాడు. జీవించే హక్కు, స్వేచ్ఛ హక్కు, ఆస్తి హక్కు సహజ హక్కులలో ముఖ్యమైనవి. అమెరికా స్వాతంత్ర్య ప్రకటన సహజ హక్కుల సిద్ధాంతం పై ఆధారపడి ఉంది.

### 2.3.2 నైతిక హక్కులు (Moral Rights) :

ప్రజల యొక్క నైతిక విలువలపై ఆధారపడిన హక్కులను నైతిక హక్కులు అంటారు. మంచి, చెడు, ధర్మం, అధర్మం మధ్య ఉన్న తేడాను గుర్తించే విచక్షణ జ్ఞానాన్ని నీతి అంటారు. ఈ నీతికి అనుగుణంగా కొన్ని హక్కులు రూపొందుతాయి. ఉదాహరణకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వారి సంతానం నుండి విద్యార్థుల నుండి గౌరవం పొందే హక్కు వీటికి సమాజ ఆమోదం ఉంటుంది. కానీ వీటిని ఉల్లంఘిస్తే శిక్షలు ఉండవు. కానీ సామాజిక దండన ఉంటుంది.

### 2.3.3 చట్టబద్ధహక్కులు (Legal Rights) :

రాజ్యం గురించి శాసనాల ద్వారా రక్షణ పొందే హక్కులను చట్టబద్ధమైన అంటారు. హక్కులను తిరిగి మూడు రకాలుగా వర్గీకరించవచ్చు,

అవి 1. పౌర హక్కులు 2. ఆర్థిక హక్కులు 3. రాజకీయ హక్కులు

#### 2.3.3.1 పౌర హక్కులు (Civil Rights) :

సమాజంలో సహజమైన సామాజిక జీవితం గడపడానికి అవసరమైన పరిస్థితులను పౌర హక్కులు అంటారు. జాతి, కుల, మత, లింగ బేధాలు లేకుండా అందరికీ సమానమైన హోదాను గుర్తించడమే పౌరహక్కుల ప్రధాన లక్ష్యం.

పౌర హక్కులలో ముఖ్యమైనవి

a. ప్రాణ రక్షణ హక్కు – Right to Protection

b. భావ ప్రకటన హక్కు – Right to Expression

c. మతస్వాతంత్రపు హక్కు – Right to Religious Freedom

d. విద్య హక్కు – Right to Education

e. సమానత్వపు హక్కు – Right to Equality

f. కుటుంబ హక్కు – Right to Family

g. సాంస్కృతిక హక్కు – Right to Culture

### 2.3.3.2 ఆర్థిక హక్కులు (Economic Rights) :

సమాజంలో సుఖవంతమైన ఉన్నతమైన జీవనం గడపడానికి ఆర్థిక హక్కులు దోహదం చేస్తాయి. ప్రతి వ్యక్తికి తగినంత జీవనోపాది ఉండాలి. వాటిని కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుంది.

ఆర్థిక హక్కులు ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు :

a. పని హక్కు (Right to Work)

b. ఆస్తి హక్కు (Right to Property)

c. ఒప్పందాలను కుదుర్చుకునే హక్కు (Right to deal Pacts)

d. వృత్తి వ్యాపార హక్కు (Right to Business and Trade)

### 2.3.3.3 రాజకీయ హక్కులు (Political Rights) :

ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ హక్కులకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. ప్రభుత్వ విధాన రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యం రాజకీయ హక్కుల ద్వారానే సాధ్యమవుతుంది. ప్రజలలో రాజకీయ చైతన్యం లేవడానికి ఈ హక్కులు చాలా అవసరం.

రాజకీయ హక్కులు ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు

a. ఓటు వేసే హక్కు (Right to Vote)

b. పోటీ చేసే హక్కు (Right to contest in Elections)

c. రాజకీయ పదవులు పొందే హక్కు (Right to Occupy Political Positions)

d. ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు (Right to criticize Government)

e. విజ్ఞాపన హక్కు (Right to Pray and Petition)

## 2.4 మానవ హక్కుల ఆవిర్భావం (Establishment of Human Rights) :

మానవ హక్కులను గూర్చి చర్చించబోయే ముందు మనం రాజ్య స్వభావాన్ని గురించి అధ్యయనం చేయడం తప్పనిసరి. ప్లేటో, అరిస్టాటిల్ లాంటి తత్వవేత్తలు ఆదర్శ రాజ్యాన్ని గూర్చి ప్రస్తావించారు. దీనిలో ప్రజల ఆశలకు, రాజ్య చట్టాలకు మధ్య విభేదాలు ఉండవు. రాజ్య ఉదారవాదులు రాజ్యం ఒక వ్యవస్థ లేదా వ్యవస్థల సమూహమని, అది తీసుకునే నిర్ణయాలు నిర్బంధం, సార్వత్రికమని, రాజ్యం ఒక్కటే న్యాయబద్ధంగా బల ప్రయోగం చేయవచ్చని భావించారు. కానీ మార్క్సిస్టులు అభిప్రాయంలో రాజ్యం ఒక వర్గ సాధనం. రాజ్యం అనే సాధనంగా ఉన్నవారు లేనివారిని, బలవంతులు బలహీనులను దోచుకుంటారు. కాబట్టి రాజ్యం చలాయించే అధికారం వర్గ ప్రయోజనాలను కాపాడటమే! సోవియట్ యూనియన్ పతనం తర్వాత ప్రపంచంలో పౌర సమాజ ప్రాముఖ్యత చాలా పెరిగిపోయింది. పౌర సమాజం రాజ్య ఆదర్శాలను నిర్ణయించే యుద్ధ వేదిక అయింది.

స్వేచ్ఛ అనేది అడ్డంకులు లేకుండా ఒక వ్యక్తి ఆలోచించడానికి అనుసరించడానికి గల హక్కు. ఇది ఉదారవాదులు స్వేచ్ఛకిచ్చిన నిర్వచనం. గ్రీకు నగర రాజ్యాలలో స్వేచ్ఛ అంటే నగర రాజ్యాల మంచి కోసం ప్రతి పౌరుడు తన శక్తి సామర్థ్యాల మేరకు తన వంతు కృషి చేయడమే. అంటే ఇక్కడ స్వేచ్ఛ సమిష్టిగానే ఉంటుంది. వ్యక్తి స్వేచ్ఛకు ఇక్కడ స్థానం లేదు. ఉదారవాదుల దృష్టిలో కొన్ని హక్కులు అనుభవించడం ద్వారా వ్యక్తి స్వేచ్ఛను అనుభవిస్తాడు. ఈ హక్కులు పౌర, రాజకీయ, మత మరియు ఆర్థిక హక్కులుగా విభజించారు. కానీ ఉదారవాదుల అభిప్రాయాలతో మార్క్సిస్టులు అంగీకరించరు. బూర్జువా ఉదార భావమైన స్వేచ్ఛ కేవలం సమాజంలో ధనిక వర్గాలు మాత్రమే అనుభవిస్తారని లేనివారి విముక్తికి ఈ హక్కుల పనికిరావని, రాజ్య రహిత, వర్గ రహిత సమాజంలో మాత్రమే అందరూ నిజమైన స్వేచ్ఛను అనుభవిస్తారని భావించడం జరిగింది. సమాజంలో జరిగే నేరాలు, రాజ్యం విధించే శిక్షలపై కూడా ఉదారవాదులు మార్క్సిస్టు మేధావుల ఆలోచన దృక్పథంలో సహజసిద్ధంగానే వైరుధ్యాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. నేరాలు సమాజం పరిసరాల సృష్టి, కాబట్టి శిక్షలు కూడా సంస్కరించే విధంగా ఉండాలే కానీ, ప్రతీకారం తీర్చుకునే విధంగానూ లేదా మరలా నేరాలు చేయకుండా ఉండేటంత కఠినంగా ఉండాలని భావిస్తారు.

మానవ హక్కుల ఆవిర్భావం మానవుని సహజ హక్కులతోనే ప్రారంభమైందని భావిస్తారు. సమాజం, రాజ్యం ఆవిర్భవించక పూర్వమే జీవించే హక్కు, ప్రాణరక్షణ హక్కులు వ్యక్తికి సహజసిద్ధంగా లభించాయని జాన్ లాక్ వంటి పండితుల వాదన. మనిషి మనిషి కాబట్టి మానవుడిగా కొన్ని హక్కులను సహజంగా ఆశిస్తాడు. సహజ న్యాయం ప్రకారం మానవుడు గౌరవించబడాలి. హక్కులను కలిగి ఉండాలి. సహజ హక్కుల సిద్ధాంతం ఊహాజనితమైనదే కానీ రాజనీతి తత్వం ఆలోచన విధానంలో దీనికి చాలా ప్రాముఖ్యత ఉంది.

## 2.5 హక్కులకు సంబంధించిన ప్రకటనలు మరియు తీర్మానాలు :

ప్రపంచ చరిత్రలో హక్కులకు సంబంధించి అనేక ఉద్యమాలు జరిగాయి. వాటిని గూర్చి కొన్ని ప్రకటనలు వెలువడ్డాయి. వాటిని గూర్చి క్రింది విధంగా వివరించవచ్చు,

**మాగ్నాకార్టా – 1215 :**

ఇంగ్లాండ్ రాజు అయిన జాన్ ప్రజలకు కొన్ని హక్కులను కల్పిస్తూ మొట్టమొదటిసారిగా ఒక ప్రకటన జారీ

చేశాడు. ప్రపంచంలో హక్కులకు సంబంధించిన మొదటి ప్రకటనగా చెప్పవచ్చు. అందుకే హక్కులకు సంబంధించి ఏదైనా ముఖ్య నిర్ణయం తీసుకున్నప్పుడు **మాగ్నాకార్టా** అని పోల్చడం మనం గమనించవచ్చు.

**ఇంగ్లీష్ బిల్ ఆఫ్ రైట్స్ – 1689 :**

ప్రజల హక్కులకు రక్షణ కల్పిస్తూ కొన్ని న్యాయ సూత్రాలైన హెబియస్ కార్పస్, రూల్ ఆఫ్ లా మొదలగు వాటిని గుర్తించారు.

**ఫ్రెంచి మానవ హక్కుల ప్రకటన – 1789 :**

ఫ్రెంచి విప్లవం స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం అనే ముఖ్యమైన హక్కులను ప్రపంచ మానవాళికి పరిచయం చేసింది.

**అమెరికన్ బిల్ ఆఫ్ రైట్స్ – 1791 :**

అమెరికా రాజ్యాంగం పౌరులకు హక్కులను గుర్తిస్తూ ఈ ప్రకటన జారీ చేసింది.

**సతీ సహగమన నిషేధ చట్టం – 1829 :**

బ్రిటిష్ వారి పాలన కాలంలో రాజా రామమోహన రాయ్ సహాయ సహకారాలతో రూపొందించారు.

**అంతర్జాతీయ బానిసత్వ నిషేధ సమావేశం – 1926 :**

నానాజాతి సమితి ఆధ్వర్యంలో బానిసత్వాన్ని నిషేధిస్తూ ఒక ప్రపంచ ప్రకటన చేయడం జరిగింది. దీనిని ఆ తరువాత ఐక్యరాజ్యసమితిలోని జనరల్ అసెంబ్లీ కూడా 1953 లో గుర్తించింది.

## 2.6 ఐక్యరాజ్యసమితి చార్టర్ హక్కులు – జూన్ 26, 1945 :

ఐక్యరాజ్యసమితి **చార్టర్** లోని ఆర్టికల్ 56 లో మానవుల గౌరవానికి సంబంధించిన హక్కుల గురించి ప్రస్తావించారు.

- ✓ అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటన డిసెంబర్ 10, 1948
- ✓ జాతి విచక్షణ నిషేధ అంతర్జాతీయ సమావేశం – 1965
- ✓ అంతర్జాతీయ పౌర, రాజకీయ హక్కుల సమావేశం – 1966
- ✓ మహిళా హక్కులు అన్ని రకాల వివక్షత నిషేధ సమావేశం – 1979
- ✓ చిత్రహింస వ్యతిరేక సమావేశం – 1984
- ✓ ధరిత్రి సమావేశం – రియోడిజెనిరో – 1992
- ✓ అంతర్జాతీయ మానవ హక్కుల సమావేశం వియన్నా – 1993

- ✓ 1992 జెనీవా మానవ హక్కుల సదస్సు ప్రపంచంలోని దేశాలన్నీ మానవ హక్కుల పరిరక్షణకై ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సూచించింది.
- ✓ జెనీవా సదస్సు పిలుపుమేరకు 1993లో భారత పార్లమెంటు మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు చట్టాన్ని రూపొందించినది.

## 2.7 మానవ హక్కులు :

20వ శతాబ్దంలో మానవ హక్కుల ప్రస్తావన మరియు ప్రాముఖ్యత విశ్వవ్యాప్తంగా గుర్తించబడింది. వీటికి సంబంధించి జాతీయ, అంతర్జాతీయ వేదికలపై అనేక చర్చలు, సమావేశాలు జరిగాయి. ప్రభుత్వాలు లేదా సంస్థలు తీసుకునే ప్రతి చర్య, రూపొందించే విధానాలు, అభివృద్ధి పథకాలను మానవ హక్కులతో ముడిపెట్టి చూడటం జరుగుతుంది. కుటుంబంలోని వ్యక్తుల సంబంధాల నుండి అంతర్జాతీయ (ప్రపంచ) సంస్థలు తీసుకునే నిర్ణయాల వరకు మానవ హక్కుల పరిధి విస్తరించి ఉంది.

## 2.8 మానవ హక్కుల అర్థ వివరణ:

ప్రపంచవ్యాప్తంగా జాతి, కుల, మత, లింగ, ప్రాంత మరియు సాంస్కృతిక బేధాలు లేకుండా అందరికీ సమానంగా వర్తించే హక్కులను మానవ హక్కులుగా పేర్కొనవచ్చు. ఒక వ్యక్తిని మొదట మానవునిగా గుర్తించి అతని మనుగడకు కనీస అవసరాలను స్వేచ్ఛను ఇవ్వాలి. మానవులను జాతులు, దేశాల పేరుతో విచక్షణకు గురి చేయరాదు. మానవులంతా పుట్టుకతో సమానులు గనుక ఆ సత్యాన్ని గుర్తించి వారికి కొన్ని ప్రాథమిక హక్కుల కల్పించాలి. అందులో ఎలాంటి వివక్షతను చూపరాదు. ఆ విధంగా ఒక విస్తృతమైన, విశ్వవ్యాప్తమైన స్వభావాన్ని కలిగిన హక్కులను మానవ హక్కులుగా పిలుస్తారు.

1948 డిసెంబర్ 10వ తేదీన ఐక్యరాజ్యసమితి విశ్వ మానవ హక్కుల ప్రకటన చేసి ఐక్యరాజ్యసమితి చార్టర్ కొన్ని హక్కులను పొందుపరిచింది. ముఖ్యంగా వాక్ స్వాతంత్రం, భావ ప్రకటన హక్కు, స్వేచ్ఛ హక్కు, పని హక్కు, విశ్రాంతి పొందే హక్కు, సామాజిక భద్రతా హక్కు, విద్యా హక్కు, జీవించే హక్కు, మత స్వేచ్ఛ హక్కు, శాంతియుత సమావేశ హక్కు, సంచార హక్కు, సంఘాలు సంస్థలు ఏర్పాటు చేసుకునే మొదలగు హక్కులను ఐక్యరాజ్యసమితి గుర్తించింది. ఈ హక్కులన్నింటికీ భారత రాజ్యాంగం మూడవ భాగంలో ప్రాథమిక హక్కుల రూపంలో పొందుపరచడం జరిగింది.

## 2.9 మానవహక్కులు స్వభావం :

మానవుడిగా పుట్టిన ప్రతి వ్యక్తికి కొన్ని హక్కులుంటాయి. అవి సహజాతాలు. విశ్వ సమాజంలో ప్రతి ఒక్కరికి గౌరవం ఉండాలి. మానవ కల్పితమైన వివక్షతలు ఉండరాదు. మానవులందరూ సమానులే అనే ప్రాతిపదికన మానవ హక్కులు ఉంటాయి. వీటి గురించి తెలిసిన, తెలియకపోయినా ఈ హక్కులను గుర్తించాలి. ఖైదీలు, తీవ్రవాదులు, నక్సలైట్లు మరియు అంతర్యుద్ధం లో పాల్గొన్న వ్యక్తులకు మానవహక్కులు వర్తిస్తాయి. వారి సిద్ధాంతాల ప్రకారం సాయుధ పోరాటం చేసిన వారికి గల కనీస హక్కులతో విభేదించరాదు. మానవ హక్కుల పరిరక్షణకు అంతర్జాతీయ

అవగాహన అవసరం. అంతర్జాతీయ ఆంక్షలు వల్ల ఒక దేశంలోని ప్రజలు ఇబ్బందికి గురికారాదు. మానవ హక్కుల పైన కొన్ని పరిమితులు ఉంటాయి. దేశ భద్రత, సాంఘిక గౌరవం, రాజకీయ రక్షణ కోసం వీటి పైన పరిమితులను విధించవచ్చు.

## 2.10 వియన్నా మానవ హక్కుల సమావేశం 1993 :

మానవ హక్కులు విస్తృత ప్రచారంలో భాగంగా 1993లో ఆస్ట్రియా రాజధాని వియన్నా లో జరిగిన మానవ హక్కుల సమావేశం ఒక మైలురాయి వంటిది. ప్రపంచమంతా జరిగే అనేక రకాలైన మానవ హక్కుల ఉల్లంఘనలను ఈ సమావేశం చర్చించింది.

1. కడుపేదరికంలో 120 కోట్ల మంది ప్రపంచ ప్రజలు నివసిస్తున్నారు.
2. రెండు కోట్ల మంది ప్రజలు శరణార్థులుగా పరాయి దేశాలలో బ్రతుకుతున్నారు.
3. 190 దేశాలలో 3 వేల జాతులు, ఉపజాతుల ప్రజల పోరాటాలు చేస్తున్నారు.
4. సుమారు 650 పైబడి ఉద్యమాలు ప్రపంచ అంతటా జరుగుతున్నాయి.
5. 50 కోట్ల మంది ప్రపంచ ప్రజల వికలాంగులుగా ఉన్నారు.
6. 300 కోట్ల స్త్రీలు వివక్షణకు, అవమానాలకు గురవుతున్నారు,
7. వ్యభిచారం అన్ని సమాజాలలో పెరిగిపోయింది 20 లక్షల బాలలు వ్యభిచార వృత్తిలో ఒక్క బ్రెజిల్ లోనే ఉన్నారంటే సమస్య తీవ్రతను మనం అర్థం చేసుకోవచ్చు.
8. యుద్ధాలు, అంతర్ యుద్ధాలు, తిరుగుబాట్లు, సైనిక, పోలీసు చర్యలు, మానవ హక్కులను మరింత హరిస్తున్నాయి.
9. ప్రైవేటు హింస రాజ్య హింస పెరిగిపోయింది.
10. అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో అనేక లక్షల మంది ప్రజలు నిర్వాసితులు అయ్యారు.
11. టెర్రరిజం – మానవ హక్కులను హరించి వేస్తుంది.
12. దక్షిణాఫ్రికా, నమీబియాలలో జాతి వివక్షణ విధానం అంతరించడం వల్ల అంతరించడం పట్ల ఈ సమావేశం హర్షం ప్రకటించింది.
13. పిల్లలు – వికలాంగులు, మైనారిటీల హక్కులను ఈ సమావేశం చర్చించింది.

ఈ సమావేశం సభ్యరాజ్యాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు, మానవహక్కుల పరిరక్షణ ఎలాంటి చర్యలు తీసుకోవాలో విస్తృతంగా చర్చించింది.

పనిచేసుకునే హక్కు, సమాచార హక్కు, బాలల హక్కు, ఆదివాసీ హక్కులు మొదలైన ప్రత్యేక హక్కులను కూడా

మానవ హక్కులుగా గుర్తించారు.

మానవ హక్కుల సంరక్షణ నేపథ్యంలో ఇంతవరకు ఐదు ప్రపంచ సమావేశాలు జరిగాయి.

1. International Convention on Civil and Political Rights.
2. International Convention on Economic, Social and Cultural Rights.
3. Convention against Torcher and other cruel, inhuman all degrading Treatment or Punishment.
4. International Convention on the elimination of all forms of racial discrimination.
5. Convention on the elimination of all forums of discrimination against women.

ఆయా కన్వెన్షన్ లలో ప్రత్యేక గ్రూపులు, వ్యక్తుల హక్కులను గురించి చర్చించి, వీరి హక్కులను క్రోడీకరించారు. మానవ హక్కుల పరిరక్షణకు లండన్ లో అమ్నెస్టీ ఇంటర్నేషనల్ మరియు అమెరికాలో హ్యూమన్ రైట్స్ వాచ్ అనే సంస్థలు విశేషంగా కృషి చేస్తున్నాయి.

మానవ హక్కుల పరిరక్షణ అనే అంశం ప్రస్తుత కాలంలో విస్తృతమయ్యింది. దానికి గల కారణం ఐక్యరాజ్యసమితి యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ మీద భారతదేశం సంతకం చేయడమే. భారత రాజ్యాంగంలో కూడా ప్రాథమిక హక్కుల పరిరక్షణ గురించి విస్తృతమైన వివరణ ఇవ్వబడింది. మానవ హక్కుల పరిరక్షణ జరగాలన్న విషయం పశ్చిమ యూరప్ దేశాల వారి తోడ్పాటుతో మొదలైంది. దానితోపాటు అమెరికా సంయుక్త రాష్ట్రాల వారు అభివృద్ధి చెందుతున్న మూడవ ప్రపంచ దేశాలకు ఆర్థికంగా సహాయం చేస్తూ ఉన్న సందర్భంలో ఆయా దేశాలు మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలనే నియమం పెట్టడం జరిగింది. ప్రస్తుత సమాజంలో ప్రజలకు తమ ప్రజాస్వామిక పౌర హక్కుల గురించి అవగాహన పెరుగుతూ వస్తుంది. మనదేశంలోని మానవ హక్కుల సంస్థల వారు ఒక సంస్థను ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వం మీద పెద్ద ఎత్తున ఒత్తిడి తెచ్చారు. తద్వారా దేశంలో మానవ హక్కుల కమిషన్ ను పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పాటు చేశారు. 1993లో పార్లమెంటులో మానవ హక్కుల కమిషన్ బిల్లును ప్రవేశపెట్టినప్పటికీ కొంతకాలం నిలిచిపోయింది. తర్వాత మానవ హక్కుల కమిషన్ బిల్లు గూర్చి వచ్చిన ఆక్షేపణలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం మూడు నెలలపాటు పరిశీలించి ఒక ఆర్డినెన్స్ ను తీసుకువచ్చింది. ఆ ఆర్డినెన్స్ లో మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు గురించి వివరించారు. ఫలితమే మానవ హక్కుల పరిరక్షణ చట్టం (Protection of Human Rights Act) 1993 ను పార్లమెంట్ వారు ఆమోదించారు. ఈ విధంగా మన దేశంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు అయింది. అన్ని దేశాల రాజ్యాంగాలతో పాటు భారత రాజ్యాంగంలోనూ ప్రాథమిక హక్కులను (Fundamental Rights), ప్రాథమిక హక్కుల (Fundamental Duties) ను మరియు మానవ హక్కుల (Human Rights)ను పొందుపరచడం జరిగింది.

- ఇంతవరకు భారత పార్లమెంటు రూపొందించిన అనేక చట్టాలలో మానవ హక్కుల గురించి కొన్ని ప్రత్యేకమైన చట్టాలు చేయడం జరిగింది. వాటిలో

    1. వెట్టి చాకిరీ నిర్మూలన చట్టం
    2. కనీస వేతనాలు చట్టం
    3. మనుషుల అక్రమ రవాణా నిరోధ చట్టం
    4. బాల కార్మిక నిషేధ చట్టం మొదలైనవి ఉన్నాయి.

- 1966 పారిస్ మానవ హక్కుల సదస్సు మానవ హక్కుల అమలుకై తీసుకోవలసిన చర్యలను సూచించినది.
- 1989 జెనీవా మానవ హక్కుల సదస్సు మానవ హక్కుల రక్షణకై చేపట్టాల్సిన చర్యలు సూచించింది.
- 1992 జెనీవా మానవ హక్కుల సదస్సు ప్రపంచంలోని దేశాలన్నీ మానవ హక్కుల పరిరక్షణకై ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సూచించింది.
- జెనీవా సదస్సు పిలుపుమేరకు 1993లో భారత పార్లమెంటు మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు చట్టాన్ని రూపొందించినది.

## 2.11 మానవ హక్కుల కమిషన్ నిర్మాణం :

- భారత రాష్ట్రపతి మానవ హక్కుల చైర్మన్ మరియు నలుగురు సభ్యులను నియమిస్తాడు.
- 2010 సంవత్సరంలో జాతీయ మానవ హక్కుల కమిషన్లు చేసిన సవరణలు అనుసరించి చైర్మన్ గా పనిచేయుటకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన వ్యక్తి అందుబాటులో లేనప్పుడు, సుప్రీంకోర్టులో సాధారణ న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన వారిని నియమించుకోవచ్చు.
- సభ్యుల పదవీకాలం ఐదు సంవత్సరాలు లేదా 70 సంవత్సరాలు.
- మానవ హక్కుల కమిషన్ సభ్యులను యుపిఎస్సి సభ్యులను తొలగించే పద్ధతిలోనే రాష్ట్రపతి తొలగిస్తారు.
- జాతీయ ఎస్సీ కమిషన్, ఎస్టీ కమిషన్, మహిళా కమిషన్ మరియు మైనారిటీ కమిషన్ల చైర్మన్లు ఎక్స్ అఫీషియో సభ్యులుగా వ్యవహరిస్తారు.
- సభ్యుల పదవీకాలం ఐదు సంవత్సరాలు లేదా 70 సంవత్సరాలు.
- అసమర్థత దుష్ప్రవర్తన కారణాలపై రాష్ట్రపతి వీరిని తొలగించవచ్చు.

- మానవ హక్కుల కమిషన్ సభ్యులను యుపిఎస్సి సభ్యులను తొలగించే పద్ధతిలోనే రాష్ట్రపతి తొలగిస్తారు.
- జాతీయ ఎస్సీ కమిషన్, ఎస్టీ కమిషన్, మహిళా కమిషన్ మరియు మైనారిటీ కమిషన్ల చైర్మన్లు ఎక్స్ అఫీషియో సభ్యులుగా వ్యవహరిస్తారు.

భారతదేశంలో జాతీయ మానవ హక్కుల కమిషన్**ను** 1993లో పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పాటు చేశారు. జాతీయ మానవ హక్కుల చట్టాన్ని 2006లో సవరించడం జరిగింది. ఇదే చట్టాన్ని రాష్ట్రాలకు వర్తింప చేస్తూ రాష్ట్రస్థాయిలో కూడా మానవ హక్కుల సంఘాన్ని ఏర్పాటు చేసే విధంగా సవరణ చేశారు. ఈ కమిషన్ లో ఒక చైర్మన్ మరియు నలుగురు ఇతర సభ్యులు ఉంటారు.

## 2.12 మానవ హక్కుల కమిషన్ అర్హతలు :

చైర్మన్ గా నియమించబడే వ్యక్తి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన వాడై ఉండాలి. 2010 సంవత్సరంలో జాతీయ మానవ హక్కుల కమిషన్లు చేసిన సవరణలు అనుసరించి చైర్మన్ గా పనిచేయుటకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన వ్యక్తి అందుబాటులో లేనప్పుడు, సుప్రీంకోర్టులో సాధారణ న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన వారిని నియమించుకోవచ్చు. మరొక సభ్యుడు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన వాడై ఉండాలి. మరొక సభ్యుడు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసి ఉండాలి. మిగిలిన ఇద్దరు సభ్యులు మానవ హక్కుల రంగంలో అనుభవిజ్ఞులై ఉండాలి. చైర్మన్ మరియు సభ్యుల జీతభత్యాలను రాష్ట్రపతి నిర్ణయిస్తారు. వారు పదవిలో ఉండగా తగ్గించడానికి వీలులేదు.

## 2.13 కమిషన్ విధులు :

★ మానవ హక్కుల ఉల్లంఘన నివారించడంలో ప్రభుత్వ ఉద్యోగి విఫలమైనప్పుడు తనంతట తాను గానే లేదా ఫిర్యాదు ఆధారంగా కానీ విచారణ జరపడం.

★ న్యాయస్థానాల అనుమతితో మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన కేసులో కక్షిదారులుగా చేరడం.

★ జైళ్లను, ఇతర నిర్బంధ గృహాలను సందర్శించి తనిఖీ చేసి అక్కడ ఉన్నవారికి కనీస వసతుల కల్పనపై విచారించి అవసరమైన సూచనలు ఇవ్వడం.

★ మానవ హక్కుల పరిరక్షణలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను, చట్టపరమైన నిబంధనలను నిరంతరం సమీక్షిస్తూ తగిన సూచనలు ఇవ్వడం.

★ మానవ హక్కులను అనుభవించడంలో ఎదురవుతున్న ఉగ్రవాద చర్యలతో సహా సమీక్షించి, వాటిని తొలగించడానికి తగిన సూచనలు ఇవ్వడం.

★ మానవ హక్కుల పరిరక్షణకు సూచించిన అంతర్జాతీయ ఒప్పందాలను సమీక్షించి అవసరమైన సిఫారసులు చేయడం.

సమాచార ప్రచార సాధనాల ద్వారా, సమావేశాలు, సదస్సుల ద్వారా సమాజంలో మానవ హక్కులపై చైతన్యం కలిగించడం, మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించడం, మానవ హక్కుల పరిరక్షణకు అవసరమైన ఇతర చర్యలను తీసుకోవాలి.

## 2.14 మానవ హక్కులు కమిషన్ ముఖ్య విధులు అధికారాలు :

ప్రొటెక్షన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ యాక్ట్ 1993 చట్టంలో రూపొందించిన రీతిగా మానవ హక్కుల పరిరక్షణ పెంపు దగ్గర విషయాల యొక్క బాధ్యతలను మానవ హక్కుల కమిషన్ వారికి ప్రభుత్వం అప్పగించింది. మానవహక్కుల రక్షణ చట్టం నిబంధనల ప్రకారం సేకరించిన అభియోగాలను విచారించడానికి కమిషన్ కు సివిల్ న్యాయస్థానానికి ఉన్న అధికారాలు ఉంటాయి. అవి

- సాక్షులను హాజరు కావాలని ఆదేశించడం,
- అవసరమైన అధికార పత్రాలను సేకరించడం,
- ప్రభుత్వ కార్యాలయాలు, న్యాయస్థానాల నుండి అధికార పత్రాలను సేకరించడం,
- సాక్ష్యాలను, పత్రాలను పరిశీలించి సమన్లు జారీ చేయడం.

## 2.15 కమిషన్ పనిచేసే విధానం :

కమిషన్ కేంద్ర కార్యాలయం ఢిల్లీలో ఉంది. అలాగే మన దేశంలో ఇతర ప్రాంతాలలో కూడా సంబంధిత అధికారులను నియమిస్తుంది. కమిషన్ కు  కేసులను విచారించడానికి ప్రత్యేక యంత్రాంగం కూడా ఉంది. తాను స్వీకరించిన ఫిర్యాదులను విచారించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అవసరమైన సమాచారాన్ని కోరుతుంది. నిర్ణీత వ్యవధిలో సంబంధిత పాలన యంత్రాంగం నుండి సరైన స్పందన లభించకపోయినట్లయితే స్వయంగా విచారణ చేస్తుంది. విచారణ తరువాత కమిషన్ ఈ క్రింది చర్యలను చేపడుతుంది.

- మానవ హక్కుల ఉల్లంఘన ప్రభుత్వ ఉద్యోగి నిర్లక్ష్య వైఖరి వల్ల సంభవించిందని కమిషన్ అభిప్రాయపడితే సంబంధిత ఉద్యోగి పై చర్యలు తీసుకోమని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది.
- హైకోర్టు, సుప్రీంకోర్టును అవసరమైన ఉత్తర్వులను జారీచేయమని కోరుతుంది.
- బాధితులకు తగిన నష్టపరిహారం అందించమని సిఫారసు చేస్తుంది.
- కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం చేపట్టిన చర్యలను కమిషన్ కు ప్రభుత్వాలు మూడు నెలలలోపు నివేదికను సమర్పించాలి.

## 2.16 కమిషన్ పరిధిలోనికి రాని అంశాలు :

- ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం క్రితం సంభవించిన సంఘటనల మీద ఫిర్యాదులు,
- న్యాయస్థాన పరిధిలో ఉన్న అంశాలు,

- స్పష్టత లేని, ఆధారాలు లేని ఫిర్యాదులు,
- ఉద్యోగ పని షరతులకు సంబంధించిన విషయాలు.

కమిషన్ విధులన్నీ సలహాపూర్వకమైనవే. చర్యలు తీసుకోమని ప్రభుత్వానికి సూచిస్తుంది. నేరుగా ఏ చర్యలను చేపట్టలేదు. కమిషన్ తన వార్షిక నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తుంది. ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు పరిశీలనకు పంపుతుంది.

## 2.17 కమిషన్ దృష్టికి వచ్చిన ఫిర్యాదులు :

- ❖ పోలీసు హింసకు వ్యతిరేకంగా, ఉదాహరణకు ఖైదీలను హింసించడం, ప్రజల అక్రమ నిర్బంధం, బాధితుల ఫిర్యాదులకు స్పందించకపోవడం,
- ❖ ఎస్సీ, ఎస్టీ, మహిళల వరకట్న, అత్యాచార కేసులు మొదలైనవి,
- ❖ బాల కార్మిక వ్యవస్థకు సంబంధించినవి.

పైవాటిని విచారించటం తో పాటు కమిషన్ అనేక విషయాల మీద చొరవ తీసుకుని పరిష్కరించడానికి కృషి చేస్తుంది. మానవ హక్కుల పరిరక్షణకు సంబంధించి జైళ్ళ సంస్కరణలు మరియు అణగారిన వర్గాల హక్కులు మొదలైన అనేక విషయాల మీద వార్షిక నివేదికలు రూపొందిస్తుంది.

## 2.18 జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్లు :

| | | |
|---|---|---|
| • మొదటి చైర్మన్ | జస్టిస్ రంగనాథ్ మిశ్రా | 1993 – 1996 |
| • రెండవ చైర్మన్ | జస్టిస్ ఎం.ఎన్. వెంకటాచలయ్య | 1996 – 1999 |
| • మూడవ చైర్మన్ | జస్టిస్ జె. ఎస్. వర్మ | 1999 – 2002 |
| • నాలుగవ చైర్మన్ | జస్టిస్ ఏ. ఎస్. ఆనంద్ | 2002 - 2005 |
| • ఐదవ చైర్మన్ | జస్టిస్ ఎస్. రాజేంద్ర బాబు | 2007 – 2009 |
| • ఆరవ చైర్మన్ | జస్టిస్ కే.జీ. బాలకృష్ణన్ | 2010 – 2015 |
| • ఏడవ చైర్మన్ | జస్టిస్ హెచ్. ఎల్. దత్తు | 2016 – 2020 |
| • ఎనిమిదవ చైర్మన్ | జస్టిస్ అరుణ్ కుమార్ మిశ్రా | 2021 – |

## 2.19 జాతీయ మానవహక్కుల కమిషన్ కు అందించిన బాధ్యతలు చట్టంలోని సెక్షన్ 12 ప్రకారం :

- ✓ తమ హక్కులకు భంగం కలిగిన వ్యక్తులు లేదా వారి తరపున మరొకరు పిటిషన్ దాఖలు చేసిన సందర్భంలో వచ్చిన ఫిర్యాదులను కమిషన్ స్వీకరిస్తుంది.

- ✓ సుమోటో పద్ధతిలోనూ ప్రభుత్వ ఉద్యోగులకు వ్యతిరేకంగా వచ్చిన ఫిర్యాదులను కూడా స్వీకరిస్తుంది.
- ✓ నేరాలు, మానవ హక్కులకు భంగం లేదా అందుకు తోడ్పాటు లేదా భంగం కలగకుండా నిర్లక్ష్య ధోరణి మొదలైన అంశాల గురించి ఉంటాయి.
- ✓ పెండింగ్ లో ఉన్న కేసులకు సంబంధించి ఒక కోర్టు వారు అనుమతితో మానవ హక్కులకు భంగం గురించిన విచారణ జరుగుతున్నప్పుడు ఆయా కోర్టుల్లో మానవ హక్కుల కమిషన్ జోక్యం చేసుకోవచ్చు.
- ✓ జైళ్ళలో చికిత్స, సంస్కరణ రక్షణ పేరుతో పనిచేసే మిగతా సంస్థలలోనూ పరిస్థితులను పరిస్థితులను పరిశీలన ద్వారా తనిఖీ చేయడం, అక్కడి వ్యక్తుల జీవన పరిస్థితులను పర్యవేక్షించడం. ఆ విషయాలను గూర్చి సిఫార్సులు అందించడం. కమిషన్ పరిశీలించదగిన సంస్థలు రాష్ట్ర ప్రభుత్వ అధికారంలో అయితే ఆయా ప్రభుత్వాలకు ముందే సమాచారం అందించవలసి ఉంటుంది.
- ✓ మానవ హక్కుల పరిరక్షణకు సంబంధించిన చట్టాలను రాజ్యాంగంలోని విశేషాలను సమీక్షించి, ఆయా చట్టాలు వెసులుబాట్లు ప్రభావవంతంగా గా అమలయ్యే విధంగా సిఫార్సు చేయాలి.
- ✓ మానవ హక్కుల అనుభవానికి అడ్డుతగిలే రకంగా లేదా లోపం కలిగించే రకంగానూ ఉండే అంశాలను పరీక్షించడం, తీవ్రవాదం లాంటివి కూడా ఈ నిర్వచనం కిందకే వస్తాయి.
- ✓ ఈ విషయంలో కమిషన్ వారు తగిన చర్యలు సూచించే వీలుంది.
- ✓ మానవ హక్కులకు సంబంధించిన అంతర్జాతీయ ఒప్పందాలను, అందుకు సంబంధించిన సూత్రాలు, పత్రాలను పరిశీలించి వాటిని ప్రభావంతంగా అమలు చేయడానికి సలహాలు అందించడం.
- ✓ భారతదేశంలో మానవ హక్కుల అభివృద్ధి దిశగా ఆ అంశం గురించి పరిశోధనలు చేపట్టడం.
- ✓ సమాజంలో వివిధ వర్గాల్లో మానవ హక్కులను గురించి జాగ్రత్తలు పెంచే రకంగా కార్యక్రమాలను కొనసాగించడం. ప్రచురణలు, మీడియా, సెమినార్లు మొదలైన పద్ధతుల ద్వారా కార్యక్రమాలను నిర్వహించాలి.
- ✓ ప్రభుత్వేతర సంస్థలు మిగతా మానవ హక్కుల పరిరక్షణ అభివృద్ధి విషయమై చేసే కృషిని ప్రోత్సహించాలి.
- ✓ మానవ హక్కుల పెంపుదలకు అవసరమైన లేదా మరే ఇతర కార్యకలాపాలనైన చేపట్టాలి.
- ✓ మానవ హక్కుల కమిషన్ ఒక సెమీజుడీషియల్ వ్యవస్థగా పనిచేస్తుంది.
- ✓ హక్కుల అమలుకు సంబంధించి ఏ వ్యక్తి నుండైనా, ఏ అధికారుల నుండైనా వాంగ్మూలాలను సేకరించవచ్చు లేదా కమిషన్ ముందు హాజరు కావాలని ఆదేశించవచ్చు.

- ✓ చట్టబద్ధమైన, లేదా రాజ్యాంగబద్ధమైన హక్కుల అమలుకు సంబంధించిన అంశాలపై విచారణ చేయవచ్చు.
- ✓ జైళ్లలో ఖైదీల హక్కులు, అరెస్టు అరెస్టు గావించబడి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించబడిన వ్యక్తుల హక్కుల గురించి విచారణ చేస్తుంది.
- ✓ కేవలం ఫిర్యాదులపైనే ఆధారపడకుండా తనకు తానుగా సుమోటో కేసులను విచారిస్తుంది.
- ✓ ఒక సంవత్సరానికి సంబంధించిన కేసులను మాత్రమే విచారిస్తుంది.
- ✓ కోర్టులో విచారణలో ఉన్న కేసులను విచారించాలి అంటే జాతీయ మానవ హక్కుల కమిషన్ న్యాయస్థానాల అనుమతి పొందాల్సి ఉంటుంది. ఉదాహరణకు పరంజిత్ కౌర్ పంజాబ్ ప్రభుత్వం వివాదంలో పంజాబ్ లో పోలీసుల వలన హక్కులు కోల్పోయిన పౌరుల ఫిర్యాదు మరియు అదే అంశంపై మానవ హక్కుల కమిషన్ విచారించింది.
- ✓ మానవ హక్కుల కమిషన్ చర్యలకు సిఫార్సు చేస్తుందే గాని ప్రత్యక్షంగా చర్యలు తీసుకోలేదు. ఉదాహరణకు బీహార్ లాకప్ డెత్ కేసులు విషయమై ఆ రాష్ట్ర డిజిపి కి మూడు లక్షల జరిమానా విధించింది. కానీ దానిని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.
- ✓ మానవ హక్కుల పై అవగాహన, స్పృహను కలిగించుటకు సెమినార్లు, సభలు నిర్వహిస్తుంది.
- ✓ మానవ హక్కుల పరిరక్షణకై కృషి చేసే నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్లను మరియు పరిశోధనా సంస్థలను ప్రోత్సహిస్తుంది.
- ✓ మానవ హక్కుల కమిషన్ తన వార్షిక నివేదికను రాష్ట్రపతికి సమర్పిస్తుంది వారు దానిని పార్లమెంటు ముందు ఉంచుతారు.

## 2.20 రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ :

1993లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మానవ హక్కుల పరిరక్షణ చట్ట నిబంధనల మేరకు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు చేశారు. ఇందులో ఒక చైర్మన్, ఇద్దరు సభ్యులు ఉంటారు. వీరందరిని రాష్ట్ర గవర్నర్ నియమిస్తారు. వీరిని నియమించే సమయంలో గవర్నర్ ఈ క్రింది వారిని సంప్రదించాలి,

1. రాష్ట్ర ముఖ్యమంత్రి – కమిటీ అధ్యక్షుడు
2. రాష్ట్ర శాసనసభ స్పీకర్
3. రాష్ట్ర విధాన సభ ప్రతిపక్ష నాయకుడు
4. రాష్ట్ర విధాన పరిషత్ ప్రతిపక్ష నాయకుడు
5. రాష్ట్ర హోం మంత్రి

- ఒక సభ్యుడు హైకోర్టులో పనిచేస్తున్న లేదా రిటైర్ అయిన న్యాయమూర్తి అయి ఉండాలి,

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు ఐదు సంవత్సరాల పదవీ కాలానికి నియమించబడతారు. వీరి పదవీకాలం 70 సంవత్సరాలు. వీరిని రాష్ట్రపతి జాతీయ మానవ హక్కుల చైర్మన్ మరియు సభ్యులను తొలగించిన విధంగానే తొలగిస్తారు.

## 2.21 రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ మరియు సభ్యుల అర్హతలు :

- రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ గా నియమించబడే వ్యక్తి హైకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి అయి ఉండాలి,
- లేదా జిల్లా జడ్జిగా ఏడు సంవత్సరాల అనుభవం ఉండాలి
- మరొక సభ్యుడు మానవ హక్కుల రంగంలో నిష్ణాతుడై ఉండాలి.
- కమిషన్ చైర్మన్ సభ్యుల జీతభత్యాలను రాష్ట్ర గవర్నర్ నిర్ణయిస్తారు.

ఇప్పటివరకు 18 రాష్ట్రాలు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ను ఏర్పాటు చేశాయి.

## 2.22 ముగింపు (Conclusion) :

ప్రపంచంలో వలసవాదం అంతరించింది. జాతీయ రాజ్యాలు ఆవిర్భవించాయి. పెట్టుబడిదారీ విధానం, సామ్రాజ్యవాద దృక్పదాలు సంస్కరించబడ్డాయి. కమ్యూనిజం సైద్ధాంతికంగా ప్రజల నుంచి సాధించాలనే క్రమేపి దూరమవుతుంది. సంక్షేమ రాజ్య భావన, స్వేచ్ఛ సమాజం, సంపూర్ణ ఉద్యోగితలు నేటి లక్ష్యాలు. దీనిని ప్రపంచీకరణ నేపథ్యంలో సరళీకృత ఆర్థిక విధానాలు, ప్రైవేటీకరణ ద్వారా లక్ష్యం ప్రపంచ రాజ్యాలలో కనిపిస్తుంది. బహిరంగ పోటీ విధానం, స్వేచ్ఛ – వాణిజ్యాలు నేటి మంత్రాలు. ఈ నేపథ్యంలో మానవ హక్కుల పరిరక్షణ ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఏ ఏ సందర్భాలలో ఎప్పుడు ఎలా మానవ హక్కులు ఉల్లంఘించబడుతున్నాయి, వాటి పరిరక్షణ నేటి మానవహక్కుల సంస్థలు, రాజ్యాలు, వ్యక్తులు మరియు ప్రభుత్వాల లక్ష్యం.

మానవ హక్కుల ప్రాధాన్యతను గుర్తించిన మన భారత దేశ ప్రభుత్వం మనదేశంలో జాతీయ మరియు రాష్ట్రాలలో మానవ హక్కుల కమిషన్లను ఏర్పాటు చేసి వ్యక్తుల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా నిరంతరం కృషి చేస్తున్నాయి.

## 2.23 సారాంశము :

మానవ ప్రగతికి, వికాసానికి దోహదం చేసే పరిస్థితులే మానవ హక్కులు. జాతి, కుల, మత, లింగ మరియు ప్రాంత భేదాలు లేకుండా కేవలం మానవుడు అనే ప్రాతిపదిక పైన వ్యక్తి ఔన్నత్యాన్ని పెంపొందించడానికి అవసరమైన కనీస పరిస్థితులని మానవ హక్కులు అంటారు. వ్యక్తి సంపూర్ణ వికాసానికి అవసరమైన పరిస్థితులే హక్కులు. హక్కులకు మూలం సమాజం. సమాజం బయట హక్కులకు విలువ ఉండదు. హక్కులు ఒక దేశ సామాజిక, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితులు బట్టి మారుతూ ఉంటాయి. హక్కులు నిరపేక్షమైనవి కావు. పుట్టుకతో ప్రతి వ్యక్తికి ప్రకృతి ప్రసాదించిన హక్కులనే సహజ హక్కులు అంటారు. ప్రజల యొక్క నైతిక విలువలపై ఆధారపడిన హక్కులను నైతిక హక్కులు అంటారు. రాజ్యం గురించి శాసనాల ద్వారా రక్షణ పొందే హక్కులను చట్టబద్ధమైన హక్కులు

అంటారు. సమాజంలో సహజమైన సామాజిక జీవితం గడపడానికి అవసరమైన పరిస్థితులను పౌర హక్కులు అంటారు. సమాజంలో సుఖవంతమైన ఉన్నతమైన జీవనం గడపడానికి ఆర్థిక హక్కులు దోహదం చేస్తాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ హక్కులకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. ప్రభుత్వ విధాన రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యం రాజకీయ హక్కుల ద్వారానే సాధ్యమవుతుంది.

గ్రీకు నగర రాజ్యాలలో స్వేచ్ఛ అంటే నగర రాజ్యాల మంచి కోసం ప్రతి పౌరుడు తన శక్తి సామర్థ్యాల మేరకు తన వంతు కృషి చేయడమే. అంటే ఇక్కడ స్వేచ్ఛ సమిష్టిగానే ఉంటుంది. వ్యక్తి స్వేచ్ఛకు ఇక్కడ స్థానం లేదు. మానవ హక్కుల ఆవిర్భావం మానవుని సహజ హక్కులతోనే ప్రారంభమైందని భావిస్తారు.

**మాగ్నాకార్టా – క్రీ.శ. 1215 :** ఇంగ్లాండ్ రాజు అయిన జాన్ ప్రజలకు కొన్ని హక్కులను కల్పిస్తూ మొట్టమొదటిసారిగా ఒక ప్రకటన జారీ చేశాడు. ప్రపంచంలో హక్కులకు సంబంధించిన మొదటి ప్రకటనగా చెప్పవచ్చు. ఫ్రెంచి విప్లవం స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం అనే ముఖ్యమైన హక్కులను ప్రపంచ మానవాళికి పరిచయం చేసింది. ఐక్యరాజ్యసమితి **చార్టర్** లోని ఆర్టికల్ 56లో మానవుల గౌరవానికి సంబంధించిన హక్కుల గురించి ప్రస్తావించారు.

20వ శతాబ్దంలో మానవ హక్కుల ప్రస్తావన మరియు ప్రాముఖ్యత విశ్వవ్యాప్తంగా గుర్తించబడింది. ప్రపంచవ్యాప్తంగా జాతి, కుల, మత, లింగ, ప్రాంత మరియు సాంస్కృతిక బేధాలు లేకుండా అందరికీ సమానంగా వర్తించే హక్కులను మానవ హక్కులుగా పేర్కొనవచ్చు. ఒక వ్యక్తిని మొదట మానవునిగా గుర్తించి అతని మనుగడకు కనీస అవసరాలను స్వేచ్ఛను ఇవ్వాలి. మానవులను జాతులు, దేశాల పేరుతో విచక్షణకు గురి చేయరాదు. మానవులంతా పుట్టుకతో సమానులు గనుక ఆ సత్యాన్ని గుర్తించి వారికి కొన్ని ప్రాథమిక హక్కులను కల్పించాలి.

1948 డిసెంబర్ 10వ తేదీన ఐక్యరాజ్యసమితి విశ్వ మానవ హక్కుల ప్రకటన చేసి ఐక్యరాజ్యసమితి **చార్టర్** లో కొన్ని హక్కులను పొందుపరిచింది. ముఖ్యంగా వాక్ స్వాతంత్రం, భావ ప్రకటన హక్కు, స్వేచ్ఛ హక్కు, పని హక్కు, విశ్రాంతి పొందే హక్కు, సామాజిక భద్రతా హక్కు, విద్యా హక్కు, జీవించే హక్కు, మత స్వేచ్ఛ హక్కు, శాంతియుత సమావేశ హక్కు, సంచార హక్కు, సంఘాలు సంస్థలు ఏర్పాటు చేసుకునే మొదలగు హక్కులను ఐక్యరాజ్యసమితి గుర్తించింది. ఈ హక్కులన్నింటికీ భారత రాజ్యాంగం మూడవ భాగంలో ప్రాథమిక హక్కుల రూపంలో పొందుపరచడం జరిగింది.

మానవుడిగా పుట్టిన ప్రతి వ్యక్తికి కొన్ని హక్కులుంటాయి. అవి సహజాతాలు. మానవ హక్కులు విస్తృత ప్రచారంలో భాగంగా 1993లో ఆస్ట్రియా రాజధాని **వియన్నా** లో జరిగిన మానవ హక్కుల సమావేశం ఒక మైలురాయి వంటిది. మానవ హక్కుల పరిరక్షణకు లండన్ లో అమ్నెస్టి ఇంటర్నేషనల్ మరియు అమెరికాలో హ్యూమన్ రైట్స్ వాచ్ అనే సంస్థలు విశేషంగా కృషి చేస్తున్నాయి. భారత రాష్ట్రపతి మానవ హక్కుల చైర్మన్ మరియు నలుగురు సభ్యులను నియమిస్తాడు. 2010 సంవత్సరంలో జాతీయ మానవ హక్కుల కమిషన్లు చేసిన సవరణలు అనుసరించి చైర్మన్ గా పనిచేయుటకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన వ్యక్తి అందుబాటులో లేనప్పుడు, సుప్రీంకోర్టులో సాధారణ న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన వారిని నియమించుకోవచ్చు. సభ్యుల పదవీకాలం ఐదు సంవత్సరాలు

లేదా 70 సంవత్సరాలు. జాతీయ ఎస్సీ కమిషన్, ఎస్టీ కమిషన్, మహిళా కమిషన్ మరియు మైనారిటీ కమిషన్ల చైర్మన్లు ఎక్స్ అఫీషియో సభ్యులుగా వ్యవహరిస్తారు. సమాచార ప్రచార సాధనాల ద్వారా, సమావేశాలు, సదస్సుల ద్వారా సమాజంలో మానవ హక్కులపై చైతన్యం కలిగించడం, మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించడం, మానవ హక్కుల పరిరక్షణకు అవసరమైన ఇతర చర్యలను తీసుకోవాలి. కమిషన్ విధులన్నీ సలహాపూర్వకమైనవే. చర్యలు తీసుకోమని ప్రభుత్వానికి సూచిస్తుంది. నేరుగా ఏ చర్యలను చేపట్టలేదు. కమిషన్ తన వార్షిక నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తుంది. ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు పరిశీలనకు పంపుతుంది.

1993లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మానవ హక్కుల పరిరక్షణ చట్ట నిబంధనల మేరకు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు చేశారు. ఇందులో ఒక చైర్మన్, ఇద్దరు సభ్యులు ఉంటారు. వీరందరిని రాష్ట్ర గవర్నర్ నియమిస్తారు.

## 2.24 ముఖ్య పదకోశం :

**మానవ హక్కులు :**

జాతి, కుల, మత, లింగ మరియు ప్రాంత భేదాలు లేకుండా కేవలం మానవుడు అనే ప్రాతిపదిక పైన వ్యక్తి ఔన్నత్యాన్ని పెంపొందించడానికి అవసరమైన కనీస పరిస్థితులని మానవ హక్కులు

**సహజ హక్కులు :**

పుట్టుకతో ప్రతి వ్యక్తికి ప్రకృతి ప్రసాదించిన హక్కులు సహజ హక్కులు.

**నైతిక హక్కులు :**

ప్రజల యొక్క నైతిక విలువలపై ఆధారపడిన హక్కుల నైతిక హక్కులు.

**చట్టబద్ధమైన హక్కులు :**

రాజ్యం గురించి శాసనాల ద్వారా రక్షణ పొందే హక్కులను చట్టబద్ధమైన హక్కులు అంటారు. చట్టబద్ధ హక్కులను తిరిగి మూడు రకాలుగా వర్గీకరించవచ్చు,

అవి : **ఎ.** పౌరహక్కులు **బి.** ఆర్థిక హక్కులు **సి.** రాజకీయ హక్కులు

**పౌరహక్కుల :**

సమాజంలో సహజమైన సామాజిక జీవితం గడపడానికి అవసరమైన పరిస్థితులను పౌర హక్కులు అంటారు. జాతి, కుల, మత, లింగ బేధాలు లేకుండా అందరికీ సమానమైన హోదాను గుర్తించడమే పౌరహక్కుల ప్రధాన లక్ష్యం.

**ఆర్థిక హక్కులు :**

సమాజంలో సుఖవంతమైన ఉన్నతమైన జీవనం గడపడానికి ఆర్థిక హక్కులు దోహదం చేస్తాయి.

**మాగ్నాకార్టా – క్రీ.శ. 1215 :**

ఇంగ్లాండ్ రాజు అయిన జాన్ ప్రజలకు కొన్ని హక్కులను కల్పిస్తూ మొట్టమొదటిసారిగా ఒక ప్రకటన జారీ చేశాడు. ప్రపంచంలో హక్కులకు సంబంధించి**న** మొదటి ప్రకటనగా చెప్పవచ్చు. ప్రాచీన గ్రీకు, రోమన్, ఆసియా నాగరికతలలో ప్రజలకు హక్కులు చాలా పరిమితంగా ఉన్నాయి. హక్కులను ఆధునిక పరిభాషలో అర్థం చేసుకోవడం కేవలం క్రీ.శ. 1215 మాగ్నాకార్టాతో ప్రారంభమైంది. అందుకే హక్కులకు సంబంధించి ఏదైనా ముఖ్య నిర్ణయం తీసుకున్నప్పుడు **మాగ్నాకార్టా** అని పోల్చడం మనం గమనించవచ్చు.

**ఫ్రెంచి మానవ హక్కుల ప్రకటన – 1789 :**

ఫ్రెంచి విప్లవం స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం అనే ముఖ్యమైన హక్కులను మరింత **శక్తివంతంగా** ప్రపంచ మానవాళికి పరిచయం చేసింది.

**సతీ సహగమన నిషేధ చట్టం – 1829 :**

బ్రిటిష్ వారి పాలన కాలంలో రాజా రామమోహన రాయ్ సహాయ సహకారాలతో రూపొందించారు.

**సతీ సహగమన నిషేధ చట్టం – 1829 :**

బ్రిటిష్ వారి పాలన కాలంలో బ్రిటిష్ గవర్నర్ జనరల్ లార్డ్ విలియం బెంటిక్, బ్రహ్మ సమాజ స్థాపకుడు రాజా రామమోహన రాయ్ సహాయ సహకారాలతో రూపొందించారు.

**మానవ హక్కులు :**

ప్రపంచవ్యాప్తంగా జాతి, కుల, మత, లింగ, ప్రాంత మరియు సాంస్కృతిక బేధాలు లేకుండా అందరికీ సమానంగా వర్తించే హక్కులను మానవ హక్కులు.

**ఐక్యరాజ్యసమితి విశ్వ మానవ హక్కుల ప్రకటన :**

1948 డిసెంబర్ 10వ తేదీన ఐక్యరాజ్యసమితి విశ్వ మానవ హక్కుల ప్రకటన చేసి ఐక్యరాజ్యసమితి **చార్టర్** కొన్ని హక్కులను పొందుపరిచింది. ముఖ్యంగా వాక్ స్వాతంత్రం, భావ ప్రకటన హక్కు, స్వేచ్ఛ హక్కు, పని హక్కు, విశ్రాంతి పొందే హక్కు, సామాజిక భద్రతా హక్కు, విద్యా హక్కు, జీవించే హక్కు, మత స్వేచ్ఛ హక్కు, శాంతియుత సమావేశ హక్కు, సంచార హక్కు, సంఘాలు సంస్థలు ఏర్పాటు చేసుకునే మొదలగు హక్కులను ఐక్యరాజ్యసమితి గుర్తించింది.

**అమెరికాలో హ్యూమన్ రైట్స్ వాచ్ :**

మానవ హక్కుల పరిరక్షణకు లండన్ లో మానవ హక్కుల పరిరక్షణకు లండన్ లో అమ్నెస్టీ ఇంటర్నేషనల్ మరియు అమెరికాలో హ్యూమన్ రైట్స్ వాచ్ అనే సంస్థలు విశేషంగా కృషి చేస్తున్నాయి.

## 2.25 స్వీయ మదింపు ప్రశ్నలు :

1. హక్కులు అంటే ఏమిటి ఎన్ని రకాలుగా వర్గీకరించారు?

2. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ మరియు సభ్యుల అర్హతలను గూర్చి వివరించండి?

3. మానవహక్కుల ఆవిర్భావం, ప్రాధాన్యత మరియు ఐక్యరాజ్యసమితి చేసిన మానవ హక్కుల తీర్మానం ద్వారా చేసిన కృషిని సోదాహరణంగా వివరించుము?

4. జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్మాణం విధులను గూర్చి వ్యాసమును వ్రాయుము?

## 2.26 ఉపయుక్త గ్రంథాలు :


1. National Human Rights Commission by Sankar Sen, Published by Aakar Books.

2. International Relations, Published by Telugu Academy, Andhra Pradesh.

3. Human rights and Constitution of India by Rahul Kandarkar, Published by Asia Law House.

4. https://nhrc.nic.in/.


**డా. కె. జోసెఫ్ స్టీఫెన్**

# పాఠం – 3
# షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల సంక్షేమం – ఎస్సీ అండ్ ఎస్టీ అట్రాసిటీ చట్టం

**లక్ష్యాలు :**

ఈ పాఠం చదవటం ద్వారా విద్యార్థికి ఈ క్రింది అంశాలపై విషయ పరిజ్ఞానం కలిగించటం

- షెడ్యూల్డ్ కులాలకు, తెగలకు గల రాజ్యాంగ రక్షణలు
- షెడ్యూల్డ్ కులాల, తెగల కమీషనర్
- షెడ్యూల్డ్ కులాలకు, తెగలకు గల వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రాయోజిత కార్యక్రమాలు
- గిరిజన సంక్షేమం కోసం రాజ్యాంగపరమైన నిబంధనలు
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం యొక్క విశిష్ట లక్షణాలు.

**పాఠ్యాంశ్య విషయ నిర్మాణ క్రమం :**

3.1 పరిచయం

3.2 షెడ్యూల్డ్ కులాలు రాజ్యాంగ రక్షణాలు

3.2.1 షెడ్యూల్డ్ కులాలు,తెగల కమిషనర్

3.2.2 కేంద్ర ప్రయోజక పదకాలు

3.2.3 షెడ్యూల్డ్ కులాలకు వ్యతిరేకంగా నేరాలు

3.2.4 రాష్ట్రస్థాయిలో సంక్షేమ కార్యక్రమాలు

3.3 గిరిజన సంక్షేమం కోసం రాజ్యాంగపరమైన నిబంధనలు

3.3.1 షెడ్యూల్డ్ తెగల కోసం కేంద్ర ప్రయోజక పదకాలు

3.3.2 షెడ్యూల్డ్ కులాల మరియు ప్రతిష్టంభనను మెరుగు పరచడానికి సూచనలు /పరిహారాలు

3.4 SC, ST అట్రాసిటీ చట్టం – అవశ్యకత, లక్ష్యాలు

3.4.1 SC, ST అట్రాసిటీ చట్టం యొక్క విశిష్ట లక్షణాలు

3.4.2 SC, ST ల పై శిక్షార్హమైన అఘాయిత్యాలు

3.5 ముగింపు
3.6 సారాంశం
3.7 ముఖ్య పదకోశం
3.8 స్వీయ మదింపు ప్రశ్నలు
3.9 ఉపయుక్త గ్రంథాలు

## 3.1 పరిచయం :

భారతదేశం సంక్షేమ రాజ్యం, ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధికి కట్టుబడి ఉంది. ప్రత్యేకంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మరింత కృషి చేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా రాజ్యాంగ ప్రవేశిక, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు లోని సెక్షన్లు 38,39,46 భారతదేశ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు సామాజికంగా వెనుకబడిన సమూహాలు భారత రాజ్యాంగంలో ప్రత్యేక దృష్టిని పొందాయి. ఆర్థిక పురోగతి, జాతి నిర్మాణం కోసం ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. షెడ్యూల్డ్ కులాల మరియు తెగల వేగవంతమైన సామాజిక ఆర్థిక అభివృద్ధిని నిర్ధారించడానికి, సంక్షేమ కార్యక్రమాలు మరియు వాటిని అమలు చేయడానికి విధానాలు రూపొందించడానికి అనుకూలమైన వాతావరణం కూడా అవసరము. వీరి అభివృద్ధి కోసం ప్రత్యేక లక్ష్య ఆధారిత కార్యక్రమాలు చేపట్టడం పాటు వాటికి కావలసిన నిధులు కేటాయించడం, సబ్సిడీలు అందించడం, ఉద్యోగాలు మరియు విద్యాసంస్థలలో రిజర్వేషన్లు వంటి వివిధ కార్యక్రమం, ద్వారా షెడ్యూల్డ్ కులాల మరియు తెగల అభివృద్ధికి సంక్షేమ రాష్ట్రం అయిన భారతదేశం ఎంతగానో కృషి చేస్తున్నదని చెప్పవచ్చును.

పండిత రాజనీతిజ్ఞుడు మరియు దివంగత రాష్ట్రపతి ఎస్. రాధాకృష్ణన్ ప్రకారం, మనువు తన చాతున్వర్ణ భావనను పురోహితుడు, యోధుడు, వ్యాపారవేత్త మరియు కార్మికుడు అనే ఉద్దేశ్యంలో సమాజంలోని అన్ని వర్గాలకు సమాన హోదా,సమాన ప్రతిష్ట, మరియు సమాన విలువను అందించాలనే ఉద్దేశంతో ఆధారపడ్డారు. మరియు చరిత్ర యొక్క తరంగాలు విధా విధులు ఆధారిత చతుర్వర్నాన్ని వారసత్వంగా మార్చాయి. ఇది చివరికి దేశానికి గొప్ప శాపంగా మారింది. అన్ని వర్గాలలో శూద్రులు ఒకప్పుడు సామాజిక సోపాన క్రమం యొక్క అత్యల్ప స్థాయికి చేరుకున్నారు, అన్ని రకాల లేమిలను అనుభవించవలసి ఉంటుంది. ఈ అంటరాని వారు మరియు అణగారిన వర్గాల షెడ్యూల్డ్ కులాలుగా పేర్కొనబడ్డాయి.ఈ పదం మొదటిసారిగా భారత ప్రభుత్వ చట్టం, 1935 లో కనిపించింది. ఏప్రిల్ 1936లో, బ్రిటిష్ ప్రభుత్వం భారత ప్రభుత్వ ఉత్తర్వు. 1936ను నిర్దేశిస్తూ జారీ చేసింది. అప్పటి అస్సాం, బెంగాల్, బీహార్, బొంబాయి, సెంట్రల్ ప్రావిన్స్లు మరియు బేరార్, మద్రాస్, ఒరిస్సా, పంజాబ్ మరియు యునటెడ్ ప్రావిన్యాలలో కొన్ని కులాలు, జాతులు మరియు తెగల షెడ్యూల్డ్ కులాలుగా ఉన్నాయి.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 341ప్రకారం అంటరానితనం మరియు సామాజిక వ్యక్తులతో బాధపడుతున్న కొన్ని వెనుకబడిన తరగతులు/వర్గాలు షెడ్యూల్డ్ కులాలుగా ప్రకటించబడ్డాయి. రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత, భారత రాష్ట్రపతి రాజ్యాంగం ( షెడ్యూల్డ్ కులాలు,) ఆర్డర్ 1950 ప్రకారం షెడ్యూల్డ్ కులాల జాబితాను నోటిఫై చేశారు. వివిధ రాష్ట్రాల మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలను పేర్కొంటూ ఇప్పటివరకు 15 రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. ప్రస్తుతం ఉన్న షెడ్యూల్డ్ కులాలు/షెడ్యూల్డ్ తెగల జాబితాకు

ఏదైనా సవరణ పార్లమెంటరీ చట్టం ద్వారా చేయబడుతుంది. ప్రభుత్వం పక్షాన, షెడ్యూల్డ్ కులం లేదా తెగకు నిర్వచనం కూడా ఇవ్వలేదు. అధికారుల ఆనందంతో మాత్రమే ఒక సంఘం షెడ్యూల్డ్ కులం లేదా షెడ్యూల్డ్ తెగగా మారుతుంది.

ఆశ్చర్యపోనవసరం లేదు. కొన్ని సామాజిక, సాంస్కృతిక -- ఆర్థిక లక్షణాలను కలిగి ఉన్న సంఘం ఒక రాష్ట్రం కేంద్రపాలిత ప్రాంతంలో షెడ్యూల్డ్ కులం లేదా తెగ అయితే మరొక రాష్ట్రంలో కాదు. కేవలం రాజకీయ కారణాలతో మాత్రమే కాకుండా, కొంతమంది సామాజిక శాస్త్రవేత్తల సలహా మేరకు కొన్ని సంఘాలు ప్రయోజనాలను పొందేందుకు షెడ్యూల్డ్ చేయబడ్డాయి. అయితే హిమాచల్ ప్రదేశ్ లోని తమ పొరుగువారితో సమానంగా ఉన్న లడాఖులు చివరకి తమను తాము షెడ్యూల్డ్ చేసుకోవడానికి హింసను ఆశ్రయించారు. మొత్తం షెడ్యూల్డ్ కులాల కార్మికులతో 50శాతం మంది వ్యవసాయ కార్మికులు మరియు 28శాతం మంది చిన్న మరియు సన్నకారు రైతులు మరియు పంటలను పంచుకుంటున్నారు. దేశంలోని పశ్చిమ ప్రాంతంలో దాదాపు అన్ని నేత కార్మికులు షెడ్యూల్డ్ కులాలకు చెందినవారు మరియు దేశంలోని తూర్పు ప్రాంతంలో అన్ని మత్స్యకారులు షెడ్యూల్డ్ కులాలకు చెందినవారు. స్కావెంజింగ్, ఫ్లేయింగ్, టానింగ్ మొదలయిన అపరిశుభ్రమైన వృత్తులు దాదాపు పూర్తిగా షెడ్యూల్డ్ కులాలకే మిగిలిపోయాయి. పట్టణ ప్రాంతంలో రిక్షా పుల్లర్లు, బండ్లు లాగేవారు. భవన నిర్మాణ కార్మికులు, బీడీ కార్మికులు మరియు ఇతర అసంఘటిత వ్యవసాయతర కూలి కార్మికులు మరియు పౌర పారిశుధ్య కార్మికులు షెడ్యూల్డ్ కులాలకు చెందినవారు. దారిద్ర్య రేఖకు దిగువన నివసించేవారిలో అత్యంత పేదవారిలో వారు ఉన్నారు.

జనాభా ఇతర వర్గాలలో లేనివారు మరియు అణగతొక్కబడినవారు ఉన్నప్పటికీ, భారతదేశ జనాభాలో పేదరికం, అసాధారణమైన అజ్ఞానం మరియు అసమానమైన మూఢనమ్మకాలతో జీవిస్తున్న అణగారిన వర్గంలోని ప్రధాన భాగం షెడ్యూల్డ్ కులాల నుంచి వచ్చింది. అణగారిన ప్రజలలో కూడా, హరిజనులు శతాబ్దాలుగా ఆచరణాత్మకంగా బానిసత్వం, అవమానాలు మరియు పూర్తిగా నిస్సహాయతతో జీవించారు.

## 3.2 రాజ్యాంగ రక్షణలు :

రాజ్యాంగ షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర బలహీన వర్గాలకు వారి విద్య మరియు ఆర్థిక ప్రయోజనాలను ప్రోత్సహించే లక్ష్యంతో మరియు సామాజిక వైకల్యాలను తొలగించే లక్ష్యంతో ప్రత్యేకంగా లేదా పౌరులుగా వారి సాధారణ హక్కులపై పట్టుబడటం ద్వారా రక్షణ మరియు రక్షణలను నిర్దేశిస్తుంది. రాజ్యాంగం రక్షణాలు క్రింది విధంగా వివరించవచ్చు.

1. అంటరానితనం నిర్మూలన మరియు దాని ఆచారాన్ని ఏ రూపంలోనైనా నిషేధించడం (ఆర్టికల్ – 17);
2. వారి విద్యా మరియు ఆర్థిక ప్రయోజనాలను ప్రోత్సహించడం మరియు సామాజిక అన్యాయం మరియు అన్ని రకాల దోపిడీల నుండి రక్షణ ( ఆర్టికల్ – 76);
3. హిందువులలోని అన్ని తరగతులు మరియు విభాగాలకు ప్రజా స్వభావంగల హిందూమత సంస్థల చట్టం ద్వారా తెరచివేయడం. ( ఆర్టికల్ – 25 B);
4. దుకాణాలు, పబ్లిక్ రెస్టారెంట్లు, హోటళ్ళు మరియు పబ్లిక్ వినోద ప్రదేశాలు లేదా బావులు, ట్యాంకులు, స్నానఘాట్లు, రోడ్లు మరియు రిసార్టులను పూర్తిగా లేదా పాక్షికంగా నిర్వహించే ప్రదేశాలకు యాక్సెస్ కు

సంబందించి ఏదైనా వైకల్యం, భాధ్యత, పరిమితి లేదా షరతులను తొలగించడం రాష్ట్ర విదుల నుండి లేదా సాధారణ ప్రజల వినియోగానికి అంకితం చేయబడింది. (ఆర్టికల్ – 15(2) );

5. పౌరులందరు స్వేచ్ఛగా తిరగడానికి, స్థిరపడడానికి మరియు ఆస్తిని సంపాదించడానికి గల సాధారణ హక్కులను ఏదైనా షెడ్యూల్డ్ తెగల ప్రయోజనాల కోసం చట్టం ద్వారా తగ్గించడం.(ఆర్టికల్ – 19(5) );

6. రాష్ట్రంచే నిర్వహించబడే విద్యాసంస్థలలో ప్రవేశాన్ని నిషేధించడం లేదా ఏదైనా తిరస్కరించటం లేదా రాష్ట్ర నిధుల నుండి గ్రాంట్ పొందడం. (ఆర్టికల్ – 29(2) );

7. తగిన ప్రాతినిధ్యం లేని పక్షంలో ప్రభుత్వ సర్వీసులో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించేది రాష్ట్రాన్ని అనుమతించడం మరియు ప్రభుత్వ సేవలకు నియామకాలు చేయడంలో షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల వాదనలను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్రాన్ని కోరడం. (ఆర్టికల్ – 16&335);

8. 25 జనవరి 2000 వరకు షెడ్యూల్డ్ కులాలు మరియు తెగలకు లోక్ సభ మరియు రాష్ట్ర విధానసభలో ప్రత్యేక ప్రాతినిధ్యం (ఆర్టికల్ – 330,332 ,&334);

9. రాష్ట్రంలో ట్రైబ్స్ అడ్వైజరీ కౌన్సిల్ మరియు ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయడం ద్వారా మరియు వారి సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి మరియు వారి ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్రంలో ప్రత్యేక అధికారిని నియమించడం (ఆర్టికల్ – 164 & ఐదవ షెడ్యూల్);

10. షెడ్యూల్డ్ మరియు తెగల ప్రాంతాల పరిపాలన మరియు నియంత్రణ కోసం ప్రత్యేక సదుపాయం (ఆర్టికల్ – 244 & ఐదవ మరియు ఆరవ షెడ్యూల్ లు );

11. మానవులలో ట్రాఫిక్ నిషేదం మరియు బలవంతపు శ్రమ (ఆర్టికల్ – 23);

వారి తగినంత ప్రాతినిద్యాన్ని సులభతరం చేయడానికి, వయోపరిమితి సడలింపు, అనుకూలత ప్రమాణం, ప్రత్యేక నియామకం విషయం లో మాత్రమే అనుభవానికి సంభందించిన అర్హత వంటి రాయితీలు, అవసరమైన చోట మాత్రమే మరియు పరిశోధన కోసం అవసరమైన గ్రూప్ A యొక్క అత్యల్ప గ్రేడ్ వరకు శాస్త్రీయ మరియు సాంకేతిక పోస్టులను చేర్చడం. రిజర్వేషన్ల పథకం అందించబడింది. అదే సమయంలో, ఎంప్లాయిమెంట్ ఎక్సైంజీలకు నోటిఫికేషన్లు లేదా వార్త పత్రికలలో ప్రకటనలు, ఖాళీలు రిజర్వేషన్లు, షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కోసం గ్రూప్ C మరియు D (క్లాస్ III & IV) పోస్టులు షెడ్యూల్డ్ కేంద్రీకృత ప్రాంతాలలో ఉన్న ఆల్ ఇండియా రేడియో స్టేషన్లలో ప్రకటించబడ్డాయి. ఈ ప్రయోజనం కోసం నమోదు చేయబడిన షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల స్వచ్ఛంద సంఘాలకు మరియు రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల SC/ST సంక్షేమ డైరెక్టర్లకు తెలియజేయబడింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా భర్తీ చేయడానికి ఖాళీలు పరీక్ష ద్వారా కాకుండా, మొదటి సందర్భంలో ప్రత్యేకంగా షెడ్యూల్డ్ కులాలు /షెడ్యూల్డ్ తెగల కోసం, రిజర్వ్ చేయబడినట్లు ప్రకటించబడతాయి మరియు మొదటి ప్రకటన పనికిరానిది అయితే తిరిగి ప్రకటన చేయబడతాయి. రెండవ ప్రకటన తర్వాత, షెడ్యూల్డ్ కులాలు/తెగల అభ్యర్ధులు అందుబాటులో లేకుంటే ఇతర కమ్యూనిటీ అభ్యర్థులను కూడా పరిగణించవచ్చును.

షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్లు మొత్తం ఖాళీలు సంఖ్యలో 50 శాతం సీలింగ్ కు లోబడి ఉంటాయి. ఈ రిజర్వేషన్ల పథకాన్ని ప్రభుత్వ రంగ సంస్థలు కూడా అనుసరిస్తున్నాయి. ప్రభుత్వం నుండి గణనీయమైన గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ అందుకుంటున్న స్వచ్ఛంద ఏజెన్సీలు కూడా తమ సంస్థల్లో రిజర్వేషన్ స్కీమ్ లోని నిర్దిష్ట లక్షణాలను పాటించాల్సిన అవసరం ఉంది.SC/ST లకు సీట్లను రిజర్వ్ చేసేలా ప్రైవేట్ రంగ సంస్థలను ఆదేశించే సాధ్యా సాధ్యాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది.

### 3.2.1 షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కోసం కమీషనర్ :

రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగల కోసం ఒక ప్రత్యేక అధికారిని నియమించింది, అతను రాజ్యాంగం ప్రాకారం షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కోసం అందించిన భద్రతలకు సంభందించిన అన్ని విషయాలను పరిశోధించడానికి మరియు నిషేదించడానికి విధిగా నియమించబడ్డాడు. నిర్ణీత వ్యవధిలో ఈ రక్షణలు పనిపై అధ్యక్షుడు దానికి అనుగుణంగా, సాధారణంగా షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కమీషనర్ అని పిలవబడే ప్రత్యేక అధికారిని రాష్ట్రపతి ఎప్పటికప్పుడు నియమిస్తారు. సమస్య యొక్క పరిమాణాన్ని పరిగణనలోకి తీసుకుంటే, ప్రత్యేక అధికారి యొక్క పనితీరు మరియు అధికారంతో పాటు, ఈ విషయాలను ప్రజా జీవితంలో ప్రముఖులు మరియు హోదా కలిగిన వ్యక్తులతో కూడిన ఉన్నత స్థాయి కమీషన్ కు తగిన విధంగా అప్పగించాలని ప్రభుత్వం అభిప్రాయపడింది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 ప్రకారం నియమించబడిన ప్రత్యేక అధికారితో సహా ఒక చైర్మన్ మరియు నలుగురు సభ్యులకు మించకుండా ఉండేలా ఈ ప్రయోజనం కోసం ఒక కమీషన్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కమీషన్ చైర్మన్ మరియు సభ్యుల పదవీకాలం సాధారణంగా మూడు సంవత్సరాలకు మించదు. కమీషన్ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీ లో ఉంది.

ప్రతిపాదిత కమీషన్ యొక్క విధాలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 ప్రకారం ప్రత్యేక అధికారికి ప్రస్తుతం అప్పగించబడిన విధులకు అనుగుణంగా ఉంటాయి మరియు ఈ క్రింది విధంగా ఉంటాయి.

1. రాజ్యాంగంలో షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కోసం అందించిన భద్రతలకు సంభందించిన అన్ని విషయాలను పరిశోధించడం. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కోసం పబ్లిక్ సర్వీస్ లలో నిర్దేశించిన రిజర్వేషన్లు ఆచరణలోకి అమలులో ఉన్న విధానాన్ని సమీక్షించి, ఇది ఇతర అంశాలమధ్య ఉండాలి.
2. ఐదేళ్ల వ్యవధిలో అంటరానితనం మరియు వ్యక్తిగత వివక్షను తొలగించే లక్ష్యంతో పౌర హక్కుల చట్టం, 1995 యొక్క రక్షణ అమలును అధ్యయనం చేయడం.
3. షెడ్యూల్డ్ కులాలు లేదా షెడ్యూల్డ్ తెగలకు చెందిన వ్యక్తులపై నేరాల కమీషన్ కు సంభందించిన సామాజిక – ఆర్థిక మరియు ఇతర సంభందిత పరిస్థితులను నిర్ధారించడం. అమలులో ఉన్న చట్టాలలోని అవరోధాల తొలగింపును నిర్ధారించడం మరియు చర్యలతో సహా తగిన పరిష్కార చర్యలను సిఫార్సు చేయడం నేరాల యొక్క సత్వర విచారణను నిర్ధారించండి.

4. షెడ్యూల్డ్ కులాలు లేదా షెడ్యూల్డ్ తెగలకు చెందినవారని క్లెయిమ్ చేసి ఏ వ్యక్తికైనా అందించబడిన ఏదైనా రక్షణల తిరస్కరణను సంభందించిన వ్యక్తిగత ఫిర్యాదులను విచారించడం

కమీషన్ తన విధాల నిర్వహణలో దాని సొంత విధానాన్ని రూపొందించుకుంటుంది. భారత ప్రభుత్వంలోని అన్ని మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలు అటువంటి సమాచారం మరియు పత్రాలను అందజేస్తాయి మరియు ఎప్పటికప్పుడు కమీషన్ ద్వారా అవసరమైన సహాయాన్ని అందిస్తాయి. రాష్ట్ర ప్రభుత్వాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనలు మరియు ఇతర సంభందిత సంస్థలు కమీషన్ కు తమ పూర్తి సహకారం మరియు సహాయాన్ని అందజేస్తాయని భారత ప్రభుత్వం విశ్వసిస్తోంది.

కమీషన్ తమ కార్యకలాపాలు మరియు సిఫార్సులను వివరిస్తూ రాష్ట్రపతికి వార్షిక నివేదికను అందజేస్తుంది. ఏది ఏమైనప్పటికి, కమీషన్ తమ పని పరిధిలోని విషయాలపై అవసరమని భావించే ఏ సమయంలోనైనా ప్రభుత్వానికి నివేదికలను సమర్పించకుండా ఇది నిరిదించదు. వార్షిక నివేదిక, సిఫార్సులపై తీసుకున్న చర్యలను వివరించే మెమొరాండం మరియు సిఫార్సులను ఆమొదించకపోవడానికి గల కారణాలు వివరిస్తూ, కేంద్ర ప్రభుత్వానికి సంభందించినంతవరకు పార్లమెంటు ప్రతి సభ యందు ఉంచబడుతుంది.

**SC, ST జాతీయ కమీషన్ యొక్క విధాలు :**

1. అంటరానితనం మరియు సామాజిక వివక్ష యొక్క విస్తృతి మరియు దానివలన ఉత్పన్నమయ్యే మరియు ప్రస్తుత చర్యల ప్రభావాన్ని అధ్యయనం చేయడం మరియు తదుపరి చర్యలను సిఫార్సు చేయడం
2. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వ్యక్తులపై నేరాల కమీషన్ కు దారితీసే సామాజిక – ఆర్థిక మరియు ఇతర సంభందిత పరిస్థితులను అధ్యయనం చేయడం; మరియు అటువంటి నేరాలపై సత్వర విచారణ జరిగేలా తగిన పరిష్కారం చర్యలను సిఫార్సు చేయడం.
3. 3. అన్ని అంశాలలో సమాజంలోని ప్రధాన స్రవంతిలో ఈ సమూహాల ఏకీకరణను నిర్ధారించే ఉద్దేశ్యంతో షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి సంభందించిన వివిధ అంశాలపై అధ్యయనాలు చేయడం. వీటిలో సామాజిక, ఆర్థిక అభివృద్ధి, విద్య, వాణిజ్యం, , సాహిత్యం, భాష, హౌసింగ్, కమ్యూనికేషన్, వ్యవసాయం, అటవీ, ఉద్యానవనం, చేపల పెంపకం, పునరావాసం, కాలుష్యం మరియు పర్యావరణం. మరియు
4. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి సంభందించిన ఏదైనా అంశానికి సంభందించిన సాధారణ విధానాలను రూపొందించడంలో షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల జాతీయ కమీషన్ కు అప్పగించబడే ఇతర విధాల కేంద్ర ప్రభుత్వం సరైనదని భావించవచ్చు.

**3.2.2 కేంద్ర ప్రాయోజిత పథకాలు :**

**షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లు :**

పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ల పథకం అనేది షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల విద్యార్థులకు పోస్ట్ – మెట్రిక్యులేట్ విద్యను అభ్యసించడానికి ఆర్థిక సహాయం అందించడానికి మీన్స్ టెస్ట్ లో తల్లి తండ్రులు/సంరక్షకులు

సంతృప్తి చెందిన అర్హులైన షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల విద్యార్థులకు ఏదైనా గుర్తింపు పొందిన విద్యాసంస్థలలో ప్రవేశం పొందినవారు స్కాలర్షిప్ లకు అర్హులు. ఈ పథకాన్ని భారత ప్రభుత్వం రూపొందించిన నిబంధనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు / కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనలు అమలు చేస్తాయి. మరియు విద్యార్థులు చదువుకునే ప్రదేశంలో సంబంధం లేకుండా విద్యార్థులు ఏ రాష్ట్రానికి చెందినా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా స్కాలర్షిప్ ను పొందుతారు. స్కాలర్షిప్ లు సంవత్సరానికి ప్రాతిపదికను మంజూరు చేయబడతాయి.

పథకం కింద, ప్రతి ప్రణాళిక యొక్క చివరి సంవత్సరంలో చేరిన ఖర్చు స్థాయి రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు కట్టుబడి ఉంటుంది. మరియు వారి సొంత నిధుల నుండి వాటిని భరిస్తుంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలకు నిబద్దతతో కూడిన భాధ్యత కంటే ఎక్కువ ఖర్చును తిరిగి చెల్లించడం ద్వారా ఆర్ధికంగా సహాయం చేస్తుంది.

**అపరిశుభ్రమైన వృత్తులలో నిమగ్నమైనవారి పిల్లలకు ప్రీ – మెట్రిక్ స్కాలర్షిప్ లు : –**

ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం అపరిశుభ్రమైన వృత్తులలో నిమగ్నమై ఉన్న వారి పిల్లలకు మంచి నాణ్యమైన విద్యను అందించడం. స్కావెంజింగ్, ప్లేయింగ్ మరియు స్వీపర్లను లైవ్ కు దూరంగా హాస్టళ్లలో ఉంచడం ద్వారా స్కావెంజింగ్ ఉద్యోగంతో సాంప్రదాయిక సంబంధం కలిగి ఉంటారు. ఈ అపరిశుభ్రమైన పరిసరాలలో, వారి తల్లిదండ్రులు 6 నుండి 7 తరగతుల వరకు చదువుతున్న విద్యార్థులకు ప్రతి బిడ్డకు స్కాలర్షిప్ ఇస్తారు. ప్రభుత్వ వసతి అందుబాటులో లేని హాస్టల్ భవనాలను అద్దెకు అందించడం కోసం, విద్యార్థుల సంఖ్య 20 కంటే ఎక్కువ ఉన్న చోట పూర్తి సమయం హాస్టల్ వార్డెన్ ని నియమించేందుకు కూడా నిభందనలు రూపొందించబడ్డాయి. లేకుంటే పాఠశాల ఉపాధ్యాయుల్లో ఒకరిని కొంత అదనపు వేతనంపై హాస్టల్ వార్డెన్ గా నియమిస్తారు.

**మెడికల్ మరియు ఇంజనీరింగ్ కళాశాలల్లో చదువుతున్న షెడ్యూల్డ్ కులాలు / తెగ విద్యార్థుల కోసం బుక్స్ బ్యాంకులు :**

ఈ పథకం దేశంలో మెడికల్ మరియు ఇంజనీరింగ్ డిగ్రీ కోర్సులను అభ్యసిస్తున్న షెడ్యూల్డ్ కులం మరియు షెడ్యూల్డ్ తెగ విద్యార్థుల కోసం బుక్స్ బ్యాంక్ ల ఏర్పాటుకోసం 50:50 ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వాలు /కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్ర సమయం అందించబడుతుంది. ఈ పథకం కింద ముగ్గురు విద్యార్థుల బృందానికి పాఠ్యపుస్తకాల సెట్ ను అందజేస్తారు.ఇక సెట్ యొక్క జీవితకాలం మూడు సంవత్సరాలుగా నిర్ణయించబడుతుంది.

**షెడ్యూల్డ్ కులాల కోసం బాలికల వసతి గృహాల పథకం :**

ఈ పథకం క్రింద మధ్య, ఉన్నత పాఠశాలలు, కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలలో చదువుతున్న షెడ్యూల్డ్ కులాల కు చెందిన బాలికలకు హాస్టల్ సౌకర్యాలను అందించడానికి హిస్టల్ భవనాల నిర్మాణానికి 50:50 ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వాలు / కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనకు కేంద్ర సహాయం అందించబడుతుంది. ఇప్పటికీ ఉన్న హాస్టల్ భవనాలను అవసరమైన పొడిగింపు కోసం సంభందిత రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా స్వచ్ఛంద సంస్థలకు కేంద్ర సహాయం అందించబడుతుంది కానీ కొత్త హాస్టళ్ల నిర్మాణానికి కాదు. ఈ సందర్భంలో మొత్తం ఖర్చులో 10 శాతం గ్రాంటీ సంస్థలు భరించాలి మరియు మిగిలిన 90% కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య 50:50 ప్రాతిపదికన

పంచుకోవాలి. ఒక్కో హాస్టల్ లో 100మంది వరకు విద్యార్థులకు వసతి కల్పించవచ్చు. అందులో 10% సీట్లు నాన్ – షెడ్యూల్డ్ కులాలు – తెగలకు కేటాయించబడతాయి.

**షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కోసం కోచింగ్ మరియు అనుబంధ పథకం :**

షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్యాన్ని మెరుగు పరచడానికి కేంద్ర ప్రభుత్వం మరియు పబ్లిక్ అండర్ టేకింగ్ ల క్రింద వివిధ ఉద్యోగాలు మరియు సేవలలో సంక్షేమ మంత్రిత్వ శాఖ కేంద్ర ప్రాయోజిత కోచింగ్ మరియు అనుబంధ పథకం కార్యక్రమాన్ని చేపట్టింది. ఈనోధకం క్రింద UPSC స్టాఫ్ సెలక్షన్ కమిషన్, స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరియు ఇతర రిక్రూటింగ్ ఏజెన్సీలు నిర్వహించే వివిధ పోటీ పరీక్షలకు హాజరు కావాలనుకునే షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగ అభ్యర్థులకు ప్రీ – ఎగ్జామినేషన్ కోచింగ్ సౌకర్యాలు అందించబడతాయి. ప్రస్తుతం 80 కి పైగా కోచింగ్ సెంటర్లు నడుస్తున్నాయి. 50:50 ప్రాతిపదికన కోచింగ్ సెంటర్ల కోసం రాష్ట్ర ప్రభుత్వాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు కూడా కేంద్రం సహాయం అందించబడుతుంది.

విశ్వ విద్యాలయాలు ద్వారా నేరుగా నిర్వహించబడే కేంద్రాలలో వారికి 100% ప్రాతిపదికన ఆర్థిక సహాయం అందించబడుతుంది. ప్రభుత్వం 1989 (శ్రీమతి డాక్టర్ రాజేంద్ర కుమారి బాజ్ పాయ్, సంక్షేమ శాఖ మాజీ మంత్రి) నుండి వైద్య మరియు ఇంజినీరింగ్ కోర్సులలో ప్రవేశానికి సంబందించిన పరీక్షలకు కోచింగ్ సౌకర్యాలను అందించాలని నిర్ణయించింది.

**షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థలు :**

రాష్ట్రాలలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్పొరేషన్లు ఆర్థికాభివృద్ధికి సంభందించిన బ్యాంకింగ్ పథకానికి సంభందించి షెడ్యూల్డ్ కులాల కుటుంబాలు మరియు ఆర్థిక సంస్థల మధ్య అంతర్ ముఖాన్ని అందించాలని భావిస్తాయి.షెడ్యూల్డ్ కులాల గణనీయమైన జనాభా ఉన్న 18 రాష్ట్రాలు మరియు 3 కేంద్రపాలిత ప్రాంతాలు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేశాయి. భారత ప్రభుత్వం రాష్ట్రాలు తమ కార్పొరేషన్లలోనీ వాటా మూలధన పెట్టుబడికి 49% చొప్పున రాష్ట్రాల వాటాకు 51% చొప్పున సహాయాన్ని అందజేస్తుంది మరియు ఇది కార్పొరేషన్లు తమ కార్యకలాపాలను విస్తరించడంలో సహాయపడింది.

సంక్షేమం మంత్రిత్వ శాఖ మరియు వ్యవసాయ ఆర్థిక సంస్థ సంయుక్తంగా ఏప్రిల్ 1987లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్పొరేషన్ల 3వ జాతీయ సదస్సును ఢిల్లీ లో ఏర్పాటు చేశాయి. సదస్సులో పాల్గొన్న వారిలో స్టార్ సోషల్ వెల్ఫేర్/షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖల కార్యదర్శులు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్పొరేషన్ల మేనేజింగ్ డైరెక్టర్లు మరియు ఇతర సీనియర్ అధికారులు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నా బోర్డ్, డిపాజిట్ ఇన్సూరెన్స్ మరియు క్రెడిట్ గారెంటి కార్పొరేషన్ ప్రతినిధులు ఉన్నారు. DICGC మరియు బ్యాంకింగ్ సంస్థలు, సంక్షేమ మంత్రిత్వ శాఖ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ, షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కమీషన్, షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కోసం కమీషనర్ కార్యాలయం. మార్జిన్ మన లోన్ ప్రోగ్రామ్ కు ప్రత్యామ్నాయంగా రూపొందించబడిన షెడ్యూల్డ్ కులాలు అభివృద్ధి కార్పొరేషన్ల ద్వారా షెడ్యూల్డ్ కులాల కుటుంబాల అభివృద్ధికి కొత్త నమూనా సహాయం ఈ సదస్సు యొక్క థీమ్.

**షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థలు :**

రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్పొరేషన్లు ఆర్థికాభివృద్ధికి సంభందించిన బ్యాంకింగ్ పథకానికి సంభందించి షెడ్యూల్డ్ కులాల కుటుంబాలు మరియు ఆర్థిక సంస్థల మధ్య అంతర్ ముఖాన్ని అందించాలని భావిస్తాయి. షెడ్యూల్డ్ కులాల గణనీయమైన జనాభా ఉన్న

**షెడ్యూల్డ్ కులాల కోసం స్వచ్ఛంద సంస్థలకు సహాయం :**

ఈ పథకం కింద షెడ్యూల్డ్ కలాలు మరియు షెడ్యూల్డ్ తెగల సంక్షేమంలో నిమగ్నమై ఉన్న అఖిల భారత స్వచ్ఛంద సంస్థలకు 100% ప్రాతిపదికన కేంద్రం సహాయం అందించబడుతుంది.1986–87 సంవత్సరంలో 13వ స్వచ్ఛంద సంస్థలకు రూ.80.40 లక్షల కేంద్ర గ్రాంట్ – ఇన్ – ఎయిడ్ విడుదల చేయబడింది మరియు 1987–88 సంవత్సరానికి ఈ పథకానికి రూ.1 కోటి ఖర్చు చేయబడింది.

**నేషనల్ ఓవర్సీస్ స్కాలర్షిప్ లు :**

నేషనల్ ఓవర్సీస్ స్కాలర్షిప్ ల పథకం అనేది షెడ్యూల్డ్ కులాలు/షెడ్యూల్డ్ తెగలు, డీనోటిఫైడ్, సంచార మరియు సెమీ సంచార జాతుల అభ్యర్థులను పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువుల కోసం విదేశాలకు వెళ్లేందుకు వీలుగా కల్పించే నాన్ – ప్లాన్ స్కీమ్ మరియు దేశంలో తగిన సౌకర్యాలు అందుబాటులో లేని ఇంజినీరింగ్ టెక్నాలజీ మరియు ఇతర విషయాలలో పోస్ట్ – డాక్టోరల్ పరిశోధన మొదలైనవి.

**3.2.3 షెడ్యూల్డ్ కులాలు వ్యతిరేకంగా నేరాలు :**

షెడ్యూల్డ్ కులాలపై నేరాల సమస్య మరియు వారి రక్షణ నిరంతరం భారత ప్రభుత్వం దృష్టిని ఆకర్షిస్తోంది. షెడ్యూల్డ్ కులాల సభ్యులు ముఖ్యంగా బలహీనమైన స్థితిలో ఉన్నందున ఇది ప్రత్యేక పరిశీలనకు అర్హమైనది. ఈ విధానానికి అనుగుణంగా ముందు జాగ్రత్త మరియు నివారణ చర్యలతో కూడిన సమగ్ర మార్గాలు రూపొందించబడ్డాయి మరియు అవసరమైన చర్య కోసం రాష్ట్రాలకు తెలియజేయబడతాయి. షెడ్యూల్డ్ కులాలపై నేరాల దృగ్విషయాన్ని తొలగించడానికి మరియు వారిలో విశ్వాసం మరియు భద్రతను నిర్ధారించడానికి ఈ క్రింది చర్యలు తీసుకున్నట్లు లేదా ప్రతిపాదించబడినట్లు అనేక రాష్ట్రాలు నివేదించాయి.

1. షెడ్యూల్డ్ కులాలు సంభందించిన భూమి,వేతనాలు మొదలయిన వాటికి సంభందించిన వివాదాలను రాష్ట్రాలు తెలియజేసేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేసారు.
2. వారికి చెందిన లేదా వారికి కేటాయించిన భూములను సమర్థవంతంగా స్వాధీనం చేసుకునేలా చూడడానికి మరియు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగును కొనసాగించేలా చూడడానికి అన్ని ప్రయత్నాలు చేయబడతాయి మరియు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలలో భూ సంస్కరణల యంత్రాంగానికి అవగాహన కల్పించబడతాయి. ముఖ్యంగా కౌలు దారుల రక్షణ మరియు సీలింగ్ మిగులు భూము ుల పంపిణీకి సంభందించి వారి బాధ్యతలు.

3. ఇతరులచే షెడ్యూల్డ్ కులాలకు చెందిన భూముల్లోకి నేరపూరితంగా చొరబడిన సందర్భాలలో జోక్యం చేసుకోవాలని రాష్ట్రాలలోని పోలీస్ అధికారులకు ప్రత్యేకంగా ఆదేశాలు ఇవ్వబడ్డాయి. అంతేకాకుండా, వారిపై తీవ్రమైన నేరాల కేసులను స్పెషల్ రిపోర్ట్ కేసులుగా పరిగణించి, ఫిర్యాదులను సత్వరమే నమోదు చేసి, వెంటనే దర్యాప్తు ప్రారంభించాలని మరియు నేరస్థులకు నిరోధక శిక్షను నిర్ధారించే ఉద్దేశ్యంతో సమర్థవంతమైన ప్రాసిక్యూషన్ తో త్వరిత విచారణకు ఏర్పాట్లు చేయాలని వారు ఆదేశించారు.

4. వ్యవసాయ కులాల వారికి చట్టబద్దమైన కనీస వేతనాల కంటే తక్కువ కాకుండా వేతనాలు పొందేలా యంత్రాలు ఏర్పాటు చేయబడ్డాయి.

5. షెడ్యూల్డ్ కులాలకు న్యాయమైన రీతిలో వివాదాలను పరిష్కరించేందుకు ఉన్నతస్థాయి రెవెన్యూ మరియు పోలీసు అధికారులు సంఘటనా స్థలానికి వెళ్ళాలని సూచించారు. నేరస్థులను పట్టుకునే చర్యలను పర్యవేక్షించడం మరియు దర్యాప్తు పురోగతిపై నిఘా ఉంచడం వంటి బాధ్యతలను వారికి అప్పగించారు.

6. నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయబడ్డాయి. ఆ కోర్టులు ఆంధ్రప్రదేశ్, భీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ మరియు తమిళనాడు రాష్ట్రాలలో పనిచేస్తున్నాయి. పీసీఆర్ యాక్ట్ కేసుల విచారణను ప్రతి జిల్లాలో ఒక మెజిస్ట్రేట్ ను నామినేట్ చేయాలని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.

7. గుజరాత్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్ మరియు పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు SC/ST నేరాల బాధితులకు ఉపశమనం/ పరిహారం కోసం స్టాండింగ్ స్కీమ్ ను ఆమిదించాయి మరియు మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు కొన్ని మార్పులతో ఈ పథకాన్ని ఆమోదించగా, కేరళ మరియు తమిళనాడు రాష్ట్రాలు వేర్వేరు నష్టపరిహారాన్ని నిర్ణయించే పథకాలను రూపొందించారు. పంజాబ్ రాష్ట్రం ప్రతిపాదిత పథకాన్ని పరిశీలిస్తోంది.

8. బీహార్లో పదకొండు పోలీసు స్టేషన్లు మరియు మధ్యప్రదేశ్ లో ఏడు సబ్ – పోలీసు స్టేషన్లు షెడ్యూల్డ్ కులాలపై నేరాల కేసులను నమోదు చేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడ్డాయి.

9. సత్వర మరియు సమర్థవంతమైన చర్య కోసం ఉన్నతస్థాయి అధికారులు వ్యక్తిగతంగా భాధ్యత వహించారు.

10. అధికార పర్యటనల్లో ఉన్నప్పుడు, గ్రామాల్లోకి SC నివాస ప్రాంతాలలో తమ సమయాన్ని బాగా గడపాలని అధికారులకు ప్రత్యేకంగా సూచించడం జరిగింది

11. చాలా రాష్ట్రాలలో SC ki వ్యతిరేకంగా నేరాలు సక్రమంగా నమోదు చేయబడి సత్వరమే మరియు సరిగ్గా దర్యాప్తు చేయబడి, త్వరితగిన విచరించబడుతున్నయని నిర్ధారించడానికి DIG ఆధ్వర్యంలో ప్రత్యేక షెడ్యూల్డ్ కులాల సెల్ లు సిబ్బందితో ఏర్పాటు చేయబడ్డాయి.

12. చాలా రాష్ట్రాలలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమానికి సంభందించిన అంశాలను చూసేందుకు ముఖ్యమంత్రుల అధ్యక్షతన రాష్ట్రస్థాయి విధులు ఏర్పాటు చేయబడ్డాయి.

### 3.2.4 రాష్ట్ర స్థాయిలో సంక్షేమ కార్యక్రమాలు :

వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు / కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనలు తమ షెడ్యూల్డ్ కులాలు మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల ద్వారా షెడ్యూల్డ్ కులాల మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తాయి. పంజాబ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్ పర్యవేక్షణలో ఇద్దరు జాయింట్ డైరెక్టర్లు, ఒక డిప్యూటీ డైరెక్టర్, ఒక అకౌంట్ ఆఫీసర్ మరియు ముగ్గురు అసిస్టెంట్ డైరెక్టర్లు హెడ్ క్వార్టర్ లో పనిచేస్తారు. జిల్లా స్థాయిలో జిల్లా సంక్షేమ అధికారులు మరియు తహసీల్ స్థాయిలో 45 మంది తహసీల్ సంక్షేమ అధికారులు మరియు రాష్ట్రంలోని అన్ని కమ్యూనిటీ సెంటర్ లు / శిక్షణ – కమ్ – ప్రొడక్షన్ సెంటర్లకు ఒక మహిళా సంక్షేమ అధికారి భాధ్యత వహిస్తారు.

**రాష్ట్ర సంక్షేమ కార్యక్రమాలలో ఇవి ఉంటాయి :**

**ఎ) విద్యా మరియు శిక్షణ కార్యక్రమం :** షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు ప్రీ – మెట్రిక్ కోచింగ్; 6 నుంచి 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు మరియు స్టేషనరీ కొనుగోలు కోసం మంజూరు; చట్టం, మెడికల్ మరియు ఇంజనీరింగ్ పుస్తకాల కొనుగోలు కోసం సబ్సిడీ స్టేనోగ్రఫి శిక్షణ : J.B T/ B.Ed శిక్షణ : పోస్ట్ – మెట్రిక్ మరియు పోస్ట్ – గ్రాడ్యుయేట్ తరగతులలో చదువుతున్న షెడ్యూల్డ్ కులాల బాలికలకు మంజూరు ; పోటీ పరీక్షల కోచింగ్ కేంద్రాలు ( కేంద్ర ప్రాయోజిత పథకం ) : బాలికల హాస్టళ్లు – ( కేంద్ర ప్రాయోజిత పథకం ) పారిశ్రామిక వ్యాపారాలలో సాంకేతిక శిక్షణ ;

**బి) ఆర్థిక ప్రోత్సాహం :** వ్యవసాయ భూములు, స్టాంప్ డ్యూటీ, ఇళ్లు, బావుల కొనుగోలుకు సబ్సిడీ; ప్రత్యేక కాంపోనెంట్ ప్లాన్ కింద దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలను గుర్తించేందుకు సామాజిక – ఆర్థిక సర్వే

**సి) తరగతుల గృహ నిర్మాణం మరియు ఇతర కార్యక్రమాలు :** అంటరానితనం చట్టం కింద నమోదైన కేసులను రక్షించడానికి న్యాయ సహాయం, భూమి మరియు ఇతర స్థిరాస్తి నుండి బహిష్కరణకు సంభందించినది మొదలైనవి. ధర్మశాలలో మరియు చౌపల్స్ నిర్మాణానికి సబ్సిడీ, హరిజన బస్తీలలో పర్యావరణ మెరుగుదల, తాగునీటి బావుల పథకం, స్వీపర్లు / స్కవెంజర్లు, చర్మకారులు మొదలైన వారికి కొత్త ఇళ్ళ నిర్మాణానికి సబ్సిడీ; పిట్స్ అభివృద్ధికి సహాయం; ఇళ్ళ నిర్మాణం; గ్రామీణ మహిళల కోసం కమ్యూనిటీ కేంద్రాలు మరియు శిక్షణ – ఉత్పత్తి కేంద్రాలు; పనిచేసే తల్లులు / స్వీపర్లు మరియు స్కవెంజర్ల పిల్లలకోసం కేంద్రాలు తెరవడం ఉపాధి సెల్; పోస్ట్ – మెట్రిక్ స్కాలర్షిప్ ( కేంద్ర ప్రాయోజిత పథకం ).

పంజాబ్ షెడ్యూల్డ్ కులాల ల్యాండ్ డెవలప్మెంట్ అండ్ ఫైనాన్స్ కార్పొరేషన్ 1970 లో స్థాపించబడింది. రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల ఆర్థిక పురోభివృద్ధికి కర్తవ్యాన్ని చేపట్టడానికి ఈక్రింది విధులు కేటాయించబడ్డాయి :

1. వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు, మార్కెటింగ్ ప్రోసెసింగ్ ద్వారా ఆమోదించబడిన షెడ్యూల్డ్ కులాల సంస్థలు లేదా ఇతర ఏజెన్సీల ద్వారా సొంతంగా లేదా సహకారంతో ప్రణాళిక, ప్రచారం చేయడం మరియు చేపట్టడం. వ్యవసాయ ఉత్పత్తుల సరఫరా మరియు నిల్వ. చిన్న తరహా పరిశ్రమలు, భవన

నిర్మాణం, రవాణా మరియు రాష్ట్ర ప్రభుత్వం ఈ తరపున ఆమోదించబడిన ఇతర వ్యాపారాలు, వాణిద్యం లేదా కార్యకలాపాలు.

2. షెడ్యూల్డ్ కలాలు లేదా షెడ్యూల్డ్ కులాల సంస్థల సభ్యులకు నేరుగా లేదా అటువంటి ఏజెన్సీ ద్వారా ఏదైనా ప్రయోజనం కోసం కిరాయి – కొనుగోలు విధానంలో రుణాలతో సహా నగదు రూపంలో రుణాలు అందించడం ద్వారా వారికి ఆర్థిక సహాయం అందించడం.

3. షెడ్యూల్డ్ కులాలు లేదా షెడ్యూల్డ్ తెగల సంస్థల సభ్యులకు వ్యవసాయ లేదా పారిశ్రామిక యంత్రాలు లేదా పరికరాలను అద్దెకు ఇవ్వడం.

4. సభ్యుని షెడ్యూల్డ్ కులాలు లేదా షెడ్యూల్డ్ కులాల సంస్థలకు గ్రాంట్లు మరియు సబ్సిడీలు ఇవ్వడం మరియు తీసుకున్న రుణాలకు హామీ ఇవ్వడం.

**షెడ్యూల్డ్ తెగల సంక్షేమం :**

షెడ్యూల్డ్ అనే పదము రాజ్యాంగంలో మొదటిసారిగా ఉపయోగించబడింది. స్వాతంత్ర్యానికి పూర్వం రోజులలో ఉపయోగించిన పూర్వపు వ్యక్తీకరణలు ఆదిమతెగలు, వెనుకబడిన తెగలు మొదలైనవి. సామాజిక శాస్త్రవేత్తలందరికీ ఆమోదయోగ్యమైన తెగకు సార్వత్రిక నిర్వచనం లేదు, కానీ దివంగత D.N మంజూదార్ ఇచ్చిన తెగ నిర్వచనానికి గరిష్ట ఆమోదం ఉంది. అతను ఒక తీగను" ప్రాదేశిక అనుబంధం, ఎండోగామస్, వీధుల ప్రత్యేకత లేని, గిరిజన అధికారులచే పాలించబడే, వంశపారంపర్యంగా లేదా ఇతరత్రా, భాష లేదా మాండలికంలో ఐక్యమై, ఇతర తెగలు లేదా కులాల నుండి సామాజిక దూరాన్ని గుర్తిస్తూ, ఎటువంటి కళంకం లేకుండా ఇక సామాజిక సమూహం" అని నిర్వచించాడు. కుల నిర్మాణం విషయంలో గిరిజన సంప్రదాయాలు, నమ్మకాలు మరియు ఆచారాలను అనుసరించడం. గ్రహాంతర మూలాల నుండి ఆలోచనల సహజీకరణ యొక్క అసమానత; అన్నింటికంటే జాతి మరియు ప్రాదేశిక ఏకీకరణ యొక్క సజాతీయత గురించి స్పృహ కలిగి ఉంది. గిరిజన మూలం, ఆదిమ జీవన విధానం మరియు మారుమూల మరియు తక్కువ సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో నివాసం; మరియు అన్ని విధాలుగా సాధారణ వెనుకబాటుతనం వివిధ రాష్ట్రాల్లోని గిరిజనులకు సాధారణ లక్షణాలు.

## 3.3 గిరిజన సంక్షేమం కోసం రాజ్యాంగ పరమైన నిబంధనలు :

భారత రాజ్యాంగం షెడ్యూల్డ్ తెగల ప్రయోజనాలను ప్రోత్సహించడానికి మరియు పరిరక్షించడానికి వివిధ రక్షణలను అందిస్తుంది. రాజ్యాంగంలో ఆర్టికల్స్ 19,146,164,244,275,330,332,334,338,339,342 మరియు 5వ మరియు 6వ షెడ్యూల్ లలో ఉన్న నిబంధనలు ఈ విషయంలో షెడ్యూల్డ్ తెగల వారికి సంబంధితంగా ఉన్నాయి. షెడ్యూల్డ్ తెగలు మరియు షెడ్యూల్డ్ ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి భారత ప్రభుత్వం యొక్క భాధ్యత వారి అభివృద్ధికి నిధులు (ఆర్టికల్ 275) మాత్రమే కాకుండా వారితో సంప్రదించి మరియు వారి సహకారంతో వేగవంతమైన సామరస్య పూర్వక అభివృద్ధికి విధానాలు మరియు కార్యక్రమాలను రూపొందించడం కూడా ప్రభుత్వ బాధ్యతగా విస్తరించింది.

**ఇరవై పాయింట్ల కార్యక్రమం :** షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం నిచ్చే కొత్త 20 పాయింట్ల ఆర్థిక కార్యక్రమం 1986లో గిరిజన అభివృద్ధికి ఉన్న ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి సంబంధించిన మొత్తం విధానం, ప్రణాళిక మరియు కార్యక్రమాల సమన్వయం కోసం నోడల్ మంత్రిత్వ శాఖ, గిరిజనులకు సంభందించిన క్రింది – అంశాలకు

1. మంత్రిత్వ శాఖ శ్రద్ధ వహిస్తుంది.
2. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలకు న్యాయం
3. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలకు నీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించడం
4. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కోసం ఇళ్ళ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టడం
5. కలప మరియు అటవీ ఉత్పత్తులను పొందే గిరిజన జనాభా మరియు స్థానిక కమ్యూనిటీలు సంప్రదాయ హక్కును రక్షించడం.

భారత దేశంలోని బ్రిటీష్ ప్రభుత్వం ప్రధానంగా గిరిజన ప్రాంతాలలో ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధికి కాకుండా నిర్వహణ లేదా శాంతి భద్రతలకు సంబంధించినదిగా ఉండేది. అస్సాంలో ' భాహిష్కరణ ' విధానాన్ని అనుసరించారు మరియు తెలిసిన పూర్వీకులు ఉన్న మిషనరీలు తప్ప బయటి వ్యక్తులెవరు అక్కడికి వెళ్ళడానికి అనుమతుంచబడలేదు. దేశానికి స్వాతత్ర్యం వచ్చినప్పటి నుండి షెడ్యూల్డ్ తెగల వారి జీవన ప్రయోజనాలను పెంచడం, గిరిజన ప్రాంతాల్లో వ్యవసాయం మరియు పరిశ్రమలను అభివృద్ధి చేయడం. వారి విద్య, సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి అందించడం వంటి ముఖ్య కార్యక్రమాలు నిర్దేశించబడ్డాయి.

### 3.3.1 షెడ్యూల్డ్ తెగల కోసం కేంద్ర ప్రాయోజిత పథకాలు :

షెడ్యూల్డ్ తెగల కోసం మూడు కేంద్ర ప్రాయోజిత పథకాలు ఉన్నాయి.

అవి : 1) షెడ్యూల్ తెగల కోసం బాలికల వసతి గృహాలు, 2) పరిశోధన మరియు శిక్షణ, 3) స్వచ్ఛంద సంస్థల సహాయం.

1) **బాలికల వసతి గృహాలు :** షెడ్యూల్డ్ తెగల కోసం బాలికల వసతి గృహాల పథకం మూడవ పంచవర్ష ప్రణాళిక నుండి అమలులో ఉంది. గిరిజన వర్గాల మధ్య బాలికల విద్యను ప్రోత్సహించడంలో ఈ పథకం గణనీయంగా సహాయపడింది. ఈ అంశానికి అయ్యే ఖర్చు రాష్ట్రం మరియు కేంద్రం మధ్య మ్యాచింగ్ ప్రాతిపదికన అంటే 50:50 ప్రకారం కేటాయించబడుతుంది.

2) **గిరిజన పరిశోధన మరియు శిక్షణ :** హైదారాబాద్, గౌహతి, రాంచీ, అహ్మదాబాద్, కాలికట్, భోపాల్, పూణే, భువనేశ్వర్, ఉదయ్ పూర్, లక్నో మరియు కలకత్తాలో సంస్థలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇంఫాల్ లో మరో పూర్తి స్థాయి గిరిజన పరిశోధనా సంస్థను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించారు. ఈ సంస్థలు పరిశోదన, మూల్యాం కోసం, గణాంక సమాచార సేకరణ, శిక్షణ మరియు గిరిజన ఉప ప్రణాళికల పత్రాల తయారీలో వృత్తి పరమైన ఇన్ పుట్ అందించడం ద్వారా అభివృద్ధి ప్రయత్నాలకు గణనీయంగా సహకరిస్తున్నాయి. ఈ

పథకం భాగస్వామ్య ప్రాతిపదికన నిర్వహించబడుతుంది. ప్రణాళిక అంశాలకు సంభందించిన వ్యయాన్ని 50:50 నిష్పత్తిలో కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్థాయి. కార్యకలాపాలకు మార్గ నిర్దేశం చేయడానికి మరియు సమన్వయం చేయడానికి 1986-87 లో సెంట్రల్ ట్రైబల్ రీసెర్చ్ అడ్వైజరీ కౌన్సిల్ ను ఏర్పాటు చేశారు. ఈ సంస్థలు ఈ పథకంలోని మరో రెండు భాగాలు: గిరిజన సమస్యలపై పని చేస్తున్న విద్యార్థులకు పరిశోధనా ఫెలోషిప్ లు మంజూరు చేయడం మరియు నిపుణుల సంస్థలచే పరిశోధన ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వడం. స్కాలర్ షిప్ హెబాల్టలను సంక్షేమ మంత్రిత్వ శాఖలో సక్రమంగా ఏర్పాటు చేసిన కమిటీ ఎంపిక చేసింది.

3) **స్వచ్ఛంద సంస్థలకు గ్రాంట్ – ఇన్ – ఎయిడ్ :** షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కోసం ఒకటి కంటే ఎక్కువ రాష్ట్రాల్లో పనిచేస్తున్న అఖిల భారత స్వచ్ఛంద సంస్థలకు గ్రాంట్ - ఇన్ - ఎయిడ్ సంవత్సర ప్రాతిపదికన ఇవ్వబడుతుంది. స్వచ్ఛంద సంస్థల కార్యకలాపాలలో విద్య, శిక్షణ, వైద్యం మరియు ప్రజారోగ్యం ఉన్నాయి. 1987-88 లో ఈ ప్రయోజనం కోసం రూ. 80 లక్షల కేటాయింపు ఉంది మరియు దాదాపు 25 సంస్థలకు సహాయం అందించారు.

**ట్రైబల్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ( TRIFED) :** గిరిజన ఉత్పత్తుల మార్కెటింగ్ ని మెరుగుపరచడానికి, మధ్యవర్తులను తొలగించడానికి మరియు గిరిజన కుటుంబాల ఆదాయాన్ని పెంపొందించడానికి, గిరిజన ఉత్పత్తులకు మెరుగైన విలువను పొందడానికి, కొత్త మార్కెట్ లను అన్వేషించడానికి 1987-88 లో జాతీయ స్థాయిలో ట్రైబల్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఫెడరేషన్ (TRIFED) ఏర్పాటు చేయబడింది. TRIFED కి వాటా మూలధన సహాయంగా రూ.2 కోట్లు అందించబడింది.

### 3.3.2 షెడ్యూల్డ్ కులాల మరియు తెగల ప్రతిష్టంభనను మెరుగుపరచడానికి సూచనలు / పరిహారాలు :

సమాజంలోని ప్రధాన స్రవంతిలో షెడ్యూల్డ్ కులాలను ఏకం చేయాలనే లక్ష్యం ఇప్పటికీ చాలా దూరంగా ఉందని స్పష్టమైంది. పౌరహక్కుల పరిరక్షణ చట్టం 1955 యొక్క శిక్షాస్మృతి అస్పృశ్యత సమస్యను పరిష్కరించడంలో పరిమిత పాత్ర పోషిస్తోంది. అందువల్ల వివిధ స్థాయిలలోని అన్ని ప్రభుత్వ సంస్థలచే ఈ దిశలో మరింత సమీష్టి కృషి అవసరము. పరిపాలనా మరియు అధికారిక యంత్రాంగం ఉన్నత కుల ప్రజల పట్ల అసాధారణమైన దురభిప్రాయాన్ని విడనాడాలి. అంటరానితనాన్ని నిర్మూలించే పనిలో మరింత బాధ్యతగా పాలుపంచోవాల్సిన అవసరం ఉంది. అన్నింటికంటే మించి అంటరానితనం అనే చెడుకు వ్యతిరేకంగా బలమైన ప్రజాభిప్రాయాన్ని పెంపొందించడం చాలా అవసరం. ఈ ముప్పును ఎదుర్కోవడానికి ఈ క్రింది చర్యలు కూడా అవసరం:

1. పిసిఆర్ చట్టంలోని నిబంధనల ప్రకారం గరిష్ట సంఖ్యలో నేరస్థులు శిక్షించబడతారని నిర్ధారించడానికి, సరైన విషయాలలో వారి పనితీరు ప్రశంసనీయంగా భావించే పోలీసు అధికారులు మరియు ఇతర ప్రభత్వ ఉద్యోగుల కోసం ప్రోత్సాహక పథకాలను ప్రవేశపెట్టడాన్ని రాష్ట్రాలు పరిశీలించడం మంచిది.
2. " పక్షం రోజుల ఆచారాలు " మరియు " అస్పృశ్యత నిర్మూలనకు వారు" వంటి ప్రత్యేక డ్రైవ్ లు, ప్రచారాలు కూడా ఈ విషయంలో ఉపయోగకరంగా ఉంటాయి.

3. ప్రభుత్వ శాఖలు లేదా విద్యా సంస్థల్లో రహస్య లేదా బహిరంగ రూపంలో అంటరానితనాన్ని పటిష్టంగా ఎదుర్కోవాలి. శాఖ పరమైన చర్యలతో పాటు, నేరస్తులపై సత్వర మరియు కఠినమైన చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవలసి ఉంటుంది.

ఏ వ్యక్తి అయినా మతానికి సంబంధించి ఎలాంటి పన్నులుచల్లించమని బలవంతం చేయకూడదు. మతం లేదా మత పరమైన ప్రమోషన్ లేదా నిర్వాహణ ఖర్చుల కోసం కూడా అడగరాదు. కాని వ్యక్తి తనకు నచ్చినట్లు అయితే ఏ మతానికి అయినా పన్ను లేదా చందాల రూపంలో చెల్లించవచ్చును.

**ఆర్టికల్ 28:**

**కొన్ని విద్యా సంస్థలలో మతపరమైన సూచనలకు లేదా మతపరమైన ఆరాదనకు హాజరు కావడానికి స్వేచ్ఛ :**

1) ప్రభుత్వ నిధుల నుండి పూర్తిగా నిర్వహించబడే ఏ విద్యా సంస్థలలో అయినా మత పరమైన సూచనలు అందించబడవు.

2) రాష్ట్రంచే నిర్వహించబడే విద్యా సంస్థలలో అనుమతించబడవు కానీ ఏదైనా ఎండోమెంట్ లేదా ట్రస్ట్ క్రింద స్థాపించబడిన సంస్థలతో అవసరం అయితే మతపరమైన సూచనలను అందించవచ్చును.

3) రాష్ట్రంచే గుర్తించబడిన ఏదైనా విద్యా సంస్థకు హాజరు వజం అయ్యే లేదా రాష్ట్ర నిధుల నుండి సహాయం పొందుతున్న ఏ వ్యక్తి అయినా అయివంటి సంస్థలలో అందించబడే ఏదైనా మతపరమైన భోదనలో పాల్గొనవలసిన అవసరం లేదు.

**ఆర్టికల్ 29:**

**మైనారిటీల ప్రయోజనాల రక్షణ :**

1) భారతదేశ భూభాగంలో నివసిస్తున్న పౌరులలోని ఏదైనా విభాగం లేదా దాని స్వంత భాష, లిపి లేదా సంస్కృతిని కలిగి ఉన్న ఏదైనా భాగానికి దానిని పరిరక్షించే హక్కు ఉంటుంది

2) కేవలం మతం, జాతి, కులం, భాష లేదా వీటిలో దేనినైనా బట్టి రాష్ట్రం నిర్వహించే లేదా రాష్ట్ర నిదుల నుండి సహాయాన్ని స్వీకరించ ఏ విద్యా సంస్థలో అయినా ఏ పౌరుడికి ప్రవే శం నిరాకరించబడదు.

**ఆర్టికల్ 30:**

**మైనారిటీలకు విద్యాసంస్థలను స్థాపించడానికి, మరియు నిర్వహించడానికి హక్కు :**

1) మతం లేదా భాష ఆధారంగా అన్ని మైనారిటీలు తమకు నచ్చిన విద్యా సంస్థలను స్థాపించడానికి మరియు నిర్వహించడానికి హక్కును కలిగి ఉంటారు.

2) విద్యా సంస్థలకు సహాయం మంజూరు చేయడంలో మతం లేదా భాష ఆధారంగా మైనారిటీ నిర్వాహణలో ఉన్న ఏ విద్యా సంస్థ పైనా రాష్ట్రం వివక్ష చూపకూడదు.

**ఆర్టికల్ 347:**

**ఒక రాష్ట్ర జనాభాలోని ఒక విభాగం మాట్లాడే భాషకు సంబంధించిన ప్రత్యేక నిబంధన :**

రాష్ట్ర జనాభాలోని గణీయమైన భాగం ఏదైనా భాషను ఉపయోగించాలని కోరుతున్నట్లు రాష్ట్రపతి భావించి, మరియు ఆ డిమెండ్ కి తను సంతృప్తి చెందితే వారు మాట్లాడే భాషను ఆ రాష్ట్రం అంతటా లేదా దానిలోని ఏదైనా భాగానికి అధికారికంగా ఆ భాషను గుర్తించవచ్చును.

**ఆర్టికల్ 350 – సమస్యల పరిష్కారం కోసం రిప్రజం టేషన్లు ఉపయోగించాల్సిన భాష :**

కేంద్ర, రాష్ట్ర లేద కేంద్రపాలిత ప్రాంతంలో ఉన్న ఏ అధికారికి అయినా ప్రజలు తమ యొక్క ఫిర్యాదుల పరిష్కారం కోసం కేంద్రం లేదా రాష్ట్రం ఉపయోగించే ఏ భాషలో అయినా రిప్రజెంటేషన్ సమర్పించడానికి అర్హులు.

**ఆర్టికల్ 350A:**

**ప్రాథమిక దశలో మాతృ భాషలో ఉపదేశం కొరకు :**

ప్రాదమిక విద్యలో మాతృ భాషలో బోధన కోసం తగిన సౌకరాలను అందించడం ప్రతి రాష్ట్రం మరియు రాష్ట్రంలోని ప్రతి స్థానిక సంస్థల యొక్క ప్రాదమిక భాధ్యత అటువంటి సౌకర్యాల ఏర్పాటుకు అవసరమైన ఆదేశాలను భారత రాష్ట్రపతి ఏ రాష్ట్రానికి అయినా ఆదేశాయి జారీ చేయవచ్చును.

**ఆర్టికల్ 350B:**

**బాషాపరమైన మైనారిటీల కోసం ప్రత్యేక అధికారి :**

బాషా పరమైన మైనారిటీల కోసం రాష్ట్రపతి నియమించే ప్రత్యేక అధికారి ఉంటారు. రాజ్యాంగం క్రింద భాషాపరమైన మైనారిటీలకు అందించబడిన భద్రతలకు సంబంధించిన అన్ని విషయాలను పరిశోధించడం మరియు నిర్మాణ సమయంలో ఆ విషయాలపై రాష్ట్రపతికి నివేదించడం ప్రత్యేక అధికారి యొక్క ప్రధాన విధి. అటువంటి నివేదికలను పార్లమెంటు సభ ముందు ఉంచాలి మరియు సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలి.

పైన వివరించిన రాజ్యాంగ పరమైన నిబంధనలు మత పరమైన మరియు భాషాపరమైన మైనారిటీల కోసం "మాగ్నా కార్టా " "హక్కుల చార్టర్ " ని ఏర్పరుస్తాయి. అవి మైనారిటీ వర్గాల శ్రేయస్సు మరియు సర్వతోముఖాభివృద్ధికి ఉద్దేశించబడ్డాయి. కేంద్రం, రాష్ట్ర మరియు స్థానిక స్థాయిలలోని ప్రభుత్వాలు వీటికి కట్టుబడి ఉండాలి. ఈ నిబంధనలను ఉల్లంగిస్తూ, వారు చేసిన ఏ చట్టాన్ని అయినా చట్టపరంగా సవాలు చేయవచ్చు మరియు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించవచ్చు. బాధిత మైనారిటి వ్యక్తుల మరియు సంస్థలు ఏదైనా చట్టానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు మరియు హైకోర్టులను ఆశ్రయించవచ్చును. వారి ప్రయోజనాలను శాసనసభ ఆమోదించింది మరియు వారితే జరిగిన అన్యాయాన్నిన్యాయవవస్థ రద్దు చేస్తుంది. ప్రభుత్వం మైనారిటీలు సంక్షేమం కోసం మైనారిటీ కమీషన్ని ఏర్పాటు చేసింది. మైనారిటీ సంక్షేమం కోసం ప్రభుత్వాలు చేసిన రాజ్యాంగ పరమైన నిబంధనలు మరియు చట్టాలను ఇది నిర్ధారిస్తుంది. మైనారిటీస్ కమీషన్ ఫలితాలపై ప్రభుత్వము అవసరమైన చర్యలు తీసుకుంటుంది.

**మైనారిటీస్ కమీషన్:**

మైనారిటీల కమీషన్ను భారత ప్రభుత్వం 1978 లో తీర్మానం ద్వారా ఏర్పాటు చేసింది. ఆ రిజల్యూషన్ ప్రకారం కమీషన్లో ఒక చైర్మన్ మరియు ఇద్దరు ఇతర సభ్యులు ఉంటారు. అయితే తదనంతరం దాని సంఖ్య మూడు నుండి ఐదుకు పెంచబడింది. ఇప్పుడు మైనారిటీస్ కమీషన్లో చైర్మన్ మరియు నలుగురు సభ్యులు ఉన్నారు. భారతదేశంలోని భాషాపరమైన మైనారిటీల కోసం ప్రత్యేక అధికారి యొక్క విధులను కమీషన్తో విలీనం చేయడానికి ప్రతిపాదించిన రాజ్యాంగ సవరణ ఇప్పటికీ అమలులోనికి రాలేదు. తత్ఫలితంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 350 – బి నిబంధనలకు భిన్నంగా భాషాపరమైన మైనారిటీల నిర్దిష్ట పర్యాయలను కమిషన్ పరిశీలిస్తుంది.

**4.4.2 మైనారిటీస్ కమిషన్ యొక్క విధులు :**

లౌకిక సాంప్రదాయాలను మరియు జాతీయ సమైక్యతను ప్రోత్సహించడం కోసం ఈ కమీషన్ ఏర్పాటు చేయబడింది. మతపరమైన మరియు భాషాపరమైన మైనారిటీల కోసం భారతరాజ్యాంగంలోను, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన చట్టాలు, ప్రభుత్వ విధానాలు, కాలానుగుణంగా వివరించబడిన రక్షణాలను సమర్ధవంతంగా అమలు చేయడం కోసం ఈ కమిషన్ ఉద్దేశించబడింది. మైనారిటీలకు అసమానత మరియు వివక్ష భావాలు ప్రబలంగా ఉంటాయి. మతం లేదా భాషకు సంబంధించిన కమీషన్ కి క్రింది విధులను అప్పగించింది:

1. మైనారిటీల రక్షణ కోసం రాజ్యాంగంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించిన చట్టాలలో అందించిన వివిధ రక్షణల పనితీరు అంచనా వేయడం
2. అన్ని రక్షణలు మరియు చట్టాల సమర్థవంతమైన అమలు మరియు అమలును నిర్ధారించే దృష్టితో సిఫార్సులు చేయడం
3. మైనారిటీలకు సంబంధించి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు అమలుపై సమీక్ష చేపట్టడం
4. మైనారిటీల హక్కులు మరియు రక్షణలు హరించడంపై నిర్దిష్ట ఫిర్యాదులను పరిశీలించడం
5. మైనారిటీల పై వివక్షను నివారించే అంశంపై అనేక అధ్యయనాలు, పరిశోధనలు మరియు విశ్లేషణలు నిర్వహించడం
6. కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాల్సిన ఏ వైనా మైనారిటీలకు సంబంధించి తగిన చట్టపరమైన మరియు సంక్షేమ చర్యలను సూచించడం
7. మైనారిటీల పరిస్థితులకు సంబంధించి సమాచారం కోసం జాతీయ క్లియరింగ్ హౌస్ గా పనిచేయడం
8. ప్రభుత్వానికి నిర్ణీత వ్యవధిలో కాలానుగుణ నివేదికలను తయారు చేయడం. బాధిత వ్యక్తులు, మైనారిటీ కమ్యూనిటీ సంఘాల నుండిబులేదా ఏదైనా ఇతర మూలం ద్వారా తన దృష్టికి వచ్చిన వివిధ ఫిర్యాదులను కమీషన్ పరిగణలోనికి తీసుకుంటుంది. ఇది మైనారిటీలకు సంబంధించిన ముఖ్యమైన నిర్దిష్ట సమస్యలను పరిశోధించడానికి వివిధ రాష్ట్రాలను వ్యక్తిగతంగా లేదా సమీష్టిగా సందర్శించడానికి కూడా విచారాలను స్వీకరిస్తుంది. కమీషన్ గుర్తించిన విషయాలపై అధ్యయనాలను చేయడానికి కూడా ఆ విషయంలో నైపుణ్యం ఉన్న వ్యక్తులకు అప్పగిస్తుంది. ఇది సూచించిన విషయాలపై వివరణాత్మక అభిప్రాయాలను కూడా కమీషన్ ఇస్తుంది.

## 4.5 వెనుకబడిన తరగతుల సంక్షేమం :

వెనుకబడిన తరగతులు" అనే పదాన్ని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, డీనోటిఫైడ్ తెగలు మరియు ఇతర వెనుకబడిన తరగతులు (OBC లు) చేర్చడానికి ఉపయోగిస్తారు. భారతదేశంలోని సామాజిక నిర్మాణంలో గంతంలో ఉన్న కఠినమైన కుల– ఆదారిత సోపానక్రమం పర్యవసానంగా సమాజంలోని ఈ విభాగాలు విభిన్నమైన ప్రతికూలతలను ఎదుర్కొన్నాయి. వారు సామాజిక మరియు ఆర్థిక వైకల్యాలతో బాదపడుతూ వెనుకబడిన తరగరులుగా పిలవబడ్డారు. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యుల్డ్ తెగలు జాబితాల సవరణ ఉత్తర్వు, 1956 ప్రకారం సవరించబడిన జాబితాల ఫలితంగా ఇవి గుర్తించబడ్డాయి. "వెనుకబడిన తరగతులకు" సంబంధించి ఇప్పటివరకు ఖచ్చితమైన నిర్వచనం లేదని చెప్పవచ్చును. ఇతర పౌరులతో సమానమైన స్థితికి తీసుకురావడానికి వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయవలసి ఉంటుందని పూర్తిగా గ్రహించబడింది. కాబట్టి భారత రాజ్యాంగం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు వెనుకబడిన తరగతులకు ప్రత్యేకంగా పౌరుల సాదారణ హక్కుల ద్వారా వారి విద్య మరియు ఆర్థిక

ప్రయోజనాలను ప్రోత్సహించడం మరియు వారు లోబడి ఉన్న కొన్ని ప్రత్యేక వైకల్యాలను తొలగించడం వంటి వాటికి రక్షణ అందిస్తుంది.

**4.5.1 వెనుకబడిన తరగతులకు సంబంధించిన రాజ్యాంగ నిబంధనలు :**

భారత రాజ్యాంగంలోని 16 వ భాగంలో సంబంధిన చట్ట పరమైన నిబంధనలు వారికోసం పొందుపరచబడ్డాయి. "కొన్నితరగతులకు సంబంధించిన ప్రత్యేక నిబందనలు" అనే శీర్షికలో ఇవి రాజ్యాంగంలో ఉన్నయి. ఈ నిబందనలను బట్టి 1950లో రాజ్యాంగ నిర్మాతలు కింది తరగరులకు మాత్రమే ప్రత్యేక నిబందనలను కల్పించాల్సిన అవసరాన్ని ఊహించారు : వారు షెడ్యూల్డ్ కులాలు,మరియు షెడ్యూల్డ్ తెగలు, ఆంగ్లో ఇండియన్ కమ్యూనిటీ మరియు సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతులు

పైన పేర్కొన్న మూడు ప్రత్యేక వర్గాల వ్యక్తుల కోసం రాజ్యాంగ నిర్మాతలు వివిధ రకాల రాయితీలను అందించారు. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలకు ఆర్టికల్ 330 మరియు 332 ప్రకారం, వారి జనాభా ప్రాతిపదికన లోక్సభ మరియు విధానసభలలో సీట్లు రిజర్వ్ చేయబడాలి. ఈ సీట్లు రిజర్వేషన్లు 10 సంవత్సరాల కాలానికి మాత్రమే అందుబాటులో ఉంటాయని భావించారు. రాజ్యాంగంలోని తదుపరి సవరణలతో, ఈ వ్యవది ఎప్పటికప్పుడు పొడిగించబడింది మరియు ఈ నిబంధనలు ఇప్పటికీ అమలులో ఉన్నాయి.

ఆంగ్లో– ఇండియన్ కమ్యూనిటీకి సంబంధించి, ఈ కమ్యూనిటీకి తగినంత ప్రాతినిద్యం లేదని వారు గుర్తించిన సందర్భంలో, రాష్ట్రపతి నామినేట్ చేయడం ద్వారా లోక్సభలో రెండు సీట్ల మేరకు సీట్లు రిజర్వేషన్ సౌకర్యం కూడా కల్పించబడింది. విధాన సభలకు ఆంగ్ల ఇండియన్ల ప్రాతినిధ్యం కోసం కూడా ఇదే విధమైన నిబంధన చేయబడింది. సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు చట్ట సభలో సీట్ల రిజర్వేషన్ కోసం పార్ట్ XVI లో ఎటువంటి నిబందన లేదు .

సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు సంబంధించి, ఇప్పుడు వారిని ప్రముఖంగా **OBC**లు అని పిలుస్తున్నారు, వారికి మాత్రమే ప్రత్యేక నిబందన భారత రాజ్యాంగంలోని 16 వ పార్టు, ఆర్టికల్ 340 క్రింద సంగ్రహించబడింది. ఆర్టికల్ 340 వెనుకబడిన తరగతుల పరిస్థితులను శోదించడానికి ఒక కమిషన్ నియామ నియమకాన్నికూడా సూచిస్తుంది.

- రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా భారతదేశ భూభాగంలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల స్థిరగతులు మరియు వారు అనుభవిస్తున్నఇబ్బందులను పరిశోదించడానికి మరియు తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి సిఫార్సులు చేయడానికి తగిన వ్యక్తులతో కూడిన కమీషన్ ను నియమించ వచ్చును.. అటువంటి ఇబ్బందులను తొలగించడానికి మరియు వారి పరిస్థతిని మెరుగు పరచడానికి కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన గ్రాంట్లను షరతులకు లోబడి వాటిని సక్రమంగా వినియోగించేందుకు కమిషన్ కృషి చేస్తుంది.

- అలా నియమించబడిన కమీషన్ వారికి సూచించిన విషయాలపై విచారణ జరిపి, వారు కనుగొన్న వాస్తవాలను నిర్దేశించి, వారు సరైనదని భావించినప్పుడు సిఫార్సులు చేస్తూ నివేదికను రాష్ట్రపతికి అందజేస్తారు.

- రాష్ట్రపతి పార్ల మెంటులో ప్రతి సభ ముందు దానిపై తీసుకున్న చర్యలను వివరిస్తూ ఒక మెమోరాండంతో పాటు సమర్పించిన నివేదిక కాపీని సమర్పించాలి.

రాజ్యాంగంలోని 340 అధికరణం ప్రకారం షెడ్యూల్ కులాలు మరియు షెడ్యుల్డ్ తెగలు కాకుండా ప్రజలలో ఏ వర్గాలనైనా పరిగెగించే ప్రమాణాలను నిర్భయించడానికి భారత రాష్ట్రపతి 1953 జనవరి లో శ్రీ కాలేకర్ నేతృత్వంలో వెనుకబడిన తరగతుల కమిషన్ను నియమించారు. సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన లేదా నిర్ణయించిన ప్రమాణాలకు అనుగుణంగా అటువంటి తరగతుల జాబితాను సిద్ధం చేయడం దీని ఉద్దేశ్యం. 1955 మార్చిలో సమర్పించిన ఈ కమీషన్ నివేదిక దాని సభ్యులలో గణణీయమైన భిన్నాభిప్రాయాలను వెల్లడించింది. అయితే మెజారిటీ " ఇతర వెనుకబడిన తరగతుల" గుర్తింపునకు ప్రాథమిక ప్రమాణం హిందూ సమాజంలోని సాంప్రదాయ కుల సోపానక్రమంలో వారి సామాజిక స్థానం తక్కువ ఉండాలని సిఫార్సు చేసింది. తదనుగుణంగా దాదాపు 2700 కమ్యూనిటీల జాబితాను ఈ కమీషన్ సిద్ధం చేసింది. వాటిలో 930 మాత్రమే దేశ జనాభాలో దాదాపు మూడింట ఒక వంతు ఉంటాయని అంచనా వేసింది. కమీషన్ కూడా మహిళలను వెనుకబడిన వర్గంగా పరిగణించింది. 1956 సెప్టెంబర్లో కమిషన్ ఈ నివేదికను పార్ల మెంటు ముందు ఉంచినప్పుడు, భారత ప్రభుత్వం దేశంలోని లక్షలాది మందిని వెనుకబడిన తరగతుల వర్గంలోనికి వచ్చినట్లుగా పరిగణించినట్లయితే, అటువంటి వారి ప్రత్యేక గణన వల్ల ఎటువంటి ప్రయోజనము ఉండదు. దీని గురించి అప్పటి ప్రధానమంత్రి అయిన పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఈ విధంగా అభిప్రాయ పడ్డారు " దేశంలో 90 శాతం మంది ప్రజలు వెనుకబడిన వారు మరియు పేదలగా ఉన్నప్పుడు ఏవర్గాన్ని అయిన వెనుకబడిన వారుగా పేర్కొనడు ప్రాథమికంగా తప్పు.

కాబట్టి స్పష్టంగా చెప్పాలంటే నిర్దేశించబడే తరగతులు జనాబాలలో సాధారణ స్థాయి కంటె సామాజికం మరియు విద్యాపరంగాను స్పష్టంగా వెనుకబడి ఉండాలి.". వెనుకబాటు తనానికి కులాన్ని ఒక ప్రమాణంగా అంగీకరించడం సరైన విధానం కాదని కమిషన్ చైర్మన్ వ్యక్తం చేసిన అభిప్రాయాన్ని ప్రభుత్వం ఆమోదించింది. కుల ప్రాతిపదికన సూచించబడిన నివారణలు వెనుకబాటుతనం యొక్క చెడు కంటే ఘోరంగా ఉంటాయి. నెహ్రూ అటువంటి విధానం సమాజాన్ని విభజనకు దారి తీస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

కాలేల్కర్ కమీషన్ యొక్క వివాదాస్పద సిఫార్సులు ఆమోదయోగ్యం కాదని గుర్తించిన ప్రభుత్వం, ఇతర వెనుకబడిన తరగతులను గుర్తించడానికి లక్ష్యం మరియు ఆచరణీయ ప్రమాణాలను చేరుకోవడానికి తదుపరి అద్యయనలను చేపట్టాలని నిర్ణయించింది. జనాబా లెక్కల డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ను వృత్తుల ఆధారంగా వెనుకబాటు తనాన్ని పరిగణించేందు పైలట్ అధ్యయనం చేయవలసిందిగా కోరారు. కానీ అతని ప్రయత్నం ఎటువంటి ఉపయోగకరమైన ఫలితాన్ని ఇవ్వలేదు ఎందుకంటే వృత్తుల యొక్క ఖచ్చితమైన మరియు పూర్తి జాబితాను రూపొందించడం అసాధ్యం అని అతను కనుగొన్నాడు. వీటిలో సభ్యులు సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన వారుగా పరిగణించబడతారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను భారత ప్రభుత్వం

సేకరించింది. ఒక రాష్ట్రం వెనుకబడిన తరగతుల కంటే వెనుకబడిన ప్రాంతాలను" గుర్తించాలని సూచించింది. ప్రకాశాకణ సంఘం ఈ భాషను వారు వారి అంగీకరించింది. రాజు కీరక వెనుకబాట్న ప్రమంగా స్వకరించడానికి మొగ్గు చూపగా, మరికొన్ని ఇతర వెనుకబడిన తరగతుల వారి ప్రస్తుత కుల – ఆదారిత జాబితాలను కట్టుబడి ఉన్నాయి. అయితే సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగరుల అఖ భారత జాబిలినా రూపొందించడానికి కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చట్టపరమైన బలవంతం చేయలేదు. అటువంటి జాబితాన రూపొందించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వాలు వారి స్వంత జాబితంగా కలిగి ఉండేందుకు స్వేచ్చ ఉంది. జనాభాను ప్రత్యేక సమూహాలుగా మరియు తరగతులుగా వర్గీకరించడంతో తదుపరి కసరత్తు ఇప్పటికే ఉన్న విభజన దోరణులను మరింత పెంచుతుందని మరియు కుల రహిత మరియు వర్గ రహిత సమాజాన్ని స్థాపించే జాతీయ లక్ష్యానికి విరుద్ధంగా నడుస్తుందని కూడా భావించబడింది. జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత వెనుకబడిన తరగతుల (ఇప్పటికే ఉన్న షెడ్యూల్డ్ కూలాలు మరియు షెడ్యూల్డ్ తెగల జాబితాలు కాకుండా) అఖిల భారత జాబితాను రూపొందించకూడదని నిర్ణయించుకున్నారు. వెనుకబాటు తనాన్ని నిర్వహించడానికి తమ స్వంత ప్రమాణాలను ఎంచుకునే విచక్షణాధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది. కులాల వారిగా కాకుండా ఆర్థికపరీక్షలను వర్తింపచేయడం మంచిది.

**4.5.2 మండల్ కమీషన్:**

శ్రీ బి పి మండల్ నేతృత్వంలోని రెండవ వెనుకబడిన తరగతుల కమీషన్ ను నియమించడం ద్వారా మళ్ళీ సమస్యను లేవనెత్తడం జరిగింది. సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతులను నిర్వహించడానికి మండల్ కమీషన్ ప్రమాణాలను నిర్ణయించింది. గుర్తించబడిన వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి అవసరమైన చర్యలను సిఫార్సు చేయడం, ప్రత్యేకించి పబ్లిక్ సర్వీసెస్ లో తగిన ప్రతినిధ్యాన్ని పొందని ఈ తరగతులకు అనుకూలంగా నియామకాలు మరియు పోస్టుల రిజర్వేషన్ ను కల్పించడం యొక్క అభిలషణీయత లేదా ఇతర అంశాలను పరిశీలించడం అవసరం అని భావించింది. సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతుల గుర్తింపు కోసం కమీషన్ పదకొండు (11) సూచికలను వివరించింది. వాటిని సామాజిక (4) విద్యా (3) మరియు ఆర్థిక (4) వర్గీకరించింది. భారతదేశంలోని మొత్తం జనాభాలో 52 శాతం మంది ఈ తరగతులకు చెందినవారు. వీరు మొత్తం 22.5 శాతం ఉన్న షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలు కాకుండా ఇతరులు.

**మండల్ కమీషన్ సిఫార్సులను ఈ క్రింది విధంగా సంగ్రహించవచ్చు:**

1. పబ్లిక్ సర్వీసెస్ లోని పోస్టులలో ఇరవై ఏడు శాతం( 27% ) OBC లకు రిజర్వ్ చేయబడాలి. వారు మొత్తం జనాభాలో 52% శాతాన్ని కలిగి ఉన్నారు. అయితే వారికి రిజర్వేషన్ కోటా ఈ పరిమితిని మించకూడదు. దీనికి కారణం భారత సుప్రీమ్ కోర్టు వివరించిన చట్టం ప్రకారం రాజ్యాంగం లోని ఆర్టికల్స్ 15(4) మరియు (16) రిజర్వేషన్లు 50% కన్నా తక్కువగా ఉండాలి మరియు ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాలలో 22.5 శాతం ఇప్పటికే షెడ్యూల్డ్ కులాలు (SC) మరియు షెడ్యూల్డ్ తెగలు (ST) లకి జనాభాలో వారి వాటా నిష్పత్తి ఆధారంగా రిజర్వ్ చేయబడ్డాయి.

2. OBC ల కోసం ప్రత్యేకంగా ఉద్దేశించబడిన సంక్షేమ కార్యక్రమాలకు భారత ప్రభుత్వం అదే పద్దతిలో ఆర్థిక సహాయం చేయాలి మరియు SC లు ST లు విషయంలో కూడా ప్రభుత్వం అదే మేరకు నిధులు సమకూర్చాలి.

3. చిన్న భూ యజమానులు తమ జీవనోపాధి కోసం ధనిక రైతులపై ఎక్కువగా ఆధార పడటం నుండి విముక్తి పోదేందుకు రాష్ట్రాలలో సమూల భూ సంస్కరణలు తీసుకురావాలి.

4. చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు OBC లను ప్రోత్సహించాలి మరియు వారికి కావలసిన సహాయం అందించాలి

5. 5.OBC ల కోసం వృత్తి శిక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక విద్యా పథకాలు ప్రారంభించాలి. ఏపెన్ కోటా నుండి విద్యార్థులతో పోటీ పడటానికి వీలుగా వారికి సంకేతిక మరియు వృత్తి పరమైన సంస్థలలో ప్రత్యేక కోచింగ్ ఇవ్వాలి.

మండల్ కమీషన్ తన నివేదికను 31 డిసెంబర్ 1980 సంవత్సరంలో ప్రభుత్వానికి సమర్పించింది. ఇది 30 ఏప్రిల్ 1982 న పార్లమెంటులోని ఉభయ సభ్యులకు సమర్పించబడింది. అప్పటినుండి కూడా ఏటువంటి తదుపరి పరిశీలన లేకుండా దాని సిఫార్సులను పూర్తిగా ఆమోదించాలని నిరంతర డిమాండు ఉంది. అయితే 3000 కులాలకు ప్రభుత్వ సేవలలో అదనంగా 27శాతం ప్రాతినిధ్యాన్ని ఏ ప్రభుత్వమూ అనుకూలంగా ఆమోదించలేదు. తద్వారా హరిజనులు మరియు ఆదివాసులకు ఇప్పటికే ఉన్న రిజర్వేషన్ లను పరిగణలోనికి తీసుకొని మొత్తం 52శాతం చేసింది అందుకే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రజాకర్షక చర్యను ఉపయోగించుకోవాలనే తపనతో ఉన్నపాటికి, దేశ సామాజిక నిర్మాణం పై ప్రతికూల పరిణామాలతో నిండిన బలహీనతలు మరియు అసమానతలతో నిండిన నివేదికను కార్యదర్శుల కమిటీకి నివేదించవలసి వచ్చింది. చాలా మంది ముఖ్య మంత్రులు కూడా వెనుకబాటుతనానికి వ్యతిరేకంగా కుల ఆధారిత విధానానికి వ్యతిరేకంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు మరియు రాష్ట్రం నుండి రాష్ట్రానికి వివిధ భిన్నమైన పరిస్థితులలో ( వాస్తవానికి చాలా రాష్ట్రాలు ఇప్పటికే వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లు అందించే విధానాన్ని రూపొందించారు. ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తప్రదేశ్, బీహార్ మొ"వి 20 నుండి 25 శాతం రిజర్వేషన్లు అనుమతిస్తాయి) కేంద్ర పథకం అవసరంలేదు మరియు విషయం రాష్ట్రాలకు వదిలివేయబడుతుంది. దేవీలాల్ నేతృత్వంలోని కేబినెట్ కమిటీకి నివేదికను సూచించడానికి V P సింగ్ తీసుకున్న చర్య తరువాత రాజీనామా, నివేదికను పూర్తిగా ఆమోదించడానికి వ్యతిరేకంగా పోరాడుతున్న వివాదాల నేపథ్యంలో చూడాలి.

## 4.6 సారాంశం:

సంక్షేమం అనేది ప్రజల యొక్క కనీస అవసరాలను తీర్చిన తరువాత ఆరోగ్యం, గృహ నిర్మాణం, వైద్య, విద్య, ఉపాది, సామాజిక భద్రత వంటి సహాయక చర్యలు అందించబడే అవశేష మూలకంగా పరిగణించవచ్చును. సాంఘిక సంక్షేమం లేదా సామాజిక సంక్షేమం విషయానికొస్తే, దీనినే సామాజిక సేవ, సామాజిక సంస్కరణ లేదా సామాజిక భద్రత అని కూడా పిలవడం జరుగుతుంది. సాంఘం సంక్షేమం యొక్క అర్థము మరియ పరిధి ఒక దేశానికి, మరొక దేశానికి మారుతూ ఉంటుంది. సాంఘిక సంక్షేమం అనేది కుటుంబాలు మరియు వక్తుల ఆదాయాన్ని ఆమోదయోగ్యమైన స్థాయిలో పెంచడంతో పాటు వారికి అవసరమైన ఆరోగ్య, గృహ మరియు ఇతర అంశాలు కూడా ఇందులో భాగంగా చెప్పవచ్చును.

సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను నిర్ణయించే వివిధ అంశాలను గురించి వివరించడం జరిగింది. మహిళా సంక్షేమం విషయానికి సంబంధించి భారత దేశ జనాభాలో సగం మంది మహిళలే ఉన్నారు. సమజంలో ఉన్న సామాజికపరమైన అసమతౌల్యలను నిరోధించడానికి లేదా తగ్గించడానికి, మహిళలను అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తూ వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుంది. విద్య, ఉపాధి, రాజకీయరంగం వంటి కీలక రంగాలలో వారికి రిజర్వేషన్లు కల్పిస్తూ వారి సంక్షేమానికి తోడ్పడటం జరుగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మహిళల అభ్యున్నతికి సంబందించి వివిధ సంక్షను పథకాలు రూపొందించడం జరుగుతుంది. మైనారిటీ అనే పదం భారత రాజ్యంగులో ఎక్కడా ప్రస్తావించనప్పటికీ, ముస్లింలు, క్రైస్తవులు, బౌద్ధులు మరియు క్రిస్టియన్లను మరపరమైన మైనారిటీలుగా పరిగణించడం జరుగుతుంది. మైనారిటీల సంక్షేమానికి సంబందించి భారత రాజ్యంగంలోని ఆర్టికల్స్ 15, 16, 25, 26, 27, 28, 29, 30 మరియు ఇతర ఆర్టికల్స్ ద్వారా వారి సంక్షేమానికి భారత రాజ్యంగం కొన్ని రక్షణలు కల్పించడం జరిగింది. మైనారిటీస్ కమిషన్ కూడా కీలక పాత్ర వహిస్తుంది. వెనుకబడిన తరగతుల సంక్షేమం విషయానికొస్తే భారతదేశంలోని కఠినమైన కుల ఆదారిత సోపానక్రమంపరం పర్యావసానంగా ఈ వెనుకబడిన తరగతులు ఏర్పడటం జరిగింది. భారత రాజ్యంగంలోని 16వ భాగంలో చట్టపరమైన నిబంధనలు వారి కోసం పొందు పరచబడ్డాయి. వీరి అభివృద్ధి మరియు సంక్షేమానికి సంబంధించి భారత ప్రభుత్వం అనేక కమిషన్ల నియమించడం జరిగింది. వాటిలో ప్రధానమైనదిగా శ్రీ. బిపి.. మండల్ కమిషన్ ను చెప్పవచ్చును. ఈ కమిషన్ అనేక రకములైన సిఫారసులను చేసింది. రిజర్వేషన్లకు సంబందించి ప్రధానంగా ప్రస్తావించింది.

## 4.7 ముఖ్య పదకోశం :

**సంక్షేమం :**

సంక్షేమం అనేది ప్రాథమిక అవసరాలను అందించిన తరువాత అందించబడే అవశేష మూలకంగా పరిగణింపబడుతుంది

**సాంఘిక సంక్షేమం :**

సాంఘిక సంక్షేమం అనే పదానికి సామాజిక సేవ, సాంఘిక సంస్కరణ, సామాజిక భద్రత అను పదాలను పర్యాయ పదాలుగా పరిగణించవచ్చును.

**మహిళా సంక్షేమం :**

భారతదేశ జనాభాలో సగం ఉన్న మహిళలను అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తూ వారి సంక్షేమానికి కృషి చేయడం.

**మైనారిటీ సంక్షేమం :**

మతం విషయంలో సంఖ్యా పరంగా తక్కువగా ఉన్న మైనారిటీలకు రాజ్యాంగపరమైన రక్షణను కల్పిస్తూ వారి సంక్షేమానికి తోడ్పడట.

**వెనుకబడిన తరగతుల సంక్షేమం :**

వెనకబడిన తరగతులకు ప్రత్యేక హక్కుల ద్వారా వారి విద్య మరియు ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం.

**మండల్ కమీషన్:**

శ్రీ బిపి. మండల్ నేతృత్వంలో వెనుకబడిన తరగతులను నిర్వచించడానికి నియమించిన కమీషన్.

## 4.8 స్వీయ మదింపు ప్రశ్నలు:

1. సాంఘిక సంక్షేమం యొక్క నిర్వచనాలు, సంక్షేమ కార్యక్రమాలు నిర్ణయించే అంశాలు
2. మహిళా సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమలు గురించి వివరింపుము.
3. మైనారిటీల సంక్షేమం – రాజాంగంలో వీరి రక్షణకు సంబందించిన అంశాలు మరియు మైనారిటీల కమీషన్ మరియు దాని విధులను గురించి విశదీకరించండి.
4. వెనుకబడిన తరగతుల సంక్షేమం – రాజ్యాంగ నిబంధనలు – మండల్ కమీషన్ సూచనలు – చర్చించండి.

## 4.9 ఉపయుక్త గ్రంథాలు :


1. ఫ్రైడ్ లాండర్ – "ఇంట్రడక్షన్ టు సోషల్ వెల్ఫేర్" న్యూయార్క్ ప్రింటర్స్ 1955.
2. జి. విద్యారాయ్ – "స్టేటస్ ఆఫ్ ఉమెన్" మిట్టల్ పబ్లిషర్స్, న్యూఢిల్లీ 199
3. వి.పి లుధర – "ద కాన్సప్ట్ ఆఫ్ సెక్యులర్ స్టేట్ అండ్ ఇండియా" ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్, కలకత్త, 1964.
4. నటరాజ్ సుందరమ్ – "వెల్ఫేర్ ఆఫ్ అదర్ బ్యాక్–వర్డ్ క్లాసెన్ ఇన్ ఇండియా" మినిస్ట్రీ ఆఫ్ వెల్ఫేర్, భారత్ ప్రభుత్వం.
5. S. R మహేశ్వరి – "ద మండల్ కమీషన్ అండ్ మండలైజేషన్" కాన్సెప్ట్ పబ్లిషింగ్ కంపెనీ, న్యూఢిల్లీ, 1991,


**డా. గోపి మాడబోయిన**

# పాఠం – 5
# విపత్తు నిర్వహణ – భూకంపాలు, తుఫానులు మరియు వరదలు

## లక్ష్యం:

ఈ పాఠ్యభాగం చదవటం ద్వారా విపత్తుల యొక్క అవశ్యకత మరియు వాటి నిర్వహణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, మరియు సహజ సిద్ధమైన భూకంపాలు, తుఫానులు మరియు వరదల గూర్చిన అవగాహనను ఏర్పరచుకోవచ్చును.

## పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :

5.1 విపత్తు నిర్వహణ– పరిచయం

5.1.1 విపత్తు అంటే

5.1.2 విపత్తు నిర్వచనాలు

5.1.3 విపత్తు నిర్వహణ చట్టం – 2005

5.1.4 విపత్తుల యొక్క ముఖ్య లక్షణాలు

5.1.5 విపత్తుల వర్గీకరణ

5.1.6 విపత్తుల – ప్రాథమిక భావన**లో** పదాలు

5.2 భారత దేశంలో సంస్థాగత ఏర్పాట్ల అవతరణ

5. 2.1 విపత్త నిర్వహణ వ్యవస్థ, నిర్మాణం

5. 2.2 జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ

5.2.3 జాతీయ కార్యనిర్వహక కమిటీ

5.2.4 జాతీయ విపత్తు ప్రతిస్పందన దళాలు

5.3 రాష్ట్ర స్థాయిలో విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ

5.3.1 రాష్ట్ర కార్యనిర్వహణ కమిటి

5.3.2 జిల్లా స్థాయిలో విపత్తు నిర్వహణ

5.3.2.1 మెట్రో పాలిటన్ నగరాలకు సంస్థాగత చట్రం

5.3.2.2 మండల స్థాయి.

5.3.2.3 బ్లాకు మండల విపత్తు నిర్వహణ కమిటి.

5.3.2.4 గ్రామ నిర్వహణ కమిటి.

5.3.2.5 ప్రభుత్వేతర సంస్థలు.

5.4 భూకంపాలు

5.4.1 భూకంపాల లక్షణాలు

5.4.2 భూకంపాలు సంభవించడానికి గల కారణాలు

5.4.3 భూకంప తరంగాలు

5.4.4 భూకంపాలను కొలవడానికి ఉపయోగించే మాపకాలు

5.4.5 భారత దేశంలో భూకంప మండలాలు

5.4.6 భూకంప ఉపశమన చర్యలు

5.4.7 జాతీయ భూకంప ముప్పు ఉపశమన ప్రాజెక్టు

5.4.8 బిల్డింగ్ మెటీరియల్స్ & టెక్నాలజీ ప్రమోషన్ కౌన్సిల్

5.4.9 భూకంపం – తీసుకోవలసిన జాగ్రత్తలు

5.5 తుఫానులు

5.5.1 తూఫానులు ఏర్పడే విధానం

5.5.2 తుఫానుల వలన సంభవించే నష్టాలు

5. 5.3 నష్ట నివారణ చర్యలు

5.5.4 భారత దేశంలో తుఫానుల నిర్వహణ కోసం అమలు పరుస్తున్న కార్యక్రమాలు

5.6 వరదలు

5.6.1 వరదలకు గల కారణాలు

5.6.2 భారత దేశంత వరద నిర్వహణ

5.6.3 జాతీయ వరద ముప్పు ఉపశమన ప్రాజెక్టు

5.6.4 వరద నిర్వహణ కారక్రమం.

5.7 సారాంశము

5.8 ముఖ్య పదకోశం

5.9 స్వీయ మదింపు ప్రశ్నలు

5.10 ఉపయుక్త గ్రంథాలు

## 5.1 విపత్తు నిర్వహణ – పరిచయము :

మానవుడు ఈ భూమి మీద తన జీవనం కోనసాగించిన నాటి నుండి విపత్తులు అనేవి సంభవిస్తునే ఉన్నాయి. విపత్తులు సంభవించటం అనేది సహజం కానీ వాటి యొక్క ప్రభావం సమాజం పై అత్యంత లేదా తీవ్రమైనవిగా ఉంటున్నాయి. నానాటికి అవి కలిగించే నష్టాలు మానవ సమాజంపై మరియు పర్యావరణంపై అధికమౌతూనే ఉన్నాయి. ప్రపంచములో ఏదో ఒక చోట ఏదో ఒక సమయంలో ఏదో ఒక రకమైన విపత్తు సంభవిస్తూనే ఉన్నాయి. విపత్తులు కలగటానికి అనేక కారణాలున్నప్పటికీ వాటిలో ముఖ్యమైనవి భౌగోళిక, వాతావరణ మరియు మానవ చర్యలు ముఖ్యమైనవిగా ఉన్నాయి. అయితే నేడు మానవ నిర్లక్ష్యం వలన కలిగే లేదా సంభవించే విపత్తులు అధికమౌతున్నాయి. సహజంగా సంభవించే విపత్తుల నష్టాలను తగ్గించుకుంటూ, మానవ నిర్లక్ష్యం వలన ప్రకృతిలో జరిగే నష్టాన్ని నివారించటం వలన లేదా ఆపటం వలన విపత్తుల వలన జరిగే ఆస్తి, ప్రాణ మరియు ప్రకృతి పరమైన నష్టాలను తగ్గించ వచ్చు అనుటలో ఏలాంటి సందేహము లేదు. అయితే దానికి తగినంతంగా మానవ సన్నద్ధత అవసరముంటుంది. అదే విధంగా, అనేక రకాలుగా అధ్యయనం, ప్రణాళికలను మరియు వ్యవస్థలను రూపొందించుకొని వాటిని సమర్థవంతముగా నిర్వహించుకోవలసిన సామర్థ్యంను సంపాదించు కోవాలి.

### 5.1.1 విపత్తు అంటే :

విపత్తు అనేక రకాలుగా సంభవించి ఆస్తి, ప్రాణ నష్టాలతో పాటు పర్యావరణ హానిని కూడా కలిగిస్తున్నాయి. అసలు విపత్తు అంటే ఏమిటి దానిని ఏ అర్థంలో అర్థంలో వాడుతున్నారో తెలుసుకుందాం:

విపత్తు అనే పదం అనేక భాషా పదజాలాల నుంచి గ్రహించటం జరిగింది. 'డిజాస్టర్' అనే ఆంగ్ల పదం ఫ్రెంచ్, గ్రీకు మరియు లాటిన్ పదాలలో అర్థాలను కలిగి ఉంది.

"అనుకోకుండా లేదా అకస్మాత్తుగా ప్రకృతి కారణంగా లేదా మానవ తప్పిదాల వలన సంభవించి, సమాజానికి లేదా వ్యవస్థకు అపార ఆస్తి, ప్రాణ నష్టాన్ని, భయాన్ని కలుగజేసే సంఘటనలను విపత్తుగా పరిగణించవచ్చు".

డిజాస్టర్ అనే ఆంగ్ల పదం రెండు గ్రీకు పదాలైన డిష్ (దుష్ట), ఆస్టర్ (నక్షత్రం) ల కలయిక వలన ఉద్భవించింది. ఈ పదానికి 'దుష్ట నక్షత్రం' లేదా కీడు లేదా నష్టం కలిగించే నక్షత్రం అని అర్థం. అంతే కాకుండా ఫ్రెంచ్ మరియు లాటిన్ పదాలైన డిస్ మరియు అస్ట్రే. డిస్ మరియు ఆస్ట్రా అనే పదాలకు కూడా చెడు లేదా దుష్ట నక్షత్రం అనే అర్థం వుంది.

### 5.1.2 విపత్తు నిర్వచనాలు :

విపత్తును అనేక సంస్థలు అనేక రకాలుగా నిర్వహించినాయి. వాటి నిర్వచనాలను ఇక్కడ మనం పరిశీలిద్దాం.

**1. ఐక్య రాజ్య సమితి :**

ఏదైనా ఒక కమ్యూనిటీ లేదా సమాజం తన సొంత వనరులతో కోలుకోలేని స్థితిని మించి అపారమైన మానవ,

ఆర్థిక లేదా పర్యావరణ నష్టాలకు కారణమవుతూ ఒక కమ్యూనిటీ లేదా సమాజ నిర్వహణకు వరుసగా అంత రాయం కలిగించే సంఘటనలను 'విపత్తు' అంటారు.

(లేదా)

సమాజం లేదా కమ్యూనిటీ సాధరణ నిర్మాణాన్ని, సాధరణ కార్యకలాపాలకు నిరంతరం అంతరాయం కలిగిస్తూ అనుకోకుండా అకస్మాత్తుగా లేదా తీవ్రంగా సంభవించే ఆపదను 'విపత్తు' అంటారు.

**2. ప్రపంచ ఆరోగ్య సంస్థ :**

ఏదైనా ప్రదేశంలోని సమూహానికి వెలుపల నుండి సహాయం పొందవలసిన అసాధరణమైన ప్రతిస్పందన అవసరమయ్యేంత నష్టం, ఆర్థిక విధ్వంసం, మానవ ప్రాణనష్టం; ఆరోగ్యం, ఆరోగ్య సేవల పతనానికి కారణమయ్యే ఏదయినా ఘటనను 'విపత్తు' అంటారు.

### 5.1.3 విపత్తు నిర్వహణ చట్టం – 2005 :

భారత ప్రభుత్వ విపత్తు నిర్వహణ చట్టం–2005 ప్రకారం ఏదైనా ప్రాంతంలో ప్రకృతి సిద్ధంగా లేదా మానవ కల్పిత కారణాల వలన గానీ లేదా ప్రమాదవశాత్తు గానీ లేదా నిర్లక్ష్యం వలన గానీ సంభవించి, సంబంధిత ప్రాంతం తనంతట తాను కోలుకోలేని విధంగా భారీ ఆస్తి, ప్రాణ విధ్వంసానికి లేదా నష్టానికి, పర్యావరణ నష్టానికి లేదా విధ్వంసానికి కారణమయ్యే ఉపద్రవం, ప్రమాదం, తీవ్రమైన విపత్తు లేదా దుర్ఘటనగా భావించబడుతుంది.

**కేంద్ర హోం మంత్రిత్వ శాఖ :**

సాధరణ జీవితానికి లేదా పర్యవరణ వ్యవస్థకు అంతరాయం కలిగినప్పుడు ప్రాణాలను లేదా పర్యావరణాన్ని కాపాడి, సంరక్షించడానికి అసాధరణ అత్యవసర చర్యలు అవసరమయ్యే ఉపద్రవ పరిస్థితిన 'విపత్తు' అంటారు.

### 5.1.4 విపత్తుల యొక్క ముఖ్య లక్షణాలు :

మనకు అనేక రూపాలలో కనిపించే విపత్తుల యొక్క ముఖ్యలక్షణాలను మనము ఇక్కడ తెలుసుకుందాం:

- ★ విపత్తులు సాధరణంగా ఆకస్మికంగా ఏర్పడతాయి లేదా సంభవిస్తాయి.
- ★ చాలా వరకు అతివేగంగా కొన్ని సార్లు అనేక ఘటనల కలయిక ద్వారా లేదా వాటి ప్రేరేపితాల వలన సంభవిస్తాయి.
- ★ మానవ సమాజాల సామాజిక, సాంస్కృతిక మరియు ఆర్థికపరమైన వనరులను ధ్వంసం చేస్తాయి.
- ★ పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి, ప్రజల జీవనోపాధిని దెబ్బతిస్తాయి.
- ★ పర్యావరణ వనరులను ధ్వంసం చేసి ఒక ప్రాంతం యొక్క సుస్థిరాభివృధి అవకాశాలను దెబ్బతీస్తాయి.
- ★ సమాజపు సాధరణ జీవనానికి తరచుగా అంతరాయాలు కలిగిస్తాయి.
- ★ దేశ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర న విఘాతం కలుగుటకు కారణమవుతాయి.

### 5.1.5 విపత్తుల వర్గీకరణ :

విపత్తులు సంభవించే కారణాలను మరియు వాటి ఆవిర్భావ స్వభావాలను బట్టి విపత్తులను అనేక రకాలుగా వర్గీకరించవచ్చు. అయితే ప్రధానంగా రెండు రకాల వర్గీకరణను మనం గమనించవచ్చు.

**1. సహజ సిద్ధమైనవి లేదా ప్రకృతి సంబంధమైనవి :**

ఈ విధమైన విపత్తులు సహజంగా మరియు ప్రకృతి సిద్ధంగా ఏర్పడి మానవుడి దైనందిన జీవనంతో ముడిపడి ఉండి, మానవ నిత్య జీవనానికి తీవ్ర అంతరాయాన్ని కలుగ చేస్తూ ప్రాణ, ఆస్తి నష్టాలన్నీ మరియు పర్యావరణానికి నష్టం చేకూరుస్తాయి.

ఉదాహరణకు: భూకంపాలు, వరదలు, సునామీలు, తుఫానులు, కొండచరి యలు లేదా మంచు తలాలు విరిగిపడటం, అగ్ని పర్వతాల ఉద్భేదనాలు, వడగాలులు, అతి శీతల గాలులు, కరువు, సముద్రకోత, ఉరుములు, మెరుపులు, టోర్నడోలు, హరికన్లు, వడగళ్ళ వర్షం మరియు అధిక లేదా కుండపోత వర్షం.

**2. మానవ కారకమైన విపత్తులు :**

ఇవి సాధరణంగా మానవ ప్రేరేపితాలుగా ఉంటాయి. మానవ తప్పిదాల వలన, మానవ ప్రయోగల విఫలం వలన సంభవించి మానవ ఆర్థిక, ప్రాణ తీవ్ర న నష్టాన్ని కలగజేస్తూ మానవ జీవనానికి తీవ్ర న అంతరాయాలు కలుగజేస్తూ పర్యావరణ సమతుల్యతను కూడా దెబ్బతెస్తాయి.

ఉదాహరణకు : రోడ్డు లేదా రైలు ప్రమాదా , అంటువ్యాధులు, అగ్ని ప్రమాదాలు, జల ప్రమాదాలు, రసాయన లేదా పారిశ్రామిక ప్రమాదాలు, యుద్ధాలు, ఉగ్రవాదం, మరియు పౌర సంఘర్షణ లేదా రాజకీయ ఆశాంతి, తొక్కిసలాటలు, మరియు విమాన ప్రమాదాలు.

ఇవి కేవలం మానవ స్వార్థపూరిత చర్యలు, తప్పిదాలు, నిర్లక్ష్యాల వల్ల మాత్రమే సంభవిస్తాయి. పరిశ్రమలలో రసాయనాలు వెలువడం, చమురు ఎక్కువగా ఒలికి పోవటం, అణు విస్ఫోటనాలు, పారిశ్రామిక విస్ఫోటనాలు ఉగ్రవాద దాడులు, రోడ్డు ప్రమాదాలు, రైల్వే ప్రమాదాలు, భవనాలు కూలడం, అడవులలో మంటలు మైదలైనవి మనం చేప్పు వచ్చు.

### 5.1.6 విపత్తుల – ప్రాథమిక భావనలో పదాలు :

విపత్తులను వాటిని గురించి పూర్తి స్థాయిలో అవగాహన చేసుకోవాలంటే, వాటి ప్రాథమిక భావనలను లేదా పదాలను అర్థం చేసుకోవడం ఎంతైనా అవసరం. వాటిలో ముఖ్యమైనవి.

1. వైపరిత్యాలు,
2. దుర్బలత్వం
3. సామర్థ్యం లేదా సమర్థత
4. ఆపాయం / విపత్కర స్థితి లేదా ముప్పు

## 5.2 భారత దేశంలో సంస్థాగత ఏర్పాట్లు అవతరణ :

1990లలో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ కింద విపత్తు నిర్వహణ విభాగాన్ని ఏర్పాటు చేయడంతో ఒక శాశ్వత, వ్యవస్థాగతమైన ఏర్పాటు ప్రారంభమైనది. లాతూర్ భూకంపం (1993), మాప్లా భూపాతం (1994), ఒరిస్సా సూపర్ సైక్లోన్ (1999), భుజ్ భూకంపం (2001) వంటి వరుస విపత్తుల నేపథ్యంలో అప్పటి వ్యవసాయ మంత్రిత్వ శాఖ కార్యదర్శి జె.సి. సంతో చైర్మపర్సన్ గా విపత్తుల నిర్వహణపై సమగ్ర విధానాన్ని రూపొందించేందుకు అత్యున్నతాధికార కమిటిని ఏర్పాటు చేశారు. ఆర్థిక సహయం ద్వారా పునరావాస చర్యలు చేపట్టే దృక్పధం నుంచి విపత్తు నిర్వహణను సమగ్రంగా చేపట్టాలనే దృక్పధం దిశగా విధానంలో పూర్తి మార్పు వచ్చింది. అందుకు అనుగుణంగా విపత్తు నిర్వహణ విభాగాన్ని 2002లో కేంద్ర హోంమంత్రిత్వశాఖ పరిధిలోకి మార్చారు. భారతదేశంలో విపత్తు నిర్వహణకు ఒక అధికార క్రమ నిర్మాణం ఏర్పడింది.

### 5.2.1 విపత్తు నిర్వహణ వ్యవస్థ నిర్మాణం :

విపత్తు నిర్వహణ విభాగానికి కేంద్ర హోంమంత్రిత్వశాఖ జాయింట్ సెక్రెటరీ (విపత్తు నిర్వహణ) నేతృత్వం వహిస్తారు. ఆయనకు ముగ్గురు డైరెక్టర్లు, అండర్–సెక్రటరీలు, సెక్షన్ ఆఫీసర్లు, టెక్నికల్ ఆఫీసర్, సీనియర్ ఎకనామిక్ ఇన్వెస్టిగేటర్, కన్సల్టెంట్స్, ఇతర సహాయ సిబ్బంది ఉంటారు.

**విపత్తు నిర్వహణ చట్టం :**

భారత దేశంలో విపత్తు నిర్వహణ పునరావాస కార్యక్రమాల స్థాయి నుంచి తొలి హెచ్చిరిక వ్యవస్థలు ముందుగా గుర్తించటం పలు వాతావరణ సంబంధిత వైపరీత్యాలకు సంబంధించిన వ్యవస్థల పర్యవేక్షణ స్థాయికి పరిణామం చెందింది. ఈ చట్టం పరిధిలోని ముంచుకొస్తున్న వైపరిత్యాల గురించి హెచ్చిరికలు, అప్రమత్త ఆదేశాలు, తాజా వార్తల రూపంలో సమాచారం అందించేందుకు ఒక వ్యవస్థ ఏర్పడింది. విభిన్న మంత్రిత్వ శాఖల, విభాగాల ప్రతినిధులను భాగస్వామ్యులను చేస్తూ అత్యున్నతాధికార బృందాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. ఈ మంత్రిత్వ శాఖల్లో కొన్నింటిని నిర్దిష్టమైన విపత్తుల కోసం నోడల్ అధారిటీగా ప్రకటించడం జరిగింది. విపత్తు నిర్వహణపై ఏర్పాటు చేసిన అత్యున్నతాధికార కమిటి నివేదిక సమర్పించింది. విపత్తుల కోసం ఒక ప్రత్యేక వ్యవస్థాగతమైన నిర్మాణాన్ని, విపత్తు నిర్వహణను సంస్థాగతం చేసేందుకు సరైన చట్టాన్ని చేయాలని ఆ నివేదిక సిఫారసు చేసింది. దీనితో మంత్రిత్వశాఖల మధ్య బహుళ స్థాయి సంబంధాలు, విపత్తు నిర్వహణ చట్టం అవతరించాయి.

**విపత్తు నిర్వహణ చట్టం 2005 :**

విపత్తు నిర్వహణ చట్టం 2005 దేశ వ్యాప్తంగా 2005 డిసెంబర్ 23 వ తేది నుండి అమల్లోకి వచ్చింది. అంతకు ముందు దీనిని రాజ్యసభ 2005 నవంబర్ 28న, లోక్ సభ 2005 డిసెంబర్ 12న ఆమోదించాయి. 2006 జనవరి 9న రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు. ఈ చట్టం సమర్థవంతమైన విపత్తు నిర్వహణకు, దానికి సంబంధించిన లేదా దాని వల్ల యాదృచ్ఛికంగా జరిగిన ఘటనల నిర్వహణకు తగిన చర్యలను తెలియజేస్తుంది. విపత్తు నిర్వహణ అమలు విధానం రూపకల్పన పర్యవేక్షణకు అవసరమైన వ్యవస్థాగత యంత్రాంగాలను ఏర్పాటు చేస్తుంది. విపత్తు నివారణ, దాని ప్రభావ కుదింపుకు, ఏదైనా విపత్తు పరిస్థితి తలెత్తునప్పుడు ప్రభుత్వంలోని వివిధ విభాగాలు చేపట్టవలసిన చర్యలకు భరోసా ఇస్తుంది. ఈ చట్టంలో 11 అధ్యాయాలు, 79 సెక్షన్లు ఉన్నాయి.

### 5.2.2 జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (NDMA):

జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థను తొలుత 2005 మే 30న ప్రధానమంత్రి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. విపత్తు నిర్వహణ చట్టం 2005 అమల్లోకి వచ్చిన తరవాత చట్టంలోని సెక్షన్ 3(1) ప్రకారం ఎన్డి.ఎం.ఎ.ను 2006 సెప్టెంబర్ 27న ప్రధాన మంత్రి అధ్యక్షునిగా, మరో తొమ్మిది మంది సభ్యులతో లాంఛనంగా ఏర్పాటు చేయటం జరిగింది. సభ్యులలో ఒకరు వైస్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తారు. దీన్ని 2014 డిసెంబర్ 29న ముగ్గురు సభ్యులతో పునర్వ్యవస్థీకరించారు.

**ఎన్డి ఎం ఎ అధికార పరిధి :**

విపత్తులను తగ్గించడానికి చేపట్టవలసిన చర్యల విషయంలో వివిధ మంత్రిత్వశాఖలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు అనుసరించవలసిన విపత్తు నిర్వహణ విధానాలు, మార్గదర్శక సూత్రాలను రూపొందించే అధికారాన్ని ఎన్డి.ఎం.ఎ. కు కల్పించారు. విపత్తుల నిర్వహణకు ఆయా రాష్ట్ర ప్రాధికార సంస్థలు రాష్ట్ర ప్రణాళికల రూపకల్పన విషయంలో అనుసరించవలసిన మార్గదర్శకాలను కూడా ఎన్డి.ఎం.ఎ. రూపొందించాలి.



**NDMA విధులు :**

- విపత్తు నిర్వహణకు కావలసిన విధి విధానాలను, పథకాలను రూపొందించటం.
- జాతీయ విపత్తు ప్రణాళికను అమోదించటం.
- ప్రణాళికలు అమలు అయ్యేలా చూసి సమన్వయం కలిగి ఉండటం.
- రాష్ట్రాల్లో పని చేస్తున్న స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీలకు మార్గదర్శకాలు రూపొందించి సూచనలు ఇవ్వడం.
- మంత్రిత్వశాఖలు రూపొందించిన విధి విధానాలను పరిశీలించి అమోదించడం.
- నిధుల కోసం సిఫార్సు చేయటం.
- నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ కు కావలసిన విధి విధానాలను రూపకల్పన చేయటం.
- విపత్తులో భారీగా నష్ట పోయిన పొరుగు దేశాలకు కేంద్రం ఆదేశాల మేరకు సహాయం అందించటం.

జాతీయ మరియు రాష్ట్రస్థాయిలలో NDMAకు విధి నిర్వహణలో సహాయం అందించేందుకు విపత్తు నిర్వహణ చట్టం 2005 లోని సెక్షన్ 8 ప్రకారం క్రింది స్థాయి సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. అవి :

**5.2.3 జాతీయ కార్యనిర్వహక కమిటి :**

జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (NDMA) కు విధుల నిర్వహణలో సహకరించేందుకు దీనిని ఏర్పాటు చేశారు. దీనికి కేంద్ర హోం సెక్రటరీ ఎక్స్ అఫిషియో ఛైర్మన్ గా వ్యవహరిస్తారు. ఇతను పదవిరీత్యా NEC ఛైర్మన్. ఇందులో వ్యవసాయ, విద్యుత్, అణుశక్తి, గ్రామీణాభివృద్ధి, రక్షణ, శాస్త్రసాంకేతికత, తాగునీటి సంఘరా, అంతరిక్షం టెలికమ్యూనికేషన్స్, పర్యావరణ, అడవులు, పట్టణాభివృద్ధి, ఆర్థిక (ఖర్చు) జలవనరులపై, ఆరోగ్య కార్యక్రమాలపై నిర్వహణ అధికారాలు గల భారత మంత్రిత్వ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు.



**జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ :**

1995 లో ఢిల్లీ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఫర్ పబ్లిక్ ఆడ్మినిస్ట్రేషన్ నందు జాతీయ విపత్తు నిర్వహణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 2003 అక్టోబర్ 16న ఈ కేంద్రాన్ని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థగా (NDM) గా మార్పు చేశారు. విపత్తు నిర్వహణ చట్టం 2005 ప్రకారం ఈ సంస్థ చట్ట బద్ధతను పొందింది. ఈ సంఘం అధ్యక్షుడు – కేంద్ర హోం మంత్రి మరియు ఉపాధ్యక్షులు – NDMA వైస్ చైర్మన్. విపత్తు నిర్వహణను సంస్థాగతం చేయడానికి శిక్షణ కార్యక్రమాలు, విపత్తు నిర్వహణ పరిశోధన, గ్రంధ్యం చేయటం, విద్యా సంబంధం కోర్సులను నిర్వహించటం, చర్చ–సదస్సులు (సెమినార్లు) నిర్వహించటం, పరిశోధనా పత్రాలను, పుస్తకాలను ప్రచురించటం వంటి విధులు నిర్వహిస్తుంది.




**5.2.4 జాతీయ విపత్తు ప్రతిస్పందన దళాలు (NDRF) :**

విపత్తు వంటి పరిస్థితులను ఎదుర్కోవడానికి అవసరమైన ప్రత్యేక దళాలను ఏర్పాటు చేయడానికి దేశం లోని సరిహద్దు భద్రతా దళం, ఇండో టిబెటియన్ బోర్డర్ పోలీస్, కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం, కేంద్ర రిజర్వు పోలీసు దళంలో నుంచి, అంటే ఒక్కొక్క దళంలో నుండి రెండు బెటాలియన్లు వేరు చేసి, వాటిని ఎనిమిది ప్రామాణిక బెటాలియన్లుగా మార్పు చేయడం ద్వారా విపత్తు నిర్వహణ చట్టం 2005 లోని సెక్షన్ 44 కింద జాతీయ విపత్తు ప్రతిస్పందన దళాన్ని 2006లో ఏర్పాటు చేయటం జరిగింది. ప్రస్తుతం ఇందులో 12 బెటాలియన్లు ఉన్నాయి. ఒక్కొక్క బెటాలియన్ లో సుమారు 1000 మంది వరకు ఉంటారు. వీరు వివిధ రకాల సహజ, మానవ కారక, సహజం కాని

విపత్తులపై ప్రత్యేక శిక్షణ పొంది 144 బృందాలుగా ఏర్పడి పని చేస్తారు. అందులో 72 బృందాలను ప్రకృతి వైపరీత్య లతో పాటు రసాయనిక, బయోలాజికల్, రేడియోధార్మిక, అలాగే వైపరీత్యాలను ఎదుర్కోనటం కోసం ఉద్దేశించారు. వారిని ఒక్కొక్క దానిలో 45 మందితో 18 బృందాలుగా ఏర్పాటు చేస్తారు. దేశంలోని విభిన్న ప్రాంతాల దుర్బలత్వ చరిత్ర ఆధారంగా ఈ ప్రత్యేక బెటాలియన్లను దేశంలో వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు.

## 5.3 రాష్ట్ర స్థాయిలో విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ :

విపత్తు నిర్వహణ చట్టం, 2005లో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (SDMA)లు, జిల్లా విపత్తు నిర్వహణ సంస్థ (DDMA) ల ఏర్పాటుకు ఆదేశించింది. గుజరాత్ లో డామన్ & డయ్యూలు మినహా విపత్తు నిర్వహణ చట్టం 2005 క్రింద రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (SDMA) లను ఏర్పాటు చేశాయి. గుజరాత్ రాష్ట్రం సొంతంగా రూపొందించుకున్న రాష్ట్ర విపత్తు నిర్వహణ చట్టం 2003 కింద ఎస్ డిఎంఎ ను ఏర్పాటు చేసుకోగా, డామన్ &డయ్యూ విపత్తు నిర్వహణ చట్టం 2005 అమల్లోకి రాకముంద SDMA రూపొందించింది.

### 5.3.1 రాష్ట్ర కార్య నిర్వహణ కమిటీ :

విపత్తు నిర్వహణ చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం ప్రతి రాష్ట్రం రాష్ట్రకార్యనిర్వహక కమిటిని ఏర్పాటు చేసుకోవాలి. దీనికి రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి అధ్యక్షత వహిస్తారు. ఆయనతో పాటు మరో నలుగురు ఇతర ప్రభుత్వ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ జాతీయ విధానం, జాతీయ ప్రణాళిక అమలును సమన్వయ పరచడం, పర్యవేక్షించటం వంటి బాధ్యతలను నిర్వర్తిస్తుంది.

### 5.3.2 జిల్లా స్థాయి విపత్తు నిర్వహణ :

రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో జిల్లా విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (DDM) ను ఏర్పాటు చేయాలని విపత్తు నిర్వహణ చట్టంలోని సెక్షన్ 25 నిర్దేశిస్తుంది. విపత్తు నిర్వహణ ప్రణాళిక, సమన్వయం అమలుకు జిల్లా ప్రాధికార సంస్థ బాధ్యత వహిస్తుంది. మార్గదర్శక సూత్రల్లో సూచించిన విధంగా విపత్తు నిర్వహణ చర్యలు చేపడుతుంది. భద్రతా ప్రమాణాలను పటిష్టంగా అమలు చేయటం కోసం ఆ జిల్లాలోని ఏ ప్రాంతంలోనైనా నిర్మాణాలను పరిశీలించే అధికారం జిల్లా ప్రాధికార సంస్థకు వుంటుంది. జిల్లా స్థాయి**లో** పునరావాస చర్యలను చేపట్టడం విపత్తుకు ప్రతిస్పందించడం వంటి అధికారాలు కూడా దానికి ఉంటాయి.



**5.3.2.1 మెట్రొపాలిటన్ నగరాలకు సంస్థాగత చట్రం :**

జనభా 25 లక్షలకు పైబడి ఉన్న పెద్ద పెద్ద నగరాలలో రెండవ పరిపాలనా సంస్కరణల సంఘం సిఫారసులు సూచించిన విధంగా సంక్షోభ నిర్వహణకు మేయర్ ప్రత్యక్ష బాధ్యత వహిస్తారు. అయనకు మున్సిపాల్ కార్పొరేషన్ కమిషనర్, పోలీసు కమీషనర్ సహకరిస్తారు. దీనికి ప్రభుత్వం అంగీకరించింది.

**5.3.2.2 మండల స్థాయి :**

బ్లాకు (మండల) స్థాయిలో జరిగే అన్ని విపత్తు నిర్వహణ కార్యకలాపాలకు బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్ తాలూకా డెవలప్ మెంట్ ఆఫీసర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు. బ్లాకు / తాలుకా / మండల స్థాయిలోని విపత్తు నిర్వహణ కమిటీకి ఈ నోడల్ అధికారి నేతృత్వం వహిస్తారు. కమిటీలో సాంఘిక సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ, పోలీసు, అగ్నిమాపక సేవల శాఖల అధికారులు, యువజన సంఘాలు, కమ్యూనిటీ ఆధారిత సంఘాలు, ప్రభుత్వేతర సంస్థలు, ప్రముఖ సీనియర్ సిటిజన్లు, ప్రభాప్రతినిధులు మొదలైన వారు సభ్యులుగా ఉంటారు.

**5.3.2.3 బ్లాకు / మండల విపత్తు నిర్వహణ కమిటి విధులు :**

విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపకల్పనలో బ్లాకు / మండల పరిపాలనా వర్గానికి సహాయం అందించడం. విపత్తు నిర్వహణ బృందాల సభ్యుల శిక్షణను సమన్వయం చేయడం మాక్ డ్రిల్స్ నిర్వహించడం.

**5.3.2.4 గ్రామ నిర్వహణ కమిటి :**

గ్రామ విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపకల్పనకు సర్పంచ్ నేతృత్వంలోని గ్రామ నిర్వహణ కమిటీ బాధ్యత వహిస్తుంది. విపత్తు నిర్వహణ బృందాలకు శిక్షణ అందించేందుకు వివిధ సంస్థలతో సమన్వయం చేస్తుంది.

**5.3.2.5 ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు :**

యువజన సంఘాలు, మొదలైన సంస్థలు సైతం పలు స్థాయిల్లో విపత్తు నిర్వహణలో కీలక పాత్ర వహిస్తాయి. అలాంటి సమితి సంస్థల విధులను దిగువ ఇవ్వడం జరిగింది.

- ★ క్షేత్ర స్థాయిలో అవగాహనను కల్పించటం.
- ★ కమ్యూనిటీ స్థాయిలో రూపొందించే ప్రణాళికల్లో భాగస్వామ్యంను కలిగి వుండటం.
- ★ సమయానుకూలంగా, గ్రామ స్థాయి లేదా క్షేత్ర స్థాయిలో సామర్థ్యమును పెంచటంలోనూ వాటి నిర్వహణలో పాల్గోనటం.
- ★ పునరావాసం అవసరతను గుర్తించేందుకు సహాయపడటం మరియు వాటికి కావలసిన ఏర్పాట్లును కల్పించటం.
- ★ అవసరమైన చోట వారి స్థాయిలో పునఃనిర్మాణమును చేపట్టి బాధితులకు తోడుగా నిలబడటం.

★ తక్షణం అందించవలసిన ఆహార, నివాస మరియు వైద్య సదుపాయల కల్పనలో సహాయ సహకారాలు అందించటం.

## 5.4 భూకంపాలు (Earth Quakes):

సహజ విపత్తుల్లో భూకంపాలు అత్యంత తీవ్రమైనవి. భూకంపాలు అనేవి భూనిర్మితిలో వచ్చే మార్పుల వలన సంభవించే మరియు వేగంగా విస్తరించే వైపరీత్యాలు. ఇవి సాధరంగా రెండు ఖండ ఫలకాలు లేదా రెండు సముద్ర ఫలకాలు లేదా ఒక ఖండ మరియు ఒక సముద్ర ఫలకం అభిసరణం చెందే ప్రదేశాలలో ఏర్పడే వైపరిత్యాలు. అకస్మాత్తుగా భూమి కంపించటం వలన ఏర్పడ భూకంప తరంగాలు కొన్ని మీటర్ల వేగంతో ప్రయాణించటం వల్ల అధిక ఆస్తి, ప్రాణ నష్టం సంభవిస్తాయి. సాధరణంగా భూకంపం అంటే, భూమి ఉపరితలంగా పిలువబడే భూపటలం (Crest) లేదా ప్రావరంలో ఆకస్మికంగా వచ్చే కంపనం లేదా ప్రకంపన చలనంగా చెప్పవచ్చును. అలాగే విరూపక శిలల్లో నిక్షిప్తమైన శక్తి ఆకస్మికంగా విడుదలై నేలను కంపించటం లేదా ప్రకంపన చెందడం "భూకంపం " అంటారు. అంతే కాకుండా భూకంపాలు అనేవి ఒక అంతర్జనిత ప్రక్రియ. భూ ఉపరితలానికి దిగువ భాగంలో రెండు శిలావరణ పలకాలు అభిసరణం చెందినప్పుడు ఏర్పడే ఆకస్మిక చలనాల కారణంగా విడుదలయ్యే శక్తి కంపన తరంగాలు భూపరితలాన్ని చేరే ప్రయత్నంలో భూమి ఒక నిమిషము కంటే తక్కువ కాలం కంపిస్తుంది. దీనినే భూకంపను లేదా 'భూకంపం' అని అంటారు.

### 5.4.1 భూకంపాల లక్షణాలు :

★ భూకంపాలు స్వతహా సిద్ధంగా సంభవిస్తాయి, అది భూమి యొక్క సహజ లక్షణం. భూకంపాలు పగలు, రాత్రి అనే ఎటువంటి తేడా లేకుండా, ఎలాంటి హెచ్చరికలు లేకుండా ఏ సమయంలోనైనా ఆకస్మికంగా సంవత్సరంలో ఎప్పుడైనా సంభవించవచ్చును.

★ భూకంపాలు ఎలాంటి హెచ్చరికలు లేకుండా వస్తాయి కనుక వాటిని మనం ముందుగా ఊహించడానికి గాని లేదా నివారించడానికి గాని ఎటువంటి అవకాశం లేదు. అయితే వాటి వలన సంభవించే విధ్వంసాన్ని తగ్గించవచ్చు.

★ భూకంపాల ప్రకంపనలు విభిన్న పౌనఃపున్యాలు, వేగాల్లో సంభవిస్తాయి. వాస్తవంగా భూకంప పగుళ్ల ప్రక్రియ కొద్ది సెకన్లపాటు మాత్రమే ఉంటుంది. భారీ భూకంపానికి అయితే ఒక నిముషం పాటు ఉంటుంది.

★ పెను భూకంపాలు సాధరణంగా రెండు విరూప కారక పలకాలు కలిసే కూడలి వద్ద సంభవిస్తాయి. ఉదాహరణకు ఇండియన్ పలకం యూరేషియన్ పలకం కిందకు వెళ్లే హిమాలయ పర్వత శ్రేణి వెంబడి తీవ్ర భూకంపాలు ఏర్పడుతుంటాయి. ప్రపంచంలోని అత్యంత తీవ్రమైన భూకంపాల్లో కొన్ని భారత దేశంలో సంభవించడానికి ఇదే కారణం.

### 5.4.2 భూకంపాలు సంభవించడానికి గల కారణాలు :

భూకంపాలు సంభవించడానికి గల ముఖ్య కారణాలు :

**1. ఉపరితల కారణాలు :**

ఇవి భూమి ఉపరితలంపై ఏర్పడతాయి. పెద్ద పెద్ద కొండ పార్శ్వాలు జారడం వలన గాని, హిమనీ నదాలు ప్రవహించే చోట హిమపాతాలు సంభవించడం వల్ల గాని, గనులున్న ప్రదేశాల**లో** సోరంగాల పై–కప్పు కూలడం వల్ల గాని, పర్వత ప్రాంతాల్లో భూపాతం జరగటం వంటి కారణంగ గాని సంభవించవచ్చు. అలాగే భూ అంతర్భూజలం ప్రభావంతో గుహల పై కప్పులు కూలిపోవడం, భూగర్భంలు అణ్వాస్త్ర పరీక్షలు నిర్వహించడం, పెద్ద పెద్ద జలాశయాలు ఏర్పాటు చేయటం వలన ఉపరితల భూకంపాలు సంభవించవచ్చును.

**2. అగ్నిపర్వత సంభంధిత కారణాలు :**

అగ్ని పర్వతాలు పేలడం వల్ల భూకంపాలు సంభవిస్తాయి. అగ్ని పర్వత ప్రదేశాలలో భూ అంతర్భాగంలోని శిలాద్రవం కదలడం వల్ల అగ్ని పర్వతాల నుంచి శిలాద్రవం పైకి వచ్చినప్పుడు భూగర్భంలో శూన్య ప్రదేశాల మీద ఉండే శిలల బరువుకు భూమి కిందకు క్రుంగి భూకంపాలు ఏర్పడటానికి అవకాశం వుంటుంది.

**3. పాతాళ సంబంధమైన కారణాలు :**

ఈ రకమైన భూకంపాలు చాలా అరుదుగా సంభవిస్తాయి. భూమి యొక్క అంతర్భాగంలో కలిగే రేడియో ధార్మిక విచ్ఛిత్తి, రసాయినిక చర్యల వలన జరిగే మార్పులు దీనికి కారణాలు. ఇవి భూమి ఉపరితలానికి 24 కి.మీ. నుండి 640 కి.మీ లోతు వరకు సంభవిస్తాయి.

**4. స్థితి స్వాపక నిరోధక సిద్ధాంతం :**

1906వ సంవత్సరము కాలిఫోర్నియలోని శాన్ ఫ్రాన్సిసో లో సంభవించిన భూకంపాన్ని ఆధారంగా చేసుకొని హెచ్.ఎఫ్. రీడ్ ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. పలకలు సాపేక్ష చలనాలు కలిగి ఉన్నప్పుడు శిలలు తట్టుకోలేనంతగా వికృతి బలం వృద్ధి చెందుతుంది. ఈ బలం శిలల ప్రతిఘటన శక్తిని మించినప్పుడు శిలలు విచ్ఛేదనం చెంది అల్ప వికృతి బలం స్థానానికి చేరుకుంటాయి. ఈ సిద్ధాంతానికి స్థితి స్థాపక నిరోధక సిద్ధాంతం అని పేరు.

**5. సిద్ధి స్థాపక సిద్ధాంతం :**

దీని ప్రకారం విరూపకారక పలకాల చలనం నిరంతరం భూపలంపై ప్రతిబలం లేదా ఒత్తిడి కలుగజేస్తూనే ఉంటుంది. అది యాదృచ్ఛికంగా గరిష్ట అవలంబన వికృత బిందువునకు చేరుతుంది. అప్పుడు భ్రంశం వెంబడి పగులు ఏర్పడి వికృత బలం నుంచి విడుదలయ్యే వరకు శిల తన సొంత స్థితిస్థాపక బలాల కింద ఎగిసిపడుతుంది.

**6. పలక విరూప కారకాల సిద్ధాంతం :**

ప్రపంచంలోని శక్తివంతమైనా భూకంపాలు విరూపకారక బలాల వల్లనే వస్తున్నాయి. విరూపకారక బలాల్లో తన్యత, సంపీడన బలాలు భూపటలంపై పని చేస్తాయి. భూపటలంలోని రాతి పొరలలో చాలా కాలంగా ఉన్న బలాల వ్యత్యాసాల మూలంగా కొన్ని ప్రదేశాలలో భ్రంశాలు ఏర్పడి శిలా పొరల్లోని శక్తి వ్యత్యాసాలు సర్దుకొని ప్రతి బలం సడలి భూకంపం వస్తుంది. తరవాత భూమి స్థిరత్వాన్ని పొందుతుంది. ఈ సిద్ధాంతం ప్రకారం పలకాలు చలనంలో ఉండే భూప్రావారంపై కదులుతూ, ఉష్ణ సంవహన ప్రవాహాలుగా భావిస్తున్న కొన్ని అనిర్ధారిత యంత్రాంగాలచే

నడుపబడుతుంటాయి. ఈ పలకలు ఒకదానికొకటి తాకినప్పుడు భూపటలంలో ఒత్తిడి కలుగుతుంది. ఈ ఒత్తిడులను పలకల హద్దుల వెంబడి జరిగే చలనాలను బట్టి ఈ కింది విధంగా వర్గీకరించవచ్చు.

a) ఒకదాని కటి దూరంగా లాగబడటం.

b) ఒక దానికి ఎదురుగా మరొకటి నెట్టు కొనటం.

c) ఒక దాని అంచుపై మరొక దాని అంచు జారడం.

భూకంప నిర్మాణంలో రెండు ప్రధాన భాగాలుంటాయి. అవి

**i) భూకంప నాభి :**

భూ ఉపరితలానికి దిగువ భాగంలో భూకంపాలు జనించే ప్రాంతం.

**ii) భూకంప అధికేంద్రము లేదా ఎపిసెంటర్ :**

భూకంప నాభికి క్షితిజ లంబంగా భూ ఉపరితలంపై ఉన్న ప్రాంతము. భూకంపాలు సంభవించినప్పుడు ఈ ప్రాంతంలో భూమి ఎక్కువ తీవ్రతతో కంపించబడి ధన ప్రాణ నష్టం ఎక్కువగా జరుగుతుంటాయి.

అదే విధంగా భూకంప నాభి ఏర్పడే తీరును బట్టి వాటిని 3 ప్రధాన రకాలుగా విభజించారు.

**1. గాధ భూకంపాలు :**

భూ ఉపరితలం నుండి 60 కి.మి. లోతులోనివి.

**2. మాధ్యమిక భూకంపాలు :**

60 కి.మి నుండి 300 కి.మీ లోతులోనివి.

**3. అగాధ భూకంపాలు :**

భూ అంతర్భాగంలో 300 కి.మీ. లోతులో ఏర్పడతాయి. వీటిలో గాధ భూకంపాలు అధికమైన నష్టాన్ని మరియు ప్రమాదాన్ని కలుగజేస్తాయి.

### 5.4.3 భూకంప తరంగాలు :

భూకంపాలలో వెలువడే శక్తి, తరంగాల రూపంలో వెలువడుతుంది. భూకంపాలు సంభవించినప్పుడు మూడు రకాలైన తరంగాలు ఏర్పడతాయి, అవి :

**1. ప్రాథమిక లేదా P. తరంగాలు :**

ఇవి శబ్ద తరంగాలను పోలి ఉంటాయి. అందువలన వీటిని అనుదైర్ఘ్య తరంగాలు అంటారు. ఈ తరంగాలు వాయు, ద్రవ, ఘన పదార్థాల గుండా ప్రయాణిస్తాయి. వీటి వేగం శిలలను బట్టి 5 నుంచి 13.8 కి.మీ/సెకను వరకు వుంటుంది. వీటిని పుష్ లేదా తోసే తరంగాలు అని కూడా అంటారు. ఈ తరంగాలు భూకంపాలను నమోదు చేసే కేంద్రాలను ముందుగా చేరతాయి. కాబట్టి ఈ తరంగాలను ప్రాథమిక తరంగాలు అంటారు.

**2. ద్వితీయ లేదా S–తరంగాలు :**

ఈ రకమైన తరంగాలు ద్రవ పదార్థాల గుండా ప్రయాణించలేవు. కాంతి తరంగాలను పోలి బలంగా పయనించటం వల్ల భూమిపై విపరీతమైన నష్టం వాటిల్లుతుంది. అంతర్భౌమ జలాలను విపరీతంగా వినియోగించడం వల్ల ఈ తరంగాలు చాలా దూరం ప్రయాణించి, ఎక్కువ నష్టాన్ని కలిగిస్తాయి. వీటిని తిర్యక్ తరంగాలు అని కూడా పిలుస్తారు. ఈ తరంగాలు భూమి ఉపరితలం నుంచి ప్రసరిస్తాయి. తరంగాలు భూ ఉపరితలాని చేరేసరికి దీర్ఘతరంగాలుగా మారిపోతాయి. వీటిని గౌణ తరంగాలు అని కూడా అంటారు.

**3. లౌ– తరంగాలు లేదా 'L' తరంగాలు :**

ఇవి ఘన, ద్రవ, వాయు పదార్థాల గుండా ప్రయాణిస్తాయి. ఇవి భూపటలం ద్వారా వర్తులా కారంగా ప్రయాణిస్తాయి. వీటిని భూతల తరంగాలు అంటారు. వీటి వేగం సెకనుకు 4 నుంచి 4.3 కి.మీ వరకు ఉంటుంది. P, S తరంగాల మార్గాలు కాంతి కిరణాల పరావర్తన వక్రీభవన సూత్రాలకు అనుగుణంగా ఉంటాయి. ఈ తరంగాల సహాయంతో భూ అంతర్భాగ విశేషాలను తెలుసుకోవచ్చు L– తరంగాలు కేవలం ఖండ ప్రాంతాల పటాలం గుండా ప్రయాణిసూ భూకంపాలకు కారణమయ్యే విధ్వంసక శక్తులకు తోడ్పడుతూ ఉంటాయి. P, S, L తరంగాలు ప్రారంభమైన ప్రదేశాన్ని నాభి అంటాం. ఈ నాభి నుంచి అన్ని వైపులా భూ అంతర్భాగం**లో**కి చొచ్చుకొని పోయి పరావ –ర్తనం చెంది, వక్రీభవించి, తిరిగి భూఉపరితలాన్ని చేరతాయి.

**5.4.4 భూకంపాలను కొలవడానికి ఉపయోగించే మాపకాలు :**

భూకంపాలను గురించి అధ్యయనం చేయు శాస్త్ర విజ్ఞానాన్ని 'సిస్మాలజీ' అని పిలుస్తారు. సిస్మాష్ అనేది ఒక గ్రీకు భాష పదం. దీనికి అర్థం ట్రీమర్ అనగా అఘాతం లేదా భూకంపం అని అర్థం. భూకంపాలను వాటి పరిమాణం, తీవ్రతను బట్టి రెండు విభిన్నమైన కొలబద్దలతో కొలుస్తారు. అవి :

1.'భూకంప లేఖిని' అనే పరికరం. భూకంపం జనించిన ప్రాంతము నుంచి విడుదలయ్యే తరంగాల తీవ్రతను నమోదు చేస్తుంది. భూకంప లేఖిని నమోదు చేసిన గ్రాఫ్ ను భూకంపన రేఖా చిత్రం అంటారు. భూకంపలేఖిని అతి సున్నితమైన భూకంపాలను కూడా నమోదు చేస్తుంది.

2. భూకంపాలు సంభవించినప్పుడు విడుదలయ్యే శక్తి పరిమాణాన్ని కొలిచేందుకు ఉపయోగించే వివిధ స్కేలులు – మెర్కాలి స్కే , రిక్టర్ స్కేలు, రోసీ ఫారల్ స్కేల్, షిండేస్కేల్ మరియు ఎమ్.ఎస్.కె (మెద్వేదెన్ – స్పాన్ హువర్ – కార్నిక్) స్కేలులు ముఖ్యమైనవి పేర్కొనవచ్చును.

**5.4.5 భారత దేశంలో భూకంప మండలాలు :**

భారత దేశ భూభాగాన్ని అది భూకంప వైపరీత్యాలకు గురయ్యే ప్రాంతాలను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్ట్ రిపోర్టు ప్రకారం భారతదేశాన్ని ఐదు నుంచి రెండు వరకు నాలుగు భూకంప ప్రభావిత ప్రాంతాలుగా విభజించడమైనవి. అవి :

**1. జోన్–5 :**

ఇది అత్యంత తీవ్రమైన భూకంప మండలం. చాలా తీవ్రమైన ముప్పు ఉన్న జోన్ గా ప్రస్తావించడమైంది.

ఎం.ఎస్.కె (1964) తీవ్రత స్కేలుపై భూకంప తీవ్రత 9 ఉన్న ప్రాంతాలు ఈ మండలం పరిధిలోకి వస్తాయి. ఈశాన్య రాష్ట్రాలు మొత్తం గుజరాత్ **లో**ని ప్రాంతాలు, అండమాన్, నికోబార్ దీవులు ఈ జోన్ పరిధిలో ఉన్నాయి.

**2. జోన్ – 4 :**

ఎం.ఎస్.కె (1964) తీవ్రత స్కేలుపై భూకంప తీవ్రత 8 ఉన్న ప్రాంతాలు ఈ జోన్ పరిధిలో ఉంటాయి. ఇది భూకంప తీవ్రత అధికంగా ఉండే రెండో జేన్ గా పరిగణించటం జరుగుతుంది. జమ్ము, కాశ్మీర్ నుంచి హిమాచల్ ప్రదేశ్ వరకు ఉన్న మేఖాలాల్లో భాగాలు ఢీల్లీ, హర్యానాలోని కొన్ని భాగాలు, మహారాష్ట్ర **లో**ని కోయ్నా ప్రాంతం ఈ మండలం పరిధిలో ఉన్నాయి.

**3. జోన్–3:**

ఎం. ఎస్. క్(1964) తీవ్రత స్కేలై భూకంప తీవ్రత4 – 6 గా నమోదయ్యే ప్రాంతాలు దీని పరిధిలోకి వస్తాయి. దీన్ని మితమైన నష్టం ముప్పు కలిగిన జోన్ గా పరిగణిస్తారు. రాజస్థాన్ లోని కొన్ని భాగాలతో కలిపి ఉత్తర భారత దేశం నుంచి దక్షిణ భారత దేశంలోని కొంకణ్ తీరం తూర్పు భారత దేశంలోని కొన్ని ప్రాంతాలు ఈ జోన్ పరిధిలోకి వస్తాయి.

**4. జోన్–2 :**

దీని పరిధిలోకి వచ్చే భూకంప తీవ్రత తక్కువగా ఉంటుంది. ఇది అత్యల్ప నష్టం కలింగించే జోన్ గా పరిగణించడం జరుగుతుంది. ఏర్పాటక, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని ప్రాంతాలు ఈ జోన్ పరిధిలో ఉన్నాయి.

**5.4.6 భూకంప ఉపశమన చర్యలు :**

**1. నిర్మాణాత్మక ఉపశమన చర్యలు :**

ఇంజనీరింగ్ తరహా భవనాలను రూపకల్పన చేసి, వాటిని భూకంపాన్ని తట్టుకునే విధంగా నిర్మించాలి. భవన రూపకల్పన నిర్మాణ పద్ధతుల్లో అర్కిటెక్చరల్, ఇంజనీరింగ్ ఉత్పాదకాలను సమ్మిళితం చేయాలి. నిర్మాణానికి ముందు నేల తరహాను తప్పనిసరిగా విశ్లేషించాలి. మృదువైన నేలపై నిర్మాణాలు జరపరాదు. మెత్తటి నేలపై భవనాలను నిర్మించినట్లయితే, చాలా స్వల్ప భూకంపాలకు సైతం భవనాలు దెబ్బతింటాయి. ఒండ్రునేలలు, నది ఒడ్డుపై కూడా ఇలాంటి సమస్య తలెత్తుతుంది. నేల మెత్తగా ఉంటే భారీ నష్టాలు ఉంటాయి.

**భవన నిర్మాణ నిబంధనలను అమల్లోకి తేవడం :**

భూకంప ప్రభావాన్ని కుదించే సురక్షితమైన నిర్మాణాల కోసం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ (BSI) భవన నిర్మాణ నిబంధనలు, మార్గదర్శకాలను రూపొందిస్తుంది. భవనాలను నిర్మించే ముందు, భవన నిర్మాణ ప్లానును మున్సిపాలిటీవారు తనిఖీ చేయాలి. ఆ భవన నిర్మాణం ప్రభుత్వం రూపొందించిన భవన నిర్మాణ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందో లేదో పరిశీలించాలి. విపత్తులు తాకినప్పుడు ఆస్పత్రులు, ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అగ్నిమాపక కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తాయి. అందువల్ల వాటిని మార్గదర్శ కాలకు అనుగుణంగా రె ట్రోఫిట్ చేయాలి.

**ప్రజల్లో అవగాహన పెంచడం :**

ఆర్కిటెక్ట్స్, బిల్డర్లు, కాంట్రాక్టర్లు, డిజైనర్లు, ఇంజనీర్లు, ఫైనాన్షియర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, ఇంటి యాజమానులు, తాపీ మేస్త్రీలకు అవగాహన, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి. అగ్ని ప్రమాదాలు, వరదలు, భూపాతాలు వంటి ద్వితీయ ప్రభావాల నుంచి నష్టాలను కుదించుకోవాలి. భూకంపాలకు కారణాలు, వాటి లక్షణాలు, భూకంపాలపై నేల స్వభావం, బహుళ అంతస్తుల నిర్మాణంలో భూకంపాలను తట్టుకునే విధంగా చేపట్టవలసిన ఆవశ్యక చర్యలు మొదలైన వాటి గురించి ప్రజలలో అవగాహన కల్పించాలి.

**కమ్యూనిటీ సంసిద్ధత :**

భూకంప ప్రభావాన్ని ఉపశమింపజేసేందుకు కమ్యూనిటీ సంసిద్ధత ఎంతో కీలకమైనది. భూకంపాల నుండి రక్షించు కోవడంలో డ్రాప్, కవర్, అండ్ హోల్డ్స్ (Drop, Cover, Hold) విధానం ఎంతో ప్రభావంతమైనది. చిన్న చిన్న భూకంపాల సమయంలో కూడా ఈ పద్ధతిని అనుసరించి గాయాలు పాలు కాకుండా కాపాడుకోవచ్చు.

★ గ్రామీణ ప్రాంతాలలో ఉన్నట్లయితే, ఇంటి నుంచి లేదా పాఠశాల భవనం నుంచి బయటకు పరుగెత్తాలి. మీరు 4 లేదా 5 జోన్లలో నివసిస్తున్నట్లయితే ప్రతినెల మొదటి సోమవారం దీనిని కసరత్తు చేయాలి.

★ ఎత్తైన భవనంలో ఉన్నట్లయితే గోడలకు దూరంగా తిరిగి, మీ తలను చేతులతో కప్పిపెట్టుకోవాలి. మీ దగ్గర హెల్మెట్ ఉంటే దానిని ధరించాలి. లిఫ్ట్ ను ఉపయోగించరాదు. కిటికీ అద్దాలు పగిలి, గాయాలు కావచ్చు కాబట్టి వాటికి దూరంగా ఉండాలి.

★ బహిరంగ ప్రదేశాల్లో ఉన్నట్లయితే చెట్లు, సైన్ బోర్డులు, భవనాలు, విద్యుత్ తీగల స్తంభాలకు దూరంగా వెళ్ళాలి.

★ వాహనంతో ఉన్నట్లయితే వాహనాన్ని రోడ్డుపక్కకు తీసి ఆపివేయాలి. ఫ్లై ఓవర్లు, విద్యుత్ లైన్లు, వాణిజ్య ప్రకటనల బోర్డులకు దూరంగా ఉండాలి. కారులో నుంచి బయటకు రావాలి.

★ స్టేడియం, ఆడిటోరియం లేదా థియేటర్లలో ఉన్నట్లయితే లోపలనే ఉండిపోవాలి. బయటకు తీసుకొని రాకూడదు. మీ సిట్లో కూర్చొని తలపై చేతులు అడ్డుగా పెట్టుకోవాలి. భూకంపం తగ్గే వరకు అక్కడే నిశబ్దంగా ఉండాలి. ఆ తరువాత వరుసగా బయటకు పోవాలి. ముందుగా పిల్లలు, వృద్ధులు, వికలాంగులను బయటకు పంపాలి.

### 5.4.7 జాతీయ భూకంప ముప్పు ఉపశమన ప్రాజెక్టు :

దీని ద్వారా భూకంప నిర్మాణాత్మక, నిర్మాణేతర ఉపశమన ప్రయత్నాలను బలోపేతం చేయడంతో పాటు భూకంపం ప్రమాద ముప్పు అధికంగా ఉన్న జిల్లాల్లో దుర్బలత్వాన్ని కుదించే చర్యలను చేపడతారు. ఆవశ్యకమైన ముప్పు ఉపశమన చర్యలను అధిక భూకంప ముప్పు ఉన్న జోన్లలో అమలు చేస్తారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సవివరమైన ప్రాజెక్ట నివేదిక (Detailed Project Report) జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ సిద్ధం చేసింది.

### 5.4.8 బిల్డింగ్ మెటీరియల్స్ టెక్నాలజీ ప్రమోషన్ కౌన్సిల్ (BMTPC):

పరిశోధన మరియు అభివృద్ధి, నూతన భవన నిర్మాణ సాంకేతిక పరిజ్ఞానాల అమలు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చటం కోసం కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ 1990 జూలైలో 'బిల్డింగ్ మెటీరియల్స్ అండ్ టెక్నాలజీ ప్రమోషన్ కౌన్సిల్' **ను** ఏర్పాటు చేసింది.

### 5.4.9 భూకంపం – తీసుకోవలసిన జాగ్రత్తలు :

★ భూకంపం సంభవించినప్పుడు, వాటిని తట్టుకోలేని భవనాలు, గోడలు కూలిపోయి ప్రజలు శిధిలాల్లో చిక్కుకుపోవచ్చు. రైలు, రోడ్డు మార్గాలు దెబ్బతిని, సహాయక రక్షణ బృందాలు ఆ ప్రాంతాలకు చేరుకోవడానికి వ్యవధి పట్టవచ్చు.

★ అయితే భూకంపాల్లో చిక్కుకున్న వారికి తక్షణమే సహాయం అందించటం ఎంతో ముఖ్యం. కాబట్టి అక్కడ నివసిస్తున్న ప్రజలే ప్రథమ చికిత్స అందించవలసిన అవసరం ఉంటుంది. కాబట్టి స్థానికులకు ప్రాథమిక రక్షణ చర్యలు, ప్రథమ చికిత్స విధుల్లో శిక్షణ ఇప్పించాలి.

★ బల్ల వంటి దాని కిందకు చేరుకోవాలి. కిటికీలు, అలమరాలు, బుక్ షెల్ఫ్ లు, భారీ అద్దాలు, వేలాడ దీసిన మొక్కలు, ఫ్యాన్లు, ఇతర పెద్ద పెద్ద వస్తువులకు దూరంగా ఉండాలి. ప్రకంపనలు అగేవరకు బల్లల వంటి వాటి కిందనే ఉండాలి.

## 5.5 తుఫాన్లు :

ఉష్ణోగ్రత, పీడనాలలోని తేడా వలన వాతావరణంతో సంభవించే మార్పును తూఫాను అంటారు. సముద్రంపై ఏర్పడిన అల్పపీడన ప్రదేశాన్ని అధిక పీడన ప్రదేశం ఆవరించడంతో సుడిగాలులు ఏర్పడి వేగంగా వీస్తాయి. దీని వల్ల సముద్రంలో కెరటాలు ఏర్పడటం, అధిక వర్షపాతం కురుస్తుంది. తుఫాను గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడం, వంతెనలు భవన నిర్మాణాలు కూలిపోవటం, జనావాసాలు దెబ్బతినటం, పంటలు నాశనం అవటం జరుగుతుంది. సైక్లోన్ అనే పదం సైక్లోసో అనే గ్రీకు పదం నుండి ఉద్భవించింది. సైక్లోన్ అనగా పాము మెలికలు చుట్ట లేదా ప్రకటన అని అర్థం. సైక్లోన్ అనే పదాన్ని మొదటగా 1948 లో హెన్రి పెడ్డింగ్టన్ అనే శాస్త్ర వేత్త ఉపయోగించారు.

### 5.5.1 తుఫాను ఏర్పడే విధానం :

సముద్రంపై ఉపరితలం వేడిగా ఉండటం, వాతావరణంలో అనిశ్చితి, అల్పపీడనాన్ని అభివృద్ధి చేసే కొరియాలిస్ ప్రభావం మొదలైన కారణాల వలన తుఫాను ఏర్పడుతుంది. తుఫాను అభివృద్ధి చెందడానికి సుమారు 48 గంటల సమయం పడుతుంది. సముద్రం యొక్క ఉపరితలంపై వేడెక్కిన గాలి క్రమంగా పైకి వెళ్ళి ఆ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడుతుంది. చల్లని గాలి అన్ని వైపుల నుంచి మధ్యభాగంలోకి చొచ్చుకొని రావడంతో ఆ ప్రాంతంలో వాయుగుండం ఏర్పడుతుంది. ఈ విధంగా ఏర్పడిన దానిని తుఫాను కేంద్రం అంటారు. దానికి చుట్టూ ప్రక్కలా దాదాపు 200 కి.మీ. నీరు వరకు తుఫాను వ్యాపించిన ప్రాంతాన్ని 'తుఫాను క్షేత్రం' అంటారు. గాలి యొక్క వేగం గంటకు 65 నుంచి 118 కి.మీ. ఉంటే సాధరణ తుఫాను అని, 120 నుంచి 164 కి.మీ. ఉంటే తీవ్రమైన తుఫాను అని వర్గీకరిస్తారు.

ఒక్కోసారి గాలి యొక్క వేగం 300 కి.మీ. కూడా దాటే అవకాశం ఉంటుంది. ఉదా : 1999 లో ఒరిస్సా సూపర్ సైక్లోను మనం గమనించవచ్చు.

సాధరణంగా తుఫాను 24 గంటల నుండి 3 వరాల వరకు కొనసాగుతూ ఉంటుంది. 1994 ఈశాన్య, వాయువ్య పసిఫిక్ లో వచ్చిన టైఫూన్ జాన్ సుమారు 31 రోజులు కొనసాగింది. ప్రపంచంలో ఇంతటి సుదీర్ఘకాలం కొనసాగిన తుఫానుగా చెప్పవచ్చు. అయితే తుఫాన్లలకు వివిధ ప్రాంతాలలో వివిధ పేర్లను మనం గమనించవచ్చు.

★ వాయువ్య ఫసిఫిక్ మహాసముద్రంలో వచ్చే తుఫాన్లు (మలేషియా, చైనా, ఫిలిప్పైన్స్) – టైఫూన్స్.

★ ఉత్తర అట్లాంటిక్ సముద్రం (అరేబియన్ దీవులు, వెండిక్స్) – హరికేన్లు.

★ ఆస్ట్రేలియా – విల్లి విల్లి

★ అమెరికా సంయుక్త రాష్ట్రాలు – టోర్నడో

★ హిందూ మహా సముద్రం – సైక్లోన్ నైరుతి.

★ పసిఫిక్ మహాసముద్రం, ఆగ్నేయహిందూ మహాసముద్రం – ఉష్ణ మండల తుఫానులు.

★ ఉత్తర హిందూ మహా సముద్రం — తీవ్ర ఉష్ణమందు తుఫానులు.

**5.5.2 తుఫానుల వలన సంభవించే నష్టాలు :**

సహజ సిద్ధంగా ఏర్పడే తుఫానుల వలన కలిగి నష్టాలు అధికంగానే ఉంటాయి అని చెప్పవచ్చు. అవి ఆర్థికంగాను, సామాజికంగాను ప్రజలపై ప్రభావాన్ని చూపుతాయి. వాటిలో కొన్ని ముఖ్యమైనవి మనం పరిశీలిద్దాం.

★ తుఫాను గాలుల వల్ల సాధరణ జన జీవనం అస్తవ్యస్థమవడంతో పాటు మౌళిక సదుపాయలు దెబ్బతింటాయి.

★ భూగర్భజలాలు, తాగునీరు కలుషితమవుతాయి. బావులు, చెరువుల్లో నీరు ఉప్పు నీటితో నిండిపోతుంది.

★ పంటలు దెబ్బతింటాయి. మొక్కలు వేళ్ళతో సహా పెళ్లగించబడతాయి. సముద్రం నీరు వచ్చి చేరడంతో భూమిలో లవణీయత పెరగటం వలన భూమి సరైన పంటలు పండే సామర్థ్యం కోల్పోతుంది.

★ టెలిఫోన్ టవర్స్, విద్యుత్తు లైన్లు తెగిపోవటం, వంతెనలు కూలటం, శాటిలైట్ వ్యవస్థలు స్తంభించటం వలన సమాచార వ్యవస్థలు దెబ్బతింటాయి.

**5.5.3 నష్ట నివారణ చర్యలు :**

★ ఆధునిక సమాచార వ్యవస్థలను ఉపయోగించి తీర ప్రాంతాల్లోని ప్రజలకు ముందస్తు హెచ్చిరికలు జారీ చేయాలి.

★ తుఫాను బారిన పడుతున్న ప్రాంతాల్లో వీలైనంత తక్కువ మానవ జనభా నివసించేలాగా చూసుకోవాలి. ఆయా ప్రాంతాల్లో భవన, ఇతర నిర్మాణాలు గాలి, నీటి తాకిడిని తట్టుకునేలా నిర్మించాలి.

★ తుఫాను బారిన పడుతున్న ప్రాంతాల్లో వీలైనంతగా విద్యుత్ తీగలు, టెలిఫోన్ లైన్లును భూగర్భంలో ఏర్పాటు చేయడం వలన సమాచార వ్యవస్థకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలి.

★ తుఫానుల వల్ల వచ్చే వరదల తీవ్రతను వరద నియంత్రణ పద్దతుల ద్వారా తగ్గించాలి, అంటు వ్యాధులు ప్రబలకుండా చర్మలు తీసుకోవాలి. తీర ప్రాంత ప్రజలలో అవగాహన కల్పించాలి.

★ అధునిక సాంకేతికతను ఉపయోగించి ఋతుపవనాలు, వర్షపాతం, తుఫానులకు సంబంధించిన పూర్తి సమాచార సేకరణ జరిపి, ఆ సమాచారాన్ని ప్రాంతీయ తుఫాను హెచ్చిరిక కేంద్రాల ద్వారా స్థానిక ప్రజలకు చేరేలాగా చూడాలి.

### 5.5.4 భారతదేశంలో తుఫానుల నిర్వహణ కోసం అమలు పరుస్తున్న కార్యక్రమాలు :

### 1. జాతీయ చక్రవాత ముప్పు ఉపశమన ప్రాజెక్టు (NCRMP) :

తుఫాను ముందస్తు అంచనా పర్యవేక్షణ, హెచ్చరిక వ్యవస్థను మరింత సమర్థవంతంగా చేయడం, తుఫాను ప్రభావిత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో తీర ప్రాంత ప్రజల సామర్థ్యాన్ని అభివృద్ధి చేయటం. తుఫాను షెల్టర్లను, ఎత్తైన గట్లను నిర్మించడం వంటి విపత్తు నిర్వహణ కార్యక్రమాలను చేపట్టడం కోసం దీన్ని హోం మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. దీన్ని 2006లో NDMA కు బదిలీ చేయడమైంది. ఇది కూడా తుఫాను ప్రభావిత ప్రాంతాలను రెండుగా విభజించింది.

మొదటి తరగతి :

అధిక తుఫాన్ ప్రభావిత రాష్ట్రాలు :

ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళ నాడు, పశ్చిమ బెంగాల్, గుజరాత్.

రెండో తరగతి :

అల్ప తుఫాన్ ప్రభావిత రాష్ట్రాలు :

మహారాష్ట్ర, గోవా, కర్నాటక, కేరళ డామన్ డయ్యూ, పుదుచ్చేరి, లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవులు.

### 2. సమీకృత తీర ప్రాంత మండల నిర్వహణ ప్రాజెక్టు (ICZMP) :

భారత ప్రభుత్వం, పర్యావరణం, ఆటవీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సమీకృత తీర ప్రాంత మండల నిర్వహణ ప్రాజెక్టును మొదలు పెట్టింది. దేశంలో సమగ్రమైన తీరప్రాంత నిర్వహణను ఆచరణలో పెట్టేందుకు అవసరమైన జాతీయ సామర్థ్య నిర్మాణంలో భారత ప్రభుత్వానికి సహాయం చేయటం ఈ ప్రాజెక్టు విధి.

**3.** జాతీయ, రాష్ట్ర , జిల్లా స్థాయిల్లో విపత్తు నిర్వహణ సంస్థల మధ్య సత్వర సమాచార మార్పిడి కోసం జాతీయ విపత్తు సమాచార ఇన్ఫ్రాస్ట్రక్షర్ (NDCI) ని ఏర్పాటు చేయటం జరిగింది. ఈ వ్యవస్థ తుఫా ల యొక్క సమాచారాన్ని నాలుగు దశలలో హెచ్చరికలను తెలియపరుసుంది.

## 5.6 వరదలు :

సాధారణంగా ముంపునకు గురి కాని నేల ముంపునకు గురికావడానికి దారితీసే విధంగా నదీ కాలువ వెంబడి లేదా తీరం వద్ద అధిక నీటి స్థాయి ఉండే స్థితిని వరద అంటారు. దీని వలన ప్రజలకు, భవనాలకు కలిగే ప్రమాదాన్ని వరద వైపరిత్యం అంటారు. వరదులు గంటల సమయం తీసుకొని క్రమంగా ఏర్పడవచ్చు లేదా ఆనకట్టలు తెగిపోవడం, భారీ వర్షాలు మొదలైన వాటి వల్ల ఎలాంటి హెచ్చిరిక లేకుండానే అకస్మాత్తుగానూ రావచ్చు.

### 5.6.1 వరదలకు గల కారణాలు :

- ★ భారీ వర్షాలు
- ★ నదీ భూతలంపై భారీగా పూడిక పేరుకుపోయి, నదులు లేదా ప్రవాహాల నీటిని మోసుకెళ్ళే సామర్థ్యాన్ని కుదించడం.
- ★ మురుగు నీటి కాలువల్లో అడ్డంకులు ఏర్పడి, ఆ ప్రాంతం వరద ముంపునకు గురికావడానికి దారితీయడం.
- ★ భూపాతాల కారణంగా నీటి ప్రవాహం నిలిచిపోవడం.
- ★ ఆనకట్టలు, రిజర్వాయర్ల నిర్మాణంలో, ఇంజనీరింగ్ లోపాలు.
- ★ తుఫాను ముంపుగల ప్రాంతాల్లో తుఫాన్లతో కూడిన భారీ వర్షాలు.
- ★ నదీ ప్రవాహం కుంచించుకుపోవటం, మరియు ప్రవాహా మార్గాన్ని మార్చుకోవడం.

### 5.6.2 భారతదేశంలో వరద నిర్వహణ :

భారత దేశంలో వరద నిర్వహణకు సంబంధించిన సంస్థాగత ప్రణాళిక మొదటి పంచవర్ష ప్రణాళికతోనే ఆరంభమైనది. 1954 జాతీయ వరద నిర్వహణ కార్యక్రమాన్ని చేపట్టటం జరిగింది.

### 5.6.3 జాతీయ వరద ముప్పు ఉపశమన ప్రాజెక్టు :

వరదల ముప్పును, తీవ్రతను లేదా వాటి పర్యవసానాలను ఉపశమింప చేయడం లేదా తగ్గించడం కోసం జాతీయ వరద ముప్పు ఉపశమన ప్రాజెక్టు (NFRMP) కు రూపకల్పన చేశారు. దుర్బలత్వం ఉన్న కమ్యూనిటీలలో చైతన్యం కల్పించడంతో పాటు విపత్తులు సంభవించినప్పుడు సహాయక చర్యలు, పునరావాసం, పునరుద్ధరణకు అవసరమైన వనరులు, సామర్థ్యం సమీకరణకు అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేసే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును సిద్ధం చేశారు. వరద ముప్పు ఉపశమన ప్రాజెక్టుపై సవివరమైన ప్రాజెక్టు రిపోర్టును రూపొందించే భాద్యతలను NDMM కు అప్పగించారు.

### 5.6.4 వరద నిర్వహణ కార్యక్రమం :

భారత ప్రభుత్వం కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ అద్వర్యంలో 11వ పంచవర్ష ప్రణాళిక కాలానికి రూ॥ 800 కోట్ల వ్యయంతో "వరద నిర్వహణ కార్యక్రమాన్ని" ఆవిష్కరించింది. ఈ కార్యక్రమాన్ని 12వ పంచవర్ష ప్రణాళికా

కాలం (2012-17) లో కూడా కొనసాగించాలని నిర్ణయించారు. అంతే కాకుండా, మహారాష్ట్రలోని పుణేలో ఉన్న జాతీయ జల అకాడమీ వరదల నిర్వహణపై అఖిల భారత స్థాయి రాష్ట్రాల అధికారులకు, ఇంజనీర్లకు శిక్షణ ఇస్తోంది.

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అనుబంధ విభాగమైన జాతీయ రిమోట్ సెన్సింగ్ సెంటర్ వరద నిర్వహణకు సంబంధించి, రియల్ టైమ్ ప్లేజ్ మ్యాపింగ్, ప్లడ్ డ్యామేజ్ అసెస్మెంటు ప్లేజ్ హజార్డ్ మ్యాపింగ్, రివర్ బ్యాంక్ ఎరోజన్ మ్యాపింగ్ మరియు నదీ ప్రవాహంలో వచ్చే మార్పులను మ్యాపింగ్ చేయటం వంటి సేవలను అందిస్తుంది.

## 5.7 సారాంశము :

విపత్తుల నిర్వహణ అనే అంశము చాలా ప్రాముఖ్యమైనది. నేటి ప్రపంచంలో ఏక్కడో ఒక చోట ఏదో ఒక రూపంలో విపత్తులు అనేవి సంభవిస్తూనే ఉన్నాయి. అవి ప్రకృతి సహజసిద్ధమైనవి అయినా కావచ్చు లేదా మానవ ప్రేరేపితమైన తప్పుల వలన సంభవించినవి అయినా కావచ్చు. ఈ విపత్తుల వలన మానవాళికి మరియు ప్రకృతికి వాటిల్లే ముప్పు రోజు రోజుకి పెరుగుతూనే ఉంది. మానవాళి ఎంత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్నప్పటికి వాటిని అంచనా వేయటంలోను, నియంత్రించటంలోను మరియు ఉపశమన చర్యలను తీసుకోవటములోను అవరోధాలు ఏర్పాడుతూనే వున్నాయి. మరి ముఖ్యంగా భూకంపాలు, తుఫాన్లు మరియు వరదలు వంటి సహజసిద్ధమైన విపత్తులు అనేవి నష్టాన్ని కలిగిస్తున్నాయి. ఈ క్రమంలో భారత ప్రభుత్వం తూఫాన్లు తీవ్రమైన 2005 సం॥ లో విపత్తు నిర్వహణ చట్టాన్ని చేసి, ఆ చట్టం ద్వారా వివిధ స్థాయి లలో అంటే కేంద్ర, రాష్ట్ర, జిల్లా, మండల మరియు గ్రామస్థాయిలలో వివిధ రూపాలలో నిర్వహణ యంత్రంగాన్నీ సంసిద్ధం చేయటం అభినందనీయం. ఈ చట్టం ద్వారా అనేక అంశాలను పరిశీలించి వాటికి కావలసిన ఉపశమన మరియు ముందస్తు చర్యలు తీసుకునెందుకు సరైన ప్రణాళికలను రూపొందించింది. భారతదేశం లాంటి అధిక జనభా గల దేశంలో విపత్తు నిర్వహణ సరిగా లేకపోతే వాటి వలన జరిగే నష్టం మనం ఉహించలేము. నేటికి అనేక భూకంపాలు, తుఫాన్లు మరియు వరదల రూపంలో తీవ్ర మైన నష్టాన్ని అనుభవిస్తూనే ఉన్నాము. కేవలం భారత ప్రభుత్వం కాకుండా సమాజంలోని అన్ని స్థాయిల వారు, వారి స్థాయిలలో వారు భాగస్వాములుగా ఉండి మానవ ప్రాణాలకు మరియు అపారమైన ఆస్తి నష్టాలనుండి రక్షించే చర్చలను పటిష్టపరచటం ఎంతైనా అవసరం. ఈ పాఠ్యభాగం ద్వారా దానిని తెలుసుకొని మన వంతు సహకారాన్నీ మరియు మరింత అవగాహన కలిగిన పౌరులుగా ఉండటం తోపాటు మన తోటి వారిని కూడా చైతన్యం పరచటం ఎంతైనా అవసరం.

## 5.8 ముఖ్య పదకోశం :

**విపత్తు :**

అనుకో కుండా లేదా ఆకస్మాత్తుగా ప్రకృతి కారణంగా లేదా మానవ తప్పిదాల వలన సంభవించే ఆస్తి, ప్రాణ నష్టాన్నీ మరియు భయాన్ని కలుగజేసి సంఘటన.

**విపత్తు నిర్వహణ :**

విపత్తుల వలన జరిగే ఆస్తి, ప్రాణ మరియు ప్రకృతి పరమైన నష్టాలను తగ్గించేందుకు ఏర్పాటు చేసుకొనే

ప్రణా క మరియు మానవ సన్నద్ధతను విపత్తు నిర్వహణ అంటాము.

**విపత్తు నిర్వహణ చట్టం :**

2005 డిసెంబర్ 23వ తేది నుండి అమలులోని వచ్చింది. ఈ చట్టం సమర్థవంతమైన విపత్తు నిర్వహణకు సంబందించిన అంశాలను కలిగి ఉంటుంది.

**జాతీయ విపత్తు ప్రతిస్పందన దళాలు :**

విపత్తులను ఎదుర్కోనటానికి అవసరమైన ప్రత్యేక దళాలను ఏర్పాటు చేయబడినవి.

**భూకంపాలు :**

భూమి ఉపరితలంగా పిలువబడే భూపటలం లేదా ప్రావరంలో ఆకస్మికంగా వచ్చే కంపనం లేదా చలనం.

**తుఫాన్లు :**

సముద్ర తలంపై ఉష్ణోగ్రత మరియు పీడనాలలోని తేడా వలన వాతావరణంలో సంభవించే మార్పులను తుఫాన్లు అంటాము.

**వరదలు :**

ముంపునకు గురికాని నేల నదీ లేదా కాలవ వెంబడి తీరం వద్ద అధిక నీటి స్థాయి ఉండే స్థితిని వరద అంటాము.

## 5.9 స్వీయ మదింపు ప్రశ్నలు :

1. విపత్తు నిర్వహణ యంత్రాంగము – సమీక్షించండి.
2. భూకంపాలు మరియు వాటి యొక్క ప్రభావాన్ని తెలియపరచండి.
3. తుఫానులకు గల కారణాలను తెలియజేసి వాని ఉపశమన చర్యలను చర్చించండి.
4. వరదల వలన జరిగే నష్టాలను అంచనా వేసి వాటి నివారణ చర్యలను వివరించండి.

## 5.10 ఉపయుక్త గ్రంథాలు :

1. 'విపత్తు నిర్వహణ' మెహన్ కందా మరియు పారా వెంకటలక్ష్మయ్య, తెలుగు అకాడమీ, హైదరాబాద్.

2. 'డిజాస్టర్ మేనేజ్ మెంట్' Er. అరుణ్ కుమార్, S.K. కటారియ 9 గన్స్, న్యూడిల్లీ.

3. "విపత్తు నిర్వహణ చట్టం – 2005" భారతప్రభుత్వం, న్యూఢిల్లీ.

**డా. కె. అనిల్ కుమార్**

# పాఠం – 6

# భారతీయ పరిపాలనలో పాలన మరియు ఎలక్ట్రానిక్ పాలన యొక్క అనువర్తనాలు

**లక్ష్యాలు :**

ఈ పాఠం చదివిన తరువాత ఈ క్రింది అంశాల గురించిన పరిజ్ఞానం మీకు లభిస్తుంది.

- గవర్నెన్స్ – అర్థము, వివరణ
- గుడ్ గవర్నెన్స్ – లక్షణాలు, ప్రోత్సాహకాలు, దీని విస్తరించడానికి నిర్వహించే కార్యక్రమాలు
- సుపరిపాలనకు ఉన్న అడ్డంకులు
- ఇ–గవర్నెన్స్ – అర్థము, పరస్పర చర్యలు, ప్రయోజనాలు, ఇనీషియేటివ్స్

**పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :**

6.1 పరిచయం

6.2 గవర్నెన్స్ మరియు దాని అర్థము

6.3 గుడ్ గవర్నెన్స్

6.3.1 గుడ్ గవర్నెన్స్ యొకక్క లక్షణాలు

6.3.2 సుపరిపాలన ప్రోత్సాలకాలు

6.3.3 నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవరెన్స్ (NCGG)

6.3.4 గుడ్ గవర్నెన్స్ విస్తృతం చేయడానికి నిర్వహించే కార్యక్ర మాలు

6.3.5. గుడ్ గవర్నెన్స్ అడ్డంకులు

6.4 ఇ – గవర్నెన్స్

6.4.1 ఇ – గవర్నెన్స్ అర్థము

6.4.2 ఇ – గవర్నెన్స్ లో పరస్పర చర్యలు

6.4.3 ఇ– గవర్నెన్స్ యొక్క ప్రయోజనాలు

6.4.4 ఇ– గవర్నెన్స్ ఇనీషియేటివ్స్

6.5 ముగింపు

6.6 సారాంశం

6.7 ముఖ్య పదకోశం

6.8 స్వీయ మదింపు ప్రశ్నలు

6.9 ఉపయుక్త గ్రంథాలు

## 6.1 పరిచయం :

దేశాలకు పాలన (గవర్నెన్స్) అనేది చాలా ప్రాముఖ్యమైనది. దేశాలకు సాయం అందించాలనే ఉద్దేశ్యంతో వివిధ సంస్థలు మరియు దాతలు సుపరిపాలన కొరకుఈ కాలంలో ప్రయుత్నించడం జరుగుతుంది. కాని సుపరిపాలన అనేది కొత్త భావన కాదు. భారత దేశంలో చాణక్యుడు రచించిన "అర్ధశాస్త్రం"లో ఈ భావన గురించి ప్రస్తావించబడినది. అతను మంచి రాజు యొక్క లక్షణాలను ఈ విధముగా పేర్కొన్నాడు. "తన పౌరుల ఆనందంలో రాజు ఆనందం ఉంది; వారి సంక్షేమంలో అతని సంక్షేమం ఉంది; రాజు తనకు ఏది నచ్చితే అది మంచిదని భావించడు, కానీ తన ప్రజలను సంతోషపెట్టే దానిని మంచిగా భావిస్తాడు", మహాత్మ గాంధీజీ కూడా " సు- రాజ్ " అనే పదానికి అక్షరాలా సుపరిపాలన ఆదించడమే అర్ధంగా భావించడం జరిగింది. పాలన అనేది ఏ స్థాయిలో అయినా, అంటే జాతీయ, కేంద్ర, ప్రాంతీయ, స్థానిక లేదా కుటుంబం మొదలైన వాటిలో పాల్గోనే "నిర్ణయాధికారము" పరిపాలనను సూచిస్తుంది. పాలనలో ప్రభుత్వం కీలక పాత్రదారి.

## 6.2 గవర్నెన్స్ మరియు దాని అర్ధము :

ఇటీవల అభివృద్ధి సాహిత్యంతో పరిపాలన (గవర్నెన్స్) మరియు సుపరిపాలన (గుడ్ గవర్నెన్స్) అనే పదాలు ఈ ఆధునిక కాలంలో ఎక్కువగా ఉపయోగించబడుతున్నాయి. నేడు సమాజంలో చెడు పాలన అనేది అన్ని అనర్ధాలకు మూల కారణాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు మరియు ఇతర దాతలు వారి ఆర్థిక సహాయం మరియు ఋణాలు అందించి సుపరిపాలనను నిర్ధారించే సంస్కరణలను సూచించాలని కోరడం జరిగింది. దీన్ని ఆధారంగా చేసుకుని గుడ్ గవర్మెన్స్ గురించి పరిశోధించడ జరిగింది. దానిలో భాగంగా "ఒక సమూహానికి సంబంధించి అధికారం చెలాయించడం మరియు నిర్ణయం తీసుకోవడం (decision making )ని పాలన అంటారు. ఈ ప్రక్రియ పట్టణ కేంద్రాల నుండి గ్రామీణ ప్రాంతాల వరకూ ప్రతిచోట జరుగుతుంది. సంఘం యొక్క అభివృద్ధి మరియు శ్రేయస్సు అనేది వారు అధికారాన్ని మంజూరు చేసిన వ్యక్తులు చేసే ఎంపికపై ఆదారపడి ఉంటుంది.

గుడ్ గవర్నెన్స్ అనేది సాపేక్షంగా కొత్త పదం, ఇది దేశ- రాష్ట్ర రాజకీయ అభివృద్ధికి కావలసిన లక్ష్యాలను వివరించడానికి తరచుగా ఉపయోగించబడుతుంది. అయితే సుపరిపాలన సూత్రాలు కొత్తవికావు. ఐక్యరాజ్య సమితి గుడ్ గవర్నెన్స్ కి సంబంధించి కొన్ని ప్రధానమైన లక్షణాలను వివరించడం జరిగింది. మంచి పాలన గురించి క్లుప్తంగా చెప్పాలంటే అది అవినీతి నిరోధకంగా ఉంటుంది. అధికారం మరియు సంస్థలు జవాబుదారిగా, ప్రభావవంతంగా,

సమర్థవంతంగా, పారదర్శకంగా, ప్రతిస్పందించేవిగా, భాగస్వామ్యము కలిగి ఏకాభిప్రాయమైనవిగాను ఉంటాయని గుడ్ గవర్నెన్స్ యొక్క లక్షణాలు ను ఐక్యరాజ్యసమితి చెప్పడం జరిగింది.

గవర్నెన్స్ (పరిపాలన) అనే భావన కొత్తది కాదు. ఇది మానవ నాగరికత మొదలైన దగ్గర నుండి ఉన్నదని చెప్పవచ్చును. సరళంగా చెప్పాలంటే " పరిపాలన" అంటే నిర్ణయం తీసుకునే ప్రక్రియ మరియు నిర్ణయాలను అమలు చేసే ప్రక్రియగా చెప్పవచ్చు. కార్పొరేట్ గవర్మెన్స్, ఇంటర్నేషనల్ గవర్నెన్స్, నేషనల్ గవర్నెన్స్ మరియు లోకల్ గవర్నెన్స్ వంటి అనేక సందర్భాలలో "పాలనను" ఉపయోగించవచ్చును. పాలన అనేది నిర్ణయం తీసుకునే మరియు నిర్ణయాలను అమలు పరిచే ప్రక్రియి కాబట్టి, పరిపాలన యొక్క 'విశ్లేషణ' అనేది నిర్ణయం తీసుకోవడంతో మరియు తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడంలో పాల్గొనే అధికారిక మరియు అనధికారిక వ్యక్తులపై దృష్టి పెడుతుంది. ఇది నిర్దేశించిన అధికారిక మరియు అనధికారిక నిర్మాణాలు నిర్ణయాన్ని చేరుకోవడానికి మంచి స్థలంగా భావించ వచ్చును.

పాలన పాత్రదారులలో ప్రభుత్వం ఒకటి. ఇతర అంశాలు ప్రభుత్వ స్థాయిని బట్టి పాలనలో పాల్గొనే ఇతర నటులు మారుతూ ఉంటారు. ఉదాహరణకు గ్రామీణ ప్రాంతాలలో భూస్వాములు, రైతు సంఘాలు, సహకార సంఘాలు, మత పెద్దలు మొదలైనవారు పాలనలో ప్రధాన పాత్రే పోషిస్తారు. పట్టణ ప్రాంతాలలో పరిస్థితి చాలా క్లిష్టంగా ఉంటుంది. జాతీయ స్థాయిలో పై వారితో పాటు, మీడియా, లాబీయిస్టులు, అంతర్జాతీయ దాతలు, బహుళ– జాతీయ సంస్థలు మొదలైనవి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంలో లేదా నిర్ణయం తీసుకునే ప్రక్రియను ప్రభావితం చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. ప్రభుత్వం మరియు సైన్యం కంటె పై వారందరూ పౌరసమాజంలో భాగంగా సమూహంగా ఉంటారు. కొన్ని దేశాల్లో పౌర సమాజంతో పాటు, వ్యవస్థీకృత నేర సిండికేతలు కూడా నిర్ణయం తీసుకోవడం పై ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో మరియు జాతీయ స్థాయిలో ఇది ఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా అధికారిక ప్రభుత్వ నిర్మాణాలు నిర్ణయాలను అమలు చేయడానికి ఒక సాధనం. జాతీయ స్థాయిలో "కిచెన్ క్యాబినెట్లు" లేదా అనధికారిక సలహాదారులు వంటి అనధికారిక నిర్ణయ నిర్మాణాలు ఉండవచ్చును. పట్టణ ప్రాంతాలలో ల్యాండ్ మాఫియా వంటి వ్యవస్థీకృత క్రైమ్ సిండికేట్లు నిర్ణయం తీసుకోవడాన్ని ప్రభావితం చేయవచ్చు. కొన్ని గ్రామ ప్రాంతాలలో స్థానికంగా శక్తివంతమైన కుటుంబాలు నిర్ణయం తీసుకోవచ్చు లేదా ప్రభావితం చేయవచ్చు. ఇటువంటి అనధికారిక నిర్ణయాధికారం తరచుగా జరగడం వలన ఇది అవినీతి పద్ధతులకు దారి తీస్తుంది.

పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ యొక్క పరిధిని విస్తృతం చేయడంలో మొదటి అర్ధాన్ని రొసెనౌ (Rosenau) చాలా చక్కగా వివరించారు. సమకాలీన ప్రపంచ రాజకీయాల సందర్భంలో రాస్తూ అతన పరిపాలన అనే పదాన్ని ఈ క్రింది విధంగా వివరించడం జరిగింది. ప్రభుత్వం కంటే పాలన అనేది మరింత ప్రాముఖ్యత కలిగిన దృగ్విషయం. ఇది ప్రభుత్వ సంస్థలను ఆలింగనం చేస్తుంది, అయితే ఇది అనధికారిక, ప్రభుత్వేతర యంత్రాంగాలను కూడా ఉపసంహరించుకుంటుంది. దాని పరిధిలోని వ్యక్తులు మరియు సంస్థలు ముందుకు సాగుతాయి. వారి అవసరాలను సంతృప్తి పరుస్తాయి మరియు వారి కోరికలను నెరవేర్చుకుంటాయి. కాబట్టి పాలన అనేది ఒక వ్యవస్థ. అధికారికంగా మంజూరైన రాజ్యాంగం మరియు చార్టర్ వంటి అంతర్–వ్యక్తిగత అంశాలపై ఆధారపడిన నియమం. ప్రభుత్వం

లేకుండా పాలనను రూపొందించడం సాధ్యమవుతుంది. అధికారికంగా లేనప్పటికీ సమర్థవంతంగా పనిచేసే కార్యాచరణ రంగంలో నియంత్రణ యంత్రంగాలే అధికారం".

పాలనకు సూటిగా నిర్వచనం చెప్పాంటే చట్టపరమైన సామర్థ్యం లేకుండానే పనులు ఆజ్ఞాపించే, పూర్తిచేయగల సామర్థ్యము, పరిపాలన అనే భావన సంప్రదాయ ఫార్మలిజం నుండి పరిపాలనా అధ్యయనాలను విముక్తి చేస్తుంది. అదే సమయంలో ఇది అవకాశాలను తెరుస్తుంది. సమాజం యొక్క ప్రత్యామ్నాయ పరిష్కార వేదిక మరియు పరికరాలపై దృష్టి సారించడం. పాలన అనేది స్థిర ప్రభుత్వ ఏజన్సీ లేదా విభాగం కంటే బహుళ ఏజన్సీలు మరియు సంస్థల నెట-వర్క్.

ఈ సందర్భంలో పాలన అనేది సామాజిక సంస్థల స్థాపన, నిర్వహణ మరియు నెట్-వర్కింగ్. నిశ్చయంగా ఇది అధికారిక నియమాలు మరియు నిబంధనలు, నిర్ణయాత్మక విధానాలు మరియు సామాజిక అభ్యాసాలను నిర్వచించడానికి ఉపయోగపడే కార్యకలాపాలలో వ్యక్తమవుతుంది. నిజ జీవితంలో అనేక రకాలైన కమ్యూనిటీ సంస్థలు లేదా స్వచ్ఛందం సామూహిక స్వయం- సహాయ విధానాలు ఉన్నాయి. దీని ద్వారా ప్రజల సమూహం నీటి పారుదల, నీటి పంపిణీ, స్థానిక వివాదాల పరిష్కారం మరియు సమాజ రక్షణ వంటి సాధారణ ప్రయోజనాలను సాధించడానికి తమనుతాము ఏర్పాటు చేసుకుంటుంది. ఇదే సందర్భంలో పాలన అనేది ప్రజల ఆందోళనకు సంబందించిన సామాజిక సంస్థలను రూపొందించే మార్గం. అధికారికంగా ఏర్పాటైన ప్రభుత్వాల ద్వారా పనులు పూర్తి చేయడం, సామాణిక సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉన్న ఏకైక మార్గం కాదు.

పాలన యొక్క రెండవ అర్థము అంతర్జాతీయ సహాయ-షరతులతో సంబంధం కలిగి ఉంటుంది. గుడ్ గవర్నెన్స్ భావన యొక్క నేపథ్య పరిస్థితులను లెఫ్ట్ విచ్ ( leftwich) సూచిస్తూ --- సమకాలిన పాశ్చాత్య సహాయం మరియు విదేశి అభివృద్ధి విధానం మూడు (3) లక్షణాలను కలిగి ఉన్నాయని పేర్కొంది. మొదట, సహాయం యొక్క లక్ష్యం బహిరంగ, మార్కెట్ అనుకూలమైన మరియు పోటీ ఆర్థిక వ్యవస్థలను ప్రోత్సహించడం. ఈ విధానం 1980 లలో అభివృద్ధి చేయబడిన నిర్మాణాత్మక సర్దుబాటు రంగాల యొక్క కొత్త షరతులో పొందు పరచబడింది. తరువాత 1990 లలో నిర్మాణాత్మ సర్దుబాటుకు మరో రెండు లక్షణాలు జోడించబడ్డాయి. ఇవి ప్రజాస్వామ్యీకరణ మరియు మానవ హక్కులు, రికార్డుల మెరుగుదల మరియు సుపరిపాలన అని పిలవబడే వాటి పై పట్టుదలకు మద్దతుగా ఉన్నాయి.

ప్రచ్ఛన్నయుద్ధ అనంతర యుగంలో మూడవ ప్రపంచ దేశాలకు అభివృద్ధి సహాయం, ఆవిధంగా సుపరిపాలన యొక్క కొత్త రాజకీయాలకు లోబడి 1989లో ఉపసంతరణపై ప్రపంచ డాక్యుమెంట్ లో పాలన యొక్క భావన మొదటి సారిగా ముఖ్యాంశం చేయబడింది. ఈ సందర్భంలో గుర్తించబడిన నాలుగు (4) ముఖ్య కోణాలు

1. ప్రభుత్వరంగ నిర్వహణ
2. జవాబు దారీతనం
3. అభివృద్ధి కోసం చట్టపరమైన ఫ్రేమ్ వర్క్

4. సమాచారం మరియు పారదర్శకత.

పరిపాలనను మెరుగు పరచడం అనేది సంస్థాగత వాతావరణాన్ని అంచనా వేయడంతో ప్రారంభం అవుతుంది. జవాబుదారీతనం యొక్క కీలకపరమైన పాలనాంశాలకు ప్రాధాన్యత ఇస్తుంది. చట్టం యొక్క నియమం, బహిరంగత, మరియు పారదర్శకత దేశం యొక్క పితృస్వామ్య ప్రొఫైల్ ను నిర్ణయిస్తుంది.

పరిపాలన అనేది నిరంతరాయంగా ఉంటుంది మరియు ఏకదిశగా ఉండవలసిన అవసరం లేదు. ఇది కాలక్రమేణా స్వయంచాలకంగా మెరుగుపడదు. పౌరులు సుపరిపాలన కొరకు డిమాండ్ చెయ్యవలసిన ఆవశ్యకత ఉంది. పౌరుల యొక్క సామర్థ్యం వారి యొక్క అక్షరాస్యత, విద్య మరియు ఉపాధి అవకాశాల ద్వారా మెరుగుపడుతుంది. ప్రభుత్వాలు ఆ డిమాండ్లకు ప్రతిస్పందించాల్సిన అవసరం ఉంది. వీటిలో దేనినీ పెద్దగా తీసుకోలేము. మార్పు కొన్నిసార్లు బాహ్య లేదా అంతర్గత బెదిరింపులకు ప్రతిస్పందనగా సంభవిస్తుంది. ఇది వివిధ ఆశక్తి సమూహాల నుండి వచ్చే ఒత్తిళ్ల ద్వారా కూడా సంభవిస్తుంది, వాటిలో కొన్ని ప్రజావాద డిమాండ్ల రూపంలో ఉండవచ్చు. ఋణదాతలు, సహాయ సంస్థలు మరియు ఇతర బయటి వ్యక్తులు పాలనను మెరుగు పరచడానికి వనరులు మరియు ఆలోచనలను అందించినప్పటికీ, మార్పు ప్రభావవంతంగా ఉండాలంటే అది సంబంధిత సమాజాలలో దృఢంగా పాతుకుపోవాలి తప్ప అది ఎట్టి పరిస్థితులలోను బయట నుండి విధించబడదు.

పాలన యొక్క మూడవ అర్థం వివరణాత్మక ఆదర్శంలో సూచించబడింది. ఎందుకంటే పాలన అనేది చట్టం, మానవహక్కులు, భాగస్వామ్య అభివృద్ధి మరియు ప్రజాస్వామ్యీకరణ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. పురాతన గ్రీకులు చెప్పినట్లుగా, రాష్ట్రం మంచి జీవితాన్ని సూచిస్తుంది. పరిపాలన అనేది సౌండ్ మేనేజ్ మెంట్ పద్ధతిలో సాగితే సరిపోదు. మంచి నిర్వహణ కంటే ఈక్విటీ మరియు చట్టబద్ధత అంశాలు చాలా ముఖ్యమైనవి. పాలక ప్రక్రియ ప్రజలకు నిర్ణయాధికారాలలో చురుగ్గా పాల్గొనే అవకాశాలను అందించాలి, ప్రభుత్వ ఫలాలు విశ్వవ్యాప్తంగా పంచబడాలి మరియు ప్రభావవంతమైన మైనారిటీచే స్వాధీనం చేసుకో కూడదు. పాలనా ప్రక్రియ ఎలా జరుగుతుందనే దానిపై ప్రజలు అవగాహన, పాలన యొక్క చట్టబద్ధత యొక్క బేరోమీటర్ గా పనిచేస్తుంది. కాబట్టి సాధికారత అనేది సుపరిపాలన యొక్క ముందస్తు షరతు.

పరిపాలన యొక్క మొదటి మరియు మూడవ అంశాల విషయానికొస్తే, " సుపరిపాలన అనేది సాంప్రదాయిక ప్రజా పరిపాలన యొక్క మితిమీద లాంఛన ప్రియ లక్షణం నుండి ఒక శుభకరమైన నిష్క్రమణ అని వ్యాఖ్యానించబడింది. నేటి సంక్లిష్టమైన పాలనా ప్రపంచంలో, ప్రభుత్వం అసంఖ్యాక సమస్యలతో పోరాడే సామర్థ్యం ఒకటే కాదు, ఇతర సామాజిక సంస్థలతో నెట్వర్కింగ్ అయ్యి మొత్తం సమాజంలో పాలనా సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది. అలాగే ఇది సామాజిక మూలధనం అభివృద్ధిని సులభతరం చేస్తుంది. సామాజిక సమూహాలు అంగీకరించిన ప్రమేయం మరియు సహ– సమస్యల పంచుకోవడంనకు కూడా ఇది ప్రాధాన్యత ఇస్తుంది.

## 6.3 గుడ్ గవర్నెన్స్ :

పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పదజాలంలో సుపరిపాలన ( గుడ్ గవర్నెన్స్) అనేది ఇటీవల కాలంలో ప్రవేశించిన కొత్త

అంశం. కొత్తగా ప్రవేశించిన గుడ గవర్నెన్స్ మరియు దాని పరిణామాలను అర్ధం చేసుకోవడానికి మూడు (3) మార్గాలు ఉన్నాయి. అవి ఏమనగా :

1. గుడ్ గవర్నెన్స్ అనేది అధికారిక ప్రభుత్వాన్ని దాటి ప్రజా పరిపాలన పరిధిని విస్తృతం చేసే ప్రయత్నం
2. ఇది సహాయం చేయడానికి మరియు షరతులను సూచించడానికి కనుగొనబడిన బాహ్యంగాని నిర్దేశించిన పదం.
3. ఇవి ప్రజా పరిపాలనను మరింత బహిరంగంగా, పారదర్శకంగా మరియు జవాబుదారీగా మార్చడం పై ఎక్కువ కృషి చేస్తుంది.

ప్రపంచ బ్యాంకు మరియు ఇతర నిధుల ఏజెన్సీలు వాటిని సమర్పించడానికి ప్రయత్నించిన విధంగా సుపరిపాలన సంకుచితంగా భావించాల్సిన అవసరం లేదు. నేటి సంక్లిష్టమైన పాలనా ప్రపంచంలో రాష్ట్ర – సమాజ సంబందాలను కొత్తగా చూసేందుకు, సమస్యలను కొత్త అవకాశాలుగా పరిగణించడం మరింత సృజనాత్మకత కల్పించడం దీని ప్రధాన లక్ష్యము. కూయిమన్ (kooiman) ఈ సందర్భంలో క్రింద విధంగా వివరించడం జరిగింది.

"చాలా దేశాలలో ఇటీవలి సంవత్సరాలలో ప్రధాన ధోరణి ప్రభుత్వం మరియు సమాజం మధ్య సమతుల్యతను ప్రభుత్వ రంగానికి దూరంగా మరియు ప్రైవేటు రంగం వైపు మళ్లించడం, పాక్షికంగా ఇది ప్రైవేటీకరణకు మరియు కొన్ని సార్లు నియంత్రణ సడలింపుకు జోడించబడుతుంది. కానీ పనులు మరియు బాధ్యతల భాగస్వామ్యం వైపు సుతులనాన్ని మార్చడానికి ప్రయత్నాలు కూడా ఉన్నాయి. పనులను ఒంటరిగా చేయుండా ( రాష్ట్రం ద్వారా లేదా మార్కెట్ ద్వారా ) కలిసి చేసేదిగా, చెయ్యాలి. పర్యావరణ పరిరక్షణ, విద్యా ప్రణాళిక వంటి అంశాలలో ప్రభుత్వాల మధ్య పరస్పర చర్య యొక్క కొత్త నమూనాలను గమగించవచ్చు. ఈ కొత్త నమూనాలు కొత్త సమస్యల యొక్క ఇతర మార్గాలను కనుగొనడం లేదా పాలన కోసం కొత్త వాటిని సృష్టించడు లక్ష్యంగా పెట్టుకున్నాయి.

గుడ్ గవర్నెన్స్ అనే భావన 1990 ల నుండి ప్రపంచ బ్యాంకు రెండు నివేదికల ప్రచురణతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. 1989 లో సబ్–సహారాన్ ఆఫ్రికా " సంక్షోభం నుండి పురోగతి" అనే శీర్షికతో రూపొందిన మొదటి నివేదిక లో బ్యాంకు సుపరిపాలన (గుడ్ గవరెన్స్) ఆవశ్యకతను నొక్కి చెప్పింది. 1992లో "గవర్నెన్స్ అండ్ డెవలప్ మెంట్" పేరుతో రెండో నివేదికలో బ్యాంకు సుపరిపాలనకు సంబంధించిన అనేక అంశాలను గుర్తించింది. ఇవి రాజకీయ, చట్టపరమైన మరియు పరిపాలన పరమైనవి.

### 6.3.1 గుడ్ గవర్నెన్స్ యొక్క లక్షణాలు :

సుపరి పాలన ఎనిమిది (8) ప్రధాన లక్షణాలను కలిగి ఉంది. అవి ఈ క్రింది విధంగా వివరించబడ్డాయి.

**1. భాగస్వామ్యం :**

పురుషులు మరియు మహిళలు ఇద్దరూ సమానంగా పాల్గొనడం సుపరిపాలనకు మూలస్తంభం. పాల్గొనడం అనేది ప్రత్యక్షంగా లేదా చట్టబద్దమైన మద్యస్త సంస్థలు లేదా ప్రతినిధుల ద్వారా కావచ్చు. ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం

అంటే సమాజంలో అత్యంత బలహీనులు అభిప్రాయాలను నిర్ణయం తీసుకోవడంలో పరిగణలోనికి తీసుకోబడతాయని సూచించడం ముఖ్యం. భాగస్వామ్యన్ని తెలియచేయడం మరియు నిర్వహించడం అవసరం. దీని అర్ధం ఒక వైపు సంఘం మరియు భావ వ్యక్తీకరా స్వేచ్ఛ మరియు మరో వైపు వ్యవస్థీకృత పౌర సమాజం.

**2. రూల్ ఆఫ్ లా :**

సుపరిపాలనను నిష్పక్షపాతంగా అమలు చేయబడే న్యాయమైన, చట్టపరమైన వ్యవస్థలు అవసరం. మానవ హక్కులకు ముఖ్యంగా మైనారిటీలకు పూర్తి రక్షణ కూడా అవసరం. చట్టాలను నిష్పక్షపాతంగా అమలు చేయడానికి స్వతంత్ర న్యాయ వ్యవస్థ మరియు నిష్పాక్షికమైన మరియు అవినీతి లేని పోలీసు బలగం అవసరం.

**3. పారదర్శకత :**

పారదర్శకత అంటే తీసుకున్న నిర్ణయాలు మరియు వాటి అమలు నియమాలు మరియు నిబంధనల ప్రకారం జరగడం. అటువంటి నిర్ణయాలు మరియు వాటి అమలు ద్వారా ప్రభావితమయ్యే వారికి సమాచారం ఉచితంగా అందుబాటులో ఉంటుందని మరియు నేరుగా అందుబాటులో ఉంటుందని కూడా దీని అర్ధం. పర్యవేక్షణ అమలు కోసం సమాచారాన్ని ఒక ప్రధాన వ్యూహంగా ఉపయోగించాలి.

**4. ప్రతిస్పందన :**

మంచి పాలనకు సంస్థలు మరియు ప్రక్రియలు సహేతుకమైన కాలవ్యవధిలో అన్ని వర్గాల వారికి బాధ్యత కలిగి ఉండి సేవ చేయడానికి ప్రయత్నించాలి.

**5. ఏకాభిప్రాయం :**

సమాజంలో అనేక మంది వ్యక్తులు మరియు అనేక దృక్కోణాలు ఉన్నాయి. మొత్తం సమాజానికి ఏదో మేలు చేస్తుంది మరియు దీనిని ఎలా సాధించవచ్చు అనే దానిపై విస్తృత ఏకాభిప్రాయాన్ని సాధించడానికి సమాజంలోని విభిన్న ప్రయోజనాల మధ్యవర్తిత్వం గుడ్ గవర్నెన్స్ కు అవసరం. స్థిరమైన మానవ అభివృద్ధికి ఏమి అవసరమో మరియు అటువంటి అభివృద్ధి లక్ష్యాలను ఎలా సాదించాలనే దానిపై విస్తృత మరియు దీర్ఘకాలకు దృక్పదం కూడా అవసరం. సమాజం లేదా సంఘం యొక్క చారిత్రక, సాంస్కృతిక మరియు సామాజిక సందర్భాలను అర్ధం చేసుకోవడం వల్ల మాత్రమే ఇది జరుగుతుంది.

**6. ఈక్విటీ మరియు కలుపుకునిపోవులు :**

ఒక సమాజం యొక్క శ్రేయస్సు దానిలోని సభ్యులందరూ తమకు దానిలో వాటా ఉందని మరియు సమాజం యొక్క ప్రధాన స్రవంతి నుండి మినహాయించబడ్డారని భావించకుండా చూసుకోవడం పై ఆధారపడి ఉంటుంది. దీనికి అన్ని సమూహాలు అవసరం. కానీ ముఖ్యంగా అత్యంత హాని కలిగించేవి, వారి శ్రేయస్సును మెరుగు పరడానికి లేదా నిర్వహించడానికి అవకాశాలను కలిగి ఉంటాయి.

**7. సమర్ధం మరియు దక్షత :**

గుడ్ గవర్నెన్స్ అంటే ప్రక్రియలు మరియు సంస్థలు తమ వద్ద ఉన్న వనరులను సమర్ధవంతంగా ఉపయోగించుకుంటూ సమాజ అవసరాలకు అనుగుణంగా ఫలితాలను రాబడతాయి. సుపరిపాలన సందర్భంలో సమర్ధత అనే భావన సహజ వనరుల స్థిరమైన ఉపయోగం మరియు పర్యావరణ పరిరక్షణకు కూడా ఉపకరిస్తుంది.

**8. జవాబుదారీతనం :**

గుడ్ గవర్నెన్స్ కు జవాబుదారీతనం కీలకమైన అవసరం. ప్రభుత్వ సంస్థలు మాత్రమే కాకుండా ప్రైవేటు రంగం మరియు పౌర సమాజ సంస్థలు కూడా ప్రజలకు మరియు వారి సంస్థాగత వాటాదారులకు జవాబుదారీగా ఉండాలి. తీసుకున్న నిర్ణయాలు లేదా చర్యలు సంస్థకు అంతరరంగా లేదా బాహ్యంగా ఉన్నాయా అనే దానిపై ఆధారపడి జవాబుదారీగా ఉంటుంది. సాదారణంగా ఒక సంస్థ తన నిర్ణయాలు లేదా చర్యల వల్ల ప్రభావితమయ్యే వారికి జవాబుదారీగా ఉంటుంది. పారదర్శకత మరియు చట్టబద్ధత లేకుండా జవాబుదారీతనం అమలు చేయబడదు.

**6.3.2 గుడ్ గవర్నెన్స్ ప్రోత్సాహకాలు :**

దేశంలో సుపరిపాలనను ప్రోత్సహించడానికి / నిశ్చయించడానికి భారతదేశంలో ఈ క్రింది కార్యక్రమాలు చేపట్టబడ్డాయి.

1. 73వ మరియు 74వ రాజ్యాంగ సవరణలు పాలనా ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యంనకు అవకాశం కల్పించాయి.
2. నేషనల్ కమీషన్ ఫర్ ఉమెన్ (1992), నేషనల్ కమీషన్ ఫర్ మైనారిటీస్ (1993), నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (1993) మొదలైన హక్కులకు సంబంధించిన చట్టబద్దమైన సంస్థలు ఏర్పాటు చేయబడ్డాయి.
3. భారత ప్రభుత్వం 1996 నుండి సిటిజన్ చార్టర్లను రూపొందించడానికి మంచి కసరత్తు ప్రారంబించింది.
4. పని చేయని చట్టాల ఉపసంహరణను సిఫార్సు చేయడానికి 1998 లో అడ్మినిస్ట్రేటివ్ లాస్ రివ్యూ పై ఒక కమీషన్ ఏర్పాటు చేయబడింది.
5. కంప్యూటరైజ్డ్ పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రస్సల్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ 2001 లో స్థాపించబడినది.
6. 89వ రాజ్యాంగ సవరణ, 2003 లో SC మరియు ST ల కోసం సంయుక్త జాతీయ కమిషనన్ను రెండు వేర్వేరు సంస్థలుగా విభజించింది.
7. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్కు 2003 లో చట్టబద్ధమైన హోదా కల్పించబడింది.
8. సివిల్ సర్వీస్ సంస్కరణల పూర్తి స్థాయిని పరిశీలించడానికి 2004 లో సివిల్ సర్వీసు సంస్కరణలపై ఒక కమిటిని ఏర్పాటు చేశారు.

9. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్లో ఎక్సలెన్స్ కోసం ప్రధానమంత్రి అవార్డులను 2005 లో మొదలు పెట్టారు.

10. గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం (2005), షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర సాంప్రదాయ ఆటవీ నివాసులు కోసం అటవీ హక్కుల గుర్తింపు చట్టం (2006) వంటివి వ్యక్తులకు కొన్ని హక్కులను కల్పిస్తూ చట్టాలు రూపొందించబడ్డాయి.

పదవ ప్రణాళిక (2002–2007) సమయంలో తీసుకున్న అనేక ఇతర గుడ్ గవర్నెన్స్ కు సంబంధించిన కార్యక్రమాలను పదకొండవ ప్రణాళిక (2007–2012) పత్రం గుర్తించింది. అవి ఈ క్రింది విధంగా పేర్కొనబడ్డాయి.

1. సమాచార హక్కు చట్టం, 2005 అమలులోనికి వచ్చింది. ఇది కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాలతో పాటు ప్రజా విధులను స్వీకరించే మరియు పౌరులకు అధికారం ఇచ్చే సొసైటీలకు కూడా వర్తిస్తుంది.

2. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు నోటిఫై చేయడానికి పేర్కొన్న పోస్టులకు నిర్దిష్ట, నిర్ణీత కాలవ్యవధిని అందజేస్తూ –అఖల భారత సర్వీస్ రూల్స్ సవరించబడ్డాయి. ఇది జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడలో సహాయపడుతుంది.

3. కొత్త విలువ ఆధారిత పన్ను విధానం ప్రవేశపెట్టబడింది. ఇది పన్ను వ్యవస్థలను సులభతరం చేస్తుంది మరియు పన్ను నిర్మాణాలలో ప్రధాన సంస్కరణలకు అపారమైన సానుకూల ప్రభావాలను కలిగి ఉంది.

4. ఎన్నికల నిధుల సంస్కరణలు ప్రవేశపెట్టబడ్డాయి. పారదర్శకత మరియు న్యాయాన్ని ప్రోత్సహించడంతో పాటు పోటీ రలకు పన్నా రాయితీలు కల్పించటం మరియు ప్రభుత్వ కార్యాలయానికి పోటీచేసే అభ్యర్థుల పూర్వాపరాలను బహిర్గతం చేయడం దీని లక్ష్యం.

5. 31 ప్రధాన ప్రాంతాల కోసం ఇ–గవర్నెన్స్ ప్లాన్ ఆమోదించబడింది. ఇది సేవల డెలివరీ మరియు సమాచారం యొక్క డిజిటలైజేషన్లో సహాయం చేయడానికి, మెరుగు పరచడానికి రూపొందించబడింది.

6. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యక్రమం, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ మరియు ఇతర చర్యల కింద భాగ స్వామ్య విలనపై కార్యక్రమాలు ప్రవేశపెట్టబడ్డాయి.

7. భాగస్వామ్య వ్యవస్థలను ప్రోత్సహించడంతో స్వచ్ఛంద రంగం యొక్క ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తూ, కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల కోసం ఒక విధానాన్ని ప్రకటించింది.

8. ముఖ్యమైన ప్రాంతాలపై మరింత దృష్టి కేంద్రీకరించడానికి మరియు విపత్తుల ప్రతిస్పందనలను మరింత ప్రభావవంతంగా చేయడానికి సన్నాహక పనిని ప్రారంబించడానికి "జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీని " స్థాపించారు.

9. 2005 లో రెండవ పరిపాలనా సంస్కరణల కమిషన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వ్యవస్థను పునరుద్దరించడానికి వివరణాత్మక సమానా ప్లానును సిద్ధం చేయడానికి ఏర్పాటు చేయబడింది. ప్రభుత్వం యొక్క అన్ని స్థాయిలలో దేశం కోసం చురుకైన, ప్రతిస్పందించే, జవాబుదారీతనం, స్థిరమైన మరియు సమర్థవంతమైన పరిపాలనను సాధించడానికి చర్యలను సూచించాలని కోరింది.

10. డిపార్టమెంట్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్, మరియు పబ్లిక్ గ్రీవెన్స్ సుపరిపాలన కోసం ఒక ఫ్రేమ్ వర్క్ ను "కోడ్ ఆఫ్ గవర్నెన్స్ " రూపంలో ప్రతిపాదించింది . ఈ కోడ్ లోని ప్రధాన అంశా లు :

 ఎ) సర్వీసు డెలివరీని మెరుగు పరచడం

 బి) బలహీన వర్గాల మరియు వెనుకబడిన ప్రాంతాల కోసం కార్యక్రమాల అభివృద్ధి

 సి) సాంకేతికత మెరుగుదల

 డి) ఆర్థిక నిర్వహణ మరియు బడ్జెట్ కేటాయింపు

 ఇ) జవాబుదారీతనం మరియు పారదర్శకత

 ఎఫ్) పబ్లిక్ సర్వీస్ నైతికత మరియు అవినీతి వ్యతిరేకత

 జి) సంస్కరణలను ప్రోత్సహించడం.

### 6.3.3 నేషనల్ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్(NCGG) :

ఇది భారత ప్రభుత్వంలోని అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ అండ్ పబ్లిక్ గ్రీవెన్స్ డిపార్టమెంటు ఆద్వర్యంలోని స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ. దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీ లోను మరియు శాఖ కార్యాలయం ముస్సోరీ లోను ఉంది .

NCGG యొక్క లక్ష్యాలు ఈ క్రింద విధంగా వివరించవచ్చు :

1. పరిపాలన, సామజిక మరియు ఆర్థిక రంగాలలో అతుక్కు పోయిన మరియు విధాన సంస్కరణల కోసం మేధోశక్తిగా వ్యవహరించడం.

2. ప్రభుత్వంలో గుడ్ గవర్నెన్స్ అనేది ఇ-గవర్నెన్స్, కొత్త విష్కరణ మరియు మార్పు నిర్వహణను ప్రోత్సహించే ఉత్తమ పద్ధతులు, చొరవలు మరియు పద్దతులపై జాతీయ వ్యవస్థగా పనిచేయడం.

3. జాతీయ, రాష్ట్ర, స్థానిక స్థాయిలలో నియంత్రణ మరియు అభివృద్ధి వంటి వివిధ అంశాలపై కార్యాచరణ, పరిశోధన మరియు సామర్థ్యాన్ని పెంపొందించడం.

4. వివిధ మంత్రిత్వ శాఖలు, భారత మరియు రాష్ట్ర ప్రభుత్వాల విభాగాలలో పాలన మరియు అభివృద్ధి విషయంలో కీలక సమస్యలపై సలహా ఇవ్వడం.

5. పాలనలో వినూత్న ఆలోచనలు, ఉత్తమ అభ్యాసాల భాగస్వామ్యం మరియు ప్రతిరూపాన్ని ప్రోత్సహించడం.

6. పరిశోధన మరియు సామర్థ్యాన్ని పెంపొందించడంలో నిమగ్నమైన జాతీయ మరియు అంతర్జాతీయ సంస్థలతో, ప్రభుత్వంలో మరియు ప్రభుత్వం వెలుపల పరస్పర చర్చ జరపడం.

### 6.3.4 గుడ్ గవర్నెన్సను విస్తృతం చేయడానికి నిర్వహించే కార్యక్రమాలు :

గుడ్ గవర్నెన్స్ యొక్క వ్యాప్తిని విస్తృతం చేయడానికి నిర్వహించే కార్యకలాపాలు ఈ క్రింది ఉన్నాయి.

**1. గుడ్ గవర్మెన్స్ వ్యాప్తి కోసం మరియు డాక్యుమెంటేషన్ కోసం ఆరిక సహాయం:**

ఈ పథకం యొక్క లక్ష్యం వృత్తి పరమైన డాక్యుమెంటేషనకు మద్దతు ఇవ్వడానికి ఆర్థిక సహాయం అందించడం మరియు రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వాలు ఒకరితో ఒకరు అనుభవాన్ని పంచుకోవడం మరియు దానిని ప్రతిరూపం చేయడం ద్వారా సుపరిపాలన కార్యక్రమాలను వ్యాప్తి చేయడం.

**2. ఉత్తమ పద్ధతులను ప్రచారం చేయడం :**

ఇతర రాష్ట్రాల్లో విజయవంతమైన కార్యక్రమాల ప్రతి రూపాన్ని సులభతరం చేయడానికి, 2005 లో క్యాబినెట్ సెక్రటరీ ఉత్తమ పద్ధతులపై ప్రదర్శన సిరిస్ ను ప్రవేశ పెట్టడంతో ఒక కొత్త చొరవ తీసుకున్నారు. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ శాఖల ఎంపిక చేసిన కార్యదర్శులు మరియు సీనియర్ అధికారుల మందు ఈ ప్రదర్శన నిర్వహించబడుతుంది .

**3. పాలనలో శ్రేష్టర పై ప్రాందీయ సమావేశాలు :**

1997 లో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం పర్యావసానంగా, సిటిజన్ చార్టర్, జవాబుదారీ పాలన, సమర్థవంతమైన మరియు వేగవంతమైన ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ, పారదర్శకత, సమాచారహక్కు వంటి ఉత్తమమైన పద్దతులు వ్యాప్తిని సులభతరం చేయడానికి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరిగింది

**4. పుస్తకాల ప్రచురణ:**

ఈ విభాగం దేశవ్యాప్తంగా ఉత్తమ అభ్యాసాల ఉపన్యాన సిరిస్, ప్రదర్శనలు మొదలైన వాటిని నిర్వహించడంలో నిమగ్నమై ఉంది. ఈ ఉపన్యాసాలు, ప్రదర్శనలు నిర్వహకులకు చాలా ఉపయోగకరంగా ఉంటాయి.

ఈ విజయగాధల వ్రాప్తి ఇతర చోట్ల కూడా అదే ప్రతిరూపాన్ని సులభతరం చేస్తుంది. అందుకుని, ఈ ఉపన్యాసాలు, ప్రెజంటేషన్ల సంకలనాన్ని కలిగి ఉన్న పుస్తకాల ప్రచురణ కూడా వ్యాప్తిని సులభతరం చేయడంలో చాలా దోహదపడుతుంది.

**5. ఉత్తమ అభ్యాసాల పై డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణం :**

పరిపాలన సంస్క రణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం యొక్క లక్ష్యాలతో ఉత్తమ పద్దతులను ప్రోత్సహించడం ఒకటి. అనేక రాష్ట్రాలు పరిపాలన మరియు సేవా బట్వాడా యొక్క వివిధ అంశాలలో ఉన్నతిని సాధించాయి. ఈ విభాగం దేశవ్యాప్తంగా ఉత్తమ పద్దతులపై డాక్యుమెంటరీ చిత్రాలను రూపొందించడంలో నిమగ్నమై ఉంది. ఈ చలనచిత్రాలు నిర్వాహకులకు చాలా ఉపయోగకరంగా ఉంటాయి.

**6. గవర్నెన్స్ నాలెడ్జ్ సెంటర్:**

డిపార్ట్ మెంట్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ మరియు పబ్లిక్ గ్రీవెన్స్ వారు గుడ్ గవర్నెన్స్ కార్యక్రమాలు మరియు ఉత్తమ అభ్యాసాల వెబ్ ఆధారిత అంశాలను రూపొందించడానికి మరియు వాటిని అభివృద్ధి చేయడానికి చొరవ తీసుకుంది. భారతదేశంలో మరియు విదేశాలలో "గుడ్ గవర్నెన్స్ ప్రాక్టీసెస్" యొక్క ఎంపిక చేయబడిన వివిధ కేస్ స్టడీస్ కు సంబంధించిన డిజిటల్ కంటెంట్ లను సులభంగా తిరిగిపొందడం కోసం వాటిని సంగ్రహం చేయడం మరియు భద్రపరచడం కోసం ఇది ఒక సాధనంగా ఉపకరిస్తుంది.

**7. అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల యొక్క పరిపాలనా సంస్కరణల కార్యదర్శులు సమావేశం :**

ఈ సమావేశ కొత్త చొరవ యొక్క ప్రధాన లక్ష్యం

(i) ప్రజా సేవలను మెరుగుపరచువానికి వారు చేపట్టిన సంస్కణల కార్యక్రమాల రంగంలో రాష్ట్రాల అనుభవాలను పంచుకోవడానికి ఈ జాతీయ వేదికను రూపొందించడం, పరిపాలనను సమర్ధవంతగా, పారదర్శకంగా, జవాబుదారీగా మరియు స్నేహపూర్వకంగా చేయడం

(ii) పై లక్ష్యాన్ని సాధంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించడం మరియు

(iii) భారత ప్రభుత్వ పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజాపిర్యాదుల విభాగం నుండి రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వం యొక్క నిరీక్షణను నెరవేర్చడం.

**8. గుడ్ గవర్నెన్స్ కార్యక్రమాలపై పరిశోధన మరియు మూల్యాంకన అధ్యయనాలు :**

పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా పిర్యాదుల విభాగం యొక్క 12 వ పంచవర్ష ప్రణాళిక పథకంలో పరిశోధన మరియు అభివృద్ధి అధ్యయనాలు అనే కొత్త కార్యాచరణను ప్రారంభించబడింది. రాష్ట్ర ప్రభుత్వాలలో పరిశోధన మరియు అభివృద్ధిని ప్రోత్సహించడం ఈ కార్యాచరణ యొక్క లక్ష్యం.

**6.3.5 గుడ్ గవర్నెన్స్ కు అడ్డంకులు :**

భారతీయ రెండవ పరిపాలన సంస్కరణల కమీషన్ తన నివేదికలో సిటిజన్ సెంట్రిక్ అడ్మినిస్ట్రేషన్ "ది హార్ట్ ఆఫ్గవర్నెన్స్" 2009, భారతదేశంలో గుడ్ గవర్నెన్స్ ( సుపరిపాలన) కు ఐదు అడ్డంకులను గుర్తించింది మరియు వాటిని ఈ క్రింద విధంగా వివరించింది.

**1. సివిల్ సర్వెంట్ల వైఖరి :**

సివిల్ సర్విసెస్ మరియు పరిపాలన చాలా కఠినంగా, వారి స్వప్రయోజనాల కోసం మరియు అంతర్ముఖంగా మారుతున్నాయని ఆందళన ఉన్నది. పర్యావసానంగా వారి వైఖరి పౌరుల అవసరాల పట్ల ఉద్యాసీనత మరియు నిర్లక్ష్యం గాను ఉంటుంది. అన్ని స్థాయిలలో అధికారం చెలాయించడంలో ఆపారమైన అసమానతతో పాటు, పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. అంతిమ ఫలితం ఏమిటంటే అధికారులు తమను తాము పౌరులకు సేవ చేయడం కంటే

వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు భావించడం మరియు దుర్భరమైన పేద రికం, నిరక్షరాస్యత మొదలైన వాటికి అధికారాన్ని అతిశయోక్తిగా గౌరవించే సంస్కృతిని అందించడం ఆనవాయితీగా మారింది.

**2. జవాబుదారితనం లేకపోవడం :**

పాలనలో అసమర్ధతకు సాధారణంగా ఉదహరించబడిన ఒక సాధారణ కారణం సివిల్ సర్వీసెస్ వారి చర్యలకు జవాబుదారిగా ఉండే వ్యవస్థలో అసమర్ధత. నేరం చేసిన ప్రభుత్వ ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు చాలా అరుదుగా జరుగుతాయి. మరియు జరిమానాలు విధించడం చాలా అరుదు. గజిబిజిగా ఉన్న క్రమశిక్షణా విధానాలు ప్రభుత్వంలో క్రమశిక్షణ పట్ల ఉదాసీనతను పెంచాయి. అంతే కాకుండా పౌర సేవలకు అందించబడిన భద్రతలు తరచుగా దుర్వినియోగం చేయబడుతున్నాయి. జవాబుదారీతనం లేకపోవడానికి మరోక కారణం ఏమిటంటే ప్రభుత్వంలోని పనితీరు మూల్యాంకన వ్యవస్థలు ప్రభావవంతంగా రూపొందించబడలేదు. వ్యవస్థ పెంపొందించే అసంతృప్తి ఫలితంగా ఉద్యోగులు పౌరుల మనోవేదనల పట్ల ఉదాసీనత లేదా నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారు.

**3. రెడ్ టేపిజం :**

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బ్యూరోక్ర సీలు (సివిల్ సర్వెంట్లు) గుడ్ గవర్నెన్స్ కు ముఖ్యమైన నియమాలు మరియు విధానాలకు కట్టుబడి ఉంటాయని భావిస్తారు. అయితే కొన్ని సమయాల్లో ఈ నియమాలు మరియు విధానాలు తప్పుగా మరియు గజిబిజిగా ఉంటాయి, అందువల్ల వాటి ప్రయోజనాన్ని అందించవు. అలాగే ప్రభుత్వోద్యోగులు కొన్నిసార్లు నియమాలు మరియు విధానాలతో ఎక్కువగా నిమగ్నమై ఉంటారు. ఫలితంగా కొన్ని సార్లు పాలనలో జాప్యం ఏర్పడుతుంది.

**4. పౌరులు తమ హక్కులు మరియు విధులపై తక్కువ అవగాహన కలిగి ఉండటం:**

పౌరులుకి వారి హక్కుల గురించి తగినంత అవగాహన లేకపోవడం, అదేవిధంగా వారు తక్కువస్థాయి నిబంధనలను పాటించడం కూడా సుపరిపాలనకు ప్రతిబంధకంగా పనిచేస్తుంది. పౌరులు తమ విధులకు కట్టుబడి ఉండనప్పుడు వారు ఇతర పౌరుల స్వేచ్ఛ మరియు హక్కులను ఉల్లంఘిస్తారు. కాబట్టి హక్కుల పట్ల అవగాహన మరియు విధులకు కట్టుబడి ఉండటం అనేది ఒకే నాణానికి రెండు వైపులా ఉంటాయి. ఒక అప్రమత్తమైన పౌరసత్వం తన హక్కులు మరియు విధుల గురించి పూర్తిగా తెలుసుకుని అధికారులు తమ విధులని సమర్ధవంతంగా మరియు నిజాయితీగా నిర్వర్తించేలా చూసుకోవడమే ఉత్తమ మార్గం.

**5. చట్టాలు మరియు నియమాల అమలులో లోపం :**

దేశంలో పెద్ద సంఖ్యలో చట్టాలు ఉన్నాయి. ప్రతి ఒక్కటి వేర్వేరు లక్ష్యాలతో చట్టబద్ధం చేయబడింది – శాంతి భద్రతలను కాపాడటం, పారిశుద్ధ్యం, పౌరాల హక్కులను పరిరక్షించడం, బలహీన వర్గాలకు ప్రత్యేక రక్షణ కల్పించడం మొదలైనవి. ఈ చట్టాలను సమర్థవంతంగా అమలు చేయడం వల్ల పౌరులందరి సంక్షేమాన్ని మెరుగు పరిచే వాతవరణాన్ని సృష్టించవచ్చు. అదే సమయంలో ప్రతి పౌరుడు సమాజ అభివృద్ధికి తన వంతు సహకారం అందించేలా ప్రోత్సహిస్తుంది. మరోవైపు బలహీనమైన చట్టాల అమలు పౌరులకు చాలా కష్టాలను కలిగిస్తుంది మరియు ప్రభుత్వ యంత్రాంగం పై పౌరుల విశ్వాసాన్ని కూడా దెబ్బ తీస్తుంది.

## 6.4 ఇ– గవర్నెన్స్ :

### 6.4.1 ఇ– గవర్నెన్స్ అర్థము :

ఇ– గవర్మెన్స్ లోని 'ఇ' అంటే 'ఎలక్ట్రానిక్ '. ఈ విధంగా ఇ–గవర్నెన్స్ లేదా ఎలక్ట్రానిక్ గవర్నెన్స్ అనేది ప్రభుత్వ పనితీరుకు ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీ (ICT) అనువర్తనాన్ని సూచిస్తుంది. ప్రపంచ బ్యాంకు ప్రకారం ఇ–గవర్నెన్స్ అనేది ప్రభుత్వ సంస్థ సమాచార మరియు సాంకేతికతలను ఉపయోగించుకుని ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత దగ్గర చేయడం. ఇ– గవర్మెన్స్ అనేది ప్రాథమికంగా SMART గవరెన్స్ సూచికగా చెప్పవచ్చు. Simple (సింపుల్), moral (నైతికత), Accountable (జవాబుదారీ), Responsive (స్పందించే), Transparent ( పారదర్శకం).

**సింపుల్ :**

సింపుల్ అంటే ICT లను ఉపయోగించడం ద్వారా ప్రభుత్వ నియమాలు, నిబంధనలు మరియు ప్రక్రియలు సరళీకృత చేయండం. తద్వారా ప్రభుత్వాన్ని వినియోగదారులకు మరింత దగ్గర చేయడం.

**నైతికత :**

రాజకీయ మరియు పరిపాలన యంత్రాంగంలో పూర్తిగా కొత్త నైతిక విలువల వ్యవస్థ ఆవిర్భావాన్ని ఇది సూచిస్తుంది. సాంకేతిక జోక్యాలు అవినీతి నిరోధక సంస్థలు, పోలీసు, న్యాయవ్యవస్థ మొదలైన వాటి సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయి.

**జవాబుదారీ :**

సమర్థవంతమైన మేనేజ్ మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ( MIS) మరియు పనితీరు మూల్యాంకన యంత్రాంగం రూపకల్పన, అభివృద్ధి మరియు అమలును సులభతరం చేయడం తద్వారా పబ్లిక్ సర్వీసు ఉద్యోగుల జవాబుదారీతనాన్ని నిర్ధారించడం.

**రెస్పాన్సివ్:**

సర్వేను డెలివరీని వేగవంతం చేయడానికి మరియు వ్యవస్థని మరింత ప్రతిస్పందించేలా చేయడానికి ప్రక్రియలను క్రమబద్దీకరిచడం.

**పారదర్శకం:**

ప్రభుత్వ పత్రాలలో ఇప్పటివరకూ పరిమితమై ఉన్న సమాచారాన్ని పబ్లిక్ డొమైన్ కు తీసుకురావడం, ప్రక్రియలు మరియు విధులను పారదర్శకంగా చేయండం, దాని ద్వారా ఇవి అడ్మినిస్ట్రేటివ్ ఏజెన్సీల ప్రతిస్పందనల లో ఈక్విటీ మరియు చట్ట నియమాన్ని తీసుకురావడం .

### 6.4.2 ఇ – గవర్నెన్స్ లో పరస్పర చర్యలు :

ఇ– గవర్నెన్స్ లో నాలుగు రకాల పరస్పర చర్యలు ఉన్నాయి. అవి:

1) ప్రభుత్వం నుండి పౌరులకు (G2C), ప్రభుత్వం నుండి వ్యాపారం ( G2B), (ప్రభుత్వం నుండి ప్రభుత్వం, అంటే ఇంటర్ ఏజెన్సీ సంబంధాలు ( G2G) మరియు ప్రభుత్వం నుండి ఉద్యగులు (G2E). రెండవ ఆడ్మినిస్ట్రేటివ్ రిఫార్డ్స్ కమీషన్ ఆఫ్ ఇండియా "ప్రమోటింగ్ ఇ–గవర్నెన్స్: ది స్మార్ట్ వే ఫార్వర్డ్" 2008 పేరుతోఇ–గవర్నెన్స్ పైన పేర్కొన్న నాలుగు రకాల పరస్పర చర్యలను ఈ క్రింది విధంగా వివరించింది.

## 1. ప్రభుత్వం నుండి పౌరులకు (G2C):

ఈ సందర్భంలో (ప్రభుత్వం మరియు పౌరుల మధ్య ఒక ఇంటర్ ఫేస్ సృష్టించబడుతుంది. ఇది పెద్ద శ్రేణి ప్రజా సేవలను సమర్ధవంతంగా అందించడం ద్వారా పౌరులు ప్రయోజనం పొందేలా చేస్తుంది. ఇది పబ్లిక్ సర్వీసెస్ లభ్యత మరియు సౌలభ్యాన్ని విస్తరిస్తుంది. మరోవైపు సేవల నాణ్యతను మెరుగుపరుస్తుంది. ఇది పౌరులతో ప్రభుత్వంతో ఎప్పుడు సభాషించాలి. ( రోజులో 24 గంటలు, వారానికి 7 రోజులు అందుబాటులో ఉండటం), ప్రభుత్వంతో ఎక్కడ నుండి సంబాషించాలి ( ఉదా॥ సేవా కేంద్రం, కియోస్క్ లేదా కార్యాలయం నుండి) మరియు ఎలా అనే ఎంపికను అందిస్తుంది. ప్రభుత్వంతో సంభాషించడానికి ( ఉదా॥ ఇంటర్నెట్, ఫాక్స్, టెలిఫోన్, ఇ–మెయిల్, ముఖాముఖి మొదలైనవి) సహారిస్తాయి. ప్రభుత్వాన్ని, పౌర స్నేహపూర్వకంగా మర్చడమే దీని ప్రధాన ఉద్దేశ్యం.

## 2. ప్రభుత్వం నుండి వ్యాపారం (628):

ఇక్కడ ఇ– గవర్నెన్స్ సాధనాలు వ్యాపార సంఘం వస్తువులు మరియు సేవలు అందించేవారికి ప్రభుత్వంతో సజావుగా సంభాషించడానికి సహాయపడతాయి. పనిలో జాప్యం ( రెడ్ టేపిజం) తగ్గించడం, సమయాన్ని ఆదా చేయడం, నిర్వహణ ఖర్చులను తగ్గించడం మరియు ప్రభుత్వంతో వ్యవహారించేటపుడు మరింత పారదర్శకమైన వ్యాపార వాతావరణాన్ని సృష్టించడం దీని లక్ష్యం. G2B కార్యక్రమాలు లైసెన్సింగ్, అనుమతులు, రాబడి సేకరణ వంటి లావాదేవీలకు సంబంధించినవి కావచ్చు. ఇవి వ్యాపారులు మరింత సమర్ధవంతంగా పనిచేసేందుకు వీలుగా వారికి అనుకూలమైన వాతావరణాన్ని అందించడంలో సహాయపడతాయి.

## 3. ప్రభుత్వం నుండి ప్రభుత్వం (G2G):

ఈ సందర్భంలో ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీ (ICT) ప్రభుత్వ సంస్థల పనితీరులో ప్రమేయం ఉన్న ప్రభుత్వ ప్రక్రియలను పునర్నిర్మించడానికి మాత్రమే కాకుండా వివిధ సంస్థల లోపల మరియు వాటి మధ్య సమాచారం, సేవల ప్రవాహాన్ని పెంచడానికి కూడా ఉపయోగించబడుతుంది. ఈ రకమైన పరస్పర చర్య ప్రభుత్వ పరిధిలో మాత్రమే ఉంటుంది. ఇది వివిధ ప్రభుత్వ ఏజెన్సీల మధ్య అలాగే సంస్థలోని వివిధ క్రియాత్మక ప్రాంతాల మధ్య, జాతీయ, ప్రాంతీయ మరియు స్థానిక ప్రభుత్వ సంస్థల మధ్య సమాంతరంగా ఉంటుంది. దీని యొక్క ప్రాధమిక లక్ష్యం సామర్థ్యం, పని తీరు మరియు అవుట్ –పుట్ ను పెంచడం.

## 4. ప్రభుత్వం నుండి ఉద్యోగులకు (G2G):

ప్రభుత్వం ఇప్పటి వరకూ అతి పెద్ద యజమాని మరియు ఏదైనా సంస్థ వలె, ఇది తన ఉద్యోగులతో క్రమ పద్ధతిలో సంభాషించవలసి ఉంటుంది. ఈ పరస్పర చర్య సంస్థ మరియు ఉద్యోగి మధ్య రెండు మార్గాలు ప్రక్రియ. ఈ

పరస్పర చర్యలను వేగంగా మరియు సమర్ధవంతంగా చేయడంలో ICT ఒక వైపు సహాయపడుతుంది, మరోవైపు ఉద్యోగుల సంతృప్తి స్థాయిలని పెంచుతుంది.

**6.4.3 ఇ-గవర్నెన్స్ ప్రయోజనాలు :**

ఇ-గవర్నెన్స్ యొక్క ప్రయోజనాలు లేదా లక్ష్యాలు క్రింద విధంగా ఉన్నాయి.

1. పౌరులకు ప్రభుత్వ సేవలను మెరుగ్గా అందించడం
2. వ్యాపారం మరియు పరిశ్రమలతో మెరుగైన పరస్పర చర్యలు
3. సమాచార వ్యాప్తి ద్వారా పౌరుల సాధికారిత
4. మరింత సమర్ధవంతమైన ప్రభుత్వ నిర్వహణ
5. పరిపాలనలో అవినీతిని తగ్గించడం
6. పరిపాలనలో పారదర్శకత పెంచడం.
7. పౌరులకు మరియు వ్యాపారులకు ఎక్కువ సౌలభ్యం
8. పాలనలో ఖర్చు తగ్గుతుంది మరియు రాబడి పెరుగుతుంది
9. ప్రభుత్వం యొక్క చట్టబద్ధత పెరుగుతుంది.
10. సంస్థాగత నిర్మాణాన్ని మెరుగుపరుస్తుంది.
11. పరిపాలనా విధానంలో పేపరు ఉపయోగాన్ని తగ్గిస్తుంది.
12 పాలనలో పని జాప్యం ( రెడ్ టేపిజం ) తగ్గబడుతుంది.
13. వివిధ స్థాయిల మధ్య మెరుగైన ప్రణాళిక మరియు సమన్వయం పెరగుతుంది.
14. పాలనా ప్రక్రియలో పౌరుల భాగస్వామ్యం పెరగుతుంది.
15 . ప్రభుత్వ అధికారలు మరియు పౌర సమాజం మధ్య సంబంధాలు మెరుగుపడతాయి.
16. పాలనా ప్రక్రియల పునః నిర్మాణం.

**6.4.4 ఇ- గవర్నెన్స్ ఇనిషియేటివ్స్ :**

భారతదేశం లో ఇ- గవర్నెన్స్ ని ప్రోత్సహించడానికి తీసుకున్న వివిధ చర్యలను క్రింది విధంగా వివరించ వచ్చును.

1. ఇన్ఫర్మేషన్ టెక్నాలజి మరియు సాఫ్ట్ వేర్ డెవలప్ మెంట్ పై నేషనల్ టాస్క్ ఫోర్సు 1998లో ఏర్పాటు చేయబడింది.

2. 1999 లో కేంద్రంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయబడింది.

3. 2000 సంవత్సరంలో అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలలో అమలు చేయడానికి ఇ-గవర్నెన్స్ కోసం 12 పాయింట్ల కనీస ఎజెండాను గుర్తించారు.

4. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, 2000 రూపొందించబడింది.

5. సెమీ కండక్టర్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్ లే అవుట్ డిజైన్ చట్టం, 2000 అమలు చేయబడింది.

6. భారతదేశంలో IT (ఇన్ఫర్మేషన్ టెక్నాలజి) ని ప్రోత్సహించడానికి ఒక ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికను చేరుకోవడం కోసం 2000 సంవత్సరంలో రాష్ట్రాల IT మంత్రుల మొదటి జాతీయ సమావేశం నిర్వహించబడింది.

7. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ స్మార్ట్ గవర్నమెంట్( NISG) 2002 సంవత్సరంలో హైదరాబాద్ లో స్థాపించబడింది.

8. రాష్ట్ర ప్రభుత్వాలు ఇ- సేవ (ఆంధ్రప్రదేశ్), భూమి (కర్నాటక), జ్ఞానదూత్ (మధ్యప్రదేశ్), లోక్ వాణి ( ఉత్తరప్రదేశ్), ఫ్రెండ్స్ (కేరళ), ఇ-మిత్ర (రాజస్థాన్) వంటి ఇ-గవర్నెన్స్ ప్రాజెక్టులను ప్రారంభించాయి.

9. నేషనల్ ఇ- గవర్నెన్స్ ప్లాన్ (NeGp) 2006 లో ప్రారంభించబడింది. ప్రారంభంలో ఇది 27 మిషన్ మోడ్ ప్రాజెక్టలు (MMP లు) మరియు 8 సపోర్ట్ కాంపొనెంట్లను కలిగి ఉంది. తరువాత వీటి సంఖ్య కాలక్రమేణ పెరుగుతూ వస్తుంది .

10. ఇ – గవర్నెన్స్ కోసం ఓపెన్ స్టాండర్డ్స్ పై జాతీయ విధానం నవంబర్ 2010 సంవత్సరంలో తెలియచేయబడింది. ఇది ఇ-గవర్నెన్స్ సోల్యూషన్ల స్థిరమైన, ప్రామాణికమైన మరియు విశ్వసనీయమైన అమలు కోసం మార్గదర్శకాల సమితిని అందిస్తుంది.

11. నేషనల్ పాలసి ఆన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ( NPIT) 2012 సంవత్సరంతో ఆమోదించబడింది. ఇది ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాల్లో ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ( ICT) విస్తరణపై దృష్టి సారించింది మరియు పౌర కేంద్రీకృత సమస్యలను పరిష్కరించడానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (IT)ఆధారిత పరిష్కారాలను అందిస్తుంది.

12. 2013 సంవత్సరంలో సైబర్ సెక్యూరిటీ పాలసీని ఆమోదించారు. పౌరులు, వ్యాపారాలు మరియు ప్రభుత్వం కోసం సురక్షితమైన మరియు స్థితి స్థాపకంగా ఉండే సైబర్ స్పేస్ ను నిర్మించడం ఈ పాలసీ యొక్క లక్ష్యం.

## 6.5 ముగింపు :

మంచి పాలన లేదా సుపరిపాలన అనేది చట్ట పరమైన భావన మరియు ఆధునిక రాష్ట్రానికి స్తంభంవంటింది. సుపరిపాలన భావన యొక్క అభివృద్ధికి సంబందించి సుపరిపాలన సూత్రాలు చట్టపరమైన ప్రభావాన్ని కలిగి ఉంటాయని వివరించటం జరిగింది. ప్రాంతీయ, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలలో దీనికి సంబంధించి అనేక పత్రాలలో కనిపించే 6 సూత్రాల సమూహులను ( సమర్ధత, పారదర్శకత, భాగస్వామ్యము, ప్రభావం, జవాబుదారీతనం మరియు మానవ హక్కులు) లెక్కించడం ద్వారా సుపరిపాలన సూత్రాలు మరింత నిర్దిష్టంగా మారాయి. పాలన అనేది మనం అంతటా వాదిస్తున్నట్లుగా, సమాజం కోసం సమష్టి నిర్ణయాలు తీసుకునే మరియు అమలు చేసే ప్రక్రియ. ఈ ప్రక్రియలో ప్రభుత్వం ప్రధాన పాత్ర పోషిస్తుంది. ప్రజాస్వామ్య సమాజంలో పాలనను అర్థం చేసుకోవాలంటే ప్రభుత్వ సంస్థలను అర్ధం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది .

## 6.6 సారాంశం :

ప్రభుత్వ పరిపాలనా విధానంలో పాలన (గవర్నెన్స్) మరియు ఇ-పాలన (ఇ-గవర్నెన్స్) ముఖ్య పాత్ర వహిస్తున్నా . ప్రస్తుత అభివృద్ధి సాహిత్యంలో గవర్నెన్స్ తో పాటుగా, సుపరిపాలన (గుడ్ గవర్నెన్స్) అను పదం కూడా ఎక్కువగా ఉపయోగించబడుతుంది. సుపరిపాలన అనే పదం అభివృద్ధిని కావలసిన లక్ష్యాలను వివరించడానికి ఉపకరిస్తుంది. గుడ్ గవర్నెన్స్ కి సంబందించి అంతర్జాతీయ సంస్థలలో ప్రముఖమైన ఐక్యరాజ్య సమితికూడా కొన్ని ప్రధానమైన లక్షనాలను వివరించడం జరిగింది.

సుపరిపాలన అనేది ప్రజపరిపాలనను మరింత బహిరంగంగా, పారదర్శకంగా మరియు జవాబుదారీగా మార్చడంపై ఎక్కువ కృషి చేస్తుంది. గవర్నెన్స్ అనే పదం యొక్క అర్ధము చాలా విస్తృతమైనది. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ యొక్క పరిధిని విస్తృతం చేయడంలో ఇది ప్రధానమైంది. గుడ్ గవర్నెన్స్ యొక్క లక్షణాలుగా భాగస్వామ్యం, రూల్ ఆఫ్ లా, పారదర్శకత, ప్రతిస్పందన, ఏకాభిప్రాయం, ఈక్విటీ మరియు కలుపుకొనిపోవుట, సమర్ధత మరియు దక్షత, జవాబుదారీతనంలను పేర్కొనవచ్చు. దీనికి సంబందించి ప్రభుత్వం అనేక రకములైన ప్రోత్సహకాలను అందించింది.

సుపరిపాలన అను భావన ఎంతో ఉన్నతమైనది అయినప్పటికీ అది ఆచరణలో కొన్ని రకములైన అడ్డంకులను ఎదుర్కొనడం జరుగుతుంది. ఇ-గవర్నెన్స్ విషయానికి వస్తే, ఇ-పాలన అనేది ప్రాథమికంగా SMART గవర్నెన్స్ సూచికగా చెప్పవచ్చు; Simple (సింపుల్), Morale(నైతికత), Accountable (జవాబుదారీ), Responsive (రెస్పాన్సివ్) Transparent (పారదర్శకత) ప్రభుత్వ పాలన విధి నిర్వహణలో ఇ-పాలన అనేది అనేక రకములైన ప్రయోజనాలను, లక్ష్యాలను కలిగి ఉన్నది. ఇ-గవర్నెన్స్ (ఇ- పాలన) ను ప్రోత్సహించడానికి అనేక రకములైన చర్య లను భారత ప్రభుత్వం తీసుకొనడం జరిగింది.

## 6.7 ముఖ్య పదకోశం :

**గవర్నెన్స్ :**

ఒక సమూహానికి సంబంధించి అధికారం చెలాయించడం మరియు నిర్ణయం తీసుకోవడాన్నే గవర్నెన్స్

అంటారు.

**.గుడ్ గవర్నెన్స్ :**

దేశ లేదా రాష్ట్ర రాజకీయ అభివృద్ధికి కావలసిన లక్ష్యాలను వివరించడానికి ప్రభుత్వ సంస్థలను అవినీతిరహితంగా చేసే దాన్ని గుడ్ గవర్నెన్స్ అనవచ్చు.

**ఇ: గవర్నెను –**

ప్రభుత్వము సాంకేతికతను ఉపయోగించుకుని ప్రజలకు ప్రభుత్వం అందించే సేవలను మరింత సులభతరం మరియు దగ్గర చేయడం.

**పారదర్శకత :**

ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు, వాటి అమలు నియమ నిబంధనల ప్రకారం ఎటువంటి పక్షపాతం లేకుండా ఉండటాన్ని పారదర్శకత అంటారు.

**జవాబుదారీతనం :**

ప్రభుత్వం గాని లేదా ఇతర వ్యవస్థలు అయినా కూడా వారు చేసే కార్యకలపాలకు సంబంధించి ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పేలాగా ఉండటాన్ని జవాబుదారీతనం కలిగి ఉండటం అంటారు.

**భాగస్వామ్యం :**

ఎటువంటి తారతమ్యం లేకుండా ప్రజలందరూ ప్రభుత్వ కార్య కలాపాల్లో పాల్గొనడాన్నే భాగస్వామ్యం అంటారు.

**సమర్థత :**

ప్రభుత్వం లేదా వ్యవస్థలు తమ వద్ద ఉన్న వనరులను సమర్థ వంతంగా ఉపయోగించుకుంటూ అవసరాలకు అనుకూలంగా ఫలితాలను రాబట్టడం .

## 6.8 స్వీయ మదింపు ప్రశ్నలు :

1. పరిపాలన అంటే ఏమిటి?
2. సుపరిపాలన గురించి వివరించండి.
3. ఇ– గవర్నెన్స్ భావనను తెలపండి.

## 6.9 ఉపయుక్త గ్రంథాలు :

1. B.C. ప్రీతి – "సమకాలీన దక్షిణ ఆసియాలో సుపరిపాలన" కళింగ పబ్లికేషన్స్, న్యూఢిల్లీ, 2004.
2. సర్ఫరాజ్ ఖవాజా – " సుపరిపాలన మరియు ఫలితాల ఆధారిత పర్యవేక్షణ" ప్యూరల్ అకాడమీ, ఇస్లామాబాద్, 20 11.

3. రమాకాంత రావు – "గుడ్ గవర్నెన్స్ మోడరన్ గ్లోబల్ మరియు రీజనల్ పెర్స్పెక్టీవ్" కనిష్కా పబ్లిషన్స్, న్యూఢిల్లీ, 2008.

4. మార్క్ బెవిర్ – "ఎన్ సైక్లోపిడియా ఆఫ్ గవర్నెన్స్" సేజ్ ప్రచురణలు 2006.

5. మైఖేల్ జాన్సన్ – "సుపరిపాలన: రూల్ ఆఫ్ లా, పారదర్శకత మరియు జవాబుదారీతనం" కోల్గేట్ యూనివర్సిటీ, న్యూయార్క్ 2004.

**డా. గోపి మాడబోయిన**

# పాఠము -7

# ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్యం

**లక్ష్యాలు :**

భారతదేశ పాలనలో సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో చేసే పనికి సంబంధించి అనేక మార్పులను ప్రవేశపెట్టిన పబ్లిక్ – ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ గురించి ఒక సమగ్రమైన అవగాహనను విద్యార్థులకు ఏర్పరచడం ఈ పాఠ్యాంశం యొక్క ఉద్దేశం. ఇందులోని విషయాలు చదివిన తర్వాత విద్యార్థులు పై క్రింది లక్ష్యాలను చేరుకుంటారు.

1. పబ్లిక్ – ప్రైవేట్ భాగస్వామ్యం గూర్చి సమగ్రమైన అవగాహన ఏర్పడుతుంది.
2. పబ్లిక్ – ప్రైవేట్ భాగస్వామ్యం గూర్చి లక్షణాలను తెలుసుకుంటారు.
3. పబ్లిక్ – ప్రైవేట్ భాగస్వామ్యం గూర్చి భారతదేశంలో దాని ఆవశ్యకతను గుర్తిస్తారా
4. పబ్లిక్ – ప్రైవేట్ భాగస్వామ్యం గూర్చి ఆచరణ పద్ధతులను గుర్తిస్తారు.
5. పబ్లిక్ – ప్రైవేట్ భాగస్వామ్యం గూర్చి లాభ, నష్టాలను అవగాహన చేసుకుంటారు.

**పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం**


7.1. పరిచయం

7.2. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం – నిర్వచనాలు

7.3. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం –ముఖ్యలక్షణాలు

74. భారతదేశంలో మౌలిక సదుపాలయాల రంగాలలో ప్రభుత్వ – ప్రైవేటు భాగస్వామ్య ఆవశ్యకత

7.5. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (PPP) పట్ల (PPP) భారత ప్రభుత్వ విధానం

7.6. పబ్లిక్ – ప్రైవేటు భాగస్వామ్య పద్ధతులు

7.7. పబ్లిక్ – ప్రైవేటు భాగస్వామ్య (PPP) నమూనా వలన ప్రయోజనాలు

7.8. ప్రభుత్వ – ప్రైవేటు భాగస్వామ్య పద్ధతి – సమస్యలు – సవాళ్ళు

7.9. ప్రభుత్వ – ప్రైవేటు భాగస్వామ్యం మెరుగుపడటానికి సూచనలు

7.10. సారాంశం

7.11. స్వీయమదింపు ప్రశ్నలు

8.12. ఉపయుక్త గ్రంథాలు


## 7.1. పరిచయం :

1980 దశకంలో బ్రిటన్లో ప్రారంభమైన నూతన ఆర్థిక విధానాలు, సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థల పాలనలోనూ, అనుసరించే విధానాలలోనూ మౌళికమైన మార్పులను తీసుకొనివచ్చాయి. ముఖ్యంగా ఈ మార్పులలో ప్రధానమైనది మరియు చెప్పుకోతగినది. ప్రభుత్వ–ప్రైవేటు

భాగస్వామ్యం. 20వ శతాబ్దం చివరి దశాబ్దంలో అత్యంత ప్రజాధణ పొందిన సంస్కరణలలో ఒకటి PPP. ఈ మార్పు భారతదేశంతో సహా అన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలను ప్రభావితం చేసింది. భారతదేశంలో 1991 నుంచి ప్రారంభించిన నూతన ఆర్థిక విధానాలలో ప్రభుత్వ వ్యవస్థాపన, సేవలను ప్రజలకు అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన పాలనా పద్ధతులను అనుసరించాయి. ఈ నూతన పాలనా విధానమే ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం. ఈ విధానంలో ఒక ప్రైవేటు కంపెనీగానీ లేదా ప్రభుత్వేతర సంస్థగానీ లేదా మరో ఇతర దేశమైనాగానీ తమ నిర్వహణలో ఉన్న కంపెనీల ద్వారా అవసరమైన సాంకేతిక, యాజమాన్య నైపుణ్యాన్ని, నిర్వహణలో సమర్థ్యతను, ఆర్థిక వనరుల సమీకరణను, పోటీతత్వాన్ని ఈ విధానం ద్వారా ప్రైవేటు రంగం ప్రభుత్వంతో పాలుపంచుకుంటుంది. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా వినియోగదారులకు ప్రామాణికమైన సేవలను, తమ నైపుణ్యాలను, అనుభవాలను కలగలిపి అందించడం జరుగుతుంది. ప్రభుత్వం స్పష్టమైన విధాన నిర్ణయాల ద్వారా, ప్రోత్సాహకాల ద్వారా, స్థిరమైన పాలన ద్వారా, ప్రజలకు మద్దతును ఇస్తుంది. అదే విధంగా ప్రైవేటురంగం చాలా పెద్దఎత్తున పెట్టుబదులు పెట్టడమే కాకుండా, వ్యాపార పరంగా పథకాలను నిర్మించి, వాటిని సమర్థవంతంగా నిర్వహించడానికి సరియైన యాజమాన్యాన్ని అందివ్వడానికి, ప్రైవేటు రంగం ఈ విధానం ద్వారా మంచి నమ్మకాన్ని, విశ్వసనీయతను కలిగిస్తుంది.

## 7.2 ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం భావన నిర్వచనాలు :

ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యాన్ని ఒకే ఒక్క నిర్వచనంలో పేర్కొనడం సాధ్యం కాదు. అయినప్పటికీ ఈ క్రింద పేర్కొన్న అర్థ వివరణల ద్వారా దీని భావనను తేలికగా అర్థం చేసుకోవచ్చు.

1 ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య దీర్ఘకాలికంగా కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా రూపొందించిన నూతన దృక్పధమే ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (Public-Private Partnership P.P.P) లేదా (ప్రైవేటు రంగ భాగస్వామ్యం (Private Sector Participation P.S.P) అని అంటారు.

2) ప్రభుత్వ ఆస్తులు మరియు (లేదా) ప్రజాసేవలను అందించడం కోసం ఒకవైపు ప్రభుత్వం లేదా ప్రభుత్వ చట్టబద్ధమైన సంస్థ, మరొకవైపు ప్రైవేటు రంగసంస్థ మధ్య ఏర్పాటువలన ఏర్పడే భాగస్వామ్య రూపమే ప్రభుత్వ ప్రైవేటు రంగం - భారత ప్రభుత్వ నిర్వచనం (2011)

3) ప్రభుత్వం మరియు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ప్రైవేటు రంగ సంస్థల భాగస్వామ్యం, నిధులతో ప్రభుత్వ సేవలను లేదా ప్రైవేటు వ్యాపారాన్ని నిర్వహించడమే ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం అంటారు.

4) సాంఘీక సంక్షేమం లక్ష్యంగా పనిచేసే ప్రభుత్వ రంగం ఒకవైపు, లాభార్జన దృక్పథం, గుణాత్మక ఉత్పత్తుల తయారీ. లక్ష్యంగా పనిచేసే ప్రైవేటు రంగం మరొకవైపు మరియు సమాజ సేవే లక్ష్యంగా పనిచేసే స్వచ్ఛంద సేవల పాలన రంగం ఇంకొకవైపు పరస్పర భాగస్వామ్యం కలిగి ఉండడాన్ని ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం అంటారు.

5) ప్రైవేటు రంగం, ప్రభుత్వం సహకరిస్తూ నిర్వహించే అన్ని పథకాలు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య పథకాలు కావు. ఒక వ్యవస్థాపన, సేవల రూపకల్పనకు ఉద్దేశించిన పథకాలకు అవసరమైన నిధులన్నింటినీ సమీకరించుకోవడానికి, దాని ఒడిదుడుకులను, లాభాలను పంచుకోవడానికి ముందుగానే

నిర్ణయించుకొని, ఏర్పాటు చేసుకొనే ప్రభుత్వ-ప్రైవేటు రంగ ఒప్పందమే ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం అని అంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రజా సేవల నిర్వహణ కోసం ప్రభుత్వం మధ్య ప్రైవేటు నిర్వాహకుని మధ్య కుదిరిన ఒప్పందమే ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం. ఒక ఒప్పందం ద్వారా ప్రభుత్వం లేదా దాని ఏజన్సీ ఒకవైపు, ప్రైవేటు కంపెనీ మరొకవైపు పరస్పర అంగీకారం ద్వారా అవస్థాపనా సౌకర్యాలను కల్పించి, దాని వినియోగదారుల నుంచి ఖర్చులను వసూలు చేసుకొనేదే ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య పథకం అంటారు. (ఉదాహరణకు ఒక మంచి రోడ్డును నిర్మించి దాని వినియోగదారులనుంచి టోలు పన్నులు వసూలు చేయడం.

6. ప్రభుత్వం ఒక నిర్మాణానికి సంబంధించిన రూపాన్ని (Design) తయారుచేసి, దాని నిర్మాణం (Build) బాధ్యతలను (ప్రైవేటు వ్యక్తులకు లేదా గుత్తేదారులకు ఇచ్చి, దానికి అవసరమైయ్యే నిధులను (Finance) అంచెల వారిగా విడుదల చేస్తూ, నిర్వహణ (Operate) చేసేది. కాని ఈ నమూనాలో డి.బి.ఎఫ్.ఒ మొత్తాన్ని ప్రైవేటు భాగస్వామ్యులకిచ్చి, కేవలం పర్యవేక్షణ బాధ్యతలను మాత్రమే ప్రభుత్వం వద్ద ఉంచుకుంటుంది. దీనినే ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం అంటారు.

## 7. 3. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం లక్షణాలు

1) వివిధ రూపాలలో అమలు జరుగుతున్న ప్రభుత్వ - ప్రైవేట్ భాగస్వామ్య పక్షాల మధ్య ఒక సాధారణ మరియు ఖచ్చితమైన అంశం ఆదాయరాబడి.

2) ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్యం కింద చేపట్టే పథకాలు నిర్దుష్టకాల పరిధికి లోబడి పరస్పర ఒప్పందాల రూపంలో ఉంటాయి.

3) అటు ప్రభుత్వం, ఇటు ప్రైవేటు రంగం సమానంగా నష్టాలను, ఒడిదుడుకులను భరించాలి. ఒకటి మరొక దానిపై నెట్టడానికి ప్రయత్నించరాదు. మరొక మాటలో చెప్పాలంటే అపాయ అవకాశాల భాగస్వామ్యం (Risk Sharing) మరియు జవాబుదారితనం (Accountability) సమానంగా ఉంటుంది.

4) సేవలు, ఉత్పత్తులకు అవసరమైయ్యే ప్రారంభ పెట్టుబడి, నిర్వహణ వ్యయాలు, నిధుల బదిలీలు ఆయా రంగాల ప్రత్యేక నిబంధనలపై ఆధారపడి ఉంటాయి. వీటిని కొన్నిసార్లు ప్రభుత్వం, మరికొన్ని సార్లు ప్రైవేటు రంగం భరిస్తుంది. ఈ విధంగా నిధుల వినియోగ రూపాలు (Funding Patterns) మారుతూ ఉంటాయి. దీనికోసం భాగస్వామ్య వ్యవధిలో తిరిగి చెల్లించే పద్ధతి తప్పనిసరిగా ఉంటుంది.

5) ఉత్పత్తి, సేవల యాజమాన్యం (Ownership) ప్రైవేటు రంగానికి ఉంటుంది. అయితే కొన్ని సందర్భాలలో ఉత్పత్తి, సేవలకు అవసరమైయ్యే మౌళిక సదుపాయాలు, యంత్రసామాగ్రి పై ప్రభుత్వానికి యాజమాన్యం ఉంటుంది.

6) ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య ఆధారంగా ఏర్పడిన మౌళిక సదుపాయాల నిర్వహణ పరిధి (Operational Jurisdiction) ప్రైవేటు రంగానికి ఉన్నప్పుడు, వాటిపై నియంత్రణా పరిధి (Control Jurisdiction) ప్రభుత్వ వ్యవస్థకు ఉంటుంది.

7) ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య ఫలితంగా ఉత్పన్నమయ్యే పరిస్థితులను సమీక్షించే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది.

8) రుసుములు, టోల్‌లు, షోడోటోల్‌లు, చెల్లింపులు మరియు స్థానిక పన్నులతో సహా అనేక విభిన్న వనరుల నుండి ఆదాయాన్ని పొందుతారు.

## 7.4 భారతదేశంలో మౌలిక సదుపాయాల రంగాలలో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం - ఆవశ్యకత :

1990 తరువాత ప్రపంచ వ్యాప్తంగా ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య వ్యవస్థల ఆవశ్యకత విశేషంగా పెరిగింది. ప్రజల నిత్యజీవితంలో భాగమైన ప్రభుత్వ వ్యవస్థాపనా సౌకర్యాలైన రవాణా రోడ్లు, రైల్వేలు, టోల్ బ్రిడ్జిలు, నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, విద్య (పాఠశాలలు, కాలేజీలు, విశ్వవిద్యాలయాలు),ఆరోగ్య సేవలు (ఆసుపత్రులు, క్లినికల్),నగర, పట్టణ పారిశుద్యం, వ్యర్థ పదార్థాల నిర్వహణ (సేకరణ, శుభ్రపరచడం, ఇంధనంగా మార్చడం మొదలగునవి),నీటి పారుదల (సేకరణ, శుద్ధి, పంపిణి), విద్యుచ్ఛక్తి (ఉత్పత్తి, పంపిణి), కమ్యూనికేషన్లు మొదలగు సేవలను అందించడంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు ఆర్థిక, సాంకేతిక వనరుల కొరతను తీవ్రంగా ఎదర్కొంటుంది. పైగా ప్రజల నుంచి ఈ సౌకర్యాల కల్పన కోసం పెద్ద ఎత్తున ప్రభుత్వాలపై వత్తిడి వస్తుంది. అంతేగాక ఆర్థికాభివృద్ధి వేగం ఊపందుకోవడంతో నగరీకరణ, గ్రామాల నుంచి పట్టణాలకు ప్రజల వలసల కారణంగా ప్రస్తుతం ఉన్న ప్రజోపయోగ సేవల పై తీవ్ర వత్తిడి పెరుగుతుంది. ముఖ్యంగా ఈ సేవల కోసం ప్రజలు, ప్రసార మాధ్యమాలు, వత్తిడి వర్గాలు, పౌరసమాజాల నుంచి ఒత్తిడి రోజురోజుకు తీవ్రతరమవుతుంది. మరొకవైపు ప్రభుత్వాల పరిమిత ఆర్థిక వనరులు ఈ ఒత్తిడిని తట్టుకోలేక, నూతన వ్యవస్థాపనా సౌకర్యాలను ప్రజలకు కల్పించలేకపోతున్నాయి. మరియు పెరుగుతున్న నిర్వహణ వ్యయం, కొత్త పెట్టుబడులు అందుబాటులో లేకపోవడంతో నూతన వ్యవస్థాపనా సేవలను కల్పించడం అసాధ్యమైపోతుంది. వీటికి తోడు అంతర్జాతీయ ద్విదశ శతాబ్దాల అభివృద్ధి లక్ష్యాలయిన (Millennium Development Goals) రక్షణ, మంచినీరు, ఆరోగ్యం, పారిశుధ్యం మొదలగు సౌకర్యాల కల్పనలో అంతర్జాతీయంగా ప్రభుత్వాల పై ఒత్తిడి పెరుగుతుంది. ఇందువల్ల పైన పేర్కొన్న ప్రభుత్వ వ్యవస్థాపనా సౌకర్యాల నిర్వహణకు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం సరైన మార్గంగా ప్రభుత్వాలు భావిస్తున్నాయి.

మౌలిక సదుపాయాలు అంటే అభివృద్ధి కార్యకలాపాలను రూపొందించడానికి మరియు కొనసాగించడానికి ఆర్థిక వ్యవస్థ అందించే ప్రాథమిక సౌకర్యాలు మరియు సేవలు. వీటిలో శక్తి, రవాణా, కమ్యూనికేషన్, ఆరోగనం మరియు పరిశుభ్రత, బ్యాంకింగ్ మరియు బీమా మొదలైనవి ఉన్నాయి. మౌలిక సదుపాయాల నిర్మాణ ప్రాజెక్టులు శక్తి, రవాణా మరియు కమ్యూనికేషన్లో పరిమితం చేయబడ్డాయి. ఎనర్జీ సెక్టార్లో అధిక భాగం విద్యుత్ రంగం ఆక్రమించింది. రవాణా రంగంలో రైల్వేలు, రోడ్లు, షిప్పింగ్ మరియు పౌర విమానయానం ఉన్నాయి. కమ్యూనికేషన్లో పోస్టు మరియు టెలిగ్రాఫ్, టెలికమ్యూనికేషన్ మొదలైనవి ఉంటాయి.

భారీ మూలధనం, అధిక మూలధన అవుట్పుర్ నిష్పత్తి, అధిక రిస్క్ మరియు తక్కువ రాబడితో కూడిన పెట్టుబడితో చాలా ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ రంగాలు సుదీర్ఘ గర్భధారణ కాలాన్ని కలిగి ఉన్నందున, భారతదేశంలో ప్రభుత్వ రంగ మౌలిక సేవలను అభివృద్ధి చేయడం మరియు నిర్వహించడం కోసం ఇప్పటివరకు ప్రధాన పాత్ర పోషిస్తోంది. అయితే, దశాబ్దాలుగా, ప్రభుత్వ నిధులపై పరిమితులు మరియు సామాజిక రంగాలలో ప్రభుత్వ పెట్టుబడుల కోసం పోటీ డిమాండ్లు భారతదేశంలోని మౌలిక సదుపాయాల రంగాలలో విదేశీ పెట్టుబడులతో

సహా PPPని ప్రోత్సహించవలసిందిగా ప్రభుత్వాన్ని బలవంతం చేసింది.

మౌలిక సదుపాయాల అభివృద్ధికి భారీ పెట్టుబడి అవసరాలకు ఆర్థిక సహాయం చేయడానికి వినూత్న చర్యలకు భారతదేశం నుంచి ఉదాహరణను అందిస్తుంది. సాంప్రదాయకంగా, సుదీర్ఘ గర్భధారణ కాలం అధిక పెరుగుదల మూలధన అవుట్పుట్ నిష్పత్తి (ICOR) తక్కువ రాబడి మరియు అధిక రిస్క్ కారణంగా మౌలిక సదుపాయాల పెట్టుబడికి ఎక్కువగా ప్రభుత్వం నిధులు సమకూరుస్తుంది. ఏదేమైనప్పటికీ, సంవత్సరాలుగా, డిమాండ్లు విపరీతంగా పెరిగాయి మరియు అందుబాటులో ఉన్న ప్రజా నిధులు సరిపోవు. ముఖ్యంగా ప్రాంతీయ స్థాయిలలో పెరుగుతున్న డిమాండ్‌లను తీర్చడానికి, దీంతో ప్రైవేటు నిధులు తప్పనిసరి అయిపోయాయి.

దీంతో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. విదేశీ పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల కోసం విదేశీ రుణాలతో సహా భాగస్వామ్యం, అభివృద్ధి, ప్రైవేట్‌ను ఆకర్షించడానికి కొన్ని వినూత్న చర్యలు కూడా రూపొందించబడ్డాయి

గత దశాబ్దంలో, ప్రజా వస్తువులను అందించడంలో రాజ్యం పాత్ర గణనీయమైన పరిణామం చెందింది. ఈ పబ్లిక్ వస్తువులకు తగిన కేటాయింపులను ఉత్పత్తి చేసే నియంత్రణ మరియు విధాన ఫ్రేమ్‌వర్క్ పై దృష్టి సారించడానికి ప్రభుత్వం ప్రభుత్వ వస్తువుల ఉత్పత్తి నుండి గణనీయంగా దూరంగా ఉంది. ఈ ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా, ప్రభుత్వ నియంత్రణ సంస్థగా మరియు ప్రైవేట్ రంగం నిర్మాతగా భారతదేశంలోని మౌలిక రంగాలలో అనేక మెరుగుదలలు చేయవచ్చు. మన దేశం వార్షిక జనాభాలో బిలియన్ కంటే ఎక్కువ మంది జనాభాను కలిగి ఉంది.

వృద్ధి రేటు 1.93% ప్రభుత్వం నిర్వహించిన అధ్యయనం ప్రకారం ఇది 50% (సుమారు 700 మిలియన్లు) నగరాల్లో నివసిస్తున్నారని అంచనా. 2025 నాటికి ప్రభుత్వం ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కోసం ప్రణాళిక వేసింది. పట్టణ జీవన నాణ్యతను మెరుగుపరచడానికి నగరవాసులందరికీ కనెక్టివిటీ, యుటిలిటీలు మరియు ప్రాథమిక పౌర సదుపాయాలకు ప్రాప్యత, కానీ ఆర్థిక మరియు వనరుల పరిమితుల కారణంగా కేంద్ర ప్రభుత్వం మరియు/లేదా రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి బాధ్యతలను తీసుకోలేవు. ఫలితంగా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రైవేటు రంగాన్ని ఆహ్వానించింది.

నైపుణ్యం కలిగిన మానవ శక్తి ఆర్థిక వనరులు, ప్రాజెక్ట్ నిర్వహణ నైపుణ్యం మొదలైన వాటి కారణంగా జాతీయ రహదారుల శక్తి, రవాణా విమానాశ్రయాలు మరియు ఓడరేవుల అభివృద్ధికి ప్రభుత్వం కీలకమైన సమస్యలను ఎదుర్కొంటుంది. ప్రభుత్వ పరిమితులు తెరుచుకున్నాయి.

PPP మోడల్ ద్వారా మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులను నిర్మించడానికి ప్రైవేట్ రంగానికి భారీ అవకాశాలు ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలను అందించడానికి ప్రభుత్వం తప్పనిసరిగా ప్రైవేట్ రంగాన్ని ఆహ్వానించాలనే వాస్తవాన్ని మేము తిరస్కరించలేము. ఎందుకంటే ప్రభుత్వం మాత్రమే, మౌలిక సదుపాయాలలో పెట్టుబడికి అవసరమైన భారీ నిధులను సేకరించగలదు. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో అత్యంత ముఖ్యమైన రంగాలు హైవేలు, విమానాశ్రయం మరియు ఓడరేవులు, భారత ఆర్థిక వ్యవస్థ అధిక వృద్ధి

చెందుతున్నప్పటికీ మౌలిక సదుపాయాల అవసరాలను ప్రభుత్వం సరిపోల్చలేక పోవడం వల్ల మౌలిక సదుపాయాలలో లోపం గమనించబడింది. ప్రణాళికా సంఘం ప్రకారం రూ. PPP ప్రాజెక్టుల కోసం 20,56,150 కోట్లు పదకొండవ ప్రణాళిక కాలంలో (2007-12) అంచనా వేయబడింది. ఇది ఏదో ప్రణాళికలో పెట్టుబడి కంటే రెండింతలు ఎక్కువ. 12వ ప్రణాళిక లక్ష్యాన్ని పూర్తి చేయడానికి, 400,000 కి.మీ కొత్త రహదారులు అవసరం ఓడరేవుల ట్రాఫిక్ నిర్వహణ సామర్థ్యాన్ని 737 మిలియన్ టన్నుల నుండి 1,500 మిలియన్ టన్నులకు పెంచాలి మరియు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 60,000 మెగావాట్లకు పెంచాలి. పథవ ప్రణాళికలో మౌలిక సదుపాయాలపై మొత్తం పెట్టుబడిని GDPలో 5% నుండి టర్మినల్ సంవత్సరం (2011-12) నాటికి GDPలో 9%కి పెంచడం) వంటి ప్రతిష్ఠాత్మకమైన లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇది రూ. 9,06,074 కోట్లు పదో ప్రణాళికలోరూ. పదకొండవ ప్రణాళికలో 20,56,150 కోట్లు. 12 ప్లాన్లో ఇది రూ. రూ. 40,99,240 కోట్లు. 2009 నాటికి, ఆమోదించబడిన PPP ప్రాజెక్టులు మొత్తం 136కి చేరుకున్నాయి. అందువల్ల, అంతరాన్ని తగ్గించడానికి ఆర్థికంగా లాభదాయకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడం కోసం ప్రభుత్వం తప్పనిసరిగా ప్రైవేట్ భాగస్వాముపై ఆధారపడుతుంది. నీటిపారుదల, అంతర్గత జలమార్గాలు, నీటి వనరుల నిర్వహణ, గ్రామీణ మౌలిక సదుపాయాలు మరియు ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలలో మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడిలో గణనీయమైన భాగం ప్రభుత్వ రంగం నుండి వస్తుందని భావిస్తున్నారు. ప్రాజెక్టులు ఆర్థికంగా లాభదాయకంగా లేనందున ప్రైవేట్ రంగం వీటిలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపకపోవడమే దీనికి కారణం. PPP యొక్క ప్రాజెక్ట్ ప్రతిపాదనలు ప్రణాళికా సంఘంచే అంచనా వేయబడతాయి మరియు 2009 వరకు, రూ. పెట్టుబడితో కూడిన 144 ప్రాజెక్టులను ఆమోదించిన మొత్తం. 1,30,915 కోట్లు. PPP మోడల్లో మెరుగైన, నాణ్యమైన ప్రజా సేవల కోసం ప్రభుత్వం ద్వారా నిర్వహణ మరియు నిర్వహణలో సామర్థ్యాలతో పాటు ప్రైవేట్ రంగ నైపుణ్యాన్ని ఆహ్వానించారు.

పిపిపిలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం చొరవ తీసుకుంది. దీని ఫలితంగా జాతీయ రహదారులు మరియు ఓడరేవులలో పెద్ద సంఖ్యలో పిపిపి రాయితీలు లభించాయి. ఢిల్లీ, ముంబై, బెంగుళూరు మరియు హైదరాబాద్‌లోని నాలుగు మెట్రో విమానాశ్రయాలు విమానాశ్రయ రంగంలో PPP రాయితీల ద్వారా ప్రైవేట్ సంస్థలచే అభివృద్ధి చేయబడి మరియు నిర్వహించబడుతున్నాయి. రైల్వే రంగంలోని అనేక ప్రైవేట్ సంస్థలకు కూడా 12 ప్రణాళికలో ప్రాజెక్టులు దక్కాయి. ప్రాజెక్ట్ స్పాన్సర్లు, రుణదాతలు, ప్రభుత్వ ఏజెన్సీలు మరియు నియంత్రణ అధికారుల ప్రమేయం మరియు రిస్క్ స్వభావం కారణంగా రాయితీలను అందించడానికి ప్రాజెక్ట్ ఒప్పందాల నిబంధనలు సాధారణంగా సంక్లిష్టంగా ఉంటాయి.

పదకొండవ ప్రణాళికలో మొదటి రెండు సంవత్సరాలలో మౌలిక సదుపాయాలపై మొత్తం పెట్టుబడిలో 34% ప్రైవేట్ రంగం నుండి వచ్చి నట్లు గమనించబడింది, మొత్తం పదకొండవ ప్రణాళికలో 25% ప్రభుత్వ రంగాలలో PPP నమూనాలలో ప్రైవేట్ రంగాన్ని ఆహ్వానించడం కోసం, రోడ్లు, ఓడరేవులు మరియు పట్టణ మౌలిక సదుపాయాలలో అనేక రాయితీలు ఇవ్వబడ్డాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, అభివృద్ధి ఖర్చులను కవర్ చేయడానికి PPP ప్రాజెక్ట్ల కోసం రుణాలను అందించడానికి ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ డెవలప్మెంట్ ఫండ్ (PDF)ని సృష్టించింది. స్థానిక ఆర్థిక మార్కెటింగ్ నిరంతరాయంగా తగినంత నిధులను

అందించలేవని భారత ప్రభుత్వం అర్థం చేసుకుంది.

## 7.5. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం (PPP) పట్ల - ప్రభుత్వ విధానం :

PPP అనేది భారతదేశం యొక్క డిజిన్వెస్ట్‌మెంట్ విధానం మరియు ఆర్థిక పద్ధతుల యొక్క ఉప–ఉత్పత్తిగా చెప్పవచ్చు. జూలై 1991లో ప్రకటించిన నూతన పారిశ్రామిక విధాన ప్రకటనలో భాగంగా ప్రారంభించబడింది. ఎంపిక చేసిన పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్‌లలో (PSU) ప్రభుత్వం తన వాటాలలో కొంత భాగాన్ని ఉపసంహరించుకుంటుంది. అని పాలసీ పేర్కొంది. పెట్టుబడుల ఉపసంహరణ విధానం యొక్క లక్ష్యాలు నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, PSUలకు ఆర్థిక వనరులను తీసుకురావడం, మెరుగైన ప్రజాఆదాయాలను అందించడం మరియు నిర్వహణ మరియు యాజమాన్యంలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని భావించారు.

PSUల పనితీరులో మరింత మార్కెట్‌ను అందిస్తుంది. డిసెంబర్ 10,1999న డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిజిన్వెస్ట్‌మెంట్ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఒక ప్రత్యేక శాఖగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిజిన్వెస్ట్‌మెంట్ తర్వాత మంత్రిత్వ శాఖగా పేరు మార్చబడింది. డిజిన్వెస్ట్‌మెంట్స్ GOI, 6 సెప్టెంబర్ 2001న 27 మే 2004 నుండి, డిపార్ట్‌మెంట్ డిజిన్వెస్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్స్ మినిస్ట్రీ, GOI కింద పనిచేస్తుంది. 13న నవంబర్ 2002, భారత ప్రభుత్వం జాతీయ పెట్టుబడి నిధిని స్థాపించింది. NIF కు PSU షేర్ల విక్రయం ద్వారా వచ్చే ఆదాయం జమ చేయబడుతుంది.

### జాతీయ పెట్టుబడి నిధి (NIF) యొక్క ప్రధాన లక్ష్యాలు :

1) ఆదాయాన్ని విద్య, ఆరోగ్యం మరియు, ఉపాధికల్పన వంటి సామాజిక రంగాలలో పెట్టుబడి పెట్టడం
2) సంబావ్య లాభదాయకమైన ప్రభుత్వరంగ సంస్థలలో మూలదన ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేయడం.
3) పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య ప్రాజెక్టులకు ప్రోత్సహించడం

PSUలను ప్రైవేటీకరించే బదులు ప్రభుత్వ ప్రాజెక్టుల యాజమాన్యం మరియు నిర్వహణలో ప్రైవేట్ రంగాన్ని భాగస్వామ్యం చేయాలనేది ప్రస్తుత ప్రభుత్వం యొక్క తాజా అభిప్రాయం. రవాణా (రైల్వేలు, రోడ్లు, ఓడరేవులు మరియు పౌర విమానయానంతో సహా), కమ్యూనికేషన్లు (తపాలా మరియు టెలికమ్యూనికేషన్ సేవలతో సహా) మరియు ఇతర ప్రజా వస్తువులు మరియు పబ్లిక్ యుటిలిటీలు అయిన నీటి సరఫరా మరియు పారిశుధ్యం ఘన వ్యర్థాల నిర్వహణ, పట్టణ రవాణా మరియు ఇతర ప్రజా వినియోగాలు) వంటి విస్తృత శ్రేణి మౌలిక సదుపాయాలు మరియు సేవల రంగాలలో PPP ఏర్పాటు ఎక్కువగా కనిపిస్తుంది. ముఖ్యంగా వినియోగదారుల సమూహాలను సంతృప్తి పరిచే వ్యవహరించే అధిక సామర్థ్యాలను ఏర్పాటు చేయడం దీని ఉద్దేశం.

## 7.6 ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య పద్ధతులు

ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం ఈ కింద పేర్కొన్న అంశాలలో అవకాశం ఉంటుంది. అవి:

1. సేవల రంగం : ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం
2. మౌళిక సదుపాయాల రంగం : ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం
3. వస్తూత్పత్తి రంగం : ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం

### 1. సేవల రంగం : ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం

విద్య, వైద్యం, పాలనా సేవలు, పోలీసు సేవలు మొదలగు తదితర సేవల రంగంలో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం ఇటీవలి కాలంలో ప్రారంభమయ్యాయి. ఆయా సేవల స్వభావాన్ని, పరిమాణాన్ని బట్టి ఈ భాగస్వామ్య పద్ధతులను మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి.

ఎ. **ఒప్పంద పద్ధతిలో భాగస్వామ్యం (Contractual Partnership)** : సాధారణంగా విద్యా సంస్థల్లో, కళాశాలల్లో విద్యా వాలంటీర్లను, ఒప్పంద అధ్యాపకులను, సలహాదారులను (Consultants), కౌన్సిలర్లను (Counsellors) ఈ పద్ధతిలో తాత్కాలిక నియామకాల ద్వారా నియమిస్తారు.

బి. **పొరుగు సేవల పద్ధతిలో భాగస్వామ్యం (Out Sourcing Partnership)**: ఈ పద్ధతి ప్రకారం ఒక నిర్దిష్ట పని పరిమాణాన్ని సాంకేతిక నిపుణులకు అప్పగిస్తారు. ఉదాహరణకు ప్రభుత్వ కార్యాలయాల్లో కంప్యూటర్ పనులు, ప్రభుత్వ ఖాతాలు, జీతాల బిల్లులు మొదలగు కంప్యూటర్ల ద్వారా చేసే పనులు.

సి) **ఏజెన్సీ పద్ధతిలో భాగస్వామ్యం (Agencification Partnership)**: ఈ పద్ధతిలో పాలనా విధులలో కొన్ని ప్రధానమైన వాటిని ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించి, నిర్వహించే భాద్యతలను అందించడం. ఉదాహరణకు వివిధ సంస్థలకు రక్షణ బాధ్యతలను నిర్వహించడానికి రక్షణ ఏజెన్సీలు (Security Agencies), క్యాంటీన్, ఆహార సదుపాయాల సరఫరాకు క్యాటరింగ్ ఏజన్సీలు (Catering Agen cies) మొదలగునవి.

### 2. మౌళిక సదుపాయాల రంగం: ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం

సమాజంలో మౌళిక సదుపాయాలైన నిర్మాణాలు, వంతెనలు, బ్రిడ్జిలు, ఫ్లైఓవర్లు, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, వెడల్పు రోడ్లు మొదలగు వాటి నిర్మాణాలకు ఈ రకమైన భాగస్వామ్యాన్ని ఆహ్వానించడం జరుగుతుంది. ఇందులో మూడు రకాలైన పద్ధతులు ఉన్నాయి. అవి :

ఎ) **బదిలీ పద్ధతి భాగస్వామ్యం (Transfer Pattern Partnership)** : ఈ పద్ధతి భాగస్వామ్యం ద్వారా ప్రైవేటు రంగం సమాజ ఆస్తులను డిజైన్ చేసి నిర్మిస్తారు. కొంత కాలం వాటిని నిర్వహించిన తరువాత అట్టి ఆస్తులను ప్రభుత్వానికి బదిలీ చేస్తారు. ఉదాహరణకు ఒక నిర్మాణ సంస్థ రోడ్లను వెడల్పు చేసే డిజైన్లను తయారు చేసి, రోడ్లు వెడల్పు చేసి, కొద్దికాలం ప్రజల వద్ద నుంచి టోల్‌టాక్స్ రూపంలో నిధులను వసూలుచేసుకొని, ఒప్పంద కాల పరిమితి తరువాత ప్రభుత్వానికి బదిలీచేస్తుంది. దీనిలో ఈ కింది నమూనాలు ఉన్నాయి. అవి:

- నిర్మించి, నిర్వహించి, బదిలీ చేయడం (Build-Operate-Transfer : BOT)
- నిర్మించి, కొంత కాలం స్వంతం చేసుకొని, నిర్వహించి, బదిలీచేయడం (Build-Own-Operate-Transfer : BOOT)
- నిర్మించి, అద్దెకు ఇచ్చి, కొంత కాలం స్వంతం చేసుకొని, తరువాత బదిలీ చేయడం (Build-Rent-Own- Transfer : BROT)
- నిర్మించి, లీజుకు తీసుకొని, నిర్వహించి, బదిలీ చేయడం (Build-Lease-Operate-Transfer : BLOT)
- నిర్మించి, ప్రభుత్వానికి బదిలీచేసి, తిరిగి నిర్వహణ బాధ్యతలను తీసుకొనే పద్ధతి (Build-Transfer-Operate : BTO)

బి. **సంపూర్ణ యాజమాన్య భాగస్వామ్య పద్ధతి (Total ownership Pattern Partneship)** : ఈ పద్ధతిలో ప్రైవేటు రంగం సమాజ ఆస్తులను డిజైన్చేసి, నిర్మించి, పూర్తిగా యాజమాన్యం వహించి నిర్వహిస్తారు. ప్రభుత్వానికి కాలానుగుణంగా పన్నులను చెల్లిస్తారు. ప్రభుత్వానికి బదిలీ చేసే బాధ్యత ప్రైవేటు రంగానికి ఉండదు. ఈ పద్ధతిలో ప్రభుత్వం అనేక మైనింగ్ కంపెనీలకు ప్రత్యేక ఆర్థిక మండళ్లకు (Special Economic Zones) అనుమతి మంజూరు చేస్తుంది. దీనిలో ఈ కింది పద్ధతులు ఉన్నాయి.

అవి:

- నిర్మించి, స్వంతం చేసుకొని, నిర్వహించడం (Build - Own-Operate : BOO)
- నిర్మించి, అభివృద్ధిచేసి, నిర్వహించడం (Build - Develop - Operate : BDO)
- రూపకల్పన చేసి, నిర్మించి, నిర్వహించి, పెట్టుబడులను పెట్టడం (Design - Construct Manage - Finance: DCMF)

సి) లీజు, కొనుగోలు పద్ధతి భాగస్వామ్యం (Lease, Purchase Pattern Partenership) : ఈ తరహా భాగస్వామ్య పద్ధతిలో ప్రైవేటు రంగం ప్రభుత్వం నుంచి ఆస్తులను కొనుగోలు చేయడం గానీ, లేదా లీజుకు తీసుకోవడంగాని జరుగుతుంది. ఆ తరువాత అట్టి దానిని పునర్నిర్మించి, ఆధునీకరించి, విస్తరించి నిర్వహించడం జరుగుతుంది. దీనిలో ఈ కింది పద్ధతులు ఉన్నాయి. అవి:

- కొనుగోలు చేసి, నిర్మించి, నిర్వహించడం (Buy-Build-Operate BBO)
- లీజుకు తీసుకొని, అభివృద్ధి పరిచి, నిర్వహించడం (Lease-Develop-Operate : LDO)
- పూర్తి కొనుగోలుతో ఆధునీకరించే పద్దతి (Wrap - Around-Addition : WAA)

### 3. వస్తూత్పత్తి రంగం: ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం

అనేక దేశాలలో ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులను, యంత్ర పరికరాలను తక్కువ ధరలలో అందుబాటులో ఉ ంచడానికి వస్తూత్పత్తిని చేపట్టాయి. దీనిలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని కూడా అనుమతించాయి. ప్రభుత్వరంగం మొదట్లో వస్తూత్పత్తిని సంపూర్ణంగా నిర్వహించి, క్రమేపి పాక్షికంగా ప్రైవేటు భాగస్వామ్యాన్ని ఆహ్వానిస్తుంది. దీనిలో మూడు రకాలైన పద్ధతుల ఉంటాయి. అవి :

ఎ. పాక్షిక లేదా అనుబంధ వస్తూత్పత్తి, భాగస్వామ్యం : ఈ పద్ధతిలో ఒక ప్రధాన పరిశ్రమ తన వస్తూత్పత్తిలో కొన్ని పాక్షిక భాగాలను ప్రైవేటు భాగస్వామ్యానికి అప్పగించడం జరుగుతుంది. అట్లాగే వస్తూత్పత్తికి అవసరమైయ్యే విడి భాగాలను (Spare Parts) అనుబంధ పరిశ్రమలకు ఇచ్చి (Axcillary Units) ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుంది. ఉదాహరణకు భారత హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (BHEL) పరిశ్రమ విడి భాగాల ఉత్పత్తికి ఈ పద్ధతిలో చిన్న పరిశ్రమలకు అవకాశం కల్పిస్తుంది.

బి. **ప్రైవేటు ద్వారా వస్తూత్పత్తి, ప్రభుత్వం ద్వారా మార్కెటింగ్ భాగస్వామ్యం:** ఈ పద్ధతి ద్వారా ప్రైవేటు రంగంలో వస్తూత్పత్తిని చేయించి, అట్టి దానిని ప్రభుత్వం మార్కెటింగ్ చేయించడం జరుగుతుంది. ఉదాహరణకు స్వయం సహాయక బృందాల్లో డ్వాక్రా (DWCRA) మహిళల ఉత్పత్తులలో కొన్నింటిని ప్రభుత్వం మార్కెటింగ్ చేయడం జరుగుతుంది.

సి) **సదుపాయాల యాజమాన్య భాగస్వామ్యం:** ప్రభుత్వ రంగమే ఒక భారీ పరిశ్రమను స్థాపించి, అనేక ఆర్థిక, నిర్వహణ కారణాల చేత ఉత్పత్తిని నిలిపివేసి, పరిశ్రమ యంత్రాలను-భవనాలను సముదాయాలను ప్రైవేటు రంగానికి లీజుకు ఇవ్వడం ఈ పద్ధతి ద్వారా జరుగుతుంది. అనేక ప్రభుత్వ రంగ సంస్థలు నష్టాల్లో కూరుకుపోయినప్పుడు ఈ పద్ధతిని అవలంభిస్తారు. ఉదాహరణకు హిందుస్థాన్ కేబుల్ లిమిటెడ్, ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాసూటికల్స్ లిమిటెడ్ మొదలగునవి.

పైన పేర్కొన్న మూడు పద్ధతులలో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం కలిగి ఉంటుంది. ఈ పద్ధతుల వల్ల ప్రభుత్వ రంగానికి నూతన సాంకేతిక పరిజ్ఞానం, నిధుల లభ్యత, సిబ్బంది కొరత తదితర అంశాల్లో వెసులుబాటు దొరుకుతుంది. ప్రైవేటు రంగానికి ఆర్థిక ప్రయోజనాలు లభిస్తాయి. అంతేగాక జవాబుదారీ తనంతో పాటు పారదర్శకత నియమాలపై ఇద్దరికి సమాన భాగస్వామ్యం ఉంటుంది.

## 7.7. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం - ప్రయోజనాలు :

ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం వల్ల కలిగే ప్రయజనాలను ఈ కింద వివరించడం జరిగింది. అవి :

### 1) ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం - పురోగతి సాధనం :

PPP అనే భావన అభివృద్ధి చెందుతున్న దేశాల సామాజిక, ఆర్థిక పురోగతిని వేగంగా అభివృద్ధి చేయడానికి ఒక ముఖ్య సాధనమని చెప్పవచ్చు. ఎందుకంటే పెట్టుబడి కొరత ఉన్న దేశాల్లో ప్రభుత్వం ఒక్కటే అభివృద్ధి చేయదు. విస్తరమైన మానవవనరులు మరియు నైపుణ్య సామర్థ్యాలు కలిగిఉన్న భారతదేశం పీడిస్తున్న పేదరికం, నిరక్ష్యరాస్యత, అనారోగ్యం మరియు ఆకలి వంటి సవాళ్ళను సమస్యలను ఎదుర్కొనవచ్చు.

### 2) నిధులలోటు తీరుట :

ప్రజలకు అవస్థాపనా సౌకర్యాల రూపకల్పనలో ఏర్పడిన పెట్టుబడుల లోటును పూడ్చడానికి ఈ ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్యం ఒక ఉన్నత వ్యవస్థగా రూపొందింది. ప్రైవేటు రంగం యొక్క పెట్టుబడులు మరియు దాని సమర్ధవంతమైన నిర్వహణ వల్ల ప్రభుత్వ పరంగా పొందలేని ఎన్నో సేవలను ఈ ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్యం వల్ల పొందవచ్చు.

### 3) సకాలంలో వేగంగా పూర్తిచేయడం :

ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య పద్ధతి వల్ల ప్రైవేటు రంగంలో ఉన్న అశేషమైన ఆర్థిక వనరులు పెట్టుబడులుగా బయటకు రావడంవల్ల మెరుగైన అవస్థాపనా పథకాలను ప్రారంభించి, వేగంగా వాటిని పూర్తిచేయడం వల్ల నిర్మాణ వ్యయాన్ని భారీగా తగ్గించుకోవడమే గాక సేవలను, సౌకర్యాలను త్వరిగతిన ప్రజలకు అందించవచ్చు.

4) కాంట్రాక్ట్‌తో సంతృప్తి కొలమానాలు నిర్మించబడుతాయి. కాబట్టి పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్యాలు బలమైన, నమ్మకమైన వినియోగదారు (కస్టమర్) సేవాదోరణిని ప్రోత్సహిస్తాయి.

5) ఇక ప్రాజెక్ట్ నిర్మించబడి ఆర్గనైజింగ్ థీమ్‌గా మారినందున (PPP) నమూనా ప్రైవేటు రంగం వారు సృష్టించడానికి ప్రయత్నిస్తున్న ఫలితం - ఆధారిత (Result Oriented) పబ్లిక్ విలువపై దృష్టి పెట్టేలా చేస్తాయి.

6) పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యాలు వాటి చరిత్ర ఆధారంగా ఆన్‌టైమ్, ఆన్ బడ్జెట్ డెలివరీ యొక్క ఘనమైన ట్రాక్ రికార్డును కలిగి ఉన్నాయి.

7) నిర్మాణ మరియు మొత్తం జీవిత చక్ర ఖర్చులు రెండింటిని పబ్లిక్ - ప్రైవేటు భాగస్వామ్యాలు తగ్గించగలవు.

8) ప్రభుత్వ రంగం నిధుల లేమితో సతమతమౌతున్న తరుణంలో ఈ భాగస్వామ్య పద్ధతి ఒక మార్పును తీసుకొని వచ్చింది. అది ఏంటంటే, ఈ పద్ధతి ద్వారా ఏదైనా ఒక వ్యవస్థాపనా నిర్మాణం జరిపి, దానిని వినియోగించుకొంటున్న వినియోగదారుల నుంచి పన్నులు వసూలు చేసుకోవడానికి మార్గం చూపించింది. దీనితో ప్రభుత్వం వద్దనున్న పరిమితమైన ఆర్థిక వనరులను ఇతర రంగాల అభివృద్ధికి వినియోగించవచ్చు.

9) ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలో ప్రైవేటు రంగ పెట్టుబడులు, సాంకేతికత వినియోగం, నైపుణ్యాలు దేశ ఆర్థికాభివృద్ధికి ఒక ఉత్ప్రేరకంగా మారడమే గాక, ఉపాధి అవకాశాలు పెరిగి జాతీయాదాయ వృద్ధి జరుగుతుంది.

10) ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం దేశ పేరు ప్రతిష్టలను ఇనుమడింప చేయడమే కాకుండా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు (Foreign Direct Investment (FDI)) సైతం మార్గం సుగమం అవుతుందని చెప్పవచ్చు.

## 8.8 ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం సమస్యలు - సవాళ్ళు :

ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలో కొన్ని సమస్యలు, సవాళ్ళు కూడా ఉన్నాయి. వాటిని ఈ క్రింద పేర్కొనడం జరిగింది. అవి :

a) ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య పథకాలను కల్పించడంలో ప్రభుత్వ పాలనా వ్యవస్థలోని ఉద్యోగులు తమ సొంత వ్యక్తులకు ఇవ్వడం ద్వారా అవినీతికి, అధికార దుర్వినియోగానికి పాలుపడుతున్నారు. దీనికి తోడు భారీ కాంట్రాక్టుల నుంచి, సూక్ష్మ స్థాయి కాంట్రాక్టుల వరకు అనేక సార్లు పాలనా నియమాలకు, టెండర్లకు స్వస్థి పలికి, మొదట వచ్చిన వారికి ప్రాధాన్యత పేరుతో అవినీతి జరుగుతోంది.

**b)** ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంలో ప్రైవేటు రంగ పాత్ర పై కొన్ని అనుమానాలకు తెరలేపింది. ముఖ్యంగా ప్రజా సేవల నిర్వహణలో ప్రైవేటు రంగంపై నమ్మకం కుదరడంలేదు. ముఖ్యంగా పన్నులు, టోల్‌టాక్స్‌ల పెంపు, కంపెనీలను మధ్యలోనే మూసి వేయడం, యాజమాన్య నిర్వహణ వైఫల్యాలు మొదలగునవి ప్రైవేటు రంగంపై అపనమ్మకాన్ని పెంచాయి అంతేగాక ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్యం అనుసరిస్తున్న అధిక ధరలకు భూమి సేకరణ, ముడి సరుకులసేకరణ వంటి పద్ధతులు చిన్నచిన్న కంపెనీలను పోటీల నుంచి తప్పుకునే లాగా చేస్తుంది.

**c)** సాంప్రదాయ ప్రభుత్వ రంగంలో చేపట్టే పనులకు వస్తు సేకరణ ప్రక్రియలకు అయ్యే వ్యయం కంటే ఎక్కువగా ప్రభుత్వం-ప్రైవేటు భాగస్వామ్యంలో అభివృద్ధి బిడ్డింగులకు అవుతుంది. ఈ పద్ధతిలో శక్తివేలు రంగడి ఒప్పందంలో పేర్కొన్న పనుల కంటే చేయాల్సిన ప్రక్రియల కంటే ఎక్కువగా చేస్తుంది. ఎందుకంటే ప్రభుత్వం నుంచి సబ్సిడీలను, వినియోగదార్ల వాడకం పై విధించే పన్నుల ద్వారా వనరులను ఎక్కువగా సమకూర్చు కోవాలని, చూస్తుంది.

**d)** ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంలో కొన్ని పథకాలను అమలు చేయడంకంటే, అసలు వాటిని ప్రారంభించడమే రాజకీయంగా, సామాజికంగా పెద్ద సవాలుగా తయారవుతుంది. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలలోనైతే అందులోని కార్మికులు తమను ప్రైవేటు రంగానికి బదిలీ చేస్తారని భయంతో పథకానికి భూమి అవసరమైతే భూ సేకరణ, పునరావాస సమస్యలు మరియు పర్యావరణ సమస్యలు తలెత్తుతాయి.

**e)** ఈ భాగస్వామ్య విధానం ప్రభుత్వ రంగ సంస్థల పాత్రలు మరియు భాద్యతలు తగ్గిస్తుంది. తద్వారా ప్రభుత్వ రంగంలో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయి.

**f)** ఈ విధమైన భాగస్వామ్యాల ప్రకారం ప్రభుత్వ ప్రాజెక్టుల నుండి వచ్చే రాబడి ప్రైవేటు సంస్థలతో కలిసి పంచుకోవాలి. ప్రైవేటు రంగం కూడా ముందుగా పెట్టుబడి పెడుతుంది. ప్రాజెక్టు పూర్తయిన తరువాత అందించే సేవలకోసం అధిక ధరలను వసూలు చేస్తున్నాయి.

**g)** ప్రభుత్వ రంగాలు ప్రైవేటు రంగాలతో చేరినప్పుడు ఆ ప్రభుత్వం ప్రైవేటు వారితో కలిసి ప్రజెక్టు యొక్క బాద్యత మరియు నిర్వహణను పంచుకుంటుంది. అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టిన తర్వాత ప్రైవేటు రంగ కార్యకలాపాలపై హక్కులు మరియు నియంత్రణ శక్తిని పొందుతుంది. వారు వారి నిర్ణయాల ప్రకారం వారి సిబ్బందిని మరియు నిర్వహకాలను నియమిస్తారు. ఈ అంశాలు ప్రభుత్వ అధికారాన్ని, నిర్ణయాలను ప్రభావితం చేస్తాయి.

**h)** ప్రజాసంబంధమైన పనులు మరియు సర్వీసులు పబ్లిక్ అధారిటి యొక్క రాబడి లేదా బడ్జెట్ నుండి రుసుము ద్వారా చెల్లించబడినప్పటికే, వినియోగదారులు కూడా ఫీజులు, టోల్‌ల రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. ఈ చెల్లింపులు ఏమిటని ప్రజలలో అసంతృప్తి ఏర్పడవచ్చు.

**i)** పబ్లిక్ ప్రైవేట్ ప్రాజెక్టులలో అన్నింటిలో ఒకే రకమైన ఆదాయం ఉండకపోవచ్చు. కొన్నింటికి అధిక ఆదాయం వస్తే మరికొన్నింటికి తక్కువ వస్తుంది. అందువలన ప్రైవేటు రంగం వారు అటువంటి రంగాలలో పెట్టుబడితో ముందుకు రాకపోవచ్చు. తద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుంది.

### 7.9. పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యం మెరుగుపడడానికి సూచనలు :

i) ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంలో లక్ష్యాలకు స్పష్టమైన విధానం, అమలుపరిచే వ్యూహాలకు స్పష్టత, విధానాలలో స్థిరత్వం ఉండాలి. ప్రైవేటే రంగ పెట్టుబడిదారులలో నమ్మకాన్ని విశ్వాసాన్ని కలిగించాలి.

ii) ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం భారతదేశానికి కొత్త కాబట్టి ప్రభుత్వ సంస్థలకు, ప్రైవేటు ఏజన్సీలకు మధ్య ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యానికి సంబంధించిన విషయాలలో సమాచారాన్ని ఇచ్చి పుచ్చుకోవడం, ఇతర దేశాల అనుభవాలను పంచుకోవడం, మార్గదర్శక సూత్రాలను డాక్యుమెంట్లను, ప్రామాణిక పద్ధతులను పరస్పరం పంచుకోవాలి.

iii) జాతీయస్థాయిలో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం యూనిట్లను బలోపేతం చేయాలి. దాని వెబ్‌సైట్‌లు ఎప్పటికప్పుడు నూతన సమాచారంతో నింపాలి. వృత్తిపరమైన ఒక ప్రామాణిక సమాచార పత్రికను ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యానికి సంబంధించి నిరంతరంగా నడపాలి.

iv) ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య పద్ధతులలో నవకల్పనకు, దాని లక్ష్యాలను నూతన రంగాలకు విస్తరించడానికి ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి. లక్ష్యాల సాధనకు అవసరమైన నిపుణతలను శిక్షణ ద్వారా అటు ప్రైవేటు రంగ నిపుణులకు, ఇటు ప్రభుత్వ రంగ నిపుణులకు, అధికారులకు నిరంతరం అందించాలి.

v) ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలో పథకాల ఎంపిక, నిర్మాణం, అమలు ఒప్పందాలను కుదర్చడానికి అవసరమైన ప్రత్యేక నిపుణత కలిగిన కన్సల్టెంట్ ఫోరంలు, సలహాదారులు చాలా ఎక్కువ మంది అవసరం ఉంటుంది. వారి సంఖ్యను ఎక్కువగా పెంచాలి.

vi) ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య పద్ధతులలో చాలా విమర్శలకు గురి అవుతున్న అంశం భూమి సేకరణ, భూమిని సేకరించడానికి దానిని మార్కెటు ధరలకు కొనడం, ప్రైవేటు ఫోరంలే మార్కెటు రేటుకు ప్రత్యక్షంగా కొంత భూమిని సేకరించడం, భూమిని సేకరించినప్పుడు భూమిని కోల్పోయిన వారి పునరావాసానికి స్పష్టమైన విధానం లేకపోవడం. ముఖ్యంగా వారికి గృహవసతి, ఉపాధి, పునరావాసం కల్పించడం అత్యంత ప్రధానమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ నైతిక సమస్యగా భావించాలి.

vii) తరచుగా పథకాల నిర్మాణానికి సారవంతమైన వ్యవసాయ భూములను సేకరించవలసి వస్తుంది. కాబట్టి ప్రజల ఆహార భద్రతకు ప్రమాదం పొంచి ఉంది. కాబట్టి వీలయినంత వరకు వ్యవసాయ భూములను తీసుకోకుండా ఉండాలి.

viii) ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలోని పథకాల అమలును పూర్తిగా డాక్యుమెంటీకరణ చేసి, దీని అనుభవాలనుంచి పాఠాలు నేర్చుకోవడానికి ఈ జ్ఞానాన్ని ఇతరులకు తెలియజెప్పడానికి ఉపయోగపడే విధంగా తయారు చేయాలి.

ix) ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య పథకాలన్నింటికి స్వతంత్ర నియంత్రణాధికారులను నియమించవలసి ఉంది. దీని ద్వారా రాజకీయ జోక్యాన్ని నివారించవచ్చు ప్రజల క్లేశాలను (ప్రజలు చేసే పిర్యాదులు

తలెత్తే వివాదాలను 'పరిష్కరించుకోవచ్చు'.

x) పర్యావరణ సమస్యలను ఈ పథకాల అమలులో పూర్తిగా సర్వే చేయించాలి. పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధికి తగిన చర్యలు ఈ పథకాల అమలులో తీసుకోవాలి.

xi) పారిశ్రామిక, వాణిజ్య వ్యాపార, వర్తక మండళ్ళను ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్య పథకాల నిర్మాణంలో స్థానం కల్పించి వారి విశ్వాసాన్ని పొందగలిగితే, ప్రైవేటు పెట్టుబడుల సామాజిక బాధ్యతను చక్కగా ప్రజా సౌకర్యాల కల్పనలో పంచుకోవచ్చు.

## 7.10 సారాంశం :

ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యానికి ముందు ముందు అనేక అవకాశాలు ఉన్నాయి. వీటి ద్వారా ప్రభుత్వ విధానాలను వీలయినంత వరకు మార్చవచ్చు లేదా ప్రభావితం చేయవచ్చు. ప్రైవేటు రంగంలో ఉన్న ఆర్థిక వనరులకు వారి సేవలకు, సాంకేతిక విజ్ఞాన నైపుణ్యాలకు, నవకల్పనలకు, అనుభవాలకు మంచి గుర్తింపును ఇచ్చి నిరంతర అభివృద్ధిలో, సామాజిక, న్యాయకల్పనలో, సామాజిక భాధ్యతలను గుర్తించి పంచుకోవడంలో వారిని పాత్రధారులుగా చేయవచ్చు. తద్వారా అభివృద్ధి వేగాన్ని త్వరితంగా పెంచి, పేదరికాన్ని నిర్మూలించవచ్చు. ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సేవలను అందుబాటులోకి తీసుకురావచ్చు. దీనికి ప్రధానంగా, స్పష్టమైన ప్రభుత్వ రంగ విధానం, విశ్వసనీయత, పారదర్శకత, జవాబుదారీ తనం; ప్రైవేటు రంగం పెట్టిన పెట్టుబడికి తగిన ప్రతిఫలాలు వస్తాయనే నమ్మకం, ప్రజల సంతృప్తి ఉన్నప్పుడే ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్య పథకాలు విజయవంతం అవుతాయని చెప్పవచ్చు.

## 7.11 ముఖ్యపదకోశం

**BOO :** బిల్డ్ ఓన్ ఆపరేట్ :

ఈ పథకం ప్రకారం ప్రైవేట్ రంగం వారు ఒక వ్యవస్థను రూపొందించి, అభివృద్ధి పరిచిన తర్వాత దానిని నిర్వహించడం కూడా జరుగుతుంది. అటువంటి వ్యవస్తను ప్రభుత్వానికి బదిలీ చేస బాధ్యత ప్రైవేట్ రంగానికి ఉండదు. ఈ పతకం రూపకల్పన చేసి, నిర్మాణం చేపట్టి మరియు పెట్టుబడి కూడా పెట్టి ప్రైవట్ రంగమే నిర్వహణ చేపట్టే పథకంగా చెప్పవచ్చు.

**BDO :** బిల్డ్ డెవలప్ ఆపరేట్ :

ఈ పథకం ప్రకారం ప్రైవేట్ రంగం వారు ఒక వ్యవస్థను రూపొందించి, అభివృద్ధి పరిచిన తర్వాత దానిని నిర్వహించడం కూడా జరుగుతుంది. అటువంటి వ్యవస్తను ప్రభుత్వానికి బదిలీ చేస బాధ్యత ప్రైవేట్ రంగానికి ఉండదు. ఈ పతకం రూపకల్పన చేసి, నిర్మాణం చేపట్టి మరియు పెట్టుబడి కూడా పెట్టి ప్రైవట్ రంగమే నిర్వహణ చేపట్టే పథకంగా చెప్పవచ్చు.

**DCMF :** డిజైన్, కన్స్ట్రక్ట్, మేయిన్‌టేన్, ఫండింగ్ :

ఈ పథకం ప్రకారం ప్రైవేట్ రంగం వారు ఒక వ్యవస్థను రూపొందించి, అభివృద్ధి పరిచిన తర్వాత దానిని నిర్వహించడం కూడా జరుగుతుంది. అటువంటి వ్యవస్తను ప్రభుత్వానికి బదిలీ చేస బాధ్యత ప్రైవేట్ రంగానికి

ఉండదు. ఈ పతకం రూపకల్పన చేసి, నిర్మాణం చేపట్టి మరియు పెట్టుబడి కూడా పెట్టి ప్రైవట్ రంగమే నిర్వహణ చేపట్టే పథకంగా చెప్పవచ్చు.

**BOT : బిల్డ్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్ :**

ఈ పథకం ప్రకారం ప్రైవట్ రంగం వారు భాగస్వామ్యం సమాజంలోని ఒక రంగాన్ని తీసుకొని డిజైన్‌చేసి, నిర్మించి ఒప్పందకాలం తర్వాత ఆస్తులను ప్రభుత్వానికి బదిలీ చేస్తారు. ఒకవేళ ప్రైవేట్ సంస్థ తిరిగి ఆ వ్యవస్థను నిర్వహించదలిస్తే ప్రభుత్వం నుంచి లీజు లేదా అద్దెకు తీసుకోవల్సి ఉంటుంది.

**BOOT : బిల్డ్, ఓన్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్ :**

ఈ పథకం ప్రకారం ప్రైవట్ రంగం వారు భాగస్వామ్యం సమాజంలోని ఒక రంగాన్ని తీసుకొని డిజైన్‌చేసి, నిర్మించి ఒప్పందకాలం తర్వాత ఆస్తులను ప్రభుత్వానికి బదిలీ చేస్తారు. ఒకవేళ ప్రైవేట్ సంస్థ తిరిగి ఆ వ్యవస్థను నిర్వహించదలిస్తే ప్రభుత్వం నుంచి లీజు లేదా అద్దెకు తీసుకోవల్సి ఉంటుంది.

**BROT : బిల్డ్, రెంట్, ఓన్, ట్రాన్స్‌ఫర్ :**

ఈ పథకం ప్రకారం ప్రైవట్ రంగం వారు భాగస్వామ్యం సమాజంలోని ఒక రంగాన్ని తీసుకొని డిజైన్‌చేసి, నిర్మించి ఒప్పందకాలం తర్వాత ఆస్తులను ప్రభుత్వానికి బదిలీ చేస్తారు. ఒకవేళ ప్రైవేట్ సంస్థ తిరిగి ఆ వ్యవస్థను నిర్వహించదలిస్తే ప్రభుత్వం నుంచి లీజు లేదా అద్దెకు తీసుకోవల్సి ఉంటుంది.

**BLOT : బిల్డ్, లీజ్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్ :**

ఈ పథకం ప్రకారం ప్రైవట్ రంగం వారు భాగస్వామ్యం సమాజంలోని ఒక రంగాన్ని తీసుకొని డిజైన్‌చేసి, నిర్మించి ఒప్పందకాలం తర్వాత ఆస్తులను ప్రభుత్వానికి బదిలీ చేస్తారు. ఒకవేళ ప్రైవేట్ సంస్థ తిరిగి ఆ వ్యవస్థను నిర్వహించదలిస్తే ప్రభుత్వం నుంచి లీజు లేదా అద్దెకు తీసుకోవల్సి ఉంటుంది.

**BTO : బిల్డ్, ట్రాన్స్‌ఫర్, ఆపరేట్ :** ఈ పథకం ప్రకారం ప్రైవట్ రంగం వారు భాగస్వామ్యం సమాజంలోని ఒక రంగాన్ని తీసుకొని డిజైన్‌చేసి, నిర్మించి ఒప్పందకాలం తర్వాత ఆస్తులను ప్రభుత్వానికి బదిలీ చేస్తారు. ఒకవేళ ప్రైవేట్ సంస్థ తిరిగి ఆ వ్యవస్థను నిర్వహించదలిస్తే ప్రభుత్వం నుంచి లీజు లేదా అద్దెకు తీసుకోవల్సి ఉంటుంది.

**LDO : లీజ్, డెవలప్, ఆపరేట్ :**

ఈ పథకం ప్రకారం అప్పటికే ఉనికిలో ఉన్న వ్యవస్థను లేదా ప్రాజెక్టును ప్రైవట్ సంస్థ లీజుకు తీసుకొని, పున:నిర్మించి, ఆధునికరించి, విస్తరించి నిర్వహిస్తుంది. తర్వాత ఇటువంటి వ్యవస్థను ప్రభుత్వానిక బదిలీ చేస అస్కారం ఉండదు.

## 7.11 స్వీయమదింపు ప్రశ్నలు

**I ఈ క్రింది ప్రశ్నలకు పంక్తులలో సమాధానములు వ్రాయుము.**

1) ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్య లక్షణాలు తెలిపి, భారతదేశంలో దాని పనితీరును చర్చించండి.

2) ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్య నమూనాలను చర్చించండి.

**II ఈ క్రింది ప్రశ్నలకు పంక్తులలో సమాధానములు వ్రాయుము.**

1. పబ్లిక్ - ప్రైవేటు భాగస్వామ్య నమూనాను నిర్వచించి, దానిని వ్యాఖ్యానించుము.
2. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య నమూనా ప్రయోజనాలు - లోపాలను పరిశీలించండి.
3. పిపిపి నమూనా మెరుగుదలకు తగ్గిన సూచనలను తెలుపుము.

## 7.12 ఉపయుక్త గ్రంథాలు


1. Centre for Civil Society, 2007, Public Private Partnership: That Govemment is best which Governs Least, Centre for Civil Society, New Delhi.
2. Ministry of Housing and Urban Poverty Alleviation, (2009), India Urban Poverty Report, 2009. MHOUPA, Govemment of India, Oxford University Press, New Delhi.
3. Palanithurai, G. and R.Ramesh, 2008, Globalisation Issues at the Grassroots,Concept Publishing Company, New Delhi.
4. Palanithurai, G., M.A.Thirunavukkarasu and G.Uma, 2008, Change Makers at Grassroots: Local Governance in Action, Concept Publishing Company, New Delhi.
5. S in.gh, H 20 1 0, Creating Vibrant Public Private Panchayat Partnership for hclusive Growth through Inclusive Governance, Academic Foundation, New Delhi.

# పాఠము -8

# స్వచ్ఛంద సంస్థలు

## (Volontary Organisations)

**లక్ష్యాలు :**

ఈ పాఠ్యాంశాన్ని అభ్యసించిన తర్వాత విద్యార్థులు ఈ క్రింది లక్ష్యాలను చేరుకుంటారు.

- స్వచ్ఛంధ సంస్థల భావనను, నిర్వచనాన్ని, వాటి రకాలను తెలుసుకుంటారు.
- సామాజిక ఆర్థిక అభివృద్ధిలో వాటి పాత్రను అవగాహన చేసుకుంటారు.
- స్వచ్ఛంద సంస్తల వలన చేకూరే అన్ని ప్రయోజనాలను గుర్తిస్తారు.
- వివిధ సంస్థల పనితీరును, వాటి సమస్యలను తెలుసుకుంటారు.

**పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం**

8.1 పరిచయం

8.2 స్వచ్ఛంద సంస్థల భావన

8.3. స్వచ్ఛంద సంస్థల నిర్వచనం

8.4. మనదేశంలో స్వచ్ఛంద సంస్థల పరిణామ చరిత్ర

8.5. స్వచ్ఛంద సంస్థల చట్టపరమైన గుర్తింపు

8.6. స్వచ్ఛంద సంస్థల లక్షణాలు

8.7. సమాజంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర, విధులు

8.8. స్వచ్ఛంద సంస్థల ముందున్న సవాళ్ళు

8.9. సారాంశం

8.10 స్వీయమదింపు ప్రశ్నలు

8.11. ఉపయుక్త గ్రంథాలు

## 8.1 పరిచయం

కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక స్థాయిలలోని ప్రభుత్వాలతోపాటు, వివిధ సంస్థలు మరియు సంఘాలు దేశ సామాజిక, ఆర్థికాభివృద్ధి ప్రక్రియలలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. స్వచ్ఛంద సంస్థలు పౌరసమాజంలో ఒక ముఖ్యమైన భాగంగా పరిగణించబడుతాయి. పెద్దఎత్తున ప్రజలకు వివిధ రకాలైన సేవలను ఎలాంటి లాభాపేక్ష లేకుండా చేపడుతాయి. అంతేకాకుండా ఈ సంస్థలు సమాజ సంక్షేమం, ఏకీకరణ మరియు సంఘీభావానికి గణనీయంగా దోహదం చేస్తాయి. ఈ పరిస్థితులు మనదేశంలో ప్రత్యక్షంగా మనం చూడవచ్చు. భారతదేశంలో స్వచ్ఛంధ సంస్తల కృషి ఎల్లప్పుడూ దాని సంస్కృతి మరియు సామాజిక సంప్రదాయంలో అంతర్భాగంగా

ఉంటుంది. బాగస్వామ్య అభివృద్ధికి అత్యంత కీలకమైన మరియు విశ్వసనీయమైన విలువలుగల స్వచ్ఛంద సంస్థలు అట్టడుగు స్థాయిలో వారి యొక్క పనిలేదా విధి ఏమిటంటే ప్రజల అవసారలు మరియు ఆకాంక్షలు అర్థం చేసుకొని వారితో ప్రత్యక్ష సంబంధాలను ఏర్పరుచుకుంటాయి. స్వచ్ఛంధ సంస్థల అపారమైన సహకారాన్ని సులభతరం చేయడానికి అసెంబ్లీ 2001వ సంవత్సరాన్ని అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల సంవత్సరంగా ప్రకటించింది.

## 8.2 వాలంటరీ ఆర్గనైజేషన్స్ భావన :

### నిర్వచనం :

తన తోటి మానవులకు సహాయం మరియు సమాజంకోసం ఏదైనా చేయాలనే భావన మానవ విలువలు మరియు మనసాక్షి నుండి ఉద్భవంచిందని చెప్పవచ్చు. వాలంటరీ అనేపదం లాటిన్ పదమైన వాలంటస్ (Voluntus) నుండి ఉద్భవించింది. దీని అర్థం 'సంకల్పం' లేదా స్వేచ్ఛ. ఈ పదం కొన్ని సాదారణ ప్రయోజనాలకోసం వ్యక్తుల యొక్క ఉద్దేశపూర్వక అనుబంధాన్ని సూచిస్తుంది. ఏదైనా అన్యాయాన్ని సవాలు చేయడానికి లేదా ఏదైనా సామాజిక కారణాన్ని ప్రోత్సహించడానికి లేదా అభివృద్ధి చేయడానికి మరియు ఆ అభివృద్ధిని కొనసాగించడానికి ప్రజల కింత వ్యక్తిగత ఆసక్తితోపాటు, సమాజంయొక్క మరింత ముఖ్యమైన ప్రయోజనాలకొసం ఉద్వేశపూర్వకంగా కలిసిరావచ్చు. వివిధ స్వచ్ఛంద సంఘాల ఏర్పాటుకు భిన్నమైన అంశాలు మరియు ఆధారం కావచ్చు. మతం, పరస్పర సహాయం, వ్యాపారం, దాతృత్వం, నిర్ధిష్ఠ విలువలకు నిబద్ధత మరియు ప్రభుత్వ సమస్యలు వాటిలో కొన్ని కావచ్చు.

## 8.3 స్వచ్ఛంద సంస్థల నిర్వచనం :

వాలంటరీ ఆర్గనైజేషన్ అనేది లాంచన ప్రాయంగా నమోదుచేయబడి, లాభాపేక్షలేని వ్యక్తులు సమూహాలుగా రూపొంది, సమానత్వం పరోపకారం మరియు స్వచ్ఛందంగా పనిచేయడం వంటి మౌలిక సూత్రాలద్వారా పనిచేస్తూ సర్వమానవాభివృద్ధిని మరియు జాతి నిర్మాణంకోసం పనిచేసే సంస్థలను స్వచ్ఛంద సంస్థలుగా చెప్పవచ్చు. ఈ భావనను వివిధ రకాలుగా నిర్వచించారు.

స్వచ్ఛంద సంస్థ అనేది ఒక ప్రైవేటు సంస్త, ఇబ్బందులు నుండి ఉపశమనానికి చర్యలు చేపట్టడం, పర్యావరణాన్ని రక్షించేవారి ప్రయోజనాలను ప్రోత్సహించడం, పేదవారి అభిలాషలను పెంపొందించడం, ప్రాధమిక మౌలిక సామాజిక సేవలను అందించడం మరియు సామాజికాభివృద్ధి చేపట్టడం – **ప్రపంచబ్యాంకు.**

బయటివారి నియంత్రణ లేకుండా, దాని స్వంత సభ్యులచే ప్రారంభిచబడిన మరియు పర్యవేక్షించబడే సంస్థనే స్వచ్ఛంద సంస్థ – **లార్డ్‌బెవరిడ్జి**

సాదారణ ప్రయోజనాలు అన్వేషణకోసం ప్రారంభించబడి మరియు నిర్వహించబడే సమూహమే స్వచ్ఛంధ సంస్థ – **మిచాల్ బాంటిన్**

స్వచ్ఛంద సంస్థ, దాని సభ్యుల యొక్క భాగస్వామ్య ప్రయోజనాలకోసం వ్యవహరిస్తూ, రాజ్య నియంత్రణ లేకుండా, స్వచ్ఛంద సభ్యత్వం ఆధారంగా నిర్వహించబడే వ్యక్తుల సమూహం – **డేవిడ్ ఎల్ సిల్స్.**

నార్మన్ జాన్సన్ ప్రకారం స్వచ్ఛంద సంస్థలు నాలుగు ప్రధాన లక్షణాలు కలిగిఉండాలి :

i) ఏర్పాటు విధానం : స్వచ్ఛందం

ii) ప్రభుత్వ విధానం : స్వంత ఆఫీస్ బేరర్‌లతో స్వీయ గవర్నెన్స్ నిర్మాణం, నియమాలు మరియు విధానాలు

iii) ఫైనాన్సింగ్ పద్ధతి : సొసైటి సభ్యుల స్వచ్ఛంద సహకారంతో ఆదాయ మూలాలు

iv) ప్రేరణ ఉద్దేశాలు : లాభాపేక్ష లేకుండా వ్యవహరించడం.

భారత ప్రభుత్వం యొక్క ప్రభుత్వేతర సంస్థ భాగస్వామ్య వ్యవస్థ ప్రకారం స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు, నైతిక, సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ, మత, ఆధ్యాత్మిక, దాతృత్వం మరియు శాస్త్రీయత ఆధారంగా ప్రజాసేవలో నిమగ్నమైన సంస్థలను కలిగిఉంటాయి. పైనపేర్కొన్న వాటిల్లో సాంకేతికంగా ఈ క్రింది సంస్థలు ఉంటాయి.

* సమాజ ఆధారిత సంస్థలు (CBOs)
* ప్రభుత్వేతర అభివృద్ధి సంస్థలు (NGDOs)
* చారిటి వ్యవస్థలు (COs)
* మద్దతు సంస్థలు (SOs)
* నెట్‌వర్క్లు మరియు ఫెడరేషన్స్ (N&Fs)
* వృత్తి పరమైన సభ్యత్వ సంఘాలు (PBAs)

హెరాల్డ్ లాస్కి ప్రకారం ఫ్రీడమ్ ఆఫ్ అసోసియేషన్‌ను" ఒక ఉమ్మడి ప్రయోజనంకోసం చేతులు కలపడానికి వ్యక్తుల యొక్క చట్ట పరమైన హక్కుగా పేర్కొన్నాడు. ఈ ఉమ్మడి ప్రయోజనం సామాజిక ప్రపంచంలోని వివిధ భాగాలు మరియు విభాగాల వృద్ధి ప్రక్రియకు తరచుగా పూరకంగా ఉంటుంది. కాబట్టి స్వచ్ఛంద వ్యవస్థ అనేది లాభాపేక్షలేని ఉద్ధేశంతో మానవాభివృద్ధిని ప్రోత్సహించడానికి మరియు సంస్థీకరించడానికి ప్రయత్నించే అధికారికంగా నమోదు చేయబడిన సంస్థ అని మనం నిర్దారించవచ్చు.

స్థూలంగా చెప్పాలంటే, స్వచ్ఛంద సంస్థలు చట్టబద్దంగా ఏర్పాటు చేయబడిన సంస్థలు. ప్రభుత్వం నుండి స్వతంత్రంగా మరియు సాధారణంగా "రాజ్యేతర లాభాపేక్ష లేనివై ప్రజాప్రయోజనాలు చేకూర్చే విధులను అనుసరించే ఆధారిత సమూహాలుగా పరిగణించబడుతున్నాయి. స్వచ్ఛంద సంస్థలు వాస్తవంగా చెప్పాలంటే విలువ ఆధారిత వ్యవస్థలు. పూర్తిగా లేదా పాక్షికంగా దార్మిక విరాళాలు మరియు స్వచ్ఛంద సేవపై ఆధారపడి ఉంటాయి. సామాజిక సందర్భంలో ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (UNDP) స్వచ్ఛంద సంస్థలను" మూడవ రంగంగా (Third Sector) అభివర్ణిస్తుంది.

## 8.4 భారతదేశంలో స్వచ్ఛంద సంస్థల పరిణామం / చరిత్ర :

అంతర్జాతీయ దృశ్యం : అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలకు 1839 నాటి నుండి చరిత్ర ఉంది. ప్రాచీన గ్రీస్‌లో సంపన్నుల క్లబ్‌లనుండి మతపరమైన సంస్థలు మొదలుకొని వృత్తిపరమైన సంఘాల వరకు వివిధ వాలంటరీ సంస్థలు ఉండేవి. మద్యయుగ కాలంలో కొన్ని ప్రభుత్వ పరిపాలన విధులను వృత్తి సంఘాల (గిల్డ్‌లు) వారు నిర్వహించేవారు. 1914వ సంవత్సరం నాటికి భానిసత్వం, మహిళల ఓటు హక్కులు, నిరాయుధీకరణ

వంటి వాటికోసం అంతర్జాతీయంగా పనిచేస్తున్న 1083 స్వచ్ఛంద సంస్థలు ఉన్నాయని అంచనావేయబడింది. 1945లో UNO ఏర్పడిన తరువాత ప్రపంచవ్యాప్తంగా స్వచ్ఛంద సంస్థల సంఖ్య విపరీతంగా పెరిగింది. స్వచ్ఛంద సంస్థల విజృంభనకు కారణాలను చూసినట్లయితే ఆర్థికమాంద్యం, ప్రచ్ఛన్నయుద్ధం ముగింపు, ప్రైవేటీకరణకోసం పెరుగుతున్న డిమాండ్‌లు మరియు 20వ శతాబ్దంలో ప్రపంచీకరణ ప్రభావం వంటివిగా చెప్పవచ్చు.

### భారతదేశ దృశ్యం :

భారతదేశానికి సంబందించి చూసినట్లయితే స్వచ్ఛంద సంస్తల విషయంలో గొప్ప చరిత్ర మరియు పౌరసత్వాన్ని కలిగిఉంది. దేశీయ సంప్రదాయాలు, విలువ గల వ్యవస్థలు వ్యవస్తలు, భారతీయ మరియు పాశ్చాత్య సంస్కృతి యొక్క అంతర్ముఖం వంటి అంశాలు దేశంతో స్వచ్ఛంద సంస్థల యొక్క ఉనికి మరియు పెరుగుదలకు దోహదపడే అంశాలుగా చెప్పవచ్చు. భారతీయ ఆచారాలు మరియు విలువగల వ్యవస్థలు సామాజిక ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిచేసే మత తత్వశాస్త్రంలో లోతుగా పాతుకుపోయాయి. మనదేశంలో సమాజానికి సేవచేయడం, దాతృత్వం చేయడం, పేద మరియు వెనుకబడిన ప్రజలను భాగస్వామ్యం చేసి సంరక్షక మరియు సంవృద్ధి చేయడం వంటి సాంప్రదాయాలు మొదటినుంచి ఉన్నాయి. ఈ విధమైన మతపరమైన, దాతృత్వ, వ్యక్తిగత స్వచ్ఛంద చర్యలకు ముఖ్య కేంద్రాలుగా భారతదేశంలోని దేవాలయాలు, ఆశ్రమాలు, గురుద్వారాలు మరియు అనేక శాఖలచే నిర్వహించబడుతున్న వివిధ మతసంస్థలు దేశంలో స్వచ్ఛందవాదాన్ని మరింత సంస్థీకరించాయి. బ్రిటీష్‌వారి ఆగమనం తర్వాత క్రైస్తవ మిషనరీలు గిరిజన ప్రాంతాలలో సంక్షేమ కార్యక్రమాలపై ప్రతేక దృష్టి సారించాయి. స్వాతంత్రానికి పూర్వం రోజుల్లో రవీంద్రనాధ ఠాగూర్ తన శాంతినికేతన్ ప్రయోగాలలో గ్రామీణ భారతంలో ఏవిధంగా విద్య మరియు సంస్కృతిలను ఏకీకరణ చేయడంద్వారా గ్రామీణాభివృద్ధిని ఎలా తీసుకురావచ్చో ఆచరణాత్మకంగా చూపించారు. జాతిపిత మహాత్మాగాంధీ తన వార్ధా ప్రయోగంలో ఈ దేశంలోని పేదవర్గాల ప్రజల అభివృద్ధికి గ్రామీణ పరిశ్రమలు ఎలా ఉపయోగపడుతాయో చూపించారు. 19వ శతాబ్ధం యొక్క రెండవ భాగంలో రాజకీయ ఉద్యమాలకు జాతీయ స్పృహగా నిలిచింది. అటువంటి ప్రయత్నాలకు ప్రారంభ ఉదాహరణలుగా **ఈ క్రింది సంస్థలు నిలిచాయి.**

* ఫ్యామిలి ఇన్‌నీడ్ సొసైటి (1858)
* ప్రార్ధనా సమాజం (1864)
* సత్యశోధన్ సమాజ్ (1873)
* ఆర్యసమాజ్ (1875)
* నేషనల్ కౌన్సిల్‌ఫర్ ఉమెన్స్ ఇన్ ఇండియా (1887)

### స్వాతంత్ర్యం తర్వాత స్వచ్ఛంద సంస్థలు

భారతదేశానికి స్వేచ్ఛ లభించిన వెంటనే దేశంలో ఎన్‌జివోలు ఆవిర్భవించాయి. గాంధీజీ యొక్క అనేక మంది అనుచరులు సామాజిక మరియు ఆర్థిక విషయాలపై ప్రభుత్వ కార్యక్రమాలతో సన్నిహితంగా పనిచేయడానికి స్వచ్ఛంద సంస్థలను స్థాపించారు. ఈ ఏజన్సీలు హస్తకళలు, గ్రామీణ పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు లేదా క్రెడిట్ సహకార సంస్థలను వ్యవస్థీకరించాయి.

భారతదేశంలో తరువాతదశ 1900 మొదలుకొని ఏర్పడిన ప్రభుత్వేతర సంస్థల (ఎన్‌జివో) అవతరణ మరియు వాటి విస్తరణ, వృద్ధి జరిగింది. దేశంలోని అణగారిన వర్గాలను ఆదుకోవడానికి ప్రభుత్వ కార్యక్రమాలు సరిపోవని చాలామంది ప్రముఖులు గమనించారు. ఈ విధంగా ఏర్పడిన గ్రూపులు పేదలు భూమిలేనివారి పక్షాన పనిచేసే సంస్థలుగా ఏర్పడ్డాయి. వారిలో ముఖ్యంగా పేదలు, గిరిజనులు, సేద్యపు భానిసలు, సేద్యపు భూమిలేనివారు, మరియు ఇతర సామాజిక వెనుకబడిన వర్గాలవారు ప్రభుత్వం పాటించే విధానాలపట్ల మరియు సామాజిక నిర్మాణం వల్ల అనేక వివక్షలకు గురయ్యేవారు. ఈ వర్గాలకోసం ఎన్‌జిఓలు అట్టడుగు స్థాయిలో పరిమితమైన వనరులతో పనిచేశాయి. కాకపోతే వీరిమధ్య సరియైన సమన్వయం లేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి స్వచ్ఛంద సంస్థయొక్క పాత్రను నిర్వచించడానికి లేదా దాని ప్రాముఖ్యతను గుర్తించడానికి భారత ప్రభుత్వం తక్కువ ప్రయత్నం చేసింది. ఆరవపంచవర్ష ప్రణాళిక (1980-85) మొదలైనకాలంనుండి నూతన ఏరియాలను ప్రభుత్వం గుర్తించి ఎన్‌జివోలను ఆరంగాలలో పనిచేయడానికి ప్రోత్సహించింది. వాటిని ఈ క్రింది విధంగా ప్రభుత్వం గుర్తించింది.

* బ్లాక్‌స్థాయిలో పునరుత్పాదక శక్తి సంఘాల ఏర్పాటుద్వారా అటవీప్రాంతం సహా శక్తియొక్క పునరుత్పాదక వనరుల అభివృద్ధి, శక్తివంతమైన లేదా అభిలాషనీయమైన వినియోగం మరియు అభివృద్ధి.
* కుటుంబసంక్షేమం, ఆరోగ్యం మరియు పోషణ, విద్య మరియు సంబంధిత కమ్యూనిటి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో చేపట్టడం.
* అన్నిరకాల కార్యక్రమాలకోసం ఆరోగ్యం
* నీటివనరుల నిర్వహణ మరియు భూసార పరిరక్షణ
* బలహీనవర్గాల వారికోసం సాంఘీక సంక్షేమ కార్యక్రమాలు
* కనీస లేదా ప్రాథమిక అవసరాల పథకాలను అమలుచేయడం
* వరదలు, తుఫానులు, వంటి విపత్తుల కోసం సంసిద్ధత మరియు వాటి నిర్వహణ
* ఆవరణ వ్యవస్థలను పెంపొందించి గిరిజనాభివృద్ధికి కృషిచేయడం
* పర్యావరణ పరిరక్షణ మరియు సంబంధిత విద్య.

1980వ దశాబ్దంలో స్వచ్ఛంద రంగం త్వరితగతిన పెంపొందించబడి, ప్రత్యేకంగా ఆకర్షించబడి ఉద్యమరూపం దాల్చి మూడు ప్రధాన సమూహాలుగా విభజింపబడింది. వాటిని క్రింది విధంగా పేర్కొనవచ్చు.

1. సంప్రదాయమైన అభివృద్ధి :

ఇందులో గ్రామీణ మరియు పట్టణాభివృద్ధి కార్యక్రమాలు, వ్యవసాయాన్ని అభివృద్ధిచేసే పథకాలు/ కార్యక్రమాలు మరియు ప్రయోగాలు, లైవ్‌స్టాక్ అభివృద్ధి, గ్రామీణ చేనేత మరియు వృత్తి కళాకారులను పెంపొందించడం, తోడ్పడటం.

**ఉదా:** మహారోగి సేవాసమితిని బాబా ఆమ్టేగారు కుష్టురోగుల సహాయార్థం స్థాపించారు.

2. **వాదించే మరియు లాబీయింగ్ కార్యక్రమాలు** : లోతైన పరిశోధనను నిర్వహించడం, లాబీయింగ్ చేయడం, పౌరుల జీవితాలను మెరుగుపర్చడం కోసం శాసనాన్ని మరియు న్యాయ వ్యవస్థలను వినియోగించడం.

**ఉదా:** పర్యావరణ సమస్యలు, పరిస్థితులు, ఆందోళనల కోసం అనీల్‌కుమార్ అగర్వాల్‌చే "సెంటర్ ఫర్‌సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్" స్థాపించబడింది.

**3. క్రియాశీల దృక్పథం గల కార్యక్రమాలు :** ఇందులో చాలా క్రియాశీలకంగా వ్యవహరించే వ్యక్తులు మరియు కార్యక్రమాలు ఉంటాయి. వాలంటీర్లు తమను తాము మరింత క్రియాశీల కార్యకర్తలుగా భావించుకొని పనిచేస్తారు. అహింసాయుతమైన నిరసన తెలిపే కార్యక్రమాలు చేపడుతారు. స్వచ్ఛంద సైనికులు చేపట్టిన దర్నాలు నిరసనలు డాక్యుమెంటేషన్ ద్వారా ప్రచారం చేస్తారు.

**ఉదా :** పర్యావరణ పరిరక్షణకోసం మేథాపట్కర్ స్థాపించిన నర్మదా బచావో ఆందోళన సంస్థను చెప్పవచ్చు.

## 8.5. స్వచ్ఛందసంస్థలు – చట్టపరమైన గుర్తింపులు – ప్రభుత్వవిధానం :

భారతదేశంలో ప్రధానంగా రిజిష్టర్ చేయబడినవి మరియు నమోదుకానివి అనే రెండు రకాల స్వచ్ఛంద సంస్థలు ఉన్నాయి. అలాగే అనేక సంస్థలు తమను తామ ఏ సంస్థ క్రింద నమోదు చేసుకోలేదు. మరియు దాతృత్వ ఉద్ధేశాలనుండి పూర్తిగా బయటికి వెళ్ళాయి. ఇక గుర్తింపు విషయం క్రింది విధంగా ఉంది.

1) 1860 నాటి సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టంక్రింద వీటిని నమోదుచేసుకోవాలి. ప్రతిరాష్ట్రంలో వీటికొరకు ప్రత్యేక సొసైటీ చట్టాలు ఉన్నాయి. ముఖ్య విషయం ఏమిటంటే నమోదు చేయడానికి లేదా నియంత్రించడానికి ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం లేదు.

2) ఇండియన్ ట్రస్టుల చట్టం – 1920 లేదా కంపెనీల చట్టం, 1956లోని సెక్షన్ – 25 ప్రకారం స్వచ్ఛంద సంస్థలు తమ ఉద్దేశం ప్రకారం తమను తాము కంపెనీల రిజిస్ట్రార్ ద్వారా నమోదు చేసుకోవచ్చు. (ప్రస్తుతం అయితే కంపెనీల చట్టం, 2013)

3) ఆదాయపు పన్ను చట్టం, 1961 భారతదేశం అంతటా వర్తించే కేంద్ర చట్టంద్వారా స్వచ్ఛంద సంస్థలు పన్ను మినహాయింపు వంటి ఆర్థిక ప్రయోజనాలు పొందుతారు.

4) ఫారిన్ కంట్రిబ్యూషన్స్ రెగ్యులేషన్ యాక్ట్ (FCRA) దేశమంతా వర్తించే చట్టం విదేశీ నిధులు పొందే స్వచ్ఛంద సంస్థలు తప్పనిసరిగా ఈ చట్టం క్రింద నియంత్రించబడతాయి.

5) భారతరాజ్యాంగం ఆర్టికల్ 19(1)ఇ) సంఘం స్వేచ్ఛను గుర్తిస్తుంది. ఇది భారతీయ పౌరులు కొన్ని పరిమితులతో సంఘాలను ఏర్పాటు చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. కాబట్టి దీని ఆధారంగా, అన్ని స్వచ్ఛంద సంస్థలు, వృత్తి పరమైన సభ్యత్వ సంఘాలు, NGOలు కమ్యూనిటి ఆధారిత సంస్థలు వంటి రకాలను చెప్పవచ్చు.

### స్వచ్ఛంద సంస్థల రకాలు (వర్గీకరణ) :

టాండన్ (2001) స్వచ్ఛంద సంస్థలను ఈ క్రింది విధంగా వర్గీకరించాడు. అవి 1) మతపరమైన సంఘాలు 2) సామాజిక ఉద్యమ సంఘాలు 3) సభ్యత్వ సంఘాలు 4) ఉద్యోగస్వామ్యం, న్యాయవ్యవస్థ వంటి మధ్యవర్తి సంఘాలు. నేటి సమాచార, సాంకేతిక ఆధునికయుగంలో స్వచ్ఛంద సంస్థలను ఈ క్రింది విధంగా చెప్పవచ్చు.

**ఎ) అభివృద్ధి / ప్రగతి సంబంధమైన స్వచ్ఛంద సంస్థలు :**

విశ్వమానవాళికి ఉపయోగపడే వివిధ రకాలైన అభివృద్ధి అవసరాలను గుర్తించి, వాటిని అందరూపొందేందుకు ప్రయత్నం చేసేవి. ముఖ్యంగా మౌలిక అవసరాలను కల్పించేవిగా ఇవి పనిచేస్తాయి.

**బి) చేతనత్వమైన స్వచ్ఛంద సంస్థలు :**

శాసనబద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా మరియు న్యాయబద్ధంగా ప్రజలకు కల్పించబడిన / రావాల్సిన హక్కులను గుర్తించే పనిచేయడం, ప్రచారం చేయడం, దక్కేలాచూడటం, సంఘటితపర్చడం, ఉద్యమాలు చేపట్టడం వంటి లక్షణాలతో ఈ సంస్థలు పనిచేస్తాయి.

**సి) సంక్షేమ పనులు చేసే స్వచ్ఛంద సంస్థలు :**

అనేక దశాబ్దాలనుండి కొన్ని రకాల పీడిత వర్గాలకోసం ఏ లాభాపేక్ష లేకుండా పనిచేసేవి. ఎటువంటి ఆపేక్ష లేకుండా ఇవి లబ్దిదారులకు సేవలను అందిస్తాయి.

**డి) ప్రచారపరమైన సంస్థలు :**

శాస్త్రసంబందమైన, పర్యావరణ హితమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తూ పనిచేస్తుంటాయి.

**ఇ) సంప్రదింపులపరమైన స్వచ్ఛంద సంస్థలు :**

వివిధ వర్గాల మధ్య వారధిగా వ్యవహరిస్తూ సంప్రదింపులద్వారా ఏకీకరణను పూర్తిచేసేందుకు చొరవ చూపిస్తాయి.

**ఎఫ్) అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలు :**

భూగోళంపై ఉన్నా మొత్తం మానవాళి అభివృద్ధి మరియు సంక్షేమంకోసం కృషిచేస్తాయి. దేశాలను, ఖండాలను కలుపుతాయి.

**జి) వృత్తిసంబంధ స్వచ్ఛంద సంస్థలు :**

తమ వృత్తిపరమయిన నైపుణ్యాన్ని తమ సభ్యులకు అందిస్తూ ఉత్పత్తి ప్రమాణాలను పెంపొందించేందుకు కృషిచేస్తాయి.

**9.6. స్వచ్ఛంద సంస్థల లక్షణాలు :** మొత్తంమీద స్వచ్ఛంద సంస్థల నిర్వచనాలను మరియు వివిధ రకాల వివరణలను పరిశీలించిన తర్వాత వాటి లక్షణాలను ఈ క్రింది విధంగా చెప్పవచ్చు.

i) స్వచ్ఛంద సంస్థలకు స్పష్టంగా నిర్వచించిన ఖచ్చితమైన లక్ష్యాలు మరియు ఆశయాలు ఉంటాయి. వీటిని సాధించడానికి సభ్యులందరూ స్వచ్ఛందంగా తరలివస్తారు.

ii) స్వచ్ఛంద సంస్థలు స్పష్టంగా నిర్వచించిన పరిపాలన నిర్మాణం, నిర్వహణ మరియు కార్యనిర్వహక బృందాన్ని కలిగి ఉంటాయి.

iii) ఒక్కరు లేదా కొందరి జోక్యంతో ప్రారంభించబడి, సభ్యుల సభ్యత్వ సహకారంతో ముందుకు సాగుతుంది.

iv) స్వచ్ఛంద సంస్థ దాని సభ్యులు అందించే విరాళాలు మరియు చందాలనుండి ప్రభుత్వం నుండి వచ్చే గ్రాంట్ -ఇన్-ఎయిడ్ నుండి నిధులను సేకరిస్తుంది.

v) సభ్యులు సమూహాలుగా ఏర్పడి, స్వయం సహాయక బృందాలుగా పనిచేస్తూ స్వాలంబనని కలిగిన వారుగా ఉంటారు.

vi) స్వచ్ఛంద సభ్యత్వాన్ని కలిగి ఉన్నాకూడా, ప్రవేశంపై నియంత్రణ ఉంటుంది.

vii) స్వలాభాపేక్షలేని తత్వాన్ని సభ్యులందరూ కలిగి ఉంటూ, ఆదర్శప్రాయమైన విలువలను సభ్యులు, సంస్థలు పాటిస్తారు.

viii) ప్రభుత్వ విభాగాలు కూడా స్వచ్ఛంద సంస్థలను తమ యొక్క అనుషంగిక ఏజన్సీలుగా పరిగణించి, మద్దతుగా పనిచేస్తాయి.

ix) సంస్థలు, సభ్యులు చాలా సందార్భాల్లో ప్రజలతో సన్నిహిత సంబంధాలు, పూర్తి సహకారాన్ని అందిస్తారు.

x) లాంచన ప్రాయనిర్మాణం, స్వయంపాదిత వ్యవస్థను కలిగిఉండి మరియు వనరులను, వ్యవస్థలను సమన్వయం చేసుకొని పనిచేస్తాయి.

xi) సమన్వయం (Co-ordinatiorn) సహకారం (Co-operation) మరియు సంప్రదించుట(Consultancy) సూత్రాలతో పనిచేస్తాయి.

xii) స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వం, వ్యాపార సంస్థలు (స్వదేశీ, విదేశీ) మరియు ఇతర వర్గాల ప్రజలనుండి తమ నిధులను సేకరిస్తుంటాయి.

**స్వచ్ఛంద సంస్థల నిర్మాణం :** స్వచ్ఛంద సంస్థలు తమ స్వంత నిర్మాణాన్ని, ఎజెండాను, కార్యనిర్వహణ తీరును చెప్పే విధానాన్ని క్రిందివిధంగా కలిగి ఉంటాయి. దీనిలో రెండు భాగాలుంటాయి. 1. సాధారణ సభ 2. కార్యనిర్వాహక కమిటీ

**1) సాదారణ సభ :**

ఈ సంస్థలో చేరిన సభ్యులు అందరూ భాగస్వాములే స్వచ్ఛంధ సంస్థల సాధారణ సభలో సభ్యులేకాక లబ్దిదారులు మరియు ఇతర వ్యక్తులు కూడా సభ్యులుగా ఉండే అవకాశం ఉంది.

**2 - కార్యనిర్వాహక కమిటీ :**

సాధారణ సభ ద్వారా కార్యనిర్వాహక కమిటీ ఎంపిక కాబడుతుంది. కార్యనిర్వాహక అధ్యక్షుడు ఒకరు ఉంటారు. మరికొంత మంది కార్యనిర్వాహక సభ్యులుగా కూడా ఉంటారు. ప్రభుత్వం తరపున గౌరవ కార్యనిర్వాహక కమిటీ మెంబర్ కూడా ఉండవచ్చు. తప్పనిసరిగా కోశాధికారి అనే పదవి కూడా ఉంటుంది.

**సాధారణ సభ విధులు :**

i) విధాన పరమైన నిర్ణయాలు తీసుకోవటం.

ii) విధానాల అమలుపై సమీక్ష నిర్వహించడం

iii) వార్షిక ఆధాయ వ్యయాలని అంచనా వేసి ఆమోదం తెలపడం

iv) వార్షిక నివేదికలని ఆమోదించడం

v) కార్యనిర్వాహ వర్గాన్ని ఎంపిక చేయడం, పనితీరుని సమీక్షించడం

vii) సంస్థ నియమ నబంధలని అవసరమైతే మార్పులు చేయడం, కొత్తవి తయారు చేయడం.

**కార్యనిర్వాహాకమిటీ విధులు -**

i) ముసాయిదా విధానాల తయారీ మరియు సాధారణ సభ ముందు ఉంచి, ఆమోదం పొందటం

ii) సాధారణ సభకి జవాబుదారీగా వ్యవహరించడం .

iii) వార్షిక నివేదికలని తయారుచేసి సాధారణ సభ ముందు ఉంచడం. వార్షిక నివేదిక ద్వారా విజయ వైఫల్యాలని ప్రస్తావించడం.

iv) వార్షిక ఆర్థిక ప్రకటన తయారుచేసి సాధారణ సభ ముందు ఉంచడం మరియు దాని ఆమోదం పొందడం

v) కార్యక్రమాల అమలుకు జవాబుదారీగా ఉంటూ లక్ష్య సాధన కొరకు కృషి చేయడం

vi) కార్యక్రమాల అమలుకు అవసరమైన నియమ నిబంధలని తయారుచేసుకోవడం, కార్యక్రమాలని నిర్వహించడం.

**8.7. స్వచ్ఛంద సంస్థల పాత్ర, ప్రయోజనాలు :**

స్వచ్ఛంద సంస్థలు సమాజ అభివృద్ధిని ఒక గొప్ప శక్తిని చేకూర్చుతాయి. రాజ్యం ఒక్కటే మొత్తం సమాజాన్ని బహుళ రీతులలో అభివృద్ధి చేయడానికి కావల్సిన సామర్థ్యం మరియు సమయాలను కలిగి లేదు. అందువలన ప్రభుత్వం తన అధికారిక నిర్మాణానికి వెలుపల ఉన్న ఇతర సంస్థలతో కలిసి భాగస్వామ్యాన్ని ఏర్పరుచుకోవాలి. అప్పుడు మాత్రమే పూర్తిస్థాయిలో తన అభివృద్ధి ప్రయత్నాలను పూర్తిచేయగలదు. రాజ్యం తన అభివృద్ధి గమ్యాలను చేరుకోవడానికి స్వచ్ఛంద సంస్థల సహకారంతో లాంచనేతర పద్ధతులతో పనిచేయడం ఒక ఉత్తమమైన వ్యక్తీకరణగా చెప్పవచ్చు. వారికున్న వ్యక్తిగత సంబంధాల రీత్యా మరియు ప్రజలతో సత్సంబంధాల రిత్యా స్వచ్ఛంద సంస్థలు రాజ్యాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థలు ఈ క్రింది మార్గాల్లో పనిచేస్తున్నాయి.

1) స్వచ్ఛంద సంస్థలు సమాజానికి మరియు ప్రభుత్వానికి మధ్య ఒక లింక్‌గా పనిచేస్తున్నాయి. వారు ఒక విశ్వసనీయమైన సమాచారానికి కేంద్రంగా వ్యవహరిస్తూ మరియు ప్రభుత్వానికి తగిన ఫీడ్‌బాక్ అందిస్తూ, తన అభివృద్ధి ప్రణాళికల రచనలో మరియు ఆచరణలో సహాయం చేస్తున్నాయి.

2) స్వచ్ఛంద సంస్థలు సమాచార వ్యాప్తికి ఒక యంత్రాంగంగా పనిచేస్తున్నాయి. ప్రభుత్వాలు ఎన్ని పనులు మరియు ప్రయత్నాలు చేసినప్పటికీ చదువుకోలేని పేదలు మరియు సరైన అవగాహన లేని చాలామందికి వివిధ అభివృద్ధి పథకాలు మరియు ప్రణాళికల గురించి తెలియదు. ఈ లోటును స్వచ్ఛంద సంస్థలు పూడ్చి, వారికి కావల్సిన జ్ఞానాన్ని వ్యాప్తిచేస్తూ మరియు ప్రజలకు అవసరమైనప్పుడు అందుబాటులో ఉంటాయి.

3) వాలంటరీ వ్యవస్థలు దేశాలలో మరియు ప్రపంచంలో అభివృద్ధి ప్రణాళికలను అట్టడుగు స్థాయికి తీసుకొనిపోయి చాలా మందికి చేరువవుతాయి. ఈ పని కొన్ని ప్రాంతాలలో దృఢమైన ప్రభుత్వాలు కూడ చేయడం కష్టంగా ఉంటుంది.

4) ఈ సంస్థలు వివిధ అభివృద్ధి ప్రణాళికలు మరియు కార్యక్రమాలను అమలు చేయడంలో కూడ తమ తోడ్పాటును అందిస్తాయి. ఉదా॥ రాజస్థాన్ రాష్ట్రంలోని అక్షయ్ పాత్ర స్వచ్ఛంద సంస్థ జైపూర్‌లో మధ్యాహ్న

భోజన పథకాన్ని అమలు చేయడంలో ప్రభుత్వానికి సహాయం చేస్తున్నది.

5) స్వచ్ఛంద సేవకుల వ్యక్తిగత సంబంధాల కారణంగా, వారు పబ్లిక్ మరియు సమాజంలో ఉన్న వనరులను బాగా సమీకరించగలరు. కోవిడ్ – 19 కాలంలో స్వచ్ఛంద సేవకులు / సంస్థలు వనరుల సమీకరణకోసం గొప్ప శక్తిగా ముందుకు వచ్చారు.

6) ప్రజల అవసరాలు మరియు డిమాండ్‌ల పట్ల వారి నిరంతర అవగాహన మరియు అనుసరణ ప్రభుత్వం మరియు పాలనా వ్యవస్థ అప్రమత్తంగా ఉండేలా మరియు ప్రతిస్పందించేలా చేస్తుంది.

ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిఐఎల్) సమాచార హక్కు వంటి పరిపాలన చర్యలు అభివృద్ధి, ప్రణాళికలకోసం వ్యవస్థను సున్నితం చేసిన అంశాలుగా చేశారు. వీరి ప్రచారం నిజమైన లబ్దిదారుల పక్షాన పోరాడుతూ ప్రజలకు సత్ఫలితాలను అందించారు.

7) ప్రకృతి విపత్తుల సమయంలో, స్వచ్ఛంద సంస్థలు స్థానిక వనరులను సమీకరించడం ద్వారా, అలాగే వాటిని ఎదుర్కొనడానికి అంతర్గత ఏర్పాట్లును అందించడం ద్వారా వేగవంతమైన మరియు త్వరితగతిన చర్యలలో / పనులలో సహాయపడుతాయి.

8) స్వచ్ఛంద సంఘాలు ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడానికి మరియు వ్యక్తుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన వేదికలుగా పనిచేస్తున్నాయి. వారు వ్యక్తిగత శక్తులను సమిష్టిగా మార్చుకుంటూ, సమాజం యొక్క మరింత ఉపయోగకరమైన ప్రయోజనంకోసం వాటిని సమీకరించుతారు.

9) వాలంటరీ వ్యవస్థలు సమాజంలో వైవిధ్యాన్ని మరియు ఓపెన్‌మైండ్‌నెస్‌ను ప్రోత్సహిస్తాయి. జాతి, మత, భాషా, సాంస్కృతిక మరియు ఇతర గుర్తింపులను బలోపేతంచేస్తూ కాపలాగా వ్యవహరిస్తాయి.

10. స్వచ్ఛంద సంస్థలు వారు అందించే సేవలను ప్రభుత్వం అందించే కేంద్రీకృత సేవలకు ప్రత్యామ్నాయంగా పనిచేస్తూ మరింత లక్ష్యాత్మకంగా మరియు సులభతరంగా అందిస్తాయి.

11) స్వచ్ఛంద సేవా సంస్థల కార్యకలాలపాలు పౌరులకు సమాజంలోని అన్ని కోణాల్లో స్ఫూర్తినిస్తాయి. రాజ్య అధికారం మరియు చారిటీని కాదనకుండా వారి పరిధిలో పనిచేస్తాయి.

12) ప్రజలకు జవాబుదారీగా ఉండేలా ప్రభుత్వాలు మరియు మార్కెట్ చేయకలిగిన ఉపకరణాలను స్వచ్ఛంద సంస్థలు సృష్టిస్తాయి.

**స్వచ్ఛంద సంస్థలని ప్రభావితం చేస్తున్న ఇటీవలి పరిణామాలు :**

ప్రభుత్వం FCRA (Foreign contribution Reg Regulation Act) 2010, 2016లో సవరించబడింది. దీని వలన లాభాపేక్షలేని సంస్థలు, రాజకీయ పార్టీలు మరియు ఎన్నికల్లో పోటీ చేసే అభర్యులు వార్తాపత్రికలు, ప్రభుత్వఉద్యోగులు మొదలైన వాటికి విదేశీ కంపెనీలు (50 వాటాలో) విరాళాలు నిర్వచించబడ్డాయి

ఈ సవరణ రాజకీయ పార్టీలు వంటి భారతీయ అనుబంధ సంస్థలు విదేశీ సహాయాన్ని అంగీకరించడాన్ని చట్టబద్ధం చేసింది.

అలాగే, NGO లు విదేశీ నిధులను మరింత సులభంగా పొందేందుకు అనుమతించింది. అయితే వారు ముందుగా కేంద్ర హోంశాఖ నుండి అనుమతి పొందవలసి ఉంటుంది. Foreign contribution Regulation Act (FCRA) మరియు NGO (మినిస్ట్రీస్ ఆఫ్ హోమ్) యొక్క సమ్మతి - చట్టం ప్రకారం విదేశీ సహకారాన్ని అంగీకరించే NGO MHA లో నమోదు చేసుకోవాలి మరియు అటువంటి సహకారాన్ని గుర్తించబడిన బ్యాంకుల ద్వారా మాత్రమే అంగీకరించవచ్చు.

ఏదైనా విదేశీ సహకారాన్ని స్వీకరించిన తర్వాత 30 రోజులలోపు NGO కేంద్రప్రభుత్వానికి నివేదించాలి.

వార్షిక నివేదికలను NGO లు MHA కి ఫైల్ చేయాలి. వారు తప్పనిసరిగా విదేశీ సహకారం ఎలా ఉంటుంది, ఏ మూలం నుండి అది స్వీకరించబడింది. ఏ ప్రయోజనం కొరకు స్వీకరించబడింది మరియు ఎలా ఉపయోగించబడింది అనే విషయాలపైన నివేదించాలి.

* NGO లు FCRA కి కట్టుబడి ఉండకపోతే, ప్రభుత్వం వారికి జరిమానా విధించవచ్చు. ఉదాహరణకు, NGO లు వార్షిక రిటర్న్లను ఫైల్ చేయకపోతే ప్రభుత్వం - షోకాజ్ నోటీసు జారీ చేయబడుతుంది మరియు తరువాత వారి విదేశీ లైసెన్స్‌లను సస్పెండ్ చేయవచ్చు లేదా రద్దు చేయవచ్చు.

ఏప్రిల్ 2022, తీర్పుతో సుప్రీంకోర్టు, సబ్ గ్రాంటింగ్, అడ్మినిస్ట్రేటివ్ ఖర్చులు మరియు బ్యాంకింగ్ పై భారమైన నిబంధనలలో సహా సెప్టెంబరు 2020 నాటి నిర్బంధ FCRA సవరణల యొక్క చాలా నిబంధనలను సమర్థించింది.. అంతర్జాతీయ చట్ట సూత్రాలకు విరుద్ధంగా NGO లకు విదేశీ నిధులను పొందే హక్కు లేదని తీర్పు చెప్పింది.

NGO లు RTI చట్టానికి లోబడతాయా?

సమాచార హక్కు (RTI) చట్టం, 2005 పకారం, సుప్రీం కోర్టు 2021 లో తీర్పు ఇచ్చిన ప్రకారం NGO లు ప్రభుత్వం నిధులు 50% కంటే ఎక్కువ పొందుతున్నట్లు అయితే సమాచార హక్కు పరిధిలోకి వస్తాయి.

సెంట్రల్ స్టాటిస్టికల్ ఆఫ్ ఇండియా 2009 లో భారతదేశంలో - 3.3 మిలియన్ల NGOలు నమోదయ్యాయని ప్రకటించింది, ఇప్పుడు 1,43,946 NGO లు నమోదు అయ్యాయని నీతి ఆయోగ్ NGO దర్పణ్ పోర్టల్ లో పేర్కొంది. ఆదాయ పన్ను శాఖ ప్రకారం 180,000 పన్ను మినహాయింపు సంస్థలు మనదేశంలో కొనసాగుతున్నాయి.

**ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ మూసివేత :**

సెప్టెంబర్ 2020 చివరిలో ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తన కార్యకలాపాలపై ప్రభుత్వ ఒత్తిడి కారణంగా భారతదేశంలో తన కార్యకలాపాలను మూసివేసింది. ఆమ్నెస్టి ఇంటర్నేషనల్ యొక్క పని, ప్రపంచంలోని ఇతర

ప్రాంతాల మాదిరిగానే, సార్వతిక మానవ హక్కులను సమర్థించడం మరియు వ్యక్తిగతంగా అన్యాయాన్ని తీసుకునే వ్యక్తుల ప్రపంచ ఉద్యమాన్ని నిర్మించడం. ఇవి భారత రాజ్యాంగంలో పొందుపరచడిన అదే విలువలు మరియు బహువచనం, సహనం మరియు భిన్నాభిప్రాయాల యొక్క సుదీర్ఘమైన మరియు గొప్ప భారతీయ సాంప్రదాయం నుండి ప్రవహిస్తాయి. అయినప్పటికీ, అమ్నెస్టీ తన భారతీయ కార్యకలాపాలకు రాష్ట్రం నుండి పెరుగుతున్న కష్టాలను మరియు ప్రతిఘటనను ఎదుర్కొంది. మరియు వివిధ దేశీయ పరిమితులను ఉల్లంఘించినట్లు ఆరోపించబడింది. సెప్టెంబర్ 2022, సెంటర్ ఫర్ రీసెర్చ్ (CPR), అలాగే ఆక్స్‌ఫామ్ ఇండియా మరియు ఇండిపెండెంట్ అండ్ పబ్లిక్-స్పిరిటెడ్ వీడియా ఫౌండేషన్ (IPSMF) స్వతంత్ర జర్నలిజానికి నిధులు సమకూర్చే సంస్థ) కార్యాలయాలపై పన్ను శాఖ దాడులు నిర్వహించింది. హార్యానా, మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్, ఉత్తరప్రదేశ్ మరియు గుజరాత్‌లలో. "గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు ఇతర నిధులు సమకూర్చడంపై కారణంగా దాడులు చేసింది.

### దేశంలో స్వచ్ఛంద సంస్థల పనితీరు :

ప్రగతి పాలనలో వివిధ ప్రణాళికలు మరియు కార్యక్రమాలు రూపొందించబడిన తర్వాత వ్యక్తుల ప్రమేయాన్ని డిమాండ్ చేస్తుంది. వివిధ కార్యక్రమాలను అభివృద్ధి చేయడం, అమలు పర్చడం మరియు పర్యవేక్షించడంతో ప్రజలను నిమగ్నంచేసే సూక్ష్మస్థాయి సంస్థల అవసరాన్ని నెరవేర్చడంలో స్వచ్ఛంద సంస్థలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అవి ప్రజలకు విద్య, ఆరోగ్యం మొదలైన సంక్షేమం అందించడంలో నిమగ్నమై ఉన్నాయి. ఇంకా కొన్ని స్వచ్ఛంద సంస్థలు సాంకేతిక పరిజ్ఞానం, ఎరువులు, విత్తనాలు మొదలైన సమాజ అభివృద్ధి అవసరాలపై దృష్టి సారిస్తున్నాయి.

### అభివృద్ధి యొక్క మొదటి దశ :

ప్రజలను సమీకరించడం మరియు వారి చైతన్య అవగాహనను పెంపొందించడం ఇది అభివృద్ధి సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వడానికి ముఖ్యంగా దోపిడీకి గురైన ప్రత్యేక వర్గాలకు సామాజిక న్యాయం మరియు అవకాశాలను కల్పించడానికి ఉపయోగపడుతుంది. వాలంటీర్ల వ్యవస్థలు వ్యాప్తిమరియు అభివృద్ధి చూసినట్లయితే అన్ని రంగాలలో బహుముఖంగా విస్తరించి, భారీ మొదలుకొని భిన్నస్థాయివరకు, ప్రాంతీయ స్థాయి మొదలుకొని జాతీయ సరిహద్దులను దాటి అంతర్జాతీయ వరకు వివిధ స్వచ్ఛంద సంస్థలు బహుముఖ అభివృద్ధికి తోడ్పడుతున్నాయి.

భారతదేశంలో కొన్ని అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్తలు కూడ ముఖ్యమూన పాత్ర పోషిస్తున్నాయి. గ్రీన్ పీస్ అనే స్వచ్ఛంద సంస్థ స్థిరమైన అభివృద్ధి మరియు వాతావరణ మార్పులకు సంబందించిన సమస్యలకోసం పనిచేస్తున్నది. కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రచారం చేస్తుంది. వరల్డ్‌వైల్డ్‌లైఫ్ ఫండ్ (WWF) స్వచ్ఛంద సంస్థ మరొకటి ఈ సంస్థ భూమియొక్క జీవవైవిధ్యాన్ని రక్షించడం మరియు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడం లేదా రూపుమాపడం అలాగే కాలుష్యాన్ని ఎదుర్కోవడం మరియు పర్యావరణ హితమైన పాలన కోసం మెరుగైన విధానాన్ని రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. యాక్షన్ ఎయిడ్ (Action Aid) అనేది ప్రపంచ వ్యాప్తంగా 40కిపైగా దేశాల నెట్‌వర్క్‌తో కూడిన స్వచ్ఛంద సంస్థ. ఇది భారతదేశంలోని అట్టడుగు మరియు వెనుకబడిన

వర్గాల అభ్యున్నతికి కృషిచేస్తుంది. ఈ సంస్థ పేదరిక నిర్మూలన, బాలలను పారిశ్రామికవేత్తలను పెంపొందించడానికి కృషిచేస్తున్నది.

పీపుల్ ఫర్ ది ఎథికల్ ట్రీట్‌మెంట్ (PETA) అనే స్వచ్ఛంద సంస్థ జంతువుల దుర్వినియోగానికి వ్యతిరేకంగా వాటి హక్కుల గూర్చి వాటిపైచేసే ప్రయోగాల గూర్చి, వినోదాల గూర్చి పోరాడుతూ సమాజంపై తనదైన ముద్రను వేసింది.

సలాం బాలక్ ట్రస్ట్ వంటి వివిధ స్వచ్ఛంద సంస్థలు నిర్దిష్ట లక్ష్య సమూహాలకు తమ కార్యకలాపాలన్నీ అంకితం చేశారు. ఈ సంస్థ వీధి బాలలకు వృత్తిపరమైన టూరిస్ట్ గైడ్‌లుగా మారడానికి శిక్షణనిస్తున్నాయి. బాలల హక్కులు మరియు మీరు (child rights and you - CRY) అనేది బాలలకోసం పనిచేసే మరొక స్వచ్ఛంద సంస్థ. భారతదేశంలోని ప్రతిబిడ్డ పూర్తి బాల్యాన్ని ఆనందించేలా ఈ సంస్థ పనిచేస్తుంది. అంతేకాక పిల్లల అక్రమరవాణా, బాల్య వివాహాలు, బాలకార్మికులు, పోషకాహారలోపం, మరియు పిల్లల విద్యవంటి సమస్యలను తీసుకొని పనిచేస్తుంది. హెల్పేజ్ ఇండియా అనేది సీనియర్ సిటిజన్ల కోసం పనిచేసే మరొక స్వచ్ఛంద సంస్థ. వయోవృద్ధులకు అవసరమైన ఆహారం, మరియు వైద్య సంరక్షణ వంటి ప్రాథమిక సౌకర్యాలను అందిస్తుంది. అలాగే CARE (కేర్) అనే మరొక స్వచ్ఛంద సంస్థ మహిళలు మరియు బాలికల ఉద్ధరణ మరియు న్యాయం చేయడానికి అంకితంగా పనిచేస్తున్న మరొక స్వచ్ఛంద సంస్థ. ఈ సంస్థ మహిళల ఆరోగ్యం, విద్య, నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధికల్పన వంటి వాటి గూర్చి కృషి చేస్తుంది. "ఒక మార్పు చేయండి (make a difference)" పిల్లల అభివృద్ధికోసం పనిచేసే మరొక సంస్థ. ఈ స్వచ్ఛంద సంస్థ పిల్లలను వివిధ దోపిడీలనుండి కాపాడుతూ, వారందరూ నూతన జీవితం ప్రారంభించడానికి కావల్సిన పున:శ్చరణను మరియు శిక్షణను అందిస్తుంది. మహిళల అభ్యున్నతికోసం మాత్రమే కొన్ని సంస్థలు పనిచేస్తున్నాయి. కొన్ని సంస్థలు యాసిడ్ దాడికి గురైన వారిపై దృష్టిపెడుతాయి. వారికి అవసరమైన నైపుణ్యాలు, వృత్తిపరమైన శిక్షణ మరియు విద్య, అలాగే మానసిక సలహాలను, మద్దతును అందించడంద్వారా పునరావాసం కోసం కృషి చేస్తున్నాయి.

కొన్ని రకాల స్వచ్ఛంద సంస్థలు, విద్య, పర్యావరణం వంటి నిర్దిష్ట రంగాలకోసం మాత్రమే పనిచేస్తున్నాయి. "వాలంటీర్ లడఖ్" అనేది ఆ ప్రాంతంలోని జనాభాకు స్థిరమైన అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణకోసం పనిచేస్తూ, అవగాహన కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థ. అలాగే తమిళనాడు రాష్ట్రంలో పర్యావరణ అభివృద్ధికి పాటుపడుతున్న మరొక స్వచ్ఛందసంస్థ సాదన ఫారెస్ట్. ఇది పిల్లల మరియు గ్రామస్థులకు విద్యను అందించడంద్వారా స్థిరమైన అభివృద్ధిపై దృష్టిపెడుతుంది. మానవ అల (Human wave) అనేది పశ్చిమ బెంగాల్‌లో ఆరోగ్యరంగంకోసం పనిచేసే మరొక స్వచ్ఛందసంస్థ. రాబిన్‌హుడ్ ఆర్మీ అనేది అందరికీ ఆహారం అనే లక్ష్యంతో పనిచేసే స్వచ్ఛందసంస్థ. ఇదినైట్ షెల్టర్‌లలో నివసించే అవసరమైన వివిధ వ్యక్తులకు ఆహారాన్ని అందిస్తుంది. నిరాశ్రయులైన కుటుంబాలు, అనాధలు, మరియు ప్రభుత్వ ఆసుపత్రులకు సహాయం చేస్తుంది. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లోని సేవా మందిర్ విద్య మహిళా సాధికారత, ఆరోగ్య సంరక్షణ మరియు పిల్లల అభివృద్ధికి సంబందించిన అనేక సేవలను అందిస్తుంది.

## 8.9 స్వచ్ఛంద సంస్థలు సవాళ్ళు సమస్యలు

ఏ స్వచ్ఛంద సంస్థ అయినా దాని లక్ష్యాలను సాధించడానికి వాలంటీర్ల సమయం, కృషి మరియు శ్రమపై ఆధారపడి అనేక నిరంతర సమస్యలను కలిగి ఉంటుంది. ఒక కారణం కోసం ప్రజలను సమీకరించడం

నుండి వ్యవస్థలో మద్దతు పొందడం. అంత తేలికైన పనికాదు. నిధులు, విధులు, మరియు నిబంధనలకు సంబంధించి వారు అనేక సవాళ్లను ఎదుర్కొంటారు. దీర్ఘకాలిక లక్ష్యాలు మరియు వ్యక్తిగత సభ్యుల అవసరాలను తీర్చడం, సభ్యుల ప్రయోజనాలు మరియు ప్రజా ప్రయోజనాలను సమతుల్యం చేయడం, విరుద్ధమైన, ఆసక్తుల నేపథ్యంలో ప్రాధాన్యతలను ఏర్పరచడం సభ్యుల స్వచ్ఛంద సేవకులను నిర్వహించడం మరియు చెల్లింపు ఉద్యోగులను ఏకీకృతం చేయడం వంటివి అసోసియేషన్ సంస్థల యొక్క ఐదు ప్రధాన సమస్యలు.

ఉదయపూర్‌లోని సేవా మందిర్ విద్య, మహిళా సాధికారత ఆరోగ్య సంరక్షణ మరియు పిల్లల అభివృద్ధికి సంబంధించిన అనేక సేవలను అందిస్తుంది. స్వచ్ఛంద సంఘాలు మానవుల కోసం పనిచేస్తాయి మరియు మొత్తం పర్యావరణ వ్యవస్థ కోసం శ్రద్ధ వహిస్తాయి. ఆటువంటి స్వచ్ఛంద సంఘం పీపుల్ ఫర్ ది. ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్ (PETA) ఇది జంతువుల దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోరాడుతుంది. మరియు వాటిని వివిధ ప్రయోగాల నుండి కాపాడుతుంది లేదా వినోద మూలంగా ఉపయోగించబడుతుంది. జంతువుల హక్కుల గురించి విస్తృతంగా ప్రచారం చేయడం– సమాజంపై గణనీయమైన డెంట్ చేసింది.

### స్వచ్ఛ రంగంపై జాతీయ విధానం :

అభివృద్ధి ప్రక్రియలో స్వచ్ఛంద రంగాన్ని భారత ప్రభుత్వం సముచితంగా గుర్తించింది. కాబట్టి ప్రభుత్వం 2007 లో స్వచ్ఛంద రంగంపై జాతీయ విధానాన్ని అవలంభించారు. ఇది స్వచ్ఛంద రంగం యొక్క ముఖ్యమైన భాగాన్ని ఇలా పేర్కొంది. పేదరికం, లేమి. వివక్ష మరియు మినహాయింపు వంటి మార్గాల ద్వారా వినూత్న పరిష్కారాలను కనుగొనడంలో స్వచ్ఛంద రంగం గణనీయంగా దోహదపడింది. అవగాహన పెంపొందించడం సామాజిక సమీకరణ, సేవా కార్యక్రమాలు, శిక్షణ పరిశోధన మరియు న్యాయవాదం. స్వచ్ఛంద రంగం ప్రజలకు మరియు ప్రభుత్వానికి మద్య సమర్థవంతమైన రాజకీయేతర లింక్‌గా ఉంది. ఈ విధానం వివిధ రంగాలలో స్వచ్ఛంద రంగం యొక్క –ముఖ్యమైన పాత్రను గుర్తిస్తుంది. మరియు పెరుగుతున్న అవసరాన్ని ధృవీకరిస్తుంది. స్థానిక, ప్రాంతీయ మరియు జాతీయ స్థాయిలలో ఈ విధానం ఒక అనుకూల వాతావరణాన్ని నెలకొల్పడం, అభివృద్ధిలో స్వచ్ఛంద రంగం యొక్క భాగస్వామ్యాన్ని నిర్ధారించడం మరియు స్వచ్ఛంద రంగాన్ని బలోపేతం చేయడం గురించి మాట్లాడుతుంది. ఈ విధానం ద్వారా ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు స్వయంప్రతిపత్తి మరియు గుర్తింపును కాపాడాలని కోరుతుంది. అది కూడా ఉద్దేశించబడింది. స్వచ్ఛంద రంగం. విదేశాల నుండి వనరులను సమీకరించే చట్టబద్దమైన వేదికను అందించడానికి స్వచ్ఛంద రంగం భాగస్వామ్యంతో ప్రభుత్వం పని చేసే వివిధ వ్యవస్థలను గుర్తించేందుకు కూడా ఇది ఎదురుచూస్తోంది. ఇది బాధ్యతాయుతమైన మరియు పారదర్శకమైన పాలనా వ్యవస్థను కలిగి ఉండేలా స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహిస్తుంది. సొసైటీలు, ట్రస్టులు మరియు లాభాపేక్ష లేని సంస్థలు వంటి వివిధ రకాల స్వచ్ఛంద సంస్థలను నమోదు చేయడానికి ఇది సరళమైన మరియు ఉదారవాద కేంద్ర చట్టాన్ని కూడా అందిస్తుంది. అందువల్ల ఈ విధానం అభివృద్ధి కార్యక్రమాలలో స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే నిర్మాణాత్మక పాత్రకోసం ఎదురుచూస్తోంది.

* ప్రతి స్వచ్ఛంద సంస్థ పారదర్శకంగా, జవాబుదారీగా మరియు భాగస్వామ్యాన్ని కలిగి ఉండాలి
* తప్పనిసరిగా రిజిస్ట్రేషన్, టాక్సేషన్ FCRA మొదలైన అన్ని తప్పనిసరి నియమాలను పూర్తిచేయాలి

* తప్పనిసరిగా దాని ఆడిట్ చేసిన ప్రకటన మరియు వార్షిక నివేదికలను బహిరంగ పరచాలి

* అన్ని స్వచ్ఛంద సంస్థలు తప్పనిసరిగా క్రియాశీల పాలక మండలిని కలిగి ఉండాలి. దాని ప్రొసీడింగ్స్ తగిన విధంగా నమోదు చేయాలి.

* ఇది సమాచార హక్కు చట్టం కింద సంబంధిత సమాచారాన్ని అందచేయాలి

* ప్రతి స్వచ్ఛంద సంస్థ తప్పనిసరిగా కార్యాచరణ సమస్యలపై విధానాలను కలిగి ఉండాలి.

దేశం యొక్క విశ్వవిద్యాలయ సామాజిక-ఆర్థిక అభివృద్ధిలో స్వచ్ఛంద రంగం యొక్క పాత్రను భారత ప్రభుత్వం గుర్తించింది ఇందుకోసం నీతి ఆయోగ్ ప్రత్యేక స్వచ్ఛంద సెల్‌ను ఏర్పాటు చేసింది. దీని ప్రధాన విధులు స్వచ్ఛందరంగానికి సంబంధించిన విధాన మార్గదర్శకాల తయారీ, స్వచ్ఛంద రంగంపై జాతీయ విధానం యొక్క కార్యాచరణ 2007, స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రభుత్వం యొక్క వివిధ పథకాల అమలు కోసం మార్గదర్శకాల సాధన, NGO లు / స్వచ్ఛంద సంస్థల డేటాబేస్ నిర్వహణ మొదలైనవి.

ఇది NGO దర్పణ్ పోర్టల్‌ను నిర్వహిస్తుంది. ఇది స్వచ్ఛంద సంస్థల NGO ఎలక్ట్రానిక్ డేటాబేస్ గా పని చేస్తుంది. ప్రభుత్వంతో కలిసి పనిచేయాలనుకునే లేదా FCRA నంబర్లను దరఖాస్తు / పునరుద్ధరణ చేయాలనుకునే అన్ని స్వచ్ఛంద సంస్థలు ఈ పోర్టల్లో ముందుగా నమోదు చేసుకోవాలి.

## 8.9. సారాంశం :

ఈ విధంగా స్వచ్ఛంద సంస్తలు రాజ్య అభివృద్ధి ప్రనాళికలను పూర్తిచేస్తాయి. మరియు అవి ఒకదానిత ఒకటి పోటీపడవు. రెండూ ఒకే విధమైన లక్ష్యాలను పంచుకుంటాయి. కాని దానిని సాదించే వేర్వేరు విధానాలు ఉన్నాయి. పేదరికం, అజ్ఞానం, నిరుద్యోగం, లింగ సమస్యలు, ఆరోగ్యం, పర్యావరణం మొదలైన అభివృద్ధి సమస్యల పరిణామాన్ని దృష్టిలో ఉంచుకొని రాజ్యం / ప్రభుత్వం మాత్రమే వాటిని పరిష్కరించదు. అందువల్ల అభివృద్ధి లక్ష్యాలను సాదించడానికి రాజ్యం తప్పనిసరిగా వాటిని చేర్చుకోవాలి. మరియు చానలైజ్ చేయాలి. అభివృద్ధి ప్రణాళికలతో వాటిని కూడా చేర్చాలి. అలాగే రాజ్యాల స్వచ్చంద సంస్థల విధులను, నిధులను, జవాబుదారీతనాన్ని మరియు వాటియొక్క పారదర్శకతను కూడా నిర్ధారిస్తుంది. అభివృద్ధి పాలనలో స్వచ్ఛంద సంస్థల పాత్ర మరింత ముఖ్యమైనది మరియు సమగ్రమైనది. వారు ప్రభుత్వ థింక్ ట్యాంకర్‌గా వ్యవహరిస్తారు. వినూత్నమైన ప్రత్యామ్నాయాలను అందిస్తారు. అభివృద్ధి ప్రక్రియ సమాజ సాధికారతను మరియు బాగస్వామ్యాన్ని నిర్ధారిస్తారు. ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థల మధ్య ఆరోగ్యకరమైన సంబంధాన్ని నెలకొల్పడం ఇద్దరికీ అవసరం అని చెప్పవచ్చు.

## 8.10. ముఖ్యపదకోశం

1. **జాతీయ విధానం** అనేది ఒక నిర్దిష్ట లక్ష్య సాధనలో జాతీయ ప్రభుత్వం అనుసరించిన సూత్రాలు మరియు విస్తృతమైన చర్యను కలిగి ఉన్న ప్రకటన . వారు పేర్కొన్న ఫలితాన్ని సాధించే దిశగా నిర్ణయం తీసుకోవడానికి మార్గనిర్దేశం చేయడానికి ఉపయోగిస్తారు.

**2.National Policy :**

కమ్యూనిటీ-ఆధారిత సంస్థలు స్థానిక లాభాపేక్షలేని సమూహాలు, ఇవి స్థానిక స్థాయిలో సమాజంలో మెరుగుదలలను సృష్టించడానికి పనిచేస్తాయి. అవి ప్రాథమికంగా ఒక అధికారిక సంస్థ రూపంలో ఉన్న సమాజ అభివృద్ధి ప్రక్రియ. వారు సాధారణంగా స్థానికంగా ఏర్పడతారు, స్థానిక సిబ్బందిగా ఉంటారు మరియు వారి విధులు వారు పనిచేసే ప్రదేశానికి ప్రత్యేకమైనవి. 29 మే, 2021

**3. Community based organisations**

ప్రభుత్వేతర సంస్థ అనగా ఒక సంస్థ ఇది ఒక ప్రభుత్వం ఒక భాగమో లేదా ఒక సంప్రదాయ లాభాపేక్ష వ్యాపారమో కాదు. ప్రభుత్వేతర సంస్థను ఆంగ్లంలో నాన్-గవర్నమెంటల్ ఆర్గనైజేషన్ అంటారు. వికీపీడియా

**4. Non governmental organisations**

స్వచ్ఛంద సంస్థ లేదా స్వచ్ఛంద సంస్థ అనేది దాతృత్వం మరియు సామాజిక శ్రేయస్సు ప్రధాన లక్ష్యాలు. స్వచ్ఛంద సంస్థ యొక్క చట్టపరమైన నిర్వచనం దేశాల మధ్య మరియు దేశంలోని కొన్ని సందర్భాల్లో ప్రాంతాల మధ్య మారుతూ ఉంటుంది. నియంత్రణ, పన్ను చికిత్స మరియు స్వచ్ఛంద సంస్థలను ఛారిటీ చట్టం ప్రభావితం చేసే విధానం కూడా మారుతూ ఉంటాయి.

**5. Charity Organisations**

FCRA అనేది ఫారిన్ కంట్రిబ్యూషన్ (నియంత్రణ) సవరణ చట్టం, 2020. విదేశీ విరాళాలు అంతర్గత భద్రతను ప్రతికూలంగా ప్రభావితం చేయకుండా ఉండేలా FCRAచే నియంత్రించబడతాయి. 2010లో, విదేశీ విరాళాలను నియంత్రించేందుకు అనేక కొత్త చర్యల ద్వారా ఇది సవరించబడింది. ఇది వాస్తవానికి 1976లో ఆమోదించబడింది. విదేశీ విరాళాలను స్వీకరించే అన్ని సంఘాలు, సమూహాలు మరియు NGOలు FCRAకి లోబడి ఉంటాయి. ఈ రకమైన అన్ని NGOలు తప్పనిసరిగా FCRA క్రింద నమోదు చేయబడాలి. ప్రారంభ రిజిస్ట్రేషన్‌లు ఐదేళ్లపాటు చెల్లుబాటు అవుతాయి మరియు అవి అన్ని అవసరాలకు అనుగుణంగా ఉంటే వాటిని పునరుద్ధరించవచ్చు. సామాజిక, విద్యా, మత, ఆర్థిక మరియు సాంస్కృతిక ప్రయోజనాల కోసం రిజిస్టర్డ్ అసోసియేషన్ల ద్వారా విదేశీ విరాళాలను స్వీకరించవచ్చు.

## 8.11 స్వీయమదింపు ప్రశ్నలు

**I ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు వ్రాయుము**

1. భారతదేశంలో స్వచ్ఛంద సంస్థల పాత్రపై ఒక వ్యాసం వ్రాయుము?
2. స్వచ్ఛంద సంస్థల వలన కలిగే ప్రయోజనాలను చర్చించండి?

**II ఈ క్రింది ప్రశ్నలకు సంక్షిప్త సమాధానాలు వ్రాయుము**

1. స్వచ్ఛంద సంస్థల రకాలను గూర్చి వ్రాయుము?
2. స్వచ్ఛంద సంస్థల ముఖ్య లక్షణాలను చర్చించండి?

## 8.12 ఉపయుక్త గ్రంథాలు


1. Bhattacharya, Mohit.1987. "Voluntary Associations Development and the State", Indian Journal of Public Administration; Vo1.'33, July-Dec., pane 383-94 : IlPA
2. Billis, D. (2010) Hybrid Organizations and the Third Sector: Challenges for Practice, Theory and Policy. Basingstoke: Palgrave Macmillan.
3. Brautigam, Deborah. 1991. "Development, Institutional Pluralism and the Voluntary Sector." Paper for World Bank, EXTIE. Washington, D.C.
4. Brest, P. (2012) A decade of outcome-oriented philanthropy. Stanford Social Innovation Review,Spring 2012.
5. Centre for Social Justice (2014) Social Solutions: Enabling Grassroots Charities to Tackle Poverty. London: Centre for Social Justice

# పాఠము -9
# పబ్లిక్ కార్పొరేషన్స్

**లక్ష్యాలు :**

విద్యార్థులు ఈ పాఠ్యాంశాన్ని చదివిన తర్వాత విద్యార్థులు ఈ క్రింది అంశాలపై పట్టుసాధిస్తారు.

- పబ్లిక్ కార్పొరేషన్ భావనను అర్థవివరణను, సిద్ధాంతిక ఏర్పాటును గురించి తెలుసుకుంటారు
- ప్రభుత్వ కార్పొరేషన్ ముఖ్య లక్షణాలను గుర్తించగలుగుతారు
- పబ్లిక్ కార్పొరేషన్ వలన గల ప్రయోజనాలు, లోపాలు అవగాహన చేసుకుంటారు
- భారతదేశంలో పబ్లిక్ కార్పొరేషన్‌ల మీద నియంత్రణను ఎలా చేస్తారో తెలుసుకుంటారు.

**పాఠ్యంశ విషయ నిర్మాణ క్రమం**

9.1 పరిచయం

9.2. పబ్లిక్ కార్పొరేషన్ సైద్ధాంతిక దృక్పథాలు

9.3. ప్రభుత్వ పాలన శాస్త్రం పబ్లిక్ కార్పొరేషన్

9.4. పబ్లిక్ కార్పొరేషన్ - అర్థవివరణ & నిర్వచనాలు

9.5. పబ్లిక్ కార్పొరేషన్ వలన

ఎ) ప్రయోజనాలు

బి) విమర్శలు

9.6. భారతదేశంలో పబ్లిక్ కార్పొరేషన్‌ల మీద నియంత్రణ

9.8. సారాంశం

9.9. స్వీయమదింపు ప్రశ్నలు

9.10. ఉపయుక్త గ్రంథాలు

**9.1. పరిచయం :**

పబ్లిక్ కార్పొరేషన్‌లు లేదా చట్టబద్ధ కార్పొరేషన్‌లు పౌరులందరికి వివిద రకాల సేవలను అందించడానికి రాజ్యం (ప్రభుత్వం) చేత సృష్టించబడినాయి. ఈ సంస్థలను ఏర్పాటు చేయడానికంటే ముందు జాతీయ లేదా ప్రాంతీయ/ స్థానిక స్థాయిలలో ప్రభుత్వ సంస్థలద్వారా వివిధ సేవలు నేరుగా నిర్వహించబడేవి, ఉత్పత్తిచేయబడేవి మరియు పంపిణీ కూడ చేయబడేవి. కాని ప్రభుత్వం ఒక ప్రత్యేక చట్టంద్వారా కార్పొరేటీకరణ అనే ప్రక్రియను సృష్టించడం జరిగింది. మొదట్లో అ కార్పొరేషన్లు టెలికమ్యూనికేషన్, ఎనర్జీ మరియు రవాణాలలోపాటుగా నేడు విద్య మరియు ఆరోగ్యసేవలు ఇతర ప్రజాసేవలతో సహా చాలా రంగాలు కార్పొరేటీకరించబడినాయి.

## 9.2. పబ్లిక్ కార్పొరేషన్ - సైద్ధాంతిక దృక్పథాలు :

అయితే కార్పొరేటీకరణ పరిణామాలు ఏమిటి? రాజ్యానికి మరియు పబ్లిక్ కార్పొరేషన్‌కు మధ్య సంబంధం ఏమిటి? కార్పొరేటీకరణ అనేది రాజ్యం యొక్క రోలింగ్ బ్యాక్ మరియు పబ్లిక్ సర్వీస్ డెలివరీకి సంబందించి ప్రజాస్వామ్యానికి సమానమా? ఈ ప్రశ్నలపై స్పష్టత ఇంకా బయటపడలేదు. విద్యా సాహిత్యంలో రాజ్యం మరియు పబ్లిక్ సేవల యొక్క కార్పొరేటీకరణ యొక్క పరిణాలమాలకు సంబందించి రెండు విస్తృతమైన ఆలోచనా విధానాలు ఉన్నాయి.

**మొదటి దృక్పథం** ప్రకారం కార్పొరేటీకరణ అనేది మార్కెట్ ఆధారిత సంస్కరణల యొక్క మరొక జాతిగా చూస్తుంది. ఈ దృక్పథం పబ్లిక్ సర్వీసులలో ప్రైవేటుంగ ప్రమాణాలను ఎక్కువగా పరిచయం చేసే లక్ష్యంతో ఉ ంటుంది. ప్రపంచబ్యాంకు, ఇంటర్‌నేష్నల్ మానిటరీ ఫండ్, యూరోపియన్ కమీషన్, ఆర్గనైజేషన్ ఫర్ ఎకానామిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ వంటి కార్పొరేటీకరణ యొక్క ప్రతిపాదకులు, అలాగే కార్పొరేటీకరణ విమర్శకులు ఈ అభిప్రాయాన్ని (వాదాన్ని) ఆపాదించారు.

**రెండవదృక్పధం** : ప్రకారం కార్పొరేటీకరణ తప్పనిసరిగా ప్రైవేటీకరణకు దారితీయదని లేదా ప్రభుత్వ సేవల పింపిణీలో రాజ్యం ప్రభుత్వం పాత్రను తగ్గించడం లేదా తొలగించడం అని వాదించింది. ఈ క్రమంలో ప్రముఖ పరిశోధన బృందం డేవిడ్ మెక్‌డోనాల్డ్ నేతృత్వంలోని మున్సిపల్ సర్వీసెస్ ప్రాజెక్టు ఈవిధమైన అభిప్రాయం పేర్కొన్నది. నిజానికి ఈ విధానం నుండి మనం చెడబోతున్నట్లుగా, కొంతమంది విద్వాంసులు మంచి / ఉత్తమ ప్రజాసేవ సదుపాయాన్ని మరియు రాజ్యం యొక్క నిరంతర ప్రమేయాన్ని సంరక్షించే సాధనంగా కార్పొరేటీకరణ యొక్క నిర్దిష్ట సందర్భాలను చూస్తారని పేర్కొన్నారు. వీటితోపాటు అనేక ఇతర కారకాలు, కారణాలు కూడ పబ్లిక్ కార్పొరేషన్‌లను రాజ్యం సృష్టించడానికి తోడ్పడినాయి.

## 9.3. ప్రభుత్వ పాలన శాస్త్రంలో పబ్లిక్ కార్పొరేషన్ :

పబ్లిక్ కార్పొరేషన్‌ల ఏర్పాటు మరియు స్వయం ప్రతిపత్తికి సంబందించిన సిద్ధాంతపరమైన వివరణ మొదటిసారి ప్రభుత్వం పాలన శాస్త్రంలో ఎఫ్.డబ్ల్యు. విల్లోభి రచనలలో కనుగొనవచ్చు. అమెరికాలోని కార్యనిర్వాహకశాఖ మరియు శాసన సభ అయిన కాంగ్రెస్ రెండూ కూడ తమ ఆస్థిరమైన భారం నుండి ఉపశమనం పొందేందుకు విల్లోభి పబ్లిక్ హోల్డింగ్ కార్పొరేషన్ రూపంగల సంస్థను ప్రతిపాదించాడు.

విల్లోభి ప్రకారం ప్రభుత్వానికి ఆదాయాన్ని అందించే సేవలన్ని పబ్లిక్ కార్పొరేషన్ చే నిర్వహించబడతాయి. మరియు అవి పూర్తి ఆర్థిక స్వయంప్రతిపత్తి కలిగి ఉంటాయి. విల్లోభి ప్రకారం ఆర్థిక స్వయం ప్రతిపత్తితో పాటు పబ్లిక్ కార్పొరేషన్‌లకు పరిపాలనాపరమైన మరియు కొంతమేరకు శాసనపరమైన స్వయంప్రతిపత్తిని కూడా ఇవ్వాలి. ఆ తరువాత పబ్లిక్ కార్పొరేషన్‌లకు మరింత స్వయంప్రతిపత్తి ఇవ్వాలనే సిద్ధాంత భావజాలాన్ని పూర్తిగా అభివృద్ధి చేసినవారు. మార్షల్ ఇ డిమాక్ మరియు హెర్మన్ సి ... డిమక్ ప్రకారం ప్రామాణిక సంస్తలు మరియు, సూత్రబద్ధమైన మార్గాల్లో స్థాపించబడని ఇతర సంస్థల మధ్య తేడా ఉంటుంది. ప్రామాణిక సంస్థ యొక్క ముఖ్య లక్షణం వ్యాటోనమి. దాని స్వంత వ్యవహారాలను నిర్వహించే హక్కు అని అర్థం. సమర్థవంతమైన వ్యక్తుల

చేతుల్లో కార్యనిర్వహణ అధికారాలను కేంద్రీకరించడం మరియు ఆశించిన ఫలితాలు సాధించడానికి వారికి అవసరమైన స్వేచ్ఛ మరియు నియంత్రణలను అందించడం, విశేష అధికారాలను కట్టబెడుతూ, మీరు ముందుగా నిర్దేశించిన నియమాలను అతిక్రమించకుండా చేయడమే స్వయంప్రతిపత్తి అని డిమాక్ వివరించాడు.

## 9.4. ప్రభుత్వ కార్పొరేషన్ : అర్ధవివరణ మరియు నిర్వచనాలు :

పబ్లిక్ కార్పొరేషన్‌లు అన్ని శాసనసభ (పార్లమెంటు) యొక్క ప్రత్యేక చట్టంద్వారా సృష్టించబడిన కార్పొరేట్ సంస్థలు. దాని అధికారాలు, విధులు, ప్రత్యేకతలు మరియు నిర్మాణాలు చట్టంద్వారా నిర్వచించబడి ఉంటాయి. చట్టం ప్రకారం కార్పొరేషన్ అనేది ఒక కృత్రిమ వ్యక్తి. ఒక వ్యక్తిగా వ్యవవహరించడం మరియు ఒక వ్యక్తిగా వ్యవహరించడానికి చట్టబద్ధంగా గుర్తింపు పొందిన సహజవ్యక్తుల సమూహం. దీనిపేరును కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గెజిట్‌లో ప్రచురిస్తారు.

"పబ్లిక్ కార్పొరేషన్ అనేది ప్రత్యేక వ్యాపార లేదా విత్త సంపాదన నిమిత్తం జాతీయ / రాష్ట్ర/ స్థానిక శాసనం ద్వారా ఏర్పరచబడిన ఒక ప్రభుత్వ సంస్థ" **– మార్షల్ ఇ డిమాక్**

"ప్రభుత్వ కార్పొరేషన్‌లు అనేవి ప్రజాయాజమాన్యం (Public Ownersip) సార్వజనీన జవాబుదారీతనం (Public Accountabiligy) మరియు ప్రజా ప్రయోజనాల కొరకు ప్రైవేటు వ్యాపార నిర్వహణ పద్ధతుల యొక్క మేలు కలయిక" **– హెర్బర్ట్ మోరిసన్**

"పబ్లిక్ కార్పొరేషన్ అనేది, దాని సభ్యత్వంలో మార్పులు ఉన్నప్పటికీ, నిరంతర, వారసత్వం యొక్క సామర్థ్యంతో కంపోజ్ చేసే వ్యక్తుల నుండి పూర్తిగా వేరుగా మరియు విభిన్నంగా ఉన్న చట్టపరమైన పరిధిని కలిగి ఉన్న చట్టం ద్వారా కృత్రిమంగా సృష్టించబడినది. అదనంగా, ఇది టేకింగ్, హెూల్డింగ్ వంటి చట్టపరమైన పరిధిని కలిగి ఉంటుంది. ఆస్థిని కలిగి ఉండటం, ఒప్పందాలలోనికి ప్రవేశించడం, దావావేయడం మరియు వేయబడటం మరియు సహజమైన వ్యక్తివలె చట్టంద్వారా దానిని సృష్టించి, దానికి ఇవ్వబడిన ఇతర అధికారాలు మరియు ప్రత్యేకతలను ఉపయోగించడం జరుగుతుంది. **– ఎస్.ఎస్. ధనోవా**

"పబ్లిక్ కార్పొరేషన్ అనేది దానిని కంపోజ్ చేసిన వ్యక్తులతో కాకుండా దాని ఉనికి, హక్కులు మరియు విధులను కలిగిఉన్న వ్యక్తుల సముదాయంతో, నిబంధనలు రూపొందించే అధికారాలు దీనికి ఉన్నాయి. ఆస్థిని సంపాదించడానికి లేదా విక్రయించే అధికారం దీనికి ఉంటుంది. కేసులు వేయవచ్చు మరియు కేసులకు గురికాబడవచ్చు. చట్టబద్ధంగా ఒప్పందాలు చేసుకోవచ్చు. దానికోసం వ్యక్తిత్వాన్ని కలిగి, శాశ్వత పౌరసత్వం మరయిఉ సాధారణ ముద్రతో కూడిన సంస్థ" **– సాల్మండ్**

### భారతదేశంలో ప్రభుత్వ కార్పొరేషన్‌లకు ముఖ్య ఉదాహరణలు :

### కేంద్ర ప్రభుత్వ కార్పొరేషన్‌లు

భారతీయ రిజర్వ్‌బ్యాంకు (RBI), భారతీయ జీవిత భీమా సంస్థ (LIC), ఎయిర్ ఇండి (AI), ఇండియన్ ఎయిర్‌లైన్ (IA), స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI), భారత ఆహారసంస్థ (FCI) ఎంప్లాయిస్ స్టేట్ ఇస్సూరెన్స్

కార్పొరేషన్ (ESIC), సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (CWC), దామోదర్ వాల్లీ కార్పొరేషన్ (DWC).

## 9.5. కార్పొరేషన్లు :

ప్రభుత్వ కార్పొరేషన్లు ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి గల ముఖ్యకారణం మిశ్రమ ఆర్ధిక వ్యవస్త భావనే. దీనివల్ల ప్రభుత్వం ప్రజల ఆర్ధిక స్థితిగతులను మెరుగు పరిచేందుకు అనేక రకాల కార్యక్రమాలను చేపడుతుంది. వారి ఆర్ధిక కార్యకలాపాల్లో జోక్యం చేసుకుంటుంది. రెండు ప్రపంచ యుద్ధాలు. ఆర్ధిక మాంధ్యం (Great Economic Depression) మొదలైనవి, దేశ ఆర్ధిక వ్యవహారాల్లో ప్రభుత్వం చేపట్టాల్సిన పాత్రను నొక్కి వక్కాణించాయి. అలాగే (1) ప్రణాళికా బద్ధమైన ఆర్ధిక ప్రగతి వ్యూహాలు (2) మౌలిక భారీ పరిశ్రమలను స్థాపించచడానికి (3) వ్యవసాయం మరియు ఇతర పరిశ్రమలు అభివృద్ధి చెందేందుకు మౌలిక సదుపాయాల కల్పన వంటివి కూడా కారణమైనాయి.

కొన్ని రంగాలపై ప్రభుత్వం గుత్తాధిపత్యం ఇలాంటి కారణాలన్నింటి వల్ల ప్రభుత్వ కార్పొరేషన్‌ల ఏర్పాటు చేయాల్సి వచ్చింది. కార్పొరేషన్ల పద్ధతిని ఈ శతాబ్దపు "అతి ముఖ్యమైన రాజ్యాంగ ఆవిష్కరణ (Most Iportant Constitutional Innovation అని Robson)" అభివర్ణించెను. ప్రభుత్వ కార్పోరేషన్ అనేది నిర్ధిష్ట అధికారాలు, విధులు, విత్త స్వాతంత్ర్యం కలిగి ప్రభుత్వాధికారంచే స్థాపించబడిన ఒక సంఘటిత సంస్థ . ఇది శాసనికి వ్యక్తి కావడంవలన తన (కార్పోరేషన్) పేరున ఆస్థులు సంపాదించుకోవచ్చు, అమ్మవచ్చు, పరంపరాధికారం (Prepectual Succession) మరియు సమిష్టి ముద్ర (Common Seal) లను కలిగియుండవచ్చు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్త (APSRTC), ఎయిర్ఇండియా దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ మొదలైనవి ప్రభుత్వ కార్పోరేషన్లకు ఉదాహరణాగా చెప్పుకోవచ్చు.

ప్రభుత్వ శాఖీయ సంస్థలు అత్యంత పురాతనమైన సంస్థలు. ప్రభుత్వ కార్పోరేషన్‌లు రెండవ తరంగా ఏర్పడినాయి. రెండూలైన్ ఏజన్సీలుగా పిలవబడుతున్నాయి. అయినప్పటికీ ఈ రెండింటి మధ్య కొన్ని వ్యత్యాసాలు ఈ క్రింది విధంగా ఉన్నాయని చెప్పవచ్చు.

| | | |
|---|---|---|
| 1) విశిష్టమైన అంశం | : | హోదా |
| శాఖీయ తరహా సంస్థ | : | శాఖలను ఏర్పాటు చేయడానికి కాబినేట్ నిర్ణయాలు సరిపోతాయి ప్రత్యేకంగా ఎటువంటి శాసనవ అవసరంలేదు |
| ప్రభుత్వ కార్పొరేషన్ | : | పబ్లిక్ కార్పోరేషన్‌ను సృష్టించాలంటే ఒక ప్రత్యేకమైన శాసనం అవసరం ఉంటుంది. |
| 2) విశిష్టమైన అంశం | : | అధిపతి |
| శాఖీయ తరహా సంస్థ | : | మంత్రులు ప్రభుత్వ శాఖలకు ముఖ్య కార్యనిర్వాహకులుగా ఉంటాడు. |
| ప్రభుత్వ కార్పోరేషన్ | : | మంత్రి దీనికి ప్రధాన కార్యనిర్వాహకుడు కాలేడు. ప్రత్యేక అధికారిని నిర్వహణ కోసం నియమిస్తారు. |
| 3) విశిష్టమైన అంశం | : | నిధులు (విత్తం) |

| | | |
|---|---|---|
| శాఖీయ తరహా సంస్థ | : | ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపుల ద్వారా ప్రతి సంవత్సరం నిధులు కేటాయిస్తారు. |
| ప్రభుత్వ కార్పోరేషన్ | : | పబ్లిక్ కార్పోరేషన్ తన వనరులను స్వతహాగా సృష్టించుకోగలదు |
| 4) విశిష్టమైన అంశం | : | నియంత్రణాధికారం |
| శాఖీయ తరహా సంస్థ | : | మంత్రులచే స్థాపించబడి, నిర్వహించబడుతూ మరియు ఆయనను భాద్యున్ని చేస్తుంది |
| ప్రభుత్వ కార్పోరేషన్ | : | పబ్లిక్ కార్పోరేషన్లను నియంత్రించే అధికారం పార్లమెంటుకు ఉంటుంది. |
| 5) విశిష్టమైన అంశం | : | నిర్వహణ కార్యకలాపాలు |
| శాఖీయ తరహా సంస్థ | : | సంబంధిత ప్రభుత్వ శాఖలకు చెందిన సివిల్ సర్వీస్ అధికారులు మంత్రి నాయకత్వంలో శాఖను నిర్వహిస్తారు. |
| ప్రభుత్వ కార్పోరేషన్ | : | పబ్లిక్ కార్పోరేషన్ మాత్రం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ద్వారా నిర్వహించబడతాయి. |
| 6) విశిష్టమైన అంశం | : | ఋణాల సేకరణ |
| శాఖీయ తరహా సంస్థ | : | ప్రభుత్వ శాఖలను ఋణాలను తీసుకునే శక్తి లేక అధికారం లేదు. |
| ప్రభుత్వ కార్పోరేషన్ | : | పబ్లిక్ కార్పోరేషన్లు మాత్రం ఋణ ప్రక్రియలను మరియు తీసుకునే శక్తిని కలిగి ఉంటాయి. |
| 7) విశిష్టమైన అంశం | : | ఉద్యోగులందరు ప్రభుత్వ సేవకులుగా పిలువబడుతారు. వీరందరికి ప్రభుత్వ సర్వీసురూల్స్ వర్తిస్తాయి. |
| శాఖీయ తరహా సంస్థ | : | ఉద్యోగులందరు ప్రభుత్వ సేవకులుగా పిలువబడతారు. వీరందరికి ప్రభుత్వ సర్వీసురూల్స్ వర్తిస్తాయి. |
| ప్రభుత్వ కార్పోరేషన్ | : | పబ్లిక్ కార్పోరేషన్చే ఉద్యోగులు స్వయంగా నియమితులవుతారు. అందువలన వీరు ప్రభుత్వ సేవకులుగా భావించబడరు. |
| 8) విశిష్టమైన అంశం | : | స్వయం ప్రతిపత్తి |
| శాఖీయ తరహా సంస్థ | : | శాఖకు స్వయంప్రతిపత్తి పరిమితంగా ఉంటుంది. |
| ప్రభుత్వ కార్పోరేషన్ | : | కార్పోరేషన్కు స్వయంప్రతిపత్తి గణనీయంగా ఉంటుది. |
| 9) విశిష్టమైన అంశం | : | సరళత్వం |
| శాఖీయ తరహా సంస్థ | : | పరిమితంగా ఉంటుంది. |
| ప్రభుత్వ కార్పోరేషన్ | : | గణనీయంగా ఉంటుంది. |

| | | |
|---|---|---|
| 10) విశిష్టమైన అంశం | : | అనుకూలత |
| శాఖీయ తరహా సంస్థ | : | ఏకస్వామ్య విధులు ఉన్న పరిశ్రమలకు శాఖలు అనుకూలమైనవి ఉదా॥ రక్షణ, పోలీసు, నిత్య ప్రజాసేవలు మొ॥నవి |
| ప్రభుత్వ కార్పోరేషన్ | : | పారిశ్రామిక మరియు వాణిజ్యపరమైన రంగాలను కార్పోరేషన్లు అనుకూలమైనవి |

## 9.5 ప్రభుత్వ కార్పోరేషన్ల ముఖ్య లక్షణాలు :

ప్రొఫెసర్ శుక్లా పూకారం కార్పొరేషన్ అనేది నిర్ధేశిత అధికారాలు మరియు విధులు మరియు ఆర్థికంగా స్వతంత్రంగా ఒక నిర్దిష్ట ప్రాంతంపై లేదా ఒక నిర్థిష్ట రకమైన వాణిజ్య కార్య కలాపాలపై స్పష్టమైన అధికాణాన్ని కలిగి ఉన్న /ఉండి శాసనకర్తచే సృష్టించబడిన కార్పొరేట్ సంస్థ అస్థ దాని ముఖ్య లక్షణలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

### 1) శాసన బద్ధత :-

పబ్లిక్ కార్పోరేషన్ ఒక ప్రత్యేక శాసనబద్ధమైన సంస్థ మరియు శాసనిక వ్యక్తి. ఇది తన పేరుమీదనే న్యాయస్థానాల్లో దావాలు వేయ - వచ్చు. అలాగే ఇతరులు కూడా కార్పోరేషన్ పేరు మీద దానికి వ్యతరేకంగా దావాలు వేయవచ్చు, ఒప్పందాలు చేసుకోవచ్చు. ఆస్తులు సంపాందించుకోవచు మరియు కలిగి ఉండవచ్చు. ఇది ఒక శాశ్వత వారసత్వం మరియు సాంధారణ ముద్రను కలిగి ఉంటుంది.

### 2) కార్పొరేట్ రూపం :-

పార్లమెంటు ఆమోదించిన ఒక ప్రత్యేకమైన శాసనం ద్వారా సృష్టించబడిన కార్పొరేట్ బండిని కలిగి ఉంటుంది. అలాగే ఇది ఒక పుత్యేక చట్టం ద్వారా సృష్టించబడినందున అందులోనే దాని అధికారాలు విధులు మరియు మినహాయింపులన్నీ నిర్దేశించబడుతాయి..

### 3) ఆర్థిక స్వయంప్రతిపత్తి :-

పబ్లిక్ కార్పోరేషన్‌లు సంపూర్ణంగా ప్రభుత్వ పెట్టుబడి ద్వారా స్థాపించబడి ప్రభుత్వ యాజమాన్యం కింద పనిచేస్తుంది. ఆర్థిక విత్త సంబంధ విషయాల్లో, కార్యక్రమాల విషయాల్లోను స్వతంత్ప ప్రతిపత్తిని కలిగి ఉ ంటాయి. వీటిలో పెట్టుబడులు శాసనసభ ఆమోదంతో సమకూర్చబడతాయి.

### 4) కీలకమైన సిబ్బంది నియామకం:-

స్వయంపతిపత్తి కలిగిన సంస్థగా అధికారాలు మరియు విధులను ప్రత్యేకంగా నియమించబడిన మరియు ప్రాతినిద్యం వహించే బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లచే నిర్వహించబడుతుంది. అయితే వీరందరు ప్రభుత్వంచే నియమించబడి వారి అధికార విధులకు యజమాని అయిన ప్రభుత్వానికి బాధ్యత వహిస్తారు.

5) ప్రజాసంక్షేమం :-

పబ్లిక్ కార్పొరేషన్ల ప్రాథమిక విధి లాభార్జన మాత్రం కాదు, ప్రజాశ్రేయస్సు కొరకు మాత్రమే ఇవి పని చేస్తాయి. కాని వ్యాపార మరియు మార్కెట్ సూత్రాలను అనుసరించి వీటిని నిర్వహించడం జరుగుతుంది. ఉద్యోగస్వామ్య పద్ధతులకు ఇవి దూరంగా ఉంటాయి.

6) సిబ్బంది వ్యవస్థ :-

పబ్లిక్ కార్పొరేషన్ల ఉద్యోగులను సంస్థ స్వయంగా నిర్ణయించిన రీతిలోనే భర్తీ చేసుకోవడం జరుగుతుంది. కాకపోతే ఈ సిబ్బంది మాత్రం ప్రభుత్వ ఉద్యోగులు కాజాలరు.

7) అకౌంటింగ్ సిస్టమ్ :-

పబ్లిక్ కార్పొరేషన్లకు వర్తించే బడ్జెటింగ్, అకౌటింగ్ మరియు ఆడిట్ నియమ నిబంధనలు శాఖీయ సంస్థలకు వర్తించే విధంగా ఉండవు. కాబట్టి రెండిటి మధ్య విత్తపరమైన జవాబుదారిలో వ్యత్యాసం ఉంటుంది.

8) నిర్ధిష్ట ప్రయోజనం కోసం సృష్టించబడినవి :-

ప్రతి పబ్లిక్ కార్పోరేషన్ కొన్ని నిర్ధష్ట ప్రయోజనాలను సాధించడానికి ఒక ప్రత్యేక చట్టంద్వారా ఏర్పాటు చేయబడుతుంది. ఇవి వేరే ఇతర పనులు చేయడానికి వీలులేదు. ఉదాహరణకు ఎల్ఐసి ఒక వ్యక్తి జీవిత భీమాను తీసుకోవచ్చు. కాని వాహనాల, ఆస్థి భీమాను చేయలేదు మరియు తీసుకోలేదు.

9) ప్రభుత్వానికి జవాబుదారీ :-

పబ్లిక్ కార్పోరేషన్‌లు ఆర్థిక, సిబ్బందిపరమైన మరియు నిర్వాహక స్వయంప్రతిపత్తిని కలిగి ఉంటాయి. కానీ అదే సమయంలో అవి ప్రభుత్వానికి జవాబుదారీగా ఉంటాయి. ప్రభుత్వం ఎప్పటికప్పుడు జారీచేసే మార్గదర్శకాల ప్రకారం ఇవి నడుచుకోవాలి. వీటి పనితీరుకు సంబంధించిన నివేదికలను మరియు ఇతర పత్రాలను ప్రభుత్వానికి వార్షికంగా సమర్పించాలి. బోర్డు సభ్యులను ప్రభుత్వం నియమిస్తుంది. మరియు వారిని ప్రభుత్వం తొలగించవచ్చు. అలాగే కొన్ని విషయాల్లో ప్రభుత్వం ఆమోదం తప్పనిసరి.

10) దైనందిన కార్యక్రమాల్లో స్వయంప్రతిపత్తి :

పబ్లిక్ కార్పోరేషన్‌ల రోజువారీ కార్యకలాపాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకోదు. స్వయం ప్రతిపత్తితో పనిచేస్తాయి. బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆదేశించినట్లు వ్యవహరిస్తాయి. మార్గదర్శకాలు చెప్పినట్లు కార్పోరేషన్‌లు ముందుకు సాగుతాయి.

## 10.6. ప్రభుత్వ కార్పోరేషన్‌ల వల్ల లాభాలు :

పాలనా నిర్వహణకు సంబందించిన అద్యక్షుడు నియమించిన కమిటి కొన్ని సమాఖ్య అధికారాలను అమలు చేడానికి పబ్లిక్ కార్పోరేషన్‌ను ఒక ఉపయోగకరమైన మరియు సమర్ధవంతమైన సాధనంగా వివరించింది.

కార్పోరేషన్ ప్రత్యేకమైన విలువను నియామక కమిటి ఆపరేషన్ స్వేచ్ఛ, సరళత్వం, వ్యాపార సామర్థ్యం మరియు ప్రయోగాలకు అవకాశం ఉంటుందని తన నివేదికలో పేర్కొన్నది. పబ్లిక్ కార్పోరేషన్ వలన ప్రయోజనాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. పబ్లిక్ కార్పోరేషన్‌కు చట్టంద్వారా పరిపాలనా పరమైన, ఆర్థిక పరమైన స్వయం ప్రతిపత్తిని కలిగి ఉంటుంది. కావున ప్రభుత్వంతో సంబంధం లేకుండా తగ్గిన దీర్ఘకాలిక నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ ఉంటుంది. ప్రభుత్వ, రాజకీయ, ఉద్యోగస్వామ్యాల జోక్యం లేకుండా వ్యాపార, వాణిజ్య, సాంకేతికపరమైన నిర్ణయాలను పూర్తిగా నియమాల ప్రకారం తీసుకోవచ్చు.
2. కార్పోరేషన్ ప్రభుత్వం యొక్క దృడమైన మరియు విపరీతమైన నియంత్రణ నుండి దూరంగా ఉంటాయి కనుక సందర్భానుసారంగా, వేగంగా మరియు సరళతరంగా నిర్ణయాలను తీసుకోవడం వలన కార్పోరేషన్ సామర్థ్యం మరియు దక్షత పెరుగుతాయి.
3. విధానపరమైన అంశాలను కొనసాగించడానికి డిపార్ట్‌మెంట్‌లాగా కార్పోరేషన్‌కు ఇబ్బందులు రావు. విధానాలను సుస్థిరంగా కొనసాగించవచ్చు.
4. సంస్థ (కార్పోరేషన్) యొక్క లాభాలు, దానికే చెందుతాయి. కాబట్టి సంస్థ సజావుగా కొనసాగాలంటే ఉద్యోగులు ఉత్పాదకతను/ఫలితాలను పెంచి మితవ్యయాన్ని సాదించేందుకు కృషిచేస్తారు.
5. ఫ్రాంక్లిన్ డి.రూజ్‌వెల్డ్ అభిప్రాయంలో "ప్రభుత్వ కార్పోరేషన్ అనేది ప్రభుత్వాధికారాన్ని ధరించి ఉంటుంది. కాని ఇంకా ఆయన చెప్పనది ఏమిటంటే పబ్లిక్ కార్పొరేషన్ అనేది ప్రైవేటు వ్యాపార సంస్థల చొరవ మరియు సరళత్వం కూడా కలిగి ఉంటుంది."
6. ఈ విభాగం ఉన్నతమైన శిక్షణ పొందిన మరియు నిపుణులైన నిర్వాహకులను నియమించబడుతారు. వృత్తిపరమైన నిర్వహణ సహాయపడి, కార్యకలాపాల సామర్థ్యం మెరుగుపడుతుంది.
7. ప్రముఖ పాలనవేత్త ఎల్.డి.వైట్ ప్రకారం "కార్పోరేషన్ తరహా సంస్థయొక్క ప్రధానమైన అంశం ఆర్థికస్వేచ్ఛను అనుమానించకుండా ఉండటం. రెండవ లక్షణం నిబంధనలనుండి మినహాయింపు మరియు సివిల్ సర్వీసు కమీషన్ యొక్క విధానాలు మరియు మూడవది వ్యాపార తీర్పును అమలు చేయడానికి అవకాశంకోసం గల స్వేచ్ఛ సరళత్వం మరియు చొరవ వంటివి దీని అనుకూల అంశాలుగా చెప్పాడు.

## భారతదేశంలో పబ్లిక్ కార్పోరేషన్‌ను : ఒక విమర్శనాత్మక పరిశీలన

పబ్లిక్ కార్పోరేషన్ అనేది ప్రభుత్వరంగ సంస్థ నిర్వహణకు (పాలనకు) సంబందించి ఒక వ్యవస్థాగత సాధనంగా దేశంలో మరియు విదేశాలలో అనేక ప్రశంసలు సంపాదించింది. భారత రాజ్యాంగం ప్రకారం పబ్లిక్ కార్పోరేషన్ల సృష్టి (ఏర్పాటు) మరియు నియంత్రణ అధికారం యూనియన్ పార్లమెంటుకు మాత్రమే ఉంది. కాబట్టి కార్యనిర్వాహఖ చట్టంద్వారా ఈ దేశంలో కార్పోరేషన్‌లను స్థాపించలేరు. అలాగే రాష్ట్రాల్లో కార్పోరేషన్‌లను విలీనంచేసే అధికారం రాష్ట్రాల శాసనసభలకు లేదు. పార్లమెంటు ఆమోదించిన చట్టం ప్రకారం మాత్రమే రాష్ట్రాలు కార్పోరేన్‌లను ఏర్పాటు చేయగలవు. ఇప్పటి వరకు పార్లమెంటు రాష్ట్రాల్లో కార్పోరేషన్‌ల ఏర్పాటుకు సంబందించి రెండు చట్టాలను ఆమోదించింది. అవి, ఒకటి రోడ్డు రవాణా సంస్థల చట్టం, 1948 మరియు

రెండు, రాష్ట్ర ఆర్ధిక కార్పోరేషన్ చట్టం, 1951. చాలా రాష్ట్రాలు పై చట్టాల ప్రకారం కార్పోరేషన్‌లను స్థాపించాయి.

### భారతదేశంలో ప్రధానమైన పబ్లిక్ కార్పోరేషన్‌లు :

మనదేశంలో రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం, 1934 ద్వారా 5కోట్ల రూపాయల షేర్ కాపిటల్‌తో భారతీయ రిజర్వుబ్యాంక్‌గా ఉనికిలోనికి వచ్చింది. 1949లో ఈ బ్యాంక్ జాతీయ చేయబడింది. ప్రభుత్వ మరియు వివిధ విత్త, ఆర్ధిక అంశాలలో దేశ ప్రయోజనాలకు ప్రతినిధ్యం వహించే 20మంది సభ్యులుగల సెంట్రల్‌బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లకు దాని పాలన బాధ్యతలను అప్పగించారు.

దేశంలో మరొక ముఖ్య కార్పోరేషన్ దామోదర్ వ్యాలీ కార్పోరేషన్. దీనిని జూలై 7,1948న ఏర్పాటు చేవారు. ఒక బోర్డు చే దీని పాలన వ్యవహారాలు నిర్వహించబడుతాయి. బీహార్ మరియు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలతో సంప్రదించి కేంద్ర ప్రభుత్వం నియమించిన ఒక చైర్మన్, ఇద్దరు సభ్యులు గల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ డివిసిని నిర్వహిస్తుంది.

ఇండస్ట్రీయల్ ఫైనాన్స్ కర్పోరేషన్ ఆఫ్ ఇండియాను 1948లో స్థాపించారు. ముఖ్యంగా సాదారణ బ్యాంకింగ్ పరపతి (వసతి) సరిపోని పరిస్థితులలో పారిశ్రామిక సమస్యలకు మద్యస్థ మరియు దీర్ఘకాలిక క్రెడిట్‌ను (పరపతిని) అందుబాటులో ఉంచడానికి ఇది ఏర్పడింది. ఐఎఫ్‌సిఐ జూలై 1,1993 నుండి చట్టబద్ధమైన కార్పోరేషన్ నుండి ఒక కంపెనీగా పునర్మించబడింది.

ఎయిర్ ఇండియా మరియు ఇండియన్ ఎయిర్‌లైన్స్‌లు రెండూ ఎయిర్ కార్పోరేషన్ చట్టం 1953 క్రింద ఏర్పాటు చేయబడినాయి. తర్వాత 1994 చేసిన చట్టాల ద్వారా వీటిలో మార్పులు చేశారు. అలాగే భారతీయ జీవిత భీమా సంస్థ 1-19-1956 జీవిత భీమా చట్టం, 1956 ద్వారా స్థాపించబడింది.

## 9.7 భారతదేశంలో పబ్లిక్ కార్పోరేషన్‌లమీద నియంత్రణ

1930 దశాబ్దం నుండి ఆమెరికాలోని పబ్లిక్ కార్పోరేషన్‌లమీద నియంత్రణను శాసన మరియు కార్యనిర్వాహకపరంగా కఠినతరం చేయడం మొదలైంది. ఈ విధమైన నియంత్రణ 1945తో చేసిన ప్రభుత్వ కార్పోరేషన్ నియంత్రణ చట్టం చేయడంద్వారా పరాకాష్టకు చేరింది. ఈ చట్టం నూతన నియంత్రణలైన వాణిజ్యపరమైన బడ్జెట్ మరియు వ్యాపార రకమైన ఆడిట్‌లను ప్రవేశపెట్టి నియంత్రణను కఠినతరం చేశాయి. కెనడా దేశంలో పబ్లిక్ కార్పోరేషన్‌లకు సివిల్ సర్వెంట్లను పూర్తిస్తాయి డైరెక్టర్‌లను చేసే దోరణి పెరుగుతుందని చెప్పవచ్చు. మంత్రులు ఇప్పుడు కార్పోరేషన్ మరియు పార్లమెంటుకు మద్య ప్రత్యక్ష వారధి కంటే ఎక్కువగా అయినారు. బ్రిటన్‌లో పబ్లిక్ కార్పోరేషన్, హెర్బర్ట్ మారసన్ ప్రకారం “మంత్రలు స్వయంగా బాధ్యత వహించే విషయాలపై, మంత్రుల ద్వారా పార్లమెంటుకు జవాబుదారీగా వ్యవహరిస్తారు.”

పబ్లిక్ కార్పోరేషన్‌లపై ప్రజానియంత్రణ మూడు ప్రధాన ఏజన్సీలు ద్వారా అమలుచేయబడుతుంది. అందులో ఒకటి మంత్రి, రెండు పార్లమెంటు మరియు మూడు ప్రత్యేక ఏజన్సీల ద్వారా జరుగుతుంది.

## I). మంత్రివర్గ నియంత్రణ :

సాదారణంగా మంత్రిత్వ స్థాయి నియంత్రణ అనేది పరిపాలన మరియు విత్తపరమైన అంశాలలో క్షేత్రస్థాయిలలో ఈ క్రింది విషయాలలో అమలు చేయబడుతుంది.

a) పబ్లిక్ కార్పోరేషన్ యొక్క చైర్మన్ మరియు సభ్యులను (వీరినే బోర్డ్ఆఫ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు మెంబర్స్గా పిలుస్తారు.) నియమించే అధికారం మాత్రం పూర్తిగా ప్రభుత్వానికి ఉంటుంది.

b) కొన్ని పరిస్థితులలో మేనేజ్మెంట్ బోర్డులోని ఏ సభ్యుడిని అయినా కార్యాలయంనుండి తొలగించే అధికారం ప్రభుత్వానికి పూర్తి అధికారం ఉంటుంది.

c) ఒక నిర్దిష్ట బోర్డ్ ఆఫ్ మేనేజ్మెంట్ దానిని ఏర్పాటుచేసిన ప్రయోజనాలను అమలు చేయడంలో విఫలమైతే లేదా ప్రభుత్వం జారీచేసే ఆదేశాలను అమలు చేయడంలో విఫలమయితే దానిని రద్దుచేసి కొత్త బోర్డుని నియమించవచ్చు.

d) పబ్లిక్ కార్పోరేషన్లయొక్క పనితీరును సులభతరం చేయడానికి అవసరమైన నియమాలు మరియు నిబంధనలను రూపొందించడానికి ప్రభుత్వానికి పూర్తిస్థాయి అధికారాలు ఉన్నాయి.

e) ప్రభుత్వ కార్పోరేషన్లయొక్క పని వ్యవహారాలపై విచారణలను ప్రభుత్వం నియమించవచ్చు.

f) పబ్లిక్ కార్పోరేషన్కు ఆదేశాలను జారీచేసే అధికారం మంత్రికి పూర్తిస్థాయిలో ఉంటుంది. ఈ అధికారం అత్యంత ముఖ్యమైనదని చెప్పవచ్చు.

g) పబ్లిక్ కార్పోరేషన్ పాలకమండలిలో ఆర్థిక సలహాదారుని నియమించే అధికారం మంత్రులకు ఇవ్వబడింది.

h) నిర్దిష్ట మొత్తానికంటే ఎక్కువగా మూలధనవ్యయాన్ని మంజూరు చేడానికి 10% కంటే ఎక్కువ అంచనాలతో వ్యత్యాసాన్ని ఆమోదించడానికి మరియు రుణాలు, పెట్టుబడులు, సెక్యురిటీలు, లాభాల పంపిణీకి సంబందించిన విషయాలకోసం ప్రభుత్వం యొక్క అనుమతి అవసరం ఉంటుంది.

**i) ప్రభుత్వ కార్పోరేషన్లద్వారా ఉత్పత్తి చేయబడిన వస్తువుల, ధరల స్థిరీకరణను, అలాగే అందించిన సేవలకు చెల్లింపు యొుక్క పరిమాణం మరియు రేటునుకూడా మంత్రిత్వం నియంత్రిస్తుంది.**

ఆచరణాత్మకంగా చూసినట్లయితే మంత్రిమండలి మరియు ప్రభుత్వ కార్పోరేషన్లమద్య సంబంధాలు సజావుగా సాగడంలేదు. మంత్రులు వ్రాతపూర్వకంగా స్పష్టమైన ఆదేశాలను జారీచేయడానికి జంకుతుంటారని అనుభవం చెబుతుంది. ఎందుకంటే వారు అలా జరీచేసిన ఆదేశాలకు పార్లమెంటుకు బాద్యత వహించాల్సి ఉంటుంది. దీనికి బదులుగా మంత్రులు విశ్వసనీయమైన మరియు నమ్మకమున్న వ్యక్తులను కార్పొరేషన్ పాలకమండలి చైర్మన్ మరియు సభ్యులుగా నియమించడం వంటి అనధికారిక మార్గాలద్వారా ప్రభావం చూపించే వర్గాలపై ఆధారపడి, వారి కోరికల సురక్షిత సమ్మతిని ఎంచుకుంటున్నారు. ఫలితంగా నియంత్రణ కాని, స్వయంప్రతిపత్తి వాస్తవంగా గోచరించదు.

**ii) పార్లమెంటరీ నియంత్రణ :**

పబ్లిక్ కార్పొరేషన్‌లకు సంబందించి పార్లమెంటు నియంత్రణ అనేది ప్రధానంగా ప్రశ్నలు, వాయిదా తీర్మానాలు, చర్చలు మరియు పార్లమెంటరీ కమిటీలద్వారా అమలుచేయడం జరుగుతుంది. కార్పోరేషన్‌ల వార్షిక నివేదికలను మరియు ఖాతాలను ఆడిట్ (తనిఖీ) చేసిన స్టేట్‌మెంటులను ఆమోదించే సమయంలో కార్పోరేషన్‌ల పనితీను గురించి తన అభిప్రాయాలను, భావాలను వ్యక్తీకరించడానికి పుష్కలమైన అవకాశాలు, సమయాలు లభిస్తాయి.

పార్లమెంట్‌లోని లోక్‌సభనుంచి 15మంది మరియు రాజ్యసభ నుండి 7గురు సభ్యులతోకూడిన, ఎన్నికైన 22మంది సభ్యులుగల ప్రభుత్వరంగ సంస్థల కమిటి కార్పోరేషన్ గురించి లోతుగా అధ్యయనం చేస్తుంది. ఈ కమిటి ముఖ్యంగా వివిధ పబ్లిక్ కార్పోరేషన్‌ల యొక్క నివేదికలు మరియు ఖాతాలను పరిశీలించడం మరియు వాటిపై నివేదికలను పరిశీలించడం వంటివి కమిటి విధివిధానాలలో ముఖ్యమైనవి.

**iii) ప్రత్యేకమైన ఏజన్సీల ద్వారా నియంత్రణ :**

దామోదర్ వ్యాలీ కార్పోరేషన్ వంటి కార్పోరేషన్‌లకు సంబందించిన ఆడిట్ బాద్యత పూర్తిగా కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌కు అప్పగించబడింది. జీవిత భీమా సంస్థ (LIC) వంటి వాటిని ప్రత్యేకంగా ప్రైవేటు రంగం నుంచి ఎంపిక చేసిన చార్టర్డ్ అకౌంటెంట్ (CA)ల చేత ఆడిట్ చేయించడం జరుగుతుంది.

## 9.8. సారాంశం :

పబ్లిక్ కార్పోరేషన్‌లు విజయవంతంగా పనిచేయాలంటే చాలా సున్నితమైన, క్లిష్టమైన అంశం, ఎందుకంటే అందులో నియంత్రణ మరియు స్వయం ప్రతిపత్తి మద్య సమతుల్యతను సృష్టించాలి. అమెరికా, బ్రిటన్ మరియు ఫ్రాన్స్ వంటి పాశ్చాత్య దేశాలు ఏర్పాటుచేసుకొన్న సమతుల్యత ఖచ్చితమైనదని చెప్పలేము. ఈ అంశం ఇప్పటి వివాదాస్పదమైన సమస్యగా మిగిలిపోయింది. పబ్లిక్ కార్పోరేషన్‌లపై నియంత్రణ ఉండాలని అందరూ అంగీకరిస్తారు. తద్వారా అవి ఒక రాజ్యంలోని మరొక రాజ్యంగా మారకుండా ఉండటానికి, తలకాయలేని నాల్గవ ప్రభుత్వశాఖగా/గల వంటి పరిస్థితులను సృష్టించవచ్చు.

ప్రభుత్వ రంగ సంస్థలపై పాలనాసంస్కరనల సంఘం (ARC) తన నివేదికలో పారిశ్రామిక మరియు ఉత్పాదక రంగాలలో ప్రభుత్వరంగ ప్రాజెక్టులకు సాదారణమైన చట్టబద్ధమైన కార్పోరేషన్ రూపాన్ని అనుసరించాలని సిఫార్సుచేసింది. అయితే భారతదేశంలోని పబ్లిక్ కార్పోరేషన్‌ల స్వరూపంలో కీలకమైన మార్పులు జరిగాయి. పబ్లిక్ కార్పోరేషన్‌లన్నీ (AI, IA, ONGC, IFCI వంటివి) పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చబడినాయి.

## 9.9. ముఖ్యపదకోశం

### 1. కార్పొరేటైజేషన్

కార్పొరేటైజేషన్ అనేది రాష్ట్ర ఆస్తులు, ప్రభుత్వ సంస్థలు, పబ్లిక్ ఆర్గనైజేషన్లు లేదా పురపాలక సంస్థలను కార్పొరేషన్లుగా మార్చడం మరియు పునర్నిర్మించే ప్రక్రియ . ఇది వ్యాపార నిర్వహణ పద్ధతులను స్వీకరించడం మరియు అన్వయించడం మరియు సంస్థ కోసం జాయింట్-స్టాక్ లేదా షేర్‌హోల్డింగ్ నిర్మాణాన్ని సృష్టించడం

ద్వారా యాజమాన్యం నుండి యాజమాన్యాన్ని వేరు చేయడం

## 2. బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్

బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ ( BBC ) అనేది బ్రిటిష్ పబ్లిక్ సర్వీస్ బ్రాడ్‌కాస్టర్, ఇది ఇంగ్లాండ్‌లోని లండన్‌లోని బ్రాడ్‌కాస్టింగ్ హౌస్‌లో ప్రధాన కార్యాలయం ఉంది . వాస్తవానికి 1922లో బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీగా స్థాపించబడింది , ఇది 1927 నూతన సంవత్సర రోజున దాని ప్రస్తుత పేరుతో దాని ప్రస్తుత స్థితికి పరిణామం చెందింది. పొట్టితనాన్ని బట్టి మరియు ఉద్యోగుల సంఖ్యను బట్టి, BBC మొత్తం 21,000 మంది సిబ్బందిని కలిగి ఉంది. , వీరిలో సుమారు 17,900 మంది పబ్లిక్-సెక్టార్ బ్రాడ్‌కాస్టింగ్‌లో ఉన్నారు

## 3. టేనస్సీ వ్యాలీ అథారిటీ :

టేనస్సీ వ్యాలీ అథారిటీ ( TVA ) అనేది యునైటెడ్ స్టేట్స్‌లో ఫెడరల్ యాజమాన్యంలోని ఎలక్ట్రిక్ యుటిలిటీ కార్పొరేషన్ . TVA యొక్క సేవా ప్రాంతం మొత్తం టేనస్సీ , అలబామా , మిస్సిస్సిప్పి మరియు కెంటుకీలోని భాగాలు మరియు జార్జియా , నార్త్ కరోలినా మరియు వర్జీనియాలోని చిన్న ప్రాంతాలను కవర్ చేస్తుంది . ఫెడరల్ ప్రభుత్వం యాజమాన్యంలో ఉన్నప్పుడు , TVAకి పన్ను చెల్లింపుదారుల నిధులు అందవు మరియు ప్రైవేట్ లాభాపేక్షతో కూడిన కంపెనీ వలెనే పనిచేస్తాయి. ఇది నాక్స్‌విల్లే, టెన్నెస్సీలో ప్రధాన కార్యాలయం కలిగి ఉంది మరియు దేశంలో ఆరవ అతిపెద్ద విద్యుత్ సరఫరాదారు మరియు అతిపెద్ద ప్రజా వినియోగ సంస్థ.

## 4. దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ ( DVC) :

దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ ( DVC ) అనేది ఒక ప్రభుత్వ రంగ విద్యుత్ జనరేటర్, ఇది స్వతంత్ర భారతదేశంలోని మొట్టమొదటి బహుళార్థసాధక నదీ లోయ ప్రాజెక్ట్ అయిన దామోదర్ వ్యాలీ ప్రాజెక్ట్‌ను నిర్వహించడానికి పశ్చిమ బెంగాల్ మరియు భారతదేశంలోని జార?ండ్ రాష్ట్రాల్లోని దామోదర్ నది ప్రాంతంలో పనిచేస్తుంది . భారతీయ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త మేఘనాద్ సాహా , భారతదేశంలో రివర్ ప్లానింగ్ యొక్క మాజీ చీఫ్ ఆర్కిటెక్ట్ , దామోదర్ వ్యాలీ ప్రాజెక్ట్ కోసం అసలు ప్రణాళికను సిద్ధం చేశారు. చట్టబద్ధమైన కార్పొరేషన్ థర్మల్ పవర్ స్టేషన్లు మరియు హైడల్ పవర్ స్టేషన్లు రెండింటినీ విద్యుత్ మంత్రిత్వ శాఖ , భారత ప్రభుత్వ యాజమాన్యం కింద నిర్వహిస్తుంది . DVC ప్రధాన కార్యాలయం భారతదేశంలోని పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా నగరంలో ఉంది

## 9.9. స్వీయమదింపు ప్రశ్నలు

**I.** ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు వ్రాయుము

1) పబ్లిక్ కార్పొరేషన్ ఏర్పాటు, నిర్వచనం మరియు లక్షణాలను గూర్చి చర్చించండి.
2) భారతదేశంలోని పబ్లిక్ కార్పొరేషన్ మీద నియంత్రణ గూర్చి వివరించుము.

**II.** ఈ క్రింది ప్రశ్నలకు సంక్షిప్త సమాధానాలు వ్రాయుము

1) పబ్లిక్ కార్పోరేషన్‌కు శాఖీయ సంస్థకు మధ్యగల వ్యత్యాసాలను తెలుపుము.
2) పబ్లిక్ కార్పొరేషన్ వలన కలిగే ప్రయోజనాలను వివరించుము.
3) పబ్లిక్ కార్పొరేషన్ గూర్చి ఒక వ్యాఖ్య వ్రాయుము.

## 9.10 ఉపయుక్త గ్రంథాలు

1. Administrative Reforms Commission, 1967. Report of the Study Team on Public Sector Under.rakin,ys, Government of India: New Delhi.
2. Bhushan, Y.K. 1987. Furrdamer~tals of Business Organisation & Management, Sultan Chand: New Delhi.
3. Ghosh, P.'K., 1982. Public Enterprises in India, Book World: Calcutta
4. Ramesh M.S., 1985. Principles and Practice of Modern Business Organisation, Adminisrption and Marlagemeat, Kalyani Publishers: New Delhi (Volume 1,
5. Singh, B.P., arid T.N, Chhabra, 1988. Business Organisation and Management, ~itab Mahal: Allahabad

# పాఠము -10

# స్వతంత్ర నియంత్రణ కమీషన్‌లు

## (Independent Regularity Commissions)

**లక్ష్యాలు :**

ఈ పాఠ్యాంశాన్ని చదివిన తర్వాత, విద్యార్థులు ఈ క్రింది విషయాలను నేర్చుకుంటారు

IRCs భావనను ఏర్పాటు చరిత్రను గూర్చి తెలుసుకుంటారు

IRCs ముఖ్యలక్షణాలను గుర్తించగలుగుతాడు

IRCs వలన కలిగే లాభాలను, సమస్యలను అంచనావేయగలడు

దేశంలో ఏర్పాటుచేసిన ముఖ్యమైన IRCs గూర్చి తెలుసుకుంటాడు

**పాఠ్య నిర్మాణ క్రమం**

10.1 పరిచయం

10.2 నియంత్రణ భావన, దీని చరిత్ర, రకాలు

10.3. మనదేశంలో ఐఆర్‌సిలు ఏర్పాటు చేయడానికి కారణాలు

10.4. నియంత్రణ సంస్థల ముఖ్య లక్షణాలు

10.5. స్వతంత్ర నియంత్రణ కమిషన్‌లు - ప్రయోజనాలు

10.6. స్వతంత్ర నియంత్రణ అథారిటీలు - సమస్యలు

10.7. ముఖ్యమైన స్వతంత్ర నియంత్రణ కమీషన్‌లు

10.7.1 SEBI

10.7.2 IRDAI

10.7.3 PFRDA

10.7.4 CCA

10.8. IRCs భవిష్యత్తు

10.9. సారాంశం

10.10. ముఖ్యపదకోశం

10.11 స్వీయమదింపు ప్రశ్నలు

10.12. ఉపయుక్త గ్రంథాలు

## 10.1 పరిచయం

పౌరులు, వ్యవస్థలు తమ విధులను నిర్వర్తించడానికి రాజ్యం కొన్ని కొన్ని పరిధులను నిర్ధారిస్తుంది. ప్రయత్న పూర్వకంగా వ్యక్తిగత ప్రవర్తనను నియంత్రించడానికి లేదా ప్రభావితం చేయడానికి, రుజుమార్గంలో తగిన పన్నులను విధించడానికి రుజుమార్గం కాని, నిషేదించబడిన ప్రవర్తనను సరిదిద్దడానికి కావల్సిన ఏర్పాటును నియంత్రణగా చెప్పవచ్చు.

## 10.2. నియంత్రణ (Regulation) భావన, దాని చరిత్ర

రెగ్యులేషన్ :

ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలలో సంస్కరణలైన సరళీకరణ, ప్రైవేటీకరణ మరియు ప్రపంచీకరణ (LPG reforms) అమలు జరగడం వలన నూతన ఆర్థిక విధానాలు ప్రకటించబడినాయి. ఈ విధానల వలన ప్రభుత్వరంగాలలో అంతర్జాతీయ మరియు బహుళ జాతి సంస్థలతో సహా ప్రైవేటు కంపెనీల, కార్పొరేషన్‌ల ప్రవేశానికి ఆర్థిక వ్యవస్థను సరళీకృతం చేయాల్సివచ్చింది. ఇందుకోసం టెలికాం, విద్యుత్ పంపిణీ, పెన్షన్, ఆహారం, హైవేలు మరియు టోల్ రోడ్ల నిర్మాణం మరియు ఇతరత్రా మరికొన్ని రంగాలు ప్రైవేటు కంపెనీల పెట్టుబడి తెరవబడినాయి. ఈ ప్రక్రియవలన నియంత్రణ భావనను (Regulation Concept) తీసుకొని రావడం జరిగింది. రెగ్యులేషన్ అనేది కార్యానిర్వాహక అథారిటి లేదా నియంత్రణాధికార సంస్థద్వారా జారీచేయబడిన నియమం లేదా ఉత్తర్వు (order) ను సూచిస్తుంది. ఇది ప్రభుత్వ ఏజెన్సీ మరియు చట్టం యొక్క శక్తిని కలిగి ఉంటుంది. అలాగే నియంత్రణ నియమాలను కూడ కలిగి ఉంటుంది. స్వభావరిత్యా ఈ విధమైన నియంత్రణ ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాల రెండింటి కార్యకలాపాలను ఈ పరిధిలోనికి వస్తాయి. అందువలన ఇక్కడ మనం గమనించాల్సిన అంశం ఏమిటంటే, నియంత్రణ ప్రైవేటు ప్రవర్తనను నియంత్రించడానికి మరియు పర్యవేక్షించడానికి ప్రయత్నిస్తుంది. అదికూడా నిర్దేశిత దిశలో కొన్ని నియమాలు మరియు నిబంధనలు అమలులో ఏర్పడిన చిక్కులు/ అడ్డంకుల కోసం నియంత్రణను తీసుకొని వచ్చారు.

రెగ్యులేటరీ మెకానిజం ఆర్థిక సామర్థ్యాన్ని నిర్ధారిస్తుంది. ఎందుకంటే ప్రభుత్వం ఇప్పుడు ప్రైవేటు రంగ కంపెనీలు రెగ్యులేటింగ్ ఏజన్సీద్వారా నిర్దేశించిన మరియు ప్రమాణాలను కట్టుబడి ఉండేలా చూస్తుంది మరియు పర్యవేక్షిస్తుంది. తద్వారా గుత్తాధిపత్య, నిర్బంధ మరియు అన్యాయమైన వాణిజ్య పద్ధతులను నిషేదించగలదు. పౌరులకు స్నేహపూర్వకంగా ఎంపిక చేసుకునే మార్కెట్‌ను అందించగలదు. అలాగే ప్రభావవంతమైన మరియు సమర్థవంతమైన వనరుల వినియోగాన్ని మరియు సేవల ఆధునికీకరణను ప్రోత్సహిస్తుంది. ఈ విధమైన లక్ష్యాలు భారత రాజ్యాంగంలోని 39 (సి) అధికరణానికి అనుగుణంగా ఉన్నాయి. ఈ రాజ్యాంగ అధికరణం.

మెత్తంమీద రెగ్యులేటరీ కమిషన్ల ఈ క్రింది పేర్కొన్న అంతర్లీన లక్ష్యాలతో ఏర్పాటు చేయబడ్డాయి.

1) సరసమైన ధరలకు నాణ్యమైన మరియు నమ్మదగిన సౌకర్యాలను పొందడంద్వారా వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటం
2) మార్కెట్ వైఫల్యాన్ని నిరోధించడానికి రెగ్యులేషన్ ముఖ్య సాధనంగా ఉపయోగించడం.

3) మార్కెట్‌లోని వివిధ భాగస్వాముల మధ్య ఏర్పడే సంఘర్షణ పరిష్కారం కొరకు చర్చల్లో పాల్గొనేలా చేయడం
4) మార్కెట్‌లో పోటీ, బహుళత్వం మరియు పెట్టుబడిని ప్రోత్సహించడం
5) సామాజిక సంక్షేమ లక్ష్యాలను చేరుకోవడంలో విదులను వీలైనంతవరకు సమతుల్య కేటాయింపులు జరిగేలా చూడటం.
6) ప్రజాభిప్రాయాన్ని పెంపొందించడానికి కృషిచేయడం.

**నియంత్రణ రకాలు :**

భారతదేశంలో నియంత్రణను మూడు విస్తృత అంశాల క్రింద ఉంచవచ్చు. అవి ఆర్థిక నియంత్రణ, ప్రజా ప్రయోజనాలలో నియంత్రణ మరియు పర్యావరణ నియంత్రణ

**i) ఆర్థిక నియంత్రణ:-**

ఆర్థిక నియంత్రణ మార్కెట్ వైపల్యాన్ని నిరోధిస్తుంది లేదా నిర్వహిస్తుంది . మార్కెట్ వక్రీకరించే ప్రవర్తనను నిషేదించే మరియు జరిమానా విధించే నిబంధనల ద్వారాం ఇది సంధించబడుతుంది. భారతదేశంలోకి దిగువుతులను సులభతరం చేయడానికి మరియు భారతదేశం నుండి ఎగురుతులను పెంపొందించడానికి విదేశీ వాణిజ్య (అభివృద్ధి మరియు నియంత్రణ) చట్టం 1992 భారతీయ సందర్భంలో ఉదాహరణలుబీ మరియు 2003 సర్వుల్ చట్టం, ఇది విర్చుతా వినియోగం కోసం టారిఫ్ లను నిర్ణయించడానికి రాష్ట్ర నియంత్రకాలను అనుమతిస్తుంది, తద్వారం. సహజ గుత్తాధిపత్యం నుండి సంఘరాదారులు ప్రయోజనం పొందకుండా నిరోధించారు.

**ii) ప్రజా ప్రయోజనాల కోసం నియంత్రణ :-**

పరిశ్రమలు ఒక ప్రమాణాన్ని పాటించడంలో విఫలమైనప్పుడు లేదా తీవ్రమైన ప్రజాపయోజనాలను సమర్థించనప్పుడు ఇది అవసరం. ఆరోగ్యం మరియు భద్రతకు సంబంధించిన ఒక క్లాసిక్ కేసు ఇక్కడ ఉద్యోగులు లేదా సాధారణ పుజలను భౌతిక నిష్టం నుండి రక్షించడంలో సంస్థలు తక్కువగా ఉంటాయి. మార్యాలట్ పోటీ సంస్థలను అటువంటి సమస్యలను పరిష్కరించడానికి మరింత సుముఖంగా ఉన్నప్పటికి, అవలంబించిన ప్రమాణాలు సరిపోకపోవచ్చు లేదా పరిశ్రమ అంతటా ఏకరంగా ఉండకపోవచ్చు. భారతదేశంలో, దాని పుస్తుత రూపంలో పోలీ నాణ్యతపై సానుకూల ప్రుభావాన్ని చూపిందని సూచించడానికి చాలా తక్కువ ఆధారాలు ఉన్నాయి.

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ యాక్ట్ రూపొందించిన స్వాండర్స్ (BIS) 1986 వివిధ ఉత్పత్తులకు నాణ్యత మరియు భద్రులా పమాణాలను. ఏర్పాటు చేస్తోంది. వాటిలో కొన్ని తప్పనిసరి (BIS) వంటి ఆధారిత ఉనికి నిబంధనలను రూపొందించడంలో సహాయపడుతుంది, ముఖ్యంగా నాణ్యత గురించి తక్కువ వినియోగ -దారుల అవగాహన ఉన్న సందర్భంలో, ప్రమాణాలను అమలు ఆమలు చేయడానికి పెద్ద సంఖ్యలో చట్టాలు మరియు నియమాలు అమలులో ఉన్నాయి, కానీ ఆశించిన స్థాయిలో అమలు జరగలేదు.

**iii) పర్యావరణ నియంత్రణ :-**

భారతదేశంలో పర్యావరణ పరిరక్షణకు రాజ్యాంగ హెూదా కల్పించబడింది. ఆదేశం పర్యావరణాన్ని రక్షించడం మరియు మెరుగుపరచడం రాష్ట్రంతో పాటు దేశంలోని పౌరుల విధి. అని రాజ్య విధాన సూత్రాలు పేర్కొంటున్నాయి.

పర్యావరణ (రక్షణ) చట్టం, 1986 ద్వారాం పర్యావరణాన్ని రక్షించడానికి భారత ప్రభుత్వం వివిధ చట్టాలను గొడుగు చట్టంగా రూ పొందించింది. ఇవి ఉద్గారాలు ఉత్సర్గ ప్రమాణాలను నిర్దేశిస్తాయి; పరిశ్రమలు స్థానం యొక్క నియంత్రణ; ప్రమాదకర వ్యర్థాల నిర్వహణ; మరియు ప్రజారోగ్యం మరియు సంక్షేమం యొక్క రక్షణ, EPA కింది, కాలుష్య నియంత్రణ మరియి పర్యావరణానికి సంబంధించిన చట్ట బద్ధమైన అనుమతులు 31 కేటగిరీల పరిశ్రమలలో యూనిట్లు ఏర్పాటుకు అవసరం. ఈ జాబితాలో పెట్రోకెమికల్ సముదాయాలు, పేట్రోలియం శుద్ధి కర్మాగాలు, థర్మల్ పవర్ ప్లాంటు, సిమెంట్, ఎరువులు, బల్క్‌డ్రగ్స్ మొదలైనవి ఉన్నాయి.

పర్యావరణ మరియు ఆటవీ మంత్రిత్వ శాఖ పర్యావరణ చట్టాల కోసం కీలకమైన ఏజెన్సీ. అయినప్పటికీ, అనేక రాష్ట్రాలు ప్రధానమైన వాటితోపాటు తమ స్వతంత్రచట్టాన్ని కూడా రూపొందించుకున్నాయి. కేంద్ర మంత్రిత్వ శాఖ ద్వారా రూపొందించబడింది. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి SPCB ఏర్పాటు చేయబడింది. ప్రతి రాష్ట్రంలో, ఈ చట్టాలను అమలు చేయడంతోపాటు నిబంధనలను జారీ చేయడం మరియలు పరిశుభ్రమైన పర్యావరణం కోసం ప్రమాణాలను నిర్దేశించే నిబంధనలు (SPCB) కార్యకలాపాలు, సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (CPCB) చే సమన్వయం చేయబడినాయి.

ఏదైనా పారిశ్రామిక ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న పర్యావరణ సమస్యలు అత్యంత సున్నితమైనవి మరియు చాలా తరచుగా పౌర సమాజ క్రియాశీలతకు దారితీస్తాయి. కాబట్టి ఈ అంశాన్ని కేంద్ర మరియు రాష్ట్ర) ప్రభుత్వాలు జాగ్రత్తగా నిర్వహించాల్సిన అవసరం ఉంది. అవినీతి పరిపాలనాపరమైన జాప్యాలు ప్రజాభిప్రాయాలు మొదలైన వాటి కారణంగా ఇటువంటి అనుమతులు పొందడం చాలా కష్టం ఈ రంగంలో స్వతంత్ర నియంత్రణ సంస్థ అవసరం.

## 10.3 ఏర్పాటుకు కారణాలు :

ప్రస్తుతం మనదేశంలో పనిచేస్తున్న స్వతంత్ర నియంత్రణ అథార్టిఈలకు మూలసంస్థలు అమెరికాలో ఏర్పాటు చేసిన ఇండిపెండెంట్ రెగ్యులారిటి కమిషన్‌లు. IRCs వీటికి అనేక అంశాల్లో స్వయం ప్రతిపత్తి ఉ ంటుంది. ఈ కిమిషన్లలో ప్రభుత్వ జోక్యం చాలా తక్కువ వీటిని ఆధునిక ప్రాస్వామ్య ప్రభుత్వాల ఏజన్సీలుగా పిలుస్తారు. ఒక నిర్దిష్టస్థాయి చట్టబద్ధమైన లేదా రాజ్యాంగ స్వయం ప్రతిపత్తిలో కార్యనిర్వాహక విభాగంలోని భాగాలు నేరుగా శాసన సభకు నివేదించబడుతాఇయ. సాదారణ కార్యనిర్వాహకుడి వలె స్వతంత్ర నియంత్రణ అథారిటిలు శాసనసభకు జవాబుదారీగా ఉంటారు. మరియు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయి. ఈక్రింది కారణాలతో స్వతంత్ర రెగ్యులేటరీ కమిషన్లు ఏర్పాటు చేయబడినాయి.

i) మనదేశంలో స్వతంత్ర రెగ్యులేటరీ అథారిటీలను పార్లమెంట్ చేసిన చట్టంద్వారా ఏర్పాటు చేయబడుతాయి.

కార్యనిర్వాహక శాఖ ద్వారా మాత్రంకాదు. పార్లమెంటుకు జవాబుదారీగా ఉంటాయి.

ii) ఈ అథారిటీలు కేంద్ర ప్రభుత్వ సాదారణ ప్రభుత్వ శాఖలలో భాగం కాదు. కాబట్టి కాబినేట్ మంత్రులకు నేరుగా విధుల పరిధి ఉంటుంది.

iii) స్వతంత్ర నియంత్రణ కమిషన్‌లకు సాదారణ విభాగాల మాదిరిగా కాకుండా ప్రత్యేకమైన అధికార పరిధి మరియు విధుల పరిధి ఉంటుంది.

iv) ఆర్థిక మార్కెట్లు, విద్యుత్ బోర్డులు మరియు టెలికమ్యూనికేషన్స్ వంటి మౌలిక సదుపాయాల రంగాలలో ఆరోగ్యకరమైన పోటీని పెంచేందుకు వీటిని ఏర్పాటుచేశారు.

v) మనదేశ జనాభాకు సరిపోయే విధంగా వస్తుసేవలను అందరికి అందుబాటులో ఉంచడానికి అసమాన సమాచారం, మార్కెట్ అస్థిరత మరియు మార్కెట్ గుత్తాధిపత్యం వంటి కొన్ని మార్కెట్ వైఫల్యాలను సరిచేయడానికి ఇటువంటి స్వతంత్ర నియంత్రణ అథారిటీలు ఏర్పాటు ఆవశ్యకం.

vi) కాలానుగుణంగా వచ్చే మార్పులకు అనుగుణంగా అవసరమైన నైపుణ్యాన్ని అందించడంలో ప్రభుత్వ శాఖలు మరియు కార్యాలయాలు ఆదర్శంగా లేకపోవడం వలన IRCs పుట్టుక వచ్చాయి.

vii) మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే స్వయంప్రతిపత్తి లేకపోవడం వలన కొన్ని రకాల ప్రభుత్వ పనులను సమర్ధవంతంగా నిర్వహించలేకపోవడం వలన IRCs ఏర్పాటుచేశారు.

viii) LPG సంస్కరణలు అమలు చేయడం ద్వారా కొన్ని ప్రభుత్వ రంగాలలో అవ్యవస్థ పరిస్థితులను క్రమబద్దీకరించడానికి స్వతంత్ర నియంత్రణ సంస్థలను ఏర్పాటు చేశారు.

## 10.4. రెగ్యులేటరీ కమీషన్లు పనిచేసే విధానం (లక్షణాలు)

i) రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధికారం శాసన, కార్యనిర్వహణ, న్యాయశాఖల మద్య విభజించబడింది. కాని రెగ్యులేటరీ కమిషన్లలో ఈ అధికారాలన్నీ మిళితంగా ఉపయోగిస్తారు. స్వతంత్ర కమిషన్లకు ప్రమాణాలను నిర్ణయించడం, సమ్మతిని పర్యవేక్షించడం మరియు నిబందనలను ఉల్లంఘించే వారిని శిక్షించే అధికారం కూడా ఉంటుంది.

ii) ఒకే సంస్థలో వేర్వేరు రకాల విధులు కేటాయించడం వలన సంస్థాగత సామర్థ్యాన్ని మెరుగుపర్చడంలో సహాయపడుతుంది. ఆ విధమైన కేంద్రీకరణ వలన రెగ్గులేటరీ సంస్థ మెరుగైన పనిజరిగేలా చూడగలదు.

iii) ఈ సంఘాల సభ్యులు సాదారణంగా విశేష సాంకేతిక నిపుణులై ఉంటారు. వీటియొక్క సంస్థాగత రూపకల్పన, బోర్డు సభ్యుల నియామకం లేదా తొలగింపు విధానాలు మరియు ఏ విషయమైనా చర్చలద్వారా మెజారిటి ఓటుద్వారా నిర్ణయించడం జరుగుతుంది.

iv) రెగ్యులేటరీ కమిషన్లను ప్రత్యేక శాసనాల ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుంది. పరిమాణ రిత్యా

సభ్యుల సంఖ్య తక్కువగానే ఉంటుంది.

v) ఈ సంఘాలకు ప్రధాన కార్యనిర్వహకునితో సంబంధ లేకుండా ఎక్కువ స్వతంత్ర ప్రతిపత్తి కల్పిస్తారు. మార్కెట్‌లను లేదా తమ పరిధిలోని కార్యకలాపాలపై నియంత్రించడంలో ఎక్కువ స్వాతంత్ర్యం, స్వయం ప్రతిపత్తి ఉంటుంది.

vi) ఈ సంఘాలు తమ చర్యలకు, కార్యకలాపాలకు సంబందించి స్వేచ్ఛగా పరిచేసిన్పటికీ, పార్లమెంటుకు మాత్రం ఇవి జవాబుదారీగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటారు.

vii) స్వతంత్ర నియంత్రణ సంస్థలు కార్య నిర్వహణ విధానం పారదర్శకంగా, సుస్పష్టంగా, పక్షాపాత రహితంగా ఉంటుంది.

viii) ఈ సంఘాలు పారిశ్రామిక వర్గాలు, వినియోగదారుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వేతర సంస్థలు, పర్యావరణ శాస్త్రవేత్తలు మొదలైన వారితో కలిసి పరస్పర సహకార ప్రాతిపదికన పనిచేస్తాయి.

ix) ప్రైవేటు సంస్తల వాణిజ్య కార్యకలాపాలను అదుపులో పెట్టి, సమాజ ఆర్థికపురోభివృద్ధికి కృషి చేస్తూ నిర్వహించబడుతాయి. సభ్యుల నడవడికను క్రమబద్ధీకరించడం, నిర్దేశించడం వంటివి చేపడుతాయి.

x) పరిశ్రమ వినియోగదారులకు లాభం చేకూర్చే  సాంకేతిక మార్పులను గుర్తించి వాటికి ప్రాచుర్యం కల్పించడం, అత్యాధునిక పరిశోధన సంబంధమైన పాలనా విషయాలపై విధానపరమైన చర్చలను తెలియజేయడం మరియు తదుపరి చర్చలను అందించేలా రూపకల్పన చేస్తారు.

xi) తమ పరిధిలో అన్ని సంస్థలూ సమానంగా అభివృద్ధి చెందేటట్లు మార్కెట్‌ను మరియు పోటీని పర్యవేక్షించి, క్రమబద్ధీకరించి, నియంత్రిస్తాయి.

xii) నూతన సంస్థలకు ప్రవేశం కల్పిస్తూ వినిమయం పరిచేందుకు లైసెన్సులు జారీచేయడం.

## 10.7 ముఖ్యమైన స్వతంత్ర నియంత్రణ కమీషన్‌లు

### 10.7.1 సెక్యూరిటీ అండ్ బోర్డ్ ఆఫ్ ఇండియా

కేంద్రీ కార్యనిర్వాహకశాఖ తీర్మానం మేరకు ఏప్రిల్ 12,1988 తేదీన దీనిని స్థాపించారు. ఆ పిమ్మట జనవరి 30,1992 నాడు ఆమోదించిన సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఆక్ట్ మేరకు సెబీస్థాయి పెరిగి పూర్తిస్థాయి స్వతంత్రప్రతిపత్తి హోదా పొందింది.

**సెబి విధులు :**

మార్కెట్‌లో పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడటం, వారి పెట్టుబడికి తగిన భద్రతను కల్పించడం, ధరల రిగ్గింగ్‌ను నిలువరించడం, రహస్య లావాదేవీల వ్యాపారాన్ని మోసపూరితమైన, నిజాయితీలేని వ్యాపార లావాదేవీలను నిషేదించడం.

స్టాక్‌మార్కెట్‌లో వ్యాపారవృద్ధిని పెంపొందించడం, సెక్యూరిటీ మార్కెట్‌లో పనిచేసే మధ్యవర్తులకు శిక్షణ ఇవ్వడం, సరళమైన ఆచరయుతమైన పద్దతిని అనుసరించడం ద్వారా ఇంటర్నెట్ ఆధారిత ట్రేడింగ్‌కు

అనుమతించడం.

స్టాక్ మార్కెట్‌లో మర్చంట్ బ్యాంకర్లు, ఇతర మధ్యవర్తులు పాటించాల్సిన నియమనిబంధనలు మరియు ప్రవర్తన నియమావళిని రూపొందించుట స్టాక్ బ్రోకర్ల, మర్చంట్ బ్యాంకర్ల వివరాలను నమోదుచేసి, వారి పనితీరును నియంత్రించడం, కొనుగోలు చేయబడిన కంపెనీల మ్యూచువల్ ఫండ్‌ల పనితీరును క్రమబద్ధీకరించడం, అవసరమైన విచారణలు జరిపించడం మరియు స్టాక్ ఎక్స్ఛేంజీలను తనిఖీ చేయడం.

సెబి అధికారాలు :

ఎ) గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్ఛేంజిల నుండి నియమిత కాలంలో సమర్పించే నివేదికను తెప్పించడం.

బి) ప్రభుత్వ కంపెనీల సెక్యూరిటీల జాబితాను తప్పనిసరిగా విడుదల చేయించడం

సి) నియంత్రణ విధులను చేపట్టడానికి సెబి ఫీజులను విధించుట లేదా ఇతర చార్జీలను వసూలు చేయడం.

డి) గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్ఛేంజీల నుండి లేదా అందులోని సభ్యుల నుండి సమాచారాన్ని లేదా వివరణను అడిగే అధికారం ఉంది.

ఇ) గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్ఛేంజీల నియమ నిబంధనలకు ఆమోద ముద్ర వేయడం.

ఎఫ్) స్టాక్ ఎక్స్ఛేంజీలపై లేదా అందులోని సభ్యుల కార్యకలాపాలపై స్వయంగా విచారణలను జరిపించడం

## 10.7.2. ఇన్సూరెన్స్ రెగ్యులటరీ డెవలప్‌మెంట్ అథారిటి:

ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ ఆథారిటీ ఆఫ్ ఇండియా (IRDAIT) అనేది భారత ప్రభుత్వంలోని ఆర్థిక మంత్రిత్వశాఖ పరిధిలోని ఒక చట్టబద్ధమైన సంస్థ మరియు భారతదేశంలో భీమా మరియు రీ– ఇన్సూరెన్స్ పరిశ్రమలను నియంత్రించడం మరియు లైసెన్సింగ్ చేయడం బాధ్యత వహిస్తుంది. ఇది ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్ 1999, భారత ప్రభుత్వం ఆమోదించిన పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పాటు చేయబడింది – ఏజెన్సి పుధాని కార్యాలయం హైదరాబాద్‌లో ఉంది, తెలంగాణ నుండి 2001 లో ఢిల్లీ కి తరలివెళ్ళింది .

జీవిత బీమారంగాన్ని జాతీయం చేస్తూ 19 జనవరి 1956 న ఆర్డినెన్స్ జారీ చేయబడింది. మరియు అదే సంవత్సరం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ స్థాపించబడింది. LIC 154 భారతీయ మరియు 16 భారతీయేతర బీమా సంస్థలు మరియు 75 ప్రావిడెంట్ సొసైటీలను విలీనం చేసికుంది. 1990ల చివరి వరకు, బీమా పరిశ్రమ ప్రైవేటు రంగానికి తిరిగి తెరిచే వరకు LIC గుత్తాధిపత్యాన్ని కలిగి ఉం.

భారతదేశంలో సాధారణ బీమా అనేది పశ్చిమ దేశాలలో పారిశ్రామిక విప్లవం మరియు 17 వ సూర్యంలో సమక) మయణ వాణిజ్యం వృద్ధి సమయంలో ప్రారంభమైంది. " ఇది 1850 లో కలకత్తాలో ట్రిటాన్ ఇన్సూరెన్స్ కంపెనీ స్థాపనలో బ్రిటిష్ ఆక్రమణ వారసత్వంగా వచ్చింది. 1907 సంవత్సరంలో ఇండియన్ మార్కంటైల్ ఇన్సూరెన్స్ స్వాపించబడింది. ఇది సాధారణ బీమా యొక్క అన్ని తరగతులకు పూచికత్తు ఇచ్చిన మొదటి కంపెని. 1957 లో జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ (ఇన్సూరెన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా యొక్క విభాగం) ఏర్పాటుచేయబడింది. ఇది న్యాయమైన మరియు మంచి వ్యాపార ఆచరణ కోసం పువర్తనా నియమావళిని రూపొందించింది.

పదకొండు సంవత్సరాల తరువాత, ఇన్సూరెన్స్ చట్టం పెట్టుబడులను నియంత్రించడానికి మరియు కనీస సాల్వెన్సీ మార్జినెలను నిర్ణయించడానికి సవరించబడింది మరియు టారిఫ్ అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేశారు. 1972లో, జనరల్ ఇన్సూరెన్స్ బిజినెస్ (నేషనలైజేషన్) చట్టం ఆమోదంతో బీమా పరిశ్రమ 1 జనవరి 1973 న జాతీయం చేయబడింది . నూట ఏడు (107) బీమా సంస్థలు విలీనం చేయబడ్డాయి మరియు నాలుగు కంపెనీలుగా విభజించబడ్డాయి అవి: i) నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ, ii)న్యూ ఇండియా అన్స్యూరెనే కంపెనీ. iii) ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ మరియు యునెటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ. జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 1971 లో స్థాపించబడింది. ఇది 1 జనవరి 1973 నుండి అమలులోకి వచ్చింది .

భీమా రంగం పునః ప్రారంభం (సంస్కరణలు) 1990 ల ప్రారంభంలో ప్రారంభమైనాయి. 1993 లో ఆర్థిక రంగంలో ప్రారంభిచిన వాంటుకి అనుబంధంగా బామా సంస్మరణల కోసం సిఫార్సులను ప్రతిపాదించడానికి ప్రభుత్వం మాజీ రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ %= చీ% మరిలా) ఆధ్యక్షతన ఒక కమిటిని ఏర్పాటు చేసింది. ఈ కమిటి 1994 లో తన నివేదికను సమర్పించి, బీమా పరిశ్రమలకి ప్రవేశించేందుకు ప్రైవేటు రంగాన్ని అనుమతించాలని సిఫార్సు చేసింది. విదేశీ కంపెనీలు ఫ్లోటింగ్ ఇండియన్ కంపెనీలద్వారా ప్రవేశించాలి, ప్రాధాన్యంగా భాంత్‌లోని భాగస్వాములతో జాయింటే వెంచర్‌గా ఉండాలి.

మల్హోత్రా కమిటీ సిఫార్సులను అనుసరించి, 1999 లో ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్ మెంట్ అథారిటీ (IRDA) భీమా పరిశ్రమను నియంత్రించడానికి మరియు అభివృద్ధి చేయడానికి ఏర్పాడింది మరియు ఏప్రిల్ 2000లో స్థాపించబడింది. (IRDA) యొక్క లక్ష్యాలు పెరిగిన వినియోగదారు ఎంపికతో కస్టమర్ సంతృప్తిని పెంచడానికి పోటీని ప్రోత్సహించడం మరియు 1) బీమా మార్కెట్ యొక్క ఆర్థిక భద్రతను నిర్ధారించేటప్పుడు తక్కువ ప్రీమియంలు.

IRDA తప్ప 2000లో రిజిస్ట్రేషన్- దరఖాస్తుల ఆహ్వానంతో మార్కెట్‌ను ప్రారంభిస్తుంది . విదేశీ కంపెనీలు 26 శాతం వరకు యాజమాన్యాన్ని అనుమతించాయి చీమా చట్టం, 1935 లోని సెక్షన్ 144A కింద నిబంధనలను రూపొందించే అధికారంతో అధికారం, కంపెని రిజిస్ట్రేషనల నుండి పాలసీదారుల ప్రయోజనాల పరిరక్షణ వరకు 2000 సంవత్సరం నుండి నిబందనలను రూపొందించిది.

డిసెంబర్ 2000లో, జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యొక్క అమబంధ సంస్థలు స్వతంత్ర సంస్థలుగా పునర్నిర్మించబడ్డాయి మరియు GIC జాతీయ రీ ఇన్సూరెన్స్‌గా మార్చబడింది. జూలై 2002లో జిఐసి నుండి నాలుగు అనుబంధ సంస్థలను డి-లింకింగ్ చేసే బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఎగుమతి క్రెడిట్ గ్యారెంటి కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మరియు అగ్రికల్చర్ ఇన్సురెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో సహా 28 సాధారణ భీమా కంపెనీలు మరియు దేశంలో పనిచేస్తున్న 24 జీవిత భీమా కంపెనీలు ఉన్నాయి. బ్యాంకింగ్ సేవలతో భీమ సేవలు భారతదేశ జిడిపికి ఏడుశాతం జోడిస్తాయి.

2013 లో IRDAI విదేశీ పుత్వక్ష పెట్టుబడుల (FDI) పరిమితిని ప్రస్తుతమున్న 26 % నుండి 49% పెంచడానికి ప్రయత్నించింది. 2021 యూనియన్ బడ్జెట్ ప్రకారం భీమా రంగంలో (FDI) పరిమితి 74%నికి

పెంచబడింది. IRDAI చట్టం 1999 లోని సెక్షన్ 4 ఆథారిటీ కూర్పును నిర్దేశిస్తుంది. ఇది భారత ప్రభుత్వంచే నియమించబడిన ఒక చైర్మన్, ఐదుగురి పూర్తి సమయం మరియు నలుగురు పార్ట్ టైమ్ సభ్యులతో కూడిన పదిమంది సభ్యుల సంఘం. ప్రస్తుతం జనవరి 2023, ఆథారిటికి శ్రీ. దేబాసిష్ పాండా అధ్యక్షత వహిస్తున్నారు. మరియు దాని పూర్తి - కాల సభ్యులు శ్రీమతి బి. ఎల్. లమేలు, కె. గణేష్, పూర్ణిమా గుప్తే ప్రవీణ్ కుటుంబే మరియు సుజయ్ బనర్జీ.

**విధులు**

IRDAI యొక్క విధులు IRDAI చట్టం. 199 సెక్షన్ 14 లో నిర్వచించబడ్డాయి మరియు వీటిని కలిగి ఉంటాయి.

రిజిస్ట్రేషన్లను జారీ చేయడం, పునరుద్ధరించడం, సవరించడం, ఉపసంహరించుకోవడం, సస్పెండ్ చేయడం లేదా రద్దు చేయడం

1. పాలసీదారు ప్రయోజనాలను రక్షించడం
2. మధ్యవర్తులు మరియు ఏజెంట్లకు అర్హతలు, ప్రవర్తనా నియమావళి మరియు శిక్షణను పేర్కొనడం.
3. సర్వేయర్లు మరియు నష్టాన్ని అంచనా వేసేవారికి ప్రవర్తనా నియమావళిని పేర్కొనడం
4. బీమా వ్యాపారాల నిర్వహణలో సమర్థతను ప్రోత్సహించడం.
5. భీమా మరియు రీ-ఇన్యూరెన్స్ పరిశ్రమతో అనుసంధానించబడిన వృత్తి పరమైన సంస్థలను ప్రోత్సహించడం మరియు నియంత్రించడం.
6 రుసుములు మరియు ఇతర ఛార్జీలు విధించడం.
7 బీమా సంస్థలు, మధ్యవర్తులు మరియు ఇతర సంబంధిత సంస్థలను తనిఖ చేయడం మరియు దర్యాప్తు చేయడం.
8 బీమా చట్టం, 1938 (4 ఆఫ్ 1938) సెక్షన్ 64 కింది టారిఫ్ అడ్వైజరీ కమిటీ పరిధిలోకి రాని బీమా సంస్థలు అందించే రేట్లు, ప్రయోజనాలు, నిబంధనలు మరియు షరతులను నియంత్రించడం -
9 పుస్తకాలు ఎలా ఉంచాలో పేర్కొనడం
10. నిధుల కంపెనీ పెట్టుబడిని నియంత్రిస్తుంది.
11. సాల్వెన్సీ మార్జిన్‌ని నియంత్రించడం.
12 భీమాదారులు మరియు మధ్యవర్తులు లేదా భీమా మధ్యవర్తుల మధ్య వివాదాలను పరిష్కరించడం.
13. టారిఫ్ అడ్వైజరీ కమిటీని పర్యవేక్షిస్తుంది
14. వృతిపరమైన సంస్థలను ప్రోత్సహించడం మరియు నియంత్రించడం కోసం ఫైనాన్స్ పథకాలకు ప్రీమియం ఆదాయం శాతాన్ని పేర్కొనడం.
15. గ్రామీణ లేదా సామాజిక రంగంలో చేపట్టిన జీవిత మరియు సాధారణ బీమా వ్యాపారం యొక్క శాతాన్ని పేర్కొనడం.

ఖాతాల పుస్తకాలు నిర్వహించబడే ఫారమ్ మరియు పద్ధతిని పేర్కొనడం మరియు ఖాతాల స్టేట్‌మెంట్‌ను

బీమా సంస్థలు మరియు ఇతర భీమా మధ్యవర్తుల ద్వారా అందించబడతాయి.

**భామా రిపోజిటరీ:**

భారత ప్రధాని బీమా రిపోజిటరీ వ్యవస్థను ప్రకటించారు, పాలసీదారులకు బీమా పాలసీలను కాగితంపై కాకుండా ఎలక్ట్రానిక్ రూపంలో కొనుగోలు చేయడంతో మరియు నిర్వహించడంలో సహాయపడుతుంది. షేర్ డిపాజిటరీలు లేదా మ్యూచువల్ ఫండ్ బదిలీ ఏజెన్సీల వంటి బీమా రిపోజిటరీలు– ఎలక్ట్రానిక్ పాలసీలు లేదా ఇ–పాలసీలుగా వ్యక్తులకు జారీ చేయబడిన భీమా పాలసీల ఎలక్ట్రానిక్ రికార్డులను కలిగి ఉంటాయి.

### 10.7.3. పెన్షన్ నిధి నియంత్రణ మరియు అభివృద్ధి అథారిట ీ (PFRDA)

**ఏర్పాటు :**

భారత ప్రభుత్వం 1999 సం॥లొ, సమాజంలో సీనియర్ సిజిజనుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వారికోసం నిబంధనలను రూపోందించడానికి ఒక ప్రాజెక్టును (OASIS) ప్రారంబించింది. దానిపేరు ఓల్డ్ఏజ్ సోషల్ అండ్ ఇన్కమ్ సెక్యూరిటీస్ (OASIS). ఈ ప్రాజెక్టుద్వారా వచ్చిన సిఫారసుల మేరకు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులకోసం ఒక నూతన పెన్షన్ పథకాన్ని రెండు స్థాయిల ప్రభుత్వాలు ప్రోత్సహించడానికి అభివృద్ధి చేయడానికి మరియు నియంత్రించడానికి 23 ఆగష్టు 2003న ఒక మధ్యంతర పెన్షన్ రెగ్యులేటరీ ఫండ్ అథారిటి ఆఫ్ ఇండియా ఏర్పడింది. ఇందులో భారత ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రప్రభుత్వాల ఉద్యోగులు మరియు ప్రైవేటు సంస్థలు/వ్యవస్థల ఉద్యోగులు మరియు అసంఘితరంగ కార్మికులు కూడా సభ్యత్వం పొందవచ్చు. ఈ నూతన పెన్షన్ వ్యవస్థను నియంత్రించేది మాత్రం PFRDA ఆ తరువాత పెన్షన్ నిధి క్రమబద్దీకరణ మరియు అభివృద్ధి అథారిటీ (PFRDA) చట్టం సెప్టెంబర్ 19,2013న ఆమోదిచబడింది. ఇది మధ్యంతర పెన్షన్ రెగ్యులేటరీ ఫండ్ అథారిటీని స్వాధీనం చేసుకొని ఫిబ్రవరి 1,2014 న నోటిపై చేయబడింది. PFRDA అనేది NPS కి నియంత్రణ సంస్థగా పనిచేస్తుంది.

**PFRDA నిర్మాణం :**

ఈ రెగ్యులేటరీ కమీషన్కు ఒక చైర్పర్సన్ మరియు ఐదుకు మించని సభ్యులు ఉంటారు. వారిలో ముగ్గురు పూర్తికాల సభ్యులు. వీరు అందరూ కేంద్ర ప్రభత్వంచేత నియమించబడుతారు.

**విధులు :**

PFRDA చట్టంలోని సబ్సెక్షన్ (2)లోని క్లాజ్ (o) ప్రకారం .PFRDA తన అధికారాలను అమలు చేస్తున్నప్పుడు, సివిల్ ప్రొసిడ్యూర్ కోడ్ ప్రకారం / క్రింద సివిల్ కోర్టుకు వర్తించే అధికారాలన్నీ ఈ అథారిటీకి ఉంటాయి. ఈ క్రింది విధులను PFRDA తన కార్యనిర్వహణలో అమలు చేస్తుంది.

i) జాతీయ పెన్షన్ పథకంఉ యొక్క క్రమమైన వృద్ధిని క్రమబద్దీకరించడం, ప్రోత్సహించడం, మరియు రక్షించడం. అలాగే సభ్య చందారుల ప్రయోజనాలను పరిరక్షించడం

ii) PFRDAపై వచ్చే పిర్యాదులను చూడటానికి చందాదారుల క్లేశ నివారణ లేదా పరిష్కార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం.

iii) పెన్షన్ పథకాలతో అనుసంధానించబడిన వృత్తిపరమైన సంస్థల వృద్ధిని ప్రోత్సహించడం.

iv) ముఖ్యంగా మధ్యవర్తుల మరియు చందాదారుల మధ్య వివాదాలను పరిష్కరించడం

v) భవిష్యత్తు పరిశోధనలు మరియు ప్రాజెక్టుకు సహాయపడగల డాక్యుమెంటేషన్‌ను చేపట్టమని / రూపొందించడం మధ్యవర్తులను ఆదేశించడం.

vi) పెన్షన్, పదవీ విరమణ పొదుపులు మరియు సంబంధిత విషయాలపై చందాదారులకు మరియు సాధారణ ప్రజలకు అవగాహన కల్పించడానికి చర్యలు చేపట్టడం.

vii) ప్రమాణాలు మరియు పనితీరు బెంచ్‌మార్కులను నిర్ధారించడం

viii) PFRDA చట్టంలోని నింధనల ప్రకారం ఫీజులు లేదా చార్జీలు విదించడం

ix) మధ్యవర్తులు మరియు ఇతర పెన్షన్ పథకాలకు సంబంధించిన విచారణలను మరియు పరిశోధనలకు సంబందించిన ఆడిట్ నివేదికలను సమీక్షిస్తుంది.

## 10.7.4. కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా

కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ ) అనేది కాంపిటీషన్ యాక్ట్, 2002 ను అమలు చేయడానికి బాధ్యత వహించే చట్టబద్ధమైన భారతప్రభుత్వ సంస్థ. భారతదేశం అంతటా ఇంకా భారతదేశంలో పోటీపై ప్రభావం చూపి కార్యకలాపాలను నియంత్రించడం దీని బాధ్యత. ఇది 14 అక్టోబర్ 2003న స్థాపించబడింది. మే 2009లో పూర్తిగా పనిచేయడం ప్రారంభించింది. ఈ సంస్థ మొదటి చైర్మన్ ధనేంద్ర కుమార్, కాంపిటీషన్ యాక్ట్, 2002, కాంపిటీషన్ సవరణ చట్టం, 2007 లక్ష్యాలను నెరవేర్చడం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ సంస్థను ఏర్పాటు చేసింది. ఇది ఒక నియంత్రణ సంస్థ. స్వచ్ఛమైన పోటీని ప్రోత్సహించడం దీని లక్ష్యం. ప్రస్తుతం సీసీఐలో చైర్‌పర్సన్ మరియు కేంద్ర ప్రభుత్వం నియమించిన 6 మంది సభ్యులు ఉన్నారు.

## నేపథ్యం :

సిసిఐ ప్రకారం వినియోగదారుల ప్రయోజనం కోసం తయారీదారులు సేవా సంస్థలలో ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహించడానికి మార్కెట్లో సరసమైన పోటీ అవసరం. ఎందుకంటే వ్యాపార సంస్థలు తమ ప్రయోజనాలను పరిరక్షించుకోవడానికి పలు రకాల వ్యూహాలను, చిట్కాలను అనుసరిస్తాయి. కాంపిటీషన్ కమీషన్ ఆఫ్ ఇండియా లక్ష్యం ఆర్థిక వ్యవస్థలో న్యాయమైన పోటీని సృష్టించడం, నిలబెట్టడం. ఇది ఉత్పత్తిదారులకు (తయారీదారులకు) “పని ప్రదేశం” ను అందిస్తుంది. ఇంకా వినియోగదారుల సంక్షేమం కోసం మార్కెట్లను క్రియాత్మకంగా చేస్తుంది, ఇంకా మార్కెట్లో సరసమైన పోటీ వినియోగదారులకు పోటీ ధరలకు విస్తృత శ్రేణి వస్తువులు సేవలను సులభంగా పొందేలా చేస్తుంది.

* ఆర్థిక వ్యవస్థలో న్యాయమైన పోటీని సృష్టించడానికి ఈ సందర్భంలో ‘అందరికీ సమాన అవకాశాలను కల్పించడానికి పోటీ చట్టం (కాంపిటీషన్ యాక్ట్,) 2002 జనవరి 13 న భారత పార్లమెంట్ అమలు చేసింది.

* దీని తరువాత, కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ను కేంద్ర ప్రభుత్వం 14 అక్టోబర్ 2003 నుండి స్థాపించింది.

* ఈ చట్టం తరువాత పోటీ (సవరణ) చట్టం, 2007లో సవరించబడింది.

* 20 మే 2009 న, పోటీ నిరోధక ఒప్పందం కీలక పరిస్థితుల దుర్వినియోగానికి సంబంధించిన చట్టం నిబంధనలు తెలియజేయబడ్డాయి. ఈ చట్టం జమ్మూ కాశ్మీర్ మినహా మొత్తం భారతదేశానికి వర్తిస్తుంది.

భారత కాంపిటీషన్ కమిషన్ చైర్మన్ 6 మంది సభ్యులతో పూర్తిగా పనిచేస్తుంది. పోటీ కమిషన్ నాలుగు ముఖ్య విషయాలపై దృష్టి పెడుతుంది.

* వ్యతిరేక పోటీ ఒప్పందం
* ముఖ్య పరిస్థితుల దుర్వినియోగం
* కాంబినేషన్ రెగ్యులేషన్
* పోటీ న్యాయవాదులు

## విధులు

కాంపిటీషన్ యాక్ట్, 2002, కాంపిటీషన్ సవరణ చట్టం, 2007 ప్రకారం పోటీపై ప్రతికూల ప్రభావాన్ని చూపే పద్ధతులను తొలగించడం, పోటీని ప్రోత్సహించడం నిలబెట్టడం, వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడం భారతదేశ మార్కెట్లలో వాణిజ్య స్వేచ్ఛను నిర్ధారించడం కమిషన్ విధి. ఏదైనా చట్టం ప్రకారం స్థాపించబడిన చట్టబద్ధమైన అధికారం నుండి పొందిన సూచనపై పోటీ సమస్యలపై అభిప్రాయం ఇవ్వడం పోటీ న్యాయవాదిని చేపట్టడం, ప్రజలలో అవగాహన కల్పించడం పోటీ సమస్యలపై శిక్షణ ఇవ్వడం కూడా దీని విధులలో భాగము.

## ప్రయోజనం

భారతదేశం ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, పోటీ చట్టం (కాంపిటీషన్ యాక్ట్) ఈ క్రింది లక్ష్యాలను సాధించడానికి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసింది.

* పోటీని ప్రతికూలంగా ప్రభావితం చేసే పద్ధతులను నివారించడం
* మార్కెట్ పోటీని ప్రోత్సహించడం నిర్వహించడం
* వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడం
* భారతీయ మార్కెట్లో వాణిజ్య స్వేచ్ఛను నిర్ధారించడం

**గుర్తించదగిన సందర్భాలు :**

i) డిసెంబర్ 2010లో, సిసిఐ ఉల్లిధర 80 రూపాయలను తాకినప్పుడు వ్యాపారులలో ఏదైనా కార్టలైజేషన్ ఉందా అని పరిశీలించడానికి ఒక దర్యాప్తును ప్రారంభించింది. కాని మార్కెట్ తారుమారుకి తగిన ఆధారాలు కనుగొనబడలేదు.

ii) ఇండియా కాంపిటీషన్ లా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని గుర్తించి రూ.136కోట్ల జరిమానా విధిస్తూ కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) నిర్ణయం తీసుకుంది.

iii) సమాచారం పత్రాలను కోరుతూ డైరెక్టర్ జనరల్ ఇచ్చిన ఆదేశాలను పాటించడంలో విఫలమైనందుకు సిసిఐ 2014లో గూగుల్‌కు 10మిలియన్ల జరిమానా విదించింది.

iv) ఆన్‌లైన్ రిటైల్ సంస్తలు, కొన్ని కంపెనీలతో ప్రత్యేక ఒప్పందాలు కుదుర్చుకుంటూ మొబైల్ ఫోన్ వంటి ప్రొడక్టులను తక్కువ ధరలకు అందజేస్తున్నాయని అభ్యంతరం తెలిపింది.

v) గూగుల్‌పే, గూగుల్‌ప్లేస్టోర్ చెల్లింపు విధానాల్లో కంపెనీ అనుచిత వ్యాపార విధానాలు అమలు చేస్తుందన్న ఆరోపణలపై లోతుగా విచారణ జరపాలంటూ డైరెక్టర్ జనరల్‌ను సిసిఐ ఆదేశించింది.

vi) ముంబై ఎయిర్‌పోర్ట్‌లో జివికె ఎయిర్‌పోర్ట్ డెవలపర్స్‌కు ఉన్న మెజారిటీ వాటాలను 50.50శాతం అదానీ గ్రూప్ కొనుగోలు చేయడానికి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

vii) మెట్సో ఓజ్‌కు చెందిన ఖనిజాల వ్యాపారాన్ని ఓటోటేక్ ఓజ్ కొనుగోలు చేయడానికి సిసిఐ అనుమతి ఇచ్చింది.

## 10.5. స్వతంత్ర నియంత్రణాధికార సంఘాలవల్ల ప్రయోజనాలు

ఈ సంఘాలను మొట్టమొదటిసారిగా 1887లో అమెరికాలో స్థాపించడం జరిగింది. 19వ శతాబ్దం యొక్క పారిశ్రామికీకరణ వల్ల విపరీతంగా పెరిగిన ప్రైవేటు సంస్థలు, వాటి ఆర్థిక కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, వినిమయపర్చడానికి వీటిని ఏర్పాటు చేయడం జరిగింది. వీటి పనితీరు, సామర్థ్యం, ప్రయోజనాలను గుర్తించి SEBI, TRAI, IRDA, ERC. వంటివాటిని పార్లమెంట్ చట్టంద్వారా ఏర్పాటు చేశారు. నేడు వీటి ప్రయోజనాలను అందరూ అంగీకరిస్తున్నారు. వీటిలో ముఖ్యమైనవి.

i) నియంత్రణ సంఘాలు ప్రజలందరికీ సంబంధిత పరిశ్రమలోనికి ప్రవేశించేందుకు సమాన అవకాశాలను, అధికారాలను కల్పిస్తాయి.

ii) ఇది పోటీ వాతావరణాన్ని క్రమబద్ధీకరిస్తాయి. కాబట్టి గుత్తాధిపత్యపు దోరణులను (monopolistic) సమర్ధవంతంగా నిర్వీర్యం చేసే వీలుంటుంది.

iii) సాంకేతిక నిపుణులు సభ్యులుగా ఉండటం వల్ల పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సంఘాలు సులభంగా అర్థం చేసుకోగలవు.

iv) నిర్ధిష్టమైన సభ్యుల పదవీకాలం, స్వతంత్ర ప్రతిపత్తి, పారదర్శకత వంటి కారకాలు ఏర్పాటు చేయడంవల్ల ఎటువంటి రాజకీయ ఒత్తిడులు లేకుండా పనిచేస్తాయి.

v) సంబంధిత పరిశ్రమకు సంబంధించిన నియమాలను రూపొందించడం అమలుచేయడం, న్యాయనిర్ణయం చేయడం వంటి అంశాలన్నీ ఒక సంఘం ఆధీనంలో ఉండటం వల్ల జాప్యాలకు, పాలనా రుగ్మతలకు తావుండదు.

vi) ఈ సంస్థల వ్యవహారంలో పరిశ్రమతో సంబంధమున్న అన్ని వర్గాలకు ప్రాతినిద్యం ఉంటుంది. కాబట్టి

భాగస్వామ్య సూత్రం పనిచేస్తుంది.

## 11.6. లోపాలు మరియు సమస్యలు :

ఈ సంస్థలవల్ల అనేక ప్రయోజనాలున్నా, ఇవి కొన్ని సమస్యలను, లోపాలను కలిగి ఉన్నాయి.

i) ఈ నియంత్రణ సంఘాలలో అమెరికాలో లాగా కాకుండా నిరంతరం అధికార రాజకీయ పార్టీలు జోక్యం చేసుకుంటూనే ఉన్నాయి.

**ఉదా** : రిజర్వుబ్యాంకు పనితీరులో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం.

ii) వినియోగాదారుల హక్కుల పరిరక్షణలోనూ, పరిశ్రమ అభివృద్ధికి కృషిచేయంలోనూ ఈ సంఘాలు పూర్తిగా విజయం సాధించక పోతున్నాయనే విమర్శలు చాలా ఉన్నాయి.

iii) ఈ సంస్థలు త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవడం లేదని, పరిశ్రమలోని సాంకేతిక మార్పులను సరియైన సమయంలో గుర్తించలేక పోతున్నాయని నిపుణలు చెపుతున్నారు.

iv) నిపుణులు కాని వారినికూడ ఈ సంస్థలకు అధిపతులుగా, సభ్యులుగా నియమించడంవల్ల వీటి సామర్థ్యంపై సందేహాలు ఏర్పడినాయి. పార్లమెంటరీ కమిటీలు వీటి పనితీరును కూడా సరియైన విధంగా నైపుణ్యంతో సమర్ధవంతంగా సమీక్షించలేకపోతున్నాయని వాదన ఉంది.

v) నియంత్రణాధికార సంస్థలు సిఫారసులు త్వరగా అమలు కావడంలేదు. మరియు కొన్ని మాత్రమే అమలు చేస్తున్నారు.

vi) కొన్ని రకాల నియంత్రణ సంస్థల ఉనికి అధికారాల అతివ్యాప్తికి కారణమవుతుంది.

**ఉదా:** విద్యారంగంలో UGC మరియు AICTE మధ్య, షేర్‌మార్కెట్ కొన్ని పాలసీలపై SEBI మరియు IRDA లమధ్య, అలాగే పర్యావరణం నిబంధనల అమలు విషయంలో CFCB మరియు NGT మధ్య అతివ్యాప్తి కనిపించింది.

vii) వీటిని గూర్చి, వాటి అధికార పరిధి గూర్చి ప్రజలలో చైతన్యం మరియు అవగాహన కల్పించడంలో అందరూ విఫలం అవుతున్నారు.

viii) ప్రభుత్వం కంటే పారిశ్రామికవేత్తలకు, ప్రైవేటు వ్యక్తులకు ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలను ఎదుర్కొంటున్నాయి.

## 10.7 సారాంశం :

1991 తర్వాత భారతదేశంలోని నూతన ఆర్థిక విధానల ద్వారా భారత దే:లో నియంత్రణ ఏజెన్సీలు అవసరం. రెగ్యులేటరీ దృక్కోణం నుండి చాలా రంగాలు అన్వేషించబడవు. సామాజిక (ఆరోగ్యం మరియు విద్య) పర్యావరణం మరియు రిటైల్ రంగాలు శ్రద్ధకు అర్హమైన రంగాలు. మానవాభివృద్ధి మరియు ఉపాధి కల్పన దృష్ట్యా ఈ రెండూ భారత ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యాల (PPPs) ద్వారా సహజ గుత్తాధిపత్యంలో పోటీని ప్రేరేపించడం అనేది ప్రాముఖ్యత ఇవ్వాల్సిన మరో సమస్య. ఇది ప్రత్యేకంగా రైల్వేలు మరియు ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాంతాల వంటి రంగాల విషయంలో సంబంధితంగా ఉంటుంది. భారతదేశంలో 20సం॥కు పైగా స్వతంత్ర నియంత్రణ అనేది

స్పష్టమైన లేదా స్థిరమైన విధానాన్ని రూపొందించడంలో లేదా అనుసరించడంలో ప్రభుత్వం అసమర్థతతో వర్గీకరించబడింది. ఏ రంగంలోనైనా ప్రభుత్వం అనుసరించాలనుకుంటున్న లక్ష్యాల గురించి తరచుగా స్పష్టత ఉండదు. కొన్ని సమయాల్లో రెగ్యులేటరీ ఆదేశం పేర్కొన్న విధాన లక్ష్యాలను సాధించడానికి అవసరమైన దానికంటే తక్కువగా ఉంటుంది. బహుళ – స్టేక్ హోల్డర్ విధానం చాలా రంగాలలో తరచుగా ఉండదు. మరియు అపార దర్శక నియంత్రణ ఆదేశాలు మరియు పరిమిత నియంత్రణ సామర్థ్యంతో, ఈ అభివృద్ధి చెందుతున్న పాలన పళ్లను అభివృద్ధి చేయడంలో విఫలమైంది. దాని పనితీరులో లేదా నిజంగా స్వతంత్రంగా ఉండగల అనుకూలమైన మరియు పొందికైన విధానాన్ని రూపొందించడంలో విఫలమైంది.

## 10.8 ముఖ్యపదకోశం :

1. **రెగ్యులేటరీ స్టేట్** – రాష్ట్రం ద్వారా రూల్‌మేకింగ్, మానిటరింగ్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ టెక్నిక్స్ మరియు ఇన్‌స్టిట్యూషన్‌ల వినియోగంలో విస్తరణ మరియు సమాజంలో దాని సానుకూల లేదా ప్రతికూల విధులు నిర్వహించబడుతున్న విధానంలో సమాంతర మార్పును సూచించే పదం.

2. **రెగ్యులేటరీ ఏజెన్సీ** ( రెగ్యులేటరీ బాడీ , రెగ్యులేటర్ ) లేదా ఇండిపెండెంట్ ఏజెన్సీ ( స్వతంత్ర రెగ్యులేటరీ ఏజెన్సీ) అనేది లైసెన్సింగ్ మరియు రెగ్యులేటింగ్ సామర్థ్యంలో మానవ కార్యకలాపాల యొక్క కొంత ప్రాంతంపై స్వయంప్రతిపత్త ఆధిపత్యాన్ని అమలు చేయడానికి బాధ్యత వహించే ప్రభుత్వ అధికారం .

3. **ట్రాయ్** : టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ( ట్రాయ్) (The Telecom Regulatory Authority of India (TRAI) అనేది టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా చట్టం, 1997 లోని సెక్షన్ 3 ప్రకారం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒక చట్టబద్ధమైన సంస్థ. ఇందులో ఒక చైర్ పర్సన్, ఇద్దరు పూర్తికాల సభ్యులు, ఇద్దరు కంటే ఎక్కువ తక్కువ సమయం (పార్ట్ టైమ్) సభ్యులు ఉంటారు.

4. సెబి : స్థాపన సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఏప్రిల్ 12, 1988న భారత ప్రభుత్వ తీర్మానం ద్వారా చట్టబద్ధత లేని సంస్థగా ఏర్పాటైంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా 1992 సంవత్సరంలో చట్టబద్ధమైన సంస్థగా స్థాపించబడింది మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం, 1992 (15 ఆఫ్ 1992) యొక్క నిబంధనలు జనవరి 30, 1992 నుండి అమల్లోకి వచ్చాయి.

5. **పి.ఎఫ్.ఆర్.డి.ఎ** : పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ అనేది భారతదేశంలో పెన్షన్‌ల యొక్క మొత్తం పర్యవేక్షణ మరియు నియంత్రణ కోసం రెగ్యులేటరీ బాడీ. ఇది భారత ప్రభుత్వంలోని ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికార పరిధిలో పనిచేస్తుంది.

6 **ఐఆర్‌డిఏ** : ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా అనేది భారత ప్రభుత్వం యొక్క ఆర్థిక మంత్రిత్వ శాఖ యొక్క అధికార పరిధిలోని ఒక చట్టబద్ధమైన సంస్థ మరియు భారతదేశంలో బీమా మరియు రీ–ఇన్సూరెన్స్ పరిశ్రమలను నియంత్రించడం మరియు లైసెన్సింగ్ చేయడం బాధ్యత వహిస్తుంది.

## 10.9 స్వీయమదింపు ప్రశ్నలు

**I ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు వ్రాయుము**

1. స్వతంత్ర నియంత్రణ కమీషన్ ఏర్పాటుకు కారణాలను, వాటి లక్షణాలను చర్చించండి?
2. ఏవైనా రెండు స్వతంత్ర నియంత్రణ కమీషన్‌ల నిర్మాణం విధులను వివరించండి?

**II ఈ క్రింది ప్రశ్నలకు సంక్షిప్త సమాధానాలు వ్రాయుము**

1. సెబి నిర్మాణం, విధులను గూర్చి వ్రాయండి?
2. స్వతంత్ర నియంత్రణ కమీషన్‌ల వలన కలిగే ప్రయోజన, అప్రయోజనాలను గూర్చి వ్రాయుము
3. కాపీటీషన్ కమీషన్ గూర్చి వ్రాయండి

## 10.10. ఉపయుక్త గ్రంథాలు

1) Agrawal, O.P, N.A Role of Independent Regulation in Economic Reforms
retrieved http://www.teriin.org/upfiles//pub/papers/ft25.pdf
2) An Assessment of Potential Costs and Benefits of SEZs in India retrieved
from www.cuts-citee.org/pdf/RREPORT07-05.pdf
3) Anant, T.C.A. & S. Sunder, 2005, Interface between Regulation and Regulatory Commissions
Competition Law, in P.S. Mehta, Towards a Functional Competition Policy
for India, CIRC, Jaipur
4) Capacity Building on Infrastructure Regulatory Issues, 2004, Discussion
Paper, CUTS C-CIER, Jaipur
5) Chatterjee Vinayak, and J. Sagar Associates, 2006-07, Recommended
Framework to Improve the Regulatory Effectiveness in Indian Infrastructure

# పాఠం – 11

# పంచాయితీరాజ్ వ్యవస్థ

**లక్ష్యం :**

స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత స్థానిక సంస్థల చరిత్రను, పంచాయితీరాజ్ సంస్థల ప్రతిష్టతకు సంబంధించిన వివిధ కమిటీల సిపార్సులను, పంచాయతీరాజ్ సంస్థల ప్రాధాన్యతను, పంచాయితీరాజ్ సంస్థల వ్యవస్థాగత, సంస్థాగత నిర్మాణాలను మరియు అవి ఎదుర్కొంటున్న సమస్యలను సవాళ్ళను సవివరంగా వివరించటం ఈ పాఠం యొక్క ప్రధాన లక్ష్యం.

**పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :**

11.1 పరిచయం

11.2 స్వాతంత్ర్యానికి ముందు – బ్రిటీష్ పరిపాలనలో పంచాయితీరాజ్ వ్యవస్థ

11.2.1 మెయోతీర్మానం

11.2.2 లార్డ్ రిప్పన్ తీర్మానం

11.2.3 రాయల్ కమిషన్ – వికేంద్రీకరణ సిఫారసులు

11.2.4 మాంటేగ్ చేమ్స్ ఫర్డ్ సంస్కరణలు

11.2.5 భారత ప్రభుత్వ చట్టం 1935

11.3 స్వాతంత్ర్యం తరువాత పంచాయితీరాజ్ వ్యవస్థ

11.3.1 సమాజాభివృద్ధి పథకం

11.3.2 బలవంతరాయ్ మెహతా కమిటీ

11.3.2.1 పంచాయితీ విధులు – ప్రభుత్వ పాలనావిధులు

11.3.2.2 ఆర్థిక వనరులు

11.3.3 పంచాయితీ సమితి

11.3.3.1 సమితి విధులు

11.3.3.2 ఆర్థికవనరులు

11.3.4 జిల్లా పరిషత్

12.3.4.1 జిల్లా పరిషత్ విధులు

11.4 అశోక్ మెహతా కమిటీ

11.4.1 జిల్లా పరిషత్ కూర్పు

11.4.2 పంచాయితీ సమితి

11.4.3 మండల పంచాయితీ

11.4.4 గ్రామ సంఘం

11.4.5 గ్రామ సభ

11.4.6 పంచాయితీ రాజ్ సంస్థల విధులు

11.5 పంచాయితీ రాజ్ సంస్థల వ్యవస్థాగత నిర్మాణం

11.5.1 73వ రాజ్యాంగ సవరణలోని ప్రధాన అంశాలు

11.5.1.1 తప్పనిసరిగా నిర్వహించవలసిన అంశాలు

11.5.1.2 స్వచ్ఛందంగా నిర్వహించవలసిన అంశాలు

11.5.2 పదకొండవ షెడ్యూలు

11.6 పంచాయితీ రాజ్ సంస్థాగత నిర్మాణాలు

11.6.1 గ్రామ సభ

11.6.2 గ్రామ పంచాయితీ

11.6.3 మధ్యస్థాయి సమితి / తాలుకా / మండల పంచాయితీ

11.6.4 మూడవ అంచె – జిల్లాస్థాయి పంచాయితీ

11.7 పంచాయితీరాజ్ సంస్థలు ఎదుర్కొంటున్న సవాళ్ళు

11.7.1 ఎన్నికల వాయిదా

11.7.2 సమాంతర సంస్థలు

11.7.3 జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ

11.7.4 వాటర్ షెడ్ అభివృద్ధి పథకం

11.7.5 ఉమ్మడి అడవి నిర్వహణ కమిటీలు

11.7.6 జిల్లా ప్రాథమిక విద్యాపథకం

11.7.7 ఎంపీల స్థానిక ప్రాంత అభివృద్ధి పథకం

11.8 సారాంశం

11.9 ముఖ్య పదకోశం

11.10 స్వీయ మదింపు ప్రశ్నలు

11.11 ఉపయుక్త గ్రంథాలు

## 11.1 పరిచయం :

ప్రజలందరినీ సమానంగా గుర్తించేది ప్రజాస్వామ్యం. ఆధునిక రాజ్యాలు అధికంగా ప్రజాస్వామ్యాలే. ప్రజాస్వామ్యం యొక్క ప్రధాన లక్ష్యం అభివృద్ధి. ప్రజాస్వామ్యంలో ప్రజలు అంటే ముఖ్యంగా పేద ప్రజల సాంఘిక, ఆర్థిక, రాజకీయ పురోగతి అభివృద్ధిగా భావించబడుతుంది. పేద ప్రజల అభివృద్ధి సాధ్యపడాలంటే వారు అధికారంలో భాగస్వాములు కావాలి. అధికారంలో భాగస్వామ్యం పేద ప్రజలు పంచుకున్నపుడే అభివృద్ధి సాధ్యమవుతుంది అనేది జగమెరిగిన సత్యం. అంతేకాని ఏదేశంలోనైనా కేవలం రాజకీయ నాయకుల ద్వారా గానీ, పాలనా ఉద్యోగుల ద్వారా గానీ లేదా సాంకేతిక నిపుణులద్వారా గానీ మాత్రమే అభివృద్ధి సాధ్యపడుతుందని భావించకూడదు. ఈ సత్యాన్ని ఎరిగిన ప్రజాస్వామ్య దేశాలు అభివృద్ధి కార్యక్రమంలో ప్రజలు నిరంతరం పాల్గొనడానికి అవకాశం కల్పించడాన్ని ఒక లక్ష్యంగా ఏర్పరచుకున్నాయి. ప్రజల చైతన్యంపై ప్రజాస్వామ్య సామర్థ్యం ఆధారపడి ఉంటుంది. ప్రజావసరాలన్నింటిని సంక్షేమ రాజ్యంలో కేవలం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రమే తీర్చలేవు.

నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో రకాలైన పనుల వత్తిడికి గురి అవుతున్నాయి. దేశరక్షణ బాధ్యత ఒక ముఖ్య పనిభారంగా నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భావిస్తున్నాయి. సోషలిస్టు సమాజ నిర్మాణం కూడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక మహత్తర పనిభారంగా తయారయింది. ఇట్టి పరిస్థితుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచిన్న పట్టణాల్లోని అవసరాలను కానీ, గ్రామ ప్రజల సేవలను కానీ, ప్రత్యక్షంగా నెరవేర్చడం చాలా కష్టసాధ్యం. స్థానిక ప్రజలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జోక్యం లేకుండా స్థానిక సమస్యలను పరిష్కరించుకోవటం ప్రజలకు ప్రభుత్వానికి శ్రేయస్కరం. దీనికి తగిన అధికారాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికేంద్రీకరించి వాటిని స్థానిక సంస్థలకు అప్పగించాలి. అధికార వికేంద్రీకరణ ప్రజాస్వామ్యంలో కూడా అధికార దుర్వినియోగానికి దారితీస్తుంది. కాబట్టి ప్రభుత్వ అధికారాలన్నింటినీ పరిశీలించి వాటిలో వికేంద్రీకరించడానికి వీలైన అధికారాలను గుర్తించాలి. విరివిగా స్థానిక ప్రభుత్వాలను స్థాపించి వాటికి ఆ అధికారాలను అప్పగించాలి. దీనివల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత పటిష్ఠమౌతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్థానిక ప్రభుత్వాల ప్రాముఖ్యాన్ని గుర్తించి "డిటోకియవేల్లి" అనే ఫ్రెంచి రచయిత ఈ విధంగా తెలిపాడు. "విజ్ఞానశాస్త్ర సముపార్జనకు ప్రాథమిక పాఠశాలలు ఎట్లో స్వేచ్ఛాసముపార్జనకు టౌన్ మీటింగ్లు అట్లే". అవి స్వేచ్ఛను ప్రజలకు అందుబాటులోకి తెస్తాయి. దాన్ని ఎట్లా ఉపయోగించవలసిందీ, ఏ విధంగా అనుభవించవలసిందీ ప్రజలకు అవి బోధిస్తాయి.

భారతదేశంలో ఋగ్వేద కాలంనుండి స్వపరిపాలనతో కూడిన గ్రామ సమాజాలు ఉండేవి. కాలక్రమంలో ఈ గ్రామీణ "సంస్థలు" పాంచాయితీలుగా పరిణామం చెందాయి. అనగా ఐదుమంది వ్యక్తులతో కూడిన సభ అని అర్థం. పంచాయితీలు గ్రామ విషయాలను చూసే సంస్థలు. ఈ సంస్థలు పాలనా ప్రాముఖ్యతను కలిగి సామాజిక జీవనానికి కేంద్రంగా భరతదేశ గవర్నర్ జనరల్ గా (1835–36) పనిచేసిన సర్ చార్లెస్ మెట్ కాఫ్, భారతదేశ గ్రామీణ

సమాజాలను "చిన్న రిపబ్లిక్" గా అభివర్ణించాడు. నేడు ఆ చిన్న రిపబ్లిక్సే పంచాయితీరాజ్ సంస్థలుగా, పట్టణ ప్రాంతాలలో పురపాలక సంస్థలుగా, నగర పాలక సంస్థలుగా పిలుస్తున్నాం. ఆధునిక భారతదేశంలో ఈ సంస్థలను గ్రామీణ, పట్టణ పరిపాలక సంస్థలుగా పిలువబడుచున్నాయి. స్వపరిపాలన అనేది బ్రిటీషు ప్రభుత్వ సృష్టిగా ఇక్కడ మనం గుర్తించుకోవాలి.

## 11.2 స్వాతంత్ర్యానికి ముందు – బ్రిటీష్ పరిపాలనలో పంచాయితీరాజ్ వ్యవస్థ :

బ్రిటీష్ వారు మనదేశమునకు వచ్చేనాటికి శతాబ్దాల కాలం నుండి సాంప్రదాయముగా వస్తున్న గ్రామీణ స్వపరిపాలనా వ్యవస్థ చాలావరకు క్షీణించుటచే వారు పునాదులు వేసి వృద్ధిచేసినారన్న పేరు వచ్చినది. భారతదేశములో నేడు అమలులోనున్న స్థానిక ప్రభుత్వములు–పట్టణ, గ్రామీణ ప్రాంతములకు చెందిన సంస్థలు ప్రాచీన మధ్యయుగాలలో భారతదేశములో వర్ధిల్లిన స్థానిక ప్రభుత్వముల నుండి వర్ధిల్లినవి కావు. ఇవి బ్రిటీష్ వారి పాలనా కాలంలో ఉద్భవించి, పరిణామము పొందినవి. బ్రిటీష్ పరిపాలనా కాలంలో పల్లె ప్రాంతాల అవసరాలను తీర్చుటకు, ప్రాంతాల పునరుద్ధరణకు కొన్ని ప్రయత్నాలు జరిగాయి. వాటి ఫలితంగా స్థానిక స్వపరిపాలనా వ్యవస్థ రూపొందింది. 1959లో ప్రవేశపెట్టబడిన పంచాయితీ రాజ్య విధానానికి చాలా వరకు ఇది మార్గదర్శి అయినది. బ్రిటీష్ పరిపాలనా కాలంలోని ప్రయత్నాలకు రెండు ప్రధాన కారణాలు ఉన్నవని చెప్పవచ్చు. పరిపాలనా దృక్పథంలో కలిగిన మార్పు వాటిలో మొదటికారణం. ఇంగ్లీషు దేశంలో వ్యాపించి, దానిమూలంగా విద్యాధికుల వర్గం ఒకటి ఏర్పడడం, పరిపాలనలో భాగస్వామ్యం ఉండవలెనని వారు ఆందోళన సాగించడం రెండవకారణం.

### 11.2.1 మెయోతీర్మానం :

పాలనా సామర్థ్యాన్ని పెంపొందించబడడానికి అధికారాలను వికేంద్రీకరిస్తూ ఒక తీర్మానాన్ని 1870లో లార్డ్ మెయో ఆమోదింపజేశాడు. ఈ తీర్మానాన్ని మెయో తీర్మానంగా పిలుస్తారు. ఈ తీర్మానం ప్రధానాంశం స్థానిక సేవలకయ్యే వ్యయాన్ని స్థానిక పన్నులనుండి ఖర్చు చేయడం, పాలనా సామర్థ్యాన్ని పెంపొందించడం. స్థానిక సంస్థల ఆవిర్భావంతో లార్డ్ మెయో ఈ ప్రయత్నం చారిత్రాత్మకమైనదిగా భావింపబడుతుంది.

### 11.2.2 లార్డ్రిప్పన్ తీర్మానం :

ఆధునిక భారతదేశంలో స్థానిక సంస్థల పితామహునిగా లార్డ్ రిప్పన్ ను పేర్కొంటారు. ఇతను రూపొందించిన స్థానిక స్వపరిపాలనా తీర్మానాన్ని “మెగ్నాకార్టా” గా అభివర్ణిస్తారు. ఇతను మే 18వ తేది 1882లో స్థానిక బోర్డులను ఏర్పాటు చేస్తూ, తీర్మానాన్ని రూపొందించాడు. ఈ బోర్డులలో ఎక్కువ మంది ఎంపికైన అనధికార సభ్యులు ఉంటారు. ఈ బోర్డులకు అనధికార సభ్యుడు ఛైర్మన్ గా వ్యవహరిస్తాడు. స్థానిక స్వపరిపాలనా సంస్థలు విద్యాసంస్థలుగా, రాజకీయ విద్యా సాధనాలుగా పని చేయాలని రిప్పన్ అభిప్రాయపడ్డాడు. భారతదేశంలో స్థానిక ప్రజాస్వామ్య వ్యవస్థలకు ఇతను మార్గాన్ని వేశాడు. రిప్పన్ తీర్మానం స్థానిక పాలన పాత్రను పెంపొందించింది.

1882 సం॥ లో భారత వైస్రాయి లార్డ్ రిప్పన్ జారీచేసిన తీర్మానము, భారత స్థానిక స్వపరిపాలన సంస్థల చరిత్రలో ఒక మైలు రాయివంటిది. రిప్పన్ తీర్మానము స్వపరిపాలన స్వరూపములో కొన్ని మార్పులు సూచించినది. అవి :

1. స్థానిక బోర్డు పరిధి యందు ఉండవలసిన గరిష్ట పరిమితి గల ప్రదేశము సాధారణముగా అతి చిన్న పరిపాలన యూనిట్ అయిన తాలూకా లేక తహసిల్ అయి ఉండవలెను.
2. పట్టణ, గ్రామీణ ప్రాంతాల స్థానిక సంస్థలలో అనధికార సభ్యులే ఎక్కువ సంఖ్యలో ఉండవలెను.
3. ఎన్నిక పద్ధతికి ఆచరణ యోగ్యమైన అన్ని సంస్థలందు కౌన్సిల్ సభ్యులను ఎన్నుకొనే పద్ధతిని ప్రవేశ పెట్టవలెను.
4. స్థానిక సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ బహిర్గతముగానే ఉండవలెను.
5. స్థానిక సంస్థలకు కావలసినన్ని ఆర్థిక వనరులు ఉండవలెను. రిప్పన్ ప్రభుత్వం ప్రతిపాదించిన తీర్మానమును ఎంతో స్వేచ్ఛతో, ప్రజాస్వామ్య సూత్రాలతో కూడుకొనియున్నది. దీనిని భారతదేశమందు స్థానిక స్వపరిపాలన సంస్థలు స్వపరిపాలనా 'మాగ్నాకార్టా'గా భావించుచున్నారు. ఈ తీర్మాన ఫలితమే 1883–84 మధ్య కాలమందు వివిధ రాష్ట్రములలో అనేక చట్టములు అమోదించినారు.

### 11.2.3 రాయల్ కమిషన్ – వికేంద్రీకరణ సిఫారసులు :

1907 సం॥లో సర్ ఛార్లెస్ హబ్ హౌస్ అధ్యక్షతన రాయల్ వికేంద్రీకరణ సంఘం నియమించబడింది. ఈ సంఘం క్రింది సిఫారసులను చేసినది :

1. ప్రతి గ్రామానికి పంచాయితీ ఉండవలయును.
2. గ్రామాల్లో బావులను త్రవ్వించి సక్రమంగా నిర్వహించడం, గ్రామ పరిశుభ్రత, గ్రామ ప్రాంతాలో రోడ్లను మరమ్మత్తులు చేయించడం వంటి చిన్నచిన్న పనులనే వాటికి అప్పగించాలి.
3. అన్ని చోట్ల సబ్–డిస్ట్రిక్ బోర్డులను సాధారణంగా తహసిల్ కు ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలి. గ్రామీణ ప్రాంతాలలో వాటిని ముఖ్యమైన ఏజెన్సీలుగా చేయాలి. జిల్లా బోర్డులు జిల్లా అంతటికి సంబంధించిన కొన్ని కార్యకలాపాలకు జిల్లా బోర్డు అధ్యక్షుడుగా జిల్లా కలెక్టరే ఉండాలి. మొత్తం మీద వికేంద్రీకరణ సిఫారసులు చాలా సంప్రదాయబద్ధంగా ఉన్నాయి. దీనిని పరిశీలించి తగిన చర్యలు తీసుకొనుటకు భారత ప్రభుత్వము 1915 సం॥ వరకు పట్టినది.

### 11.2.4 మాంటేగ్ చేమ్స్ ఫర్డ్ సంస్కరణలు :

స్థానిక బోర్డులను ప్రాతినిధ్య సంస్థలుగా రూపొందించాలని 1919లో మాంటేగ్ చేమ్స్ ఫర్డ్ నివేదిక సూచించినది. ఈ నివేదిక ప్రకారం స్థానిక సంస్థల విషయాలలో రాజ్యం జోక్యం సాధ్యమైనంత వరకు తక్కువగా ఉండాలని, స్థానిక సంస్థలు అవి తప్పు చేసి సరిదిద్దుకునే అవకాశాన్ని వాటికి ఇవ్వాలని సూచించింది. సంస్కరణలు స్థానిక స్వపరిపాలనను ప్రతిపాదిత ద్వంద్వపాలనలోని రాష్ట్రజాబితాలో చేర్చింది. అనగా ప్రాంతీయ స్థాయిలో భారత మంత్రిత్వ నియంత్రణ క్రిందికి స్థానికి స్వపరిపాలనను తీసుకొని రావడం జరిగింది. స్థానిక సంస్థలను ప్రాతినిధ్యంతో కూడిన ప్రజానియంత్రణ సంస్థలుగా తీర్చిదిద్దడమే ఈ సంస్కరణల ప్రధాన ఆలోచన.

### 11.2.5 భారత ప్రభుత్వ చట్టం 1935 :

భారత ప్రభుత్వ చట్టం 1935, ప్రాంతీయ ప్రభుత్వాలు గ్రామపంచాయితీలతో సహా స్వపరిపాలన సంస్థలను మరికొంత వికేంద్రీకరించుటకు, చట్టాలను రూపొందించుటకు వీలుకల్పించింది. ఈ చట్టం ఫలితంగా అన్ని ప్రాంతీయ ప్రభుత్వాలు తమ తమ చట్టాలను రూపొందించాయి. స్థానిక సంస్థల అధికారాలు, విధులు మొదలగు విషయాలలో అంతకుముందు కంటే కొంత మెరుగుదలను ఈ చట్టాలు తీసుకొని వచ్చినప్పటికీ, వాస్తవంగా ఈ సంస్థలు ప్రజాస్వామ్య సంస్థలుగా అభివృద్ధి చెందలేదు. ఈ సంస్థలు కొన్ని అధికారాలను, పరిమిత విత్తవనరులను కలిగి ఉండేవి. ఈ పరిస్థితి 1947 వరకు ఇదేవిధంగా కొనసాగినట్లు చెప్పవచ్చును.

## 11.3 స్వాతంత్ర్యం తరువాత పంచాయితీరాజ్ వ్యవస్థ :

భారత జాతీయోద్యమంలో ఒక భాగం గ్రామపంచాయితీల ఏర్పాటు. గాంధీ మహాత్ముడు పూర్తి అధికారాలు కలిగిన పంచాయితీల ఏర్పాటు ద్వారా గ్రామ స్వరాజ్ సాధించడం ధ్యేయంగా పెట్టుకున్నాడు. ఈ ఆలోచన వెనుక జాతీయ స్థాయిలో మాదిరి, స్థానిక స్థాయిలో కూడా ప్రజాస్వామ్య ప్రక్రియ ఆశయం దాగి ఉంది. పంచాయితీల ఏర్పాటు ఈ విషయంలో జాతీయ ఉద్యమ నిబద్ధత, మహాత్మాగాంధీ ఆదర్శం బలంగా ఉన్నప్పటికీ భారత రాజ్యాంగాన్ని రూపొందించే ముసాయిదాలో పంచాయితీల ప్రస్తావన చోటు చేసుకోలేదు. భారతదేశంలో గ్రామాలు కులతత్వానికి ఆలవాలమని, అవి స్వపరిపాలనా సంస్థలుగా విజయవంతం కావడానికి అవకాశాలు తక్కువగా ఉన్నాయని డాక్టర్ అంబేద్కర్ అభిప్రాయం. గ్రామపంచాయితీల గురించి విస్తృత చర్చ జరిగిన తరువాత రాజ్యాంగంలో చోటు కల్పించడం జరిగింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 40 ప్రకారం "గ్రామ పంచాయితీల" ఏర్పాటుకు రాజ్యం చర్యలు చేపట్టాలి. ఈ సంస్థలు స్వపరిపాలనా యూనిట్ గా పని చేయుటకు అవసరమైన అధికారాలను వాటికి అప్పగించాలి. సామాజిక మార్పు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ముఖ్యమైన సాధనంగా గ్రామపంచాయితీలను గుర్తించడం జరిగింది. అయినప్పటికీ, రాజ్యాంగ హోదాను ఈ సంస్థలు పొందలేదు.

### 11.3.1 సమాజాభివృద్ధి పథకం :

భారత ప్రభుత్వం 1952లో గాంధీజీ జన్మదినంనాడు దేశము మొత్తంలో 55 "సమాజాభివృద్ధి ప్రాజెక్టులను" ప్రారంభించింది. దీనిద్వారా ప్రజల్లో స్వయంకృషి భావాన్ని, మొదటి రెండు పంచవర్ష ప్రణాళికల ద్వారా కొంత ప్రగతిని సాధించింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమాజికాభివృద్ధి పథకాలు జాతీయ విస్తరణ సేవాపథకాలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోయాయి. ఈ పథకాల కోసం ప్రభుత్వం అధికారులను ప్రేరేపించి నిర్వహిస్తుంది. కాని ఇందులో ప్రజల చొరవ ఉత్సాహం లోపించిందని వీటిని ప్రజాస్వామ పరిపాలన సంస్థలకు అప్పగించాలని పంచవర్ష ప్రణాళిక గుర్తించింది. గ్రామ పంచాయితీలను పైస్థాయి ప్రజాస్వామిక సంస్థలతో కలపాలని కూడా పేర్కొంది. 1957 జనవరిలో ప్రణాళిక సంఘానికి చెందిన ప్రణాళిక ప్రాజెక్టుల సంఘము "బల్వంతరాయ్ మెహతా" అధ్యక్షతన ఒక 'స్టడీటీమ్'ను నియమించింది.

### 11.3.2 బల్వంత్ రాయ్ మెహతా కమిటీ :

రెండో పంచవర్ష ప్రణాళికను ప్రారంభించిన తరువాత గ్రామీణ ప్రాంతాల సత్వరాభివృద్ధికి తగు చర్యలను

తీసుకొనే నిమిత్తం జాతీయాభివృద్ధి మండలి ప్రణాళికా ప్రాజెక్టుల సంఘాన్ని ఒక దాన్ని నియమించింది. ఆ సంఘం సమాజాభివృద్ధి, జాతీయవిస్తరణ సేవలు పనిచేసే తీరును అధ్యయనం చేసి అవి విజయవంతం కావడానికి తగు సలహాల నిచ్చే నిమిత్తం బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన ఒక అధ్యయన బృందాన్ని, 1957 జనవరిలో నియమించింది. తరువాత జాతీయాభివృద్ధి మండలి, రెండో పంచవర్ష ప్రణాళిక సూచించిన విధంగా జిల్లాలో పాలన యంత్రాగాన్ని సంస్కరించేందుకు సూచనలు కూడా చేయాలని బల్వంతరాయ్ మెహతా సంఘాన్ని కోరింది. ఈ అధ్యయన బృందం ఒక సంవత్సరంపాటు దేశమంతటా పర్యటించి వివిధ రాష్ట్రాల అధికారులతోను, ప్రజాప్రతినిధులతోను సమగ్రంగా చర్చించి 1957 డిసెంబరులో భారత ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించింది.

ఈ కమిటీ తన సూచనల మేరకు స్థాపించవలసిన స్థానిక సంస్థ పరిధిని మరీ ఎక్కువగాను మరీ తక్కువగానూ కాకుండా సామర్థ్యం, మితవ్యయానికి లోబడి నిర్ణయించాలి. ఈ ప్రయోజనం రీత్యా జిల్లాల పరిధి పెద్దదిగా ఉంటుందని భావించిన బల్వంతరాయ్ మెహతా కమిటీ అభివృద్ధి బ్లాక్, ఈ ప్రమాణం ఆదర్శవంతంగా ఉంటుంది. గ్రామ పంచాయితీలాగా అతి చిన్నదిగా గాక, జిల్లాలాగా పెద్దది గాక ప్రజలు పాల్గొనే పరిమాణంలో ఉంటుంది. ఈ ప్రయోజనం కోసమే బ్లాక్లను నిర్మించడమైందని కమిటీ అభిప్రాయపడింది. మూడంచెల స్వపరిపాలన సంస్థల వ్యవస్థ ద్వారా ప్రజాస్వామ్య వికేంద్రీకరణ జరిగే రాష్ట్ర ప్రభుత్వ విధుల్లో ఎక్కువ భాగం విధులను స్థానికంగా నిర్వహించాలని బల్వంతరాయ్ మెహతా కమిటీ సూచించింది. గ్రామ స్థాయిలో ప్రజలు ఎన్నుకొన్న గ్రామపంచాయితీ ఉండాలని, మధ్య స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టే అతికీలకమైన పరోక్ష ఎన్నికల ప్రాతిపదికపై కూర్చే పంచాయత్ సమితి ఉండాలని, జిల్లా స్థాయిలో ప్రముఖంగా పంచాయత్ – సమితిల మధ్య సమన్వయం, పర్యవేక్షణ జరిపే జిల్లా పరిషత్ ను నిర్మించాలని కమిటీ సూచించింది.

### 11.3.2.1 గ్రామ పంచాయితీ విధులు – ప్రభుత్వ పాలనావిధులు :

గ్రామ పంచాయితీ కేవలం ఎన్నికైన సభ్యులతోనే కూడుకొని ఉండాలి. కాగా ఇద్దరు స్త్రీలు, షెడ్యూల్డు జాతులు, షెడ్యూల్డు కులాలకు చెందిన ఒక్కొక్కరిని కో–ఆప్ట్ చేసుకోవచ్చు. ఇతర తరగతులకు చెందిన సభ్యులెవ్వరూ ఉండరాదని కమిటీ అభిప్రాయపడింది. గ్రామ పంచాయితీలు కింద ఉదహరించిన విధులను నిర్వహించాలి.

ఎ) గృహ ఉపయోగార్థం మంచినీటి సరఫరా

బి) పారిశుధ్యం

సి) వీధులు, మురికినీటి కాలువలు, తాలూకాలు మొదలైనవి నిర్వహించడం

డి) వీధిదీపాలు అమర్చడం

ఇ) భూమినిర్వహణ

ఎఫ్) పశువులకు సంబంధించిన రికార్డులు

జి) ఆపదకాలంలో ఉపశమనం

హెచ్) ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ

ఐ) వెనుక బడ్డతరగతుల సంక్షేమం.

జె) గణాంకాల సేకరణ, మొదలైనవి.

ఇవిగాక పంచాయత్ సమితి ఏజంటుగా దానికి అప్పగించిన విధులను కూడా గ్రామ పంచాయతీ నిర్వహిస్తుంది.

### 11.3.2.2 ఆర్థిక వనరులు :

గ్రామ పంచాయితీలకు అవసరమైన నిధులు తప్పని సరిగా సమకూర్చాలని కమిటీ సూచించింది. పన్నులను పంచాయతీలు సరిగా వసూలు చేయక కొంతకాలం తరువాత మాఫీ చేస్తారని, కాబట్టి పన్నులు కట్టని వ్యక్తులకు ఓటు హక్కురద్దు చేయాలని, పంచాయతీ ఎన్నికల్లో పోటీచేయడానికి వారిని అనర్హులుగా చేయాలని కమిటీ సూచించింది. వీలైనంతవరకు భూమిశిస్తు గ్రామ పంచాయతీల ద్వారా వసూలు చేయాలి. గ్రామ పంచాయతీకి కింది ఆర్థిక వనరులుండాలి.

1. ఆస్థి లేదా ఇంటి పన్ను
2. మార్కెట్లు, బజార్లు, సంతలు మొదలైనవాటిపై పన్నులు
3. వాహనాలు, జంతువులపై పన్నులు
4. ఆక్ట్రాయ్
5. పారిశుద్ధ్య పన్ను
6. విద్యుద్దీపాల రేటు
7. బందెల దొడ్లపై ఆదాయం
8. కొన్ని వ్యవహారాలకు సంబంధించిన ఫీజులు

వాటితోపాటు పంచాయత్ సమితి నుంచిగాని, ప్రభుత్వం నుంచిగాని లభించే గ్రాంటులు, గ్రామపంచాయత్ బడ్జెట్, పంచాయత్ సమితి ఆమోదముద్ర కూడా పొందాలని, ఒక్క ప్రభుత్వం మాత్రమే అది కూడా జిల్లా పరిషత్ సిఫారసు ఉండాలని మాత్రమే కమిటీ సూచించింది.

### 11.3.3 పంచాయితీ సమితి :

పంచాయతీ సమితిని గ్రామ పంచాయతీల నుంచి పరోక్ష ఎన్నికల పద్ధతి ద్వారా నిర్మించాలని కమిటీ సూచించింది. బ్లాక్ లో ఉన్న పంచాయితీలను గ్రామ సేవకుల సర్కిళ్లను యూనిట్ గా గ్రహించి ప్రతిదానిలో సర్పంచులందరు తమలో వారిని పంచాయత్ సమతి సభ్యులను ఎన్నుకొంటారు. ఈ విధంగా ఎన్నికైన సభ్యులు దాదాపు 20 మంది ఉంటారు. ఇద్దరు స్త్రీలను, ఒక షెడ్యూల్డు కులాలు, ఒక షెడ్యూల్డు తరగతికి చెందినవారిని కో–ఆప్ట్ చేసుకొంటారు. బ్లాక్ లో ఉన్నటువంటి చిన్న మున్సిపాలిటీలు తమసభ్యుల్లో ఒకరిని పంచాయత్ సమతి సభ్యుడుగా

ఎన్నుకొంటారు. వీరుగాక సహకార సంఘాలు కూడా తమ ప్రతినిధులను పంచాయత్ సమితి సభ్యులుగా ఎన్నుకోవాలని బల్వంతరాయ్ మెహతా కమిటీ సూచించింది.

### 11.3.3.1 సమితి విధులు :

1. వ్యవసాయం దాని అనుబంధ విషయాల అభివృద్ధి
2. పశుగణాభివృద్ధి
3. స్థానిక పరిశ్రమలు
4. ప్రజారోగ్యం
5. సంక్షేమం
6. ప్రాథమిక పాఠశాలల నిర్వహణ
7. గణాంకాలు

ఇవి గాక రాష్ట్ర ప్రభుత్వం అప్పగించే అభివృద్ధి విషయాలన్నీ కూడా పంచాయతీ సమితి నిర్వహించాలి.

### 11.3.3.2 ఆర్థిక వనరులు :

1. బ్లాక్ లో వసూలైన భూమిశిస్తులో కొంత భాగం
2. భూమి శిస్తుపై సెస్సు
3. వృత్తి పన్ను
4. స్థిరాస్తి మార్పిడిపై విధించే డ్యూటీపై సర్చార్జి
5. పంచాయత్ సమితికి చెందిన ఆస్తినుంచి లాభాలు, అద్దెలు
6. యాత్రికులపై పన్ను.
7. వినోదపు పన్ను
8. ప్రాథమిక విద్యపై సెస్సు
9. మార్కెట్లు, జాతరలనుంచి వసూళ్ళు
10. మోటార్ వాహనాల పన్నులో భాగం
11. ప్రభుత్వ గ్రాంట్లు
12. ప్రజలు స్వచ్ఛందంగా ఇచ్చే విరాళాలు

### 11.3.4 జిల్లా పరిషత్ :

వివిధ పంచాయత్ సమితుల మధ్య, సమన్వయం సాధించే నిమిత్తం ఈ కింది సభ్యులతో కూడుకొన్న జిల్లా పరిషత్ ను ప్రతి జిల్లాలో స్థాపించాలని మెహతా కమిటీ సూచించింది.

1. పంచాయత్ సమితి అధ్యక్షులందరూ
2. జిల్లా నుంచి ఎన్నికైన రాష్ట్ర శాసన సభ, పార్లమెంటు సభ్యులు.
3. వివిధ అభివృద్ధి శాఖలకు చెందిన జిల్లా అధికారులు

జిల్లా కలెక్టర్ ను పరిషత్ కు అధ్యక్షుడిగా ఉంచాలనీ అతని అధికారి ఒకరు పరిషత్ సెక్రటరీగా వ్యవహరించాలనీ కమిటీ అభిప్రాయపడింది.

### 11.3.4.1 జిల్లా పరిషత్ విధులు :

1. వివిధ పంచాయత్ సమితుల సమన్వయం సమకూర్చడం పరిషత్ కర్తవ్యం
2. పంచాయత్ సమితులు సమర్పించే బడ్జెట్లను పరిశీలించి ఆమోదించడం
3. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన నిధులను వివిధ బ్లాక్ ల మధ్య పంచడం
4. బ్లాక్ ప్రణాళికలన్నీ పరిశీలించి జిల్లా ప్రణాళిక తయారు చేయడం

ఈ విధులను నిర్వహించడానికి, జిల్లా పరిషత్ లో స్థాయి సంఘాలుండాలి. ముఖ్యంగా ఛైర్మన్ ను, ఇద్దరు అనధికార సభ్యులతోను కూడుకున్న ఆర్థిక స్థాయి సంఘం అదేవిధంగా సర్వీసు విషయాలను చూడటానికి వేరొక స్థాయి సంఘం ఉండాలి. తాము సూచించిన వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాలంటే మూడు అంచెలను ఒకేసారి నిర్మించాలని అభిప్రాయపడింది. ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా బ్లాక్ కు బదులు జిల్లా స్థాయిని అభివృద్ధి పనులకు వినియోగించు కోవాలంటే తాము పంచాయితీ సమితికి చూపించిన పాత్రను జిల్లా స్థాయికి అప్పగించాలని బల్వంత రాయ్ మెహతా కమిటీ సూచించింది. కాగా బ్లాక్ స్థాయిలోని పంచాయత్ సమితి ఆ జిల్లా వ్యవస్థ ఆధీనంలో సమాజాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలి. జిల్లా స్థాయిలో నిర్మించే అట్లాంటి సంస్థకు గ్రామ పంచాయతీ సభ్యులు తమలో కొందరిని సభ్యులుగా ఎన్నుకొనాలి.

## 11.4 అశోక్ మెహతా కమిటీ :

1977వ సంవత్సరములో కేంద్రంలో జనతా ప్రభుత్వం అధికారంలో కొచ్చిన తరువాత అశోక్ మెహతా అధ్యక్షతన పంచాయతీరాజ్ సంస్థలకు సంబంధించి డిసెంబర్, 1977లో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్రాల్లో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ విధానాన్ని సమీక్షించడం ఈ కమిటీ ముఖ్యమైన విధిగా నిర్ణయించడం జరిగింది. ఆర్థిక వనరులను సమీకరించడం, గ్రామీణాభివృద్ధి కోసం ప్రణాళికలను రూపొందించి అమలు చేయడం, పంచాయితీ రాజ్య వ్యవస్థలకూర్పు, అవి పనిచేయడంలో ఉన్న బాగోగులను గుర్తించి, నివారణోపాయాలను సూచించడం, గ్రామీణాభివృద్ధిలో పాల్గొనే వివిధరకాల సంస్థల మధ్య అవగాహన ఏర్పాటు చేయడం మొదలైన విషయాలను గురించి దర్యాప్తు జరిపి తగు సూచనలను చేయవలసిందిగా భారత ప్రభుత్వం ఈ సంఘాన్ని కోరింది.

పంచాయతీరాజ్ వ్యవస్థల ప్రాముఖ్యాన్ని గుర్తించి అశోక్ మెహతా కమిటీ స్థానికంగా ప్రజలు, రాజకీయ పార్టీలు ఆరోగ్యకరమైన పోటీతో పాటు, పరస్పర సహకారంతో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరాన్ని గుర్తించి, పంచాయితీ రాజ్యవ్యవస్థల నిర్మాణం, కూర్పు, విధులను వివరంగా గుర్తించే విధానం కాకుండా, వాటిని సాధారణంగా గుర్తిస్తూ, ఈ స్థానిక ప్రభుత్వాల పాత్రను మాత్రం వివరించాలన్నది ఈ సంఘం తన విధానంగా పెట్టుకొంది. అభివృద్ధి కార్యక్రమాలకు అనుగుణంగా ఉండే విధానంగాను, భవిష్యత్తులో పదవీ బాధ్యతలను స్వీకరించే విధంగాను పంచాయతీ రాజ్ వ్యవస్థను రూపొందించాలన్నది అశోక్ మెహతా కమిటీ భావన.

అశోక్ మెహతా కమిటీ, బల్వంతరాయ్ మెహతా కమిటీ సూచించిన మూడు అంతస్తుల వ్యవస్థకు మారుగా రెండంతస్థుల వ్యవస్థను మాత్రమే సూచించింది. జిల్లాస్థాయి కింద 15 నుంచి 20 వేల జనాభాతో కూడుకొన్న కొన్ని గ్రామాల సముదాయాన్ని మండల్ పంచాయత్ గా ఏర్పరచాలని అశోక్ మెహతా కమిటి సూచించింది. ఈ విధంగా ఒక చిన్న ప్రాంతాన్ని ప్రాథమిక వ్యవస్థగా నిర్ణయిస్తే, ప్రజాప్రతినిధులు స్థానిక ప్రాంతంలో అమలుజరిపే చిన్నచిన్న ప్రాజెక్టులపై ప్రజాస్వామిక పర్యవేక్షణ జరపడానికనుగుణంగా ఉంటుందని కమిటీ భావించింది. బ్లాక్ స్థాయిలో అప్పటికి అమల్లో ఉన్న పంచాయతీ సమితిని తాత్కాలిక ప్రాతిపదికపై జిల్లా స్థాయిలో స్థాపించబోయే జిల్లా పరిషత్ కార్యనిర్వాహక సంఘంగా శాసనపరంగా కాకుండా ఏర్పాటు చేయాలని కమిటీ భావించింది. ప్రతి గ్రామంలో ఏర్పరచనున్న గ్రామీణ సంఘాలు మున్సిపల్ విధులను, సాంఘిక కార్యకలాపాలను నిర్వహించడంలో మండల్ పంచాయతీలకు లోబడి వ్యవహరించాలని అశోక్ మెహతా కమిటీ సూచించింది. పంచాయతీరాజ్ వ్యవస్థల గురించి ఎన్నిక ప్రధానంగా ఉండాలనీ షెడ్యూల్డు జాతులు, షెడ్యూల్డు తెగలవారికి జనాభా ప్రాతిపదికగా ప్రాతినిధ్యం ఉండాలనీ కమిటీ సూచించింది. జిల్లా పరిషత్ అధ్యక్షుడు పరోక్షంగా ఎన్నిక కావాలి. కాగా మండల పంచాయతీ అధ్యక్షుడిని రాష్ట్రాలు ఇష్టానుసారం ప్రత్యక్షంగగాని, పరోక్షంగగాని ఎన్నుకోవచ్చు.

### 11.4.1 జిల్లా పరిషత్ కూర్పు :

జిల్లా పరిషత్తులో ఆరు రకాల సభ్యులుంటారు.

1. నిర్దేశించిన నియోజక వర్గాల నుంచి నేరుగా ఎన్నికయ్యే సభ్యులు
2. పంచాయతీ సమితుల అధ్యక్షులు పదవి రీత్యా సభ్యులు
3. పురపాలక సంఘాల ప్రతినిధులు
4. జిల్లా స్థాయి పురపాలక సంఘ సమాఖ్య నామ నిర్దేశం చేసినవారు
5. జిల్లా పరిషత్ ఎన్నికలలో అత్యధిక ఓట్లతో గెలచిన ఇద్దరు స్త్రీలు
6. గ్రామీణాభివృద్ధిలో ఆసక్తిగల వారు ఒకరు, విశ్వవిద్యాలయం లేదా కాలేజీ అధ్యాపకుల్లో ఒకరు కో–ఆప్టెడ్ సభ్యులుగా, కో–ఆప్టెడ్ సభ్యులుగాక మిగతా సభ్యులందరూ తమలో ఒకరిని జిల్లా పరిషత్ అధ్యక్షునిగా ఎన్నుకోవాలి.

ప్రతి జిల్లా పరిషత్తు, దామాషా ప్రాతినిధ్య పద్ధతిలో తమ సభ్యులతో కూడుకొన్న అయిదు కమిటీలను ఏర్పరచు కొంటుంది. వ్యవసాయం, విద్య, చిన్న తరహా పరిశ్రమలు, ఆర్థిక విషయాలు ప్రజాపనులకు ఏర్పరుస్తున్న ఈ కమిటీల చైర్మన్ లందరితో స్థాయి సంఘాన్ని కూడా ఏర్పరుస్తారు. పైన ఉదాహరించిన కమిటీలు కాకుండా ప్రతి జిల్లా పరిషత్తు సాంఘిక న్యాయం కోసం ఒక కమిటీని ఏర్పరచాలన్నదీ అశోక్ మెహతా కమిటీ ప్రత్యేక సూచన. జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్తులోని సభ్యులందరితోను, రాష్ట్ర విధానసభ, విధాన మండలి సభ్యులతో పాటు జిల్లా నుండి ఎన్నికైన పార్లమెంటు సభ్యులతో ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటు చేయాలని అశోక్ మెహతా కమిటీ సూచించింది.

### 11.4.2 పంచాయితీ సమితి :

పంచాయిత్ సమితి తాత్కాలికంగా కొనసాగినన్నాళ్లు కింది సభ్యులతో కూడుకొని ఉంటుంది.

1. మండల పంచాయిత్ అధ్యక్షులు (పదవి రీత్యా)
2. ఆ ప్రాంతం నుంచి ఎన్నికైన జిల్లా పరిషత్ సభ్యులు (పదవి రీత్యా)
3. చిన్న మున్సిపాలిటీలు, బ్లాక్ స్థాయి సహకార సమాఖ్యలు
4. ఒక కో–ఆప్ట్ అయిన సభ్యుడు

ప్రతి పంచాయత్ సమితీ తమ సభ్యుల్లో ఒకరిని అధ్యక్షుడిగా ఎన్నుకొంటుంది. అధ్యక్ష పదవికి నామినేట్ అయిన సభ్యులుగాని, కో–ఆప్ట్ అయిన సభ్యులుగాని అనర్హులు.

### 11.4.3 మండల పంచాయితీ :

మండల పంచాయత్ కింది సభ్యులతో కూడుకొని ఉంటుంది.

1. గ్రామం – జనాభా, ఈ రెండింటి ప్రాతిపదిక పైన నేరుగా ఎన్నికైన 15 మంది సభ్యులు
2. వ్యవసాయక సేవా సంఘాల ప్రతినిధులు
3. మండల పంచాయత్ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు సంపాదించిన ఇద్దరు స్త్రీలు

నేరుగా ఎన్నికయిన సభ్యులు తమలో ఒకరిని మండల పంచాయత్ అధ్యక్షునిగా ఎన్నుకోవాలి. కాగా రాష్ట్రాలు తమ ఇష్టానుసారం అధ్యక్షుడిని నేరుగా ఎన్నుకోవచ్చని అశోక్ మెహతా కమిటీ సూచించింది. మండల పంచాయత్ కమిటీలకు సంబంధించి సభ్యుల్లోని స్త్రీలందరితోను కూడుకున్న ఒక సంఘం స్త్రీలు, పిల్లల అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించే నిమిత్తం ఏర్పాటు చేయాలని కమిటీ సూచించింది.

### 11.4.4 గ్రామ సంఘం :

ఈ కింది సభ్యులతో కూడుకున్న గ్రామ సంఘాలను కూడా ప్రతి గ్రామానికి ఎన్నుకోవాలని కమిటీ సూచించింది.

1. ఆ ప్రాంతం నుంచి మండల పంచాయత్ కు ఎన్నికైన సభ్యులు

2. ఆ ప్రాంతం నుంచి జిల్లా పరిషత్తుకు ఎన్నికయిన సభ్యులు

3. సన్నకారు రైతుల ప్రతినిధులు

ఈ సంఘానికి ఆ గ్రామం నుంచి ఎన్నికైన మండల పంచాయత్ సభ్యుడు అధ్యక్షత వహిస్తాడు.

### 11.4.5 గ్రామ సభ :

గ్రామ సభలను ప్రోత్సాహించాలని అశోక్ మెహతా కమిటీ అభిప్రాయపడింది. ప్రతి సంవత్సరం గ్రామ సంఘాలు రెండుసార్లు గ్రామ సభలను ఏర్పాటు చేసి మండల పంచాయత్ జరిపే కార్యక్రమాలను వివరించే ప్రజాభిప్రాయాలను మండల పంచాయత్ కు నివేదించాలి. పైన ఉదాహరించిన వ్యవస్థలతో పాటు న్యాయ పంచాయతీలను కూడా ఏర్పాటు చేయాలని కమిటీ సూచించింది. రాష్ట్రాలకు చెందిన ప్రధాన ఎన్నికల అధికారే భారత దేశపు ప్రధాన ఎన్నికల అధికారితో సంప్రదించి ఎన్నికలు జరిపించాలి. సాధారణంగా పంచాయతీ రాజ్య వ్యవస్థలను అధిగమనం చేయరాదని, తప్పనిసరి పరిస్థితులలో చేసేటట్లయితే ఆరునెలల్లో ఎన్నికలు తప్పనిసరిగా జరపాలని కమిటీ సూచించింది. పంచాయతీరాజ్ ఎన్నికలలో రాజకీయ పార్టీలు పాల్గొనాలని తద్వారా బలహీనవర్గాలకు ప్రాతినిధ్యం ఎక్కువగా లభిస్తుందని కమిటీ భావించింది.

### 11.4.6 పంచాయితీ రాజ్ సంస్థల విధులు :

రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయికి సంబంధించి నిర్వహించే అభివృద్ధికి సంబంధించిన విధులనన్నిటిని జిల్లా పరిషత్తులకు అప్పగించాలి. ఈ విధంగా వికేంద్రీకరించాల్సిన విధులలో వ్యవసాయం, తత్ సంబంధిత విధులు, ఆరోగ్యం, విద్య, రోడ్లు, గ్రామీణ పరిశ్రమలు, వెనుకబడిన తరగతుల సంక్షేమం మొదలయిన విధులనుకమిటీ ప్రత్యేకంగా పేర్కొంది. జిల్లా స్థాయికి వికేంద్రీకరించిన రాష్ట్ర కార్యక్రమాలను, ప్రణాళికా రూపకల్పనను జిల్లా పరిషత్తుకు అప్పగించగా వాటి అమలును మాత్రం మండల పంచాయతీలకు అప్పగించడమైంది. అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు పాల్గొనేటట్లు బాధ్యత పౌర విధులను, సంక్షేమానికి సంబంధించిన విధులను కూడా మండల పంచాయత్ కు అప్పగించడం జరిగింది. రెవిన్యూ, శాంతి భద్రతల వంటివి నియామక విధులు కలెక్టర్ వద్దనే ఉండాలనీ, అభివృద్ధి పనులకు అవసరమైనంత వరకు మాత్రమే అవి పంచాయతీరాజ్ వ్యవస్థలకు ఇవ్వాలనీ అశోక్ మెహతా కమిటీ సూచించింది. జిల్లా స్థాయిలో ఆర్థిక ప్రణాళికకు సంబంధించిన పనులను మొత్తం జిల్లా పరిషత్తుకే అప్పగించాలి. జిల్లా పరిషత్తుకు చెందిన అభివృద్ధి శాఖల అధికారులను జిల్లా పరిషత్తుకుచెందిన ప్రధాన కార్యనిర్వహణాధికారి ఆధీనంలో ఉండాలి. ప్రతి మండల పంచాయతీలో వ్యవసాయ విస్తరణాధికార, పశుపోషణ, చేపల పెంపకం, చిన్నతరహా పరిశ్రమలు, ఆరోగ్యశాఖలకు సంబంధించిన ఉద్యోగులందరినీ ఒక పూర్తి కాలపంచాయత్ మండల కార్యనిర్వాహణాధికారి ఆధీనం లో ఉంచాలి.

## 11.5 పంచాయితీ రాజ్ సంస్థల వ్యవస్థాగత నిర్మాణం :

పంచాయతీరాజ్ సంస్థలకు సంబంధించి భారతదేశంలో భిన్నమైన నమూనాలు అమలు పరిచారు. ఈ సంస్థల నిర్మాణం, అధికారాలు, కార్యకలాపాలు, ఎన్నికల పద్ధతులు, ఆర్థిక వనరుల కేటాయింపు తదితర అంశాలకు

సంబంధించి వేర్వేరు నమూనాలు ఉన్నాయి. ఈ సమస్యలను అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం రాజ్యంగ సవరణ ద్వారా కొన్ని సంస్కరణలు తెచ్చింది. దాన్నే 1992లో తేబడిన 73వ రాజ్యాంగ సవరణగా వ్యవహరిస్తారు.

### 11.5.1 73వ రాజ్యాంగ సవరణలోని ప్రధాన అంశాలు :

73వరాజ్యాంగ సవరణ పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యంగ హోదా కల్పించింది. ఈ సవరణ, పంచాయతీరాజ్ నిర్మాణం, కార్యకలాపాలలో ఏకరూపత ఎన్నికల నిర్వహణలో క్రమబద్ధత తీసుకువచ్చే ప్రయత్నం చేసింది. 73వ రాజ్యాంగ సవరణ ముఖ్యాంశాలను ఈ దిగువ చూడవచ్చు.

### 11.5.1.1 తప్పనిసరిగా నిర్వహించవలసిన అంశాలు :

ఈ క్రింది అంశాలు 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం తప్పనిసరిగా నిర్వహించవలయును. అవి :

1. గ్రామ సభలను ఏర్పాటు చేయడం
2. జిల్లా, బ్లాకు మరియు గ్రామ స్థాయిలలో మూడు అంచల పంచాయితీరాజ్ వ్యవస్థ నిర్మాణాన్ని ఏర్పరచడం.
3. అన్ని స్థాయిలలో, అన్ని పదవులను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా నియమించడం
4. పంచాయితీరాజ్ సంస్థల ఎన్నికలకు పోటీ చేయుటకు కనీస వయస్సు 21 సంవత్సరాలు కలిగి ఉండడం
5. పైస్థాయి, మధ్యస్థాయి సంస్థల ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులను పరోక్ష ఎన్నికలద్వారా నియమించడం
6. పంచాయితీలలో ఛైర్మన్, సభ్యుల పదవులను షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించడం.
7. పంచాయితీలలో మొత్తం సీట్లలో 1/3 సీట్లు మహిళలకు రిజర్వేషన్ కల్పించడం.
8. ఈ సంస్థలకు ఎన్నికలను నిర్వహించుటకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ ను ఏర్పాటు చేయడం.
9. ఐదు సంవత్సరాలకు ఒక సారి ఎన్నికలు నిర్వహించడం. ఒకవేళ ఈ సంస్థలను కాలపరిమితికి ముందే రద్దు చేసినట్లయితే, ఆరు నెలలలోపు ఎన్నికలను జరిపించడం.
10. రాష్ట్రం – స్థానిక సంస్థల మధ్య విత్త వనరులను పంపిణీ చేయుటకు రాష్ట్ర ఆర్థిక కమీషను ఏర్పరచడం.

### 11.5.1.2 స్వచ్ఛందంగా నిర్వహించాల్సిన అంశాలు :

ఈ క్రింద వివరించినవి స్వచ్ఛందంగా నిర్వహించాల్సిన అంశాలు, వాటి అమలును రాష్ట్ర ప్రభుత్వాల విచక్షణకు వదలడం జరిగింది, ఆ అంశాలు :

1. పార్లమెంటు, రాష్ట్ర శాసన సభ సభ్యులకు ఓటు హక్కును కల్పించడం
2. వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించడం

3. పన్నులు, ఫీజులు మొదలైన వాటిని విధించి, వసూలు చేసే విత్తపరమైన అధికారాలను కేటాయించడం
4. పంచాయితీలను స్వతంత్ర సంస్థలుగా రూపొందించడం, మరియు
5. రాజ్యాంగం 73వ సవరణ ద్వారా పదకొండవ షెడ్యూలులో చేర్చబడిన అన్ని లేదా కొన్ని విధులను నిర్వహించుటకు పంచాయితీ సంస్థలకు అధికారాలను కేటాయించడం మరియు ఆర్థికాభివృద్ధి సంబంధించుటకు ప్రణాళికలను రూపొందించె అధికారాలను ఇవ్వడం.

### 11.5.2 పదకొండవ షెడ్యూలు :

రాజ్యాంగ 73వ సవరణ పదకొండవ షెడ్యూలులో పొందుపరచిన పంచాయితీ రాజ్ సంస్థల విధుల జాబితాను క్రింద వివరించడం జరిగింది.

1. వ్యవసాయం, వ్యవసాయ విస్తరణ
2. భూమిని అభివృద్ధి పరచడం, భూసంస్కరణలను అమలు పరచడం, భూమి వనరులను స్థిరీకరించి పరిరక్షించడం.
3. చిన్న నీటిపారుదల, నీటి నిర్వహణ మరియు వాటర్ షెడ్ అభివృద్ధి
4. పశు సంవర్ధన, పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం
5. చేపల పెంపకం
6. సామాజిక అడవుల పెంపకం, అడవులలో వ్యవసాయం
7. అటవీ ఉత్పత్తులు
8. చిన్న తరహా పరిశ్రమలు, ఆహార ఉత్పత్తి ప్రక్రియ పరిశ్రమలు.
9. ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు
10. గ్రామీణ గృహవసతి
11. త్రాగునీరు
12. ఇంధనం, దానా (పశుగ్రాసం)
13. రోడ్లు, కల్వర్టులు, వంతెనలు, నీటి మార్గాలు, ఇతర ప్రసారమార్గాలు
14. గ్రామీణ విద్యుద్దీకరణ, విద్యుత్ శక్తి సరఫరా
15. సాంప్రదాయేతర ఇంధన వనరులు
16. పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు
17. ప్రాథమిక, మాధ్యమిక పాఠశాల విద్య

18. సాంకేతిక శిక్షణ, వృత్తివిద్య
19. వయోజన, అనియత విద్య
20. గ్రంథాలయాలు
21. సాంస్కృతిక కార్యకలాపాలు
22. మార్కెట్లు, సంతలను ఏర్పరచడం
23. ఆరోగ్యం, పారిశుద్యం, వైద్యశాలలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, డిస్పెన్సరీలను ఏర్పరచడం
24. కుటుంబ సంక్షేమం
25. మహిళ, శిశు అభివృద్ధి
26. సామాజిక సంక్షేమం, వికలాంగుల, మానసిక వికలాంగుల సంక్షేమం
27. బలహీన వర్గాలు ముఖ్యంగా షెడ్యూలు కులాల, తెగల సంక్షేమం
28. ప్రజాపంపిణీ వ్యవస్థ
29. సామాజిక ఆస్తులను నిర్వహించడం

## 11.6 పంచాయితీరాజ్ సంస్థాగత నిర్మాణాలు :

అయితే, 73 రాజ్యాంగ సవరణ పంచాయతీరాజ్ కు సంబంధించిన అన్ని అంశాలను స్పృశించలేదు. ఫలితంగా అనేక అంశాలు రాష్ట్ర చట్టసభల నిర్ణయాలకే వదిలివేశారు. ఉదాహరణకు గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నిక పద్ధతి పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు పాల్గొనడం, వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు, స్థానిక సంస్థలపై ప్రభుత్వ నియంత్రణ లాంటివి. ఈ కారణంగా పంచాయితీరాజ్ సంస్థల నిర్మాణం, నిర్వహణ తీరుతెన్నులలో వివిధ రాష్ట్రాల మధ్య తేడాలు కనిపిస్తాయి.

### 11.6.1 గ్రామ సభ :

పంచాయితీరాజ్ నిర్మాణంలో గ్రామసభ కీలక పాత్ర పోషిస్తుంది. గ్రామ స్థాయిలో అన్ని కార్యకాలాపాలకు ఇది కేంద్ర బిందువు. 73వ సవరణ ప్రకారం అట్టడుగు గ్రామసభలు ఏర్పాటు తప్పనిసరి. కాబట్టి అన్ని రాష్ట్రాల్లోనూ వాటి నిర్మాణం ఉంది. అయితే గ్రామసభ సమావేశాల కాల పరిమితి మాత్రం ఆయారాష్ట్రాల్లో వేర్వేరుగా ఉంది. మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ లో గ్రామసభలు సంవత్సరానికి ఒకసారి, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కేరళలలో సంవత్సరంలో రెండుసార్లు, తమిళనాడులో సంవత్సరానికి మూడు సార్లు గ్రామసభలు సమావేశమవుతాయి. కేరళలో గ్రామ పంచాయితీ పరిమాణం చాలా పెద్దది. ప్రతి వార్డుకు ఒక గ్రామసభ లాంటిది ఉంటుంది.

### 11.6.2 గ్రామ పంచాయితీ :

పంచాయితీరాజ్ గ్రామపంచాయతీ దిగువ అంచె. ఆయా రాష్ట్రాలలో దీనికి భిన్నమైన పేర్లున్నాయి.

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, పంజాబ్ లాంటి రాష్ట్రాల్లో దీన్ని 'గ్రామ పంచాయితీ' అని పిలుస్తారు. గుజరాత్, కేరళ, తమిళనాడులలో కూడా 'గ్రామ పంచాయత్' అంటారు. అస్సాంలో దీనిని 'గాంవ్ పంచాయత్' అని అంటారు. రాష్ట్రాలను బట్టి గ్రామపంచాయతీ పరిమాణంలో కూడా మార్పు ఉంది. కర్ణాటకలో గ్రామ పంచాయితీ 500–700 మంది జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తుంది. అరుణాచల్ ప్రదేశ్ లో మాత్రం కేవలం 300 మంది జనాభా ఉంటే గ్రామ పంచాయతీ ఏర్పటవుతుంది. ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, మహారాష్ట్రాలలో జనాభా ఎంత ఉండాలన్న విషయం పేర్కొనబడలేదు. అయితే, అన్ని రాష్ట్రాలలోను పంచాయితీ సభ్యులను ప్రత్యక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకునే పద్ధతి ఉంది. రాష్ట్ర జనాభాను బట్టి సభ్యుల సంఖ్యను నిర్ణయిస్తారు. ఒక గ్రామపంచాయితీలో ఆయా రాష్ట్రాలను బట్టి సభ్యుల సంఖ్య నాలుగు నుంచి 30 దాకా భిన్నంగా ఉంది. ఎక్కువ వార్డులున్న పెద్ద గ్రామాలలో సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అన్ని రాష్ట్రాలలోను ఎస్.సి., ఎస్.టి. కులాలకు వారి జనాభా అనుసారంగా రిజర్వేషన్లు కల్పించారు. అలాగే మహిళా రిజర్వేషన్లు కూడా మూడో వంతు అమలు పరుస్తున్నారు. ఇక వెనుకబడిన కులాల (బీ.సి.లు) కు సంబంధించి వివిధ పద్ధతులు అమలులో ఉన్నందువల్ల ఆయా రాష్ట్రాల్లో ఈ రిజర్వేషన్లు మాత్రం భిన్నంగా ఉన్నాయి. బీహార్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, హర్యానా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, గోవాలాంటి రాష్ట్రాలలో బి.సి లకు రిజర్వేషన్లున్నాయి. అయితే ఆయా రాష్ట్రాలలో బీ.సిల రిజర్వేషన్ల శాతం వేర్వేరుగా ఉంది. ఉత్తర ప్రదేశ్ లో 50 శాతం, ఆంధ్రప్రదేశ్ లో 34శాతం, మహారాష్ట్రాలో 27 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి.

వివిధ రాష్ట్రాల్లో, అధ్యక్షుల పేర్లు వేర్వేరుగా పిలుస్తారు. కర్ణాటకలో వీరిని అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా పిలుస్తారు. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఒరిస్సా మరికొన్ని రాష్ట్రాల్లో వీరిని సర్పంచ్, ఉపసర్పంచ్ గా పిలుస్తారు. కేరళ, అస్సాం, తమిళనాడులో ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, బీహార్ ముఖియా, ఉపముఖియాలుగా, త్రిపుర, మణిపూర్, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్ లో ప్రధాన్, ఉపప్రధాన్లుగా పిలుస్తారు.

పంచాయితీ చైర్ పర్సన్ / సర్పంచ్ ఎన్నిక కూడా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాధికారం మీద ఆధారపడి ఉంటుంది. దీనివల్ల ఈ ఎన్నికలు రాష్ట్రానికి – రాష్ట్రానికి మధ్య భిన్నంగా జరుగుతున్నాయి. బీహార్, గుజరాత్, గోవా, మధ్యప్రదేశ్, అస్సాం, మణిపూర్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, హర్యాణా, పంజాబ్ రాష్ట్రాలలో గ్రామ పంచాయతీ అధ్యక్షుడు లేదా సర్పంచ్ ఎన్నిక ప్రత్యక్ష పద్ధతిలో జరుగుతుంది. హిమాచల్ ప్రదేశ్ లో ప్రధాన్, ఉపప్రధాన్లను ఓటర్లు నేరుగా ఎన్నుకుంటారు. మిగత రాష్ట్రాలు మాత్రం పరోక్ష పద్ధతిలో సర్పంచ్లను ఎన్నుకుంటాయి. పంచాయతీకి ఎన్నికైన సభ్యులు తమలో ఒకరిని సర్పంచ్ గా ఎన్నుకుంటారు. అన్ని రాష్ట్రాల్లోను సర్పంచ్ లేదా అధ్యక్ష పదవులలో ఎస్.సి., ఎస్.టి. లకు వారి జనాభా అనుసారంగా, మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లు ఉన్నాయి. బీహార్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ లాంటి రాష్ట్రాలు మాత్రం బీ.సి.లకు రిజర్వేషన్లు కల్పించాయి. అయితే సీట్ల రిజర్వేషన్ శాతం మాత్రం ఆయా రాష్ట్రాల్లో భిన్నంగా ఉంది. గుజరాత్ లో బీ.సి.లకు 10శాతం, ఆంధ్రప్రదేశ్ లో 34 శాతం రిజర్వేషన్లున్నాయి. పంచాయితీల స్థాయిలో కూడా స్థాయి సంఘాల ఏర్పాటు ఆయా రాష్ట్రాల్లో భిన్నంగా ఉంది. కేరళలో ఒక స్థాయి సంఘం ఏర్పాటు చేస్తున్నారు. త్రిపుర, సిక్కిం, ఒరిస్సాలలో ఎలాంటి స్థాయి సంఘాల ఏర్పాటు లేదు.

### 11.6.3 మధ్యస్థాయి సమితి/తాలూకా/మండల పంచాయితీ :

మధ్యస్థాయి పంచాయతీల పేర్లు కూడా ఆయా రాష్ట్రాల్లో వేర్వేరుగా ఉన్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్, పంజాబ్, హర్యాణా, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో వీటిని పంచాయతీ సమితి అంటారు. ఆంధ్రప్రదేశ్ లో దీనిని 'మండల పరిషత్' అని కేరళాలో 'బ్లాక్ పంచాయతీ' అని, కర్ణాటక, గుజరాత్ లో 'తాలూకా పంచాయతీ'లని, ఉత్తరప్రదేశ్ లో 'క్షాత్ర పంచాయతీ'గా, మధ్యప్రదేశ్ లో 'జనపద పంచాయతీ'గా వాడుకలో ఉన్నది. బీహార్, త్రిపుర, ఒరిస్సా, రాజస్తాన్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో మధ్య స్థాయి పంచాయతీ సమితి ల స్థాయిలో ఏర్పాటయింది. కర్ణాటక, ఒరిస్సా, కేరళ, పశ్చిమ బెంగాల్, అస్సాంలలో తాలూకా స్థాయిలో, ఆంధ్రప్రదేశ్ లో మండలాల స్థాయిలో మధ్యస్థాయి సంస్థలు ఏర్పాటయ్యాయి. 73వ రాజ్యాంగ సవరణ ప్రకారంగా మధ్యస్థాయి పంచాయతీల ఎన్నికలు వీటికోసం ఏర్పాటు చేసిన భౌగోళిక నియోజకవర్గాల ఓటర్లు ప్రత్యక్ష ఎన్నిక పద్ధతిలో ఎన్నుకుంటారు. దీనికి తోడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక పంజాబ్ లో దిగువస్థాయి/గ్రామస్థాయి సర్పంచ్లు కూడా మధ్య స్థాయి పంచాయతీలలో ఏదో విధంగా అనుసంధానమై ఉంటారు. అలాగే ఆయా మండలాలు లేదా సమితుల పరిధిలో గల ఎమ్మెల్యేలు, ఎం.పీ.లు కూడా మధ్యస్థాయి పంచాయతీలలో భాగస్వామ్యం వహిస్తారు.

ఈ స్థాయి ఎన్నికల్లో కూడా అన్ని రాష్ట్రాలు ఎస్.సి., ఎస్.టి.లకు వారి జనాభా అనుసారంగా, మహిళలకు మూడోవంతు రిజర్వేషన్లు కల్పిస్తున్నాయి. బీహార్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ లాంటి రాష్ట్రాలు బీ.సి. లకు కూడా రిజర్వేషన్లు కల్పించాయి. అయితే బీ.సి. రిజర్వేషన్ల విషయంలో వేర్వేరు రాష్ట్రాల్లో వేర్వేరు శాతాలున్నాయి.

మధ్య స్థాయి పంచాయతీల అధ్యక్షుడు లేదా చైర్-పర్సన్ ఎన్నిక ప్రత్యక్షంగా ఎన్నికైన ప్రతినిధులనుంచి పరోక్ష ఎన్నికల ద్వారా జరుగుతుంది. చైర్-పర్సన్, వైస్ చైర్-పర్సన్ లను వేర్వేరు రాష్ట్రాలలో వేర్వేరుగా పిలుస్తారు. కర్ణాటకాలో వీరిని అధ్యక్ష, ఉపాధ్యక్షులంటారు. బీహార్, ఉత్తరప్రదేశ్ లో ప్రముఖ్, ఉప ప్రముఖ్ లని, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, కేరళ, మధ్యప్రదేశ్ లో ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లుగా, పశ్చిమ బెంగాలో సభావతి, ఉపసభాపతిగా, రాజస్థాన్ లో ప్రధాన్, ఉప ప్రధాన్ లుగా పిలుస్తారు. చైర్-పర్సన్ లకు అన్ని రాష్ట్రాలలోను ఎస్.సి, ఎస్.టిలకు వారి జనాభా అనుసారంగా, మహిళలకు మూడోవంతు రిజర్వేషన్లు ఉన్నాయి. కొన్నిరాష్ట్రాల్లో మాత్రం బీ.సిలకు రిజర్వేషన్లున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో మధ్యస్థాయి పంచాయతీలలో కూడా స్థాయి సంఘాలున్నాయి. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు మాత్రం ఈ స్థాయిలో ఏ స్థాయి సంఘాలను ఏర్పాటు చేయడంలేదు.

### 11.6.4 మూడవ అంచె – జిల్లాస్థాయి పంచాయితీ :

కర్ణాటక, గోవా, ఉత్తరప్రదేశ్ మూడోస్థాయి పంచాయతీలను 'జిల్లా పంచాయత్' లు అంటారు. గుజరాత్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో జిల్లా పంచాయతీలని, ఆంధ్రప్రదేశ్, బీహార్, హర్యానా, పశ్చిమ బెంగాల్ రాజస్థాన్ తదితర రాష్ట్రాలలో 'జిల్లా పరిషత్'లుగా పిలుస్తారు. జిల్లాలో ఉన్న ఓటర్లందరూ ఆ స్థాయి పంచాయతీ సంస్థల సభ్యులను ప్రత్యక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకుంటారు. ఈ ఎన్నికల కోసం జిల్లాను భౌగోళిక నియోజకవర్గాలుగా విభజిస్తారు. ఈ నియోజక వర్గాల జనాభా పరిమాణం మణిపూర్ లాంటి చోట్ల 15000గా, బీహార్, ఉత్తరప్రదేశలో 50,000గా రకరకాలుగా ఉన్నాయి. జిల్లా పరిషత్ ల మొత్తం సంఖ్య రాష్ట్రానికి, రాష్ట్రానికి వేర్వేరుగా ఉన్నాయి.

కర్ణాటక, బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో మధ్యస్థాయి పంచాయతీ చైర్–పర్సన్, జిల్లాస్థాయి పంచాయతీలో పదవీరీత్యా సభ్యులుగా ఉంటారు. దీనికితోడు ఒక్క మహారాష్ట్రలో తప్ప అన్ని రాష్ట్రాల్లో జిల్లాస్థాయి పంచాయతీలలో ఆ జిల్లాలకు చెందిన ఎం.పీలు, ఎమ్మెల్యేలు కూడా సభ్యులుగా ఉంటారు. కొన్ని రాష్ట్రాలలో మాత్రం వారు ఓటింగ్ సభ్యులుగా ఉంటారు. కొన్ని రాష్ట్రాలలో జిల్లా మార్కెటింగ్ సొసైటీ ఛైర్మెన్, జిల్లా సహకారబ్యాంకు చైర్–పర్సన్, జిల్లా కలెక్టరు కూడా జిల్లా స్థాయి పంచాయతీ సభ్యులుగా ఉంటారు. జిల్లా స్థాయి సంస్థల్లో కూడా అన్ని రాష్ట్రాలు, ఎస్.సి., ఎస్.టి.లకు వారి జనాభా ప్రాతిపదికన మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లు కల్పిస్తున్నాయి. బీహార్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పంజాబ్ లాంటి రాష్ట్రాలు బీ.సి.లకు రిజర్వేషన్లు కల్పించాయి. అయితే బీ.సి. రిజర్వేషన్ల శాతం మాత్రం ఆయారాష్ట్రాల్లో వేర్వేరుగా ఉన్నాయి. జిల్లాస్థాయి పంచాయతీల చైర్–పర్సన్, వైస్ చైర్–పర్సన్ ను ఆ పంచాయతీ సభ్యులు తమలో ఒకరిని ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకుంటారు. ఆయా రాష్ట్రాలలో చైర్–పర్సన్, వైస్ చైర్–పర్సన్ పేర్లు వేర్వేరుగా ఉన్నవి. కర్నాటక, బీహార్, ఉత్తరప్రదేశ్లో వీరిని అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశాలలో ఛైర్పర్సన్లుగా, గుజరాత్, ఒరిస్సా, కేరళ మరికొన్ని రాష్ట్రాలలో వీరిని ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లుగా, పశ్చిమ బెంగాల్, త్రిపురలలో సభాపతి, సహకారి సభాపతిగా వ్యవహరిస్తారు. దానికి కూడా ఎస్.సి., ఎస్.టి.లకు జనాభా ప్రాతిపదికన, మహిళలకు మూడోవంతు రిజర్వేన్లు కల్పిస్తున్నారు.

జిల్లాస్థాయిలో విద్య, సాంఘిక సంక్షేమం, వ్యవసాయం లాంటి వివిధ అంశాల నిర్వహణకు అన్ని రాష్ట్రాలలో స్థాయి సంఘాలున్నాయి. అయితే ఈ స్థాయి సంఘాల సంఖ్యలో మాత్రం రాష్ట్రాలలో తేడా ఉంది. ఉదాహరణకు కేరళలో ఒక స్థాయి సంఘం, అయిదు నిర్వాహక కమిటీలు ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ పదిస్థాయి సంఘాలు, ఆంధ్రప్రదేశ్ లో ఏడు స్థాయి సంఘాలు ఉన్నాయి.

## 11.7 పంచాయితీరాజ్ సంస్థలు ఎదుర్కొంటున్న సవాళ్ళు :

ఇటీవలి కాలంలో పంచాయతీరాజ్ సంస్థల పనితీరును సమీక్షించిన అనంతరం వీటిలో మూడు ఆందోళనకరమైన అంశాలున్నట్లు జార్జి మాథ్యూ గుర్తించారు.

అవి :

1. పంచాయతీరాజ్ ఎన్నికలు వాయిదా వేయడం.
2. సమాంతర సంస్థలను ఏర్పాటు చేయడం,
3. లోక్ సభ సభ్యుల స్థానిక అభివృద్ధి పథకాలు (M.P.Local Area Development Scheme).

వీటిని గురించి కొంత వివరంగా తెలుసుకుందాం.

### 11.7.1 ఎన్నికల వాయిదా :

పంచాయతీల ఐదేళ్ల పదవీకాలం పూర్తికాగానే తాజాగా ఎన్నికలు జరిపించాలన్న నింబంధనలను చాలా రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదు. చాలా రాష్ట్రాలలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ఈ సంస్థల పదవీకాలం మధ్యలోగాని, చివరలోగానీ ఎన్నికల ద్వారా ప్రజాతీర్పును ఎదుర్కొనేందుకు సిద్ధపడడంలేదు. మళ్లీ ఎన్నికలలో

గెలవాలని భావించే ఏ పార్టీ కూడా పంచాయతీరాజ్ లో స్థానాలు కోల్పోవడం ద్వారా అప్రతిష్టపాలు కావడానికి ఇష్టపడడంలేదు. అందువల్ల ఏదో ఒక సాకుతో పంచాయతీల ఎన్నికలను వాయిదా వేయడానికే ఈ పార్టీలు సిద్ధపడుతున్నాయి. అయితే సుప్రీంకోర్టు తీర్పులతో కొన్ని సందర్భాలలో మాత్రమే ఈ పార్టీలు తప్పనిసరి పరిస్థితుల్లో ఎన్నికలు జరిపించడానికి సిద్ధపడు తున్నాయి.

### 11.7.2 సమాంతర సంస్థలు :

వ్యవసాయం, వైద్యం, విద్య మహిళా శిశు సంక్షేమం లాంటి గ్రామీణాభివృద్ధి పథకాల అమలుకు సంబంధించిన కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర మంత్రిత్వశాఖలు సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నాయి. జిల్లా స్థాయిలోనే ఎక్కువగా ఏర్పాటు చేస్తున్నారు. అవి రిజిస్టర్డ్ సొసైటీల ద్వారా పాక్షిక స్వయంప్రతిపత్తి సంస్థల ఏర్పాటు ద్వారా పంచాయతీలను అధిగమించి కార్యకలాపాలు నెరపుతున్నాయి. మంత్రిత్వ శాఖలు, ఇతర విభాగాలు వారి ఆధీనంలో ఉన్న నిధులను పంచాయితీలకు కేటాయించవలసి వస్తే 'టైడ్ గ్రాంట్ల' కింద ఇస్తున్నారు. కొన్ని సందర్భాలలో గ్రామాలలోని ప్రజలకు దగ్గరకావడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను కూడా అధిగమిస్తున్నది.

### 11.7.3 జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ :

చాలా రాష్ట్రాలలో కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలను, సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (District Rural Development Agency – DRDA) లాంటి ప్రత్యేక సంస్థలను ఏర్పాటు చేస్తున్నది. పంచాయతీరాజ్ సంస్థలు నిర్వహించాల్సిన ఈ పథకాలు ప్రాజెక్టు డైరెక్టర్ జిల్లా కలెక్టర్ లాంటి ఉద్యోగి వర్గం అజమాయిషి చేస్తున్నది. ప్రస్తుతం ఇలాంటిదే స్వర్ణజయంతి స్వరోజ్ గార్ యోజన అనే కొత్త పథకాన్ని ప్రారంభించారు.

### 11.7.4 వాటర్ షెడ్ అభివృద్ధి పథకము :

ఈ పథకాన్ని ముఖ్యంగా వ్యవసాయ మంత్రిత్వశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. కొన్ని స్వచ్ఛంద సంస్థలు (Non Governmental Organisations NGO's) కూడా ఈ పథకం అమలు చేస్తున్నాయి. ఈ నియమాలను, పథకాల అమలును పంచాయతీరాజ్ కు ఇచ్చేందుకు నిరాకరించారు.

### 11.7.5 ఉమ్మడి అడవి నిర్వహణ కమిటీలు :

ఉమ్మడి అడవి నిర్వహణ కమిటీలు (Joint Forest Management Committees – JFMCs) పంచాయతీరాజ్ లకు జవాబుదారి కాదు. అవి పర్యావరణం, అటవీ మంత్రిత్వశాఖ పరిధిలో పనిచేస్తాయి. అటవీ సంరక్షణ, సామాజిక అటవీ పథకాలు, చిన్నతరహా అడవుల సంరక్షణలాంటివి పంచాయతీల పరిధిలో ఉన్నప్పటికీ పంచాయతీలతో సంబంధం లేకుండా స్వతంత్రంగా వ్యవహరిస్తున్నాయి.

### 11.7.6 జిల్లా ప్రాథమిక విద్యాపథకం :

ప్రాథమిక విద్య సార్వత్రీకరణకు సంబంధించి జిల్లా ప్రాథమిక విద్యా పథకం (District Primary Education Programme – DPEP) ప్రపంచబ్యాంకు నిధులతో నడుస్తున్న అయిదేళ్ల పథకం, నిర్ణీత రాష్ట్రాలలోని

150 జిల్లాలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. దీనిపై జరిపిన అధ్యయనాల ద్వారా తేలిన అంశమేమిటంటే పంచాయతీరాజ్ సంస్థలలో ఏమాత్రం సంబంధం లేకుండా సమాంతరంగా ఈ పథకం అమలవుతున్నది.

### 11.7.7 ఎంపీల స్థానిక ప్రాంత అభివృద్ధి పథకము :

పార్లమెంటు సభ్యుల స్థానిక ప్రాంతాల అభివృద్ధి పథకం (Member of Parliaments Local Area Development Scheme – MPLADS) ను 1993లో ప్రధాన మంత్రి ప్రకటించారు. ప్రస్తుతానికి ఒక పార్లమెంటు సభ్యుడు నియోజకవర్గం పరిధిలో సంవత్సరానికి రెండు కోట్ల రూపాయల విలువగల పనులను జిల్లా కలెక్టర్లకు పురమాయించవచ్చు. ఈ మొత్తాన్ని పాఠశాల భవనాల నిర్మాణం, గ్రామీణ రహదారులు, వంతెనలు, పంచాయతీ భవనాలు ఆసుపత్రులు, గొట్టపు బావుల తవ్వకం లాంటి పనులకు ఉపయోగిస్తారు.

## 11.8 సారాంశం :

ప్రజలందరినీ సమానంగా గుర్తించేది ప్రజాస్వామ్యం. ఆధునిక రాజ్యాలు అధికంగా ప్రజాస్వామ్యాలే. ప్రజాస్వామ్యం యొక్క ప్రధాన లక్ష్యం అభివృద్ధి. ప్రజాస్వామ్యంలో ప్రజలు అంటే ముఖ్యంగా పేద ప్రజల సాంఘిక, ఆర్థిక, రాజకీయ పురోగతి అభివృద్ధిగా భావించబడుతుంది. పేద ప్రజల అభివృద్ధి సాధ్యపడాలంటే వారు అధికారంలో భాగస్వాములు కావాలి. అధికారంలో భాగస్వామ్యం పేద ప్రజలు పంచుకొన్నపుడే అభివృద్ధి సాధ్యమవుతుంది అనేది జగమెరిగిన సత్యం. అంతేకాని ఏదేశంలోనైనా కేవలం రాజకీయ నాయకుల ద్వారా గానీ, పాలనా ఉద్యోగుల ద్వారా గానీ, సాంకేతిక నిపుణుల ద్వారా గానీ మాత్రమే అభివృద్ధి సాధ్యపడుతుందని భావించకూడదు. ఈ సత్యాన్ని ఎరిగిన ప్రజాస్వామ్య దేశాలు అభివృద్ధి కార్యక్రమంలో ప్రజలు నిరంతరం పాల్గొనడానికి అవకాశం కల్పించడాన్ని ఒక లక్ష్యంగా ఏర్పరచుకున్నాయి. ప్రజల చైతన్యంపై ప్రజాస్వామ్య సామర్థ్యం ఆధారపడి ఉంటుంది. ప్రజావసరాలన్నింటిని సంక్షేమ రాజ్యంలో కేవలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రమే తీర్చలేవు. దేశంలోని అన్ని రాష్ట్రాలలోనూ పంచాయతీరాజ్ సంస్థలు ఏర్పాటు చేశారు. అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం సాధించడానికి, ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు పంచాయతీరాజ్ సంస్థలు అవసరమని భావించిన బల్వంత్ రాయ్ మెహతా కమిటీ వాటి ఏర్పాటుకు సిఫారసు చేసింది. ఈ సంస్థలు ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని తెచ్చి, అట్టడుగు స్థాయి అభివృద్ధికి స్థానిక నాయకత్వాన్ని పెంపొందించడానికి ఏర్పాటు చేశారు. స్థానిక అభివృద్ధికి, ప్రణాళిక, స్థానిక వనరుల సేకరణ, ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాల అమలు వీటి లక్ష్యం. కానీ వాస్తవంగా చూసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వీటికి అంతగా ప్రాధాన్యత ఇవ్వలేదు.

1992కు ముందు పంచాయతీరాజ్ సంస్థల నిర్మాణాలు వివిధ రాష్ట్రాలలో వివిధ రకాలుగా ఉండేవి. స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సరిగా కేటాయించకపోయేవి. ఎన్నికలు కూడా క్రమబద్ధంగా నిర్వహించేవారు కాదు. ఇలాంటి సంస్థాగత లోపాలనను సరిదిద్దడానికి భారత ప్రభుత్వ పంచాయతీరాజ్ సంస్థలకు అవసరమైన ప్రోత్సాహాన్ని కలిపించేందుకు రాజ్యాంగ సవరణ చేసింది. దీనినే 1992, 73వ రాజ్యంగ సవరణ చట్టం అంటున్నాం. ఈ సవరణ అన్ని రాష్ట్రాల్లో ఒకే నిర్మాణం కోసం ఉద్దేశించారు. పంచాయితీరాజ్ సంస్థలకు క్రమబద్ధ ఎన్నికలు జరగడానికి ఉద్దేశించారు. పంచాయతీరాజ్ సంస్థల పని నిర్వహణకు అవసరమైన నిధులు, అధికారాల కోసం ఈ చట్టాన్ని ఉద్దేశించారు. అయితే 73వ రాజ్యాంగ సవరణ తర్వాత కూడా పంచాయతీరాజ్ సంస్థలలో అంతగా అభివృద్ధి

లేదు. పంచాయతీరాజ్ సంస్థల నిర్మాణం, కార్యక్రమాలలో ఇప్పటికీ రాష్ట్రాల మధ్య తేడాలు కొనసాగుతున్నాయి. వాటికి అవసరమైన నిధులు, అధికారాలు ఇవ్వడం లేదు. అందువల్ల పంచాయతీరాజ్ సంస్థల నిర్వహణా, సామర్థ్యం పెంపుదలకు మరిన్ని సంస్కరణలు జరగవలసి ఉంది. ఈ భాగంలో పంచాయతీరాజ్ సంస్థల విధులు, పనితీరును విశ్లేషించడం జరిగింది. భారతదేశంలో పంచాయతీ రాజ్ సంస్థల సామాజిక, రాజకీయ, ఆర్థిక ప్రభావాలను కూడా చర్చించాము. సామాజిక అంశానికి సంబంధించి పంచాయతి ఎన్నికలలో కులం ప్రధానాంశంగా ఉంటుందని గమనించాం. బలహీనవర్గాలకు ప్రాతినిధ్యం అన్న నిబంధన వారి సామాజిక హోదాను, ఆత్మ విశ్వాసాన్ని కొంత మేరకు పెంచింది. ఇక రాజకీయ కోణం నుంచి అధ్యయనం చేసినప్పుడు రాజకీయ వేత్తలు, ఉద్యోగుల మధ్య సంబంధాలు, పంచాయతీరాజ్ సంస్థలపై రాష్ట్ర, స్థానిక సంబంధాల ప్రభావం, ప్రజల రాజకీయ చైతన్యంలో పెరుగుదల అంశాలను గమనించాము. కొన్ని పరిమితులు ఉన్నప్పటికీ పంచాయతీరాజ్ సంస్థల సృష్టి, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచింది. గ్రామీణ జనాభా జాగురకతను పెంచింది. 73వ రాజ్యాంగ సవరణ చట్టం కూడా ఎస్సీ, ఎస్టీలు మహిళల భాగస్వామ్యాన్ని పెంచింది.

## 11.9 ముఖ్య పదకోశం :

1. **పంచాయితీ రాజ్ వ్యవస్థ :**

   గ్రామం స్థాయిలో అమల్లో ఉండే, స్థానిక స్వపరిపాలన సంస్థల వ్యవస్థ.

2. **గ్రామ సభ :**

   గ్రామం పరిధిలో ఉన్న పెద్దలందరి సమావేశం (18 సం॥ లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు).

3. **గ్రామ పంచాయితీ :**

   గ్రామసభ కార్యనిర్వాహక కమిటీ.

4. **మండల పరిషత్ :**

   పంచాయతీరాజ్ వ్యవస్థలో మధ్యస్థాయిలో మండల పరిషత్ ఉంటుంది.

5. **జిల్లా పరిషత్ :**

   పంచాయతీరాజ్ వ్యవస్థలో పైస్థాయిలో జిల్లా పరిషత్ ఉంటుంది.

6. **రాయల్ కమీషన్ :**

   ఒక సమస్యను పరిశీలించడానికి మరియు చట్టంలో మార్పులను సిఫార్సు చేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం ఎంపిక చేసిన వ్యక్తుల సమూహం.

**7. సమాజాభివృద్ధి పథకం :**

ఈ పథకం అమలు కోసం ఫోర్డ్ ఫౌండేషన్ అప్పటి అమెరికా రాయబారి అయిన చెస్టర్ బౌల్స్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించింది.

**8. స్థానిక స్వపరిపాలన సంస్థలు :**

అతి విశాలమైన భారతదేశంలో మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం ప్రభుత్వ ఫలాలు అందాలనీ స్థానిక స్వపరిపాలన సంస్థలను ఏర్పాటు చేసెను.

**9. బల్వంతరాయ్ మెహతా కమిటీ :**

గ్రామ స్వపరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యే సంస్థాగత ఏర్పాటును సూచించాల్సిందిగా, ప్రణాళికా పథకాల కమిటీ 1959, జనవరి 16న బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

**10. గ్రామ స్వరాజ్ :**

ఇది మహాత్మా గాంధీచే రూపొందించబడిన ఒక ప్రత్యేక పదం, ఇది ప్రతి గ్రామాన్ని స్వయం–సమర్ధవంతమైన స్వయంప్రతిపత్తి సంస్థగా మార్చడాన్ని ప్రోత్సహిస్తుంది.

## 11.10 స్వీయ మదింపు ప్రశ్నలు :

1. భారతదేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం స్థానిక సంస్థల స్థితిగతులను వివరించండి.
2. బల్వంతరాయ్ మెహతా కమిటీ సిపార్సులను పరిశీలించండి.
3. పంచాయితీరాజ్ సంస్థల ప్రాధాన్యతను చర్చించండి.

## 11.11 ఉపయుక్త గ్రంథాలు :

1. హెచ్.డి మాలవ్య – విలేజ్ పంచాయిత్ ఇన్ ఇండియా
2. వి.ఎస్. ప్రసాద్ – పంచాయత్స్ అండ్ డెవలప్మెంట్
3. యం. వెంకట రంగయ్య & జి. రామిరెడ్డి – పంచాయితీ రాజ్ ఇన్ ఆంధ్రప్రదేశ్
4. జి. రామిరెడ్డి – పెటరన్స్ ఆఫ్ పంచాయితీరాజ్ ఇన్ ఇండియా
5. ఎస్.పి. జెయిన్ – పెటరన్స్ ఆఫ్ డీసెంట్రలైజ్డ్ గవర్నెన్స్

**డా. కె.వి.ఆర్. శ్రీనివాస్**

# పాఠం – 12
# పట్టణ స్థానిక సంస్థలు

## లక్ష్యం :

గ్రామీణ స్థానిక సంస్థల ఆవిర్భావం, వాటి చారిత్రక నేపథ్యం, వాటి సంస్థాగత నిర్మాణం, పురపాలక, నగరపాలక సంస్థల అధికారాలు, విధులు, అవి ఎదుర్కొంటున్న సమస్యలు, దాని ప్రాధాన్యతను, పట్టణ స్థానిక ప్రభుత్వాల నూతన పోకడలు సవివరంగా వివరించడం ఈ పాఠం యొక్క ప్రధాన లక్ష్యం.

ఈ పాఠాన్ని చదివిన తరువాత మీరు

- పట్టణ స్థానిక ప్రభుత్వాలు – చారిత్రక నేపథ్యం
- పట్టణ స్థానిక ప్రభుత్వాలు – రాజ్యాంగం (74వ సవరణ) చట్టం, 1993
- పురపాలక సంఘ ఆవిర్భావం
- ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టం, మున్సిపల్ అధికార సంస్థలు, కమీషనర్
- నగరపాలక సంస్థల విధులు, కమీషనర్, వార్డు కమిటీలు
- మేయరు, పురపాలక సంఘ చైర్ పర్సన్ అధికారాలు, విధులు
- పట్టణ స్థానిక ప్రభుత్వాలపై రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ, నూతనపోకడలు మొదలగు విషయాల గురించి సవివరంగా వివరించ గలుగుతారు.

## పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :

12.1 పరిచయం

12.2 పట్టణ స్థానిక ప్రభుత్వాలు – చారిత్రక నేపథ్యం

12.3 పట్టణ స్థానిక ప్రభుత్వాలు – రాజ్యాంగం (74వ సవరణ) చట్టం, 1993

  12.3.1 ప్రధానాంశాలు

12.4 పురపాలక సంఘ ఆవిర్భావం

  12.4.1 కోస్తా, రాయలసీమ ప్రాంతాలు

  12.4.2 తెలంగాణ ప్రాంతం

12.5 మున్సిపల్ అధికార సంస్థలు

  12.5.1 మునిసిపల్ కౌన్సిల్

  12.5.2 కమిటీ పద్ధతి

  12.5.3 పురపాలక సంఘం చైర్పర్సన్

  13.5.4 కమీషనర్

12.6 రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ
12.7 నూతన పోకడలు
12.8 నగరపాలక సంస్థల విధులు
12.9 అధికారిక సంస్థలు
12.9.1 మేయరు
12.9.2 కార్పొరేషన్ కౌన్సిల్
12.9.3 కార్పొరేషన్ అధికారాలు, విధులు
12.10 కమీషనర్
12.10.1 విధులు
12.11 నగరపాలక సంస్థ – ఆదాయ వ్యయాలు
12.12 సారాంశం
12.13 ముఖ్య పదకోశం
12.14 స్వీయ మదింపు ప్రశ్నలు
12.15 ఉపయుక్త గ్రంథాలు

## 12.1 పరిచయం :

భారతదేశ పరిపాలనలో పట్టణ స్థానిక ప్రభుత్వాలు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రజలు తమను తాము పరిపాలించుకొనే విధంగా పట్టణ ప్రాంతాలలో స్థానిక ప్రభుత్వాలను ఏర్పాటు చేయడమైంది. అట్టడుగు స్థాయిలో నివసించే ప్రజలకు అధికారాలను దత్తంచేసి పరిపాలనలో వారు భాగస్వాములు అయ్యేలాగా చూడడమే పట్టణ స్థానిక ప్రభుత్వాల ముఖ్య ఉద్దేశం. స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ లక్ష్యం సంక్షేమరంగంపై ఉండడం వల్ల ప్రజలకు అతి దగ్గరలో పాలన అందించవలసిన అవసరం ఏర్పడింది. స్థానిక ప్రజల భాగస్వామ్యం లేకుండా సంక్షేమ పథకాల అమలు నిష్ఫలమని భావించి ప్రభుత్వాలు క్రమంగా పట్టణ స్థానిక ప్రభుత్వాల ఏర్పాటుకు కృషిచేశాయి.

## 12.2 పట్టణ స్థానిక ప్రభుత్వాలు – చారిత్రక నేపథ్యం :

భారతదేశంలోని పట్టణ ప్రాంతాల పరిపాలన వ్యవస్థలో పట్టణ స్థానిక ప్రభుత్వాలు కీలక స్థానాన్ని ఆక్రమిస్తాయి. భారతదేశం సుసంపన్నమైన, ఉదాత్తమైన సాంస్కృతిక వారసత్వంతో కూడిన అత్యంత విశాలమైన రాజ్యం. భారతదేశంలో ప్రాచీన, మధ్యయుగాలలో రాజకీయ, సాంస్కృతిక, వాణిజ్యపరమైన ప్రాధాన్యతను సంతరించుకున్న అనేక పట్టణ ప్రాంతాలు ఏర్పడి అభివృద్ధి చెందాయి.

క్రీస్తు పూర్వం నాలుగో శతాబ్దంలో మౌర్యుల పాలనలో గ్రీస్ కు చెందిన ప్రసిద్ధ పర్యాటకుడయిన మెగస్థనీస్ భారతదేశంలో పర్యటించాడు. అతడు తన గ్రంథం 'ఇండికా'లో భారతదేశంలో పట్టణ స్థానిక ప్రభుత్వాల గురించి ప్రస్తావించాడు. ఆనాటి కాలంలో భారతదేశంలో జన సాంద్రత ఉన్న ప్రాంతాలలో పట్టణాలు ఉండేవనీ, పట్టణాల యొక్క పరిపాలన వ్యవహారాలను పర్యవేక్షించడానికి అయిదుగురు అధికారులు ఉండేవారని అతడు పేర్కొన్నాడు. ప్రతి కమిటీ కొన్ని ప్రత్యేక వ్యవహారాలను పరిశీలించి తగిన నిర్ణయాలను తీసుకునేది. పారిశ్రామిక వాడలు, విదేశీ

యాత్రికుల కమిటీ కొన్ని ప్రత్యేక వ్యవహారాలను పరిశీలించి తగిన నిర్ణయాలను తీసుకునేది. పారిశ్రామిక వాడలు, విదేశీ యాత్రికుల విషయాలు, జనన మరణాలు, వర్తక వ్యాపారాలు, వస్తువుల తయారీని నియంత్రించడం, వాణిజ్య పన్నుల వసూళ్ళు వంటి విషయాలు వాటిలో ఉన్నాయి. అబుల్ ఫజల్ అనే మరొక విదేశీ పర్యాటకుడు మొగలాయి కాలంలో భారతదేశంలో పర్యటించి ఆనాటి పట్టణ స్థానిక ప్రభుత్వాల గురించి పేర్కొన్నాడు. ఆనాటి పట్టణాలలో కొందరు మునిసిపల్ అధికారులు ఉండేవారని అతడు తెలిపాడు. అలాంటి వారిలో కొత్వాల్ ఒకరని అతడు ఉదాహరించాడు. మున్సిపల్ ప్రాంత పరిధిలోని వ్యవహారాల పై కొత్వాల్ కు సంపూర్ణ నియంత్రణాధికారం ఉండేదనీ, అతడు అనేక విధులను నిర్వహించేవాడని అబుల్ ఫజల్ పేర్కొన్నాడు. అలాంటివారిలో న్యాయసంబంధమైన, విత్త సంబంధమైన విధులు ఉన్నాయని చెప్పాడు. అబుల్ ఫజల్ రచించిన అబున్–ఇ–అక్బరీ గ్రంథంలో కొత్వాల్ విధులలో కొన్నింటిని ఉదహరించడం జరిగింది. ప్రజల బహిరంగ వ్యవహారాలపై నిఘా ఉంచడం, రాత్రి వేళలలో గస్తీ వంటివి వాటిలో ఉన్నాయి. పట్టణ ప్రాంతాలలోని నివాసిత గృహాలు, రహదార్లు గురించి సమాచారం కొత్వాల్ ఆధీనంలోని అధీకృత గ్రంథాలలో లిఖించబడి ఉన్నాయి. పట్టణ ప్రాంతాల ప్రజల మధ్య సుహృద్భావ సంబంధాలను పెంపొందించడానికి కొత్వాల్ కృషి చేయవలసి ఉంటుంద ని అబుల్ ఫజల్ ఉద్ఘాటించాడు.

భారతదేశంలో బ్రిటీష్ పాలనకాలంలో పట్టణ స్థానిక ప్రభుత్వాల పరిణామంలో అనేక ప్రధాన సంఘటనలు జరిగాయి. వాటిని కింది విధంగా పేర్కొనవచ్చు. బ్రిటీష్ కాలంలో భారతదేశంలో మొట్టమొదటిసారిగా 1687లో మద్రాస్ (ప్రస్తుతం చెన్నై) పట్టణానికి నగరపాలక సంస్థ హోదాను కల్పిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ అయ్యాయి. నూతనంగా ఏర్పడిన మద్రాస్ నగరపాలక సంస్థకు పట్టణానికి సంబంధించిన ఆర్థికపరమైన వ్యవహారాలను పర్యవేక్షించే అధికార బాధ్యతలు అప్పగించడమైంది. తరువాత 1720లో ప్రత్యేక చార్టర్ ద్వారా ప్రెసిడెన్సీ పట్టణాలైన అప్పటి మదరాసు, బొంబాయి, కలకత్తాలకు మేయర్ కోర్టులను ఏర్పాటు చేయడమైంది. 1850 సంవత్సరపు చట్టం పట్టణ ప్రాంతాల పరిధిలో స్థానిక కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లుగా ప్రకటించింది. ప్రజారోగ్యం వంటి అంశాల నిర్వహణను ఆ స్థానిక కమిటీలకు అప్పగించడమైంది. తరువాత 1870లో లార్డ్ మేయో తీర్మానం భారతదేశంలో పట్టణ స్థానిక ప్రభుత్వాలను బలోపేతం చేసే ఉద్దేశంతో వాటి నిర్వహణలో భారతీయుల భాగస్వామ్యాన్ని పెంచడానికి చర్యలు తీసుకోబడతాయని ప్రకటించింది. తరువాత 1882లో లార్డ్ రిప్పన్ తీర్మానం భారతదేశంలోని పట్టణ స్థానిక ప్రభుత్వాల నిర్మాణంలో చెప్పుకోదగినదిగా చరిత్రకారులు వర్ణించారు. పట్టణ స్థానిక ప్రభుత్వాలకు ఆర్థిక అధికారాలను అధికంగా కల్పించడం, ఆ సంస్థల నిర్వహణలో అధికారుల సంఖ్యను మూడోవంతుకు తగ్గించడం వంటి పురోగాత్మక చర్యలు ఆ తీర్మానంలో ప్రస్తావించడం జరిగింది. భారతదేశంలో స్థానిక ప్రభుత్వాల నిర్మాణ, నిర్వహణలో రిప్పన్ తీర్మానం 'మాగ్నాకార్టా'గా వర్ణించడం జరిగింది.

1907 సంవత్సరంలో అధికారాలు వికేంద్రీకరణపై ఉద్దేశించిన రాయల్ కమీషన్ పట్టణ స్థానిక ప్రభుత్వాల నిర్మాణ నిర్వహణలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టింది. వాటిలో పట్టణ స్థానిక ప్రభుత్వాల నిర్మాణ నిర్వహణలలో అధికారుల సంఖ్య, పెత్తనాలను బాగా తగ్గించడం, ఓటు హక్కు పరిమితిని తొలగించి, విస్తృపరచడం, ఆర్థిక వనరులను అధిక మొత్తాలలో మంజూరు చేయడం వంటివి కూడా రాయల్ కమీషన్ సూచనలలో ఉన్నాయి.

భారత ప్రభుత్వ చట్టం, 1919 భారతదేశంలో రాష్ట్ర స్థాయిలో ద్వంద్వపాలనను ప్రవేశపెట్టింది. మొత్తం పట్టణ పాలన అంశాలను 'పట్టణ స్థానిక ప్రభుత్వాలు' అనే అంశంలో చేర్చింది. ఆ అంశాల పర్యవేక్షణను భారతీయ మంత్రులలో ఒకరికి అప్పగించడానికి చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఓటుహక్కు పరిమితిని విస్తృతం చేయడం,

పన్ను విధింపు అధికారాలను విస్తృతం చేయడం, నామినేటెడ్ / అధికార సభ్యుల సంఖ్యను తగ్గించడం వంటి చర్యల అమలుకు ఆ చట్టం వీలు కల్పించింది. అయితే ఆ తరవాత వచ్చిన 1935 నాటి భారత ప్రభుత్వ చట్టం పట్టణ స్థానిక ప్రభుత్వాల గురించి ప్రత్యేకంగా ఎలాంటి ప్రాధాన్యతను ఇవ్వలేదు. ఆ తరవాత కూడా రెండో ప్రపంచయుద్ధ ప్రకటన వెలువడిన నేపథ్యంలో భారతదేశంలో పట్టణ ప్రభుత్వాల నిర్మాణ, నిర్వహణలలో చెప్పుకోదగిన ప్రగతి కనిపించలేదు.

స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత పంచాయితీరాజ్ సంస్థల స్థాపన గురించి రాజ్యాంగం ద్వారా కొన్ని స్పష్టమైన చర్యలు తీసుకోవడం జరిగింది. భారత రాజ్యాంగంలోని 40వ అధికరణం “రాజ్య విధాన ఆదేశక సూత్రాలు” అనే శీర్షిక కింద స్థానిక స్వపరిపాలన ప్రభుత్వాలకు సంబంధించి కొంత వివరణ ఇవ్వడం జరిగింది. అయితే ఆ సంస్థల ఏర్పాటుకు, వికాసానికి చెప్పుకోదగిన కృషి జరగలేదు. కానీ రాజ్యాంగం 7వ షెడ్యూల్లో 5వ ఎంట్రీ కింద ఈ సంస్థల ఏర్పాటు గురించి ప్రస్తావన చేయడం జరిగింది. దానిలోని పురపాలక మండళ్ళు, పట్టణాభివృద్ధి సంస్థలు, జిల్లా బోర్డులు, ఇతర స్థానిక సంస్థల గురించిన అంశాలు ఆ ఎంట్రీలో ప్రస్తావించడం జరిగింది. పట్టణ ప్రాంతాల వ్యవహారాలకు సంబంధించిన అంశాలపై తగిన చట్టాలను రూపొందించే అధికారాన్ని భారత రాజ్యాంగం రాష్ట్రాల అధీనంలో ఉంచింది. పట్టణ ప్రణాళికలకు సంబంధించిన అంశాలు 20వ ఎంట్రీలో ఉదహరించడం జరిగింది. ఆ ఎంట్రీలో సామాజిక, ఆర్థిక ప్రణాళిక అంశాలు చేర్చడం జరిగింది. ఆ ఎంట్రీ ప్రకారం పట్టణ స్థానిక ప్రభుత్వాల అధికారాలు, విధులకు సంబంధించిన వ్యవహారాలను పర్యవేక్షించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించడమైంది. అలాగే పట్టణ ప్రణాళికల అంశంపై పర్యవేక్షణా అధికారం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటి ఆధీనంలో ఉంచడం జరిగింది.

## 12.3 పట్టణ స్థానిక ప్రభుత్వాలు – రాజ్యాంగం (74వ సవరణ) చట్టం, 1993 :

రాజ్యాంగం 74వ సరణ చట్టం, 1993ను భారత పార్లమెంటు 1992 డిసెంబర్ లో ఆమోదించింది. దానికి 1993 ఏప్రిల్ 20వ తేదీన రాష్ట్రపతి ఆమోదం లభించింది. భారతదేశంలో పట్టణ స్థానిక ప్రభుత్వాలు సమర్థవంతంగా కార్యకలాపాలను నిర్వహించడానికి ఆ చట్టం ఒక ఉమ్మడి విధివిధానాలను రూపొందించింది. అంతకు పూర్వం ఆ చట్టాన్ని రూపొందించడానికి విశేషమైన కృషి జరిగింది. తొలుత పార్లమెంట్ ఆ చట్టానికి సంబంధిత బిల్లును 1989లో రాజ్యాంగం (65వ సరవణ) బిల్లుగా ప్రతిపాదించడం జరిగింది. అయితే లోక్ స భ అర్ధంతర రద్దు కారణంగా ఆ బిల్లు పార్లమెంటు ఆమోదానికి నోచులేదు. తరవాత ఆ బిల్లులు కొన్ని సవరణలు చేసి, 1991 సెప్టెంబర్ 16వ తేదీన లోక్ సభలో ప్రవేశపెట్టడం జరిగింది. దరిమిలా పార్లమెంటు ఉభయసభలు ఆ బిల్లును కూలంకుషంగా పరిశీలించి, 1992 డిసెంబర్ లో ఆమోదించాయి. చివరికి రాష్ట్రపతి ఆమోదం తరవాత ఆ బిల్లు చట్టంగా రూపొంది 1993 జూన్ 1వ తేదీన అమల్లోకి వచ్చింది.

### 12.3.1 ప్రధానాంశాలు :

1. ఈ చట్టం పట్టణ స్థానిక సంస్థలకు మొట్టమొదటిసారిగా రాజ్యాంగపరమైన గుర్తింపునిచ్చింది. రాజ్యాంగంలో 9ఎ అనే భాగాన్ని అదనంగా చేర్చింది. ఆ భాగంలో రాజ్యాంగ అధికరణాలు 243 పి నుండి 243 జెడ్ ఇ వరకు కొత్తగా పేర్కొనడం జరిగింది.
2. రాజ్యాంగంలో పన్నెండో షెడ్యూల్ ను ప్రవేశ పెట్టింది (243 డబ్ల్యూ అధికరణం).

3. పట్టణ స్థానిక సంస్థలకు 8 అంశాలపై తీర్మానాలను రూపొందించుకొని అమలులో ఉంచుకోవడానికి అధికారాన్ని ఇచ్చింది.

4. పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించిన వివిధ పదాలను నిర్వచించింది. జనాభా పదిలక్షలు లేదా అంతకుమించి ఉంటే పట్టణ ప్రాంతాన్ని మహానగర ప్రాంతం (మెట్రోపాలిటన్ ఏరియా)గా ప్రకటించింది. అలాంటి మహానగర ప్రాంతం ఒకటి లేదా అంతకుమించిన జిల్లాలు, పురపాలక సంస్థలు లేదా పంచాయితీలకు విస్తరించి ఉండవచ్చని పేర్కొంది (243 పి అధికరణం).

5. నగరపాలక సంస్థ, మున్సిపల్ కౌన్సిల్, నగర పంచాయితీ వంటి అనేక సంస్థల నిర్మాణానికి వీలు కల్పించింది. నగరపాలక సంస్థ అనేది విస్తృతమైన పట్టణ ప్రాంతాలకు వర్తిస్తుంది. మునిసిపల్ కౌన్సిళ్ళనేవి చిన్న పట్టణ ప్రాంతాలకు సంబంధించినవి. నగర పంచాయితీలనేవి గ్రామీణ వాతావరణం నుంచి పట్టణ వాతావరణానికి మార్పుచెందే దశలో ఉండె ప్రాంతాలతో ఏర్పడతాయి. పట్టణ స్థానిక సంస్థల పేర్లను ఖరారు చేయడానికి, వాటి భౌగోళిక సరిహద్దులను స్పష్టంగా గుర్తించడానికి ఈ చట్టం రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఇచ్చింది (243 క్యూ అధికరణం) .

6. పురపాలక సంఘాల నిర్మాణాన్ని ఈ చట్టం ప్రత్యేకంగా గుర్తించింది. పురపాలక సంఘాల సభ్యులను వార్డుల వారీగా రిజిష్టర్డ్ ఓటర్లు ప్రత్యేకంగా ఎన్నుకుంటారని సూచించింది. పురపాలక సంస్థల సమావేశాలలో అనుభవజ్ఞులు, నేర్పరితనం ఉన్న ప్రసిద్ధ వ్యక్తులు పాల్గొనడానికి అవసరమైన నియమనిబంధనలను రూపొందించే అధికారాన్ని ఈ చట్టం రాష్ట్ర శాసనసభలకు సంక్రమించేలా చేసింది. అలాగే పురపాలక సంస్థ పరిధిలోని విధానసభ సభ్యులు, లోక్ సభ సభ్యులు పురపాలక సంస్థల కౌన్సిళ్ళ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం నామ నిర్దేశం చేసే విధానపరిషత్తు లేదా రాజ్యసభ సభ్యులు పాల్గొనడానికి అర్హులని ప్రకటించింది (243 ఆర్ అధికరణం).

7. జనాభా మూడు లక్షలు లేదా అంతకుమించి ఉన్న పురపాలక సంస్థలలో వార్డ్ కమిటీల ఏర్పాటుకు అవకాశం ఇచ్చింది. అలాంటి వార్డు కమిటీల ఏర్పాటు విషయంలో శాసనాలను రూపొందించే అధికారాన్ని రాష్ట్ర శాసనసభకు అప్పగించింది (243 ఎస్ అధికరణం).

8. పట్టణ స్థానిక సంస్థలలో కొన్ని స్థానాలను షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు వారి జనాభా పరిమాణానికి అనుగుణంగా కేటాయించటం జరుగుతుందని పేర్కొంది. అంతే కాకుండా ఆ సంస్థలలో మూడోవంతు స్థానాలు మహిళలకు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. నగరపాలక సంస్థ, పురపాలక సంస్థ ఛైర్మన్ / ఛైర్-పర్సన్ పదవులలో కొన్నింటిని బలహీనవర్గాలకు కేటాయిస్తున్నట్లుగా ప్రకటించింది (243 టి అధికరణం).

9. పురపాలక సంస్థల కాలపరిమితిని సూచించింది. ప్రతి పురపాలక సంస్థ తొలి సమావేశం జరిగింది మొదలు అయిదేళ్ళపాటు కొనసాగవచ్చని ప్రకటించింది. అలాగే ప్రతి పురపాలక సంస్థ కాలపరిమితి ముగిసేలోగా లేదా కాలపరిమితి పూర్తయిన ఆరు నెలల వ్యవధిలోపు ఎన్నికలు నిర్వహించాలని స్పష్టం

చేసింది. అలాగే రాష్ట్రంలోని అన్ని పురపాలక సంస్థలకు ఒకే పర్యాయం ఎన్నికలు నిర్వహించవలసి ఉంటుందని పేర్కొంది.

10. పురపాలక సంస్థల సభ్యులు ఏ పరిస్థితులలో పోటీ చేయడానికి అనర్హులనే విషయాన్ని నిర్దిష్టంగా పేర్కొంది. విధానసభకు పోటీచేయడానికి అర్హత లేనివారు పురపాలక సంస్థలకు కూడా పోటీ చేయడానికి అనర్హులని ప్రకటించింది. పురపాలక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి కనీస వయస్సు 21 సంవత్సరాలుగా నిర్ణయించింది (243 వి అధికరణం).

11. పురపాలక సంస్థ అధికారాలు, విధుల గురించి రాష్ట్ర శాసనసభలు అవసరమైన చట్టాలను రూపొందిస్తాయని ప్రకటించింది. రాష్ట్ర శాసనసభలు పురపాలక సంస్థలకు సంబంధించిన ప్రజల ప్రగతికి అవసరమయ్యే

    a.) ప్రణాళికల రూపకల్పన,

    b.) సామాజిక న్యాయ సాధన,

    c.) రాజ్యాంగం పన్నెండో షెడ్యూల్ కు సంబంధించిన పథకాల అమలు,

    d.) వార్డ్ కమిటీల సమర్థవంతమైన పనితీరు వంటి అంశాలపై శాసనాలను రూపొందించవచ్చని పేర్కొంది.

    – (243 డబ్ల్యూ అధికరణం).

12. పురపాలక సంస్థలు తమ ఆదాయాల కోసం ప్రజలపై పన్నులు విధించడానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంచి సహాయక గ్రాంట్లను పొందడానికి వీలు కల్పించింది (243 ఎక్స్ అధికరణం).

13. పట్టణ స్థానిక సంస్థలకు సహాయక గ్రాంట్ల మంజూరు, పంపకం వంటి విషయాలకోసం రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సలహా ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి అయిదేళ్ళకొకసారి ఒక ఆర్థిక సంఘాన్ని నియమించవలసి ఉంటుంది. (243 వై అధికరణం).

14. పట్టణ స్థానిక సంస్థల పద్దుల తనిఖీ నిమిత్తమై రాష్ట్ర ప్రభుత్వం ఆడిటర్ల బృందాన్ని పంపించవచ్చు (243 జెడ్ అధికరణం).

15. పట్టణ స్థానిక సంస్థలకు ప్రతి అయిదేళ్ళకొకసారి ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల కమీషన్ ను ఏర్పరచింది. ఆ ఎన్నికల కమీషన్ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, పర్యవేక్షణ వంటి అధికారాలు కలిగి ఉంటుంది. ఎన్నికల కమీషన్ ఛైర్మన్, సభ్యులను రాష్ట్ర గవర్నర్ నియమిస్తాడని పేర్కొంది. అయితే అతడిని తొలగించే అధికారాన్ని భారత రాష్ట్రపతికి ఉంటుందని తెలిపింది.

16. ప్రతి జిల్లాలో ఒక జిల్లా ప్రణాళిక కమిటీని ఏర్పాటు చేయడానికి రాష్ట్ర శాసనసభ చట్టం రూపొందిస్తుంది. ఆ కమిటీ జిల్లా స్థాయిలో వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయపరుస్తుందని పేర్కొంది (243 జెడ్ డి అధికరణం).

17. మెట్రోపాలిటన్ ఏరియాలలో మెట్రోపాలిటన్ ప్రణాళిక కమిటీలు ఏర్పాటవుతాయని ఈ చట్టం ప్రకటించింది. మెట్రోపాలిటన్ ఏరియా పరిధిలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ఆ కమిటీ తగిన ప్రణాళికలను రూపొందిస్తుందని పేర్కొంది (243 జెడ్ ఇ అధికరణం).

## 12.4 పురపాలక సంఘ ఆవిర్భావం :

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నేడు పని చేస్తున్న పురపాలక సంఘాలు రెండు స్పష్టమైన పాలనా తీరుతెన్నులను కనపరుస్తూన్నాయి. కోస్తా, రాయలసీమ జిల్లాలలోని పురపాలక సంఘాలు బ్రిటీష్ ప్రభుత్వం ప్రత్యక్ష ఆధీనంలో ఉన్న మద్రాసు ప్రభుత్వ విధానం వల్ల ప్రభావితమయినాయి. తెలంగాణ ప్రాంతంలోని పురపాలక సంఘాలు పూర్వపు పాలకుడు నైజాం విధానాల ఫలితంగా ఏర్పాటు చేయబడ్డాయి. ఈ చారిత్రక వాస్తవాలు ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలలో పురపాలక సంఘాల నిర్మాణం, అధికారాలు, పాత్ర, వాటి పనితీరుపై ప్రభావం కలిగి ఉన్నాయి.

### 12.4.1 కోస్తా, రాయలసీమ ప్రాంతాలు :

ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో పురపాలక సంస్థల ఆవిర్భావంలో వివిధ ఘట్టాలను గుర్తించవచ్చును. మొదటి దశలో 1860 ప్రాంతాలలో బ్రిటీషు ప్రభుత్వం అమలు చేసిన ఆర్థిక వికేంద్రీకరణ ప్రక్రియ ఫలితంగా పురపాలక సంస్థలు ఏర్పాటైనాయి. ఆర్థిక భారం అధికం కావడం వల్ల బ్రిటీష్ ప్రభుత్వం స్థానిక భద్రత, పారిశుద్ధ్యానికి సంబందించిన ఖర్చులను స్థానిక సంస్థలకు బదలాయించాల్సిన అవసరం ఏర్పడింది. పన్నులు విధించే అధికారాన్ని, స్థానిక పారిశుద్ధ్యం, భద్రతను నిర్వహించే బాధ్యతను ఈ పురపాలక సంస్థకు అప్పగించారు.రెండవ దశలో స్థానిక సంస్థలలో ప్రజాస్వామీకరణ ప్రవేశపెట్టారు. మేయో (1870), లార్డ్ రిప్పన్ (1882) తీర్మానాల ఆధారంగా పురపాలక సంస్థలలో ప్రజాస్వామ్య పద్ధతులు ప్రవేశపెట్టారు. స్థానిక స్వపరిపాలనా సంస్థలను రాజకీయ, ప్రజా విద్యకు శిక్షణాశాలలుగా భావించడం జరిగింది. ఎన్నిక విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. పురపాలక సంస్థ అధ్యక్షుడు కౌన్సిల్ సభ్యులచే ఎన్నుకోబడి, వారికి బాధ్యత వహించే పద్ధతిని ప్రవేశపెట్టడం జరిగింది. మద్రాసు జిల్లా ఈ చట్టం ఓటు హక్కును మున్సిపాలిటీల చట్టం (1920) పురపాలక వ్యవస్థలో అనేక మార్పులను ప్రవేశపెట్టింది. పన్ను చెల్లించే వారందరికీ విస్తరింప చేయడం, చైర్మన్ పాత్రకు ప్రాధాన్యత పెంచడం వంటి చర్యలను చేపట్టింది. అయితే జాతీయ ఉద్యమం కారణంగా వివిధ పురపాలక సంఘాలు బ్రిటీషు పరిపాలన పట్ల నిరసన కేంద్రాలుగా మారాయి. అంతేకాకుండా, ఎన్నుకోబడిన పురపాలక సంఘ అధ్యక్షులు దైనందిన పరిపాలన పట్ల పూర్తికాలం శ్రద్ధ చూపడంలేదు. ఈ కారణాల దృష్ట్యా మునిసిపల్ చట్టం 1933 లో మార్పులు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ మార్పుల ఫలితంగా చైర్మన్ నగర ప్రభుత్వ రాజకీయ కార్యనిర్వాహణాధికారిగా ఎదగడంతో పాటుగా, కౌన్సిల్ విధానాలు రూపొందించడం, వాటిని అమలుపరచే అధికారాన్ని కమీషనర్ కు అప్పచెపుతూ విధానరూపకల్పన, అమలు మధ్య సంబంధాన్ని నెలకొల్పడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పురపాలక సంఘాలపై నియంత్రణాధికారాలను కలిగి ఉన్నది. ఈ పద్ధతి 1947లో స్వాతంత్ర్యం వచ్చేవరకు కొనసాగింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అనేక రాష్ట్రాలు తమ మునిసిపల్ చట్టాలను సవరించుకొని ఎన్నికైన కౌన్సిల్ కు ఎక్కువ అధికారాలను కట్టపెట్టారు.

### 12.4.2 తెలంగాణ ప్రాంతం :

హైదరాబాద్ రాష్ట్రంలో పురపాలక సంఘాల ఏర్పాటు ఆర్థిక కారణాలవల్ల జరిగింది. నిజాం ప్రభుత్వం ఆర్థిక

సమస్యలను అధిగమించుటకు పురపాలక సంఘాలను ఏర్పరచారు. పురపాలక సంస్థలను ఏర్పరచే ప్రారంభ దశలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య ఎటువంటి తేడాను చూపలేదు. జిల్లా, పట్టణ ఆదాయాలను కలిపి వేశారు. పురపాలక సేవలను నిర్వహించే బాధ్యతను కూడా జిల్లా, తాలుకా బోర్డులకు అప్పగించారు. జిల్లా, పట్టణ బడ్జెటులను వేరు చేయడానికి మొదటి చర్య 1921లో తీసుకున్నారు. జిల్లా మున్సిపాలిటీలు నిధుల కొరత వల్ల చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నాయి. ప్రభుత్వం 1937లో ఉన్నతాధికారులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేసి, పురపాలక సంఘం పరిపాలనా వ్యవస్థలో మార్పులను సూచించవలసినదిగా కోరింది. ఈ కమిటీ తన నివేదికలో ఇతర విషయాలతో పాటు మునిసిపల్ అధికార్ల విషయంపై కౌన్సిల్లో ప్రాతినిధ్య విషయంపై పురపాలక సంఘ నిధుల, ఆర్థిక వనరులు, వాటిపై ప్రభుత్వ అదుపు, ఆజమాయిషీల విషయంపై సూచనలను చేసింది. ఈ కమిటీ పట్టణాల వర్గీకరణకు జనాభాను ప్రాతిపాదికగా తీసుకున్నది. జనాభాకంటే సమూహాల ప్రాతిపాదికలపై పురపాలక సంఘాలలో ప్రాతినిథ్యం ఉండాలని కమిటీ సూచించింది. దీనితో పాటు కొంత మంది కౌన్సిల్ కు నామినేట్ చేయడం జరుగుతుంది. కౌన్సిల్ కాలపరిమితి మూడు సంవత్సరాలు. అధికారులు కౌన్సిల్ కు అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. పురపాలక సంఘాలకు అప్పగించవలసిన విధులను గూర్చి ఈ కమిటీ సమగ్రమైన జాబితాను రూపొందించింది. ఈ కమిటీ నివేదిక ఆధారంగా 1941 లో హైద్రాబాద్ మున్సిపల్, టౌన్ కమిటీ చట్టం చేసి మునిసిపాలిటీలకు, టౌన్ కమిటీలకు చట్టబద్ధతను కల్పించడం జరిగింది. ఈ చట్టం అధ్యక్షులకు పర్యవేక్షణ, నిర్దేశకత్వం, నియంత్రణ అధికారాలను కల్పించి వారి పాత్రను పటిష్ఠపరచింది. మున్సిపాలిటీలు విధించవలసిన పన్నులను చట్టం పేర్కొన్నది. భూములు, భవనాలపై పన్నులతోపాటు, ఈ చట్టం వృత్తిపన్ను, నీటిపన్ను వసూలును కూడా ఏర్పాటు చేసింది. పురపాలక సంఘాలపై ప్రభుత్వ నియంత్రణకు ఈ చట్టం గట్టి ఏర్పాటు చేసింది. హైద్రాబాద్ రాష్ట్రంలో పురపాలక సంఘాల పరిణామంలో మరొక ప్రధాన ఘట్టం 1941లో చేసిన హైద్రాబాద్ పారిశుద్ధ్యం అధికారాల చట్టం. ఈ చట్టం ఆరోగ్యం, పారిశుద్ధ్యం, టౌన్ ప్లానింగ్ విషయాలలో మున్సిపాలిటీల కార్యనిర్వాహక చర్యలకు చట్టబద్ధమైన ప్రాతిపాదికను కలుగచేసింది.

## 12.5 మునిసిపల్ అధికార సంస్థలు :

ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ చట్టం విధులను సక్రమంగా నిర్వహించుటకు నాలుగు అధికార సంస్థల ఏర్పాటుకు వీలు కల్పించింది. అవి : మునిసిపల్ కౌన్సిల్, మునిసిపల్ చైర్మన్, మునిసిపల్ కమీషనర్, వార్డు కమిటీలు. ఈ సంస్థల గురించి క్రింద చర్చిద్దాం.

### 12.5.1 మునిసిపల్ కౌన్సిల్ :

ప్రభుత్వంలోనైనా ఎన్నిక కాబడిన ప్రతినిధులతో కూడిన విధాన రూపకల్పనకు సంబంధించిన శాసన పరమైన విభాగం ముఖ్యమైనది. ఈ విభాగం విధాన రూపకల్పనలో ప్రముఖ పాత్రను పోషిస్తుంది. ప్రతి పురపాలక సంఘానికి ఎన్నుకోబడిన సభ్యులు, పదవీరీత్యా సభ్యులు, కో–ఆప్టెడ్ సభ్యులతో కూడిన కౌన్సిల్ ఉంటుంది. మునిసిపల్ కౌన్సిల్ గురించి చర్చించేటప్పుడు సభ్యులను ఎన్నిక చేసుకునే పద్ధతి, రిజర్వేషన్లను కల్పించడం వంటి విషయాలను గురించి తెలుసుకొనడం అవసరము.

#### 12.5.1.1 నిర్మాణం :

ఆంధ్రప్రదేశ్ నగర జనాభా ఆధారంగా మునిసిపల్ కౌన్సిల్ సభ్యుల సంఖ్య నిర్ధారించబడుతుంది. పదవీరీత్యా

సభ్యులు, కో–ఆప్టెడ్ సభ్యులు కాకుండా రాష్ట్రంలో మునిసిపల్ కౌన్సిల్ కనిష్ఠంగా 21 సభ్యులను, గరిష్ఠంగా 45 సభ్యులను కలిగి ఉంటుంది. అనగా ప్రతి మునిసిపల్ కౌన్సిల్లో ఎన్నిక కాబడిన సభ్యులు 21 మందికి తగ్గకుండా 45 మందికి ఎక్కువకాకుండా ఉంటారు. మున్సిఫల్ కౌన్సిల్ సభ్యుల వివరాలను క్రింద పట్టిక వివరిస్తుంది.

| **వరుస సంఖ్య** | **జనాభాస్థాయి** | **ఎన్నికకాబడే సభ్యులసంఖ్య** |
|---|---|---|
| 1. | 40,000 కు తక్కువ జనాభా | 21 |
| 2. | 40,000 నుండి 1,00,000 వరకు | 21+40,000 జనాభా దాటిన తరువాత ప్రతీ వెయ్యి జనాభాకు అదనంగా ఒక సభ్యుడు (20+1) |
| 3. | 1,00,00 నుండి 2,00,000 | 27 మంది, (1,00,000 జనాభా దాటిన తరువాత ప్రతి 15,000 జనాభాకు ఒక అదనపు సభ్యుడు) |
| 4. | 2,00,000 దాటి జనాభా ఉంటే | 33 మంది సభ్యులు, (2,00,000 జనాభా దాటిన ఉంటే తరువాత ప్రతి 20,000 జనాభాకు ఒక అదనపు సభ్యుడు. అయితే గరిష్ఠ సభ్యుల సంఖ్య 45కు దాటకూడదు.) |

### 12.5.1.2 ఎన్నికలు :

కౌన్సిల్ ఎన్నిక కొరకు పురపాలక సంఘాన్ని వార్డులుగా విభజిస్తారు. ప్రతివార్డులోని ప్రజలు ఒక సభ్యున్ని ఎన్నుకొంటారు.

### 12.5.1.3 పదవీరీత్యా సభ్యులు :

ఎన్నిక అయిన సభ్యులతో పాటు, పదవీరీత్యా సభ్యులు కూడా కౌన్సిల్లో ఉంటారు. పదవీరీత్యా సభ్యులు అంటే రాష్ట్ర శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, ఈ సభ్యులకు కౌన్సిల్లో ఓటు వేసే అధికారం కూడా ఉంటుంది.

a) పురపాలక సంఘం వార్డు లేదా వార్డులో కొంత భాగానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర శాసన సభ్యుడు,

b) పురపాలక సంఘం వార్డు లేదా వార్డులో కొంతభాగానికి ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంటు సభ్యునికి కూడా కౌన్సిల్లో సభ్యత్వం ఉంటుంది.

c) పురపాలక సంఘంలో తన పేరును ఓటర్ల జాబితాలో నమోదు చేసుకొని, రాజ్యసభ సభ్యత్వాన్ని పొందిన పార్లమెంటు సభ్యుడు.

### 12.5.1.4 కో–ఆప్టెడ్ సభ్యులు :

పురపాలక కౌన్సిల్లో ప్రజలచే ఎన్నిక కాబడిన, పదవీరీత్యా సభ్యత్వాన్ని పొందిన వారితో పాటుగా పురపాలన గురించి ప్రత్యేక పరిజ్ఞానం, నిపుణత అనుభవాన్ని కలిగిన కొద్ది మంది వ్యక్తులను కూడా కో–ఆప్ట్ చేసుకోవడం జరుగుతుంది. ఈ సభ్యులను నగర పంచాయితీ అయితే ఒక్కరిని, పురపాలక సంఘం మూడు లక్షల జనాభా కంటే తక్కువ జనాభా కలిగి ఉంటే ఇద్దరిని, మూడులక్షల జనాభా దాటి ఉంటే ముగ్గురు సభ్యులను నియమించుకోవడం జరుగుతుంది. ఈ సభ్యులతో పాటుగా మైనారిటీ వర్గానికి చెందిన ఒకరిని పురపాలక సంఘం కౌన్సిల్లో సభ్యుడుగా నియమిస్తారు.

### 12.5.1.5 రిజర్వేషన్లు :

రాజ్యాంగ 74 వ సవరణ చట్టం ప్రకారం షెడ్యూలు కులాలు, తెగలకు వారి జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించబడింది. వెనకబడిన వర్గాలకు కౌన్సిల్ మొత్తం సభ్యులలో 1/3 వంతు ప్రాతినిధ్యం కలిపించబడింది. రిజర్వేషన్ సభ్యులతోపాటు మొత్తం సభ్యులలో మూడింట ఒకవంతు సభ్యత్వాన్ని మహిళలకు రిజర్వేషన్ చేయడం జరిగింది.

### 12.5.1.6 పదవీకాలం :

పురపాలక సంఘం సభ్యులు, చైర్మన్ల పదవీకాలం ఐదు సంవత్సరాలు. సభ్యులు అనర్హుడు అని ప్రకటించే విషయంలో రాష్ట్ర శాసన సభ్యులకు వర్తించే నిబంధనలే పురపాలక సంఘం కౌన్సిల్ సభ్యులకు కూడా వర్తిస్తాయి. పరిమిత కుటుంబ వ్యవస్థను ప్రోత్సహించుటకు, ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది పిల్లను కలిగిన వ్యక్తులు కౌన్సిల్ సభ్యత్వానికి పోటీ చేయుటకు అనర్హులు.

స్థానిక సంస్థల రద్దు క్లిష్టతరం చేయడం జరిగింది. మునిసిపల్ కౌన్సిల్ ను ఎందుకు రద్దు చేయకూడదో వివరించే మునిసిపల్ చైర్మనికి కల్పించడం జరిగింది. కౌన్సిల్ ను రద్దు చేసిన తరువాత ఆరు నెలల లోపల నూతన కౌన్సిలు తప్పక ఏర్పాటు చేయాలి. ఈ విధంగా నూతనంగా ఏర్పడిన కౌన్సిల్ పాత కౌన్సిల్ మిగిలిన కాలానికి అవకాశాన్ని మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తుంది. అంతేకానీ ఐదు సంవత్సరాల కాలపరిమితి కలిగి ఉండదు.

మునిసిపల్ కౌన్సిల్ పట్టణ పాలన బాధ్యత కలిగి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టం 1965లో నిర్దేశించబడిన అధికారాలను, విధులను కౌన్సిల్ నిర్వహిస్తుంది. ఆ చట్టం లేదా ఇతర శాసనాల ద్వారా చైర్మన్ కు లేదా కమీషనర్ కు సంక్రమించిన అధికారాలను, విధులను కౌన్సిల్ నిర్వహించుటకు వీలులేదు. ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టం 1965, షెడ్యూలు ఒకటిలోని నిబంధనల ప్రకారం కౌన్సిల్ నిబంధనలను రూపొందిస్తుంది. ఆ నిబంధనలు చట్టంలోని ఇతర అంశాలకు లేదా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నిబంధనలకు విరుద్ధంగా ఉండకూడదు.

### 12.5.1.7 అధికారాలు :

పురపాలక సంఘానికి ఇవ్వబడిన విధులను నిర్వహించే బాధ్యతను కౌన్సిల్ కలిగి ఉంటుంది. పురపాలక పాలన కౌన్సిల్ చేతిలో ఉంటుంది. ఈ కౌన్సిల్ పురపాలక చట్టం 1965లో నిర్దేశించిన అధికారాలను, విధులను నిర్వహిస్తుంది. కమీషనర్ సమర్పించిన విధానాలను, ప్రాజక్టులను, ఇతర పథకాలను ఆమోదించే బాధ్యత కౌన్సిల్ కి ఉంది. పట్టణ సమాజ ప్రయోజనాలకు ధర్మకర్తగా ఉంటూ కౌన్సిల్ పురపాలక సంఘానికి చెందిన అధికారుల పనిని పర్యవేక్షించి, అదుపు చేస్తుంది. వార్షిక పాలనా నివేదికను చర్చించేటప్పుడు పౌరపాలనకు సంబంధించిన వివిధ విభాగాల పని సామర్థ్యాన్ని సమీక్షిస్తుంది. ఈ సమీక్షలో తీవ్రమైన లోపాలు బయటపడితే సంబంధిత వ్యక్తులపై కౌన్సిల్ చర్య తీసుకుంటుంది. కౌన్సిల్ ఇతర అధికారాలు, విధులు క్రింద వివరించడం జరిగింది.

a) పురపాలక సంఘానికి చెందిన ఏ రికార్డునైనా తెప్పించుకొనవచ్చును.

b) ప్రత్యేకమైన విషయాన్ని పరశీలించుటకు కాని లేదా సలహాకొరకు కాని కమిటీని లేదా వ్యక్తిని నియమించవచ్చును.

c) విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, నీటి సరఫరా, డ్రైనేజీ, షెడ్యూల్డు కులాలు, తెగల, వెనకబడిన వర్గాల, మహిళల, పిల్లల అభివృద్ధికి ఉద్దేశించబడిన కార్యక్రమాలను రూపొందించడం, సమీక్షించడం, పర్యవేక్షించుటకు కమీటీలను ఏర్పాటు చేస్తుంది. ఈ కమిటీలలో ముగ్గురికి తగ్గకుండా, ఎడుగురికి ఎక్కువకాకుండా కౌన్సిల్ నుండి ఎన్నికైన సభ్యులు ఉంటారు. ఈ కమిటీలలో మునిసిపల్ చైర్మన్, కమీషనర్ సభ్యులుగా ఉంటారు.

d) ప్రతి సంవత్సరం ఏప్రిల్ 1వ తేది తరువాత అంతకు ముందు సంవత్సరానికి సంబంధించిన వార్షిక పాలనానివేధికను కమీషనర్ జిల్లా కలెక్టర్ ద్వారా డైరెక్టర్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కు అతనిద్వారా ప్రభుత్వానికి సమర్పిస్తారు. ఈ నివేదికలో పురపాలక సంఘ పాలనా విషయాలను వివరిస్తారు.

e) రాబోవు సంవత్సరంలో వచ్చే ఆదాయం, వ్యయంతో కూడిన బడ్జెట్ను రూపొందించి, ఒక బడ్జెట్ కాపీని ప్రభుత్వానికి సమర్పించడం కూడా జరుగుతుంది.

### 12.5.2 కమిటీ పద్ధతి :

పురపాలక సంఘాల చట్టం కమిటీలను ఏర్పాటు చేసే వీలుకల్పిస్తుంది. మూడు లక్షల జనాభా దాటిన అన్ని పురపాలక సంఘాలలో వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలని 74వ రాజ్యాంగ సవరణ చట్టం పేర్కొంది. వార్డు కమిటీలతో పాటుగా చట్టబద్ధత కలిగిన మరో రెండు ఇతర కమిటీల ఏర్పాటుకు చట్టం వీలుకల్పించింది. ఈ కమిటీలు ఒకటి కాంట్రాక్టు కమిటీ, రెండు ప్యానల్ కమిటీ. కౌన్సిల్ ఏదైనా ప్రాముఖ్యత కలిగిన విషయాన్ని పరిక్షించుటకు కొన్ని నిబంధనలతో తాత్కాలిక కమిటీలను ఏర్పాటు చేసే అధికారాన్ని కలిగి ఉంటుంది. రాష్ట్రంలోని పురపాలక సంఘాలలో కమిటీ వ్యవస్థను క్రింది వివరిస్తుంది.

#### 12.5.2.1 కాంట్రాక్టు కమిటీ :

ప్రతి పురపాలక సంఘం పనులను నిర్వహించడం, వస్తువులను సరఫరా చేయడం వంటి పనులను ఇతర సంస్థలకు కాంట్రాక్టుకు ఇస్తుంది. పురపాలక సంఘాల చట్టం సెక్షన్ 43 ప్రకారం కంట్రాక్టుల విషయంలో నిర్ణయాలను తీసుకొనుటకు కమిటీ ఏర్పాటు చేయబడుతుంది. ఈ కాంట్రాక్టు కమిటీలో మునిసిపల్ చైర్మన్, కమీషనర్, కౌన్సిల్ చేత ఎంపిక కాబడిన ముగ్గురికి తగ్గకుండా, ఏడుగురికి మించని సభ్యులు ఉంటారు. ఈ కమిటీ సమావేశాలకు మునిసిపల్ చైర్–పర్సన్ అధ్యక్షత వహిస్తాడు. ఈ కమిటీ కాలపరిమితి ఏర్పాటు చేసిన రోజునుండి ఒక్క సంవత్సరం. నిర్దేశింపబడిన విలువ లేదా డబ్బు పరిధి మించకుండా కౌన్సిల్ తరపున కాంట్రాక్టులు ఇచ్చుటకు ఈ కమిటీ అధికారాలను కలిగి ఉంటుంది. ఈ కమిటీ పురపాలనలో చెప్పుకోదగిన ప్రాభల్యాన్ని కలిగి ఉంటుంది.

#### 12.5.2.2 ప్యానల్ కమిటీ :

ప్రతి పురపాలక సంఘం అనేక తరగతుల ఉద్యోగులను కలిగి ఉంటుంది. ఈ ఉద్యోగులలో కొందరిని రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది. ఇతరులను పురపాలక సంఘం అధ్యక్షుడు పేనల్ లేక నియమకాల కమిటీ సూచనల మేరకు నియమిస్తాడు.

పురపాలక సంఘాలలో నిర్దేశించిన మొత్తం కంటే ఎక్కువగా గరిష్ఠ జీతపు స్కేళ్లు కలిగిన పదవులన్నింటినీ ఈ కమిటీ తయారు చేసిన జాబితా నుండి నియమించాలని ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం 1965 పేర్కొంటుంది. ఈ కమిటీలో పురపాలక సంఘం అధ్యక్షుడు, కమీషనర్, ఇందుకొరకు కౌన్సిల్ ఎన్నుకొన్న ముగ్గురికి తక్కువ కాని, ఏడు మందికి మించని సభ్యులు ఉంటారు.

### 12.5.2.3 వార్డు కమిటీలు :

భారత రాజ్యాంగ 74వ సవరణ చట్టానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టంలో వార్డు కమిటీల ఏర్పాటుకు వీలుకలిగించడం జరిగింది. మూడు లక్షలు, అంతకంటే ఎక్కువ జనాభా కలిగిన పురపాలక సంఘాలు ఈ కమిటీలను తప్పక ఏర్పాటు చేయవలయును. అంతకన్నా తక్కువ జనాభా కలిగిన చిన్న పురపాలక సంఘాలు, ఆ కమిటీలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను మునిసిపల్ కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ విచక్షణకు ఇవ్వడం జరిగింది. పురపాలక సంఘాలలో ఐదు వార్డులకు తగ్గకుండా వార్డులుండే వార్డు కమిటీలను ఏర్పాటు చేస్తారు. వార్డు కమిటీలను ఏర్పాటు చేసేటప్పుడు భౌగోళిక పరిస్థితులు, సౌకర్యాలను పరిగణలోకి తీసుకుంటారు. ప్రతీ వార్డు కమిటీ వార్డులనుండి కౌన్సిల్ కు ఎన్నిక కాబడిన సభ్యులతో కూడి ఉంటుంది. వార్డుల కమిటీ ఎన్నిక కాబడిన సభ్యులనుండి ఒకరిని చైర్మన్ గా ఎన్నుకుంటారు. చైర్మన్ పదవీకాలం అతను ఎన్నికైన తేదీ నుండి ఒక సంవత్సరం. అతను తిరిగి ఎన్నిక కావడానికి అర్హుడు. పురపాలక సంఘం అధికారులు వార్డుల కమిటీ సమావేశాలకు హాజరు కావచ్చును కానీ వారికి ఓటు హక్కు ఉండదు. ప్రతి వార్డు కమిటీ విధులు, పాత్ర విషయంలో ఒక చిన్న కౌన్సిల్ గా పనిచేయవలసి ఉంటుంది. వార్డుల కమిటీలకు ప్రధానంగా నిత్యం నిర్వహింపవలసిన విధులను అప్పచెప్పడం జరుగుతుంది. ఆ విధులు :

* పారిశుద్ధ్యం
* నీటి సరఫరా, పారిశుద్ధ్యం
* వీధి దీపాలు,
* రోడ్లు,
* మార్కెట్లు,
* ఉద్యానవనాలు, ఆటస్థలాలు,
* మునిసిపల్ పాఠశాల భవనాలు.

### 12.5.3 పురపాలక సంఘం చైర్-పర్సన్ :

పురపాలక సంఘం, చైర్-పర్సన్ (అధ్యక్షులు)ను పట్టణ ప్రథమ పౌరునిగా పరిగణిస్తారు. ఇతనిని పట్టణంలో అర్హత కలిగిన ఓటర్లు అందరూ ప్రత్యక్షంగా ఎన్నుకొంటారు. మునిసిపల్ చైర్మన్ పదవికి రిజర్వేషన్లు వర్తిస్తాయి. షెడ్యూల్డు కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులవారికి కౌన్సిలర్స్ మాదిరిగానే రిజర్వేషన్ పద్ధతి ఉంటుంది. అయితే ఈ రిజర్వేషన్ విధానం రాష్ట్రస్థాయి ప్రాతిపాదికగా అమలు జరపబడుతుంది. రాష్ట్రస్థాయి జనాభా లెక్కల ప్రాతిపదికగా ఈ పదవి ఆయా వర్గాల వారికి కేటాయించడం జరుగుతుంది.

### 12.5.3.1 పదవీకాలం :

స్థానిక ప్రభుత్వ సంస్థలకు పార్టీల ఆధారంగా ఎన్నికలను నిర్వహిస్తారు. చైర్పర్సన్ పదవీకాలం ఐదు సంవత్సరాలు. కౌన్సిల్ జరిపే అన్ని సమావేశాలలో ఓటు చేసే అధికారాన్ని చైర్మన్ కలిగి ఉంటారు. చైర్పర్సన్ పదవి ఖాళీ అయినప్పుడు, నూతన చైర్పర్సన్ ఎన్నిక అయ్యేవరకు వైస్ చైర్మన్ విధులను నిర్వహిస్తాడు. నిర్దేశించబడిన గౌరవ వేతనం రవాణా ఖర్చులు తీసుకొనుటకు చైర్పర్సన్ అర్హతకలిగి ఉంటాడు. ప్రభుత్వం చట్టంలో పేర్కొన్న విధంగా వీరిని తొలగించడం లేదా సస్పెండ్ చేయవచ్చును. అయితే ఈ చర్య తీసుకొనే ముందు, వివరణ ఇచ్చుటకు వారికి అవకాశం ఇవ్వవలయును. చైర్మన్ పదవి ఏదైనా కారణాల వలన మధ్యలో ఖాళీ ఏర్పడితే, ఎన్నిక ద్వారా ఆపదవిని భర్తీ చేయవలయును. అయితే ఆ విధంగా ఎన్నిక అయిన నూతన చైర్మన్, మిగిలిన కాలానికి మాత్రమే ఆ పదవిని నిర్వహిస్తాడు.

### 12.5.3.2 అధికారాలు, విధులు :

పురపాలక పాలనలో చైర్పర్సన్ అధిక శక్తి వంతమైన ప్రభావాన్ని కలిగి ఉంటాడు. మునిసిపల్ చట్టం కల్పించిన చట్టబద్ద అధికారాలే కాకుండా, మునిసిపల్ కౌన్సిల్ అధిపతిగా, పట్టణంలో ఒక ముఖ్య రాజకీయవేత్తగా పురపాలక పాలనను ప్రభావపరుస్తారు. ఇతను / ఈమె భిన్నమైన విధులను, చట్టం నిర్దేశించిన బాధ్యతలను నిర్వహిస్తారు. ఇతను/ఈమె నిర్వహించే విధుల పరిధి విశాలమైనది. కౌన్సిల్ సమావేశాలను నిర్వహించడం, ఉద్యోగాలను భర్తీచేయడం, అత్యవసర సమయంలో కొన్ని పనులను అమలు పరచడం, పురపాలక సంఘం నిర్వహించే పనులను, పురపాలక సిబ్బందిని పర్యవేక్షణ చేయడం వంటి వివిధ రకాల విధులను చైర్పర్సన్ నిర్వహిస్తారు.

### 12.5.3.3 శాసనాత్మక అధికారాలు :

పురపాలక సంఘంలో రాజకీయ కార్యనిర్వాహక అధిపతి హోదాలో అధ్యక్షుడు కౌన్సిల్ లో కార్యకలాపాలను నిర్వహించడంలో కొన్ని ముఖ్యమైన అధికారాలను కలిగి ఉంటాడు. కౌన్సిల్ సమావేశాలను ఏర్పాటు చేసి వాటికి ఇతను అధ్యక్షత వహిస్తాడు. ఉపాధ్యక్షుని ఎన్నికకు ఏర్పాట్లు చేస్తాడు.

### 12.5.3.4 పాలన అధికారాలు :

పురపాలక సంఘం పాలన అధ్యక్షుని పేరుమీద జరుగుతుంది. కౌన్సిల్ కు ప్రభుత్వానికి మధ్య లేక కౌన్సిల్ కు శాఖాధిపతులకు మధ్య జరిగే అధికార ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ అధ్యక్షుని పేరుతో జరగాలని ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం 1965 పేర్కొంటుంది. మునిసిపల్ పరిపాలన పై సాధారణ అజామాయిషీతో పాటు అధ్యక్షునికి పురపాలక సంస్థాపనపై కొన్ని అధికారాలు ఉన్నాయి. కమీషనర్ అతని ఆధ్వర్యంలో పనిచేస్తాడు. అధ్యక్షుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా కమీషనర్ కు చెందిన వార్షిక వ్యక్తిగత రహస్య నివేదికను మునిసిపల్ పాలన శాఖ తయారు చేస్తుంది. ప్యానల్ కమిటీ అధ్యక్షుని హోదాలో పురపాలక సంఘం నియమించిన అధికారులను సస్పెండు చేయడానికి, శిక్షార్హులను చేయడానికి లేక తొలగించడానికి అధ్యక్షునికి అధికారం కలదు.

### 12.5.3.5 అత్యవసర విధులు :

అత్యవసర పరిస్థితులలో కౌన్సిల్ అనుమతి అవసరమైన పనినైనా నిర్వహించవలసిన లేక తరువాత కౌన్సిల్

ఆమోదం పొందే పద్ధతిలో ఏ ఖర్చునైనా పెట్టవలసిందని ఉత్తర్వులిచ్చే అధికారం అధ్యక్షునికి ఉన్నది.

చైర్మన్ నిర్వహించే విధులలో ప్రధానమైనవి ఈ క్రింద పేర్కొనబడినవి :

1. వైస్-చైర్మన్ ఎన్నికకు ఏర్పాట్లు చేస్తారు.
2. కౌన్సిల్ సమావేశాలను నిర్వహిస్తారు.
3. కౌన్సిల్ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు.
4. ఏ తీర్మానం అయినా చట్టంలోని అంశాలకు విరుద్ధంగా ఉన్నా, లేదా కౌన్సిల్ అధికారులను అతిక్రమించినట్లు భావించినా ఆ తీర్మానాన్ని పునః సమీక్షించుటకు పంపవచ్చును.
5. ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం 1965 చైర్మన్కు ప్రత్యేకంగా నిర్దేశించిన, అప్పచెప్పిన అన్ని అధికారాలను, విధులను నిర్వహిస్తారు.
6. సాధారణంగా కౌన్సిల్ అంగీకారం పొంది అమలు పరచవలసిన ఏ పనిని లేదా చర్యను అత్యవసర సమయంలో కౌన్సిల్ అంగీకారం లేకుండానే నిర్ధేశించే అధికారం ఉంది. చైర్మన్ దృష్టిలో ప్రజల భద్రతకు అవసరానికి ఉద్ధేశించబడినవిగా ఆ చర్యలు, పనులు ఉండాలి. పనులకు, చర్యలకు అయ్యే ఖర్చును మునిసిపల్ నిధులనుండి చెల్లిస్తారు. ఈ చర్యలను, పనులను, వాటిని అమలు పరచవలసిన కారణాలను వివరిస్తూ ఒక నివేదికను రూపొందించి తరువాత జరిగే కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ సమర్పిస్తారు.
7. కౌన్సిలు ప్రభుత్వానికి మరియు ఇతర శాఖాధిపతులకు మధ్య జరిగే అన్ని అధికారిక ఉత్తర ప్రత్యుత్తరాలు చైర్మన్ పేరు మీదుగా జరుగుతుంది.
8. కౌన్సిల్ అధ్యక్షుని అధికారాన్ని అగౌరవపరచినా లేదా నియమాలను దూషించినా, మున్సిపల్ చట్టం బైలాసు, నిబంధనలను తరుచుగా అతిక్రమించిన, కౌన్సిల్ కార్యక్రమాలకు ఉద్దేశపూర్వకంగా ఆటంకాలు కలిగించిన కౌన్సిలర్ను మూడు సమావేశాలకు మించకుండా సస్పెండ్ చేసే అధికారాన్ని కలిగి ఉంటాడు.
9. మున్సిపల్ ఉద్యోగులను సస్పెండ్ చేయడానికి తొలగించడానికి అధికారాన్ని కలిగి ఉంటాడు.
10. మునిసిపల్ చట్టంలోని సెక్షన్ 74 ప్రకారం ప్యానల్ కమిటీ ఆమోదించిన జాబితానుండి మునిసిపల్ ఉద్యోగులను నియామకం చేసే అధికారం కలిగి ఉన్నాడు.
11. పన్నులను వసూలు చేసే పురపాలక సంఘం సిబ్బందిని బదిలీ చేయుటకు మునిసిపల్ కమీషనర్ చైర్మన్తో సంప్రదించి ఆజ్ఞలను జారీచేస్తాడు.

### 12.5.3.6 ఆర్థిక అధికారాలు :

చైర్మన్ నిర్దేశింపబడిన స్కేలు ప్రకారం పురపాలక పాలనకు అగు అత్యవసర ఖర్చులను చేస్తాడు. అయితే ఈ

ఖర్చుల వివరాలను, కారణాలను తరువాత జరిగే కౌన్సిల్ సమావేశంలో నివేదిక రూపంలో వివరిస్తాడు. కౌన్సిల్ ఆమోదించని ఏ పద్దుకింద ఖర్చుచేయడానికి, లేదా కౌన్సిల్ నిషేదింపబడిన వ్యయాన్ని చేయుటకు చైర్మన్ కు అధికారంలేదు.

పురపాలక స్థాయిలో చైర్మన్ అధికారాలు, హోదా, స్థాయి, పాత్ర చాలా కీలకమైనది. మారుతున్న పరిస్థితుల దృష్ట్యా చూసినట్టయితే పట్టణ ప్రభుత్వంలో పురపాలక సంఘం చైర్మన్ అధిక శక్తివంతమైన పాత్రను, ప్రభావాన్ని పోషిస్తున్నట్లు తెలుస్తున్నది. ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టం 1965, తరువాత చేసిన సవరణలు చైర్మన్ పదవిని పటిష్టపరచాయి. కార్యనిర్వాహక కమిటీని రద్దుపరచడం, మునిసిపల్ కమీషనర్ చైర్మన్ పర్యవేక్షణ క్రింద విధులను నిర్వహించడం వంటి మార్పులు చైర్మన్ పదవి హోదాను, స్థాయిని పెంచాయి. చైర్మన్ ప్రత్యక్షంగా ఎన్నుకోబడడం వలన ఆపదవి మరింత పటిష్ఠతను సంతరించుకొని, ప్రజల మద్దతును కలిగి కౌన్సిల్ అతని అధికారాన్ని ప్రశ్నించడానికి వీలులేనట్లుగా రూపొందింది.

### 12.5.4 కమీషనర్ :

పురపాలక సంఘంలో పనిచేస్తూ చైర్మన్కు, కౌన్సిల్కు సహాయపడుటకు రాష్ట్ర ప్రభుత్వం నియమించబడిన అధికారి మునిసిపల్ కమీషనరు, ఇతను రాష్ట్రప్రభుత్వ సర్వీసు అనగా ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కమీషనర్ల సర్వీసు, ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కమీషనర్ల సబార్డినేట్ సర్వీసుకు చెందిన వాడు. పురపాలక సంఘం ప్రభుత్వ కార్యనిర్వాహక అధిపతిగా తన విధులను, బాధ్యతలను నిర్వహించుటకు చాలినంత అధికారాలను కమీషనర్కు ఇవ్వడం జరిగింది.

పురపాలక సంఘం కార్య నిర్వాహణ అధిపతిగా కమీషనర్ అతిముఖ్యమైన పాత్రను పోషిస్తారు. కమీషనర్కు యిచ్చిన అధికారాలను జాగ్రత్తగా పరిశీలిస్తే అతని బాధ్యతలు అనేక రకాలుగా వున్నాయని తెలుస్తుంది. కౌన్సిల్ ఆమోదించిన తీర్మానాలను అతడు అమలు చేస్తాడు. కార్యనిర్వాహక శాఖ అధిపతిగా పురపాలక సంఘం అధికారులపై అజమాయిషీ చేస్తూ, వారిపై అదుపు కలిగి ఉంటాడు. ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ఇంజనీర్లు, ఆరోగ్య అధికారి, టౌన్ ప్లానింగ్ అధికారి వంటి మునిసిపల్ అధికార్లు అతని ఆధీనంలో లేకుండా, పురపాలక సంఘం అధ్యక్షునితో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉండేవారు. దీని ఫలితంగా అదుపు పరిమితంగా ఉండేది. కానీ 1971లో చేసిన సవరణల ప్రకారం ఈ అధికార్లను కమీషనర్ పర్యవేక్షణలోకి తెచ్చారు. పురపాలక సంఘానికి చెందిన బడ్జెట్ను తయారు చేయడం, ఆర్ధిక వనరులను సమకూర్చడం, జమా ఖర్చులను నిర్వహించడం వంటి బాధ్యతలు కమీషనర్కు ఉన్నాయి. అందువల్ల పురపాలక సంఘస్థాయిలో ఆర్థిక వనరులను సమర్థవంతంగా నిర్వహించడానికి అతడు జవాబుదారీగా ఉంటాడు. ఇతడు పురపాలక సంఘ కార్యాలయం, పత్రాలకు బాధ్యత వహిస్తాడు, పురపాలక సంఘ కార్యకలాపాలను నిర్వహించడంలో అధ్యక్షునికి సహాయ, సహకారాలను అందజేస్తాడు.

కమీషనర్ అధికారాలు, విధులు క్రింద వివరించడం జరిగింది.

* పన్నులు, ఇతర విత్త వనరులను వసూలు చేయడం.
* రాష్ట్ర ఎన్నికల సంఘం పర్యవేక్షణలో మునిసిపల్ ఎన్నికలకు ఓటర్ల నమోదు,
* పురపాలక సంఘాన్ని వార్డులుగా విభజించుటకు ప్రతిపాదనలను రూపొందించడం.

* రాష్ట్ర ఎన్నికల పర్యవేక్షణలో చైర్మన్, సభ్యుల ఎన్నికను నిర్వహించడం.
* వైస్-చైర్మన్, కాంట్రాక్టు, ప్యానల్ కమిటీల సభ్యుల ఎంపికలో చైర్మనుకు సహాయపడడం.
* కౌన్సిల్, కమిటీల సమావేశాలకు హాజరు కావడం.
* అన్ని అభివృద్ధి పథకాలను అమలు పరచడం.
* పట్టణ పేదరిక నిర్మూలన పథకాలను అమలుపరచడం.
* డిమాండు రిజిస్టర్ జారీ చేయడం.
* పారిశుద్ధ్యం, నీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు మొదలైన పౌరసౌకర్యాలను నిర్వహించడం.
* మార్కెట్లు, జంతువధశాలలు, పార్కులు, ఆటస్థలాలను నిర్వహించడం.
* స్మశానవాటికలను నిర్వహించడం.
* కౌన్సిల్, కమిటీలు ఆమోదించిన తీర్మానాలను అమలు పరచుటకు చర్యలు చేపట్టడం.
* సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలను చేపట్టడం.
* పురపాలక కార్యలయాన్ని, రికార్డులను భద్రపరచడం.
* వార్షిక పాలనా నివేదికను తయారు చేయడం.
* అనధికార నిర్మాణాలను, ప్రకటన బోర్డులను, కబ్జాలను తొలగించడం, భవన నిర్మాణాలకు ఆమోదం జారీచేయడం,
* భవన నిర్మాణ లే అవుట్లను ఆమోదించడం.
* జనన, మరణాలను నమోదు చేసుకోవడం, జనన మరణ సర్టిఫికెట్లను జారీచేయడం.
* ఆస్థిపన్ను అంచనా వేయడం.
* బడ్జెట్ తయారు చేయడం.
* పన్నులు, ఫీజులు, అద్దెవిలువల నిర్ధారణకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేయడం.
* పన్నులను వసూలు చేయుటకు చర్యలు చేపట్టడం.
* అన్ని వినోద ప్రదేశాలను తనిఖీచేయడం.
* కల్తీ ఆహార నిరోధక చట్టానికి సంబంధించిన పనులను చూడటం.
* పన్నులు చెల్లించని, చట్టాన్ని అతిక్రమించిన వారిని విచారించి వారిపై చర్యలు చేపట్టడం.

మునిసిపల్ కమీషనరు విధినిర్వహణలో మునిసిపల్ ఇంజనీరు, మునిసిపల్ ఆరోగ్య అధికారి, టౌన్ ప్లానింగ్ అధికారి, రెవెన్యూ ఆఫీసరు, మేనేజరు, ఇతర సిబ్బంది సహాయపడుతారు.

## 12.6 రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ :

స్థానిక సంస్థల స్వయం ప్రతిపత్తిని, అవసరమైనంతమేరకు రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ, అదుపుతో సమన్వయపరచడం ఒక ముఖ్య విషయము. స్థానిక ప్రభుత్వాలు అందచేసే సేవలలో కనీసస్థాయి ప్రమాణాలను పాటించడం అవసరం. ఆ విధంగా జరిగేటట్లు పై స్థాయి ప్రభుత్వం చూడాలి. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు, రుణాల రూపంలో చెప్పుకోదగినంత ఆర్థిక సహాయాన్ని స్థానిక సంస్థలకు అందచేయాలి. ఈ నిధులను ఏ ప్రయోజనాల కొరకు ఉద్దేశించారో అందుకొరకే ఖర్చు అయ్యేటట్లు చూడవలసిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నది. అధికార దుర్వినియోగానికి పాల్పడే అవకాశం ఉంది. ఈ విషయాలన్నింటి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలపై నియంత్రణను కలిగి ఉండడం అవసరమౌతుంది. ఆంధ్రప్రదేశ్లోని పురపాలక సంఘాలపై రాష్ట్ర ప్రభుత్వం నాలుగు రకాలైన నియంత్రణ పద్ధతులను కలిగి ఉన్నది. అవి :

* పురపాలక సంఘాల పాలనకు నియమ నిబంధనలు రూపొందించే అధికారం.
* పాలనా మరియు ఆడిట్ నియంత్రణ
* స్థానిక కౌన్సిల్ కార్యకలాపాలపై నియంత్రణ
* పురపాలక కౌన్సిల్ను రద్దుచేసే అధికారం

## 12.7 నూతన పోకడలు :

పట్టణ స్థానిక సంస్థలకు 74వ రాజ్యాంగ సవరణ రాజ్యాంగ హోదాను కల్పించింది. ఈ చట్టం అణగారిన వర్గాలకు, మహిళలకు పురపాలక సంఘ వ్యవస్థలో ప్రాతినిధ్యాన్ని కల్పించడం జరిగింది. ఈ చట్టం పురపాలక సంఘాల విధుల పరిధిని పెంచడంతోపాటుగా, వాటి ఆర్థిక వనరులను మెరుగు పరచడం ద్వారా వాటి సామర్థ్యాన్ని మెరుగుపరుచుటకు ఉద్దేశించింది. రాజ్యాంగ 74వ సవరణ చట్టం రూపొందించిన తరువాత పట్టణ స్థానిక సంస్థలను పటిష్టపరచుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివిధ రకాల సంస్కరణలను ప్రారంభించింది. ఈ సంస్కరణలలో పన్నుల సంస్కరణలు, ఆదాయ మార్గాలను మెరుగుపరచడం, ఎలక్ట్రానిక్ పాలనను ప్రవేశ పెట్టడం మొదలైనవి ముఖ్యమైన చర్యలు. భవిష్యత్ అవసరాలను ఎదుర్కొనుటకు ఈ చర్యలను పటిష్ఠపరచి, విస్తరించవలసిన అవసరం ఉన్నది. వికేంద్రీకరణ, ప్రజల స్థానిక సంస్థలను పటిష్ఠపరచుటకు చాలా ముఖ్యం. పురపాలక భాగస్వామ్యం, పారదర్శకత్వం, జవాబుదారీతనం స్వభావాన్ని కలిగిన కొన్ని సేవలను, మానవ, ఆర్థిక వనరుల పరిమితుల దృష్ట్యా ప్రైవేటీకరణ చేయవచ్చును.

రాష్ట్రంలో ముప్పై రెండు మొదటి తరగతి పట్టణాలు పేదల కొరకు ఆంధ్రప్రదేశ్ పట్టణ సేవల పథకాన్ని అమలుపరుస్తున్నాయి. ఈ పథకాన్ని బ్రిటీషు ప్రభుత్వం అంతర్జాతీయ అభివృద్ధి శాఖ పట్టణ ప్రాంతాలలో పేదరికాన్ని తగ్గించుటకు 750 కోట్ల రూపాయల నిధులను కేటాయించడం జరిగింది. ఈ పథకం ముఖ్య లక్ష్యాలు పురపాలక సామర్థ్యాన్ని మెరుగు పరచడం, పేదలు నివసించే ప్రాంతాలలో ప్రాధమిక మౌలిక సదుపాయాల కల్పన మరియు పురపాలక నిర్ణయీకరణలో పౌరసమాజ భాగస్వామ్యాన్ని పటిష్టపరచడం. ప్రతీ పురపాలక సంఘం చురకైన భాగస్వామ్యంతో పేదరికాన్ని తగ్గించుటకు పురపాలక కార్యచరణ ప్రణాళికను తయారు చేయాలి. ప్రణాళికీకరణ,

అకౌంటింగ్ వంటి విత్త విషయాలు, ఆస్తుల నిర్వహణ, సంస్థాగత అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన మొదలగు రంగాలలో వివిధ రకాల సంస్కరణలను చేపట్టడం జరుగుతున్నది. ఈ సంస్కరణల ఆధారంగా వాటి అనుభవాన్ని పరిశీలించి, సంస్కరణలను రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘాలకు విస్తరింప చేయవచ్చును.

ఆంధ్రప్రదేశ్ పట్టణ జానాభాలో పెరుగుదలను కలిగిఉన్నది. 2020 నాటికి రాష్ట్ర జనాభాలో సగం జనాభా పట్టణ ప్రాంతాలలో నివశిస్తారని అంచనాలు తెలియచేస్తున్నాయి. ఈ పరిస్థితి కారణంగా పురపాలక సంఘాల సామర్థ్యాన్ని రాబోవు దశాబ్దాలలో ఎదురయ్యే అవసరాలను, సవాళ్ళను సమర్ధవంతంగా ఎదుర్కొనుటకు మెరుగు పరచడం సత్వరం చర్యలు చేపట్టవలసిన అవసరం ఉన్నది.

## 12.8 నగరపాలక సంస్థల విధులు :

కార్పొరేషన్ నిర్వహించే విధులను రెండు తరగతులుగా విభజించవచ్చు. అవి :

1. ప్రాథమిక విధులు,

2. విచక్షణ విధులు.

కార్పొరేషన్ తప్పనిసరిగా నిర్వహించవలసిన విధులు ప్రాథమిక విధులని, కార్పొరేషన్ ఇష్టానుసారంగా ఎంపిక చేసుకొని వనరుల లభ్యతను బట్టి నిర్వహించే విధులు విచక్షణ విధులని అంటారు.

చట్టం 26 ప్రాథమిక విధుల జాబితాను ప్రకటించింది. నగర సరిహద్దులను నిర్ణయించడం లేదా మార్చడం, వీధులను శుభ్రపరచటం, వీధులకు పేర్లు పెట్టడం, మురికి కాలువలను శుభ్రపరచడం, నిర్మించడం, మరుగుదొడ్ల నిర్మాణం, పరిశుభ్రంగా ఉంచడం, వాణిజ్య కార్యక్రమాలను నియంత్రించడం, జనన, మరణ లెక్కలను నమోదు చేయడం, వీధులలో అతిక్రమణలను తొలగించడం, అంటువ్యాధులు సోకకుండా చర్యలు చేపట్టడం, ఆహ్లాదానికి ఉద్యానవనాలను, ఆట స్థలాలను ఏర్పాటు చేయడం మొదలైన విధులు ఈ జాబితాలో ఉన్నాయి.

ఈ చట్టం 40 విచక్షణాత్మక విధుల జాబితాను కూడా ప్రకటించింది. మానసిక, శారీరక వికలాంగులకు, రోగులకు సంస్థలను ఏర్పాటు చేసి నిర్వహించడం, ప్రసూతి గృహాల నిర్వహణ, స్విమ్మింగ్ పూల్స్, స్నానపు గదులను నిర్వహించడం, రహదారుల ప్రక్కన చెట్లను నాటడం, విశ్రాంతి గృహాలను నియంత్రించడం, విద్యాసంస్థలకు గ్రాంట్లు ఇవ్వడం, లైబ్రరీలకు, ఆర్ట్ గ్యాలరీలకు సహాయాన్ని అందించడం, అనాధలకు ఆశ్రయం కల్పించడం, పార్కింగ్ స్థలాలు కల్పించడం, ప్రజా భద్రతారోగ్యాన్ని అభివృద్ధి పరచుటకు చర్యలు చేపట్టడం మొదలైన అంశాలు ఈ జాబితాలో ఉన్నాయి. కార్పొరేషన్ పౌర సేవలు, మౌలిక సదుపాయాలను కల్పించుటకు ఈ క్రింది విధులను చేపడుతున్నది.

* పరిసరాల పరిరక్షణ, వ్యర్థ పదార్థాల తొలగింపు
* మలేరియా నియంత్రణ,
* జంతు వధశాలలు, స్మశానవాటికలు నిర్వహించడం
* జనన, మరణాలను నమోదు, ఇతర ముఖ్యమైన గణాంకాలు రూపొందించడం
* కలుషిత ఆహారాన్ని నిరోధించడం,

* ఆరోగ్య భద్రతకు చర్యలు చేపట్టి అంటువ్యాధులను నిరోధించడం,
* చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలకు అవసరమైన సేవలను అందించడం,
* రోడ్లు, కల్వర్ట్స్, నాలాలు, ఫ్లయ్ ఓవర్స్ వంటి వంతెనలను నిర్మించడం,
* జన రద్దీని తొలగించుటకు, రవాణా సౌకర్యాలు ప్రజలకు కల్పించుటకు చర్యలు చేపట్టడం,
* వరద కాలువలు, డ్రైనేజీలను నియంత్రించడం,
* పార్కులను, ఆటస్థలాలను ఏర్పాటు చేయడం, చెట్లను నాటడం, వాననీరు సంరక్షణ,
* పట్టణ ప్రణాళికీకరణ–జోన్ల ఏర్పాటు, కట్టడాలను నియంత్రించడం,
* మురికివాడలను అభివృద్ధి పరచడం, సమాజాభివృద్ధికి చర్యలు చేపట్టడం,

దేశంలోని పట్టణ స్థానిక సంస్థలకు 74వ రాజ్యాంగ సవరణ చట్టంలోని 12వ షెడ్యూల్ కింద 18 విధులను కేటాయించింది. ఈ విధులను ఒకసారి పరిశీలిస్తే.

నీటి సరఫరా, అగ్నిమాపక సేవలను తప్పించి అన్ని విధులకు నగరపాలక సంస్థ బాధ్యత వహిస్తుంటుందని తెలుస్తుంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై, సీవరేజ్ బోర్డు నీటి సరఫరాను, డైరెక్టరేట్ ఆఫ్ ఫైర్ సర్వీసులు అగ్నిమాపక సేవలను హైదరాబాద్ నగరానికి అందిస్తాయి. నగరపాలక సంస్థ మరియు ఇతర సంస్థలు ఉమ్మడిగా కొన్ని విధులు నిర్వహిస్తాయి. ఉదాహరణకు పట్టణ అడవుల పెంపకాన్ని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ నగర అభివృద్ధి సంస్థ సంయుక్తంగా చేపడుతున్నాయి.

## 12.9 అధికారిక సంస్థలు :

మున్సిపల్ అధికారిక సంస్థలు, ఎన్నికల పద్ధతి, కార్పొరేషన్ విధులు, కమిటీ పద్ధతి, అధికారులు, ఆర్థిక వనరులు, పన్నుల విధానం, నియంత్రణ యంత్రాంగం మొదలైన వాటి గురించి హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చట్టం 1955 వివరిస్తుంది. నగరపాలనను నిర్వహించుటకు చట్టం క్రింది అధికారిక సంస్థల జాబితాను పేర్కొన్నది.

* మేయర్, ఎంపికైన, పదవిరీత్యా సభ్యులతో కూడిన కార్పొరేషన్
* వార్డు కమిటీల చైర్మన్లతో కూడిన స్థాయీ సంఘం
* మునిసిపల్ కమీషనర్
* వార్డు కమిటీలు.

నగర ప్రభుత్వ విధాన రూపకల్పన, అమలు విషయంలో ఈ సంస్థలు ముఖ్యపాత్రను పోషిస్తాయి. కార్పొరేషన్ స్థాయీ సంఘం విధాన రూపకల్పనపై దృష్టిని కేంద్రీకరిస్తే, కమీషనర్ కార్పొరేషన్ తీసుకున్న నిర్ణయాలను అమలుపరుస్తారు. అయితే ఆచరణలో ఈ విధులలో అతివ్యాప్తికి అవకాశం ఉన్నది. హైదరాబాద్ నగర పాలనలో వివిధ అధికారిక సంస్థల విధులను, అధికారాలను అధ్యయనం చేయడం, నగరపాలనలో వాటి పాత్రను అర్థం చేసుకొనుటకు ఉపయోగపడుతుంది. అందువలన ఈ సంస్థల వ్యవస్థీకరణను, పనిచేసే పద్ధతిని చర్చిద్దాం.

### 12.9.1 మేయరు :

నగర ప్రథమ పౌరుడు మేయరు. ఇతను హోదాను, గౌరవాన్ని కలిగి ఉంటాడు. నగర పాలనలో మేయరు పదవి లాంఛనప్రాయమైన ప్రాముఖ్యతను మాత్రమే కలిగి ఉంటుంది. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం ప్రకారం నగర ఓటర్లు అందరూ ఐదు సంవత్సరాల కొరకు ప్రత్యేకంగా మేయరును ఎన్నుకొంటారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన వర్గాలు, మహిళా అభ్యర్థులకు మేయరు పదవిని చేపట్టే అవకాశాన్ని చట్టం కల్పిస్తుంది. రాష్ట్రంలోని మొత్తం ఏడు కార్పొరేషన్లలో గల జనాభా ప్రాతిపదికన రాష్ట్ర స్థాయిలో ఈ రిజర్వేషన్లను నిర్ధారించడం జరుగుతున్నది. మేయరు పదవిని తొలగించే పద్ధతి గురించి చట్టంలో వివరించలేదు. అయితే కార్పొరేషన్కు లిఖిత పూర్వకంగా నోటీసు ఇచ్చి మేయరు తన పదవికి రాజీనామాను చేయవచ్చు. కౌన్సిల్ సమావేశాలకు మేయరు అధ్యక్షత వహిస్తాడు. నగరాన్ని సందర్శించే ప్రముఖులకు, విదేశీ ప్రముఖులకు ఏర్పాటు చేసే పౌర సన్మాన కార్యక్రమాలకు మేయరు అధ్యక్షత వహించడం సంప్రదాయకంగా ఉన్నది. మేయరు పౌరులను కలుసుకొని వారి నుండి విజ్ఞాపన పత్రాలను స్వీకరించడం, నగరంలో చేపడుతున్న నిర్మాణ పనులను పర్యవేక్షించడం చేస్తాడు. ప్రతి నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయరు పదవిని కలిగి ఉంది. నగర కౌన్సిలర్స్ వారి నుండి ఒకరిని డిప్యూటీ మేయరుగా ఎన్నుకుంటారు. మేయరు లేని సమయంలో మేయరు బాధ్యతలను డిప్యూటీ మేయరు నిర్వహిస్తాడు. నగరపాలనలో మేయరు పాత్ర పరిమితమైనదిగా చెప్పాలి.

### 12.9.2 కార్పొరేషన్ కౌన్సిల్ :

ప్రజా ప్రాతినిధ్యం కలిగిన స్థానిక ప్రభుత్వంలో ఎన్నికైన సభ్యులతో కూడిన కౌన్సిల్కు అధిక ప్రాధాన్యత ఉన్నది. సమర్థవంతమైన, పటిష్టమైన నగరపాలనను అందించడం కొరకు విధాన నిర్ణయం చేసే సంస్థగా కౌన్సిల్ ముఖ్య బాధ్యత కలిగి ఉన్నది. పౌరుల సంతోషం, ఆరోగ్యంపై కార్పొరేషన్ చర్యలు ప్రభావం చూపుతుండడం వలన కౌన్సిల్ విధాన రూపకల్పనలో, వాటిని అమలుపరచడంలో కౌన్సిల్ పాత్ర ప్రత్యేకతను కలిగి ఉన్నది. పౌరులకు, ప్రజలకు దగ్గర సంబంధం కలిగి ఉండడం వలన పౌర పాలనలోని తప్పిదాలను కౌన్సిల్ దృష్టికి తీసుకొని రావడానికి ఒక వేదికగా కౌన్సిల్ పనిచేస్తున్నది. ఇప్పుడు కార్పొరేషన్ కూర్పు, విధులు, పనిచేసే విధానాన్ని గూర్చి తెలుసుకుందాం.

**కార్పొరేషన్ కూర్పు :**

ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్లలో ఎన్నికైన సభ్యుల సంఖ్య భిన్నంగా ఉంటుంది. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం 1955 ప్రకారం హైదరాబాద్ కార్పొరేషన్లో మొత్తం 100 మంది సభ్యులు. ఎన్నిక కొరకు నగరాన్ని వివిధ వార్డులుగా విభజిస్తారు. ప్రతివార్డు నుండి ఒక సభ్యుడు ఎన్నుకోబడతారు. కార్పొరేషన్కు ఒక వ్యక్తి ఎన్నిక కావడానికి ఏవార్డులోనైనా అతను తన పేరును నమోదు చేసుకొని ఉండాలి. అభ్యర్థి వయస్సు 21 సంవత్సరాలకు తగ్గకుండా ఉండాలి. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన వర్గాలు, మహిళలకు నిర్దేశించిన నియమాల ప్రకారం రిజర్వేషన్ కల్పించబడుతుంది. రాజ్యాంగ 74వ సవరణ చట్టం షెడ్యూల్డు కులాలు, తెగలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం, వెనుకబడిన వర్గాలకు మూడింట ఒక వంతు సభ్యుల సంఖ్యను రిజర్వేషన్ చేయడం జరిగింది. అన్ని వర్గాల నుండి మూడింట ఒకవంతు మహిళలకు రిజర్వేషన్ కల్పించడం జరిగింది.

**1) అనర్హతలు :**

కార్పొరేషన్కు ఎంపిక కావడానికి, ఎంపిక అయిన తరువాత సభ్యుడిగా కొనసాగడానికి వివిధ అనర్హతలను కూడా నిర్దేశించడం జరిగింది. అవి :

a) ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలను కలిగి ఉండడం,

b) దివాళా తీయడం

c) ప్రభుత్వంలో లాభదాయకమైన పదవిని కలిగి ఉండడం

వంటి లక్షణాలు కార్పొరేషన్ సభ్యుడిగా ఎన్నిక కావడానికి, పదవిలో కొనసాగడానికి అనర్హతలు.

రాజకీయ పార్టీల ప్రాతిపదికగా కార్పొరేషన్కు ఎన్నికలు జరుగుతాయి.

**2) పదవిరీత్యా సభ్యులు :**

ఎన్నికైన సభ్యులతో పాటుగా, పదవి రీత్యా క్రింది వ్యక్తులు కూడా కార్పొరేషన్లో సభ్యత్వాన్ని పొందుతారు.

1. కార్పొరేషన్ పరిధిలో గల వార్డుకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర శాసనసభ్యులు,
2. కార్పొరేషన్ పరిధిలో గల వార్డుకు ప్రాతినిధ్యం వహిస్తున్న లోక్ సభ సభ్యులు,
3. మునిసిపల్ కార్పొరేషన్లో పేరును నమోదు చేసుకొని, రాజ్యసభ సభ్యుడుగా ఎంపికైనారు.

ఈ విధంగా తమ పదవి రీత్యా కార్పొరేషన్లో సభ్యత్వాన్ని పొందిన సభ్యులు ఎన్నికైన సభ్యులతో సమానమైన హోదాను కలిగి, ఓటు చేసే అధికారాన్ని కూడా కలిగి ఉంటారు.

**3) కో – ఆప్షన్ సభ్యులు :**

క్రింది పేర్కొన్న సభ్యులకు కూడా కార్పొరేషన్లో సభ్యత్వం లభిస్తుంది.

a) మునిసిపల్ పాలనలో అనుభవం, ప్రత్యేక పరిజ్ఞానం కలిగిన ఐదు మంది వ్యక్తులు

b) మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకున్న మైనారిటీ వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు.

పై విధంగా కో–ఆప్ట్ అయిన సభ్యులు కార్పొరేషన్ సమావేశాలు, చర్చలలో పాలు పంచుకోవచ్చును కాని వారికి ఓటు వేసే హక్కు ఉండదు. కార్పొరేషన్కు వివిధ రంగాలలో అనుభవాన్ని, నిపుణతను అందించుటకు వీరి సభ్యత్వం ఉపయోగపడుతుంది. కార్పొరేషన్ విధానాలను రూపొందించుటకు, నిర్ణాయాలను తీసుకొనుటకు ఇది ఎంతగానో సహాయపడుతుంది.

**4) కాలపరిమితి :**

కార్పొరేషన్ కాలపరిమితి ఐదు సంవత్సరాలు. రాజ్యాంగం 74వ సవరణ చట్టం ప్రకారం ఐదు సంవత్సరాల కాలపరిమితి పూర్తికావడానికి ముందుగా ఎన్నికలను జరిపించాలి. ఒకవేళ కార్పొరేషన్ రద్దు చేయబడితే రద్దు

చేయబడిన తేదీకి ఆరు నెలల లోపల ఎన్నికలను జరిపింపవలయును. ఈ విధమైన నిబంధన వలన రాష్ట్ర ప్రభుత్వానికి ఆరు నెలలకు మించి కార్పొరేషన్ రద్దు కాలాన్ని పొడగించుటకు అవకాశం లేదు. ఈవిధంగా రద్దు చేయబడిన కార్పొరేషన్కు ఎన్నిక జరిపిన తరువాత, కొత్తగా ఏర్పడిన కార్పొరేషన్ కేవలం రద్దు చేయబడిన కార్పొరేషన్ ఎంతకాలాన్ని మిగిలి ఉందో అంతకాలమే అధికారంలో ఉంటుంది. కాని, పూర్తి ఐదు సంవత్సరాల కాలం అధికారంలో కొనసాగదు.

ప్రాతినిధ్య సంస్థగా నగరపాలక సంస్థ తరచూ సమావేశమై నగర పాలన సమస్యలను చర్చిస్తుంది. ఇది చట్టం ప్రకారం ప్రతినెలలో రెండుసార్లు కార్పొరేషన్ తప్పక సమావేశం కావాలి. ఈ సమావేశానికి మేయరు ప్రదేశాన్ని సమయాన్ని నిర్దేశిస్తాడు. సాధారణంగా నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశాలకు మేయరు అధ్యక్షత వహిస్తాడు. ఒకవేళ మేయరు హాజరు కాని పక్షంలో డిప్యూటీ మేయరు ఇతను కూడా హాజరు కాకపోతే స్థాయీ సంఘ ఛైర్మన్ కౌన్సిల్ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు.

### 12.9.3 కార్పొరేషన్ అధికారాలు, విధులు :

నగరపాలక సంస్థ అధికారాలను శాసనసంబంధమైన, ఆర్థిక, పర్యవేక్షణ, పాలన మొదలైనవిగా వర్గీకరించ వచ్చును. వీటిని ఇప్పుడు వివరంగా పరిశీలిస్తాం.

#### 1) శాసన సంబంధమైన అధికారాలు, విధులు :

క్రమబద్ధమైన నగరపాలన నిర్వహణ కోసం కార్పొరేషన్ బైలాసు, నియమాలను రూపొందించే అధికారాన్ని కలిగి ఉన్నది. ప్రత్యేకమైన, తాత్కాలికమైన కమిటీలను నియామకం చేస్తుంది. స్థాయీ సంఘం తీసుకున్న చర్యలకు సంబంధించి ముఖ్య అంశాలను కోరుతుంది. కమీషనరును ప్రణాళిక దస్తావేజులను సమర్పించమని అడిగే అధికారాన్ని కలిగి ఉన్నది. కమిటీల పనిని పర్యవేక్షించడం, కార్పొరేషన్ వివిధ కమిటీలకు సభ్యులను నియమించడం, అధికారాన్ని కలిగి ఉన్నది. తాత్కాలిక మరియు ప్రత్యేక కమిటీ చర్యలను నియంత్రించడం, ఆ కమిటీలు, కమిటీలుతీసుకున్న చర్యలకు సంబంధించిన సమాచారాన్ని కోరడంతో పాటుగా అవి తీసుకున్న కొన్ని నిర్ణయాలను పునః సమీక్షించమని కోరడంలాంటి అధికారాలను నగరపాలక సంస్థ కౌన్సిల్ కలిగి ఉన్నది.

#### 2) ఆర్థిక సంబంధమైన విధులు :

భవన నిర్మాణాలు, వాహనాలు, ప్రకటనలు మొదలైన వాటిపై పన్నులను విధించడం, పన్నులు, సుంకాల రేట్లను నిర్ణయించడం, కార్పొరేషన్ ఖర్చుకు నిధులను జారీచేయడం వంటి అధికారాలను కార్పొరేషన్ కలిగి ఉన్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులను పొందే అధికారాన్ని కలిగి ఉంటుంది. స్థాయీ సంఘం సమర్పించిన బడ్జెట్ అంచనాలను పరిశీలించి ఆ సంవత్సరం ఆదాయ వ్యయాలను సవరిస్తుంది. యాభై లక్షల అంచనాకు మించిన ఏదైనా పనులకు కార్పొరేషన్ ఆమోదం తెలిపి ఆమోదం కొరకు ప్రభుత్వానికి సమర్పిస్తుంది. స్థిర, చర ఆస్తులను కార్పొరేషన్ సముపార్జించుకొని, నిల్వ చేసుకొనవచ్చును. కౌన్సిల్ తన చర్యలలో నిధుల సేకరణ విషయంలోను, వివిధ పౌర సౌకర్యాల కొరకు నిధుల కేటాయింపు విషయంలోనూ కార్యనిర్వాహక శాఖ పనిని సమీక్షిస్తుంది. నగరంలోని పన్ను చెల్లింపుదారుల ప్రయోజనాలను కాపాడే బాధ్యతను కార్పొరేషన్ కలిగి

ఉండి, నగర ప్రభుత్వ ఆర్థిక వనరులను జాగ్రత్తగా పరిశీలిస్తూ ఉంటుంది. ఈ విషయంలో అప్పుడప్పుడు కార్యనిర్వాహక శాఖకు అవసరమైన ఉత్తర్వులను కార్పొరేషన్ జారీ చేస్తుంది.

### 3) పరిపాలక విధులు :

ప్రజాప్రానిధ్య ప్రభుత్వంలో కార్యనిర్వాహక శాఖ, ప్రజా ప్రతినిధులకు బాధ్యత వహించడం ఒక ప్రముఖ లక్షణంగా కనిపిస్తుంది. కార్పొరేషన్ కౌన్సిల్ వివిధ విషయాలపై పర్యవేక్షణ జరపడం, కార్యనిర్వాహక శాఖల అదుపు, వివిధ కమిటీల పనితీరును పర్యవేక్షించడం అనే బాధ్యతను కలిగి ఉంటుంది. క్రమబద్ధం చేయడం, అవసరమైన సమాచారాన్ని లభింపచేయమని కోరడం, కొన్ని సందర్భాలలో కమిటీల నిర్ణయాలను పునఃపరిశీలన చేయడం మొదలైన పద్ధతులలో కౌన్సిల్ వివిధ కమిటీలపై తన పర్యవేక్షణాధికారాన్ని అమలుచేస్తుంది.

కార్యనిర్వాహక శాఖపై పర్యవేక్షణ విషయంలో కౌన్సిలు అనేక మార్గాలు ఉన్నాయి. కమీషనర్ (అతడు రాష్ట్ర ప్రభుత్వం నుండి డిప్యూటేషన్ మీద వచ్చిన అధికారి అయినప్పటికీ) కార్పొరేషన్ పూర్తి సమయం పనిచేసే అధికారిగా వుంటాడు. కమీషనర్ నగరపాలక సంస్థకు చెందిన పత్రాలను, ఉత్తర ప్రత్యుత్తరాలను, ప్రణాళికను లేక నివేదికలను కౌన్సిల్ ముందు ఉంచుతాడు. నగరపాలక సంస్థ కార్యనిర్వాహక అధిపతిగా, అతడు కౌన్సిల్లో లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పవలసి ఉంటుంది. ఏదైనా అత్యవసర పరిస్థితిలో తాను తీసుకున్న చర్యలను గూర్చి అతడు కౌన్సిలు కు తెలియపరచి దాని ఆమోదాన్ని పొందాలి. క్రింద కారణాల వల్ల కమీషనర్ను తొలగించవలసిందని కౌన్సిల్ కోరవచ్చు.

- మునిసిపల్ చట్టం క్రింద కలిగివున్న విధులను నిర్వహించడంలో వైఫల్యం చెందిన లేక అధికారాలను అతిక్రమించినా,
- కార్పొరేషన్ లేక స్థాయీ సంఘం, కార్పొరేషన్కు చెందిన ఏ ఇతర కమిటీ నిర్ణయాలనైనా అమలుచేయడానికి నిరాకరించినప్పుడు
- కార్పొరేషన్ నిర్ణయాలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినప్పుడు

కమీషనరు తొలగించివలసిందని కౌన్సిల్ ఒక తీర్మానాన్ని ఆమోదించి, తదుపరి చర్యకై ఆ తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపిచవచ్చు. పైన తెలిపిన విషయాల వల్ల కౌన్సిల్ అధికారాలను గూర్చి కొంతవరకు తెలుసుకోగలిగాము. కాని కౌన్సిల్ నిరంతరం సమావేశం జరపడం దానిలోని సభ్యుల సంఖ్య దృష్ట్యా వీలుకాకపోవచ్చు. అందువల్ల చాలా నగరాలలో నగరపాలనలో పరిపాలన బాధ్యతను వహించడానికి వివిధ కమిటీలను నియమిస్తారు.

## 12.10 కమీషనర్ :

నగర లేదా పట్టణ పాలనలో రాజకీయాలను పరిపాలనా వ్యవస్థనుండి వేరుచేయడం ప్రముఖ లక్షణంగా కనిపిస్తుంది. నగర పాలనా వ్యవస్థను రాజకీయాలు–పాలన ద్విభాగత్వం ఆధారంగా నిర్మితం చేయబడుతుంది. అందువలన పరిపాలనా విభాగాన్ని రాజకీయ విభాగపు ఒత్తిడులు, ప్రభావాల నుండి రక్షించడానికి సంస్థాగతమైన ఏర్పాటు చేయబడ్డాయి.

భారతదేశ నగర కార్పోరేషన్లలో మునిసిపల్ కమిషనర్లు రాష్ట్ర ప్రభుత్వం నుండి డిప్యూటేషన్ పై వచ్చిన అధికారులు. మునిసిపల్ కమిషనర్లలో ఎక్కువ మంది అఖిల భారత సర్వీసులకు చెందినవారు ఉంటారు. వాస్తవానికి ముంబాయి మునిసిపల్ కమీషనర్ అక్కడి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శితో సమాన హెూదాను కలిగి ఉంటాడు. ఈ అధికారి తన విధులను నిర్భయంగా నిర్వర్తించడానికి వీలుగా అతని సర్వీసు నిబంధనలను, జీతభత్యాలను, కాలపరిమితిని రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. సంక్షోభాలకు దూరంగా ఉండడానికి, వాటి నుంచి ఈ అధికారులను రక్షించడానికి అవసరమైన చట్టబద్ధమైన ఏర్పాట్లు ఉన్నాయి. అదే సమయంలో ఎన్నుకోబడిన కౌన్సిలు ఈ అధికారులు జవాబుదారి వహించే విధంగా కూడా చట్టబద్ధమైన ఏర్పాట్లు ఉన్నాయి. ఈ అధికారులను తొలగించమని కౌన్సిల్ కోరవచ్చును. మునిసిపల్ కమీషనరు తొలగించమని కోరే తీర్మానాన్ని కౌన్సిల్ సమావేశంలో అధిక సంఖ్యాకసభ్యులు ఆమోదించాలి. విధుల నిర్వహణలో వైఫల్యం, అసమర్థత కారణంగా కమీషనర్ను తొలగించవలసిందిగా కౌన్సిల్ కోరవచ్చు.

### 12.10.1 విధులు :

హైదరాబాద్ కార్పోరేషన్ చట్టం ప్రకారం కార్పోరేషన్ కార్యనిర్వాహణాధికారాలను కమీషనర్ నిర్వహిస్తాడు. ఈ చట్టం కమీషనర్ను నగరపాలక సంస్థ అధికారులలో ఒకరిగా గుర్తించింది. ఇతను విస్తృతమైన అధికారాలను కలిగి ఉన్నాడు. కమీషనర్ అధికారాలను పరిపాలనా సంబంధమైన, ఆర్థిక సంబంధమైన, ఎన్నికలకు చెందిన, సలహాపూర్వక అధికారాలుగా విభజించవచ్చును. ఇతని అధికారాలను గూర్చి సంగ్రహంగా తెలుసుకోవడం ద్వారా నగరపాలనలో అతని స్థానాన్ని అర్థం చేసుకోగలము.

### 1) పాలన విధులు :

కార్పోరేషన్ ముఖ్యకార్యనిర్వాహణాధికారిగా కార్పొరేషన్ కౌన్సిల్ ఎన్నికలను నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లను చేసే బాధ్యతను కలిగి ఉంటాడు. నగర ప్రభుత్వ పాలనా అధిపతిగా కౌన్సిల్ ఆమోదించిన విధానాలను అమలు పరచే బాధ్యతను కలిగి ఉంటాడు. నగర పాలన వ్యవస్థలో వివిధ బాధ్యతలను నిర్వహిస్తున్న అధికారులు, ఉద్యోగులు కమీషనర్ పర్యవేక్షణ కింద ఉంటారు. కార్పొరేషన్ సమర్థవంతమైన పౌరపాలనకు కమీషనర్ బాధ్యత వహిస్తాడు. ఒక నిపుణత కలిగిన పరిపాలకుడుగా కార్పొరేషన్కు, కార్పోరేషన్ కమిటీలకు, స్థాయీ సంఘానికి కూడా సలహాలను ఇస్తాడు. ఈ విధంగా కార్పొరేషన్ కౌన్సిలు ఒక స్నేహితునిగా, తాత్వికునిగా, మార్గదర్శకునిగా కమీషనర్ పనిచేస్తాడు.

### 2) ఆర్థిక విధులు :

కమీషనర్ కార్పొరేషన్ బడ్జెట్ను తయారుచేసే బాధ్యతను కమీషనర్ కలిగి ఉంటాడు. బడ్జెట్ను తొలుత స్థాయి సంఘానికి నివేదిస్తాడు. స్థాయి సంఘం సూచనల తర్వాత దానిని కౌన్సిల్ ఆమోదానికి సమర్పిస్తారు. ముఖ్య కార్యనిర్వాహణాధికారిగా నగర పాలక సంస్థ నిధులను సవ్యంగా ఉపయోగించడానికి, బడ్జెట్ అమలు చేయడంలో సాధ్యమైనంత పొదుపును, సామర్ధ్యాన్ని సాధించడానికి మునిసిపల్ కమీషనర్ బాధ్యత వహిస్తాడు.

## 12.11 నగరపాలక సంస్థ – ఆదాయ వ్యయాలు :

నగరపాలక సంస్థలు తమ ఆదాయాన్ని పన్నులు, నిర్దేశించిన ఆదాయాలు వినియోగదారుని నుండి వసూలు చేసిన చార్జీలు, ఫీజులు వినియోగదారులకు సేవలద్వారా అందించే ఆదాయం, గ్రాంట్లు, సేకరించిన చందాలు, ఇతర ఆదాయాలు. నగర పాలక సంస్థకు పన్నుల ద్వారా వచ్చే ఆదాయంలో ఆస్థిపన్ను ప్రధానమైన ఆదాయమార్గం. వినోదం పన్ను, వృత్తిపన్ను ప్రధానమైన ఆదాయాలు. సిబ్బంది జీతాలు, కార్యక్రమ అమలుకు ఉద్దేశింపబడిన మౌలిక సదుపాయాల కల్పన మరియు కొనసాగింపునకు అయ్యే ఖర్చులు, పాలనాపరమైన వ్యయం మొదలైనవి వ్యయాలు.

## 12.12 సారాంశం :

స్థానిక ప్రభుత్వ సంస్థలు రెండు లక్ష్యాలను కలిగి ఉన్నాయి. అవి ఒకటి పట్టణ సమాజానికి ప్రాథమిక సేవలను అందించడం, రెండు అట్టడుగు స్థాయిలో ప్రజాస్వామ్య ప్రక్రియను పటిష్టపరచడం. ప్రజాస్వామ్య శిక్షణ కేంద్రాలుగా ఈ సంస్థలను భావించడం జరుగుతున్నది. మారుతున్న అవసరాలకు అనుగుణంగా చాలా మార్లు పురపాలక సంఘాల చట్టాన్ని సవరించడం జరిగింది. రాజ్యాంగ 74వ సవరణ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టంలో మార్పులు ప్రవేశ పెట్టడం రాష్ట్ర పట్టణ స్థానిక సంస్థలను పటిష్ట పరచడంలో ఒక ముఖ్యమైన చర్య. పురపాలక సంఘాల విధుల పరిధి గత కొన్ని సంవత్సరాలుగా విస్తరిస్తున్నది. ఈ సంస్థలు అభివృద్ధి విధులు ముఖ్యంగా పేదరిక నిర్మూలనా కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నాయి. రాజకీయ అధికారాన్ని వికేంద్రీకరించే ఉద్దేశంలో పెద్ద నగరాలలో వార్డుల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. పురపాలక సంఘాలు పన్నులు, గ్రాంట్లు, ఋణాలు మొదలైన వివిధ మార్గాలద్వారా ఆదాయాన్ని పొందుతాయి. ఈ సంస్థల వ్యయంలో జీతాలు, మౌలిక సదుపాయాలను కల్పించి నిర్వహించడం ప్రధానమైనవి. పురపాలక సంఘాలు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పురపాలక ఆర్థిక వనరులను పటిష్టపరుచుటకు చర్యలు చేపడుతున్నాయి. స్థానిక సంస్థలు స్వతంత్ర ప్రతిపత్తి కలిగినఉన్నప్పటికీ వీటిపై రాష్ట్ర ప్రభుత్వం వివిధ మార్గాల ద్వారా నియంత్రణను చెలాయిస్తున్నాయి.

## 12.13 ముఖ్య పదకోశం :

1. **పట్టణ స్థానిక సంస్థలు :**

   ఇవి మధ్యస్థ జనాభాతో పట్టణం లేదా నగరాన్ని పాలించే చిన్న స్థానిక సంస్థలు.

2. **పుర పాలక సంఘం :**

   పురపాలక సంఘం లేదా మున్సిపాలిటీ, భారతదేశంలో పట్టణాన్ని పరిపాలించే పరిపాలనా యంత్రాంగం.

3. **నగర పాలక సంస్థ :**

   ఇది ఒక మిలియన్ కంటే ఎక్కువ జనాభా ఉన్న పట్టణ ప్రాంతాల పరిపాలనను నిర్వహిస్తుంది.

**4. జిల్లా ప్రణాళిక కమిటి :**

ప్రతి జిల్లాలో కమిటీ జిల్లాలోని పంచాయతీలు, మన్సిపాలిటీలు రూపొందించిన ప్రణాళికలను ఏకీకృతం చేసి జిల్లా అభివృద్ధి ప్రణాళిక ముసాయిదాను రూపొందిస్తుంది.

**5. మున్సిపల్ చైర్మెన్ :**

కౌన్సిల్, ప్రభుత్వం, అధికారుల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు అన్ని చైర్–పర్సన్ పేరుతో జరుగుతాయి.

**6. మున్సిపల్ కమీషనర్ :**

భారతదేశంలోని ప్రతి మున్సిపల్ కార్పొరేషన్ కు పరిపాలనాపరంగా మున్సిపల్ కమీషనర్ నేతృత్వం వహిస్తారు.

**7. 74వ రాజ్యాంగ సవరణ చట్టం :**

దీని ద్వారా రాజ్యాంగంలో 12వ షెడ్యూల్ ను చేర్చారు. ఇది మున్సిపాలిటీలకి సంబంధించింది.

## 12.14 స్వీయ మదింపు ప్రశ్నలు :

1. పట్టణ స్థానిక ప్రభుత్వాలు – చారిత్రక నేపథ్యం గురించి వ్రాయండి.
2. ఆంధ్రప్రదేశ్లోని మున్సిపాలిటీల నిర్మాణం, విధులను వివరించండి.
3. నగరపాలక సంస్థ కమీషనర్ అధికారాలను, విధులను చర్చించండి.

## 12.15 ఉపయుక్త గ్రంథాలు :


1. యం. వెంకట రంగయ్య అండ్ యం. పట్టాభిరామ్ : లోకల్ గవర్నమెంట్ ఇన్ ఇండియా
2. యస్.ఆర్. మహేశ్వరి : లోకల్ గవర్నమెంట్ ఇన్ ఇండియా
3. టి. అప్పారావు : మునిసిపల్ కార్పొరేషన్స్ ఇన్ సౌత్ ఇండియా
4. పి. రామా రెడ్డి : మునిసిపల్ కార్పొరేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్
5. వై.వి. కృష్ణారావు అండ్ ఎ. బలరామ మూర్తి : ఆంధ్రప్రదేశ్ దర్శిని
6. వి. వెంకటరావు : ఎవల్యూషన్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ఇన్ ఇండియా.
7. సి. రామా రెడ్డి : ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీస్ యాక్ట్, 1965


**డా. కె.వి.ఆర్. శ్రీనివాస్**